Vedanta. Sangraham



భర్తృహరిసుభాషితము

సంస్కృతవ్యాఖ్యానాంధ్రపద్యటీకాతాత్పర్య

స హి త ము



Vedantasangraham

చె న్న పు రి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారిచే

ప్ర క టి త ము.

1949

All Rights Reserved.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SON
at the 'Vavilla' Press,
Madras—1949.

Vedanta. Sangraham

పీఠిక

"ఓం నమః పరమార్థైకరూపాయ పరమాత్మనే.
స్వేచ్ఛావభాసితాసత్యభేదభిన్నాయ శంభవే."

"సుభాషిత త్రిశతి" కర్త యగు భర్తృహరి విఖ్యాత సంస్కృత భాషా ప్రాచీనకవులలో నొకఁడు. అతనిని అతనిగ్రంథములనుగూర్చి విశ్వసనీయములగు చారిత్రికాధారములు కానరావు. అతని జీవితములోని కొన్నిసంభవములు మాత్రము కథారూపమున అనుశ్రుతముగా సంప్రదాయబద్ధమై లోకమున వ్యాపించియున్నను నవి యొండొంటికి పొందిపొసఁగి యుండకపోవుటచే నానావిధగాథలకును సామరస్య మేర్పఱుచుట దుస్సాధ్యమే యగును. భర్తృహరి ఉజ్జయినీ రాజవంశ్యుఁ డనియు తనకు రాజ్యపరిపాలనార్హత యున్నను తనభార్య దుశ్శీలముచే సంసారమునకు రోసి రాజ్యమును తనతమ్ముఁడగు విక్రమార్కున కప్పగించి తాను వానప్రస్థుఁ డయ్యె ననియు నొకప్రతీతి గలదు. ఈవిక్రమార్కుఁడే విక్రమశకాబ్దమునకు మూలపురుషుఁడు. అది యటుండ నిండు. భర్తృహరివిరచితము లగు శతకములనుండి యతనికి జీవితమున నాశాభంగము మిక్కిలిగ నేర్పడె ననియు, స్వకుటుంబమునో యిరుగుపొరుగులనో సూక్ష్మదృష్టితోఁ బరిశీలించుటవలన స్త్రీల శీలమున నతనికి సంశయము బలపడె ననియు విస్పష్ట మగును. అతనిని గూర్చి గ్రంథస్థమైన విషయములలోఁ గొన్నింటి నిట పేర్కొందము.

1. పూర్వోక్త సంఘటనను వివరించుచో నొకానొక గ్రంథమున భర్తృహరి భార్యపేరు అనంగసేన అని యున్నది. 2. ఇంకొక గ్రంథమున భర్తృహరితండ్రి వీరసేనుఁ డను గంధర్వుఁ డనియు నీతనికి భర్తృహరి విక్రమాదిత్యుఁడు సుభటవీర్యుఁ డను ముగ్గురుకుమారులును మైనావతి యను కుమార్తెయునుగా నలుగురు సంతానమనియుఁ దెలియు

వచ్చును. 3. భర్తృహరిభార్య పద్మాక్షి యని యింకొక కథ. 4. భర్తృహరితల్లి సుశీల; ఆమెమూలమున నితఁడు మాతామహుని రాజ్యమున కధికారియై దానిని తనసోదరుఁడు విక్రమాదిత్యున కొసఁగె నని యింకొక గాథ. 5. చంద్రగుప్తుఁ డను బ్రాహ్మణునకు నాల్గువర్ణములనుండియు నల్గురుభార్య లనియు వారికి యథాక్రమమున వరరుచి, విక్రమార్కుఁడు, భట్టి, భర్తృహరి యను కుమారులు జనించి రని మఱియు నొకగాథ. 6. మఱియొకగాథ ననుసరించి విక్రమాదిత్యునకు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర కాంతలు నలువురుభార్య లనియు వారియందు వరుసగా వరరుచి, విక్రమార్క, భట్టి, భర్తృహరులు జనించి రని తెలిసెడిని. ఇట్టి గాథల పరంపరనుండి కవి చరిత్రమును నిర్ధారించు టెంతకష్టమో చదువరు లూహింప వచ్చును. కాని వానిమూలమున మనకవి "రాజన్యుఁడు, ఇహమును రోసి విరాగియై సన్యసించి యడవులఁ బట్టినవాఁడు, గొప్పవిద్వాంసుఁడు, కవి, యోగి".—యను నంశము లూహింపఁ దగియున్నవి.

శతకరచనము

సుభాషితత్రిశతి యనఁబడు నీకృతి నీతి శృంగార వైరాగ్యములను మూఁడుభాగములను నొప్పుచు నన్వర్థముగాఁ గ్రమమున నీతి శృంగార వైరాగ్యముల నుద్బోధించును. భర్తృహరియే యీత్రిశతికిఁ గర్త యనుట సార్వజనీనకమగు నభిప్రాయము. ఆశతకత్రయమును లఘువుగాఁ బఠించువారికి అందలిశ్లోకములు పరస్పరాకాంక్షలేని కూర్పులుగఁ దోఁచును. ఈసందర్భమును పురస్కరించుకొనియు ఇందలి శ్లోకములు కొన్ని యితర కావ్యములఁ గనఁబడుటచేతను ఇవి స్వతంత్ర రచనములు కాక బహుకావ్యములనుండి సంగ్రహించిన శ్లోకముల కూర్పని యొక సిద్ధాంతము బయలుదేఱినది. అనామధేయుఁ డెవఁడో యొకకవి యీశతకములను రచించి భర్తృహరి కంటఁ గట్టె నని వేఱొక సిద్ధాంతముపుట్టినా దానికిఁ బండితాదరణము కలుగ లేదు. మొదటి

vedanta. sangraham

సిద్ధాంతమును విపులముగాఁ బరిశీలించినచో కావ్యేతరములలోఁ గన్పట్టు నిందలి శ్లోకసంఖ్య యత్యల్పము; ఆకావ్యములు సైతము భర్తృహరి యనంతరము రచితమైనవి; అట్టి ప్రశస్తములు కానివి. మన కవి వానిని స్వతంత్రముగా రచింపక యేర్చికూర్చియే యుండిన తన గ్రంథమునకు నామాంతర మొసఁగ కుండునా? శ్లోకములా మన మను కొనునంత విశ్లిష్టములు కావు; వివిధవర్గములుగ విభజింపఁదగిన లక్షణ ములు నిండుగాఁ గలవు. సూక్ష్మదృష్టితోఁ బఠించువారికి అవి యిహ మును రోసిన హృదయమునుండి పొంగిపొరలు భావపరంపర లని, లోకవృత్తమును గని అతివ్యాకులముపా లైన హృదయముయొక్క యావేగమును అణఁపఁజాలక వెలువరించిన యావేదనముగ స్ఫురింపక మానదు. ఆయాసందర్భముల వేదనపా లైనపుడు తనహృదయగతి యెట్టిదో వెలువరించినందున తెంపులేని కథనమున గోచరమగు పద్య ముల పరస్పరాన్వయము కన్పట్టదు. దీనిని పురస్కరించుకొని అనీతి పరులు స్వీయరచనములకు గౌరవమాపాదించుకొను తలంపుతో వానిని భర్తృహరికి అంటఁగట్టి ప్రక్షిప్తములసంఖ్య హెచ్చించిరి. ఆప్రక్షిప్త ములను అసలు రచనలనుండి బహిష్కరించుట కాలగతిమూలమున క్లిష్టతమ మైనది.

కవి కాలము

ఈ కవి తనగ్రంథమునఁ దన్నుఁగూర్చియో తనకాలమును గూర్చియో లేశమాత్రమును ప్రస్తావించియుండలేదు. కనుక పండిత ప్రతీతిని, గ్రంథస్థప్రమాణములను, ఇతరకవుల వ్రాఁతలను సాధన ములుగాఁ గొని నిర్ధారింపవలసియున్నది.

భర్తృహరి శకపురుషుఁడగు విక్రమార్కునిభ్రాత యని పండిత ప్రతీతి. ప్రాచీనచరిత్రాన్వేషకులీయంశము నాక్షేపించినట్లు కానరాదు. విక్రమశకము క్రీస్తుపూర్వము 56-వ సం॥న నారంభ మనుట శిష్టుల కంగీకృతమైన విషయము,

ఇఁక గ్రంథస్థనిదర్శనము లంతగా కవికాలనిర్ణయమున కుపకరింపకపోవుటయే గాక సందిగ్ధములుగూడ నై యున్నవి. ఆశతకములు వేదాంతపరిభాషాజటిలములు. అయినను వేదాంతసిద్ధాంతములు వందల కొలఁదిసంవత్సరములుగా చర్చితములై పూర్వపక్షసిద్ధాంతీకరణముల నిష్పత్తినొందినవి గావున కేవలము వానియాధారమున కాలనిర్ణయ మసాధ్యము. ఈ సిద్ధాంతములను లోకసామాన్యమునకు ప్రప్రథమమున వెల్లడించినవారు కుమారిలభట్టులు; వీ రెనిమిదవశతాబ్దమువారు. తర్వాతివారు ఆదిశంకరులు; వీరు తొమ్మిదవశతాబ్దమువా రని కొందఱును, కా రని కొందఱును వాదింతురు. కావున వేదాంతము తొమ్మిదవశతాబ్దమాదిగా వ్యాప్తినందినా దానియుద్భవమంతకు బహుకాలము పూర్వమే యనుట సువిదితముగదా! కనుక వేదాంతపరిభాష నాశ్రయించి మనము కవికాల మూహింప నెంచుట సమంజసముకాదు.

ఈశతకములలోఁ బురాణప్రసక్తియుఁ గలదు. పాశ్చాత్యపండితులదృష్టిలో పురాణము లిటీవల వేయిసంవత్సరముల క్రిందటివే గాని యంతకు పూర్వమైనవి కావు. వారిలోఁ గొందఱిమతమున నివి క్రీ. శ॥ పండ్రెండవ పదుమూఁడవ శతాబ్దములనాఁటివి. కావున పాశ్చాత్యవిమర్శకుల యభిప్రాయము లీపట్టున మన కప్రయోజకములు. మఱియు పురాణములలోని ప్రక్షిప్తభాగములవిషయమున నేలాటి భేదాభిప్రాయములు ప్రబలియున్నను ఆపురాణముల మూలభాగములకుఁ గర్త వేదవ్యాసమహర్షియే యని భారతీయసంప్రదాయము; దీనిని త్రోసిరా జనుట అవివేకము. వ్యాసమహర్షి క్రీస్తుశకమునకు వేలకొలఁదియేండ్ల మునుపటివాఁ డనుట నిశ్చయము. అందువలన క్రీ. శ॥ ప్రథమశతాబ్దమునాఁటికే పురాణములు ప్రాచీనతమము లయి యుండె నన్నవిషయము నిర్వివాదముగదా? కనుక కేవల పురాణప్రసక్తిపై నాధారపడి యొకగ్రంథ మర్వాచీన మనరాదు. ఇఁక బాహ్యప్రమాణములఁ బరిశీలింతము.

భర్తృహరిశతకములను వ్యాఖ్యానించినవారు మహాబలుఁడు, ఆవంచ రామచంద్రబుధేంద్రుఁడు, ధనసారుఁడు, రామర్షి, గుణవినయుఁడు, మీనసనాథుఁడు, ఇంద్రజిత్తుఁడు అను వార లని సంస్కృత వాఙ్మయ చరిత్రకారులు శ్రీయుతకావ్యవినోదులు కృష్ణమాచార్యుల వారు పేర్కొనియున్నారు. వారిలో నొక్కరైనను కవికాలనిర్ణాయక విషయమై శ్రద్ధవూనినట్లు కానరాదు. కాని వారిలో రామచంద్ర బుధేంద్రుఁడు రచించినవ్యాఖ్య ఆంధ్రదేశముననే గాదు; యావద్భారతమునను వ్యాప్తి నందియున్నది. ఆయన పీఠికలో

"విప్రేణా భూతపూర్వం ఫలమధి తపసాఽలంబి సూర్యప్రసాదా
ల్లబ్ధ్వా తస్మాత్ స్వయం తత్ప్రచురతరజరా పహ్నుతా కఞ్చనాథ్యమ్,
హిత్వా మోహం స్వకాన్తా స్వతివిమలధియా తం నిషే వ్యాక్తభవ్యో
యోగీన్ద్రో భర్తృహర్యాహ్వయ ఇహ కురుతేఽద్యాపి విద్యావిలాసమ్."

అను నీశ్లోకమున "ఒకానొకబ్రాహ్మణుఁడు తనకు సూర్యప్రసాదముచే లభించినఫలమును తనప్రభువగు భర్తృహరికి నొసఁగఁగా దాని నతఁడు తనప్రియభార్య కిచ్చెను. ఆమె దానిని తాను భుజింపక తనజారునకును, అతఁడు తనప్రియేతరకును అర్పించె ననియు, నీసంగతి ప్రత్యక్షమైనంతనే రాజు లోకవృత్తముపై నేవగొని విరాగియై కాననములఁ జేరెను." అన్న జన*ప్రతీతి నిట తడవియున్నాఁడు గాని దాని సత్యాసత్యముల విమర్శించినట్లు స్ఫురింపదు. సాధారణముగా ప్రసిద్ధపురుషులంగూర్చి అవినీతులు తమబుద్ధిబలముకొలఁది గాథల నెన్నిటినో కల్పించుటయు, వాని నట్టే సత్యము లని పామరజనము విశ్వసించుటయు మనకు నేఁటికిని అనుభవమే. ఇదయొక గుడ్డిఛాందసవృత్తము. వ్యాఖ్యాతలెల్లరు

---

* ఈప్రతీతికి మూలము

యాం చిన్తయామి సతతం మయి సా విరక్తా
సా ప్యన్య మిచ్ఛతి జనం సజనోఽ న్యసక్తః,
అస్మత్కృతే చ పరితుష్యతి కాచి దన్యా
ధిక్తాం చ తం చ మదనం చ ఇమాం చ మాం చ.

vedanta.sangraham

"రత్నము రత్నమే కదా! అది యేనాఁటిదన్న ప్రశ్న మన కేల?" అన్నను డికి దాసానుదాసులై తలయొగ్గిరే కాని సత్యాన్వేషణయత్నమున దృష్టిమార్చినవారే లేరు. ఇతరకవు లెవరుగాని తమకవిస్తుత్యాదిక ములలో అతనికాలమును నిర్ణయించుటకు తగినంతవిశదముగా నతనిని ప్రశంసించినవారును కారు.

ఇట్లుండినను ప్రబలమైన ఆధారాంతరముచే దీనిని కొంతవఱకు నిశ్చయింపవచ్చును. పారసీకభాషలో 'కలిల-ఉ-దిమ్నా' అనుగ్రంథము కలదు. ఇది క్రీ. శ. 531-579 ప్రాంతముల పారసీకదేశమును పాలించిన యొకానొక పాదుషా ప్రోత్సాహమున రచియింపఁబడినగ్రంథము. దీనికి మూలము మనసంస్కృతపంచతంత్ర మనుట సర్వాంగీకారముఁ బడసిన విషయము. కనుక పంచతంత్రము అథమపక్షము క్రీ. శ. ఆఱవశతాబ్దారంభము నాఁటికే ప్రాచుర్యమందియుండె ననుట కేలాటిసంశయమును గన్పట్టదు. పంచతంత్ర మామూలాగ్రము స్వతంత్ర మైనరచనము కాదు. నాఁటికి ప్రశస్తములై యుండిన గ్రంథరాజము లనేకములనుండి బహుళముగా నుదాహరణములఁ గైకొనియున్నది. దాని కాధారము లగు గ్రంథములలో నీ నీతిశతక మొకటి. అందుండి యొకశ్లోకము, "గజభుజఙ్గవిహఙ్గమబంధనం శశిదివాకరయోర్గ్రహపీడనమ్; మతి మతాంచ విలోక్య దరిద్రతాం విధిరహో బలవానితి మేమతిః." (చూ. 85 నీతిశతక.) అనుశ్లోకము

ఈ యుదాహరణమే పారసీకగ్రంథమునందును గలదు. కనుక నీతిశతకకర్త క్రీ. శ. 500-కు పూర్వమే యుండె ననుటస్థిరము. అనఁగా కవికాలమును అయిదవశతాబ్ది కీవలికి లాగుటకు వీలు లేదు.

మఱొకమతము భర్తృహరి క్రీ. శ॥ 7-వ శతాబ్దమువాఁ డనుట. దానికి భర్తృహరి కాళిదాసీయ మగు నొక శ్లోకమును — "భవన్తి నమ్రాస్తరవః ఫలోద్గమైర్నవాంబుభిర్దూరవిలంబినో ఘనాః, అనుద్ధతాః సత్పురుషాః సమృద్ధిభిః స్వభావ ఏవైష పరోపకారిణామ్." (శాకుం. ౫ అం.

శ్లో. 12.) అనుదానిని (చూ. శ్లో. 61 భర్తృ) స్వగ్రంథమున నుదాహరించుటయు, కాళిదాసు 6-వ శతాబ్దివాఁ డనుమతమునే యాధారములు. దీని కాక్షేపణ మిది. కాళిదాసు కాలము చాలవివాదగ్రస్తమై యుండినది; కాని చాలినన్ని ప్రమాణములనుగొని అతఁడు క్రీ. శ॥ ప్రథమశతాబ్దమువాఁ డని పండితులు నిశ్చయించియున్నారు. కావున నీవాదము నిలువఁజాలదు. ఇంక నొకవిషయము. ఇత్సింగను చైనాయాత్రికుఁడు యాత్రమెయి నీదేశమునకు 7-వ శతాబ్దాంతమున వచ్చియుండి భర్తృహరి తాను వచ్చుటకు పూర్వము నలువదియేండ్లక్రితము గతించినట్లు వ్రాసియున్నాఁడు. ఈభర్తృహరి వైయాకరణి. ఆధునిక విద్వాంసుల మతమున శతకకవియు వైయాకరణియు భిన్నులు. ఈమతమును నేఁటిదనుక నాక్షేపించినవా రొక్కరును లేరు. కనుక నేడవశతాబ్దసిద్ధాంత మడుగంటుచున్నది. భర్తృహరి తనగ్రంథమున నెచటను సమకాలిక కవులనో, సమకాలిక సంభవములనో తడవియుండని కారణముచేతను, ఇతరులెవరు నాతసివే రుదాహరింపని కారణమునను సాంప్రదాయికాభిప్రాయమునకు విరుద్ధముగా నేలాటి ప్రబలప్రమాణములును గన్పట్టనందువలనను పండితప్రతీతినే యనుసరింపవచ్చును.

పైవిషయపర్యాలోచనఫలితముగా భర్తృహరి విక్రమార్కుని కాలమున, అనఁగా క్రీ. పూ. ప్రథమశతాబ్దిమధ్యమున వెలసె నని నిశ్చయింపవచ్చును.

భర్తృహరి ద్వితయము.

సుభాషితత్రిశతికర్త భర్తృహరి యొకఁడును, వాక్యపదీయకర్త భర్తృహరి యొకఁడునుగా భర్తృహరు లిరువు రని కోల్బ్రూకు మహాశయుఁడు పేర్కొనియున్నాఁడు. ఈయభిప్రాయమును ప్రకాశమొనర్చుచు భట్టికావ్యప్రశంసయం దద్దానికర్త భర్తృహరి యనియు, ఆ భర్తృహరిని విక్రమార్కుని సోదరుఁడుగా శతకకర్తగా భ్రమింపరా దనియు హెచ్చరికయు కావించియున్నాఁడు. ఈభర్తృహరు లిరువురు

"నొక్కరా? భిన్నులా?" అను విషయమై శ్రీపథక్ అను పండితుఁడు సప్రమాణముగ నిట్లు నిరూపించియున్నాఁడు:

"క్రీ. శ. ఏడవశతాబ్దాంతమున భారతదేశమునకు వచ్చియుండిన చైనాయాత్రికుఁడు ఇత్సింగను నతఁడు తా నాదేశమునకు వచ్చుటకు నలువదేండ్లక్రిందట వైయాకరణియు వాక్యపదీయకారుఁడు నగు భర్తృహరి మరణించియుండె నని వ్రాయుచు, "అతఁడు బౌద్ధుఁడు; రత్నత్రయమునందును ద్వివిధశూన్యమందును దృఢభక్తివిశ్వాసములు కలవాఁడు." అని పేర్కొనియున్నాఁడు. పదునొకండవశతాబ్దాంతమున నుండిన వాచస్పతిమిశ్రుఁడు వాక్యపదీయకర్తను వేదబాహ్యుఁ డని పలికియున్నాఁడు. ఆకాలమున బౌద్ధులను వేదబాహ్యులుగా వ్యవహరించుట మనపండితసంప్రదాయము. ఇత్సింగు పేర్కొన్న భర్తృహరి వైయాకరణి బౌద్ధుఁ డనుట కిది యుపబలముగా నున్నది. కుమారిలభట్టు వాక్యపదీయకారుని నిరసించినవిధముచూడ నతఁడు కేవల బౌద్ధుఁడై యుండె ననుట కేసంశయమును లేదు.

"సుభాషితత్రిశతికర్త యన్ననో వేదాంతవిషయతత్పరుఁడైన శివభక్తుఁ డగుట నా గ్రంథమే యుద్ఘోషించుచున్నది. వేయేల? "దిక్కాలాద్యనవచ్ఛిన్న" యను నీతిశతక ప్రథమశ్లోకము ఈ కవి వేదాంతతత్పరతను రూఢికెక్కించును. దీని నాధారముగాఁగొని భర్తృహరి క్రీ. పూ. ప్రథమశతాబ్దివాఁడు కాఁడను శ్రీతెలంగుగారి వాదమింతటితో గోడ చాటగుచున్నది." అని.

భర్తృహరియు, భట్టియు

భట్టికావ్యరచయిత యగు భట్టియే భర్తృహరి యని యొక ప్రతీతి గలదు. ఈభట్టి శతకకర్త యగు భర్తృహరియా, కాక వాక్యపదీయకర్త భర్తృహరియా యను శంక పుట్టుచున్నది.

భట్టి విష్ణుభక్తుఁడు; వాక్యపదీయకర్త బౌద్ధుఁడు. కనుక భట్టి వైయాకరణిభర్తృహరి గాఁడు. ఇఁక శతకకారుఁ డగు భర్తృహరి

Vedanta.Sangraham

యగునేమో విచారింపవలసియున్నది. జనశ్రుతిని విడిచి యిరువురి చరిత్రములను జక్కఁగాఁ బరిశీలించిన నిద్దఱు నొక్కరే యనుట పొసఁగకున్నది. భర్తృహరి క్షత్రియుఁడు, భట్టి బ్రాహ్మణుఁడు. భర్తృహరిది మధ్యభారతదేశము; భట్టిది యతనికావ్యప్రమాణములనుబట్టియే వలభీరాజాస్థానము. ఈయిరువురి భాషాశైలియందును భేదములు కలవని పండితులు ప్రమాణీకరించియున్నారు. భట్టి రచనపదప్రయోజన మెఱింగినదై వ్యాకరణదోషలేశమేదియు లేక ప్రౌఢమై యర్థనిబిడమై యుండును. భర్తృహరి రచనంగూర్చి యిట్లు రూఢిగాఁ బలుకఁజాలము. కొన్నియెడల అన్వయక్లిష్టత, అసంగతాన్వయము, దుష్టపదవేశల పదప్రయోజనము నందందు గోచరించును. మఱియు భట్టి విష్ణుభక్తుఁడు; శతకకర్త శివకేశవులయందభేదప్రతిపత్తిగల యద్వైతవేదాంతి; ఐనను శివపక్షపాతము తెల్పియున్నాఁడు. పూర్వగ్రంథకర్తలీ యిరువుర కావ్యములనుండియు నుదాహరించునపుడు వానిని భిన్నకవికృతులుగా వ్యవహరించిరిగాని యేకకవికృతములుగాఁ జూపరైరి. ఇంతకన్నను బలీయములగు ప్రమాణములుగాని వాదోపపత్తులుగాని లభించునంత వఱకు నీయిరువురును భిన్నవ్యక్తులే యని నిశ్చయించుటయే యుక్తము.

బౌద్ధధర్మసూచనలు

శతకములందు బౌద్ధమతసిద్ధాంత సూచనలు కలవని కొందఱి యభిప్రాయము. బౌద్ధధర్మములను నీతులను ఉపదేశించుగ్రంథముల నుండఁదగు విశేషలక్షణము లిందేవియుఁ గానరావు. బౌద్ధములని యనుమానింపఁదగు పట్టులుసైతము రూఢియైనవి కావు. బౌద్ధమత పరిభాష యత్యల్పముగఁ గనఁబడును. బౌద్ధమతము దేశమంతట ప్రబలియుండినవిషయము నాలోచించిన దాని ప్రభావము కొద్దిగానో గొప్పగానో సార్వత్రికమై యుండకతప్ప దనుట స్ఫురించును. కనుక వాని చిన్నెలటనటఁ గనఁబడుట యొకవింత గాదు. మఱి వేదాంతదర్శన ప్రదర్శకములకు శతకత్రయమున మితిలేదు. "త్రిభువనమపి బ్రహ్మ

మనుతే," "లీయే పరబ్రహ్మణి," "పాణిఃపాత్రం," "ఏకాకీ నిస్పృహః," "మాతర్మేదిని," (చూ. వై. రా. శ్లో. 89, 99, 100) మున్నగు శ్లోకములు వేదాంతదర్శన ప్రశంసచేయునవి; "విపది ధైర్యం," "కరేశ్లాఘ్యస్త్యాగః," "శ్రోత్రం శ్రుతేనైవ" (చూ. నీ. శ్లో. 52, 53, 62) మున్నగునవి వేదాభ్యాసమునందుఁ గవికిఁ గల గౌరవమును సూచించును. కవి పరామర్శించు యోగప్రక్రియయు, దశావతారములును, గంగానదియు, హిమాలయములును అతఁడు బౌద్ధేతరుఁ డనుటనే చాటును.

రచన

కావ్యమూలమున నీత్యుపదేశ మీ భరతఖండమున ననాది సిద్ధమైన యాచారము. మహాభారతరచనమునకుసైతము పూర్వ మిట్టిది కల దనుట కందలి సూత్రప్రాయము లగు నీతివాక్యములే ప్రమాణములు. ఇట్టిరచనలకెల్లను ఆశయము ఐహికసౌఖ్యము లస్థిరము లనియు, నీతి శాంతి విరక్తులు అపేక్షణీయము లనియు ప్రబోధించుటయే. అట్టి రచనములలో నొకటి యీ సుభాషితరత్నావళి. ఈ రత్నావళి నీతి శృంగారవైరాగ్యము లను మూఁడుశతకముల సంపుటము. దీనిని లఘువుగా నొకపర్యాయము పఠించువారి కిందు దైవాయత్తసూత్ర ముద్బోధిత మనితోఁచును. అనాదిగా పునర్జన్మసిద్ధాంతము నాశ్రయించిన యీ దేశమున నీతిబోధనమునందుఁగూడ భాగ్యాయత్తత చోరవచేసికొనుట యొక వింతకాదు. కనుక భర్తృహరిరచనలందును ఆ సిద్ధాంతము తలయెత్తుకొనియున్నది. కాని సర్వమును దైవాధీన మని నమ్మి పురుషకారమును సడ్డసేయని కొందఱి మతమువంటిది కా దితనిమతము. సమస్తమును దైవాధీనమయ్యును నాదైవముసైతము కర్మానుగుణమైన ఫలమునే యిచ్చును. గావున పౌరుషమును సత్కర్మాచరణమును అత్యంతావశ్యకము లని కవి పదేపదే విస్మరింప వీలుకానివిధమున ఉద్ఘోషించి యున్నాఁడు. మఱియు కార్యారంభ మొనర్చుచో కార్యసిద్ధి యగునంత వఱకు విరమింపరా దనుట యీతని సిద్ధోపదేశము.

భర్తృహరి చాటిన సిద్ధాంతము లేవి?

వేదములందును వేదాంతసిద్ధాంతములందును ధర్మపరులకు విశ్వాస మత్యవసరము. పరబ్రహ్మమందు లయించుటయే యానంద మునకు పరమావధి. తత్సిద్ధికై ఆశాత్యాగము, వైరాగ్యానుభవము, కర్మోన్మూలమును సాధనములు. ఇవియ ముఖ్యవేదాంతసిద్ధాంతములు. కనుక భర్తృహరి వేదాంత మతావలంబకుఁ డనుట విస్పష్టము. అచ్చు టచ్చుట యోగమును, దశావతారములను, గంగను, హిమాలయమును ప్రశంసించియుండుటఁ జూడ మానవులు తమదైనఁ దినచర్యలలో నెట్టి దృష్టితో వ్యవహరింపవలె నని కవి యుద్దేశించెనో తెలియును.

పురుషుఁ డీలోకమున వాంఛింపఁదగినవానిలో నతిముఖ్యమైనది ఆత్మగౌరవము. తన్నెన్నిసంకటములు పైకొన్నను ఆత్మగౌరవమునకును స్వాతంత్ర్యమునకును లోటుపాటు కలుగనీయరా దని యెంతో మృదుల మగుభాషలో నెన్నోపట్టుల కవి వివరించెను. మానవదృష్టి లక్షింపఁ దగిన రెండవగుణము పట్టుదల, దృఢప్రవృత్తి; అభినివేశమును వ్యవసా యమును కొఱఁతవడిన నేకార్యమును సిద్ధింపదు; ధీరులు తాము పూనిన కార్యము సిద్ధినందువఱకు వదల రని రూఢిగాఁ బలికెను. కవి మన కుద్బోధింప నెంచిన మూఁడవనీతి ధర్మానుష్ఠానము, సాంఘికసేవ, పరోపకా రాదిమహిమముల వర్ణించుశ్లోకము లతిసుందరములు, భావగంభీరములు నై యున్నవి. భర్తృహరిరచనలు ధైర్యమునందు సచ్ఛీలమునందు వాస్తవాభినివేశమును పురికొల్పును. సద్గుణము లన్నిటిలో సచ్ఛీలము ఉత్తమోత్తమస్థాన మధిష్ఠించు ననుట కవిమతము. తన్మూలమున సాధింపఁ దగిన శ్రేయములను పలురీతుల వివరించియున్నాఁడు కవి.

శృంగారశతకమున సామాన్యప్రసక్తములు కామాదికములు వెన్నెల, మందమారుతము, సౌభాగ్యసంపద మున్నగునవి తరుణ వయస్కుల మనముల నెట్టిభావముల నుద్రేకింపఁజేయునో, అవి యెట్లు మనస్సును కలఁచివైచి శాంతిదూరముచేయునో, ఆభావముల వశీకరణ

Vedanta Sangraham

మొనర్చుకొని జితేంద్రియు లగుట కేది యుపాయమో కవి బహు హృద్యముగా మనసు నొప్పింపనిరీతిన వర్ణించెను.

వైరాగ్యశతకము వేదాంతసిద్ధాంతమును ప్రతిఫలింపఁజేయు చుండును. తృష్ణాచ్ఛేదన మావశ్యకము. ఐహికబంధనమునకు మూలము లోభము. వానిమూలమున ధనవంతులు మదాంధు లగుదురు; కావున వానివిషయమున జాగ్రత్తవహించుట శ్రేయము; ఇహలోకసుఖము లందు తగుల్కొని శాశ్వతపరలోకమును విస్మరించి మనశ్శాంతిని కోల్పోవుటకన్న నడవులఁజేరి శాంతమనస్కు లగుటయే పరమోత్కృష్ట మనుట కవియాశయము. వైరాగ్యతత్పరుఁడై సర్వశక్తియగు భగవం తునియందు మనస్సును లీనము గావింపఁగల్గిన సన్న్యాసి దేశపాలనము చేయు నెపమున భోగలాలసుఁ డగు రాజునకన్నను ఉత్తముఁడు; ఆత్మైక్యముచే సన్న్యాసి శాశ్వతానంద మనుభవించు ననుట యతని యుపదేశము.

శ్రీ రమేశచంద్రదత్తుగారు తాము వ్రాసిన "ప్రాచీన భారతేతి హాసము" అనుగ్రంథమున నిట్లు లిఖించియున్నారు:

"ప్రొఫెసరు లాసనుగారు భర్తృహరి శతకములంగూర్చి ప్రకటిం చిన యభిప్రాయముతో పాఠకులెల్లరు నేకీభవింతురు. భర్తృహరి శ్లోకములు సంక్షిప్తములు, సూత్రప్రాయములు ; కనుకనే యవి సర్వ జనాదరణీయములైనవి. అతనికృతులు భారతీయసారస్వతమున నుత్తమ స్థాన మలంకరించుననుట నిస్సంశయము." అని నుడివియున్నారు. శైలి సగటున సులభమైనను కొన్నియెడల సంక్షేపకార్యప్రయత్నము విస్పష్ట తను అడ్డుతగఁలును. చిన్నచిన్న శ్లోకము లన్ననో భావగంభీరములును లలితపదయుక్తములునుగ చిత్రింపఁబడుటచే నొకపరి చదివినంతనే మన మున నాటుకొనఁదగియుండును. ఈశ్లోకములను వ్యవహరింపని వా రరుదు. పెద్దవృత్తములందు సైతము దీర్ఘసమాసములు కానరావు. కొన్నిపట్టులమాత్రము శ్లోకము తుదిపాద మొక్కటే దీర్ఘసమాస

ప్రాయమైనను, దానిమూలమున శ్లోకభావము కుంటువడక గాంభీర్య యుక్తమగును; వేళలముగ ముగించుచో నంతహృద్యము కాకపో వచ్చును. దానివలన మాధుర్యమున కొక్కింత లోటు చేకూఱినను ఉద్దిష్టార్థము నిరాడంబరము సునిశితమునై మనోహర మగును. శైలి నీతి మతబోధనలకు సహజముగ నున్నది. శతకములన్నిటియందును అలంకా రములు సహజములు, అక్లిష్టములు, విషయస్ఫూర్తికి సహకారములు. భర్తృహరి తనభావములను సహృదయాహ్లాదకముగ దృష్టాంతముల నొసఁగుటలో మేలుచేయి; అతనివర్ణనలు చిత్రములు, చిత్తాకర్షకములు. అతఁడు ప్రకృతిపరిశీలనము సూక్ష్మతరదృష్టితో చేసినవాఁ డనుట నిస్సం శయము. ఇయ్యది యతనికి నీతిగర్భితరచనమునకు మిక్కిలి తోడ్పడెను. స్వోద్దిష్టకృతిని అనుపమానముగా రచించుటలో నతని దండె వేసినచేయి. దీని కతనిగ్రంథము పరమజనాదరణీయమగుటయే నిదర్శనము; అతనికి సంస్కృతసారస్వతమున నుత్తమస్థానము కలిగెను".

పాశ్చాత్యపండితులలో మేక్డొనెల్ పండితుఁడు సుభాషితత్రిశతిం గూర్చి యిట్లు పలికియున్నాఁరు.

"Scattered throughout the various departments of Sanskrit literature, are innumerable apophthegms in which wise and noble, striking and original thoughts often appear in a highly finished and poetical garb. Owing to universality of this mode of expression in Sanskrit literature, there are but few works consisting exclusively of poetical aphorisms. The most important are the two collections by the highly-gifted *Bhartrihari* entitled respectively, *Nitisataka* or century of conduct, and *Vairagya Sataka* or century of renunciation."

మోనియర్ విలియమ్సు పండితుఁ డిట్లు ప్రకటించెను.

"Numbers of wise sayings have from time immemorial, been constantly quoted in conversation. Many, thus orally

current, were of such antiquity that to settle their authorship was impossible. But occasional attempts were made to give permanence to the floating wisdom of the day, by stringing together in stanzas, the most celebrated maxims and sayings, like beads on a necklace, representing a separate topic, and the authorship of a whole series being naturally ascribed to men of known wisdom like *Bhartrihari, Chanakya,* much in the same way as the authorship of the Puranas and the *Mahabharata* was referred to the sage *Vyasa.*"

పాఠములు

ఇంతటి ప్రశంసాపాత్రమైన యీ గ్రంథరాజము పాఠభేదములచే నొప్పుట యెంతయు శోచనీయము. దాక్షిణాత్యపాఠ మని ఉదీచ్యపాఠ మని రెండుతెగలు ప్రసిద్ధమై యున్నవి. దాక్షిణాత్యపాఠమునకు మూలము ఆవంచి రామచంద్రబుద్ధేంద్రునిచే వ్యాఖ్యాతమైనది. ఉదీచ్యపాఠము రామర్షిపండితుని వ్యాఖ్య కాధారమైనది. దీనింగూర్చి ఆంగ్లవ్యాఖ్యకర్త శ్రీ ఏ. వి. గోపాలాచార్లు, యం. ఏ., బి. యల్., గా రిట్లు వ్రాసియున్నారు:

"రామచంద్రబుధేంద్రుఁడు సకల విద్యాసముద్రుఁడు; బహుశాస్త్ర నిష్ణాత. ఇతని వ్యాఖ్య కవిహృదయమును విప్పి చూపును. ఈశతకత్రయమును పద్ధతి విభాగముచేసి ప్రతిపద్ధతికి శీర్షిక నిర్ణయించినవాఁ డీతఁడే; విభజనము విషయసహజమైనది. ఇట్టి పద్ధతివిభాగము బహు ప్రశస్తమైన దని తమజీవితమును భర్తృహరిగ్రంథ పరిశీలనమునకు వినియోగించిన ప్రొఫెసరు కోశాంబిగారు స్తుతించియున్నారు. 'దిక్కాలాద్యనవచ్ఛిన్న'యను శ్లోకము శతకత్రయమునకును నాంది యగును. శ్రీ వేదాంతదేశికులవారును తమ "సుభాషితనీతి" రచనమున నిట్టి పద్ధతినే యవలంబించి పండ్రెండేసి శ్లోకములవంతున పద్ధతులేర్పఱచినారు. శ్రీ దేశికులవారు క్రీ. శ॥ 13, 14 శతాబ్దమువారుగదా! వారు బుధేంద్రుని

Vedanta. Sangraham

భర్తృహరి శతకవ్యాఖ్యను చూచి యుండఁబోలును,'' అని వివరించిరి. దీనింబట్టి చూడ రామచంద్రబుధేంద్రుఁడు 12 వ శతాబ్దమువాఁడై యుండవచ్చు నని తోఁచును.

ఈ రామచంద్రబుధేంద్రుఁడు గోదావరీనదిశాఖ యగు ఆత్రేయి తీరమున నుండు కంజలూరు గ్రామవాసి; శాండిల్యగోత్రుఁడు. వ్యాఖ్యా నాంత గద్యయందు ఇట్లు వివరించియున్నాఁడు: "ఇతి శ్రీమత్పరమ యోగీంద్ర బృన్దమానస మిళన్మిళిన్ద సందోహామన్దానన్ద లాభాభినందిత రఘునందన చరణారవింద మకరందా స్వాదన కందళిత సారసారస్వతేన అఖండతపః ప్రచండమండలేశ్వర శాండిల్య మహాముని గోత్రావతంస స్యా వంచాన్వయసుధా పారావారపారి జాతస్యధన్వ న్తర్యా వతారా న్తర స్యాయుర్వేద ప్రముఖ నిఖిలవిద్యానవద్య గద్యపద్య నిర్మాణ చాతురీ ధురీణ సకలకవికులసార్వ భౌమస్యకొణ్డోజీ పండితవర్యస్య తనూజేన గం గాంబికాగర్భర త్నాకరసుధాకరేణ రామచంద్రబుధేన్ద్రేణవిరచితాయాం సుభాషితత్రిశతీవ్యాఖ్యాయాం సహృదయానన్ది న్యాఖ్యాయాం వ్యాఖ్యానం సంపూర్ణమ్." ఇతఁడు చంపూరామాయణమును వ్యాఖ్యానించియున్నాఁడు. ఇతనికి మోహానబిల్వమంగళుఁ డను నామాంతరము కలదు.

ఇటీవల సుభాషితత్రిశతి ముద్రణములు ఆంగ్లవ్యాఖ్యాభాషాంతరీ కరణములతో నెన్నో వెలువడినవి. వానిలో ముఖ్యమైనవి గోపీనాథుఁడు, అళసింగరాచార్యులు, కాళేపండితుఁడు, తెలంగు అనువారి వ్యాఖ్యలు. బోలక పండితుఁడు, టానీపండితుఁడు, బి. హెచ్. వార్తాంపండితుఁడు, పీటర్సక అనువారు విదేశీయులు. అన్నియు నాంగ్లభాషలోనివి. వీనియన్నిటికన్నను మిన్నయై కవిహృదయమును వ్యాఖ్యాతృ భావమును చక్కని పరిశీలనవిమర్శనములకు గుఱిచేసి రచించినట్టిది శ్రీ గోపాలాచార్ల ఆంగ్లానువాదవ్యాఖ్యలు. ఇప్పటి వావిళ్లవారి ప్రచు

రణము చాలమిన్నయైనది. ఆంధ్రానువాదకులలో ఎలకూచి బాలసరస్వతి, పుష్పగిరితిమ్మన, ఏనుఁగులక్ష్మణకవి యనువారు ముఖ్యులు. క్రీ. శ॥ 1651-వ సం॥ నాటికే ఆబ్రహామురోజరు దీనిని డచ్చిభాషలోనికి పరివర్తనము కావించెను.

ఈ పీఠికవ్రాయుతరుణమును నాకుఁ గల్పించిన, భాషోద్ధారక బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారికి నే నెంతయు కృతజ్ఞుఁడను.

వేదము లక్ష్మీనారాయణశాస్త్రి.

Vedanta. Sangraham

శ్లోకసూచిక



vedantaSangraham

Vedanta Sangraham

Vedanta Sangraham

Vedanta.Sangraham

శ్రీ ర స్తు.

భర్తృహరిసుభాషితము

నీతిశతకము

వ్యాఖ్యాన పీఠిక.

వన్దేఽహం రఘునన్దనాఙ్ఘ్రిసరసీజాతద్వయీమద్వయా
మన్దానన్దమరన్దబిన్దులహరీసందోహనిష్యన్దినీమ్,
యత్రేన్దిన్దిరజాతవన్మునిమనోబృన్దం కృతస్వాశ్రయం
కాఙ్క్షత్యున్దిలతా మవిన్దత పరానన్దావబోధోదయాత్.

శ్రీమాం స్త్రైలిఙ్గదేశే స జయతి విబుధశ్రేణికోటీరకోటీ
కోటీమాణిక్యభూతాగణితగుణగణోఽఖణ్డపాణ్డిత్యశౌణ్డః,
ధీరః శాణ్డిల్యగోత్రః సకలకవికులాహ్లాదిసూక్తిప్రవీణో
వీణోదాహార్యవిద్యావివరణనిపుణో రామచన్ద్రో బుధేన్ద్రః.

వేదాన్తోదన్త చిన్తా మతనుత చతురేణాన్తరేణాకుతర్కం
తర్కం చాతర్కయద్యః ఫణిపతివచసాం సారమాదత్త యోగే,
యోగేయః సాంఖ్యసంఖ్యాగమసమయవిధావప్యలం తన్త్రవిద్యా
విద్యో యామిన్యధీశః స్ఫురతి నిరుపమో వఞ్చవంశామ్బురాశౌ.

విప్రేణాభూతపూర్వం ఫలమధితపసాఽలమ్భి సూర్యప్రసాదా,
ల్లబ్ధ్వా తస్మాత్ స్వయం తత్ ప్రచురతరజరాపఞ్చతాకుఞ్చనాఢ్యమ్,
హిత్వా మోహం స్వకాన్తాస్వతివిమలధియా తం నిషేవ్యాత్తభవ్యో,
యోగీన్ద్రో భర్తృహార్యాహ్వయ ఇహ కురుతేఽద్యాపి విద్యావిలాసమ్.

సోఽహమేతత్ప్రణీతాయాః సుభాషితకృతేః కృతీ,
కుర్వే సహృదయానన్దిన్యాఖ్యాం వ్యాఖ్యాం సతాం ముదే.

వ్యాకుర్వన్తి నిబద్ధగౌరవభయాన్నైవ స్ఫుటం యుక్తిభి
ర్యే తేఽధ్యేతృజనప్రతారణపరాః కా నైపుణీ వా తతః?
వైఖర్యా వచసాం కవీశహృదయం ప్రఖ్యాపయన్నన్వయ
ద్వారైవాహమిహాఖిలం ప్రవివృణోమ్యుక్తిప్రజోజ్జృమ్భితమ్

Vedanta Sangraham

ఇహ ఖలు తత్రభవా నశేషవిశేషసారపారదృశ్వా విశ్వాతిశాయిగుణగరిమావతారో భర్తృహరినామా మహాయోగీశ్వరో నిజయోగమహిమానుసారేణ కరతలామలకీకృతాఖిల విరిఞ్చిప్రపఞ్చ స్తృణకణమివ జగజ్జాల మాలోకయన్ పరమకారుణికో లోకవ్యవహారపరిజ్ఞానభిన్నాన్తఃకరణః లోకానుజిఘృక్షయా నీతి శృఙ్గార వైరాగ్య వర్ణనప్రఖ్యం సుభాషితత్రిశత్యాఖ్యం కంచిత్ ప్రబన్ధం ప్రారంభమాణ స్తత్పరిపన్థినిర్మథన ద్వారా పరిసమాప్తిప్రచయగమనలక్షణం ఫలమాశాసానః శిష్టాచారపరిప్రాప్తి విశిష్ట పరజ్యోతీరూపేష్టదేవతానమస్కారాకారం మఙ్గళమాదౌ నిబధ్నాతి.

మంగళాచరణము

అవతారిక. గ్రంథాదిని మంగళాచరణము జేయుట కవిసంప్రదాయ మయినందున, 'భర్తృహరి' యనుకవి 'భర్తృహరిసుభాషితము' అనుగ్రంథమును రచింపఁబూని మొదట జ్ఞానానందమయుఁడగు సర్వేశ్వరునకు నమస్కరించుచున్నాఁడు:—

శ్లో. దిక్కాలాద్యనవచ్ఛిన్నానన్తచిన్మాత్రమూర్తయే,
స్వానుభూత్యేకమానాయ నమః శాన్తాయ తేజసే. 1

వ్యా.—దిగితి.—దిశః. ప్రాచ్యాది దిక్ప్రదేశాః - కాలాః భూతభవిష్యద్వర్తమానరూపాః - ఆదిశబ్దసంగృహీతాని వస్తూని - తథా చ దిక్కాలా ఆదయో యేషాం తాని దిక్కాలాదీని - తద్గుణసంవిజ్ఞానబహువ్రీహిః - అన్యథా తేషామప్రాధాన్యేన వినాభావే శాస్త్రవిరోధః స్యాత్ - తై రనవచ్ఛిన్నా అపరిక్లృప్తా - విభుత్వాన్నిత్యత్వాదేకత్వాచ్చ దేశతః కాలతో వస్తుతశ్చాపరిచ్ఛిన్నేత్యర్థః - అత ఏ వానన్తా-పరిమితా త్రివిధపరిచ్ఛేదశూన్యత్వా దఖణ్డాదణ్డాయమా నేత్యర్థః - ఏతేన సజాతీయ విజాతీయ స్వగత భేదత్రయ రాహిత్య మర్థాత్ సూచిత మితి విజ్ఞేయమ్ - ఆనన్దేతి పాఠే ఆనన్దచిచ్ఛబ్దయో ర్ద్వన్ద్వాన్తే శ్రూయమాణో మాత్రశబ్దః ప్రత్యేకం సంబధ్యతే - తథా చానన్దమాత్రా ఆనన్దమయీ చిన్మాత్రా జ్ఞానఘనా చ - చిదేకరసేతి యావత్ - తాదృశీ మూర్తి స్తస్యై తద్రూపాయేత్యర్థః, 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ.' 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ.' 'విజ్ఞానమానన్దం బ్రహ్మ.' 'ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్.' 'ఆనన్దమయోఽభ్యాసాత్.' 'సత్యం జ్ఞానమనన్తం యత్ సానన్దం బ్రహ్మ కేవల మి' త్యాది శ్రుతిస్మృతికదమ్బక మత్ర ప్రమాణ మితి భావః. నాత్ర బహువ్రీహి రాశ్రయణీయః. అన్యథా, 'ఇకోఽచి విభక్తా' వితి నుమి 'మూర్తినే' ఇతి స్యాత్; న చ 'తృతీయాదిషు భాషితపుంస్కం పుంవ ద్గాలవస్యే'తి

పుంవద్భావ ఇతి వాచ్యమ్, మూర్తిశబ్దస్య నియతస్త్రీలిఙ్గత్వే నాభాషితపుంస్కత్వాత్; తస్మా ద్యథాశ్రుత మేవ సాధు మన్తవ్యమ్; భాషితపుంస్కత్వ స్యానిత్యత్వవివక్షాయాన్తు బహువ్రీహివిహితే తదా న కాఽ ప్యనుపపత్తి 'రితి సర్వం సుస్థమ్; తథా స్వానుభూతి రాత్మానుభవ - ఏవ ఏకం ముఖ్య మద్వితీయం వా - మానం స్వప్రకాశసాధనం - యస్య తస్మై; స్వయంప్రకాశసంవిద్రూపత్వా దస్య ప్రదీపవత్ స్వపరప్రకాశకతయా స్వసాక్షాత్కారే స్వానుభవ ఏవ ప్రమాణం, న ఘటాదేరివ చక్షురాది ప్రామాణికత్వమితి భావః. ఏతేన వృత్తివిషయత్వమేవ న తు ఫలవిషయత్వమిత్యవధేయమ్; తదుక్త మాచార్యైః —

'స్వబోధేనాన్యబోధేచ్ఛా బోధరూపతయాత్మనః.
న దీపస్యాన్యదీపేచ్ఛా యథా స్వాత్మప్రకాశనే.' ఇతి;

తథా శాన్తాయ అవిద్యాతత్కార్యసమ్బన్ధశూన్యత్వాత్, ప్రసన్నాయ—'నిష్కళం నిష్క్రియం శాన్త మి' త్యాదిశ్రుతేః, తేజసే జ్యోతిరూపాయ, బ్రహ్మణే, నమః ప్రహ్వీభావః, 'నమః స్వస్తీ' త్యాదినా చతుర్థీ.

అత్ర మఙ్గళాదీని మఙ్గళమధ్యాని మఙ్గళాన్తాని శాస్త్రాణి ప్రథన్తే, వీరపురుషకాణ్యాయుష్మత్పురుషకాణి చ భవన్తి, అధ్యేతారశ్చ ప్రవక్తారో భవన్తీ'తి భగవద్భాష్యకారవచనప్రామాణ్యాత్, 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశోవాఽపి తన్ముఖ' మిత్యాది దణ్డివచనా చ్చాదౌ నమస్కారరూప, మన్తే పరబ్రహ్మస్మరణలక్షణం చ, మధ్యే తదుభయాత్మకం చ, మఙ్గళ మాచరిత మిత్యవగన్తవ్యమ్; 'అథ శబ్దానుశాసన మి'త్యాదౌ సర్వత్ర శాస్త్రారమ్భే మఙ్గళార్థత్వేనాథశబ్దప్రయోగదర్శనాత్, తస్య తదర్థకత్వం చ; ని. 'మఙ్గళానన్తరారమ్భ ప్రశ్న కార్త్స్న్యే ష్వథో అథే' త్యభిధానాత్;

'ఓంకారశ్చాథశబ్దశ్చ ద్వావేతౌ బ్రహ్మణః పురా,
కణ్ఠం భిత్త్వా వినిర్యాతౌ; తేన మాఙ్గళికా వుభౌ.'

ఇతి స్మరణాచ్చ; తచ్చ నిర్విఘ్నం ప్రారిప్సితపరిసమాప్తికామే నావశ్యం కర్తవ్యమ్; 'పరిసమాప్తికామో మఙ్గళ మాచరే ది' త్యనుమితశ్రుతిబోధిత కర్తవ్యతాకత్వాత్, అనుమానం చ:—మఙ్గళం వేదబోధితకర్తవ్యతాక మలౌకికావిగీతశిష్టాచారవిషయత్వాత్, దర్శాద్యాచారవ, దిత్యన్వయవ్యతిరేకాభ్యామ్. తస్య కారణత్వానిశ్చయాత్ కథ మావశ్యకర్తవ్యతాకత్వమ్? తథా హి, శబరభాష్యాదౌ కృతేఽపి మఙ్గళే సమాప్తే రజ్ఞాత

త్వాత్, కిరణావళ్యాదావకృతేఽపి జాతత్వా, దితి చేత్, సత్యం, క్వచిద్విఘ్నబాహుళ్యేన తత్సమసంఖ్యాకమఙ్గళాభావాత్, క్వచిత్ ప్రాచీనమఙ్గళ బాహుళ్యాచ్చ, వ్యత్యయః ఇత్యలమతిప్రసక్తేన.

అత్ర చారుత్వేన యథావద్వస్తువర్ణనాత్ స్వభావోక్తి రలంకారః - 'స్వభావోక్తి రసౌ చారు యథావద్వస్తువర్ణన' మితి లక్షణాత్. శ్లోకాఖ్య మేతదానుష్టుభం వృత్తమ్.

'పఞ్చమం లఘు సర్వేషు, సప్తమం ద్విచతుర్థయోః,
గురుషష్ఠం చ సర్వేషా, మేతచ్ఛ్లోకస్య లక్షణమ్.' ఇది వచనాత్.

టీక. దిక్కా... ర్తయే - దిక్ = దిక్కు, కాల = కాలము, ఆది = మొదలగు వానిచే, అనవచ్ఛిన్న = నియమింపఁబడని, (అనఁగా: సర్వకాలములందు నంతట వ్యాపించి యున్న అనుట.) అనంత = అంతములేని, చిన్మాత్ర = జ్ఞానమే, మూర్తయే = స్వరూపముగాఁ గలదియు (లేక, చిన్మాత్ర = జ్ఞానమే అయిన, మూర్తయే = స్వరూపమును,) స్వా...మానాయ - స్వ = తనయొక్క, అనుభూతి = అనుభవమే, ఏక = ముఖ్యమయిన, మానాయ = ప్రమాణముగాఁ గలదియు, శాంతాయ = ప్రసన్నమైనదియును (అగు), తేజసే=జ్యోతికి (అనఁగా: స్వయంప్రకాశమగు పరబ్రహ్మమునకు), నమః=నమస్కారము.

తా. దేశకాలాది పరిమితిలేక జ్ఞానమాత్రస్వరూపమై అనుభవము చేతనే యెఱుంగఁదగినదై శాంతమయిన జ్యోతిస్స్వరూపమగుపరబ్రహ్మమునకు నమస్కారము

క. అచ్ఛము దిక్కాలాద్యన
వచ్ఛిన్నానంతచిద్ధ్రిశవఘనంబు నిజ
స్వచ్ఛానుభూతిమానము
సచ్ఛాంతము తేజమే నశజస్రముఁ దలఁతున్.

మూర్ఖపద్ధతి

అవ. గ్రంథకర్త నీతిశతకమున మూర్ఖపద్ధతి నారంభించుచు, ముందు "మంచి మాటచెప్పిన వినువారు అరుదు" అనుచున్నాఁడు:—

శ్లో. బోద్ధారో మత్సరగ్రస్తాః ప్రభవః స్మయదూషితాః,
అబోధోపహతాశ్చాన్యే జీర్ణ మఙ్గే సుభాషితమ్. 1

vedanta.sangraham

వ్యా.—ప్రబన్ధస్యాస్య వివిధస్వరూపపరిజ్ఞానార్థం తత్తత్పద్ధతి నిబన్ధనతయా చికీర్షితత్వాత్, తత్ర మూర్ఖవిద్వత్పద్ధత్యో ర్వ్యావర్తకభావస్యావిశిష్టేనోభయత్వే నిరూపణే సంప్రాప్తే, ప్రాథమ్యే ముఖ్యప్రసఙ్గసఙ్గత్యో రన్యతరస్యాభావా, దశోకవనికాన్యాయప్రాయత్వా, చ్చాదౌ మూర్ఖపద్ధతిం వర్ణయితు మారభతే. తత్ర ప్రథమం సహృదయాభావాత్ సుభాషితస్య వక్తు మనవకాశ ఇత్యాహ—బోద్ధార ఇతి.— బోద్ధారః పరిజ్ఞాతారః * 'బుధ అవగమన' ఇత్యస్మాద్ధాతో స్తృచ్, మత్సరే ణాసూయయా పరోత్కర్షాసహనేన - గ్రస్తాః సమాక్రాన్తాః - తే న హృదయాళవః అతో నానుమోదన్త ఇతి భావః, ప్రభవో రాజానః, స్మయదూషితాః గర్వదుర్వినీతాః - న తు వినయప్రహ్వాః - అతో న శృణ్వన్తీతి భావః, అన్యే ఉక్తోభయవ్యతిరిక్త జనాః. అబోధే నాజ్ఞానేన - ఉపహతా నష్టాత్మాన - స్తే న త్వధికారిణః - అత స్తేషా మాకర్ణనయోగ్యతాఽపి నాస్తీతి భావః, తస్మాత్ సుభాషితం సాధుభాషణం - ప్రియవచనమితి యావత్ - నపుంసకే భావే క్తః, అఙ్గేఽన్తరఙ్గే జీర్ణమన్తర్హితం - న త్వద్యాపి బహిః ప్రవృత్తమ్—తథాఽపి వక్ష్యామీతి వాక్యశేషః. వృత్తం పూర్వవత్.

టీ. బోద్ధారః = తెలిసినవారు, మత్సరగ్రస్తాః = (వీఁడును మహాపండితుఁడువలెఁ బ్రసిద్ధినిబొందనా? యని) అసూయచే నాక్రమింపఁబడినవారు; ప్రభవః = దొరలు, స్మ...తాః = స్మయ = (మాకొకఁడు చెప్పువాఁడును మేము వినువారలమునా? మాకుఁ దెలియదా? యను) గర్వముచే, దూషితాః = చెడఁగొట్టఁబడినవారు, అన్యేచ = మఱి తక్కిన వారలో, అబో...తాః-అబోధ = అజ్ఞానముచే, ఉపహతాః = అణఁగఁగొట్టఁబడిన వారలు; సుభాషితం = మంచిమాట, అంగే = అంతరంగము (భావము) నందే, జీర్ణం = క్షయించినది.

తా. తెలిసినవారలు అసూయతో నున్నారు. ప్రభువులు గర్వాంధులు. సామాన్యులకు వినునంతటి తెలివి లేదు. కావున నేను చెప్పఁదలఁచిన సుభాషితము నాయందే అణఁగిపోయినది.

తే. బోద్ధ లగువారు మత్సరపూర్ణమతులు
ప్రబలగర్వవిదూషితుల్ ప్రభువు లెన్న
నితరమనుజు లబోధోపహతులు గాన
భావమున జీర్ణ మయ్యె సుభాషితంబు.

అవ. "తెలిసీ తెలియనివాని రంజింపఁజేయుట అశక్యము" అనుచున్నాఁడు:—

Vedanta Sangraham

శ్లో. అజ్ఞః సుఖమారాధ్యస్సుఖతరమారాధ్యతే విశేషజ్ఞః,
జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాఽపి నరం న రంజయతి. 2

వ్యా.—నను కీదృశో మూర్ఖః? యతస్తత్స్వరూపం నిరూప్యతే, తత్రాహ.—అజ్ఞ ఇతి.—న జానాతీత్యజ్ఞః అకించిజ్జ్ఞః మూఢ ఇతి యావత్, సుఖమక్లేశేన, ఆరాధ్యః సమాధేయః - తస్యోపదేశమాత్రేణైవ విస్రమ్భసమ్భవాదితి భావః, విశేషం జానాతీతి విశేషజ్ఞః తత్త్వవేత్తా, సుఖతర మత్యన్తానాయాసే నేత్యర్థః - 'ద్వివచనవిభజ్యే' త్యాదినా తరప్ప్రత్యయః, ఆరాధ్యతే సమాధీయతే - తద్బుద్ధేః సర్వదా విశేషగ్రహణమాత్రపర్యవసానాదితి భావః, కిం తు, జ్ఞానం శాస్త్రజన్యసంవిత్ తస్య లవేన దుర్విదగ్ధం పణ్డితమానినం, నరం, మూర్ఖజన మిత్యర్థః. బ్రహ్మాఽపి కర్తుమకర్తు మన్యథా కర్తుం సమర్థ శ్చతుర్ముఖోఽపి - కిము తాన్య ఇతి భావః, న రఞ్జయతి రఞ్జయితుం న - శక్నోతి - తన్మనసః సూక్తిసహస్రైరపి సమాధానాసంభవాదితి భావః, ఉక్తోభయ మధ్యస్థో మూర్ఖ ఇతి ఫలితార్థః.

రఞ్జనసంబన్ధే ఽప్యసంబన్ధాభిధానా దతిశయోక్తిభేదః. 'అజ్ఞో' 'విశేషజ్ఞ' ఇత్యత్ర చ 'ఆతోఽనుపసర్గే క' ఇతి కప్రత్యయో, న 'త్విగుపధజ్ఞే' త్యాదినా కప్రత్యయః; అత ఏవాహ భగవాన్ కాత్యాయనః 'అకారాదనుపసర్గాత్ కర్మోపపదో భవతి విప్రతిషేధే నే' తి వార్తికవ్యాఖ్యానే భాష్యకారేణార్థజ్ఞ శబ్ద ముదాహృత్యాస్యార్థస్య సమర్థనాత్; ఏతచ్చాసకృదుక్తం మదీయశృఙ్గారశృఙ్గాటకేఽపి - 'రుక్మిణీరసమయం సమయజ్ఞః' ఇత్యాదిషు; ఏవముత్తరత్రాపి ద్రష్టవ్యమ్. ఆర్యావృత్తభేదోఽయమున్నేయః; ఉత్తరత్రాపి భేదాన్తరాణ్యున్నేయాని.

టీ. అజ్ఞః = తెలియనివాఁడు, సుఖం = సులువుగా, ఆరాధ్యః = సేవింప (బోధింప) శక్యమైనవాఁడు, విశేషజ్ఞః = విశేషము నెఱిఁగినవాఁడు, సుఖతరం = మిక్కిలి సులువుగా, ఆరాధ్యతే = సేవింప (బోధింప)ఁ బడుచున్నాఁడు, జ్ఞాన...దగ్ధం - జ్ఞాన = తెలివియొక్క, లవ= లేశముచేత(ఇంచుక తెలివిచేత ననుట), దుర్విదగ్ధం=(నేనే పండితుఁడ నని)గర్వించిన, నరం=మనుష్యుని, బ్రహ్మా అపి=బ్రహ్మయు, న రంజయతి=రంజింపఁ (ఒప్పింప)ఁ జేయలేఁడు.

తా. తెలియనివానికి సులభముగఁ దెలుపవచ్చును. చక్కఁగఁ దెలిసినవానికి సమాధానము చెప్పుట మఱింత సులభము. స్వల్పజ్ఞానము కలిగి సర్వజ్ఞుఁడ నని గర్వపడువానిని సృష్టికర్తయగు బ్రహ్మయు రంజింపఁ జేయ నేరఁడు.

vedanta.Sangraham

క. తెలియనిమనుజాని సుఖముగఁ
దెలుపం దగు సుఖతరముగఁ దెలుపఁగ వచ్చున్
దెలిసినవానిం దెలిసియుఁ
దెలియనినరుఁ దెల్ప బ్రహ్మదేవునివశమే?

అవ. "మూర్ఖుని మెప్పించుట యశక్యము" అనుచున్నాఁడు:—

శ్లో. ప్రసహ్య మణిముద్ధరేన్మకరవక్త్రదంష్ట్రాన్తరా
త్సముద్రమపి సంతరేత్ప్రచలదూర్మిమాలాకులమ్,
భుజఙ్గమపి కోపితం శిరసి పుష్పవద్ధారయే
న్నతు ప్రతినివిష్టమూర్ఖజనచిత్తమారాధయేత్. 3

వ్యా.—అథ ద్వాభ్యాం మూర్ఖజనచిత్తస్య దురారాధ్యతా మాహ — ప్రసహ్యేతి—మకరః శింశుమారాఖ్యో జలగ్రాహవిశేషః - తస్య వక్త్రే వదనగహ్వరే - దంష్ట్రాణాం నిశితాగ్రదశనవిశేషాణామ్ - అన్తరాత్ అన్తరాళాత్ - అతిసంకటాదిత్యర్థః, ప్రసహ్య బలాత్కారేణ, మణిం రత్నం - దురుద్ధర మపీతి భావః, ఉద్ధరేదుద్ధర్తుం శక్నుయాత్, జన ఇతి శేషః, కేనచి దవధానే నానయే దిత్యర్థః, తథా ప్రచలన్తో దోలాయమానాః - యే ఊర్మయ స్తేషాం - మాలాభిః పరమ్పరాభిరాకులమ్ ఉల్లోలోజ్జృమ్భిత మిత్యర్థః, సముద్రమపి - దుస్తరమ పీతి భావః, సంతరేత్ సమ్య క్తరితుం శక్నుయాత్ - కేనచిత్ప్లవనసాధనేనేతి భావః, లఙ్ఘయేదితి పాఠే హనుమానివ కేనచిచ్ఛక్తివిశేషేణ లఙ్ఘితుం శక్నుయా దిత్యర్థః, తథా కోపితం సంజాతకోపం - కోపవశాత్ సఫూత్కారం జిహ్వయా సృక్వప్రాన్తా లేలిహాన మిత్యర్థః - 'తదస్య సంజాతం - తారకాదిభ్య ఇతచ్' ఇతీతచ్ప్రత్యయః - తారకాదిరాకృతిగణః, భుజఙ్గం సర్పమపి - దుర్ధరమపీతి భావః. శిరసి కేశపాశే, పుష్పేణ తుల్యం పుష్పవత్ - పుష్పవ్రజ 'మివేత్యర్థః - 'తేన తుల్యం క్రియా చేద్వతి' రితి వతిప్రత్యయః, ధారయేత్ ధారయితుం శక్నుయాత్ - మణిమన్త్రాదిసాధనే వేతి భావః, కిం తు ప్రతినివిష్ట మభినివేశాక్రాన్తం - దురాగ్రహావిష్టమితి యావత్ - మూర్ఖజనస్య దుర్విదగ్ధస్య - చిత్తం, నారాధయేత్ ఆరాధయితుం సమాధాతుం న శక్నుయాత్ - ఉపాయాలాభాదితి భావః, మకరదంష్ట్రాన్తరస్థమణ్యుద్ధరణాది ప్రాయం మూర్ఖజనచిత్తసమారాధన మితి శ్లోకార్థః.

టీ. మకర...తరాత్ - మకర = మొసలియొక్క, వక్త్ర = నోటిలోని, దంష్ట్రా = కోఱలయొక్క, అంతరాత్ = నడుమనుండి, ప్రసహ్య = బలాత్కారముగా (అడ్డఁగా

మిగుల నొప్పించి యనుట), మణిం = ముత్యమును, ఉద్ధరేత్ = పెకలించినను పెకలించును. ప్రచ...కులం-ప్రచలత్ = మిక్కిలి కదలుచున్న, ఊర్మి = తరంగములయొక్క, మాలా = పంక్తులచే, ఆకులం = కలఁతనొందిన (అనఁగా: ఎట్టి యీఁతగానికిని ప్రవేశింప నశక్య మనుట), సముద్రమపి=సముద్రమునైనను, సంతరేత్ =దాఁటినను దాఁటవచ్చును. కోపితం = (కఱచి చంపునట్లు) కోపము గలిగింపఁబడిన, భుజంగమపి = పామునుసైతము, శిరసి=తలయందు, పుష్పవత్ =పుష్పమువలె, ధారయేత్ =ధరించినను ధరింపవచ్చును (కాని) ప్రతి...చిత్తం - ప్రతినివిష్ట = మొండిపట్టుపట్టిన, మూర్ఖజన = మొఱకు మానిసియొక్క, చిత్తం = మనస్సును, న ఆరాధయేత్ = సేవింపఁ (ఒప్పింపఁ) జాలఁడు.

తా. మొసలినోటిలోని కోఱలనడుమ నుండు రత్నము (ముత్యము)నైనను ప్రయత్నించి బయటికిఁ దీసుకొనవచ్చును. పెద్దయలలు గల సముద్రమునైనను దాఁటవచ్చును. కోపముచేత బుసవెట్టు పాము నైనను పూలదండవలె శిరమునఁ దాల్పవచ్చును; కాని దురాగ్రహాము చేత మూర్ఖుఁ డయినవానిమనమును సమాధానపెట్టుట సాధ్యము కాదు.

చ. మకరముఖాంతరస్థ మగుమానికముం బెకలింప వచ్చుఁ బా
యక చలదూర్మికానికరమైన మహానధి దాఁట వచ్చు మ
స్తకమునఁ బూవుదండవలెఁ సర్పమునైన ధరింప వచ్చు మ
చ్చిక ఘటియించి మూర్ఖజనచిత్తముఁ దెల్ప నసాధ్య మేరికిన్.

అవ. పై విషయమునే ప్రకారాంతరముగ వివరించుచున్నాఁడు:—

శ్లో. లభేత సికతాసు తైలమపి యత్నతః పీడయన్
పిబేచ్చ మృగతృష్ణికాసు సలిలం పిపాసార్దితః,
కదాచిదపి పర్యటన్ శశవిషాణమాసాదయే
న్న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్తమారాధయేత్. 4

వ్యా. ఏవం దుర్లభవస్తుసాధనే దుష్కరకార్యకరణే చ సంభావనయా శక్తి రుక్తా, న మూర్ఖచిత్తప్రసాధనే, ఇదానీ మత్యన్తదుర్లభవస్త్వపి ప్రసాధయే న్న తు తచ్చిత్త మిత్యాహ.—లభేతేతి.—యత్నతః కుతశ్చిత్ప్రయత్నాత్ - పఞ్చమ్యాస్త సిల్, పీడయన్ కేనచి ద్యన్త్రేణ సమ్మర్దయన్, సికతాసు వాలుకాస్వపి - కాల క్రమేణాప్యస్తస్నేహాసాదికరణభూతా స్వపీతి భావః, తైలం స్నేహం, లభేత లబ్ధుం శక్నుయాత్ - 'స్నేహనే తైల' మిత్యనుశాసనా న్నాత్ర తిలసంబన్ధిత్వాశఙ్కా-కళ

జ్యావతార ఇతి ద్రష్టవ్యమ్, తథా పాతుమిచ్ఛా పిపాసా - 'పా పానే' ఇత్యస్మాద్ధాతోః సన్నన్తాత్ స్త్రియా మప్రత్యయే టాప్ - తయా అర్దితః పీడితః తృష్ణాతురః సన్నిత్యర్థః, మృగతృష్ణికాసు చ మరుమరీచికాస్వపి వా - జలభ్రమమాత్రదాయినీ ష్వపీతి భావః—మృగతృష్ణాశబ్దాత్ స్వార్థే కప్రత్యయే - 'ప్రత్యయస్థాత్ కాత్ పూర్వ స్యాత ఇ దా ప్యసుపః' ఇ తీ కారః, సలిలం జలం, పిబేత్ పాతుం శక్నుయాత్ "పాఘ్రా ధ్మే - త్యాదినా పిబతేః పిబాదేశః, తథా పర్యటన్ తత్ర తత్ర వనాన్తరే సంచరన్, కదాచిత్ కస్మింశ్చిత్ సమయే, శశస్య మృగవిశేషస్య - విషాణం శృఙ్గమపి - వాఙ్మాత్రగోచరమపీతి భావః, ఆసాదయే దధిగన్తుం శక్నుయాత్. (న తు ప్రతినివిష్టేత్యాది పూర్వవత్). సికతాత్తైలలాభాదివదత్యన్తదుర్ఘటం మూర్ఖచిత్తసమాధానమితి భావః; మృగతృష్ణికాజలశశవిషాణయోర్గగనారవిన్దవన్ధ్యాపుత్రవదత్యన్తాసంగతత్వముక్తం సురేశ్వరవార్తికే—

'మృగతృష్ణామ్భసి స్నాతః ఖపుష్పకృతశేఖరః,
ఏష వన్ధ్యాసుతో యాతి శశశృఙ్గధనుర్ధరః. ఇతి.

పద్యద్వయేఽప్యస్మిన్ మణిముద్ధరేదిత్యాదౌ 'శకి లిఙ్చే' తి శక్యార్థే విధిలిఙ్; తథా అపిశబ్దః సముచ్చయే, 'సంభావనాయాం చేత్' తదనువాద ఇతి వివేకః; ఉభయథాఽప్యనుశాసనసంభవాత్, ప్రకృతార్థోపపత్తే శ్చ; యథాహామరసింహః—'గర్హాసముచ్చయప్రశ్నశఙ్కాసంభావనాస్వపి' తి; అత్ర 'సముద్రమపి లఙ్ఘయే' దిత్యుదాజహార స్వామీ.

అత్ర మణ్యుద్ధరణాద్యసంబన్ధేఽపి తత్సంబన్ధాభిధానా దతిశయోక్తిః.

శ్లోకద్వయమేతత్ పృథ్వీవృత్తమ్; తదుక్తం కేదారేణ వృత్తరత్నాకరే—'జసౌ జసయలావసుగ్రహయతిశ్చ పృథ్వీ గురు' రితి. అత ఏవ 'సికతాసు తైల' మిత్యత్ర, 'మృగతృష్ణికాసు సలిల' మిత్యత్ర 'మూర్ఖజనచిత్త' మిత్యత్ర చ, అష్టమవర్ణే విహితస్య విచ్ఛేదస్యాభావా ద్యతిభ్రష్టం నామ దోషః. ఇమమేవ కేచి దపస్థయతిం వదన్తి; తదుక్తం విద్యానాథేన—'యత్రస్థానే యతి భ్రంశ స్తద్యతిభ్రష్టముచ్యతే' ఇతి.

'క్వచిత్పదమధ్యే తు యతిమిచ్ఛన్తి సూరయః,
యత్ర పూర్వాపరౌ భాగౌ స్యాతామేకైకవర్ణగౌ.'

ఇతి దత్తిలవచనమపి సమాధాతుం న శక్నోతి; పూర్వాపరభాగయో రేకవర్ణగతత్వాభావాత్; నిరంకుశాః ఖలు కవయో భవన్తి సర్వపథీనాః ఇత్యలమతిప్రసక్త్యేన.

టీ. యత్నతః = ప్రయత్నమువలన (అనఁగాః యంత్రములో వేసియేనియు). సికతాసుఅపి = ఇసుకయందు సైతము, తైలం = నూనెను, లభేత = పొందినను పొందును,

vedanta.sangraham

(కించ = మఱియు), పిపాసార్దితః = దప్పిచేఁ బీడింపఁబడినవాఁడు, మృగతృష్ణికాసు = ఎండమావులలో, సలిలం=నీటిని, పిబేత్ = త్రాగినను త్రాగును. పర్యటన్ = తెగతిరుగుచు, కదాచిదపి = ఒకానొకవేళ, శశవిషాణం = కుందేటికొమ్మును, ఆసాదయేత్ = పొందినను పొందును. (కింతు = కాని), ప్రతినివిష్టమూర్ఖజనచిత్తం = మొండిపట్టుపట్టిన మొఱకు మానిసి మనస్సును, న ఆరాధయేత్ = మెప్పింపఁజాలఁడు.

తా. ప్రయత్నపడి ఇసుకనుండి కూడ చమురు తీయవచ్చును. ఎండమావులందు సైతము నీరును సంపాదించి త్రాగవచ్చును. తిరిగి తిరిగి కుందేటికొమ్మునైనను సాధింపవచ్చును. కాని దురాగ్రహము గల మూర్ఖునిమనస్సును మాత్రము సమాధానపెట్టుటకు సాధ్యము గాదు.

తే. తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ
దవిలి మృగతృష్ణలో నీరుఁ ద్రావవచ్చుఁ
దిరిగి కుందేటికొమ్ము సాధింపవచ్చుఁ
జేరి మూర్ఖులమనసు రంజింపరాదు.

అవ. "మూర్ఖుని సమాధానపఱుప నెంచుటయే యవివేకము" అనుచున్నాఁడు—

శ్లో. వ్యాళం బాలమృణాళతన్తుభిరసౌ రోద్ధుం సముజ్జృమ్భతే
భేత్తుం వజ్రమణిం శిరీషకుసుమప్రాన్తేన సన్నహ్యతి,
మాధుర్యం మధుబిన్దునా రచయితుం క్షారామ్బుధేరీహతే
మూర్ఖాన్యః ప్రతినేతుమిచ్ఛతి బలాత్సూక్తైః సుధాస్యన్దిభిః. 5

వ్యా—అథ మూర్ఖానునయేచ్ఛాయాః అత్యన్తావివేకితామాహ—వ్యాళమితి. అసౌ పుమాన్, వ్యాళం దుష్టగజం - న తు సాధారణజన్తుమిత్యర్థః - ని. 'వ్యాళో దుష్టగజే సర్పే' ఇతి విశ్వః, బాలమృణాళతన్తుభిః కోమలబిసతన్తుమాత్రైః - ఈషన్నిరోధస్యాప్యనుపయుక్తైరితి భావః, రోద్ధుం నియన్తుం, సముజ్జృమ్భతే కృతప్రయత్నో భవతీత్యర్థః, తథా వజ్రమణిం హీరాఖ్యమణివిశేషమ్ - ఆలోహాలేఖ్యమపీతి భావః. ని. 'హీరో వజ్రశ్చ కథ్యతే' ఇతి హలాయుధః, శిరీషకుసుమస్యాతికోమలపుష్పవిశేషస్య - ప్రాన్తేన అఞ్చలేన, భేత్తుం విదారయితుం, సన్నహ్యతి ఉద్యుఙ్క్తే ఇత్యర్థః, తథా క్షారామ్బుధేః లవణార్ణవస్య - న తు స్వల్పజలాశయస్య, మధుబిన్దునా క్షౌద్రవిప్రుషా - న త్వవిచ్ఛిన్నమధుధారాసంపాతేనేత్యర్థః, మాధుర్యం మధురగుణం, రచయితుం సంపాదయితుమీహతే కాఙ్క్షతి; కోఽసావిత్యత ఆహ; యః పుమాన్,

Vedanta Sangraham

బలాద్వాక్ప్రాటవాత్, సుధాస్యన్దిభి రమృతస్వాదుభి రతిమధురై రిత్యర్థః, సూక్తైః ప్రియోక్తిభిః-నపుంసకే భావే క్తః, మూర్ఖాన్ ప్రతినేతుం సమాధాతు, మిచ్ఛతి సోఽసావితి సంబన్ధః; మృణాలతన్తుభిర్వ్యాళనిరోధనాదితత్పర ఇవ మూర్ఖానునయపరోఽప్యత్యన్తావివేకీతి భావః. అత్యన్త దుష్కరం మూర్ఖప్రసాదనమితి ఫలితార్థః.

అత్ర, యః ప్రతినేతుమిచ్ఛతి వాఞ్ఛతి అసౌ సముజ్జృమ్భత ఇత్యాది విశిష్టానుసయేచ్ఛా విజృమ్భమాణాది వాక్యార్థయో ర్నిర్దిష్టైకత్వాసంభవాత్ సాదృశ్యలక్షణాయా మసంభవద్వస్తుసంబన్ధో వాక్యార్థవృత్తి ర్నిదర్శనాభేదః; న చాయం దృష్టాన్తః, వాక్యభేదేన ప్రతిబిమ్బకరణాక్షేపే తస్యోత్థానాత్, అత్ర తు వాక్యార్థే వాక్యార్థసమారోపాద్వాక్యైకవాక్యతాయాం తదభావ, ఇత్యలంకారసర్వస్వకారః.

శార్దూలవిక్రీడితమ్ = 'సూర్యాశ్వై ర్మసజస్తతాః సగురవః శార్దూలవిక్రీడితమ్' ఇతి లక్షణాత్.

టీ. యః = ఎవఁడు, సుధాస్యందిభిః = అమృతమును స్రవించుచున్న (అనఁగా, వినుట కింపుగానున్న), సూక్తిభిః=మంచిమాటలచేత, మూర్ఖాన్=మూఢులను, బలాత్ = బలాత్కారముగా, ప్రతినేతుం=(మంచిత్రోవకు) మరలించుటకొఱకు, ఇచ్ఛతి=కోరునో, అసౌ = ఆ యితఁడు, వ్యాళం = మదపుటేనుఁగును, బాలమృణాలతంతుభిః = లేఁత తామరతూఁటిలోని దారములతో, రోద్ధుం = కట్టుటకు, సముజ్జృంభతే = ప్రయత్నించును. శిరీష...న్తేన-శిరీషకుసుమ = దిరిసెనపువ్వుయొక్క, ప్రాంతేన=అంచుతోడ, వజ్రమణిం = వజ్రమనురత్నమును, భేత్తుం = పగులఁగొట్టుటకు, సన్నహ్యతి=పూనుకొనును. క్షారాంబుధేః=ఉప్పుసముద్రమునకు, మధుబిందునా=(ఒక) తేనెబొట్టుతో, మాధుర్యం= తీపును, రచయితుం = చేయుటకు, ఈహతే = పాటుపడును.

తా. మదపుటేనుఁగును తామరతూఁటిదారముతో బంధింపఁ జూచువాఁడును, దిరిసెనపువ్వుకొనచేత వజ్రమును గోయఁజూచువాఁడును, లవణసముద్రమునందలి నీటిని తియ్యగాఁ జేయుటకు నం దొక తేనెబొట్టును విడుచువాఁడును, మంచిమాటలతో మూర్ఖులను సమాధానపెట్టఁదలఁచువాఁడును సమానులు.

మ. కరిరాజున్ బిసతంతుసంతతులచేఁ గట్టన్ విజృంభించువాఁ
డురువజ్రంబు శిరీషపుష్పములచేఁ నూహించు భేదింపఁ దీ
పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించు ని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పు నెవ్వఁడు సుధాధారను కారోక్తులన్.

Vedanta Sangraham

అవ. "మూర్ఖులకు మౌనమే భూషణము" అనుచున్నాఁడు.—

శ్లో. స్వాయత్తమేకాన్తహితం విధాత్రా
వినిర్మితం ఛాదన మజ్ఞతాయాః,
విశేషతః సర్వవిదాం సమాజే
విభూషణం మౌనమపణ్డితానామ్. 6

వ్యా.—అథైషాం గతిమాహ—స్వాయత్తమితి.—విధాత్రా బ్రహ్మణా కర్త్రా స్వాయత్త మాత్మాధీనం - న తు పరోపదేశసాపేక్షమ్ - ని. 'అధీనో నిఘ్న ఆయత్త' ఇత్యమరః, ఏకాన్తహితమత్యన్తహితకారి - స్వావగుణాచ్ఛాదకత్వాదితి భావః, తథా విశేషతో విశేషాకారేణ - సార్వవిభక్తికస్తసిః, సర్వవిదాం సమాజే సర్వజ్ఞసభాయాం, విభూషణముపస్కారహేతుభూతత్వాద్భూషణప్రాయం, మౌనం తూష్ణీమ్భావః, కర్మణి వా 'ఇగన్తాచ్చ లఘుపూర్వా ది' త్యణ్, అపణ్డితానా మవిదుషాం సంబన్ధిన్యాః, అజ్ఞతాయాః, మౌఢ్యస్య, చ్ఛాదన మాచ్ఛాదకం, సత్, వినిర్మితం రచితమ్, అతోఽపణ్డితైర్నిజమౌఢ్యసఙ్గోపనార్థం మౌనేనైవ వర్తితవ్య మిదమేవైతేషాం గతిః - అన్యథా పరిహాస్యాస్పదతా స్యాదితి భావః, 'ఏకాన్తకృత' మితి పాఠే తు, కృతం కర్మ - భావే క్తః - ఏకాన్తకృతం రహస్యనుష్ఠితం కర్మ - అజ్ఞతాయాః ఛాదనం సద్వినిర్మిత మపణ్డితానాం మౌనం భూషణం సద్వినిర్మిత-మితి ప్రత్యేక మన్వయో ద్రష్టవ్యః, అజ్ఞతాచ్ఛాదనార్థ మేకాన్త ఏవ కర్మ కర్తవ్య-మపణ్డితైర్మౌనిభిరేవ స్థాతవ్య-మన్యథా స్వరూపప్రకాశనేనాపహాస్యాస్పదతా స్యాదితి భావః.

ఉపజాతివృత్తమ్ - 'ఇన్ద్రోపేన్ద్ర వజ్ర మి'తి లక్షణాత్: తౌ ద్వౌ కీదృగ్విధౌ?
'స్యాదిన్ద్రవజ్రా యది తౌ జగౌ గః, ఉపేన్ద్రవజ్రా జతజాస్తతో గౌ,
అనన్తరోదీరితలక్ష్మభాజః పాదా యదీయా ఉపజాతయ స్తాః.'
ఇతి వృత్తరత్నాకరే ఉక్తత్వాత్.

టీ. విధాత్రా = బ్రహ్మచేత, అపండితానాం = మూర్ఖులకు, స్వాయత్తం=స్వాధీన మయినదియు, అజ్ఞతాయాః (తమ) తెలివిలేమికి, ఛాదనం=మూఁతయు, విశేషతః= ముఖ్యముగా, సర్వవిదాం = సమస్తమును దెలిసినవారియొక్క, సమాజే = సభయందు, భూషణం = ఆభరణమైన, మౌనం = పలుకకుండుట, వినిర్మితం = ఏర్పఱుపఁబడినది.

తా. బ్రహ్మ మూఢులు తమమూఢత్వమును దాఁచుకొనుటకుఁగాఁ దమకు స్వాధీనమై యుండునట్లు మౌనమును సృజించెను. పండితుల యెదుట మౌనముగా నుండుటయే మూఢుల కలంకారము.

Vedanta.Sangraham

తే. స్వవశము హితంబు మూఢతాచ్ఛాదనంబు
గాఁగ నీగతి నిర్మించెఁ గమలభవుఁడు
సర్వవిదు లగుసుజనుల సభలలోన
మౌనమె విభూషణము మూఢమానవులకు.

అవ. ఒకపండితుఁడు పరులనుగూర్చి "తెలివిలేనప్పుడు గర్వము గలుగును. తెలివి గలిగిన పిమ్మట గర్వము పోయి వినయము గలుగును" అని స్వానుభవమును బ్రకటించుచున్నాఁడు:—

శ్లో. యదా కించిజ్జ్ఞోఽహం గజ ఇవ మదాన్ధః సమభవం
తదా సర్వజ్ఞోఽస్మీత్యభవదవలిప్తం మమ మనః,
యదా కించిత్కించిద్బుధజనసకాశాదవగతం
తదా మూర్ఖోఽస్మీతి జ్వర ఇవ మదో మే వ్యపగతః. 7

వ్యా.—అథ కశ్చిదనుభవినః పరాన్ ప్రతి స్వానుభవప్రకార మాహ.— యదేతి.—అకించిజ్జ్ఞః అల్పజ్ఞః సన్, యదా యస్మిన్ సమయే, గజ ఇవ, మదేన దర్పేణ-అన్ధః కర్తవ్యాకర్తవ్యవివేకశూన్యః, సమభవం జాతోఽస్మి, తదా తస్మిన్ సమయే, సర్వజ్ఞః అశేషజ్ఞో ఽస్మీతి మమ మనో, ఽవలిప్తం గర్వితమభవత్-'అల్పవిద్యో మహాగర్వీ'తి న్యాయాదల్పజ్ఞత్వస్యైవ గర్వహేతుత్వాదితి భావః, ని॰ 'అవలేపస్తు గర్వే స్యాల్లేపనే దూషణేఽపి చే' తి విశ్వప్రకాశః, యదా బుధజన సకాశాద్విద్వజ్జనముఖాదిత్యర్థః - 'ఆఖ్యాతోపయోగ' ఇత్యపాదానత్వాత్ పఞ్చమీ, కించిత్కించిత్ స్వల్పం స్వల్పం - శాస్త్రబోధితాచారాదికమితి శేషః, అవగతం జ్ఞాతం, తదా, మూర్ఖో మూఢోఽస్మీతి, మే మమ, మదో జ్వర ఇవ, వ్యపగతో నిర్గతః, అభూదితి శేషః, జ్వరవద్వికారకారిత్వా దస్యైతత్సామ్యమిత్యవగన్తవ్యమ్, 'ఆచార్యవాన్పురుషో వేదే'తి శ్రవణా దాచార్యాదవగతవిద్యస్యైవ వివేక సంభవా దితి భావః; అల్పజ్ఞోఽపి సన్ య స్సర్వజ్ఞ మాత్మానం మనుతే స ఏవ మూర్ఖః, యస్తు సర్వజ్ఞోఽపి మూఢమానీ భవతి స ఏవ విద్వానితి వివేకః. మదో గర్వహేతు, ర్గురుశుశ్రూషాదిర్వినయహేతురితి ఫలితార్థః, యద్వా ఏతావన్తం కాలం మదవశా న్మూర్ఖోఽస్మి, ఇదానీం గురుశిక్షావశాద్వివేకావగతిరితి వా యోజనీయమ్.

శిఖరిణీవృత్తం-'రసై రుద్రైశ్ఛిన్నా యమనసభలా గః శిఖరిణీ' తి లక్షణాత్.

టీ. అహం=నేను, యదా=ఎప్పుడు, కించిద్జ్ఞః(సన్)=కొంచెము తెలిసినవాఁడనై, గజఇవ=ఏనుఁగువలె, మదఅంధః=గర్వముచే కన్ను తెలియనివాఁడను (అనఁగా: జ్ఞానహీనుఁ

Vedanta.Sangraham

డను)గా, సమభవం= ఉంటినో, తదా=అప్పుడు, సర్వజ్ఞః=సర్వము తెలిసినవాఁడను, అస్మి ఇతి=అయితినని, మమ=నాయొక్క, మనః=మనస్సు, అవలిప్తం=గర్వించినది, అభవత్= ఆయెను. యదా=ఎప్పుడు, కించిత్ కించిత్=కొంచెముకొంచెము, బుధ...శాత్-బుధజన= పండితజనులయొక్క, సకాశాత్ = సమీపమునుండి, అవగతం = తెలిసినదో, (తదా = అప్పుడు)మూర్ఖః అస్మి ఇతి=మూర్ఖుఁడను అయితినని,(తెలిసికొని)జ్వరః ఇవ=జ్వరమువలె, మే=నాయొక్క, మదః=గర్వము, వ్యపగతః=పోయినది.

తా. నేను కొంచెముగఁ దెలిసికొనియుండుకాలమున మదగజమువలె మదించి నేనే సర్వజ్ఞుఁడ నని తలంచితిని. పిదప పెద్దలవలన కొద్దికొద్దిగ ఎప్పుడు తెలిసికొంటినో అప్పుడు నేనును మూర్ఖుఁడ ననియు నాకేమియుఁ దెలియ దనియు తలంచి జ్వరమును వదలి సుఖపడినట్లు నన్నుఁ బట్టియున్న గర్వమును విడిచి సుఖపడితిని.

చ. తెలివి యొకింత లేనియెడఁదద్దృప్తుఁడ నై కరిభంగి సర్వముం
దెలిసితి నంచు గర్వితమతిం విహరించితిఁ దొల్లి యిప్పు డు
జ్జ్వలమతు లైనపండితుల సన్నిధి నించుక బోధశాలి నై
తెలియనివాఁడ నై మెలఁగితిం గతమయ్యె నితాంతగర్వమున్.

అవ. "నీచుఁడు నీచవిషయములందే సిగ్గైనను లేక ప్రవర్తించు" నని దృష్టాంతపూర్వకముగఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. క్రిమికులచితం లాలాక్లిన్నం విగన్ధి జుగుప్సితం
నిరుపమరస ప్రీత్యా ఖాద న్నరాస్థి నిరామిషమ్,
సురపతిమపి శ్వా పార్శ్వస్థం విలోక్య న శఙ్కతే
నహి గణయతి క్షుద్రో జన్తుః పరిగ్రహఫల్గుతామ్. 8

వ్యా.—మూర్ఖస్యాతినైచ్యం దృష్టాన్తముఖేనాహ.—క్రిమికులమితి — శ్వా శునకః, క్రిమికులైరమేధ్యమధ్యోత్పత్తిమదపాదజన్తుసంతతిభిః, శ్చితం వ్యాప్తం, లాలాక్లిన్నం వసాపూరార్ద్రం - య ద్వా - లాలా సృణీకా దన్తాన్తర్జలమితి యావత్ - ని. 'సృణీకా స్యన్దినీ లాలే' త్యమరః - తయా క్లిన్నం ఖాదనసమయే తస్యాస్తత్ర స్రవణాదితి భావః, విగన్ధి దుర్గన్ధి-అత్ర వికబ్దస్య పూతిపర్యాయత్వవివక్షాయాం, గన్ధస్యే

త్యాదినా సమాసాన్త ఇకారోఽన్తాదేశః - యద్వా - విగన్ధ ఆమగన్ధోఽస్యాస్తీతి విగన్ధి. అత ఏవ, జుగుప్సితం హేయం, తదపి, నిరామిషం మాంసలేశశూన్యం, తదపి, ఖరాస్థి రాసభకీకసం, నిరుపమః - ఉపమానరహితో - యో రసః స్వాదః - తత్ర యా - ప్రీతిః ప్రేమా తయా, ఖాదన్భక్షయన్, పార్శ్వస్థ మన్తికస్థం-'సుపిస్థే' ఇతి క ప్రత్యయః, సురపతి మిన్ద్ర మపి - కిముతాన్య మితి భావః, విలోక్య, న శఙ్కతే న లజ్జతే, తథాహి—క్షుద్రో జన్తుః - నీచజన్తుః - పరిగ్రహే స్వీకృతవస్తుని-ఫల్గుతాం తుచ్ఛత్వం. న గణయతి న మనుత ఇత్యర్థః, జుగుప్సితకర్మాచరణతత్పరో మూర్ఖోఽప్యేవం న మహాద్విగర్హణా ద్బిభేతీతి భావః, ని. 'పత్నీపరిజనాదానమూలశాపాః పరిగ్రహాః' ఇత్యమరః పల్గు తుచ్ఛ మసారం చే' తి యాదవశ్చ.

అత్రాప్రస్తుతవృత్తాన్తకథనాత్ ప్రస్తుతమూర్ఖజనవృత్తప్రతీతే రప్రస్తుతప్రశం సాలంకారః

'అప్రస్తుతస్య కథనాత్ ప్రస్తుతం యత్ర గమ్యతే,
అప్రస్తుతప్రశంసేయం సారూప్యాదినియన్త్రితా.' ఇతి లక్షణాత్.

హరిణీవృత్తం - 'భవతి హరిణీ న్సౌ మ్రౌ స్లౌ గో రసామ్బుధివిష్టపైః' ఇతి లక్షణాత్.

టీ. శ్వా = కుక్క, క్రిమికులచితం = పురుగులగుంపుచే బొందుకొనఁబడినదియు, లాలాక్లిన్నం = జొల్లుచేఁ దడిసినదియు, విగంధి = దుర్వాసనగలదియు, జుగుప్సితం = రోఁతఁ బుట్టించునదియు, నిరామిషం = మాంసములేనిదియు నగు, ఖర అస్థి = గాడిద యెముకను, నిరుపమరసప్రీత్యా = సాటిలేనిరుచియందలి ప్రేమతో (అనఁగా: మంచిరుచిగల పదార్థమునం దుండఁదగిన ప్రీతితో ననుట), ఖాదన్ = కొఱుకుచు, పార్శ్వస్థం = ప్రక్కనున్న, సురపతిం అపి = దేవేంద్రునయినను, విలోక్య = చూచి, న శంకతే = సంశయింపదు (సిగ్గుపడదు.) (ఏల యనః) క్షుద్రః జంతుః = నీచప్రాణి, పరిగ్రహఫల్గుతాం = (తాను) కైకొనిన దానియందలి తుచ్ఛత్వమును, న గణయతి హి = లెక్కింపదు గదా.

తా. కుక్క పురుగులు గలిగినదియు జొల్లుచేత తడిసినదియుఁ గంపుకొట్టుటచే రోఁతపుట్టించునదియు మాంసము లేనిదియు నగు గాడిద యెముకను అతి ప్రీతితో కొఱుకుచు తనసమీపమునకు దేవేంద్రుఁడు వచ్చి నిలిచినను చూచి సిగ్గుపడదు. నీచప్రాణి తాను గ్రహించినవస్తువు తుచ్ఛమా కాదా యనువిషయమును లెక్క చేయదుగదా !

vedanta. sangraham

చ. క్రిమిసముదాయసంకులము గేవలనింద్యము పూతిగంధహే
యమును నిరామిషంబును ఖరాంగభవం బగునెమ్ముఁ గుక్క దా
నమలుచుఁ జెంత నున్న సురనాథునిఁ గన్గొని సిగ్గుఁ జెంద ద
ల్పమని నిజస్వభావముఁ దొలంపదు నీచపుఁబ్రాణి యెయ్యెడన్.

అవ. "తెలివిలేనివారికి వచ్చునదంతయు ననర్థపరంపరయే" యని సదృష్టాంతముగ నిరూపించుచున్నాఁడు:—

శ్లో. శిరశ్శార్వం స్వర్గాత్పశుపతిశిరస్తః క్షితిధరం
మహీధ్రాదుత్తుఙ్గాదవనిమవనేశ్చాపి జలధిమ్,
అధో గఙ్గా సేయం పదముపగతా స్తోక మథవా
వివేకభ్రష్టానాం భవతి వినిపాతః శతముఖః. 9

వ్యా.—అథావివేకస్యానర్థాదికథనద్వారా వివేకస్యావశ్యకత్వం ప్రదర్శయతి—శిర ఇతి.—అత్రోత్తరవాక్యే తచ్ఛబ్దస్య విద్యమానత్వా ద్యచ్ఛబ్దోఽధ్యాహర్తవ్యః - యత్తదోర్నిత్యసమ్బన్ధాత్ - ఉత్తరవాక్యస్థయచ్ఛబ్దస్యైవ పూర్వవాక్యతచ్ఛబ్దానపేక్షితత్వనియమాత్; తథా చ యా గఙ్గా స్వర్లోకాత్, శర్వస్యేదం శార్వ మైశ్వరం - ని. 'ఈశ్వర శ్శర్వ ఈశాన' ఇత్యమరః - తస్యేదమి త్యణ్ప్రత్యయః. శిరశ్శిర ముపగతేతి సర్వత్రానుషజ్యతే, ప్రథమత ఇతి శేషః, తదను, పశుపతేశ్శర్వస్య - శిరస్తశ్శీర్షాత్ - పఞ్చమ్యాస్తసిల్, ధరతీతి ధరః - పచాద్యచ్ - క్షిత్యాః ధరః క్షితిధరః - తం హిమవన్త, ముపగతా, మహీం ధరతీతి మహీధ్రః - మూలవిభుజాదిత్వా త్కప్రత్యయః - యథాహ వామనః—'మహీధ్రాదయో మూలవిభుజాదిదర్శనాది' తి-అత ఏవ-ని. 'మహీధ్రే శిఖరి క్ష్మాభృది' త్యాద్యమరః, ఉత్తుఙ్గాదున్నతా, న్మహీధ్రాద్ధిమవదాఖ్యక్షితిధరా, దవనిం భువ, ముపగతా, అవనేశ్చాపి, జలధిం సముద్ర ముపగతా - 'నదీనాం సాగరో గతి' రితి 'గఙ్గా సాగరపూర' ణీతి వచనాదితి భావః, అధో అనన్తరం - ని. 'మఙ్గ లానన్తరారమ్భప్రశ్నకార్త్స్న్యేష్వథో అథ' ఇత్యమరః - సేయం పరిదృశ్యమానా గఙ్గా మన్దాకినీ, స్తోక మల్పం పరిమిత మితి యావత్, పదం స్థానమ్, ఉపగతా ప్రాప్తా, యద్వా - అధః ఉక్తప్రకారేణాధః ప్రదేశే పాతాళే వా - పదమితి యోజనా - అథ వా తథా హీత్యర్థః—పక్షాన్తరే వా - వివేకభ్రష్టానాం వివేకశూన్యానాం - స్థానభ్రష్టానాం చ, శతముఖో బహుప్రకార నిపాతో భఙ్గః - అధోఽధః పతనం చ, భవతి, వివేకయుక్తానాం తు నైవమ్, అతో,

Vedanta Sangraham

వివేకా న్న భ్రంశితవ్యమితి భావః. యత స్సకలలోకమహితాయా అపి గఙ్గాయా భ్రంశవశా దీదృగవస్థాపత్తిః, కిముతాన్యేషామితి వివేకస్యాత్యన్తావశ్యకత్వ మిత్యవగన్తవ్యమ్. పురా కిల తత్ర భవాన్ భగీరథోఽశ్వమేధీయాశ్వాన్వేషణతత్పరతయా పాతాళ ముపగతానాం కపిలవిలోచనానలభస్మీకృతానాం సగరకుమారాణా మూర్ధ్వలోకప్రాప్త్యర్థం స్వర్లోకాత్ సురసరిత మవతారయామాసేతి పౌరాణికీకథాఽత్రానుసంధేయా.

అత్రానేకస్మిన్నాధారే క్రమేణైకస్యా ఆధేయభూతాయాః గఙ్గాయాః స్థితి కథనాత్ పర్యాయాఖ్యోఽలంకారః; తదుక్తం విద్యానాథేన:—

'క్రమేణైకమనేకస్మి న్నాధారే వర్తతే యది
ఏకస్మిన్నథవాఽనేకే పర్యాయాలంకృతిర్మతా.' ఇతి

శిఖరిణీవృత్తం-లక్షణం తూక్తమ్.

టీ. సా ఇయం గంగా=ప్రసిద్ధియగు యీగంగానది, స్వర్గాత్ = స్వర్గమునుండి, శార్వం = శివునిదగు, శిరః = శిరస్సును, పశుపతిశిరస్తః = శివునిశిరస్సునుండి, క్షితిధరం= (హిమాలయ)పర్వతమును, ఉత్తుంగాత్ = ఎత్తైన, మహీధ్రాత్ =(ఆ) కొండనుండి, అవనిం = భూమిని, అవనేః చ అపి=భూమినుండియు, జలధిం=సముద్రమును, అధః=క్రింద (పాతాళమునందు), స్తోకం=కొంచెము, పదం=చోటును, ఉపగతా=పొందినది. అథవా = అట్లనఁగా నేల? వివేకభ్రష్టానాం = తెలివిమాలినవారికి, శతముఖః = నూఱుత్రోవలుగల, వినిపాతః = అధోగతి, భవతి = కలుగుచున్నది.

తా. గంగానది ప్రథమమున నాకాశమునుండి ఈశ్వరునితల మీఁదను, అచ్చటినుండి హిమవత్పర్వతముమీఁదను, ఆపర్వతమునుండి భూమిమీఁదను, భూమినుండి సముద్రమునకును, అచ్చటినుండి పాతాళమునకును వచ్చెను. గొప్పస్థితినుండి తొలఁగినవారి కిదేవిధంబుగ బలువిధంబు లగుపాట్లు సంభవించును.

శా. ఆకాశంబుననుండి శంభునిశిరం బందుండి శీతాద్రి సు
శ్లోకంబైనహిమాద్రినుండి భువి భూలోకంబునందుండి య
స్తోకాంభోధిఁ బయోధినుండి పవనాంధోలోకముం జేరె గం
గాకూలంకష పెక్కుభంగులు వివేకభ్రష్టసంపాతముల్.

అవ. "మూర్ఖుని మూర్ఖత్వమును దొలఁగించుటకు శాస్త్రము లేదు. ఉపాయమును లేదు." అని చెప్పుచున్నాఁడు:—

Vedanta Sangraham

శ్లో. శక్యో వారయితుం జలేన హుతభుక్ఛత్రేణ సూర్యాతపో
నాగేన్ద్రో నిశితాఙ్కుశేన సమదో దణ్డేన గోగర్దభౌ,
వ్యాధిర్భేషజసఙ్గ్రహైశ్చ వివిధైర్మన్త్రప్రయోగైర్విషం
సర్వస్యౌషధమస్తి శాస్త్రవిహితం మూర్ఖస్య నాస్త్యౌషధమ్. 10

వ్యా.—అథాగ్న్యాదీనాం వినివారణే శాస్త్రప్రతిపాదితజలాదిరూపహేతూన్ ప్రతిపాద్య మూర్ఖస్య నివారణే శాస్త్రాభావం హేత్వభావం చ స్ఫుటీకుర్వన్నాహ—శక్య ఇతి.—హుతభుక్ - హుతం హోమద్రవ్యం హవిః పురోడాశపశ్వాది భునక్తీతి హుతభుక్ వైదికాగ్నిః - అత్ర తు గృహాదిదాహకృత్ లౌకికోఽగ్నిరితి మన్తవ్యం, జలేన ఉదకేన, వారయితుం నివారయితుం, శక్యః, ఏవం రీత్యా, సూర్యాతప - సూర్యస్య రవేరాతపః, ఛత్రేణ వారయితుం శక్య ఇతి పదద్వయస్యోత్తరత్రాప్యనుషఙ్గ ఇతి మన్తవ్యం, సమదః మదసహితః, నాగేన్ద్రః గజశ్రేష్ఠః, నిశితాఙ్కుశేన తీక్ష్ణాఙ్కుశేన, గౌః వృషభః గర్దభో రాసభశ్చ, దణ్డేన, వ్యాధిః కుష్ఠాదిరోగః, భేషజసంగ్రహైః ఔషధసంగ్రహణైశ్చ, అత్ర చకారాత్ మహామన్త్రజప హోమ సురార్చన దానాదిక మపి గృహ్యతే - 'తచ్ఛాన్తి రౌషధైర్దానై ర్జపహోమ సురార్చనైరి'తి స్మరణాత్, విషం కాలకూటాది, వివిధై ర్నానావిధైః, మన్త్రైః మన్తారం త్రాయన్తే రక్షన్తీతి మన్త్రాః - తై ర్మన్త్రైః ప్రణవాదిభిః - వివిధైః ప్రయోగైశ్చ, నివారయితుం శక్యమిత్యర్థః, తస్మాత్ సర్వస్య ప్రాణిహింసాకారణీభూతదుష్టజన్తుజాతస్య, శాస్త్రవిహితం శాస్త్రవిధిచోదిత, మౌషధం జలాదిరూపభేషజమ్, అస్తి, మూర్ఖస్య తు, ఔషధం సుభాషితాదిరూపం నాస్తి శాస్త్రవిహితం న వర్తతే.

టీ. హుతభుక్=నిప్పు, జలేన=నీటిచేత, వారయితుం=అడ్డగించుటకు, శక్యః=అలవియగునది; సూర్యఆతపః=సూర్యునియెండ. ఛత్రేణ=గొడుగుచేత, వారయితుం...శక్యః- సమదః = మదములోఁగూడిన, నాగేంద్రః = గజోత్తమము, నిశిత...శేన - నిశిత = వాఁడియగు, అంకుశేన = అంకుశముచేత, వారయితుం...శక్యః. గౌః = ఎద్దు, గర్దభః= గాడిద, దండేన=కఱ్ఱచేత, వారయితుం...శక్యౌ = అలవియగునవి. వ్యాధిః = రోగము, భేషజసంగ్రహైః చ = మందులసంగ్రహించుటలచేతను, వారయితుం...శక్యః. విషం= విషము, వివిధైః=అనేకవిధములయిన, మంత్రప్రయోగైః=మంత్రముల ప్రయోగించుట చేత, వారయితుం...శక్యః, (ఇట్లు) సర్వస్య = సమస్తమునకును, శాస్త్రవిహితం = శాస్త్రమునందు విధింపఁబడిన. ఔషధం = మందు, అస్తి = కలదు. మూర్ఖస్య=మొండి వానికి, నాస్తి = లేదు.

Vedanta Sangraham

తా. అగ్నికి జలంబును, ఎండకు గొడుగును, మదగజంబునకు అంకుశంబును, ఎద్దు గాడిద మొదలగుజంతువులకుఁ గఱ్ఱయు, రోగంబునకు వివిధంబులగు మందులును, సర్పవిషంబునకుఁ బలువిధంబులగు మంత్రంబులును శాస్త్రములందు నివారకములుగ చెప్పఁబడియున్నవి. కాని మూర్ఖునిమూర్ఖత్వమును పోఁగొట్టునట్టియౌషధ మేశాస్త్రమునందును చెప్పఁబడలేదు.

చ. జలముల నగ్ని ఛత్రమునఁ ✱ జండమయూఖుని దండతాడనం
బుల వృషగర్దభంబులను ✱ బొల్పగుమత్తకరీంద్రముఁ సృణిం
జెలఁగెడురోగ మౌషధము ✱ చే విషముం దగుమంత్రయుక్తి ని
మ్ములఁ దగఁ జక్కఁజేయ నగు ✱ మూర్ఖునిమూర్ఖత మాన్పవచ్చునే.

ఇది నీతిశతకమునందు మూర్ఖపద్ధతి వర్ణన మను
ఒకటవదశకము

విద్వత్పద్ధతి

అవ. మూర్ఖపద్ధతిని నిరూపించినపిదప విద్వత్పద్ధతిని ఆరంభించుచున్నాఁడు:—

శ్లో. శాస్త్రోపస్కృతశబ్దసున్దరగిరః శిష్యప్రదేయాగమా
విఖ్యాతాః కవయో వసన్తి విషయే యస్య ప్రభోర్నిర్ధనాః,
తజ్జాడ్యం వసుధాధిపస్య సుధియ స్త్వర్థం వినాఽపీశ్వరాః
కుత్స్యాః స్యుః కుపరీక్షకైర్న మణయో యైరర్ఘతః పాతితాః. 11

వ్యా.—అథ మూర్ఖపద్ధతివైలక్షణ్యేన విద్వత్పద్ధతిం వర్ణయతి: యద్వా, యదుక్తం వివేకస్యాత్యన్తావశ్యకత్వం, తస్య శాస్త్రపరిజ్ఞాన సాధ్యత్వాత్, తస్య చ, విద్వదధీనత్వాత్, తత్పద్ధతివర్ణన మిదానీ మారభతే.—శాస్త్రేతి.—శాస్త్రైః కాణాద గౌతమీయాదిభి-రుపస్కృతాః అలంకృతా-స్తథా శబ్దేన వ్యాకరణేన-సున్దరాః-గిరో వాచో - యేషాం తే తథోక్తాః - అత్ర యద్యపి శాస్త్రపదగ్రహణేనైవ సర్వేషాం శాస్త్రాణాం సంగ్రహాత్ పార్థక్యేన శబ్దశాస్త్రగ్రహణే పౌనరుక్త్యం దూషణం స్యాత్ - తథాఽపి గోబలీవర్దన్యాయేన సమాధేయం - యద్వా - 'సర్వశాస్త్రముఖం వ్యాకరణమ్' ఇతి తస్య ప్రాధాన్యాత్ పార్థక్యేన నిర్దేశః - అథ వా ఇతరేషాం

శాస్త్రాణాముపస్కారహేతుభూతత్వమాత్రమేవ - అస్య తు 'వాణీ వ్యాకరణేన' ఇతి స్వేనైవోత్తరత్ర వక్ష్యమాణత్వాత్ తదేకాన్తసౌందర్యావహత్వేన పృథగ్గ్రహణమితి మన్తవ్యమ్. తథా శిష్యేభ్యో ఽన్తేవాసిభ్యః - ప్రదేయా వ్యాఖ్యానరూపేణ ప్రదాతుం యోగ్యా - ఆగమాః శాస్త్రాణి యేషాం తే తథోక్తాః - సమ్యక్ శిక్షాపాటవాత్ ప్రబుద్ధాఖిలశాస్త్రసిద్ధాన్తత్వేన శిష్యద్వారా వ్యాఖ్యాతనిఖిలాగమా ఇత్యర్థః- యద్వా శిష్యేభ్యః ప్రదేయా వినియోగార్హాః న తు కుహకతయా గర్భ ఏవ జీర్ణీకృతా ఇత్యర్థః - తథా భూతా ఆగమా యేషాం తే తథోక్తాః - ని. 'ఆగమః శాస్త్ర ఆయతౌ' ఇతి విశ్వః. అత ఏవ విఖ్యాతా, సర్వత్ర ప్రసిద్ధాః, కవయో విద్వాంసః, నిర్ధనాః ధనహీనాః సన్తః, యస్య ప్రభో రాజ్ఞో, విషయే దేశే సన్నిధౌ వా, వసన్తి తిష్ఠన్తి, తన్నిరర్థత్వే నావస్థానం, తస్య వసుధాధిపస్య ప్రభోరేవ, జాడ్యం మాన్ద్యం హైన్యమితి యావత్ * 'గుణవచన బ్రాహ్మణాదిభ్యః కర్మణి చే'తి ష్యఞ్ప్రత్యయః, సుధియో విద్వాంసస్తు, అర్థం ధనం, వినాఽపి - 'పృథగ్వినే'త్యాదినా వికల్పాద్ద్వితీయా, ఈశ్వరా సమర్థాః పూజ్యా ఇత్యర్థః - విద్యయా ఏవ తేషాం మహాధనత్వాదితి భావః కిం తు, యైః కుపరీక్షకైః రత్నశాస్త్రపరిజ్ఞానాభావాత్ కుత్సితపరిజ్ఞానిభిః,మణయః అమూల్యా అపీతి భావః, అర్ఘతః మూల్యతః, పాతితాః యది బహుమూల్యా మణయో ఽల్పమూల్యాః కృతా ఇత్యర్థః, కుత్స్యాః స్యుః కిం, న స్యురేవేత్యర్థః. అయమర్థః - విద్వద్భిః ప్రభుసమాశ్రయేణైవ స్థాతవ్యం, 'సదాశ్రయేణ శోభన్తే పణ్డితా వనితా లతా' ఇతి న్యాయాత్; తత్ర న తే యది విద్వన్మనోరథం పూరయేయుస్తర్హి తేషామేవ కుత్సితత్వం, విద్వాంసస్తు కుపరీక్షకోపహతమణయ ఇవ న కుత్స్యా ఇతి; అతః శ్రేయఃకామైః ప్రభుభిః తన్మనోరథపూరకైరేవ భవితవ్యమితి తాత్పర్యమ్. శార్దూలవిక్రీడితం వృత్తం—లక్షణం తూక్తమ్.

టీ. శాస్త్ర...గిరం-శాస్త్ర=(తర్కము వ్యాకరణము మొదలుగాఁ గల) శాస్త్రములచే, ఉపస్కృత=సంస్కరింపఁబడిన. శబ్ద=శబ్దములచే, సుందర=అందమైన, గిరః=వాక్కులు గలవారును, శిష్య ..గమాః-శిష్య=శిష్యులకు, ప్రదేయ=ఈయఁదగిన (నేర్పఁదగిన), ఆగమాః=శాస్త్రములు గలవారును, విఖ్యాతాః=(అంతట) ప్రసిద్ధులు నగు, కవయః=పండితులు, నిర్ధనాః=ధనహీనులై, యస్య=ఏ, ప్రభోః=రాజుయొక్క, విషయే=దేశమునందు, వసన్తి=ఉందురో, తత్=అది (అట్లు పండితులు ధనహీనులై యుండుట),వసుధాధిపస్య=(ఆ)రాజుయొక్క, జాడ్యం=మౌఢ్యము; సుధియస్తు=బుద్ధిమంతులన్ననో, అర్థం వినా అపి=డబ్బులేకయే, ఈశ్వరాః = సమర్థులు; మణయః = రత్నములు, యైః=ఏ

Vedanta Sangraham

కుపరీక్షకైః=మదింపు తెలియనివారిచే, అర్ఘతః = వెలనుండి, పాతితాః = తగ్గింపఁబడినవో, తే=వారు (అనఁగా: మదింపుగాండ్రు), కుత్స్యాః = నిందింపఁదగినవారు, మణయః=రత్నములు, న = కావు.

తా. వ్యాకరణాదిశాస్త్రపఠనముచేత నిర్దుష్టముగను మనోహారంబుగను పలుకుచు విద్యార్థులకు శాస్త్రంబుల బోధించుచు సుప్రసిద్ధులయిన పండితులు ఏప్రభువు నొద్దనైనను ధనవిహీను లయియుండిరేని అది ఆప్రభువుయొక్క తెలివిలేమినే తెలుపును. రత్నపరిజ్ఞానము లేనివర్తకుఁ డమూల్యమణులను తక్కువవెల గలవానినిగా చెప్పినంతమాత్రముచేతనే ఆరత్నంబులకు లోపము రాదుగదా !

చ. సకలకలావిభూషితులు శబ్దవిదుల్ నయతత్త్వబోధకుల్
ప్రకటకవీంద్రు లేనృపతి పజ్జను నిర్ధనులై చరింతు రా
వికృతపుజాడ్య మాదొరది వి త్తము లేకయ వారు పూజ్యు లం
ధకజనదూషితంబులు ఘనంబులు గావె యమూల్యరత్నముల్.

అవ. "ధనవంతులకన్నను బండితులే రాజులచే నాదరింపఁదగినవా" రని చెప్పుచున్నాఁడు:—

శ్లో. హర్తుర్యాతి న గోచరం కిమపి శం పుష్ణాతి యత్సర్వదాఽ
ప్యర్థిభ్యః ప్రతిపాద్యమానమనిశం ప్రాప్నోతి వృద్ధిం పరామ్,
కల్పాన్తేష్వపి న ప్రయాతి నిధనం విద్యాఖ్యమన్తర్ధనం
యేషాం తాన్ప్రతి మానముజ్ఝత నృపాః కస్తైస్సహ స్పర్ధతే? 12

వ్యా.—అథ విద్యాధనస్య ప్రసిద్ధధనవైలక్షణ్య వర్ణనద్వారా విదుషాముత్కర్షమాపాదయ న్నేతేషు గౌరవేణ విశ్వాసోత్పాదనార్థం నృపాన్ సంబోధయతి; హర్తురితి.—య ద్విద్యాఖ్యం ధనం, హర్తు శ్చోరాదేః-'హర్తుమితి' తుమున్నన్తపాఠే అపహర్తు మిత్యర్థః; గోచరం న యాతి విషయతాం న ప్రాప్నోతీతి-భావప్రధానో నిర్దేశః - తస్యాత్యన్తదుర్గ్రహత్వాదితి భావః, తథా సర్వదా కాల త్రయేఽపి, కి మప్యనిర్వాచ్యం, శం సుఖం, పుష్ణాతి వర్ధయతి - 'అర్థానా మార్జనే దుఃఖ మి'తి స్మరణాత్ - ప్రసిద్ధం తు నైవమితి భావః, అనిశం సర్వదా, అర్థిభ్యో విద్యార్థిభ్యః యాచకేభ్యశ్చ, ప్రతిపాద్యమానం వ్యాఖ్యాయమానం దీయమానమపి చ, పరా [illegible] ష్టాం-వృద్ధి మభ్యుచ్ఛ్రియం, ప్రాప్నోతి విద్యాయా వ్యాఖ్యానే సాభివృద్ధ [illegible] భావః, తథా కల్పాన్తేషు ప్రళయేష్వపి, నిధనం నాశం - న ప్రయాతి న నశ్యతీత్యర్థః,

CENTRAL LIBRARY

కల్పాన్తేష్వపీతి బహువచనగ్రహణం విద్యాధనస్యాత్యన్తవినాశాభావ ప్రకాశనార్థం, ప్రసిద్ధం తూక్తవిపరీతమితి భావః - తదుక్తం —

'న చోరహార్యం, న చ బన్ధుహార్యం, న భ్రాతృహార్యం, న చ రాజహార్యమ్।
స్వదేశమిత్రం, పరదేశబన్ధుం, విద్యాసుధాం యే పురుషాః పిబన్తి.' ఇతి, తద్విద్యాఖ్యం విద్యాభిధానం. యత్తదో ర్నిత్యసంబన్ధా త్తచ్ఛబ్దస్యాధ్యాహారః, అన్తర్ధనమభ్యన్తరస్థవిత్తం, యేషాం పురుషాణా మస్తీతి శేషః, అత స్తా న్విద్యాధనా న్ప్రతి, హే నృపాః రాజానో, మానం కోపం దురాగ్రహమితి యావత్, ఉజ్ఝత, తైర్విద్వద్భిస్సహ, కః పుమాన్ - స్పర్ధతే నిగృహ్ణాతి-న కోపీత్యర్థః, తత స్తే సర్వదా గౌరవేణ బహుమాననీయా ఇతి భావః.

అత్రోపమానాత్ ప్రసిద్ధ ధనా దుపమేయస్య విద్యాధనస్యాధిక్యకథనాద్వ్యతిరేకాలంకారః—'ఉపమానాద్యదన్యస్య వ్యతిరేకస్స ఏవ స'ఇతి కావ్యప్రకాశకారలక్షణాత్. వృత్తం పూర్వవత్.

టీ. యత్ =ఏది (అనఁగా: విద్యాధనము), హర్తుః=అపహరించినవానికి, గోచరం=వశమును, నయాతి=పొందదో (అనఁగా విద్యాధనము నపహరించువానిచేతికిదొరకదనుట. అట్లే), సర్వదా = ఎల్లప్పుడు, కిమపి=చెప్పనలవికాని, శం=సుఖమును, పుష్ణాతి=పెంచునో; అనిశం=ఎల్లపుడు, అర్థిభ్యః=యాచకులకు, ప్రతిపాద్యమానమపి = ఈయఁబడుచున్నప్పటికిని, పరాం=అతిశయమగు, వృద్ధిం= పెంపును, ప్రాప్నోతి=పొందుచున్నదో, కల్పాంతేషు అపి = ప్రళయకాలములయందు సైతము, నిధనం=నాశమును, నప్రయాతి = పొందదో, (తత్ = ఆ,) విద్యాఖ్యం = విద్యయను పేరుగల, అంతర్ధనం = లోపలనున్నద్రవ్యము, యేషాం = ఎవరికి (అస్తి = కలదో,) తాన్ ప్రతి = (విద్యాధనముగల) వారియెడల, హేనృపాః = ఓదొరలారా! మానం=గర్వమును, ఉజ్ఝత=విడువుఁడు. కః=ఎవఁడు, తైః సహ = వారితోడ, స్పర్ధతే = మచ్చరించును.

తా. విద్యాధనమును దొంగలు హరింపలేరు. అది (ధనమువలె గాక) ఎల్లప్పుడు సుఖమునే కలుగఁజేయును.; కోరినవారి కెల్లప్పుడిచ్చుచుండినను మఱింత వృద్ధినందును. ప్రళయకాలమప్పుడును నశింపదు. ఇట్టివిద్యాధనముగలవారియెడ సామాన్యధనము గలరాజులు దురాగ్రహ ముడుగవలయును. వారి నెదుర్కొనుట కెవ్వరును జాలరు.

ఉ. హర్తకుఁ గాదు గోచర మహర్నిశముఞ్ సుఖపుష్టిసేయు స
త్కీర్తి ఘటించు విద్య యను దివ్యధనం బఖిలార్థికోటికిం

Vedanta Sangraham

బూ ర్తిగ నిచ్చినన్ బెరుఁగుఁ ; బోదు యుగాంతపువేళనైన భూ
భ ర్తలు తద్ధనాధికుల ; పట్టున గర్వము మాను టొప్పగున్.

అవ. "పండితులు సంపదకు కట్టుపడరు" అనుచున్నాఁడు:—

శ్లో. పరిగతపరమార్థాన్ పణ్డితాన్ మాఽవమంస్థా
స్తృణమివ లఘు లక్ష్మీర్నైవ తాన్ సంరుణద్ధి,
అభినవమదరేఖాశ్యామగణ్డస్థలానాం
న భవతి బిసతన్తుర్వారణం వారణానామ్. 13

వ్యా. అథ త్వదీయలక్ష్మీర్న తేషాం ప్రతిబన్ధికా, అతస్తేషు బహుమానాచరణ తత్పరేణైవ భవితవ్యమితి సదృష్టాన్తం రాజానం సంబోధయతి; పరీతి—హే నృప, పరిగత పరమార్థాన్ విజ్ఞాతతత్త్వార్థాన్ - 'సర్వే గత్యర్థాః జ్ఞానార్థా' ఇతి న్యాయాత్ అథవా ప్రాప్తపురుషార్థాన్, పణ్డితాన్ విదుషః, మావమంస్థాః మావమానయ - మన్యతే రవపూర్వాల్లుజి థాసి 'న మాఙ్యోగే' ఇత్యట్ప్రతిషేధః. కుత స్తృణ మివ లఘు నిస్సారా-లక్ష్మీస్త్వదీయసంపత్తిః- ని. 'శోభా సంపత్తి పద్మాసు లక్ష్మీః శ్రీరివ గీయతే' ఇతి విశ్వః, తాన్ పణ్డితాన్, నైవ సంరుణద్ధి ఈష దపి సంరోద్ధుం న శక్నో తీత్యర్థః; తత్ర దృష్టాన్తః. అభినవ - మదరేఖాభిః దానధారాభిః - శ్యామాని గణ్డస్థలాని యేషాం తేషాం, వారణానాం మత్తేభానాం, బిసతన్తు మృణాళసూత్రం, వారణం ప్రతిబన్ధక భూతం, న భవతి; అతః పణ్డితేషు బహుమానాచరణతత్పరత్వేనైవ వ ర్తితవ్యమిత్యర్థః.

అత్ర దృష్టాన్తాలంకారః—

యత్ర వాక్యద్వయే బిమ్బప్రతిబిమ్బతయోచ్యతే,
సామాన్యధర్మో వాక్యజ్ఞైః స దృష్టాన్తో నిగద్యతే.'

ఇతి లక్షణాత్; స చోక్తోపమయాఽఙ్గేన సంకీర్యతే.

మాలినీవృత్తం-'ననమయయయుతేఽయం మాలినీ భోగిలోకై' రితి లక్షణాత్.

టీ. పరి...ర్థాన్-పరిగత = పొందఁబడిన, పరమ=శ్రేష్ఠమైన, అర్థాన్ =పదార్థము గల (అనఁగా: త త్త్వవే త్తలయిన), పండితాన్ = విద్వాంసులను, మాఅవమంస్థాః = అవమానము చేయకుము. ఏల యనఁగా:) తృణమివ = గడ్డిపోఁచవలె, లఘు = అల్పమైన, లక్ష్మీః=(నీ)సంపద, న ఏవ సంరుణద్ధి = అడ్డగింపనే అడ్డగింపదు. (ఎట్లనః) అభి...స్థలానాం-అభినవ = మిక్కిలి క్రొ త్తలైన, మదరేఖా = మదపుచాఱలచే, శ్యామ=నల్లనైన

గండస్థలానాం=చెక్కిళ్లప్రదేశములుగల, వారణానాం = ఏనుఁగులకు, బిసతంతుః=తామరతూఁటిలోనిపోఁగు, వారణం = అడ్డగించునది, న భవతి = కాదు.

తా. ఓయీ! యథార్థ మెఱిఁగినపండితుల నవమానింపకుము. నీసంపదను చూచి నీమాటల భరింతు రని తలఁచెదవేమొ కాని వారు నీ సంపదను గడ్డిపోఁచవలె చూతురు. నూతనముగ మదధారకారుటచేత నలువెక్కిన చెక్కిళ్లుగల మదగజంబుల తామరతూటిచేతఁ గట్టివేయుట సాధ్యమగునా?

తే. ప్రభులు పండితు లగువారిఁవలన గర్వ
కలన మానుఁడు వారు మీకలిమి తృణము
లీలఁ బోలింప లేమి, మృణాళగుణము
భూరిమదవారణములకు నే వారణంబె. 13

అవ. "రాజు ఒకవేళఁ గోపించునేని పండితులను దన యాస్థానమునుండి పొమ్మనఁగలఁడే కాని వారిపాండిత్యమును గీర్తిని బోఁగొట్టలేఁడు" అని చెప్పుచున్నాఁడు:—

శ్లో. అమ్భోజినీవనవిహారవిలాసమేవ
హంసస్య హన్తి నితరాం కుపితో విధాతా,
న త్వస్య దుగ్ధజలభేదవిధౌ ప్రసిద్ధాం
వైదగ్ధ్యకీర్తిమపహర్తుమసౌ సమర్థః. 14

వ్యా.—కిం బహునా బ్రహ్మాఽపి తదీయవైదగ్ధ్యాపహరణే న శక్త ఇతి దృష్టాన్తముఖేనాహ—అమ్భోజినీతి.—విధాతా బ్రహ్మా, కుపితః కేనచిద్ధేతునా క్రుద్ధస్సన్, హంసస్య నిజయానమరాళస్య, అమ్భోజినీవనే పద్మినీవనే - యో విహారః క్రీడా - స ఏవ విలాసః లీలా - తమేవ న త్వన్యత్, నితరామ్ అతిశయేన, హన్తు నాశయతు, 'విలాస మేక' మితి పాఠే - ఏకం కేవలం విలాసమిత్యన్వయః, అమ్భోజాకరసంశోషణేన తత్ర విహారభఙ్గమాత్రమేవ కర్తుం శక్నోతీత్యర్థః, కిం త్వసౌ విధాతా, అస్య హంసస్య, దుగ్ధజలయోః క్షీరనీరయో - ర్భేదవిధౌ విభాగకరణే విషయే, ప్రసిద్ధాం ప్రఖ్యాతాం, వైదగ్ధ్యకీర్తిం వైదగ్ధ్యేన 'కృత్యవస్తుషు చాతుర్యం వైదగ్ధ్యం పరికీర్త్యత' ఇత్యుక్తలక్షణనైపుణ్యేన - ప్రయుక్తా యా కీర్తి స్తాం, మపహర్తుం న శక్నోతి. హంసో హి క్షీరమిశ్రితే నీరే నీరం విహాయ క్షీరం గృహ్ణాతీతి ప్ర

Vedanta. Sangraham

సిద్ధిః. ఏవం కుపితో రాజా స్వవిషయవాసాదిభఙ్గమాత్రమేవ కర్తుం శక్నోతి, న తు తేషామశేషవిద్యాపరిశీలనజనితచాతుర్యభఙ్గ, మతో నిష్కోపేన భవితవ్యం విద్వత్సు రాజ్ఞేతి తాత్పర్యమ్.

అత్రాప్రకృత విధాతృవృత్తాన్త కథనాత్ ప్రస్తుత రాజవిద్వజ్జన వృత్త ప్రతీతే రప్రస్తుతప్రశంసాలంకారః - లక్షణం తూక్తమ్.

వసన్తతిలకావృత్తమ్—'ఉక్తా వసన్తతిలకా తభజా జగౌ గ' ఇతి లక్షణాత్.

టీ. విధాతా = బ్రహ్మ, కుపితః = కోపించినవాఁడై, హంసస్య = (తనవాహనమగు) హంసయొక్క, అంభో...లాసం ఏవ - అంభోజినీవన = తామరతంపరలయందలి, విహార= విహరించుటలయొక్క, విలాసం ఏవ = సొంపునుమాత్రమే, హన్తు = పాడుచేయును గాక. (కిం)తు = అంతయేకాని, అసౌ = ఈఁడు (బ్రహ్మ), అస్య = దీనియొక్క (హంస యొక్క), దుగ్ధ...విధా-దుగ్ధ = పాలయొక్కయు, జల = నీటియొక్కయు, భేదవిధా = వేఱుచేయుటయందు, ప్రసిద్ధాం = పేరొందిన, వైదగ్ధ్యకీర్తిం = నేర్పుయొక్క కీర్తిని, అపహర్తుం = అపహరించుటకు, సమర్థః న = నేర్పరి గాఁడు.

తా. బ్రహ్మకు హంసమీఁద కోపమువచ్చునేని పద్మసరోవరము లందు విహరింపకుండునటుల చేయఁగలఁడుగాని నీరక్షీరంబుల వేఱు పఱుచుటయందుఁ గలనేర్పును తీసివేయఁజాలఁడుగదా?

చ. వనజభవుండు కోపమునఁ దా వాహనమైనమరాళభర్తకు
వనజవనీవిహారకలనంబు దొలంగఁగఁ జేయుఁగాని గుం
భనమున దుగ్ధజీవనవిభాగవిధాననిరూఢనైపుణీ
జనితమహాయశోవిభవసారము హంసకు మాన్పఁ జాలునే.

అవ. "పురుషునకు విద్యయే యాభరణముగాని వేఱుగాదు" అనుచున్నాఁడు:—

శ్లో. కేయూరాణి న భూషయన్తి పురుషం హారా న చన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలఙ్కృతా మూర్ధజాః
వాణ్యేకా సమలఙ్కరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయన్తేఽఖిలభూషణాని సతతం వాగ్భూషణం భూషణమ్. 15

వ్యా. అథ విదుషాం తావద్విద్యైవ భూషణరూపసంపత్తిరిత్యాహ ద్వాభ్యాం—కేయూరాణీతి—కేయూరాణ్యఙ్గదాని - యద్యపి కేయూరయోర్నిజ భుజశిరోభూషణత్వేన ద్విత్వమేవ వక్తవ్యం - తథాఽపి తద్విశేషవివక్షాయాం బహు

వచన ప్రయోగ ఇతి మన్తవ్యం, పురుషం జనం, న భూషయన్తి నాలంకుర్వన్తీతి యథాయోగం సంబధ్యతే, చన్ద్రవ దుజ్జ్వలా ధవళతరాః, హారా ముక్తాహారాశ్చ, న భూషయన్తి, స్నాన మభిషేకోఽపి, న భూషయతి, విలేపనం ఘనసార కస్తూరీ గన్ధసార చర్చాఽపి, న భూషయతి కుసుమం మల్లికా మాలతీ చమ్పకాది పుష్పమపి - జాతా వేకవచనం, న భూషయతి అలంకృతా అభ్యఙ్గపుష్పమాల్యాదినా సమ్యక్ప్రసాదితా, మూర్ధజాః శిరోరుహాః, అపి న భూషయన్తి పురుషమితి సర్వత్రానుషఙ్గః కిం త్వేకా కేవలా, వాణీ, పురుషం, సమలంకరోతి సమ్యగ్భూషయతి, కేయం వాణీత్యత ఆహ——యా సంస్కృతా వ్యాకరణాదిపరిశుద్ధా, ధార్యతే స్వాయత్తీక్రియతే, నేత్యధ్యాహృతతచ్ఛబ్దేన సంబన్ధః; నను కేయూరాదీనాం విభూషణత్వేన ప్రసిద్ధత్వాత్తన్నిషేధే ప్రత్యక్షాపలాపః స్యాదిత్యాశఙ్క్య తేషాం క్షయిష్ణుత్వా న్న తథాత్వమిత్యాహ——అఖిలభూషణాని కేయూరాద్యుక్తాశేషభూషణాని, క్షీయన్తే కాలక్రమేణ నశ్యన్తి-'క్షీయన్తే ఖ ల్వి' తి పాఠే ఖలుశబ్దో వాక్యాలంకారే, వాగ్భూషణం సంస్కృతవాగ్రూపభూషణం తు, సతతం, భూషణం నిత్యభూషణం - కదాఽపి న నశ్యతీ త్యర్థః.

వ్యతిరేకాలంకారః - లక్షణం తూక్తమ్.

ఏత దాదిశ్లోకచతుష్టయం శార్దూలవిక్రీడితం వృత్తమ్.

టీ. పురుషం = మనుష్యుని, కేయూరాణి = భుజకీర్తులు, న భూషయంతి = అలంకరింపవు; చంద్రోజ్జ్వలాః = చంద్రునివలెఁ బ్రకాశించునట్టి, హారాః = ముత్యాలహారములు, న భూషయంతి; స్నానం = జలకము, న భూషయతి = అలంకరింపదు. విలేపనం= (పచ్చకర్పూరము కస్తూరి కుంకుమపువ్వు మొదలగువాని వాసనచే గమగమలాడు) మైపూఁత, న భూషయతి; కుసుమం = పుష్పము, న భూషయతి; అలంకృతాః = ఉంచుకొనఁబడిన, మూర్ధజాః = వెంద్రుకలు, న భూషయంతి; (ఇఁక నేమనిన;) యా = ఏది, సంస్కృతా = (వ్యాకరణము మొదలగు శాస్త్రములచే) చక్కఁజేయఁబడినదై, ధార్యతే = ధరింపఁబడుచున్నదో, (సా=అ,) ఏకావాణీ = ఒకవాక్కుమాత్రమే, పురుషం=మనుష్యుని, సమలంకరోతి = బాగుగ నలంకరించుచున్నది. అఖిలభూషణాని = (తక్కిన) అభరణములన్నియు, క్షీయంతే = క్షయించును. వాగ్భూషణం (తు) వాక్కనెడు నాభరణమన్ననో, సతతం = ఎల్లప్పుడు, ఆభరణము. (నిత్యమైన ఆభరణ మనుట.)

తా. పురుషునకు భుజకీర్తులు,సూర్యహారములు,చంద్రహారములు, మొదలగునొమ్ములుగాని, స్నానము, చందనము పూసికొనుట, పూలు

ముడుచుకొనుట, కురులుదువ్వుకొనుట మొదలగువానిలో నేదియుఁగాని యలంకారము నియ్యఁజాలదు. శాస్త్రసంస్కారము గలవాక్కొకటియే అలంకారమును కలుగఁజేయును. సువర్ణమయాదిభూషణములన్నియు నశించును. వాగ్భూషణ మొక్కటియే నశించనిభూషణము

ఉ. భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతారహారముల్
భూషితకేశపాశమృదుపుష్పసుగంధజలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని భూషితుఁ జేయుఁ బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్.

అవ. "విద్యయనునదియే సర్వోత్తమమనియు, విద్యరానివాఁడు పశుప్రాయుఁ" డనియుఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. విద్యా నామ నరస్య రూపమధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం.
విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః,
విద్యా బన్ధుజనో విదేశగమనే విద్యా పరా దేవతా
విద్యా రాజసు పూజ్యతే నహి ధనం విద్యావిహీనః పశుః. 16

వ్యా.—విద్యా నామేతి.—రూపం నామ కుణ్డలహారనూపురాఙ్గదాదిచతుర్విధభూషణాభావేఽపి విభూషితవద్భాసమాన ఆకారవిశేషః - తదుక్తం భావప్రకాశే—

'ఆవేధ్యారోప్యవిక్షేప్యబన్ధనీయైరభూషితమ్,
యద్భూషితమివాభాతి తద్రూపమితి కథ్యతే.' ఇతి.—

విద్యా నామ వేదశాస్త్రాద్యాత్మికా విద్యైవ, నరస్య పుంసోఽధికం భూయిష్ఠం, రూపముత్తమలక్షణాకారవిశేషః - తద్వల్లోకరఞ్జకత్వాదితి భావః, తథా ప్రచ్ఛన్నం నిగూఢం యథా తథా - గుప్తం రక్షితం, ధనం విద్యైవేతి సంబన్ధః - తద్వత్కాలాన్తరే ఉపకారకత్వాదితి భావః, విద్యా భోగాన్ కరోతీతి భోగకరీ ప్రక్చన్దనాదిభోగ్యవస్తులాభహేతుః తథా యశః సమాఖ్యా-సుఖమిన్ద్రియతర్పణమ్ - ఏతత్కరీ ఏతద్ధేతుశ్చ - ఉభయత్రాపి * 'కృఞో హేతుతాచ్ఛీల్యానులోమ్యేష్వి'తి టప్రత్యయే టిత్త్వాత్ జీప్, తథా విద్యా, గృణన్త్యుపదిశన్తీతి గురవస్తేషాం హితాహితోపదేష్టౄణామాచార్యాణామపి - గురురుపదేష్టృభూతా - తథా పరమార్థబోధకత్వాదితి భావః, విదేశగమనే ప్రవాసే, బన్ధుజనః సుహృజ్జనః - తద్వద్విశేషోపచారసంపాదకత్వాదితి భావః - తదుక్తం—'స్వదేశమిత్రం పరదేశబన్ధుం విద్యాసుధాం యే పురుషాః పిబన్తి', విద్యా, పరా దేవతా పరమాత్మభూతా - మోక్షదాయ

Vedanta. Sangraham

కత్వాదితి భావః - యద్వా పరా దేవతా స్వాభీష్టదేవతా - తథా ఐహికాముష్మికఫలదత్వాదితి భావః - విద్యా. రాజసు రాజమధ్యే, పూజ్యతే ప్రశస్యతే - గౌరవసంపన్నత్వాద్రాజపూజ్యా భవతీత్యర్థః - యద్వా విద్యాశబ్దేన విద్యావాన్ లక్ష్యతే రాజశబ్దేన చ తత్సభాః లక్ష్యన్తే తథా చ విద్యావాన్ రాజసభాసు పూజ్యతే పురస్క్రియతే సంభావ్యత ఇతి యావత్, ధనం ద్రవ్యం తు న హ్యుక్తప్రకారం న భవతీత్యర్థః, తస్మాద్విద్యయా ఉక్తరూపయా - విహీన శ్శూన్యః జనః, పశుః పశుప్రాయః - కర్తవ్యాకర్తవ్య వివేకరాహిత్యాదితి భావః, తతో బహూపకారకత్వా ద్విశిష్టవిద్యైవ ప్రధానం న త్వన్యదితి తాత్పర్యమ్.

అత్ర విద్యాయాః రూపధనాద్యాకారేణ బహుధా నిరూపణా న్నిరవయవ మాలారూపకాలంకారః.

టీ. విద్యానామ = విద్యయనునది, నరస్య = పురుషునకు, అధికం=అతిశయమైన రూపం = అందము; ప్రచ్ఛన్నగుప్తం = చాటుగా దాఁచిపెట్టఁబడిన, ధనం=ద్రవ్యము విద్యా = విద్య, భోగకరీ=భోగములను గలిగించునది; సుఖకరీ=సుఖములను గలిగించునది; విద్యా = విద్య, గురూణాంగురుః=గురువులకుగురువు; విద్యా=విద్య, విదేశగమనే=పరదేశమునకుఁ బోవునపుడు, బంధుజనః = చుట్టము, విద్యా=విద్య, పరా = ఉత్కృష్టమైన, దేవతా=దేవత; విద్యా=విద్య, రాజసు=రాజులనడుమ, పూజ్యతే=పూజింపఁబడుచున్నది. ధనం = ధనము నహి = కాదుగదా? (పూజింపఁబడదు అనుట.) విద్యావిహీనః=విద్యలేనివాఁడు, పశుః=పసరము, (నీచుఁ డనుట.)

తా. పురుషునకు విద్యయే రూపము. విద్యయే రహస్యముగ దాచి పెట్టఁబడినధనము. విద్యయే సకలభోగములను కీర్తిని సుఖమును కలుగఁ జేయును. విద్యయే గురువువలె అన్నియుబోధించును. పరదేశమునందు జుట్టమువలె సహాయ మొనర్చును. విద్యయే పరమాత్మ. విద్యయే రాజపూజితము. ధన మిట్టిది కాదు. ఇట్టి విద్యలేనివాఁడు పశుతుల్యుఁడు.

ఉ. విద్య నిగూఢగుప్త మగువిత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశబంధుఁడున్
విద్య విశిష్టదైవతము విద్యకు సాటి ధనంబు లే దిలన్
విద్య నృపాలపూజితము విద్య నెఱుంగనివాఁడు మర్త్యుఁడే

అవ. (విద్య యుండిన సర్వ ముండినట్లే" యనుచున్నాఁడు:—

శ్లో. క్షాన్తిశ్చేత్కవచేన కిం కిమరిభిః క్రోధోఽస్తి చేద్దేహినాం
జ్ఞాతిశ్చేదనలేన కిం యది సుహృద్దివ్యౌషధైః కిం ఫలమ్,

Vedanta. Sangraham

కిం సర్పై ర్యది దుర్జనాః కిము ధనై ర్విద్యాఽనవద్యా యది
వ్రీడా చేత్కిము భూషణై స్సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్. 17

వ్యా.—అథ లోకహితాహిత వర్ణనప్రసంగాత్తస్యా ఏవ ప్రకృష్టైశ్వర్యభావశ మాహ.—క్షాన్తిరితి.—దేహినాం ప్రాణినాం - క్షాన్తిః తితిక్షా-పరిభవాదిషూత్పద్యమానేషు క్రోధప్రతిబన్ధక ఇతి యావత్, అస్తి చే త్తర్హి, కవచేన వర్మణా, కిం ఫలమితి సర్వత్రానుషజ్యతే న కించిదపీత్యర్థః - తస్యా ఏవాయుష్మదాశా మనవకాశప్రదత్వాదితి భావః. క్రోధ శ్చిత్తక్షోభో, ఽస్తిచేత్, అరిభిః శత్రుభిః కిం, తస్యైవా న్తశ్శత్రుత్వా దుపద్రవహేతుత్వాచ్చేతి భావః, జ్ఞాతిర్దాయాదోఽస్తి చే, దనలేనాగ్నినా కిం, తస్యైవ సర్వార్థనిర్మూలననిదానత్వాదితి భావః, సుహృత్ సన్మిత్ర మస్తి యది * 'సుహృ ద్దుర్హృదౌ మిత్రామిత్రయో' రితి నిపాతనాత్సాధుః, దివ్యౌషధైః సిద్ధౌషధైః, కిం ఫలం న కించిదపి-త స్యైవారోగ్యకరత్వాదితి భావః, దుర్జనాః ఖలా, స్సన్తి యది, సర్పై ర్విషసర్పైః కిం, తేషా మేవ ప్రాణాపహారిత్వాదితి భావః, అనవద్యా నిర్దుష్టా * అవద్య ప ణ్యేత్యాదినా నిపాతనా త్సాధుః, తతో నఞ్ సమాసః - 'తస్మా న్నుడచీ'తి నుడాగమః, విద్యా వేదవేదాఙ్గాద్యాత్మికా, అస్తి యది, ధనైః కిం తస్యా ఏవాఖిలభోగసాధకత్వాదితి భావః, వ్రీడా అకార్యప్రవృత్తౌ మనస్సంకోచలక్షణలజ్జాఽస్తిచే, ద్భూషణైః కిము హారనూపురాద్యలంకరణైః కిం-తస్యా ఏవ లోకోత్తరభూషణత్వాదితి భావః, సుకవితా సత్కావ్యనిర్మాతృత్వం- ని. 'సంఖ్యావా న్పణ్డితః కవి'రిత్యమరః-యద్వా కవయతి వర్ణయతి రసోల్లసితశబ్దార్థసంఘటనాం కరోతీతి కవి-స్తస్యభావ స్తత్తా-యది, రాజ్యేన భూమణ్డలాధిపత్యేన కిం - తస్యా ఏవ సకలలోక వశీకరత్వాదితి భావః - రాజ్ఞో భావః కర్మ వా రాజ్యం ప్రజాపరిపాలనాత్మకం = పురోహితాదిత్వాద్యక్ప్రత్యయః.

టీ. దేహినాం = ప్రాణులకు, క్షాంతిః=ఓర్పు (అనఁగా: ఇతరులు తన్ను బాధించుచున్నను కోపింపక సహించియుండుట), అస్తిచేత్ = కలదేని, కవచేన = కవచముచేత కింఫలం=ఏమిలాభము ? ('ఫలమ్' అనుపదము 'కిం' పదములన్నిటితోడను అన్వయించుకొనునది) క్రోధః = చిత్తక్షోభము, అస్తిచేత్, అరిభిః=శత్రువులచే, కింఫలమ్; జ్ఞాతిః = దాయాది, అస్తిచేత్, అనలేన=నిప్పుచే, కింఫలమ్; సుహృత్=మిత్రుఁడు, అస్తి యది = కలఁడేని, దివ్యౌషధైః=సిద్ధౌషధములచే, కింఫలం, దుర్జనాః - దుర్మార్గులు, సంతిచేత్ = కలరేని, సర్పైః = పాములచే, కింఫలం; అనవద్యా = దోషరహితమైన, విద్యా = విద్య, అస్తి యది, ధనైః = ద్రవ్యములచే, కింఫలం; వ్రీడా = సిగ్గు, అస్తిచేత్, భూషణైః =

Vedanta.Sangraham

నగలచే, కింఫలం; సుకవితా = మంచికవిత్వము, అస్తియది, రాజ్యేన = ప్రభుత్వముచేత, కిం ఫలమ్.

తా. ఓరుపున్నయెడల కవచము లక్కఱ లేదు. కోపమున్నయెడల (ఉపద్రవము గలుగఁజేయుటకు) శత్రువు లక్కఱలేదు. దాయాది యున్నయెడల వేఱె నిప్పు అక్కఱ లేదు. మిత్రముండెనేని సిద్ధౌషధము లక్కఱ లేదు. దుర్జనులుండి రేని సర్పము లక్కఱ లేదు.

చ. క్షమ కవచంబు క్రోధ మది ? శత్రువు జ్ఞాతి హుతాశనుండు మి
త్రము దగుమందు దుర్జనులు ? దారుణపన్నగముల్ సువిద్య వి
త్త ముచితలజ్జ భూషణ ము?దా త్తకవిత్వము రాజ్య మీక్షమా
ప్రముఖపదార్థముల్ గలుగు?పట్టునఁ దక్కవచాదు లేటికిన్?

అవ. "విద్వాంసులవల్లనే లోకము చక్కఁగ నిలిచియున్న"దనిచెప్పుచున్నాఁడు:-

శ్లో. దాక్షిణ్యం స్వజనే దయా పరిజనే శాఠ్యం సదా దుర్జనే
ప్రీతిః సాధుజనే నయో నృపజనే విద్వజ్జనే చార్జవమ్,
శౌర్యం శత్రుజనే క్షమా గురుజనే కాన్తాజనే ధృష్టతా
యే చైవం పురుషాః కలాసు కుశలా స్తేష్వేవ లోకస్థితిః. 18

వ్యా.—అథవిదుషాం గుణవర్ణనపూర్వకం లోకవ్యవస్థాపకత్వమాహ—దాక్షిణ్యమితి—స్వజనే బన్ధుజనేష్విత్యర్థః జాతా వేకవచనమ్ - ఏవ ముత్తర త్రాపి - దాక్షిణ్యం ఛన్దానువర్తనమ్ - అన్యథా వినిందేయురితి భావః - ని. 'దక్షిణ స్సరళా వామపరచ్ఛన్దానువర్తిష్వి'తి, పరిజనే భృత్యజనేషు విషయే, దయా దారిద్ర్యాదితద్దుఃఖ ప్రహాణేచ్ఛా - అన్యథా విజహ్యురితి భావః, దుర్జనే ఖలజనేషు విషయే, సదా శాఠ్యం విప్రియకారిత్వమ్ - అన్యథా అధిక్షిపేర న్నితి భావః, సాధుజనే సజ్జనేషు విషయే, ప్రీతిః స్నేహః-ఆదర ఇతి యావత్-అన్యథాఽనుతపేయురితి భావః. నృపజనే రాజసు విషయే, నయో నీతిః - అనువర్తనతాత్పర్యమితి యావత్ - అన్యథా దణ్డయేరన్నితి భావః, విద్వజ్జనే పణ్డితజనేషు విషయే, ఆర్జవ మవక్రతా-అన్యథా నిషిధ్యేయు రితి భావః, శత్రుజనే శత్రుజనేషు విషయే, శౌర్యం విక్రాన్తత్వం - అన్యథా నిపాతయేర న్నితి భావః, గురుజనే పిత్రాదిషు విషయే, క్షమా సహిష్ణుత్వం - అన్యథా శపేరన్నితి భావః, కాన్తాజనే నారీజనేషు విషయే, ధృష్టతా ప్రాగల్భ్యంచ - అన్యథా వశీకుర్యురితి భావః; ఇత్యేవముక్త విధాసు, కలాసు శిల్పేషు - ని. 'కళా శిల్పే

కాలభేదే చన్ద్రాంశే కలనా క' శేతి వైజయన్తీ. యే చ పురుషాః, కుశలాః నిపుణాః, తేషు పురుషేష్వేవ, లోకస్థితిః లోకమర్యాదా, అస్తీతి శేషః, త ఏవ లోకవ్యవస్థా సంస్థాపకాః న తూక్తగుణరహితా ఇత్యర్థః. ఏవం భూతాస్తు విద్వాంస ఏవ న త్వన్య ఇతి హృదయమ్.

టీ. స్వజనే = తనవారియందు, (ఇచ్చట జనే = జాత్యేకవచనము) దాక్షిణ్యం= మోమోటము, పరిజనే = సేవకజనమునందు, దయా = కనికరము, దుర్జనే = దుష్టుని యందు, శాఠ్యం = రహస్యముగా నప్రియముచేయుట, సాధుజనే = మంచివారియందు, ప్రీతిః = ప్రేమ, నృపజనే = రాజులయెడ, నయః=నీతియు, విద్వజ్జనే=పండితులయెడ, ఆర్జవం = తిన్నదనము, శత్రుజనే=శత్రువులయెడ, శౌర్యం=పరాక్రమము, గురుజనే= గురువులయెడ, క్షమా = ఓర్పు, కాంతాజనే=స్త్రీలయెడ, ధృష్టతా=దిట్టతనము, ఏవం= ఇట్లు, కలాసు = విద్యలయందు, యేచపురుషాః=ఏపురుషులు, కుశలాః=నేర్పరులో, తేషు ఏవ=వారియందె, లోకస్థితిః = లోకమర్యాద, (అస్తి = ఉన్నది.)

తా. బంధువులయందు దాక్షిణ్యముతో నుండుటయు (దాక్షిణ్య మనఁగా వారియిష్టానుసారము నడచుట), సేవకులయందు దయ, దుర్జనులయందు కఠినముగ నుండుట, సజ్జనులయందుఁ బ్రీతియు, రాజులయందు అనుసరణమును, విద్వాంసులయందుఁ గ్రమప్రవర్తన మును, శత్రువులయందుఁ బరాక్రమమును, పెద్దలయందు ఓర్పును, స్త్రీలయందు దిట్టతనమును ఏపురుషులు గనఁబఱతురో అట్టివారలే లోకస్థితికిఁ గారణభూతులు.

చ. వరకృప భృత్యులందు నిజవర్గమునం దనుకూలవృత్తి కా
పురుషులయందు శాఠ్యము సుబుద్ధులయం దనురక్తి దాల్మి స
ద్గురువులయందు గౌరవముకోవిదులందు నయంబు రాజులం
దరిజనులందు శౌర్యము మృగాక్షులయందుఁ బ్రగల్భభావ మీ
వరుసఁ గళాప్రవీణు లగువారలయందు వసించు లోకముల్.

అవ. "సజ్జనసాంగత్యము మిక్కిలి గొప్పది" యనుచున్నాఁడు:—

శ్లో. జాడ్యం ధియో హరతి సిఞ్చతి వాచి సత్యం
మానోన్నతిం దిశతి పాప మపాకరోతి,
చేతః ప్రసాదయతి దిక్షు తనోతి కీర్తిం
సత్సఙ్గతిః కథయ కిం న కరోతి పుంసామ్,

వ్యా. ఇత్థం విద్వజ్జనా నమవర్ణ్య సంప్రతి సత్సంగతేశ్శ్రేయస్కరత్వ మాహ.—జాడ్యమితి.—ధియః బుద్ధేః, జ్జాడ్యం మాన్ద్యం, హరతి నిరస్యతి, వాచి వచనే, సత్యం సూనృతభావం, సిఞ్చత్యాప్లావయతి, మానోన్నతిం బహుమానాతిశయం, దిశతి ప్రయచ్ఛతి, పాపం కిల్బిషం, మపాకరోతి నాశయతి - ధర్మోపదేశాదినేతి భావః, తథా చేతః, ప్రసాదయతి నిర్మలయతి - జ్ఞానోపదేశాదినేతి భావః, దిక్షు దశసు కీర్తిం, తనోతి విస్తారయతి, అత స్సత్సంగతి స్సుజనసమాగమః, పుంసాం కిం శ్రేయో న కరోతి కథయేతి పృష్టజనసంబోధనమ్ - సర్వమపి శ్రేయః కరోత్యేవేత్యర్థః. అత స్తైరేవ సంగతిః కర్తవ్యా న తు దుర్జనైరితి తాత్పర్యమ్.

అత్ర క్రియాణాం బహూనాం "సముచ్చితత్వాత్సముచ్చయాలంకారః—'గుణక్రియాయాగపద్యం సముచ్చయ ఉదాహృతః' ఇతి లక్షణాత్.

వసంతతిలకావృత్తం - లక్షణం తూక్తమ్.

టీ. సత్సంగతిః = మంచివారితోడి సహవాసము, పుంసాం=పురుషులకు, ధియః= బుద్ధియొక్క, జాడ్యం = మాంద్యమును, హరతి = పోఁగొట్టును. వాచి = వాక్కునందు, సత్యం=నిజమును, సించతి=చల్లును (అనఁగా: సత్యవాదిని జేయు ననుట.) మానఉన్నతిం= గౌరవముయొక్క యాధిక్యమును (మిక్కిలిగౌరవమును), దిశతి = ఇచ్చును. పాపం = పాపమును, అపాకరోతి = పోఁగొట్టును. చేతః = మనస్సును, ప్రసాదయతి=నిర్మలము చేయును. దిక్షు-దిక్కులయందు; కీర్తిం=యశస్సును, తనోతి=విస్తరింపఁజేయును, కిం= దేనిని, న కరోతి = చేయదు, కథయ = చెప్పుము.

తా. సత్సహవాసము బుద్ధిమాంద్యమును బోఁగొట్టును. సత్య వాక్యములనే పలుకఁజేయును. మంచిగౌరవము నిచ్చును. పాపములఁ బోఁగొట్టును. మనస్సు బాగుచేయును. దిక్కులయందుఁగీర్తిని వ్యాపింపఁ జేయును. వేయేల? అది చేయఁజాలని మంచి యేలోకమున లేదు.

తే. సత్యసూక్తిఘటించు ధీజడిమ మాన్పు
గౌరవ మొసంగు జనులకుఁ గలుష మడఁచుఁ
గీర్తిఁ బ్రకటించుఁ జిత్తవిస్ఫూర్తిఁ జేయు
సాధుసంగంబు సకలార్థసాధనంబు

Vedanta Sangraham

అవ. "మహాకవులు మృతులయినను కీర్తిశరీరు లయి బ్రదికియే యుందు" రను చున్నాఁడు:—

శ్లో. జయన్తి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః,
నాస్తి తేషాం యశః కాయే జరామరణజం భయమ్. 20

వ్యా.—అథ తేషామసాధారణమహిమాస్పదత్వాల్లోకోత్తరత్వం వర్ణయన్నిగమయతి—జయన్తీతి.—సుకృతినో ధన్యాః—ని. 'సుకృతీ పుణ్యవాన్ ధన్యః' ఇత్యమరః, రససిద్ధాః సిద్ధశృఙ్గారాదిరసాః సిద్ధపారదఘుటికాశ్చ * 'వాऽऽహితాగ్న్యాదిష్వి'తి నిష్ఠాయాః పరనిపాతః, తే ప్రసిద్ధాః పూర్వోపవర్ణితా వా, కవీశ్వరాః కవిసార్వభౌమాః పణ్డితోత్తమా ఇతి వా, జయన్తి సర్వోత్కర్షేణ వర్తన్తే-అద్యాऽపీతి శేషః, యద్వా - రససిద్ధాః సిద్ధరసాః - బ్రహ్మసాక్షాత్కారవన్త ఇత్యర్థః - 'రసో వై సః' ఇతి శ్రుతేః,

'శృఙ్గారాదౌ విషే వీర్యే పారదే బ్రహ్మవర్చసే,
వేతస్యాస్వాదనే హేమ్ని నిర్యాసేऽమృతశబ్దయోః—రసః.'

ఇత్యభిధానాచ్చ, కవీశ్వరాః కవయః క్రాన్తదర్శిన స్తేషామీశ్వరాః కాలత్రయాభిజ్ఞా బ్రహ్మవిద్యావిశారదా ఇత్యర్థః, జయన్తి. అత స్తేషాం కవీశ్వరాణాం, యశఃకాయే కీర్తిశరీరే, జరామరణాభ్యాం జాతమ్ - ఇతి తథోక్తం, భయం నాస్తి; రససిద్ధానాం భౌతికశరీర ఏవ జరామరణభయం నాస్తి, యశశ్శరీరే తు కిం వక్తవ్యం? తస్య కల్పాన్తస్థాయిత్వాదితి భావః.

అత్ర రససిద్ధపదార్థస్య విశేషణగత్యా భయాభావపదార్థం ప్రతి హేతుత్వాత్కావ్యలిఙ్గభేదః. వృత్తముక్తమ్.

టీ. సుకృతినః = మంచిగ్రంథములను రచించినవారును (పుణ్యవంతులును అని యర్థాంతరము), రససిద్ధాః = సిద్ధించిన శృంగారాదిరసములుగలవారును (సిద్ధించిన పాదరసములుగలవారును), (అయిన), తే = ప్రసిద్ధులగు, కవీశ్వరాః = కవీంద్రులు (కాలత్రయ వేదులగు యోగులు), జయన్తి = సర్వోత్కృష్టులై యున్నారు. తేషాం = వారి (కవీశ్వరుల యోగుల) యొక్క, యశఃకాయే = కీర్తి యనెడు శరీరమునందు, జరామరణజం = ముదిమిచేతను చావుచేతను పుట్టిన, భయం = దిగులు, న అస్తి = లేదు

తా. తత్తద్రసానుగుణముగ వర్ణించు నైపుణ్యముండుటచేత ధన్యాత్ములగు కవీశ్వరులు జరామరణములు లేని తమకీర్తిశరీరములచేత సిద్ధౌషధసేవచే జరామరణముల నతిక్రమించిన యోగులవలె సర్వదా ప్రకాశించుచుందురు.

Vedanta Sangraham

క. సుకృతాత్ములు రససిద్ధులు
సుకవీంద్రులు విజయనిధులు ♦ సుమ్ము తదీయా
ధికకీర్తిశరీరంబులు
ప్రకటజరామరణజన్మ ♦ భయరహితంబుల్.

ఇతి నీతిశతకమునందు విద్వత్పద్ధతివర్ణన మను రెండవదశకము.

మానశౌర్యపద్ధతి

అవ. విద్వత్పద్ధతిని నిరూపించినపిదప విద్వాంసులకు సైతము మానశౌర్యము లావశ్యకము లగుటవలన, నీమానశౌర్యపద్ధతి నారంభించుచున్నాఁడు:—

శ్లో. క్షుత్క్షామోఽపి జరాకృశోఽపి శిథిలప్రాయోఽపి కష్టాం దశా
మాపన్నోఽపి విపన్నదీధితిరపి ప్రాణేషు నశ్యత్స్వపి,
మత్తేభేన్ద్రవిభిన్నకుమ్భపిశితగ్రాసైకబద్ధస్పృహః
కిం జీర్ణం తృణమత్తి మానమహతామగ్రేసరః కేసరీ. 21

వ్యా.—అథవిదుషామపి మానశౌర్యయోరపేక్షితత్వాద్విద్వత్పద్ధతినిరూపణానన్తరం మానశౌర్యపద్ధతిం నిరూపయతి—క్షుత్క్షామ ఇతి—క్షుధా క్షామః క్షీణోఽపి * 'క్షాయో మ' ఇతి మత్వం, జరయా విస్రసయా-కృశో జీర్ణోఽపి-ని. 'విస్రసా జరే'త్యమరః, శిథిలప్రాయః విశ్లథాఙ్గతయా బలహీనస్సన్నపీత్యర్థః, కష్టాందశా మాహారాలాభాదతికృచ్ఛ్రావస్థా, మాపన్నః ప్రాప్తోఽపి, ని. 'దశావర్త్తా వవస్థాయామి'తి విశ్వః. అత ఏవవిపన్నదీధితి ర్నష్టకాంతిరపి, కిం బహునా ? ప్రాణేషు పఞ్చసు, నశ్యత్సూత్క్రామణేషు సత్స్వపి-ప్రాణప్రయాసే సంప్రాప్తే సత్యపీత్యర్థః, మత్తేభేన్ద్రస్య మత్తగజపుఙ్గవస్య - విభిన్నో విదారితో - యఃకుమ్భః కుమ్భస్థలం - తత్ర యత్పిశితం మేదో మాంసం-తద్గ్రాసే తత్కబళనే-ఏకం ముఖ్యం యథా తథా - బద్ధా సన్దానితా-స్పృహా వాఞ్ఛా యస్య స, ఇతి శౌర్యాతిశయోక్తిః, తథా మానమహతామభిమానోన్నతానామగ్రేసరోఽగ్రగణ్యః * 'పురోఽగ్రతోఽగ్రేషు సర్త్తే'రితి టప్రత్యయః, కేసరీ సింహః జీర్ణ తృణం ఘాసమ్, అత్తి కిమ్ అభ్యవహరతి కిం? నాత్త్యేవేత్యర్థః ఇతి మానాతిశయోక్తిః; నీచజన్తుస్తునైవమితిభావః.

అత్ర యద్యపి సర్వత్రాపిశబ్దస్తావదేకైకవిశేషణవిశిష్టస్యైవాత్యన్తనీచవృత్తిప్రవృత్తిం ద్యోతయతి తథాఽప్యుక్తాఖిలవిశేషణవిశిష్టోఽపి గజేన్ద్రమేదఃకబళనవిహిత

ప్రతిజ్ఞః కేసరీ న నీచవస్తుని ప్రవర్తత ఇతి మహతీ మానశౌర్యపరకాష్ఠోక్తిరితి మన్తవ్యమ్.

'ప్రాణానపి పరిత్యజ్య మానమేవాభిరక్షయేత్,
ప్రాణాస్తరఙ్గచపలా మానమాచన్ద్రతారకమ్.'

ఇతి వచనాన్మానశౌర్యసంపన్నేన భవితవ్యం యశస్కామేనేతి భావః.

అత్ర ప్రకరణే కుత్రచిన్మానస్య కుత్రచిచ్ఛౌర్యస్య కుత్రచిదుభయస్య చ ప్రాధాన్యకథనమపి ద్రష్టవ్యమ్. కులక్రమాగతోత్తమశీలపరిపాలనం మానం - సహాయమనపేక్ష్య శత్రుసంహరణసామర్థ్యం శౌర్యమితి వివేకః.

అత్ర ప్రాయేణాప్రస్తుతప్రశంసాలంకారోఽనుసంధేయః.

శార్దూలవిక్రీడితం వృత్తం-లక్షణం తూక్తమ్.

టీ. మత్తే...స్పృహః - మత్త=మదించిన, ఇభఇంద్ర=మంచియేనుఁగులయొక్క, విభిన్న = బాగుగచీల్పఁబడిన, కుంభ కుంభస్థలమునందలి, పిశిత = మాంసముయొక్క, గ్రాస = తిండియందు, ఏక=ముఖ్యముగా, బద్ధ=కూర్పఁబడిన, స్పృహః=కోరికగలదియు (దీనిచే శౌర్యము తెలుపఁబడెను), మానమహతాం=మానముచే నధికులగువారిలో (అతి మానవంతులలో), అగ్రేసరః = మొదటిదైన, కేసరీ=సింహము, క్షుత్ క్షామః అపి=ఆఁకలిచే బక్కచిక్కినదైనను, జరాకృశః అపి=ముదిమిచే కృశించినదైనను, శిథిలప్రాయః అపి = ఇంచుమించుగా కీళ్లుసడలినదైనను, కష్టాం=కఠినమైన, దశాం=అవస్థను, ఆపన్నః అపి = పొందినదైనను, (అందువలన) విపన్నదీధితిః అపి = చెడినకాంతిగలదైనను, ప్రాణేషు = ప్రాణములు, నశ్యత్సుఅపి = పోవుచున్నవైనను, జీర్ణ = చీఁకిన, తృణం= గడ్డిపోఁచను, అత్తి కిం = తినునాయేమి? (దీనిచే మానము తెలుపఁబడినది.)

తా. శూరాగ్రణియగుసింగము ఆఁకలిచే డస్సినను, ముదిమిచేఁ జిక్కినను, కష్టస్థితిని బొందినను, కాంతివిహీన మయినను, ప్రాణములు పోవుచున్నను మదించిన ఏనుఁగుయొక్కకుంభస్థలమును పగులఁగొట్టి యందలిమాంసమును భుజింపఁ దలఁచునేకాని యెండుగడ్డిని తినునాయేమి ?

ఉ. గ్రాసము లేక స్రుక్కిన జరాకృశమైన విశీర్ణమైన సా
యాసము నైన నష్టరుచియైనను బ్రాణభయార్తమైన ని
స్త్రాసమదేభకుంభపిశితగ్రహలాలసశీలసాగ్రహా
గ్రేసరభాసమాన మగు కేసరి జీర్ణతృణంబు మేయునే ?

Vedanta Sangraham

అవ. "అందఱును వారివారి శక్తికిఁ దగిన ఫలమునే కోరుదు" రను చున్నాఁడు:—

శ్లో. స్వల్పస్నాయువసావసేకమలినం నిర్మాంసమప్యస్థి గోః
శ్వా లబ్ధ్వా పరితోషమేతి న చ తత్తస్య క్షుధాశాన్తయే,
సింహో జమ్బుకమఙ్కమాగతమపి త్యక్త్వా నిహన్తి ద్విపం
సర్వః కృచ్ఛ్రగతోఽపి వాఞ్ఛతి జనః సత్త్వానురూపం ఫలమ్. 22

వ్యా. క్షుద్రజన్తుస్తు నైవమితి ఉక్తమేవార్థం భఙ్గ్యన్తరేణాహ—స్వల్పేతి.— శ్వా శునకః, స్వల్పయోః లేశమాత్రయోః - స్నాయు - వసయోః-స్నాయుర్వస్న సాఖ్యానాడీభేదః - వసా మేదః - తయో - రవసేకేన మేళనేన - మలినం మల దూషితమపి - ని. 'వస్నసా - స్నాయుః స్త్రియాం' హృన్మేదస్తు వపావసే' త్యమరః, నిర్మాంసం మాంసలేశశూన్యమపి, గోః పశోః,

ని. 'స్వర్గేషు పశువాగ్వజ్రదిఙ్నేత్రఘృణిభూజలే,
లక్ష్యదృష్ట్యా స్త్రియాం పుంసి గౌః' ఇత్యమరః.

అస్థి కీకసం, లబ్ధ్వా, పరితోషమేతి సంతుష్యతి, తచ్చ గవాస్థి తు, తస్య శునః క్షుధా * ఆపం చైవ హలన్తానా మి'తి వచనా ట్టాప్ - తస్యాః శాన్తయే క్షున్నివార ణాయ, న పర్యాప్తం న భవతీత్యర్థః - అస్తిర్భవన్తీపరోఽప్రయుజ్యమానోఽప్య స్తీతి భాష్యకారవచనాత్ - భవన్తీతి లటః పూర్వాచార్యాణాం సంజ్ఞా - నీచజన్తు రితి భావః, సింహస్తు, అఙ్కం సమీప - మాగతమపి - సమీపవర్తినమపీత్యర్థః - ని. 'అఙ్కస్సమీప ఉత్సఙ్గే చిహ్నే స్థానాపవాదయో రి'తి విశ్వః, జమ్బుకం క్రోష్టారం' త్యక్త్వా అనాదృత్యాలక్షీకృత్యేతి యావత్. ద్విపం గజమేవ దూరస్థ మపీతి భావః. నిహన్తి విదారయతి; తథా హి—కృచ్ఛ్రగతోఽప్యతిసంకటస్థోఽపి, సర్వోఽశేషో జనః, సత్త్వానురూపం స్వశక్త్యనుగుణం, ఫలం లాభం, వాఞ్ఛతి; న తు దుర్బలః ప్రకృష్టఫలకాఙ్క్షీ ప్రబలో నికృష్టలాభకాఙ్క్షీ చ భవతి; అతః శ్వసింహ దృష్టాన్తేన నీచానీచవస్తుపరిహారపరిగ్రహతత్పరేణ భవితవ్యమాయుష్మతేతి భావః.

వృత్తం పూర్వవత్.

టీ. శ్వా = కుక్క, స్వల్పస్నాయు = కొంచెపాటిసన్ననరముగలదియు, వసా... మలినం - వసా = క్రొవ్వుయొక్క, అవసేక=తడుపుటచేత, మలినం=ముఱికియైనదియు నిర్మాంసం = మాంసము లేనిదియు, అపి = అయినను, గోః=ఎద్దుయొక్క, అస్థి=ఎముకను, లబ్ధ్వా=లంకించుకొని, పరితోషం=సంతోషమును, ఏతి=పొందును; తత్ చ=అది (ఎముక)

Vedanta.Sangraham

యో, తస్య = ఆ కుక్కయొక్క, క్షుధాశాంతయే = ఆఁకలినిజల్లార్చుట కొఱకు, న = కాదు; సింహః = సింహము, అంకం = ఒడిని, గతంఅపి = పొందినదానినైనను, జంబుకం = నక్కను, త్యక్త్వా = వదలి, ద్విపం = ఏనుఁగును, హంతి = చంపును; కృచ్ఛ్రగతః అపి = కష్టమును పొందినవాఁడైనను, సర్వః జనః = ఎల్లజనము, సత్త్వ అనురూపం = (తన) సత్తకుఁ దగిన, ఫలం = లాభమును, వాంఛతి = కోరును.

తా. కుక్క మాంసహీనమై సన్నని నరములు క్రొవ్వు స్వల్పముగ నుండిన మలినమైనయెముక దొరకినంతనే సంతోషము నొందునుగాని అయ్యది దానియాఁకలిని దీర్పదు. సింగము తనయెదుట జంబుకములు చరించుచుండినను వాని వదలి వనంబంతయుఁ గ్రుమ్మరి గజరాజమును చంపును. కావున జనులు కష్టకాలమునందును తమశక్తికిఁ దగినలాభమునే కోరుదురుగాని ఎచ్చుతక్కువలుగఁ గోరరు.

ఉ. స్నాయువసావసేకమలినమ్మగునెమ్ము గ్రహించి జాగిలం
బాయతమోదమందుఁ జనదాఁకలి దానికిఁ జెంత నున్నగో
మాయువు దానిఁ జూచి పరిమార్పక సింగము దంతిఁ గూల్చు నే
చాయల నెల్లవారు నిజసత్త్వసమానఫలార్థులే కదా.

అవ. నీచులయొక్కయు నుత్తములయొక్కయు నడవడిలోని తారతమ్యములు సూచించుచున్నాఁడు:—

శ్లో. లాఙ్గూలచాలనమధశ్చరణావఘాతం
భూమౌ నిపత్య వదనోదరదర్శనం చ,
శ్వా పిణ్డదస్య కురుతే గజపుఙ్గవస్తు
ధీరం విలోకయతి చాటుశతైశ్చ భుఙ్క్తే. 23

వ్యా.—అథ క్షుద్రజన్తోశ్చేష్టావిశేషమాహ—లాఙ్గూలేతి.—శ్వా సారమేయః, లాఙ్గూలచాలనం పుచ్ఛవివర్తనమ్, అధః భూతలే చరణావఘాతం పాదేన విదారణం చ, భూమౌ, నిపత్య స్వయమేవ పతిత్వా, వదనోదరదర్శనం వక్త్రకుక్షిప్రదర్శనం చ, పిణ్డదస్య పురస్తాదితి శేషః, కురుతే నిజనీచ చేష్టామావిష్కరుత ఇత్యర్థః, పుమాన్ గౌః పుంగవో వృషభః - విశేషణసమాసః * 'గోరతద్ధితలుకీ'తి సమాసాన్త ష్టచ్ - స ఏవ పుంగవః శ్రేష్ఠ ఇత్యర్థః - ని. 'శ్రేష్ఠార్థే తు పుంగవా' ఇతి వైజయన్తీ - గజపుంగవో గజేన్ద్రస్తు, ధీరం గమ్భీరం, విలోకయతి పశ్యతి - పిణ్డదసన్నిధావితి భావః అథ చాటుశతైరనేకప్రియోక్తిభిః - అనూనవాక్యైశ్చ వా,

భుఙ్క్తే- అభ్యవహరతి - గుడతణ్డులాదికమితి శేషః * 'భుజోఽనవనే' ఇత్యాత్మనే పదమ్, ఇమావేవ నీచానీచజనయోః దృష్టాన్తావితి భావః.

వసన్తతిలకావృత్తం - లక్షణం తూక్తమ్.

టీ. శ్వా = కుక్క, పిండదస్య = కూటిముద్ద వేయువానియెదుట, లాంగూలచాలనం = తోఁకనాడించుటను, అధః = క్రింద, చరణఅవఘాతం = కాళ్లతోఁగొట్టుటను, భూమౌ = నేలయందు, నిపత్య = (వెల్లకిల)పడి, వదన ఉదరదర్శనంచ = నోటినికడుపును జూపుటను, కురుతే = చేయును; గజపుంగవః తు = మంచియేనుఁగు అన్ననో, (పిండదుని), ధీరం = బెట్టుగా, విలోకయతి = చూచును; చాటుశతైః = మంచి మాటలయొక్క వందలచేత, భుఙ్క్తే = తినును.

తా. కుక్క తనకు పిడికెడు సన్నము పెట్టువానియెదుట తోఁక నాడించుట కాలితోనే భూమియందుఁ బడి నోరు కడుపుఁ జూపించుట మొదలగునీచకృత్యము లెన్నియో చేయును. గజశ్రేష్ఠము ధైర్యముతోఁ జూచుచు మావటివానిచేత ప్రియవాక్యములచేత లాలింపఁబడుచు నాహారమును గ్రహించును.

ఉ. వాలముఁ ద్రిప్పు నేలఁ బడి వక్త్రముఁ గుక్షియుఁ జూపుఁ గ్రిందటం
గాలిడుఁ ద్రవ్వుఁ బిండదునికట్టెదుటన్ శునకంబు భద్రకుం
డాలము శాలితండులగుడంబులు చాటువచశ్శతంబుచే
నోలి భుజించు ధైర్యగుణోయుక్తిగఁ జూచు మహోన్నతస్థితిన్.

అవ. "శౌర్యమానాదులు గల వంశోద్ధారకుఁడే సఫలజీవితుఁడు" అనుచున్నాఁడు.—

శ్లో. పరివర్తిని సంసారే మృతః కో వా న జాయతే,
స జాతో యేన జాతేన యాతి వంశస్సమున్నతిమ్. 24

వ్యా.—అథ మానశౌర్యసంపన్నతయా వంశవర్ధనస్యైవ జనస్య సత్తా లాభో న త్వన్యస్యేత్యాహ—పరివర్తినీతి.— పరివర్తిని ధర్మాధర్మవశాత్పునః పున్యే వా వర్తమానే, సంసారే జరామరణరూపే సంసారచక్రే, కో వా పుమాన్, మృతః ప్రేతః, న జాయతే న భవతీతి ఉత్పన్నో వా న భవతీతి శేషః - యద్వా - కో వా న మృతః కో వా న జాయతే నోత్పద్యతే - సర్వోఽప్యుత్పన్నో మృతశ్చ భవత్యేవేత్యర్థః - జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చే తి భగవద్వచనాదితి భావః, తతః కిమత ఆహ—స పుమాన్, జాత ఉత్పన్నో జన్మలాభవా

నితి యావత్, కో౽సావిత్యత ఆహ—యేన జాతేనోత్పన్నేన పుంసా, వంశో౽న్వవాయః, సమున్నతిం మహత్త్వం, యాతి ప్రాప్నోతి; వంశోద్ధారకో యః పుమాన్ స ఏవ జన్మలాభవాన్, నేవం భూతత్వం చ మానశౌర్యసంపన్నస్యైవ న త్వన్యస్య, అతః కిమన్యైరజాగళస్తనవదుత్పన్నై ర్మశకవద్వినష్టైశ్చేతి భావః.

అనుష్టుభం వృత్తమ్.

టీ. పరివర్తిని = తిరుగుచుండు, సంసారే = చావు పుట్టుకలవరుసలో, మృతః = చచ్చినవాఁడు, కః వా = ఎవ్వఁడు, న జాయతే = పుట్టఁడు ? యేన జాతేన=ఏపుట్టిన వానిచేత (ఎవఁడు పుట్టుటచేత), వంశః = కులము, సమున్నతిం=గొప్పతనమును, యాతి= పొందునో, సః = వాఁడు, జాతః = పుట్టినవాఁడు.

తా. చావు పుట్టుక లనునవి యెప్పుడును గల యీసంసారచక్రమునఁ జచ్చినవారందఱును బుట్టువారే. అట్లు పుట్టినవారిలో నశింపనివా రెవరు? ఎవనిపుట్టుకవలన వంశము కీర్త్యాదులచేత వాసిగాంచునో వాఁడే జన్మించినవాఁడు. వానిజన్మయే గణనీయము.

తే. ప్రాణిలోకంబు సంసారపతిత మగుట
వసుధపైఁ గిట్టి పుట్టనివాఁడు గలఁడె
వానిజన్మంబు సఫల మేవ్వానివలన
వంశమధికోన్నతి వహించి వన్నెకెక్కు.

అవ. మానవంతుని వర్తనమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. కుసుమస్తబకస్యేవ ద్వయీ వృత్తిర్మనస్వినః,
మూర్ధ్ని వా సర్వలోకస్య శీర్యతే వన ఏవ వా. 25

వ్యా.— ఇత్థంభూతస్య పురుషస్య వ్యాపారమాహ— కుసుమేతి.—కుసుమస్తబకస్యేవ పుష్పగుచ్ఛస్యేవేత్యేకం పదం, మనస్వినో ధీరస్య - మాన శౌర్యశాలినః పుంస ఇత్యర్థః, ద్వయీ ద్వివిధా, వృత్తిర్వ్యాపారః, 'ద్వే గతీ హి' తిపాఠే స్పష్టో౽ర్థః - తృతీయా తు నసంభవతీత్యర్థః, కిం తద్వృత్తిద్వయమిత్యత ఆహ:—సర్వలోకస్య సర్వేషాం జనానామిత్యర్థః, మూర్ధ్ని శిరస్యున్నతస్థానే చ. స్థీయత ఏవేతి శేషః, అథవా వన ఏవారణ్యే, శీర్యతే వా జీర్యతే వా - భావే లట్, ఏవముభయీ వృత్తిః - శౌర్యాద్యున్నతస్థానస్థితిస్తదలాభే మానాదరణ్యే జీర్ణతా వా ఇతి వివేకః, ఇయమేవ పుంసాం శ్రేయస్కరీ వృత్తిరితి భావః.

కుసుమస్తబకస్యేవేత్యత్ర సమాసః—శ్రౌతీ పూర్ణోపమాలంకారః, ఇవశబ్దేన సహ సమాసస్య సంభవాత్ - తథా చ వార్తికమ్ *'ఇవేన సహ నిత్యసమాసో విభక్త్యలోపః, పూర్వపదప్రకృతిస్వరత్వం చే'తి. వృత్తం పూర్వవత్.

టీ. కుసుమస్తబకస్య ఇవ = పూలగుత్తివలె, మనస్వినః = గొప్పబుద్ధిగలవానికి (మానము శౌర్యముగలవానికి) వృత్తిః=నడవడి, ద్వయీ = రెండువిధములయినది: (ఎట్లనఁగా:) సర్వలోకస్య = సమస్తజనముయొక్క, మూర్ధ్ని = శిరస్సునందు (అనఁగా సిగయం దని స్తబకపరము. అందఱికన్నను పైవాఁడై అని మనస్విపరము.) (స్థీయతే = ఉండుట) వా = అట్లుకాదేని, వనేఏవ=అరణ్యమందే, శీర్యతే వా = జీర్ణించుటయో.

తా. మాననీయుఁడగు విద్వాంసునకు పుష్పగుచ్ఛమునకుఁ బోలె ఎల్లరచేత శిరసావహింపఁబడుటయో, లేక అరణ్యముననే క్రుగ్గుటయో ఈరెండుగతులే తక్క వేఱువిధము లేదు.

తే. కుసుమగుచ్ఛంబునకుఁ బోలెఁ గాఁ బొసఁగు శౌర్య
మానవంతున కివి రెండె మహితగతులు
సకలజనమస్తకప్రదేశముల నైన
వనమునం దైన జీర్ణభావంబుఁ గనుట.

అవ. మానశౌర్యవంతుఁడు శక్తి యుడిగియు గొప్పకార్యములనే చేయఁ బూనుకొనును :—

శ్లో. సన్త్యన్యేఽపి బృహస్పతిప్రభృతయస్సమ్భావితాః పఞ్చషా
స్తాన్ప్రత్యేష విశేషవిక్రమరుచీ రాహుర్న వైరాయతే,
ద్వావేవ గ్రసతే దివాకరనిశాప్రాణేశ్వరౌ భాస్వరౌ
భ్రాతః పర్వణి పశ్య దానవపతిశ్శీర్షావశేషాకృతిః. 26

వ్యా.—పునరప్యుక్తోభయగుణ వైశిష్ట్యస్యైవోత్కృష్టతామాహ.— సన్తీతి.—అన్యే వక్ష్యమాణసూర్యచన్ద్రాపేక్షయా ఇతరే, బృహస్పతిప్రభృతయః బృహస్పతిప్రముఖాః - ప్రభృతిశబ్దేన బుధశుక్రాదయోఽపి గృహ్యన్తే, పఞ్చ షడ్వా పఞ్చషాః గ్రహాః * 'సంఖ్యావ్యయే' త్యాదినా బహువ్రీహిః*'బహువ్రీహౌ సంఖ్యేయే డ జబహుగణా' దితి సమాసాన్తో డచ్ప్రత్యయః, సంభావితాః గ్రాహ్యత్వేనోపస్థితాః బహుమతా వా, సన్తి వర్తన్తే, తాన్ ప్రతి బృహస్పతిప్రభృతీన్ లక్ష్యీకృత్యేత్యర్థః, విశేషేషు విశిష్టేషు తేజోమహత్స్వితి యావత్ - విక్రమే పరాక్రమణే - రుచిః ప్రీతిర్యస్య స తథోక్తః - తేజస్విభిస్సహైవ కలహాచరణతత్పర ఇత్యర్థః,

Vedanta Sangraham

ఏషః ఉపరాగకర్తృత్వేన ప్రసిద్ధో, రాహుః సైంహికేయః. న వైరాయతే వైరం న కరోతి - అలక్ష్యత్వాత్తత్కబళనతత్పరో న భవతీత్యర్థః * 'శబ్దవైరకలహాభ్ర కణ్వమేఘేభ్యః కరణ' ఇతి క్యఙ్ * 'అకృత్సార్వధాతుకయో ర్దీర్ఘః, ఇతి దీర్ఘః-విక్రమరుచీ రాహురిత్యత్ర * 'రో రి'తి రేఫలోపే*'ఢ్రలోపే పూర్వస్య దీర్ఘోఽణ' ఇతి దీర్ఘః. కిం తు, భాస్వరౌ తేజస్వినౌ * 'స్థేశ భాస' ఇత్యాదినా వరచ్ప్రత్యయః, ద్వావుభౌ, దివాకరనిశాప్రాణేశ్వరౌ సూర్యాచన్ద్రమసావేవ - అన్యయోగవ్యవచ్ఛేదార్థకోఽయమేవకారః, శీర్షమేవావశేషో యస్యాస్సా శీర్షావశేషా ఆకృతిర్యస్య శిరోమాత్రావశిష్టగాత్ర ఇత్యర్థః - 'శీర్షావశేషీకృత' ఇతి పాఠేఽప్యయమేవార్థః పరిణమయితవ్యః, దానవపతిర్దానవేశ్వరః పూర్వోక్తో రాహుః, పర్వణి దర్శపౌర్ణమాసీప్రతిపత్సంధౌ, గ్రసతి గిళతి, హే భ్రాతరిత్యాదరేణ పృథగ్జనసంబోధనం, పశ్యేత్యత్ర వాక్యార్థః కర్మ.—యతశ్శిరోమాత్రావశిష్ట ఏవాయమీదృక్కార్యాచరణతత్పరోఽభూత్సంపూర్ణాఙ్గశ్చేత్కిం కరిష్యతి న జానామీతి భావః, ఏవం మానశౌర్యశాలినో హి నిజాఙ్గవైకల్యం న పరిగణయేయురితి కిం తు మహత్కార్యమేవ కర్తుం వ్యవస్యన్తీతి తాత్పర్యమ్—పురా కిల దేవానామమృతప్రదానసమయే విష్ణుచక్రేణ చ్ఛిన్నశీర్షత్వాచ్ఛిరోమాత్రావశిష్టగాత్రోఽభూత్సైంహికేయ ఇతి పౌరాణికీ కథాఽత్రానుసంధేయా. శార్దూలవిక్రీడితం వృత్తమ్.

టీక. అన్యే = ఇతరులు, బృహస్పతి ప్రభృతయః = బృహస్పతి (బృహస్పతి శుక్రుఁడు, శని, అంగారకుఁడు, బుధుఁడు) మొదలయినవారు, పంచషాః = అయిదారుగురు, సంభావితాః = పూజితులై (అనఁగా: గ్రహింపఁదగినవారలై.] సంతి = ఉన్నారు. తాన్ ప్రతి=వారినిగుఱించి, విశేష...రుచిః—విశేష=గొప్పవారిమీఁద, విక్రమ = పరాక్రమమందు, రుచిః = ప్రేమగల (అనఁగా: గొప్పవారితో డీకొనుటకు నిశ్చయించు), ఏషః = ఈ, రాహుః = రాహుగ్రహము, న వైరాయతే = పగఁబెట్టుకొనఁడు. భాస్వరౌ=ప్రకాశించు, దివాకరనిశాప్రాణేశ్వరౌ=సూర్యచంద్రులను, ద్వావేవ = ఇద్దఱియందుమాత్రమే, శీర్షావశేషాకృతిః—శీర్ష = తల మాత్రము, అవశేష = మిగతగాఁగల, ఆకృతిః = ఆకారముగలవాఁడు (అయినను), దానవపతిః = రాక్షసరాజు (రాహువు), పర్వణి = పర్వమునందు (అనఁగా: సూర్యుని అమావాస్యయందు, చంద్రుని పూర్ణిమయందు), గ్రసతే=మ్రింగును. (హే)భ్రాతః = (ఓ) అన్నా ! పశ్య = చూడుము.

తా. బృహస్పతిమొదలగు గణనీయములైనఅయిదాఱుగ్రహములున్నను పరాక్రమశీలుఁ డగురాహువు వారిజోలికి పోక శీర్షా

వశిష్ఠుఁడై యుండియు తేజోవంతు లగుదివాకరనిశాకరు (సూర్యచంద్రు) లనుమాత్రమే సర్వకాలములందుఁ బీడించుచున్నాఁడు.

మ. గురుముఖ్యుల్ గల రేవు రాఱ్వురు శుభాంగుల్ ఖేచరుల్ వారిలో
వరవిక్రాంతవిహారి రాహు వెపుడుం గోవైరంబు సేయండు భా
స్వరులన్ భాస్కరయామినీచరులనే బాధించుచున్నాఁడు ద
త్పరతన్ మస్తకశేషమూర్తి యగునా దైత్యుండు గర్వంబునన్.

అవ. "మహాత్ములమహిమ యనంత" మని చెప్పుచున్నాఁడు.—

శ్లో. వహతి భువనశ్రేణిం శేషః ఫణాఫలకస్థితాం
కమఠపతినా మధ్యేపృష్ఠం సదా స చ ధార్యతే,
తమపి కురుతే క్రోడాధీనం పయోధిరనాదరా
దహహ! మహతాం నిస్సీమానశ్చరిత్రవిభూతయః. 27

వ్యా.—అథ మహతాం మాహాత్మ్యమాహ—వహతీతి.—శేషః, ఫణాః సహస్రసంఖ్యాకాః స్ఫటాః ఫలకానీవ తేషు - స్థితాం, భువనశ్రేణిం పాతాళాది చతుర్దశవిష్టపపఙ్క్తిం; వహతి ధారయతి - ని. 'స్ఫటాయాం తు ఫణా ద్వయో' రిత్యమరః, స చ శేషః కమఠపతినా ఆదికూర్మేణ *పతి స్సమాస ఏవే'తి ఘిసంజ్ఞాయా 'మాఙో నాస్త్రియా' మి'త్యాఙో నాభావః. పృష్ఠస్య మధ్యే మధ్యేపృష్ఠం, నిజఖర్పరోపరిప్రదేశ ఇత్యర్థః *'పారే మధ్యే షష్ఠ్యా వే' త్యవ్యయీభావః - తత్సన్నియోగాదేదన్తత్వం చ మధ్యశబ్దస్య, సదా నిరన్తరం, ధార్యతే, ఉహ్యతే, తమపి కమఠపతిమపి, పయోధిః ప్రళయార్ణవః. అనాదరాత్ అనాయాసాత్, క్రోడాధీనమ్ ఆదివరాహాయత్తం కురుతే - ప్రళయకాలే పాతాళగతభూమణ్డలస్యాదివరాహావతారేణ విష్ణునా నిజదంష్ట్రయా సముద్ధృతత్వాదితి భావః, అతో మహతాం మానశౌర్యశాలినాం మహానుభావానాం సంబన్ధిన్యః, శ్చరిత్రవిభూతయో మాహాత్మ్యసంపదో, నిస్సీమానో నిర్మర్యాదా - అవాఙ్మానసగోచరా ఇతి యావత్, అహహేత్యాశ్చర్యే - ని. 'అహహేత్యద్భుతే ఖేద' ఇత్యమరః.

అత్ర పూర్వపూర్వస్యోత్తరోత్తరగుణోత్కర్షావహత్వాన్మాలాదీపకాఖ్యోఽలంకారః - తదుక్తం విద్యానాథేన.—

యదా తు పూర్వపూర్వస్య సంభవేదుత్తరోత్తరమ్,
ప్రత్యుత్కర్షావహత్వం తన్మాలాదీపకముచ్యతే.' ఇతి.

హరిణీవృత్తం - లక్షణం తూక్తమ్.

Vedanta.Sangraham

టీ. శేషః = ఆదిశేషువు, ఫణాఫలకస్థితాం = పలకలవంటి (వేయి) పడగలమీఁద ఉన్నదానినిగా (ఉంచుకొని), భువనశ్రేణిం-భువన = లోకములయొక్క, శ్రేణిం = వరుసను, వహతి= మోచుచున్నాఁడు; సః చ = అతఁడు (ఆదిశేషుఁడు)ను, కమఠపతినా= తాఁబేటిరాయునిచే, మధ్యేపృష్ఠం = వీఁపునడుమ, సదా=ఎల్లప్పుడు, ధార్యతే= మోయఁబడుచున్నాఁడు; తం అపి=అతనిని (కూర్మరాజును) గూడ, పయోధిః = సముద్రము, అనాదరాత్ = అనాయాసముగా, క్రోడ = ఆదివరాహమునకు, ఆయత్తం = అధీనునిగా, కురుతే = చేయుచున్నది. అహహ= ఔరౌరా ! మహతాం=గొప్పవారియొక్క, చరిత్రవిభూతయః = నడవడియొక్క వైభవములు, నిస్సీమానః = మేరలేనివి.

తా. ఆదిశేషుఁడు పదునాలుగులోకములను తనపడగలచేత మ్రోయుచున్నాఁడు. అతనిని ఆదికూర్మమూర్తి మూఁపున వహించుచున్నాఁడు. ప్రళయకాలసముద్రుఁ డట్టియాదికూర్మమును ఆదివరాహునికి లోఁబడినవానినిగాఁ జేయుచున్నాఁడు. కావున మహాత్ముల మహిమకు మేర లేదు.

మ. భువనశ్రేణి వహించు శేషుఁడు ఫణాభోగంబుపై సంతతం
బవలీలన్ ధరియించుఁ బృష్ఠమునఁ గూర్మాధీశ్వరుం డాతనిన్
ధవళక్రోడవశాత్ముఁ జేయు నతనిన్ వారాశి యశ్రాంతిచే
నవురా! ధీరచరిత్రసంపద లసంఖ్యాతప్రభావోన్నతుల్.

అవ:—"మానశౌర్యములుగలవాఁడే గొప్పవాఁడుగాని యవిలేనివాఁడు గాఁ". డని మైనాకుని దృష్టాంతముగఁ గైకొని చెప్పుచున్నాఁడు:—

శ్లో. వరం ప్రాణోచ్ఛేదః సమదమఘవన్ముక్తకులిశ
ప్రహారైరుద్గచ్ఛద్బహులదహనోద్గారగురుభిః,
తుషారాద్రేః సూనోరహహ! పితరి క్లేశవివశే
న చాసౌ సంపాతః పయసి పయసాం పత్యురుచితః. 28

వ్యా.— మానశౌర్యశాలిన ఏవోక్తవిధమహత్త్వం న తు తద్విహీనస్యేతి మైనాకం దృష్టాన్తీకృత్యాహ— వరమితి.— తుషారాద్రేస్సూనో ర్హిమవత్పుత్రస్య మైనాకస్య, ఉద్గచ్ఛన్నుజ్జృమ్భమాణో - బహులో భూయిష్ఠశ్చ - యో దహన శ్శిలాసంఘర్షణజనితవహ్ని - స్తస్యోద్గారైర్నిస్సరణైః - గురుభిః దుస్సహైః, సమదేన సదర్పేణ - మఘవతా దేవేన్ద్రేణ - ముక్తస్య ప్రయుక్తస్య - కులిశస్య వజ్రా

Vedanta Sangraham

యుధస్య - ప్రహారై ర్విదారణైః, ప్రాణోచ్ఛేదో మరణమిత్యర్థః, వరం మనాక్ప్రియం- ని. 'దైవాద్వృతే వరః శ్రేష్ఠే త్రిషు క్లీబం మనాక్ప్రియే,' ఇత్యమరః, కుతః ? అహహేతి ఖేదాతిశయద్యోతనార్థోఽనుకరణశబ్దః. పితరి హిమవతి, క్లేశేన వజ్రప్రహారజనితదుఃఖేన - వివశే విహ్వలే సతి, అసావద్యాఽప్యుపలభ్యమానః, పయసాం పత్యుస్సముద్రస్య - అత్రాసమాసత్వేన ఘిసంజ్ఞాభావాత్ * 'ఖ్యత్యాత్పరస్యే'తి కృతయణాదేశాత్తిశబ్దాత్పరస్య జసోఽకారస్య ఉకారాదేశః, పయసి సలిలే సంపాతః ప్రవేశః - నిజప్రాణసంరక్షణార్థం నిమజ్జ్యావస్థానమిత్యర్థః, ఉచితో న్యాయ్యో, న చ న భవతి హి, అస్యైవేతి శేషః, యతో మానశౌర్యసంపన్నస్య పుంసః స్వప్రాణమాత్రపరిత్రాణతత్పరతయా క్వచిన్నిలీయావస్థానమేవాత్యన్తాయశస్కరమ్, కిముత పితరి క్లేశవివశే; అతః ప్రాణపరిత్యాగేనాపి మానశౌర్యే ఏవ ప్రతిష్ఠాపనీయే, అన్యథా మహానపవాదస్స్యాదితి భావః. అత్రోదారశబ్దస్య గౌణత్వాన్న గ్రామ్యతాదోషః, ప్రత్యుత సౌన్దర్యాతిశయమేవాపాదయతి, తదుక్తం దణ్డ్యాచార్యైః—

'నిష్ఠ్యూతోద్గీర్ణవాన్తాది గౌణవృత్తివ్యపాశ్రయమ్,
అతిసున్దరమన్యత్ర గ్రామ్యకక్ష్యాం విగాహతే.' ఇతి.

పురా కిల భూమణ్డలోపద్రవకారిణాం పర్వతానాం కోపవశాత్పక్షచ్ఛేదోద్యతే శక్రే భియవిహ్వలో మైనాకః సముద్రమధ్యే నిమజ్జ్యాతిష్ఠదితి పౌరాణికీ కథాఽత్రానుసంధేయా. శిఖరిణీ వృత్తమ్.

టీ. తుహారఅద్రేః = మంచుకొండ (హిమవంతము) యొక్క, సూనోఽపి=పుత్త్రునికి (అనఁగా: మైనాకునికి), ఉద్గ...రుభిః - ఉద్గచ్ఛత్ = పైకి వెడలుచున్న, బహుళ= అతిశయమైన, దహన = నిప్పులయొక్క, ఉద్గార = క్రక్కుటవలన, గురుభిః = ఓర్వరాని, సమద...రైః-సమద = గర్వముగల, మఘవత్ = ఇంద్రునిచేత, ముక్త=విడువఁబడిన, కులిశ = వజ్రాయుధముయొక్క, ప్రహారైః = దెబ్బలచేత, ప్రాణఉచ్ఛేదః = ప్రాణముపోవుట, వరం = కొంతమేలు. అహహ! = అయ్యయ్యో, పితరి = తండ్రి, క్లేశవివశే-క్లేశ = (వజ్రాయుధపు దెబ్బల) నొప్పిచే, వివశే = మైమఱచియుండఁగా, పయసాంపత్యుః = సముద్రుని (సీళ్లదొర) యొక్క, పయసి = నీటియందు, సంపాతః = పడియుండుట, ఉచితః = తగినది, న = కాదు.

తా. హిమవంతుని కుమారుఁడగు మైనాకునికి, దేవేంద్రుఁడు తనబలిమికొలఁది వేయ నిప్పులు గ్రక్కుచు నోర్వరాక మీఁదఁబడు

vedanta. Sangraham

కులిశము యొక్క ధారాహతిచేఁ జచ్చుటే కొంచెము మంచిదిగాని, ఆపాటుచే మూర్ఛనొందిన తనతండ్రిని వదలి తనప్రాణముల రక్షించు కొన సముద్రముఁ జొచ్చి దాగియుండుట తగునా?

చ. సమధికభీషణజ్వలనసజ్జాలవినిర్గమదుస్సహాంబుచే
సమదసురేంద్రముక్తకులిశక్షతిచే నుచితంబు ప్రాణఘా
తము హిమవత్కుమారునకుఁ గదండ్రి నిశాతశతారపాతభే
దమున మునుంగుచున్నతఱిఁ గడా జలరాశిఁ జొరంగ నర్హమే.

అవ. మానవంతులు పరులతిరస్కారము నోర్వరని సదృష్టాంతముగ చెప్పు చున్నాఁడు:—

శ్లో. యదచేతనోఽపి పాదైః స్పృష్టః ప్రజ్వలతి సవితురినకాన్తః,
తత్తేజస్వీ పురుషః పరకృతనికృతిం కథం సహతే?

వ్యా.—అథ మానినాం పరనికారాసహనం సదృష్టాంతమాహ—యదితి—యద్యస్మాత్కారణా; దచేతనః చేతనరహితః నిర్జీవోఽపీతి యావత్ - పాషాణత్వాదితి భావః, ఇనకాన్తస్సూర్యకాన్తమణిః, స్సవితుస్సూర్యస్య, పాదైః రశ్మిభి - రఙ్ఘ్రిభిశ్చ, స్పృష్టః సంవళితస్తాడితశ్చేతి ధ్వన్యతే, ప్రజ్వలతి జాజ్వల్యమానో భవతి - కోపోద్రిక్త శ్చేతి గమ్యతే, తత్తస్మాత్కారణాత్, తేజస్వీ తేజశ్శాలీ మానశౌర్యసంపన్నః పురుషః సచేతనః ఇతి శేషః, పరైశ్శత్రుభిః, కృతనికృతిం విహితాపకారం, కథం సహతే క్షమతే న కథంచిదిత్యర్థః; మైనాకస్తు నైవమితి భావః- ని. 'పాదారశ్మ్యఙ్ఘ్రితుర్యాంశాః' ఇత్యమరః ఆర్యావృత్తభేదః.

టీ. యత్ = ఎందువలన, అచేతనః అపి = ప్రాణములేనిదయ్యును, ఇనకాంతః = సూర్యకాంతము, సవితుః = సూర్యునియొక్క, పాదైః = కిరణములచేత, (కాళ్లచేతనని యర్థాంతరము), స్పృష్టః = తాఁకఁబడినదై, (తన్నఁబడినదై అనియు,) ప్రజ్వలతి = మండునో (కోపించునో) అనియు, తత్ = అందువలన, తేజస్వీ = తేజస్సుగల (అనఁగా మానశౌర్యములుగల), పురుషః = పురుషుఁడు, పర...కృతిం - పర = ఇతరులచే, కృత = చేయఁబడిన, నికృతిం = ధిక్కారమును, కథం సహతే = ఎట్లు సహించును?

తా. సూర్యకాంతమణి అచేతనమయినను సూర్యునిపాదములు (కిరణములు) తనకు సోఁకినంత మాత్రనే మం(డిప)డును. కావున తేజో వంతులు పరులు చేయుపరిభవమును సహించి యూరకుండరు.

తే. అర్కకాంత మచేతనం బయ్యు సవితృ
పాదములు సోఁకినంతనె ప్రజ్వరిల్లుఁ
గాన నభిమానవంతుఁ డెం తైన శత్రు
కృతతిరస్కార మెట్లు స హింప నేర్చు.

అవ. "తేజస్వంతుల పరాక్రమమునకు వయస్సు కారణముగా" దనుచున్నాఁడు:-

శ్లో. సింహః శిశురపి నిపతతి మదమలినకపోలభిత్తిషు గజేషు,
ప్రకృతిరియం సత్త్వవతాం న ఖలు వయస్తేజసాం హేతుః. 30

వ్యా—విక్రాన్తత్వే వయోఽపి న హేతురితి వినిగమయతి—సింహ ఇతి.—శిశుర్బాలోఽపి విక్రాన్తత్వయోగ్యతారహితావస్థోఽపీత్యర్థః, సింహః, మదమలినాః దానపయఃపఙ్కిలాః-కపోలాః భిత్తయ ఇవ యేషాం తేషు గజేషు-మాతఙ్గేషు, నిపతతి, కుంభస్థలవిదారణార్థమితి భావః, ఇయం బాల్యేఽపి విక్రాన్తతా, సత్త్వవతాం బలాఢ్యానాం, ప్రకృతిః స్వభావః, కుతః? వయో బాల్యాది, తేజసాం ప్రతాపశాలినామితి - తేజస్తద్వతోరభేదాధ్యవసాయోఽత్యన్తతేజస్విత్వప్రకాశనార్థకః, హేతుః కారణం - న భవతి ఖలు - 'తేజసాం హి న వయః సమీక్ష్యత' ఇతి న్యాయాదితి భావః - 'వయః పక్షిణి బాల్యాదౌ' ఇత్యమరః, అయమప్యార్యావృత్తభేదః.

టీ. సింహః = సింహము, శిశుఃఅపి = పిల్ల అయినను, మద... త్తిషు-మద = మద(జల)ముచే, మలిన = మురికియైన, కపోలభిత్తిషు = గోడమొత్తలవంటి చెక్కిళ్లుగల, గజేషు = ఏనుఁగులమీఁదికి, నిపతతి = దూఁకును. ఇయం = ఇది (ఇట్లు పరాక్రమించుట) సత్వవతాం = బలముగలవారికి, ప్రకృతిః = స్వభావము; వయః = వయస్సు, తేజసాం = (ఇచట తేజశ్శబ్దమునకు తేజస్సు గలవా రని యర్థము. తేజస్సునకును తేజస్సుగలవారికిని అభేదముగ చెప్పుటవలన మిక్కిలి తేజస్వులు (తేజూరూపులే) అని తోఁచుచున్నది.) తేజముగలవారికి, హేతుః = కారణము, న = కాదు.

తా. సింగము బాల్యదశయందుండినను మదధారలు స్రవించుటచే మలినములయిన గోడలవంటి చెక్కిళ్లుగల మదగజంబులమీఁద కుఱుకును. ఇది బలవంతుల స్వభావము. పరాక్రమప్రకటనమునకు వయసు మొదలగునవి పనిలేదు.

Vedanta. Sangraham

క. విదలింప నులుకు సింగపుఁ
గొదమయు మదమలినగండ ౯ కుంజరములపై
నిది బలశాలికి నైజము
గద తేజోనిధికి వయసు ౯ కారణ మగునే.

ఇతి నీతిశతకమునందు మానశౌర్యపద్ధతివర్ణన మను
మూఁడవదశకము.

అర్థపద్ధతి

అవ. ఇట్లు మానశౌర్యపద్ధతిని నిరూపించినపిదప, ఆమానశౌర్యములకు నర్థమే మూల మగుటవలన, అర్థపద్ధతిని ఆరంభించుచు మొదట ద్రవ్యతత్పరులచరిత్రమును దలఁచుకొని చెప్పుచున్నాఁడు:—

శ్లో. జాతిర్యాతు రసాతలం గుణగణ స్తత్రాప్యధో గచ్ఛతాత్
శీలం శైలతటాత్పతత్వభిజనస్సన్దహ్యతాం వహ్నినా,
శౌర్యే వైరిణి వజ్రమాశు నిపతత్వర్థోఽస్తు నః కేవలం
యేనైకేన వినా గుణా స్తృణలవప్రాయాస్సమస్తా ఇమే. 51

వ్యా.—మానశౌర్యయోరప్యర్థమూలత్వాత్ తన్నిరూపణానన్తరమర్థపద్ధతిం నిరూపయతి—తత్ర ప్రథమమర్థైకతత్పరాణాం మతమభిసంధాయ తమాహ—జాతిరితి.—జాతిః బ్రాహ్మణత్వాదిః, రసాతలం నామాధోలోకం, యాతు గచ్ఛతు భ్రశ్యత్విత్యర్థః, గుణగణో ధైర్యౌదార్యగామ్భీర్యాదిగుణసమూహః, తత్రాపి రసాతలాపేక్షయాఽపృథః పాతాళలోకం, గచ్ఛతాత్ ప్రాప్నుయాత్, శీలం సత్స్వభావః శైలతటాత్, పతతు విశీర్ణం భవత్విత్యర్థః; అభిజనో వంశః - ని. 'అభిజనాన్వయౌ వంశ' ఇత్యమరః. వహ్నినా, సందహ్యతాం భస్మీక్రియతాం, వైరిణి సంక్షోభకారిత్వాచ్ఛత్రుభూతే, శౌర్యే శూరత్వమూర్ధ్ని ఇత్యర్థః, ఆశు శీఘ్రం, వజ్రమశని - ర్నిపతతు - అశనినిపాతేన తదపి విధ్వస్తం భవత్విత్యర్థః, ఏవం పూర్వోక్తజాతికులోచితాభిమానశౌర్యాదినాశేఽప్యస్మాకం న కించిదపి చ్ఛిన్నమితి భావః, తథాఽపి కిం యుష్మదభిలషితమిత్యత ఆహుః, నోఽస్మాకమ్, అర్థః కేవలం విత్తమే, వాస్తు సంభవ - త్వయమేవాస్మాకం పరమార్థ ఇతి భావః, ననూత్కర్షావహత్వేన, ప్రసిద్ధానాముక్తగుణానాంవిధ్వంసమఙ్గీకృత్య ఏకేన

Vedanta Sangraham

విత్తేన కిం కరిష్యథేతి నాశఙ్కనీయం - యతస్తద్వినా తేషామప్యత్యన్తాకించిత్కరత్వమేవేత్యాహుః, ఏకేన కేవలేన - ని. 'ఏకే ముఖ్యాన్య కేవలా' ఇత్యమరః, యేన అర్థేన వినా - * 'పృథగ్వినే' త్యాదినా వికల్పాత్తృతీయా, ఇమే పూర్వోక్తాః, సమస్తా అపి గుణాఃజాతికులశీలాభిమానాదయ, స్తృణకణకల్పా స్తద్వన్నిస్సారా ఇత్యర్థః, అతోగుణమహత్త్వాయా అప్యేతన్మూలకత్వాదయ మేవ సంపాదనీయ ఇతి భావః.

'ధనమార్జయ కాకుత్స్థ ధనమూలమిదం జగత్,
అన్తరం నాభిజానామి నిర్ధనస్య మృతస్య చ.'

ఇతి లక్ష్మణవాక్యమేవ సిద్ధాన్తీకర్మః;

'అర్థానామర్జనే దుఃఖమర్జితానాం చ రక్షణే,
రక్షితానాం వ్యయే దుఃఖం ధిగర్థం దుఃఖభాజనమ్.'

ఇతి మనుస్మరణం త్వశక్తవిషయం మన్యామహ ఇతి తాత్పర్యమ్.

శార్దూలవిక్రీడితం - లక్షణం తూక్తమ్.

టీ. జాతిః = (బ్రహ్మక్షత్రియాది) జాతి, రసాతలం = పాతాళమునకు, యాతు = పోవునుగాక. గుణగణః = (ధైర్యౌదార్యాది) గుణముల సమూహము, అధః గచ్ఛతాత్ = అడుగంటునుగాక ? శీలం = మంచి నడవడి, శైలతటాత్ = కొండదరినుండి, పతతు = పడునుగాక ! అభిజనః = వంశము, వహ్నినా = అగ్నిచే, సందహ్యతాం = బాగుగ దగులఁబెట్టఁబడునుగాక ! వైరిణి = (డబ్బుసంపాదించుటకు) విరోధియయిన, శౌర్యే = శూరత్వముపై, ఆశు = తటాలున, వజ్రం = పిడుగు, పతతు = పడుఁగాక. యేనఏకేన వినా = ఏదియొకటి లేక, ఇమే = ఈ (పైనచెప్పఁబడిన), సమస్తాః = అన్నిగుణములు, తృణలవప్రాయాః = గడ్డిపోఁచవంటివో, (అట్టి), అర్థఃకేవలం = ద్రవ్యముమాత్రమే, నః = మాకు, అస్తు = కలుగుఁగాక !

తా. జాతి పాతాళమునకుఁ బోయినను, సద్గుణము లంతకంటెఁ గ్రిందువడినను, శీలము కొండమీఁదనుండి క్రిందపడినను, వంశము తగలఁబడినను, శౌర్యమునందుఁ బిడుగుపడినను, మాకేమియు లోపము లేదు. మాకు ద్రవ్యమొక్కటి యున్నఁ జాలును. ఈద్రవ్యము లేక పోవునేని పైనచెప్పినవి యుండియు గడ్డిపోఁచకైనను కొఱగావు.

ఉ. జాతి దొలంగుఁ గాత గుణ౯ శక్తి రసాతలసీమకుం జనుం
గాత కులంబు బూది యగుఁ౯ గాత నగంబుననుండి శీలముం
బాతముఁ జెందుఁ గాత బహుభంగుల విత్తమె మాకు మేలు వి
ఖ్యాతగుణంబు లెల్లఁ దృణ౯ కల్పము లొక్కధనంబు లేవడిన్.

అవ. "గుణములన్నియు నాబంగారమునుబట్టియే యుండు" ననుచున్నాఁడు.—

శ్లో. యస్యాస్తి విత్తం స నరః కులీనః స పణ్డిత స్స శ్రుతవాన్ గుణజ్ఞః,
స ఏవ వక్తా స చ దర్శనీయః సర్వే గుణాః కాఞ్చన మాశ్రయన్తి.

వ్యా. నను తథాఽపి గుణాభావేఽపి కేవలవిత్తస్యాకించిత్కరత్వమేవేత్యాశఙ్క్య తస్యైవాశేషగుణావహత్వం తావదాహ—యస్యేతి.—యస్య నరస్య, విత్తమస్తి సంభవతి, స నరః, కులే జాతః కులీనః మహాకులప్రసూతః * 'కులాత్ఖః' ఇతి ఖప్రత్యయః, స ఏవ పణ్డితో విద్వాన్, స ఏవ శ్రుతవాన్ శాస్త్రజ్ఞః-యద్వా-శ్రుతం శ్రవణం నపుంసకే భావే క్తః - తదస్యాస్తీతి శ్రుతవాన్ ధర్మశాస్త్రాద్యాకర్ణనచతురోఽపీత్యర్థః, స ఏవ గుణజ్ఞో గుణగ్రాహీ-అత్ర * 'ఆతోఽనుపసర్గే కః' ఇత్యాదివ్యాఖ్యాతం ప్రాక్, స ఏవ, వక్తా వాగ్మీ, స చ స ఏవ, దర్శనీయస్సున్దరశ్చ - ఉక్తగుణరాహిత్యేఽపీతి భావః, న న్వేవం చేత్పురుషస్యైకేన విత్తేన ఈదృగ్గుణసాకల్యసంపన్నత్వం కుత ఇత్యాశఙ్క్యాహ—సర్వే గుణాః పూర్వోక్తకులీనత్వాదయః, కాఞ్చనం విత్త, మాశ్రయన్తి, అతోఽనేనైవ సకల గుణసంపత్తిసంభవే కిమన్యైః ప్రత్యేకప్రయాససాధ్యైరితి భావః.

అత్ర విత్తస్యైతావద్గుణసంపాదకత్వాసంబన్ధేఽపి తత్సంబన్ధాభిధానాదసంబన్ధే సంబన్ధరూపాతిశయోక్తిః. వృత్తముపజాతిః.

టీ. యస్య = ఎవనికి, విత్తం=ధనము, అస్తి = కలదో, సః=ఆ, నరః=మనుష్యుఁడు, కులీనః = గొప్పకులమునఁ బుట్టినవాఁడు, సః = అతఁడు, పండితః = విద్వాంసుఁడు, సః, శ్రుతవాన్ = శాస్త్రము దెలిసినవాఁడు (లేక, ధర్మాధర్మములవినికి గలవాఁడు), గుణజ్ఞః = గుణముల నెఱింగినవాఁడు, సః ఏవ = అతఁడే, వక్తా = వాగ్మి, సః, దర్శనీయః చ = చూడఁదగినవాఁడును (అందగాఁ డనుట), సర్వే = అన్ని, గుణాః=గుణములు, కాంచనం = బంగారమును, ఆశ్రయన్తి = ఆశ్రయించును.

తా. లోకమునందు ధనముగలవాఁడే కులీనుఁ డనియు, పండితుఁ డనియు, శాస్త్రజ్ఞుఁ డనియు, గుణావగుణముల నెఱింగినవాఁ డనియు, చక్కని వాగ్ధోరణికలవాఁ డనియు, చూడఁదగినవాఁ డనియు, రూపవంతుఁ డనియుఁ జెప్పఁబడును. ధన మొక టుండునేని పై గుణములు లేక పోయినను వానియం దీగుణము లున్న వని జనులు తలంతురు.

క. ఏనరునకు విత్తము గల, దానరుఁడు కులీనుఁ డధికుఁ డార్యుఁడతండే
ధీనిధి ధన్యుఁడు నేర్పరి, నానాగుణగణము కాంచనంబుననిలుచున్,

అవ. ద్రవ్యనాశనమునకుఁ గారణములను నిరూపించుచున్నాఁడు:—

శ్లో. దౌర్మన్త్ర్యా న్నృపతి ర్వినశ్యతి యతిస్సఙ్గా త్సుతో లాలనా
ద్విప్రోఽనధ్యయనా త్కులం కుతనయా చ్ఛీలం ఖలోపాసనాత్,
హ్రీర్మద్యా దనవేక్షణా దపి కృషిః స్నేహః ప్రవాసాశ్రయా
న్మైత్రీ చాప్రణయా త్సమృద్ధి రనయా త్త్యాగాత్ప్రమాదా ద్ధనమ్.

వ్యా.—అథ ద్వాభ్యామర్థస్య వినాశప్రకారమాహ—దౌర్మన్త్ర్యాదితి.—నృపతిః రాజా, దుష్టో న సులక్షణప్రయుక్తో మన్త్రః షాడ్గుణ్యచిన్తనం యస్య తస్య దుర్మన్త్రస్య భావో దౌర్మన్త్ర్యం తస్మాద్ధేతోః, ర్వినశ్యతి వినష్టో భవతి - మన్త్ర వైకల్యే పరేషామవకాశసంభవాత్ రాజ్యాపహరణాదితి భావః - యద్వా - దుష్టా మన్త్రిణః ప్రధానాని యస్య తస్య భావస్తస్మాన్నశ్యతి - అదణ్డ్యదణ్డనాద్యుపదేశే లక్ష్మ్యాది రహితో భవతీత్యర్థః—

'సన్మన్త్రిణా వర్ధయతే నృపాణాం లక్ష్మీర్మహీధర్మయశస్సమూహాః
దుర్మన్త్రిణా నాశయతే తథైవ లక్ష్మీర్మహీధర్మ యశస్సమూహాః.'

ఇతి గీతావచనాదితి భావః; యతి ర్యోగీ, సఙ్గాత్సమాగమాన్నశ్యతి - సఙ్గస్య కామ క్రోధాదిహేతుత్వాత్ - తదుత్పత్తౌ భ్రష్టయోగో భవతీత్యర్థః-

'సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే
క్రోధాద్భవతి సంమోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః.'

ఇతి గీతావచనాదితి భావః; సుతో లాలనా, న్నశ్యతి గుణహీనో భవతి-

'లాలనాద్బహవో దోషాస్తాడనాద్బహవో గుణాః,
తస్మాత్పుత్రం చ శిష్యం చ తాడయే న్న తు లాలయేత్.'

ఇతి న్యాయాదితి భావః, విప్రో బ్రాహ్మణో, ఽనధ్యయనాత్ వేదశాస్త్రాధ్యయనాభావాత్, నశ్యతి నీచో భవతి-

'వేదవేదాఙ్గతత్త్వజ్ఞో విప్రస్సర్వత్ర పూజ్యతే,
అనధీతశ్రుతిర్విప్రః సభామధ్యే న శోభతే.' ఇతి;

కులం వంశః, కుతనయాత్కుపుత్రాన్నశ్యతి-

'కోటరాన్తర్భవో వహ్ని స్తరుమేకం దహిష్యతి,
కుపుత్రస్తు కులే జాతః స్వకులం నాశయేత్పరమ్.'

ఇతి న్యాయాత్, శీలం సత్స్వభావః, ఖలోపాసనాద్దుర్జనసమాగమా, న్నశ్యతి - తేషా మత్యన్తానర్థమూలకత్వాదితి భావః-

vedanta.sangraham

015, 1x 15111
35H49

ఛాదయిత్వాऽऽత్మభావం హి చరన్తి శఠబుద్ధయః,
ప్రహరన్తి చ రన్ధ్రేషు సోఽనర్థస్సుమహాన్భవేత్.'

ఇతి వాక్యాత్; హ్రీః జుగుప్సితకర్మాచరణాన్నివృత్తిః, మద్యాత్ మద్యపానా, న్నశ్యతి-

'అయుక్తం బహు భాషన్తే యత్ర కుత్రాపి శేరతే;
నగ్నా విక్షిప్య గాత్రాణి తే జాల్మా ఇవ మద్యపాః.'

ఇత్యుక్తత్వాత్, కృషిస్స్వయమనవేక్షణాన్నశ్యతి - నిత్యమపరామర్శాన్నశ్యతి-

'కృషిం చ పత్నీమనవేక్ష్య యః పుమానన్యాని కార్యాణి సమాచరేచ్చ,
తే త్వేవమేవం చ సమాకులే ద్వే తథేతి బాధానిచయం చ యాతః,'

ఇతి స్మరణాత్; స్నేహః పుత్రదారాదిషాత్మనో మోహః, ప్రవాసాశ్రయాద్దేశాన్తర సంచార సమాశ్రయణాన్నశ్యతి-

'సుతాఙ్గనాబన్ధుషు సోదరేషు నృపేషు భృత్యేషు చ జాతమోహః,
ప్రవాసమాత్రేణ హి నశ్యతేఽఖిలం, చిరం ప్రవాసేనహరత్యశేషమ్.

ఇతి వచనాత్; మైత్రీ మిత్రభావః, అప్రణయాదననురాగా, న్నశ్యతి-

'మృద్ఘట ఇవ సుఖభేద్యో దుస్సంధానశ్చ దుర్జనో భవతి,
సుజనస్తు కనకఘట ఇవ దుర్భేద్యశ్చాశు సంధేయః.'

ఇతి వచనాత్, సమృద్ధిస్సంపత్తి, రనయాన్నీతిరాహిత్యా, న్నశ్యతి.

'రక్షాయాం స్వమతిక్షిపత్యధికరం శిక్షాగుణైర్లభ్యతే
విద్వేష్టి స్వజనం త్యజత్యవనతిం మృద్నాతి మార్గస్థితాన్,
భూతిం నేచ్ఛతి యోజనాత్ప్రతిభయం దుర్వర్త్మనా గచ్ఛతి
క్రూరాగ్రం వినయాఙ్కుశం న సహతే భూపాలమత్తద్విపః.'

ధనం తు త్యాగాదర్థిసాత్కరణాత్ - 'ద్యూతా ది' తి పాఠే - ద్యూతా దక్షక్రీడాయాః - ప్రమాదా దనవధానతయా వా-నశ్యతి 'క్రతినిష్పీడనాచ్చైవ చార్థాసక్తధియాన్నృణామ్' ఇతి - ప్రమాదాన్నాశ స్త్వనుభవసిద్ధ ఏవ - దానాన్నాశ స్సమనన్తరశ్లోక ఏవ వక్ష్యతే - 'శిష్టానాం గర్హణాన్నాశః సదాచారవివర్జనాత్.' శార్దూలవిక్రీడితమ్.

టీ. నృపతిః=రాజు, దుర్మంత్రాత్ = చెడుమంత్రులుగలవాఁ డగుటవలన, వినశ్యతి = చెడును. యతిః = యోగి, సంగాత్ =(స్త్రీలు మున్నగువారి) సాంగత్యమువలన, వినశ్యతి; సుతః = కుమారుఁడు, లాలనాత్ =బుజ్జగించుటవలన, వినశ్యతి; విప్రః=బ్రాహ్మణుఁడు, అనధ్యయనాత్ = వేదము చదువకపోవుటవలన, వినశ్యతి; కులం=వంశము, [illegible]

నయాత్ = దుష్పుత్త్రునివలన, వినశ్యతి; శీలం=మంచినడత, ఖలోపాసనాత్ =చెడ్డవారి యొక్క సేవవలన (దుర్మార్గులను గొలుచుటవలన), వినశ్యతి; హ్రీః = లజ్జ, మద్యాత్ = కల్లు, లేక సారాయివలన, వినశ్యతి; కృషిః = సేద్యము, అనవేక్షణాత్ = పైవిచారణ లేకుండుటవలన, వినశ్యతి; స్నేహః=కూర్మి, ప్రవాసాశ్రయాత్ =ఎడఁబాటు నొందుట వలన (అనఁగా: స్వదేశము విడుచుటవలన), మైత్రీ = చెలిమి, అప్రణయాత్ = నమ్మకము లేకపోవుటవలన, వినశ్యతి; సమృద్ధిః = సంపద, అనయాత్ = అన్యాయమువలన, వినశ్యతి; ధనం = ద్రవ్యము, త్యాగాత్ =(అతి) దానమువలన, ప్రమాదాత్ = పరాకు వలనను, వినశ్యతి.

తా. దుర్మంత్రివలన రాజును, సంగమువలన యతియు, లాలించుటచేఁబుత్త్రుండును, వేదాధ్యయనము లేమిచేత బ్రాహ్మణుఁడును, కుపుత్త్రుని వలన వంశమును, దుర్మార్గులసేవవలన సదాచారమును, మద్యపానము వలన లజ్జయు, వ్యవసాయము తఱుచుగఁ జూడకపోవుటచేతను, దేశాంతరసంచారముచేత స్నేహమును, అనురాగము లేమిచేత మైత్త్రియు, నీతిలేమిచేత సంపదయు, అపాత్రదానముచేత ధనంబును నశించును.

మ. యతిసంగంబున బాలుఁ డాదరముచే జ్యాభర్త దుర్మంత్రిచే
శ్రుతిహానిన్ ద్విజుఁ డన్వయంబు ఖలుచేఁ గ్రూరాప్తిచే శీల ము
ద్ధతిచే మిత్రత చూపులేమిఁ గృషి మద్యప్రాప్తిచే సిగ్గు దు
ర్మతిచే సంపదలున్ నశించుఁ జెడు నర్థంబుల్ ప్రమాదంబునన్.

అవ. "డబ్బునకు మూఁడుపోకడ లున్న" వనుచున్నాఁడు:—

శ్లో. దానం భోగో నాశ స్తిస్రో గతయో భవన్తి విత్తస్య,
యన్న దదాతి న భుఙ్క్తే తస్య తృతీయా గతిర్భవతి. 34

వ్యా.—అథ విత్తస్యోత్తమాదిభేదేన త్రైవిధ్యమాహ—దానమితి.— దానం సత్పాత్రత్యాగః, భోగం స్రక్చన్దనాదిద్వారాఽనుభవః, నాశః దానధర్మాద్యభావే చోరాదినా విలయశ్చ - తదుక్తమ్—

'చత్వారో ధనదాయాదా ధర్మాగ్నినృపతస్కరాః,
తేషాం జ్యేష్ఠావమానేన త్రయః కుప్యన్తి సోదరాః,' ఇతి

వివముత్తమమధ్యమాధమభేదేన విత్తస్య, గతయో గమనోపాయాః, భవన్తి తత్ర యః పుమాన్ న దదాతి అర్థిభ్యో న ప్రయచ్ఛతి విత్తమితి శేషః, అథ

vedanta.sangraham

వా న భుఙ్క్తే నానుభవతి, తస్య దానభోగాభ్యాం విత్తవ్యయమకుర్వతః పురుషస్య సంబన్ధినో విత్తస్యేతి శేషః, తృతీయా గతిర్నాశావస్థా భవతి - సా త్వత్యన్తకష్టేత్యర్థః. అయమత్ర నిష్కృష్టోఽర్థః - విత్తస్య దానేన గతిరుత్తమా, ఆత్మభోగేన మధ్యమా, చోరాదినా నాశగతిరధమేతి: అతో దానశౌణ్డేనైవ భవితవ్యం ధనాఢ్యేనేతి భావః. ఆర్యాభేదః.

టీ. దానం=ఇచ్చుట, భోగః=అనుభవించుట, నాశః=పోవుట (పరాధీన మగుట), (అని) విత్తస్య = ధనమునకు, తిస్రః = మూఁడు, గతయః = పోకడలు, భవంతి=కలవు. యత్ =దేనిని (ఏధనమును), న దదాతి=ఈయఁడో, న భుఙ్క్తే=అనుభవింపఁడో, తస్య= దానికి (ఆధనమునకు), తృతీయా = మూఁడవదగు, గతిః=పోకడ, (అనఁగా: నాశము), భవతి = కలుగును.

తా. ధనవ్యయమునకు సత్పాత్రదానము, తా ననుభవించుట, దొంగలు మొదలగువారలు హరించుట, అని మూఁడుదారులు గనంబడు చున్నవి. ఎవఁడు సత్పాత్రమున కియ్యక తా ననుభవింపకయుండునో వానిధనమునకు మూఁడవదారియే (అనఁగా చోరులు మొదలగువారు హరించుట) అగును.

క. దానము భోగము నాశము
పూనికతో మూఁడుగతులు భువి ధనమునకున్
దానము భోగము నెఱుఁగని
దీనునిధనమునకు గతి తృతీయమె పొసఁగున్.

అవ. "దానమువలన నొకవేళ పేదఱికము గలిగినను, అయ్యది దాతకు గౌరవ మునే కలిగించు" ననుచున్నాఁడు:—

శ్లో. మణి శ్శాణోల్లీఢః సమరవిజయీ హేతిదళితో
మదక్షీణో నాగః శరది సరితా శ్శ్యానపులినా,
కలాశేష శ్చన్ద్రః సురతమృదితా బాలవనితా
తనిమ్నా శోభన్తే గళితవిభవా శ్చార్థిషు నరాః. 35

వ్యా.—అథ దానశీలస్య విత్తవ్యయజనితతనుత్వమపి శోభావహమేవేత్యాహ— మణిశ్శాణ ఇతి—శాణశ్శస్త్రోత్తేజనసాధనోపలవిశేషః - తేనోల్లీఢః సంఘృష్టః, మణిశ్చ, హేతిదళితః శస్త్రక్షతః, సమరవిజయీ రణశూరశ్చ * 'జిదృక్షి' త్యాదినా ఇనిః - ని. హేతిశ్శస్త్రే తు నృస్త్రియోరి'తి కేశవః, మదేన దానవర్షేణ పరిక్షీణః, కృశో, నాగశ్చ-

వి. 'గ్రాహోగ్రాహిగజా నాగా' ఇతి వైజయన్తీ, శరది శరత్కాలే, ఆశ్యానాని ఈషచ్ఛుష్కాణి-పులినాని సైకతాని-యస్యాస్సా, సరిత్ నదీ చ, *'సంయోగాదేరాతో ధాతో ర్యణ్వతో' నిష్ఠానత్వం, కళాశేషః షోడశాంశమాత్రావశిష్ట, శ్చన్ద్రశ్చ-వి. 'కళా తు షోడశో భాగ' ఇత్యమరః - 'ప్రథమాం పిబతే వహ్ని' రిత్యాదీతిహాసక్రమేణేతరకళానామగ్న్యాదిదేవైర్గిళితత్వాదితి భావః, సురతేన రతిరణేన - మృదితా విహ్వలీకృతా, బాలవనితా ముగ్ధాఙ్గనా చ - జారవనితేతి పాఠే వేశ్యా చోచ్యతే, తథా, అర్థిషు విషయే-గళితవిభవా వ్యపగతార్థసంపదః - నిశ్శేషమర్థిసాత్కృతధనా ఇత్యర్థః - వి. 'అర్థారై విభవా అపీ' త్యమరః, నరా దాతృజనాశ్చ, తనిమ్నా తనుత్వేనైవ * పృథ్వాదిత్వాదిమనిచ్, శోభన్తే - ఏవంభూతతనుత్వస్యైవ శోభాహేతుత్వాదితి భావః.

అత్ర ప్రస్తుతానాం నరాణాం చ సామన్త్యేన శోభారూపతుల్యధర్మేణౌపమ్యస్య గమ్యమానత్వాద్దీపకాలంకారః-

'ప్రస్తుతానాం తథాఽన్యేషాం సామన్త్యే తుల్యధర్మతః,
ఔపమ్యం గమ్యతే యత్ర దీపకం తన్నిగద్యతే.'

ఇతి లక్షణాత్ - శిఖరిణీవృత్తమ్.

టీ. శాణ ఉల్లీఢః = సానచే ఒరయఁబడిన (సానఁబెట్టఁబడిన,) మణిః=రత్నము, హేతిదళితః=ఆయుధములచేఁ జీల్పఁబడిన (ఆయుధముల దెబ్బలు తినిన), సమరవిజయీ= యుద్ధమున గెలుపుగలవాఁడును, మదక్షీణః = మద (జల)ము (కాఱుట)చేత చిక్కిన, నాగః = ఏనుఁగు, శరది=శరదృతువునందు, ఆశ్యానపులినా=కొంచెముగ నెండిన యిసుక దిబ్బలుగల, సరిత్=నది, కళాశేషః=(ఒక) కళమిగిలిన, చంద్రః=చంద్రుఁడును, సురత... తా-సురత=సంభోగమునందు, మృదితా=నలిపి వేయఁబడిన, బాలవనితా=లేఁతప్రాయపుయువతియు, అర్థిషు=యాచకులయందు (యాచకుల కిచ్చి), గళితవిభవాః=పోయినయైశ్వర్యముగల (ఉన్నధనమునంతయు నర్థులకిచ్చివేసిన), నరాః చ=జనులును, తనిమ్నా=కృశత్వముచేత, శోభంతే = ప్రకాశించుచున్నారు.

తా. సానబెట్టఁబడినమణియు, ఆయుధక్షతములు గలిగియున్న శూరుఁడును, మదజలస్రావముచేతఁ జిక్కినగజంబును, శరత్కాలమున నెండిన యిసుకతిన్నెలుగల నదియు, కలామాత్రావశిష్టుఁడగుచంద్రుఁడును, రతిక్రీడచే డస్సిన నవయౌవన యగుబాలయు, సత్పాత్రదానముచేత నైశ్వర్యమును గోలుపోయినరాజులును విశేషముగఁ బ్రకాశింతురు.

Vedanta. Sangraham

ఉ. శాణవిఘృష్టరత్నమును శస్త్రహతుం డగుశూరుఁడున్ మద
క్షీణగజంబు సైకతవిశిష్టశరన్నదియున్ నవక్షపా
ప్రాణవిభుండు చండసురతాలస బాలికయున్ ధనైకవి
శ్రాణనశూరులుం గడుఁ గృశత్వమునం బ్రభఁ గాంతు రిద్ధరన్.

అవ. "ఒకవస్తువు నాదరించుటయు ననాదరించుటయుఁ గలిమిలేములనుబట్టియే యుండు" ననుచున్నాఁడు:—

శ్లో. పరిక్షీణః కశ్చిత్ స్పృహయతి యవానాం ప్రసృతయే
స పశ్చాత్సమ్పూర్ణః కలయతి ధరిత్రీం తృణసమామ్,
అత శ్చానేకాన్తా గురులఘుతయాఽర్థేషు ధనినా
మవస్థా వస్తూని ప్రథయతి చ సంకోచయతి చ. ౩౬

వ్యా.—అథ పుంసాం ధనాభావతత్సద్భావసమయావస్థామాహ—పరిక్షీణ ఇతి.—కశ్చిద్ధనికః పుమాన్, యవానాం శితశూకాఖ్యధాన్యానాం ప్రసృతయే స్పృహయతి ప్రసృతి మాత్రయవాన్ గురుతయా కాఙ్క్షత ఇత్యర్థః, * స్పృహేరీప్సిత ఇతి సంప్రదానత్వాచ్చతుర్థీ - ని. 'శిత శూకయవౌ సమా'విత్యమరః, స పరిక్షీణః పుమాన్, పశ్చాదనన్తరం - కాలాన్తర ఇత్యర్థః, సంపూర్ణో దైవవశాద్ధనసంపన్నస్సన్, ధరిత్రీం భువం, తృణసమాం తృణకల్పాం తద్వల్లఘ్వీమిత్యర్థః; కలయతి మనుతే - ధనమదేన తథాఽఽలోకయతీత్యర్థః. - కవీనాం కలిః, కామధేనుః, అత శ్చాత ఏవ హేతోః, రర్థేషు, యవధరిత్ర్యాదిషు వస్తుషు విషయే, గురులఘుతయా మహత్త్వాల్పత్వభావేన, అనేకాన్తాఽప్రతినియతా - సర్వథా గురుణి గురుత్వమేవ లఘుని లఘుత్వమేవేతి నియమాభావవతీత్యర్థః, ధనినాం సంబన్ధి, అవస్థా వ్యాపారః, వస్తూని యవధరిత్ర్యాద్యల్పమహత్తర వస్తూని, ప్రథయతి చ ధనాభావదశాయాం నీచమపి వస్తు గురూకరోతీత్యర్థః, తథా సంకోచయతి చ తత్సద్భావదశాయాం మహదపి వస్తు నిరాకరోతీత్యర్థః. నిర్ధన ధనికయోరిత్థంభూతాఽవస్థా ప్రత్యక్షసిద్ధా ; అతో వివేకినా నైవం విపర్యస్తబుద్ధినా భవితవ్యమితి భావః. శిఖరిణీవృత్తం - లక్షణం తూక్తమ్.

టీ. (యః=ఏ) కశ్చిత్ = ఒకానొకఁడు, పరిక్షీణః=మిక్కిలి పేదవడినవాఁడై, యవానాం = బియ్యముయొక్క, ప్రసృతయే = చేరెంటికొఱకు (అనఁగా: చేరెఁడు బియ్యముకొఱకు), స్పృహయతి=ఆశపడుచున్నాఁడో, సః = వాఁడు, పశ్చాత్ =పిదప, సంపూర్ణః = సమృద్ధిగలవాఁడై (ధనవంతుఁడై), ధరిత్రీం=భూమిని, తృణసమాం=గడ్డిక

పోఁచవంటిదానినిగా, కలయతి=తలఁచును. అతః చ = అందువలననే, అర్థేషు = ధనముల యందు, గురులఘుతయా = హెచ్చుతగ్గులు అగుటచేత (కలిమిలేములచే ననుట), అనేకాంతా=నానావిధములుగల, ధనినాం = ధనవంతులయొక్క, అవస్థా=దశ, వస్తూని = పదార్థములను, ప్రథయతి చ = గొప్పవానినిఁగాఁ జేయును. సంకోచయతిచ = తక్కువ వానినిగాను చేయును.

తా. దారిద్ర్యము ననుభవించునపు డొక గుప్పెఁడుధాన్యము నపేక్షించునతఁడే కాలాంతరమున ఐశ్వర్యమునందునేని భూమండలము నంతయు గడ్డిపరకవలెఁ గాంచును. కాఁబట్టి సమయము ననుసరించి వస్తువులు అధికము లనియు నల్పము లనియుఁ జెప్పఁబడును. ఒకప్పుడు అల్పమైనది మఱొకప్పు డధికముగను, అదియే మరల నల్పమైనదిగను తోఁచును.

ఉ. చేరి యొకండు నెవ్వఁ బడి ౯ చిక్కుచుఁ జేరెఁడుశాలిధాన్యమే
కోరు నతండు పిమ్మట సఖుంఠధనోన్నతుఁ డై వసుంధరం
బూరికి సాటిగాఁ దలఁచు ౯ భూరిధనాఢ్యులచొ ప్పనేకమై
గౌరవముఁ లఘుత్వమును ౯ గైకొనువస్తువులందు నెల్లెడన్.

అవ. రాజులకు ధనము వృద్ధినొందుమార్గములను జెప్పుచున్నాఁడు:—

శ్లో. రాజన్ దుధుక్షసి యది క్షితిధేను మేతాం
తే నాద్య వత్స మివ లోకమముం పుషాణ,
తస్మిం శ్చ సమ్యగనిశం పరిపుష్యమాణే
నానాఫలం ఫలతి కల్పలతేవ భూమిః. 37

వ్యా.—అథ రాజానం సంబోధయంస్తస్యార్థసాధనోపాయమతిదిశతి— రాజన్నితి—హే రాజన్ త్వమితి శేషః - అన్యథా* 'శేషే ప్రథమ' ఇతి ప్రథమ పురుషః స్యాత్. ఏనామేతాం త్వద్ధస్తగతామిత్యర్థః *అత్రాన్వాదేశాభావాదేనా దేశశ్చిన్త్యః, క్షితిర్ధేను రివేత్యుపమితిసమాసః - న తు క్షితిరేవ ధేనురితి రూపకం - వత్సమివేతి స్పష్టోపమాలిఙ్గాత్, తాం క్షితిధేనుం, దుధుక్షసి యది దోగ్ధు మిచ్ఛసి చేత్ - అర్థమితి శేషః *దుహేస్సన్నన్తాత్ సిచ్ *దుహ్యాదేర్ద్వికర్మకత్వ నియమాత్, తర్హి తేన దుధుక్షాహేతునా, అద్యేదానీముపలభ్యమానం, లోకం జనం, వత్సం తర్ణకమివ. ని. 'వత్సో నా కుటజే వక్షే తర్ణకే తనయాదికే' ఇతి వైజయన్తీ - పుషాణ పోషయ - ని. 'లోకస్తు భువనే జనే' ఇత్యమరః - వత్సనాశే క్షీరస్యేవ

లోకనాశేఽర్థస్యాసంభవాదితి భావః, పోషణఫలమాహ—తస్మిన్ లోకే, చానిశం సర్వదా, సమ్యగసంబాధం, పరిపుష్యమాణే పరిపాల్యమానే సతి, భూమిః క్షితిః, కల్పలతేవ కల్పవృక్షశాఖేవ ని. - 'సమే శాఖాలతే' ఇత్యమరః - యద్వా కల్పయత్యభీప్సితానీతి కల్పా - సా చ సా లతా చ * 'స్త్రియాః పుంవ' దిత్యాదినా పుంవద్భావః - సేవ కల్పవల్లీవ, నానావిధఫలం ధనధాన్యాది బహురూపఫలం, ఫలతి నిష్పాదయతి - 'ఫలనిష్పత్తౌ' ఇతి ధాతోర్లట్. యతో లోకపరిపాలనవ్యతిరేకేణ న లేఽర్థః సంభవిష్యతి - తద్ద్వారైవ భూమేరప్యఖిలఫలదోగ్ధృత్వాత్ - తస్మాదశేషలాభార్థం తత్పరిపోషణమావశ్యకమితి భావః.

అత్ర పూర్వవాక్యస్థోపమయా నిర్వ్యూఢోత్తరవాక్యస్థోపమేత్యనయోరఙ్గాఙ్గిభావేన సంకరః, వసంతతిలకావృత్తమ్.

టీ. రాజన్ = ఓరాజా ! ఏతాం=ఈ, క్షితిధేనుం=ఆవువంటిభూమిని, దుధుక్షసి యది = పిదుకఁ గోరుదువేని, తేన = దానికై, అద్య=ఇప్పుడు, అముం=ఈ, లోకం=జనమును, వత్సమివ = దూడనువలె, పుషాణ = పాలించుము, (కిం చ=మఱియు), తస్మిన్ = ఆజనము, అనిశం = ఎల్లపుడు, సమ్యక్ = బాగుగా, పరిపుష్యమాణే = పోషింపఁబడుచుండఁగా, భూమిః = భూమి, కల్పలతేవ = కల్పవృక్షముయొక్క కొమ్మవలె, నానాఫలం= అనేకవిధములయినఫలమును, ఫలతి = ఫలించును.

తా. రాజా ! భూమి యను గోవునుండి ధనమును పితుకఁదలఁచితివేని ఆవుదూడను పోషించినవిధంబుగ జనులఁ బోషింపుము. ఆ జనులఁ జక్కఁగ నీవు పోషించితివేని భూమి కల్పవల్లివలెఁ గోరినవాని నన్నింటిని ఫలింపఁజేయును.

తే. ధరణి ధేనువుఁ బిదుకంగఁ దలఁచితేని
జనులఁ బోషింపు మధిప వత్సములమాడ్కి
జనులు పోషింపఁబడుచుండ జగతి కల్ప
లత తెఱంగున సకలఫలంబు లొసఁగు.

అవ. "రాజనీతి యనేకరీతుల నున్నది" యనుచున్నాఁడు:—

శ్లో. సత్యాఽనృతా చ పరుషా ప్రియభాషిణీ చ
హింస్రా దయాళురపి చార్థపరా వదాన్యా,
నిత్యవ్యయా ప్రచురనిత్యధనాగమా చ
వారాఙ్గనేవ నృపనీతిరనేకరీతిః. 38

వ్యా.—యతో రాజానం సంబోధితవా, నపి తన్నీతిః కీదృశీత్యాకాఙ్క్షాయాం తస్యా బహువిధత్వమిత్యాహ—సత్యేతి—సత్యా యథార్థభాషిణీ, అనృతా అసత్యవాదినీ చ, తథా పరుషా కఠోరభాషిణీ, ప్రియభాషిణీ మధురాలాపినీ చ, తథా హింస్రా ఘాతకా - ని. 'శరారు ర్ఘాతుకో హింస్ర' ఇత్యమరః, * 'నమి కమ్పి' త్యాదినా రప్రత్యయః దయాళురపి కారుణికా చ - ని. 'స్యాద్దయాళుః కారుణిక' ఇత్యమరః*'స్పృహి గృహీ' త్యాదినా ఆళుచ్ప్రత్యయః, తథా అర్థపరా ధనలుబ్ధా, వదాన్యా దానశౌణ్డా చ, కుత్రచిద్విషయ ఇతి సర్వత్రాప్యధ్యాహార్యం - ని. 'స్యుర్వదాన్య స్థూలలక్ష దానశౌణ్డా బహుప్రద' ఇత్యమరః. తథా నిత్యం ప్రతిదినం - వ్యయో ధనత్యాగో యస్యాస్సా తథోక్తా, ప్రచురనిత్యధనాగమా - ప్రచురం ప్రభూతం యథాతథా - నిత్యం - ధనస్య - ఆగమః ప్రాప్తిర్యస్యాస్సా తథోక్తా చ, అతో వారాఙ్గనా వేశ్యేవ - ని, 'వారస్త్రీ గణికా వేశ్యే' త్యమరః. నృపనీతిః రాజవృత్తిః, అనేక రూపా బహుప్రకారా - న త్వేకాన్తికీత్యర్థః; వారాఙ్గనాయామపి విశేషణాని సమాని.

అత్ర సత్యానృతేత్యాది పదశ్రవణమాత్రేణ ఝుడితి విరోధః స్ఫురతి, తస్య స్వాభావ్యేనాభాసీకరణాదలంకారస్సః, వారాఙ్గనేవే త్యుపమయాఽఙ్గాఙ్గిభావేన సంకీర్యతే.

టీ. నృపనీతిః = రాజనీతి, వారాంగనా ఇవ = బోగముపడుచువలె, (ఆయా వేళకుఁ దగినట్లు,) సత్యా=సత్యములు గలదియు, అసత్యా=అబద్ధముగలదియు, పరుషా= నిష్ఠురత్వముగలదియు, ప్రియభాషిణీచ = ఇచ్చకములఁ బలుకునదియు, హింస్రా = చంపునదియు, దయాళుః = కనికరముగలదియు, అపిచ = మఱియు, అర్థపరా = ధనము నందు ఆసక్తిగలదియు, వదాన్యా = ఈవిగలదియు, నిత్యవ్యయా=ఎల్లపుడు వ్యయముగలదియు, ప్రచుర.. గమాచ=ప్రచుర=మిక్కిలి, నిత్య=ఎల్లపుడు, ధన=ద్రవ్యముయొక్క, ఆగమః = రాబడిగలదియు, (ఐ, ఇట్లు) అనేకరీతిః = పెక్కువిధములుగలది.

తా. రాజనీతి, కొన్ని తావుల సమయోచితముగ సత్యమిశ్రముగను, కొన్ని తావుల నసత్యయుతముగను, ఒకచోట నిష్ఠురముగను, ఒకతావున చెవుల కింపుగను నుండుచు, ఒకచోట బాధించుచు, మఱొక తావున దయను గనంబఱుచుచు, ఒకతావున పిసిడతనమునొందుచు, మఱొకచోట దానము నొనర్చుచు, నొకచోట నెప్పుడు వ్యయపెట్టుచు, మఱొకవిధంబుగ నెల్లపుడు సంపాదించుచు, వారాంగనవలె నానాప్రకారముల నుండును.

Vedanta. Sangraham

తే. సత్య మనృతంబు పరుషోక్తి సరసభాష
ప్రాణిహింసయు దయయు లోభంబు నీఁగి
కనకసంగ్రహావ్యయములు గలుగు వార
రమణికైవడి బహురీతి రాజనీతి.

అవ. "గుణవంతుఁ డగురాజు నాశ్రయింపవలయునే కాని గుణహీను నాశ్రయించినఁ బ్రయోజనము లే" దనుచున్నాఁడు:—

శ్లో. ఆజ్ఞా కీర్తిః పాలనం బ్రాహ్మణానాం
దానం భోగో మిత్రసంరక్షణం చ,
యేషామేతే షడ్గుణా న ప్రవృత్తాః
కోఽర్థ స్తేషాం పార్థివోపాశ్రయేణ ? 39

వ్యా.—సోఽపి గుణాఢ్య ఏవ సమాశ్రయణీయో న తు నిర్గుణ ఇతి రాజాన మేవ సంబోధయతి — ఆజ్ఞేతి.—ఆజ్ఞా మర్యాదా పరిపాలనాత్మకశాసనం, కీర్తిర్దాన శౌర్యోద్భవా సత్సమాఖ్యా, బ్రాహ్మణానాం పాలనం నిరుపద్రవం బ్రాహ్మణసంతర్పణం, దానం సత్పాత్రే త్యాగః, భోగః స్రక్చన్దనాదిజనిత సుఖానుభవః, మిత్రసంరక్షణం, సుహృత్సముద్ధరణం, చేత్యేతే షడ్గుణాః, యేషాం రాజ్ఞాం, న ప్రవృత్తాః న ప్రవర్తనే-కర్తరి క్తః, పృథివ్యా ఈశ్వరః పార్థివః తస్య సంబుద్ధిః - హే పార్థివ రాజన్ - *'తస్యేశ్వరః' 'సర్వభూమి పృథివీభ్యామణి'త్యణ్ప్రత్యయః - తేషాముపాశ్రయేణ సమాశ్రయేణ, కోఽర్థః కో లాభః న కోఽపీత్యర్థః; తస్మాదుక్తగుణసంపన్న ఏవ రాజా సమాశ్రయణీయః, న తు కుక్షిమ్భరిరితి భావః.

శాలినీవృత్తం-'శాలిన్యుక్తా మ్తౌ తగౌ గోఽబ్ధిలోకైరి'తి లక్షణాత్.

టీ. పార్థివ = (ఓ)రాజా!, ఆజ్ఞా = ఆనతి, కీర్తి = యశస్సు, బ్రాహ్మణానాం = బ్రాహ్మణులయొక్క, పాలనం = రక్షించుట, దానం = ఈవియు, భోగః = అనుభవించుట, మిత్రసంరక్షణంచ = స్నేహితులను గాపాడుటయు, ఏతే = ఈ, షట్ గుణాః = ఆఱుగుణములు, యేషాం = ఎవరికి, న ప్రవృత్తాః = కలుగవో, తేషాం = వారియొక్క (రాజుల యొక్క,) ఉపాశ్రయం = ఆశ్రయించుటచేత, కః అర్థః = ఏమి ప్రయోజనము?

తా. దుర్జనశిక్షణము, సత్కీర్తి, బ్రాహ్మణపరిపాలనము, సత్పాత్ర దానము, స్రక్చందనవిహారాదిభోగములు, ఆపన్నులగు మిత్రాదుల రక్షించుట, అను సద్గుణషట్కము లేనిరాజుల సేవించుటవలన లాభ మేమియు లేదు.

vedanta.Sangraham

తే. ఆజ్ఞయును గీర్తియును భూసురావనంబు
దానమును భోగ మిత్త్రసంత్రాణనములు
షడ్గుణంబులు గలుగ వే ౪ జనులయందు
వారిఁ గొల్చిన ఫల మేమి ౪ వసుమతీశ.

అవ. ధనముపైఁ బేరాసపడరాదు; ధనలాభాలాభములు దైవాధీనములు.

శ్లో. యద్ధాత్రా నిజఫాలపట్టలిఖితం స్తోకం మహద్వా ధనం
తత్ప్రాప్నోతి మరుస్థలేఽపి నితరాం మేరౌ చ నాతోఽధికమ్,
తద్ధీరో భవ విత్తవత్సు కృపణాం వృత్తిం వృథా మా కృథాః
కూపే పశ్య పయోనిధావపి ఘటో గృహ్ణాతి తుల్యం జలమ్.

వ్యా.—అథాతికార్పణ్యం మా కురు, లాభాలాభయోర్దైవాయత్తమూలః మిత్యాహ—యదితి.—ధాత్రా బ్రహ్మణా, స్తోమకల్పం, మహద్బహుళం వా, యద్ధ నిజఫాలం నిజనిటలతటమేవ పట్టం తత్ర - లిఖితం లేఖనేన నిర్దిష్టం, తద్బ్రహ్మలిఖి ధనం, మరుస్థలే ఊషరదేశేఽపి - కిముతాన్యత్రేతి భావః, నితరామతిశయేన, ప్రాప లభతే - అన్యూనమితి శేషః - ని. 'సమానౌ మరుధన్వానౌ' విత్యమరః, మేరౌ కన చలే, ఉప్యతో బ్రహ్మలిఖితా, దధికం, న ప్రాప్నోతి. తత్తస్మాత్కారణా, ద్ధీర స్థిరచి భవ, విత్తవత్సు ధనాఢ్యేషు విషయే, కృపణాం దీనాం, వృత్తిం వ్యాపారం, వృ వ్యర్థం, మాకృథాః మాకార్షీ, స్తేన కార్పణ్యజనితనిన్దామాత్రాశ్రయత్వమేవ నత్వ ధనప్రాప్తిరితి భావః. * కృఞో లుఙి థాస్ - తసాదిత్వేఽపి సిచో నిత్యలోపవిధా న్నసిచ్-'న మాఙ్యోగ, ఇత్యప్రతిషేధః. తత్ర దృష్టాన్తమాహ—కూపేఽల్పజలాధ గర్తేఽపి, పయోనిధౌ సముద్రేఽపి, ఘటః కలశ, స్తుల్యమాత్మపరిమితం, జలం గృ స్వీకురుతే - పశ్యేతి కృపణసంబోధనం - న తు కూపేఽల్పం పయోనిధావధిక; ఏతద్దృష్టాన్తేన సమాహితచిత్తేన భవితవ్యం, న తు కార్పణ్యపర్యాకులేనేతి తాత్పర్య

టీ. (మనుష్యుఁడు) ధాతా = బ్రహ్మచేత, స్తోకం = కొంచెమైనను, మహ వా = గొప్పదయినను, యత్ = ఏది (ధనము), నిజ...లిఖితం - నిజ = తనదై ఫాలపట్ట = నొసలనియెడి పలకయందు, లిఖితం = వ్రాయఁబడినదో, తత్ = దా మరుస్థలేఽపి = ఎడారిప్రదేశములయందు సైతము, నితరాం = తప్పక, ప్రాప్నో పొందును. మేరౌచ = బంగారు కొండయందుసైతము, అతః = అంత (లిఖితము) క అధికం = ఎక్కువను, న ప్రాప్నోతి=పొందఁడు; తత్ = కాఁబట్టి, ధీరః = ది

vedanta.sangraham

దీరినవాఁడవు, భవ = కమ్ము. విత్తవత్సు=ధనవంతులయెడ, కృపణాం=దీనమైన, వృత్తిం= వ్యాపారమును, వృథా = వ్యర్థముగా, మాకృథాః = చేయకుము. ఘటం = కుండ, కూపే=నూతియందును, పయోనిధౌ అపి = సముద్రమునందును, తుల్యం=సమానమైన, జలం=నీటిని, గృహ్ణాతి = గ్రహించుచున్నది. పశ్య = చూడుము.

తా. తననొసట వ్రాసినంతధనము కొద్దియైనను గొప్పదైనను మరుస్థలమునందున్నను తప్పక పొందును. మేరువునందైనను అంతకంటె నధికముగఁ బొందఁడు. కావున ధనవంతులను జూచి దీనత్వమును, గనం బఱుపకుము. కుండను తీసుకవెల్లి బావియందు ముంచినను సముద్రమున ముంచినను ఒకేవిధంబుగ జలమును గైకొనును.

చ. వనజభవుండు నెన్నొసట వ్రాసినసొమ్ము ఘనంబొ కొంచెమో
వినుమ మరుభూమి కేఁగిన లభించును మేరువుఁ జేరఁ బోయినన్
ధన మధికంబు రాదు కడు దైన్యము మాను ధనాఢ్యులందు న
వ్వననిధి నూతఁ దుల్యముగ వారి గ్రహించు ఘటంబు సూడుమా.

ఇది నీతిశతకమునందు అర్థపద్ధతివర్ణన మను
నాలుగవ దశకము.

దు ర్జ న ప ద్ధ తి

అవ. అర్థపద్ధతిని నిరూపించినపిదప, అట్లు అర్థవంతుఁడయ్యును దుర్జనుఁడయ్యె నేని వానితోఁ జేరఁదగ దని చెప్పఁబోవుచు దుర్జనపద్ధతి నారంభించుచున్నాఁడు:—

శ్లో. అకరుణత్వమకారణవిగ్రహః పరధనే పరయోషితి చ స్పృహా,
సుజనబన్ధుజనేష్వసహిష్ణుతా ప్రకృతిసిద్ధమిదం హి దురాత్మనామ్.

వ్యా.—అథార్థాదిసంపన్నోఽపి దుర్జనో నోపాదేయ ఇతి వేత్యాశయేనార్థపద్ధతి నిరూపణానన్తరం దుర్జనపద్ధతిం నిరూపయతి—తత్ర తేషామవగుణం గణయతి-అకరుణత్వ మితి.—పరదుఃఖప్రహాణేచ్ఛాకరుణా-తద్రాహిత్యమకరుణత్వం-దయాహీనత్వం చ, అకారణవిగ్రహో నిష్కారణకలహశ్చ - ని. 'అస్త్రియాం సమరానీక రణాః కలహవిగ్రహౌ' ఇత్యమరః, పరధనే పరద్రవ్యే, పరయోషితి పరదారేషు, స్పృహా చ-ఏకత్రాపహార ణేచ్ఛా - అన్యత్ర సంభోగాభిలాషశ్చ, సుజనేషు బన్ధుజనేషు, చ, అసహిష్ణుతా అసహన

Vedanta.Sangraham

శీలత్వం చే, తీదం సర్వం * 'నపుంసక మనపుంసకే నే'త్యాదినా నపుంసకైకశేషః, దురాత్మనాం దుర్జనానాం, ప్రకృతిసిద్ధం స్వభావసిద్ధం హి, అతస్తే నో పాదేయా ఇతి భావః-ని. 'ప్రకృతిః ప్రపఞ్చభూతే ప్రధానే మూలకారణే, స్వభావ' ఇతి విశ్వః.

ద్రుతవిలమ్బితవృత్తం - 'ద్రుతవిలమ్బితమాహ నభౌ భరా వి'తి లక్షణాత్.

టీ. అకరుణత్వం = కనికరములేకుండుట, అకారణవిగ్రహః = కారణములేకయే జగడమాడుట, పరధనే = ఇతరుల ధనమునందు, పరయోషితిచ=ఇతరుని భార్యయందును స్పృహా=కోరికయు, సుజన బంధుజనేషు-సుజన సజ్జనులయందును, బంధుజనేషు=చుట్టాలయందును, అసహిష్ణుతా = ఓర్వలేమియు, (అనెడి) ఇదం = ఇది (కనికరములేకుండుట మొదలగునది), దురాత్మనాం=చెడ్డమనస్సుగలవారికి, ప్రకృతిసిద్ధంహి=స్వభావసిద్ధమే కదా!

తా. దయాహీనత, నిష్కారణమైనకలహము, పరులధనమునందును పరస్త్రీలయందును ఆసక్తి, సజ్జనులయందును, బంధువులయందును ఓర్పులేమియు, ఇవి దుర్జనుల స్వభావసిద్ధగుణములు.

తే. కారణము లేనికలహంబు ౹ గరుణలేమి
పరవధూపరధనవాంఛ ౹ బంధుసాధు
జనములం దసహిష్ణుత్వ ౹ మనఁగ జగతిఁ
బ్రకృతిసిద్ధంబు లివి దుష్ట ౹ నికరమునకు.

అవ. 'దుర్జనుఁడు విద్వాంసుఁడైనను వానిని దగ్గరఁజేర్పరాదు' అనుచున్నాఁడు:-

శ్లో. దుర్జనః పరిహర్తవ్యో విద్యయాఽలంకృతోఽపి సన్,
మణినా భూషితస్సర్పః కి మసౌ న భయంకరః ? 42

వ్యా. ఆస్తాం తావత్ దుర్జనమాత్రస్య పరిత్యాజ్యత్వకథనమ్ - అశేషావగుణావమార్జకసంపన్నోఽపి దుర్జనః పరిత్యాజ్య ఏవేతి సదృష్టాన్తమాహ—దుర్జనఇతి—దుర్జనో, విద్యయా వేదవేదాఙ్గాద్యాత్మికయా, ఽలంకృతో భూషితస్సన్నపి - సకలవిద్యాపారీణస్సన్నపీత్యర్థః, పరిహర్తవ్యస్త్యాజ్యః, కుత ఇత్యత ఆహ—సర్పః ఆశీవిషః, మణినా ఫలకస్థమాణిక్యేన, భూషితోఽలంకృతస్సన్నపి, అసౌ సర్పో, న భయంకరః కిం భయంకర ఏవేత్యర్థః, అతో మణిభూషితసర్పప్రాయో విద్యావానపి దుర్జనో దూరతస్త్యాజ్య ఏవ -

'దుర్జనం దూరత _స్త్యజే' దితి న్యాయాదితి భావః *'మేఘ_ర్తిభయేషు కృఞః' ఇతి ఖశ్-ఖశి 'అరుర్ద్విష' దిత్యాదినా ముమాగమః.

అత్ర బిమ్బ ప్రతిబింబన్యాయేన ధర్మధర్మిణోర్వాక్యద్వయే పృథఙ్ని ర్దేశాద్దృష్టాన్తాలంకారః-

'బిమ్బానుబిమ్బన్యాయేన నిర్దేశో ధర్మధర్మిణోః,
దృష్టాన్తాలంకృతిర్జ్ఞేయా భిన్నవాక్యార్థసంశ్రయాః.' ఇతి లక్షణాత్.
వృ_త్త మానుష్టుభమ్.

టీ- దుర్జనః = దుష్టుఁడు, విద్యయా = విద్యచే, అలంకృతః అపి = అలంకరింపఁబడినవాఁడు అయినను, పరిహ_ర్తవ్యః = వదలఁ దగినవాఁడు ; సర్పః = పాము, మణినా = రత్నముచే, భూషితః అపి = అలంకరింపఁబడినది అయినను, అసౌ = ఇది, భయంకరః=భయమునుగలిగించునది, న కిం = కాదా యేమి ?

తా. పాము శిరమునందు రత్నముకలదైనను భయంకర మగుట చేత దూరముగ నెటుల వదలుచున్నారో, అట్లే దుర్జనుఁడు విద్యావంతుఁడైనను దూరముగ విడువఁదగినవాఁడు.

తే. విద్యచే భూషితుం డయి ౪ వెలయుచున్నఁ
దొడరి వర్జింప నగుఁ జుమీ ౪ దుర్జనుండు
చారుమాణిక్యభూషిత ౪ శ_స్తమ_స్త
కంబయినపన్నగము భయంకరము గాదె.

అవ. 'దుర్జనుఁడు లోకమునంతయు దూషించును' అనుచున్నాఁడు:—

శ్లో. జాడ్యం హ్రీమతి గణ్యతే వ్రతశుచౌ దంభః శుచౌ కైతవం
శూరే నిర్ఘృణతా మునౌ విమతితా దైన్యం ప్రియాలాపిని,
తేజస్విన్యవలి_ప్తతా ముఖరతా వ_క్తవ్యశ_క్తిస్థిరే
తత్కో నామ గుణో భవేత్సగుణినాం యో దుర్జనై ర్నాఙ్కితః.

వ్యా.—అథాస్య సర్వదూషకత్వమాహ—జాడ్యమితి.—హ్రీమతి లజ్జావతిపుంసి జాడ్యం మాన్ద్యం * 'గుణవచన బ్రాహ్మణాదిభ్యః కర్మణి చే తి ష్యఞ్ ప్రత్యయః, గణ్యతే సంఖ్యాయతే - దుర్జనైరితి శేషః - న తు జుగుప్సితకర్మాచరణపరాఙ్ముఖత్వం, వ్రతైస్తపశ్చాన్ద్రాయణాదినియమైః - శుచౌ శుద్ధే, దమ్భో ధర్మధ్వజత్వం, గణ్యతే. న త్వనుష్ఠాతృత్వం, శుచౌ స్వభావాదేవ బాహ్యా_న్తరశుద్ధే, కైతవం కపటం, గణ్యతే-న తు పారమార్థికత్వం, శూరే, నిర్ఘృణతా దయారాహిత్యం, గణ్యతే - న తు విక్రాన్తత్వం,

మునౌ మననశీలే విమతితా బుద్ధిహైన్యం, గణ్యతే న త్వాత్త్వైక్యానుసంధానతత్పరత్వం, ప్రియాలాపిని మధురవాదిని, దైన్యం గణ్యతే - న తు శ్రవణానన్దకరత్వం, తేజః ప్రాగల్భ్యం - ప్రభావిశేషో వా తద్వ, త్యవలిప్తతా గర్వగ్రస్తత్వం, గణ్యతే - న తు సంభావః - ని. 'అవలేప స్తు గర్వే స్యా ల్లేపనే దూషణేఽపి చే'తి విశ్వః. 'వక్తవ్యేష్వ ర్థేషు - శక్తిః ప్రతిభాపరపర్యాయసామర్థ్యవిశేషః - తయా స్థిరే, ముఖమస్యాస్తీతి ముఖరో దుర్ముఖః-ని. 'దుర్ముఖే ముఖరా బద్ధముఖా' విత్యమరః * 'ఖముఖకుఞ్జేభ్యశ్చే'తి రప్రత్యయః - తస్య భావస్తత్తా అసంబద్ధప్రలాపిత్వమిత్యర్థః. గణ్యతే - న తు వాగ్మిత్వం, తస్మాత్కారణాత్, గుణినాం గుణసంపన్నానాం. స కో నామ గుణో భవేత్, యో గుణః, దుర్జనై, ర్నాఙ్కితః న దూషితః-దుర్జనాదూషితో గుణ స్సుగుణినాం న కోఽప్యస్తీత్యర్థః, 'యో దుర్జనానాం మత' ఇతి పాఠే యో గుణః దుర్జనానాం మతః ఇష్టః స్యాత్ స కో నామభవేదితి సంబన్ధః, దుర్జనాభిమతో గుణస్తు గుణినాం న కోఽప్యస్తీత్యర్థః.

శార్దూలవిక్రీడితం వృత్తం - లక్షణం తూక్తమ్.

టీ. దుర్జనైః = దుష్టులచేత, హ్రీమతి = సిగ్గుగలవానియందు, జాడ్యం = మాంద్యము, వ్రతశుచౌ = (తపశ్చాంద్రాయణాది) వ్రతములచేఁ బరిశుద్ధుఁ డయిన వానియందు, దంభః = బడాయియు, శుచౌ = ఆచారవంతునియందు, కైతవం = కాపట్యమును, శూరే = శూరునియందు, నిర్ఘృణతా = దయలేకుండుటయు, మునౌ = మననముచేయువానియందు (అనఁగా: మాటాడక మౌనమును ధరించి మననముచేయువాఁడనుట), విమతితా = తెలివిలేమియు, ప్రియాలాపిని=మంచిమాటలఁ బలుకువానియందు, దైన్యం=దేబిరింపును; తేజస్విని=పరాక్రమము గలవానియందు, అవలిప్తతా = పొగరును, వక్త...స్థిరే - వక్తవ్య = చెప్పవలసిన విషయములయందు, శక్తి = నేర్పుచేత, స్థిరే = నిలుకడగలవానియందు (అనఁగా: ఏవిషయమునైనను పొంకముగా నిరూపించి మాటాడ నేర్చినవాఁ డనుట), ముఖరతా = ప్రేలుడుగాయతనమును, గణ్యతే=తలఁపఁబడును. తత్=అందువలన, దుర్జనైః=చెడ్డవారిచేత, యః = ఏది, న అంకితః=మచ్చవేయఁబడలేదో (నిందింపఁబడలేదో), సః = ఆ, గుణినాం = గుణవంతులయొక్క, గుణః = గుణము, కో నామ భవేత్ = ఏదియైయుండునో.

తా. లజ్జగలవాని మందునిగను, తపోవంతుని డంబముగలవానిగను, శుచిగలవానిని వేషధారినిగను, శూరుని దయాహీనునిగను,

Vedanta. Sangraham

మునీశ్వరుని బుద్ధిహీనునిగను, ప్రియముగ మాటాడువానిని దీనుని గను, తేజోవంతుని గర్విగను, యుక్తియుక్తముగఁ బలుకువానిని వాచాలునిగను దుర్జనులు తలంతురు. ఎట్టిగుణవంతునైనను దుర్జనులు ఏదో యొకవంక పెట్టి నిందింతురు.

శా. హ్రీరమ్యుం జడుఁగాఁగ సువ్రతుని మాయింగా శుచిం దంభిఁగా
శూరుఁ నిర్దయుఁగా మునిఁ విమతిఁగా శ్రోత్రప్రియాలాపు ని
స్సారుంగా బలవంతు గర్వితునిఁగా సద్వక్త వాచాలుఁగాఁ
గ్రూరుం డెన్ని సుధీగుణంబు దురితాఘోరూఢంబు జేయుం గదా.

అవ. ఇఁక గుణావగుణప్రణాళికను జూపించుచున్నాఁడు:—

శ్లో. లోభశ్చేదగుణేన కిం పిశునతా యద్యస్తి కిం పాతకైః
సత్యం చేత్తపసా చ కిం శుచి మనో యద్యస్తి తీర్థేన కిం,
సౌజన్యం యది కిం బలేన మహిమా యద్యస్తి కిం మణ్డనైః
సద్విద్యా యది కిం ధనైరపయశో యద్యస్తి కిం మృత్యునా. 44

వ్యా. అథ గుణావగుణప్రణాళికామాహ—లోభ ఇతి.—లోభో ధనాది వాఞ్ఛా, ఽస్తి చే,దగుణేన దుర్గుణేన, కిం న కించిదపీత్యర్థః-తస్యైవాత్యన్తనిన్దాపహత్వా దితి భావః, పిశునతా పరోక్షే పరదోషసూచకతా, అస్తి యది, పాతకైర్బ్రహ్మహత్యా దిభిః, కిం తస్యా ఏవ నిరయపాతనదక్షత్వాదితి భావః, సత్యం యథార్థభాషణం సమ దర్శిత్వం వా, ఽస్తి చే, త్తపసా చాన్ద్రాయణాదినా, కిం తస్యైవ పరిశోధకత్వాదితి భావః, శుచి ద్రోహచిన్తాదిరాహిత్యేన శుద్ధం, మనోఽస్తి యది, తీర్థేన ప్రయాగా దినా, కిం తస్యైవాపవర్గమూలకత్వాదితి భావః.

'యస్త్వాత్మతీర్థం భుజతే వినిష్క్రియస్స సర్వవి త్సర్వగతోఽమృతో భవేత్.' ఇతి స్మరణమత్ర మూలం, సౌజన్యం సుజనభావో, ఽస్తి యది, బలేన పరిజనేన, కిం తస్యైవాశేషకార్యనిర్వాహకత్వాదితి భావః, మహిమా మాహాత్మ్య, మస్తి యది, మణ్డనైః కుణ్డలహారాద్యలంకరణైః, కిం తస్యైవోపస్కారహేతుభూతత్వాదితి భావః. అప యశః అపకీర్తి, రస్తి యది మృత్యునా మరణేన కిం తద్వత్ మృతిప్రాయత్వాదితిభావః; ఏవం విచార్య సద్గుణార్జనతత్పరేణ భవితవ్యం నిపుణేన, అన్యథా దౌర్జన్యమనాయాస సాధ్యమితి వాక్యశేషత్వేనోన్నేయమ్.

టీ. లోభః=పిసినారితనము. (అస్తి) చేత్=ఉండునేని, అగుణేన కిం=దుర్గుణమేల? (అనఁగా: అన్నిదుర్గుణములలో నింద్యమైన దీపిసినారితనమే యనుట) పిశునతా = చాడీ

శోరుతనము, అస్తియది=ఉండు నేని, పాతకైః కిం=పాపము లేల? సత్యం=నిజము, (అస్తి) చేత్ = ఉండు నేని, తపసాచకిం=తపస్సునైత మేల, శుచి=పరిశుద్ధమైన, మనః=మనస్సు, అస్తియది = ఉండు నేని, తీర్థేనకిం=(గంగాకావేర్యాది) తీర్థము ఏల? సౌజన్యం=మంచి తనము, (అస్తి) యది = ఉండు నేని, బలేనకిం=బలముఏల, మహిమా=గొప్పతనము, అస్తి యది = ఉండు నేని, మండనైఃకిం = అలంకారము లేల? సద్విద్యా=మంచిచదువు, (అస్తి) యది=ఉండు నేని, ధనైః కిం=ధనము లేల? అపయశః = అపకీర్తి, అస్తియది=ఉండు నేని, మృత్యునా కిం = మరణమేల?

తా. అత్యాశయున్న వేఱొకదుర్గుణ మక్కఱ లేదు. పిశునత్వము (కొండెములు చెప్పుట) ఉండు నేని వేఱుపాపము లక్కఱ లేదు. సత్య మున్న తపస్సుచేయ నక్కఱ లేదు. నిర్మలమగు మనస్సున్న తీర్థసేవ యక్కఱ లేదు. మంచితనముండెనేని స్వకార్యనిర్వాహణమునకు స్వజన మక్కఱ లేదు. గౌరవ ముండు నేని యలంకారము లక్కఱ లేదు. చక్కని విద్యయుండు నేని ధనమక్కఱ లేదు. అపకీర్తియుండు నేని వేఱుగ చావ నక్కఱ లేదు.

చ. పగ గొనులోభముం బిశునభావము సత్యము చిత్తశుద్ధియుం
దగుసుజనత్వముఁ సుమహితత్వము విద్యయు లోకనిందయుం
దగిలిన దుర్గుణంబు దురితంబు దపంబును దీర్థసేవ భృ
త్యగణము సొమ్ములుం ధనచయంబును జావును వేఱ యున్న వే.

అవ. ఒకానొక యనుభవరసికుఁడు 'పురుషునకు మనశ్శల్యములు ఏడు' అని పల్కినరీతిని జెప్పుచున్నాఁడు:—

శ్లో. శశీ దివసధూసరో గళితయౌవనా కామినీ
సరో విగతవారిజం ముఖమనక్షరం స్వాకృతేః,
ప్రభుర్ధనపరాయణః సతతదుర్గతిస్సజ్జనో
నృపాఙ్గణగతః ఖలో మనసి సప్తశల్యాని మే. 45

వ్యా.—కస్యచిదనుభవినో నిజకష్టాభివేదనమభినీయాహ—శశీతి, దివసేఽహ్ని, ధూసరో నిస్తేజస్కః, శశీ చన్ద్రశ్చ, గళితయౌవనా భ్రష్టనూతనవయస్కా, కామినీ కాన్తా చ, విగతవారిజం పుణ్డరీకషణ్డహీనం, సరః కాసారశ్చ, శోభనా ఆకృతిర్యస్య సున్దరపురుషస్య, అనక్షరం శాస్త్రవిభ్రష్టం ముఖం చ, ధనపరాయణో ధనలుబ్ధః, ప్రభుః రాజా చ, సతతదుర్గతిః నిరన్తరదారిద్ర్యవాన్, సజ్జనశ్చ, నృపాఙ్గణగతో రాజగృహాస్థ

ర్వ_ర్తీ, ఖలో దుర్జనశ్చ=తస్య విఘాతుకత్వాదితి భావః, ఇత్యేవం, సప్త, శల్యాని శూలాని తథా దుస్సహదుఃఖజనకత్వాదితి భావః, ఇదమేవాత్మ న్తకష్టనివేదనవచనమితి తాత్పర్యమ్.

అత్రాప్రకృతానాం ప్రకృతస్య ఖలస్య చ దుఃఖహేతుత్వసామ్యేనౌపమ్యస్య గమ్యమానత్వాద్దీపకాలంకారః - లక్షణం తూ క్తమ్. గతమిదం పృథ్వీవృత్తమ్.

టీ. దివసధూసరః - దివస = పగటియందు, ధూసరః = వెలవెలలాడు, శశీ = చంద్రుఁడు, గళితయౌవనా = జాఱినయౌవనముగల, కామినీ = ప్రియురాలు, విగత వారిజం = పోయిన తామరపువ్వులుగల (తామరలులేని), సరః = కొలను, సు ఆకృతేః= మంచిరూపముగలవానియొక్క, అనక్షరం = అక్షరములేని (ఒకఅక్కరపు ముక్కయేని తెలియని-చదువురాని), ముఖం = నోరును, ధనపరాయణః=డబ్బుపైమిగుల నాసక్తిగల ప్రభుః = రాజు, సతతదుర్గతిః = ఎప్పుడు పేదఱికముగల, సజ్జనః = మంచివాఁడును, నృపఅంగణగతః = రాజుముంగిటిని జేరిన, ఖలః = దుర్జనుఁడును (అనఁగా: రాజునకు దుర్బోధలచేయువాఁ డనుట), (ఈ) సప్త = ఏడును, మే = నాయొక్క, మనసి = మనస్సునందు, శల్యాని = శూలములు - మేకులు. (మిక్కిలి దుఃఖకరము లనుట).

తా. పగటియందుఁ దేజోహీనుఁడైన చంద్రుఁడును, గతయౌవన యగు కామినియు, తామరలులేనికొలనును, చదువులేనిసుందరుఁడును, కేవలధనాశగలభూపాలుఁడును, సర్వదా దరిద్రుఁడగు సజ్జనుఁడును, ప్రభువులసమీపమున నుండినదుర్జనుఁడును ఈయేడుగురును శల్యము వలె మనంబునకు దుఃఖమును కలుగఁ జేయుదు రని నాయభిప్రాయము.

చ. దినములిసాంగుఁ డైనహిమ ీ దీప్తియుఁ బ్రాయము దప్పునాతియుక్
వనరుహశూన్య మౌకొలను ీ వర్ణితరూపు నిరక్షరాస్యముక్
ధనపరుఁ డైనరాజు సతతంబును లేమిని గుందుసాధువుక్
జనపతిచెంత దుర్జనుఁడు ీ శల్యము లే డివి నామనంబునన్.

అవ. దుష్టరాజులక్షణమును సదృష్టాంతముగఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. న కశ్చిచ్చణ్డకోపానామాత్మీయో నామ భూభుజాం,
హోతారమపి జుహ్వానం స్పృష్టో దహతి పావకః. 46

వ్యా.—అథ దుష్టరాజలక్షణం సదృష్టాన్తమాహ.—న కశ్చిదితి.—చణ్డకోపా నామ్ ఉగ్రక్రోధానాం, భూభుజాం రాజ్ఞాం, కశ్చిదపి పుమాన్, ఆత్మీయో నామ ఆత్మీ

యత్వేన ప్రసిద్ధః, న భవతి-కిం తు సర్వోఽప్యనాత్మీయ ఏవేత్యర్థః; నను యథా కథం చిద్ధితమాచరన్భవిష్యత్యేవ ఆత్మీయ ఇత్యాశఙ్క్య దృష్టాన్తముఖేన నిరాకుర్వన్నాహ— జుహ్వానమాజ్యపురోడాశాదిదానేనోపచరన్తమపి * 'హు దానాదనయోః' ఇతి ధాతోః కర్తరి శానచ్, హోతారం యజమానం, పావకోఽగ్నిః, స్పృష్టస్సన్, దహతి సంతాపయతీత్యర్థః; అతోఽగ్నిదృష్టాన్తేనేదృశో రాజా న సమాశ్రయణీయ ఇతి భావః.

టీ. చండకోపానాం = తీక్ష్ణమైనకోపముగలవారగు, భూభుజాం = రాజులకు, కశ్చిత్ = ఎవఁడును, ఆత్మీయః = తనవాఁడు (అనఁగా: తనకుఁ బ్రీతిపాత్రమగువాఁడు), న నామ = లేఁడుగదా! జుహ్వానం అపి = (నేయి పురోడాశము మున్నగు వానిని) వ్రేల్చుచున్నవానినైనను, హోతారం = యజమానుని, పావకః = అగ్ని, స్పృష్టః (సన్) = తాఁకఁబడినవాఁడై, దహతి = కాల్చును.

తా. అతికోపులగుభూపాలురను ప్రేమించఁదగినవాఁడు ఒకఁడు నుండఁడు. అగ్నిహోత్రుఁడు తనతృప్తికై హోమముచేయువానిని నైతము తాఁకునేని మొగమోటమి లేక కాల్చును.

క. మనుజులలో నెవ్వఁడు దగఁ
దనవాఁ డనువాఁడు దుష్టధరణీశునకుఁ
దనకయి వ్రేలిమి వ్రేల్చెడు
జనునితనువుఁ గాల్చు వాయుసఖుఁ డదయుండై.

అవ.—రాజసేవ మిగుల కష్ట మనుచున్నాఁడు—

శ్లో. మౌనాన్మూకః ప్రవచనపటుర్వాచకో జల్పకో వా
ధృష్టః పార్శ్వే భవతి చ వసన్ దూరతోఽప్యప్రగల్భః,
క్షాన్త్యా భీరుర్యది న సహతే ప్రాయశో నాభిజాతః
సేవాధర్మః పరమగహనో యోగినామప్యగమ్యః. 47

వ్యా.—కథం న సమాశ్రయణీయ ఇత్యాశఙ్క్యతత్సేవాయా దుష్కరత్వాదిత్యాహ—మౌనాదితి.—మౌనాత్తూష్ణీంభావా, న్మూకో నిర్వచో-భవతి సేవక ఇతి శేషః, ప్రవచనపటుః ప్రగల్భశ్చాతివక్తా, వాచకో బహుభాషీ, జల్పతీతి జల్పకోఽసంబద్ధప్రలాపీ-భవతి, ఉభయత్రాపి * 'ణ్వుల్ తృచౌ' ఇతి కర్తరి ణ్వుల్ప్రత్యయః-ణిత్వాద్వృద్ధిః - 'జల్పక' ఇతి పాఠే జల్పతీతి జల్పకః - పచాద్యచ్ - స్వార్థే క

ప్రత్యయః-అన్యథా * 'జల్ప భిక్షే' త్యాదినా షాకన్ప్రత్యయే జల్పాక ఇతి స్యాత్ - యదాహామరసింహః—ని. 'స్యాజ్జల్పాకస్తు వాచాల' ఇతి. పార్శ్వే సమీపే చ, వసన్, ధృష్టో నిర్భీకో-భవతి, దూరతో విప్రకృష్టదేశే, వసన్, అప్రగల్భః అప్రౌఢో - భవతి, క్షాన్త్యా పరిభవాదిషూత్పద్యమానేషు క్రోధప్రతిబన్ధలక్షణయోపలక్షితశ్చే, ద్భీరుర్భయశీలో-భవతి * 'భియః క్రుక్లుకనా వి'తి క్రుప్రత్యయః, న సహతే పరిభవాదికం న క్షమతే, యది తర్హి, ప్రాయశో బాహుళ్యేన, అభిజాతస్సత్కులీనో, న సభవతి, అతః పరమగహనోఽత్యన్తదురవగాహః, సేవాధర్మః పరిచర్యాత్మకం కర్మ, యోగినామపి కాలత్రయజ్ఞానామప్యతీన్ద్రియవస్తుపరిజ్ఞానవతామిత్యర్థః - కిముతాన్యేషామితి భావః, అగమ్యో జ్ఞాతుమశక్యః - సర్వే గత్యర్థాః జ్ఞానార్థా-యతః పరబ్రహ్మాఽపి ధ్యానాదినా సాక్షాత్క్రియతే న త్వయమితి భావః; మౌనాదివ్యతిరిక్తధర్మస్య గగనారవిన్దప్రాయత్వాత్తస్య బ్రహ్మణోఽపి దుర్విజ్ఞేయతయాఽత్యన్తదుష్కరత్వమితి తాత్పర్యమ్.

అత్ర సేవాధర్మస్య యోగిగమ్యత్వే ఽప్యగమ్యత్వోక్తేః స్సంబన్ధే అసంబన్ధ రూపాతిశయోక్తిః. మన్దాక్రాన్తావృత్తమ్ - 'మన్దాక్రాన్తా జలధిషడగైర్మ్భోభనౌతౌ గురూచే'తి లక్షణాత్.

టీ. మౌనాత్ = మాటాడకుండుటవలన, మూకః = మూఁగవాఁడు; ప్రవచన పటుః = బాగుగా మాటాడుటయందు నేర్పుగలవాఁడు, వాచకః = ప్రేలుడుగాఁడు, వా = లేక, జల్పకః = అసంబద్ధప్రలాపి, పార్శ్వే = వెంబడి, వసన్ చ = ఉండువాఁడు, ధృష్టః = దిట్టరి; దూరతః = దూరముగా, వసన్ అపి = ఉండువాఁడు సైతము, అప్రగల్భః = చేతఁగానివాఁడు; క్షాన్త్యా = ఓర్పుచేత, భీరుః=పిఱికివాఁడు; భవతి = అగును. న సహతే యది = (అవమానములను) ఓర్చుకొనఁడేని, ప్రాయశః = తఱుచుగా, అభిజాతః = మంచికులమునఁ బుట్టినవాఁడు, న = కాఁడు; (కాఁబట్టి) పరమగహనః = మిక్కిలి తెలిసికొనరాని, సేవాధర్మః = కొలువుయొక్క స్వరూపము, యోగినాం అపి = (భూత భవిష్య ద్వర్తమానకాలములు మూఁటి నెఱింగి అతీంద్రియములగు పదార్థముఁగూడఁ గనిపట్టు) యోగులకు సైతము, అగమ్యః = తెలియరానిది.

తా. సేవకుఁ డగువాఁడు ఏమియుఁ బలుకకయుండునేని వానిని మూగవాఁ డనియు, చక్కఁగ మాటాడునేని వదరుపోతనియు, సమీపమున నున్న భయభక్తులు లేనివాఁ డనియు, దూరముగ నున్న చేతకాని

vedanta. sangraham

వాఁడనియు, సహించువాఁడగునేని పిఱికి యనియు, ఓర్పులేనియెడల సద్వంశజాతుఁడు కాఁడనియు ప్రభువులు తలఁతురు. కావున ఇట్టిసేవాధర్మమునందు చక్కఁగఁ జరించుట యోగీశ్వరులకైనను అలవి కాదు.

ఉ. మౌనముచేత మూఁగయు సమంచితవక్త ప్రలాపి చెంగటం
బూని వసింప దిట్ట దమమున్ వహియించి భీరువై
లీనుఁడు దాల్మి భీరుఁ డవలిప్తుఁడు దాలిమి లేనిబంటు భూ
జానులసేవ దుష్కర మసాధ్యము యోగులకైన నిద్ధరన్.

అవ. వేయేల ? దుష్టరాజుముందఱ నెవ్వనికి నుండ రాదని చెప్పుచున్నాఁడు:—

శ్లో. ఉద్భాసితాఖిలఖలస్య విశృఙ్ఖలస్య
ప్రోద్గాఢవిస్మృతనిజాధమకర్మవృత్తేః,
దైవాదవాప్తవిభవస్య గుణద్విషోఽస్య
నీచస్య గోచరగతైః సుఖమాస్యతే కైః? 48

వ్యా.—కిం బహు నాఽస్య పురస్తాన్న కేనచిత్ స్థాతుమపి శక్యత ఇత్యాహ — ఉద్భాసితేతి.—ఉద్భాసితాః ప్రకాశితాః—అఖిలాః ఖలా యేన తస్య అధికారప్రదానేన పురస్కృతాశేష దుర్జనస్యేత్యర్థః - తస్య సుజనవిద్వేషిత్వాదితి భావః, తథా, విశృఙ్ఖల్య విధినిషేధాతీతతయా స్వచ్ఛన్దగతేరిత్యర్థః. తథా, ప్రోద్గాఢమతితరాం - విస్మృతా స్మరణావిషయీకృతా - నిజా స్వకీయా - అధమ కర్మవృత్తిః ప్రాక్తననీచకృత్యవ్యాపారో - యేన తస్య -'ప్రాగేవ విస్మృ తే'తి పాఠే ప్రాక్ ప్రథమమ్ ఆచరణసమయ ఏవేత్యర్థః - ఏతేన లజ్జాహైన్యముక్తం, తథా, దైవా దదృష్టవశా, దిదానీ, మవాప్తః ప్రాప్తః - విభవః ఐశ్వర్యం సంపత్తి - ర్యస్య, గుణద్విష స్సుగుణనిన్దక, స్యాస్య పూర్వోక్తస్య నీచస్య రాజ్ఞః, గోచరగతైః విషయవాసిభిః, కైర్జనైః, స్సుఖమక్లేశేన, ఆస్యతే స్థీయతే, న కైరపీత్యర్థః, అతో న నీచాశ్రయః కర్తవ్య ఇతి భావః. * 'ఆస ఉపవేశనే' - భావే లట్.

అత్రోద్భాసితేత్యాదిపదార్థస్య విశేషణగత్యా సుఖస్థిత్యభావపదార్థహేతుత్వాత్పదార్థహేతుకం కావ్యలిఙ్గమలంకారః. వసన్తతిలకావృత్తమ్.

టీ. ఉద్భా...ఖలస్య - ఉద్భాసిత = ప్రకాశింపఁజేయఁబడిన, అఖిల = సమస్తలయిన, ఖలస్య = దుర్జనులు గలవాఁడును, (అనఁగా: దుష్టులను గొప్పదశకుఁ దెచ్చినవాఁడనుట), విశృంఖలస్య = (విధినిషేధములు లేనందున) అడ్డులేనివాఁడును, ప్రోద్గాఢ...

Vedanta. Sangraham

వృత్తేః-ప్రౌఢగాఢ=బొత్తిగా, విస్మృత=మఱవఁబడిన, నిజ = తనదైన, అధమకర =నీచపుఁ బనులయొక్క, వృత్తేః = బ్రదుకుదెరువుగలవాఁడును, (అనఁగా: మునుపు తాను బ్రదుకు దెరువుకై ఏయేనీచపుఁబనులలోఁ బ్రవేశించి పొట్టగడుపుకొనెనో యాపూర్వవృత్తాంతము నిప్పు డైశ్వర్యమదమత్తుఁడై బొత్తిగా మఱచినాఁ డనుట. దీనిచే సిగ్గులేనివాఁ డని యేర్పడుచున్నది.) దైవాత్ = అదృష్టమువలన, అవాప్తవిభవస్య = (ఇప్పుడు) సంపద గలవాఁడును, గుణద్విషః = గుణములను నిందించువాఁడును, (అగు) అస్య = ఈ, నీచస్య = నీచునియొక్క, గోచరగతైః = కంటఁబడినట్టి, కైః = ఎవరిచే, సుఖం = సుఖము, అస్యతే= పొందఁబడును. (అనఁగా: అట్టి నీచుని కంటఁబడినవారే సుఖము నొందరనుట.)

తా. దుర్జనులకే సహాయమొనర్చుచు వారినిఁ జేరఁదీసి స్వేచ్ఛాచారుఁడై తా నింతకుముం దనుభవించిన హీనస్థితిని దైవయోగము చేతఁ బట్టినసంపదచేత మఱచి గుణవంతుల ద్వేషించు నీచునిసమీపమున నుండు వారలకు సుఖ మనునది యుండదు.

చ. ఖలు లగువారి నెల్లనధికారసమర్థులఁ జేసి తా నిర
ర్గళగతియై నికృష్టనిజకర్మము విస్మృతిపాలొనర్చి ని
శ్చలగుణవైరియై విధివశంబున సంపద గాంచి త్రుళ్లుచున్
మెలఁగునృపాలుదేశమునకు మేలు లభించునె యెట్టివారికిన్.

అవ:—దుర్జనులయు సజ్జనులయు స్నేహములరీతినిఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. ఆరమ్భగుర్వీ క్షయిణీ క్రమేణ లఘ్వీ పురావృద్ధిముపైతి పశ్చాత్,
దినస్య పూర్వార్ధపరార్ధభిన్నా ఛాయేవ మైత్రీ ఖలసజ్జనానామ్. 49

వ్యా.—అథ దుర్జనసుజనమైత్రీప్రకారమాహ—ఆరమ్భేతి...పూర్వార్ధపరార్ధాభ్యాం పూర్వాహ్ణాపరాహ్ణభేదేన - భిన్నా పృథగ్విధా. ఛాయా అనాతప ఇవ - నీ. 'ఛాయా త్వనాతపే కాన్తౌ ప్రతిబిమ్బార్కజాయయో' రితి వైజయన్తీ. ఆరమ్భే ప్రారమ్భసమయే - గుర్వీ గురుః వర్ధిష్ణురిత్యర్థః * 'వోతో గుణవచనా' దితి వికల్పాత్ జీష్, క్రమేణ కాలక్రమేణ, క్షయిణీ క్షయిష్ణుశ్చ-'జిదృక్షి' త్యాదినా ఇనిః, తథా, పురా ప్రారమ్భే, లఘ్వీ లఘుః హ్రస్వేత్యర్థః - పూర్వవత్ జీష్, పశ్చా దనన్తరం, వృద్ధి, ముపైతి ప్రాప్నోతీతి భావః—అయమర్థః—దుర్జనమైత్రీ పూర్వాహ్ణచ్ఛాయేవ ప్రారమ్భగుర్వీ క్రమేణ క్షయిణీ చ భవతి, సుజనమైత్రీ తావ దపరాహ్ణచ్ఛాయే వాదౌ

Vedanta Sangraham

లఘ్వీ తతో వర్ధిష్ణుశ్చ భవతీతి. అతోఽత్ర యదుక్తం తత్కర్తవ్యం ఖలేనేతి భావః.
అత్ర యథాసంఖ్యసంకీర్ణోపమాలంకారః. ఉపజాతివృత్తముక్తమ్.

టీ. ఖలసజ్జనానాం = దుర్జనులయొక్కయు సజ్జనులయొక్కయు, మైత్రీ = స్నేహము, దినస్య = పగటియొక్క, పూర్వా . . న్నా-పూర్వార్ధ = మొదటిసగముచేతను, పరార్ధ = తరువాతిసగముచేతను, భిన్నా=మారిన, ఛాయా ఇవ = నీడవలె, ఆరంభగుర్వీ= మొదటపెద్దదియు, క్రమేణ = క్రమముగా, క్షయిణీ = తగ్గునది; పురా = మొదట, లఘ్వీ = చిన్నది, పశ్చాత్ = తరువాత, వృద్ధిం = అతిశయమును, ఉపైతి = పొందును.

తా. దురాత్ములస్నేహము ప్రాతఃకాలపునీడవలె ప్రథమమున విస్తారముగ నుండి క్రమక్రమముగ నశించును. సజ్జనులమైత్రి సాయంకాలపునీడవలె ప్రథమమున చిన్నదై క్రమక్రమముగ వృద్ధినందును.

తే. మొదలఁ జూచినఁ గడు గొప్ప పిదపఁ గుఱుచ
యాదిఁ గొంచెము తర్వాత నధిక మగుచుఁ
దనరు దినపూర్వపరభాగజనితమైన
చాయపోలికఁ గుజనసజ్జనులమైత్రి.

అవ. ఈపద్ధతి మొదటఁ జెప్పిన "అకరుణత్వ మకారణవిగ్రహః" అను దానిని బ్రకటింపఁ దలఁచి "కొండెగాఁడు సజ్జనులకు నిష్కారణవిరోధి" అని చెప్పుచు నీపద్ధతిని ముగించుచున్నాఁడు:—

శ్లో. మృగమీనసజ్జనానాం తృణజలసన్తోషవిహితవృత్తీనామ్,
లుబ్ధకధీవరపిశునా నిష్కారణమేవ వైరిణో జగతి. 50

వ్యా:—యదుక్త 'మకరుణత్వమకారణవిగ్రహః' ఇతి తదేవ ప్రకటయన్నుప సంహరతి—మృగేతి—సంతోషో దైవవశాల్లబ్ధేన మనస్సంతుష్టిః - తృణజలసంతోషైః - ర్విహితా కల్పితా-వృత్తి ర్జీవనం-యేషాం తేషాం-న తు పరోపతాపోపజీవినామిత్యర్థః - ని. 'వృత్తిర్వర్తనజీవన' ఇత్యమరః, మృగాణాం హరిణాదీనాం-మీనానాం మత్స్యానాం-సజ్జనానాం సాధూనాం చ, లుబ్ధకో వ్యాధః - ధీవరో దాశః - జాలిక ఇత్యర్థః-పిశున స్సూచకశ్చ - ని. 'వ్యాధో మృగవధాజీవో మృగయు ర్లుబ్ధకశ్చ సః' 'కైవర్తే దాశ ధీవరా' వితి చామరః, ఏతే, జగతి భువి, నిష్కారణం నిర్హేతుకమేవ, వైరిణో విద్వేషిణః ఘాతుకా ఇత్యర్థః.

తృణేన విహితవృత్తీనాం మృగాణాం లుబ్ధకా నిష్కారణవైరిణ ఇత్యాది యథాక్రమమన్వయాత్క్రియమాపరనామా యథాసంఖ్యాలంకారః-తదుక్తం విద్యానాథేన—

'ఉద్దిష్టానాం పదార్థానాం పూర్వం పశ్చాద్యథాక్రమమ్,
అనూద్దేశో భవేద్యత్ర తద్యథాసంఖ్యముచ్యతే.'

ఆర్యావృత్తమ్.

టీ. తృణ...వృత్తీనాం-తృణ = పచ్చికచేతను, జల = నీటిచేతను, సంతోష = ఆనందముచేతను, విహిత = చేయఁబడిన, వృత్తీనాం = దేహయాత్ర (బ్రదుకు) గల, మృగమీనసజ్జనానాం-మృగ = లేళ్లకు, మీన=చేఁపలకు, సజ్జనానాం=సత్పురుషులకును, లుబ్ధ...శునాః—లుబ్ధక = వేఁటగాండ్రును, ధీవర = జాలరులును, పిశునాః = చాడీలు చెప్పువాండ్రును, జగతి = లోకములో, నిష్కారణం ఏవ = కారణములేకయే, వైరిణః= విరోధులు.

తా. పరులఁ బీడింపకయే గడ్డిచేత కాలయాత్రను గడుపుకొను జింకలు మొదలయిన మెకములకు బోయలును, నీటిచేతఁ బ్రదుకు మీనంబులకు జాలర్లును, దొరకినదానితో సంతసించి కాలయాత్ర చేయు సజ్జనులకు కొండెగాండ్లును అకారణవైరులయి లోకమునఁ గనంబడుచున్నారు.

తే. కసవుచే నీటిచే మోద ॥ కలనచేత
బ్రతుకు మృగమీనసజ్జన ॥ ప్రకరమునకు
శబరకైవర్తసూచక ॥ జనులు జగతిఁ
గారణము లేనిపగవారు ॥ గారె తలఁప.

ఇది నీతిశతకమునందు దుర్జనపద్ధతివర్ణన మను
ఐదవ దశకము.

సుజనపద్ధతి

అవః—దుర్జనపద్ధతిని నిరూపించి తద్వైలక్షణ్యమును దెలుపుటకై సుజనపద్ధతి నారంభించుచు సుజనుల నమస్కరించుచున్నాఁడు:—

శ్లో. వాఞ్ఛా సజ్జనసఙ్గతౌ పరగుణే ప్రీతిర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతిర్లోకాపవాదాద్భయమ్,
భక్తిశ్శూలిని శక్తిరాత్మదమనే సంసర్గముక్తిః ఖలై
రేతే యేషు వసన్తి నిర్మలగుణాస్తేభ్యో నమః కుర్మహే. 51

వ్యా.—అథైతద్వైలక్షణ్యేన సుజనపద్ధతిం నిరూపయతి - తత్రాదావావరాతిశయాత్తాన్నమస్కరోతి—వాఞ్ఛేతి.—సజ్జనసంగతౌ సాధుసమాగమే, వాఞ్ఛా అభిలాషః - న తు జిహాసా - తస్య మోక్షసాధకత్వాదితి భావః - తదుక్తం జ్ఞానవాసిష్ఠే—

'మోక్షద్వారే ద్వారపాలాశ్చత్వారః పరికీర్తితాః,
శమో విచారస్సంతోషశ్చతుర్థస్సాధుసంగమః.' ఇతి-

తథా చోక్తం శ్రీమద్భాగవతే—'మహాత్సేవాం ద్వారమాహుర్విముక్తే' రితి - స్వేనాప్యుక్తమ్-

'చేతః ప్రసాదయతి దిక్షు తనోతి కీర్తిం,
సత్సంగతిః కథయ కిం న కరోతి పుంసామ్.' ఇతి,

పరేషాం గుణే - ప్రీతిస్సంతోషః - న తు దోషాపాదనమ్-

'పరగుణపరమాణూన్పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికసన్తస్సన్తి సన్తః కియన్తః.'

ఇతి వక్ష్యమాణత్వాదపీతి భావః. గురౌ విద్యోపదేష్టరి, నమ్రతా భక్తిశ్రద్ధాభరేణ ప్రహ్వీభావః - న తు గర్వోద్రిక్తతా-

'యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ,
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః.'
'గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో జనార్దనః,
గురుస్సాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః.'

ఇతి శ్రుతిస్మృతీ, విద్యాయాం వేదాన్తాదివిద్యాభ్యాసే. వ్యసనమాసక్తిః-న తు ద్యూతకేళ్యాదౌ-తస్య మోక్షసాధన బ్రహ్మజ్ఞానజనకత్వాదితి భావః, స్వయోషితి నిజదారేషు, రతిస్సంభోగః - న తు పరదారేషు - 'రమ్యం కులస్త్రీరత' మితి భావః, లోకాపవాదాత్ లోకనిన్దాయాః * 'భీత్రార్తానాం భయహేతు' రిత్యపాదానత్వాత్పఞ్చమీ - భయం న తు నిర్లజ్జత్వం * 'లోకాపవాదో బలవానితి సత్యవతీ శ్రుతి' రిత్యాదివచనాత్తస్య బలిష్ఠత్వాదితి భావః, శూలిని పరదేవతాయాం భగవతి, భక్తిరనురాగః, న తు క్షుద్రదేవతాయాం * 'శివే భక్తిశ్శివే భక్తి' రిత్యాది వచనేష్వావృత్త్యా తస్యాః ప్రాశస్త్యశ్రవణాదితి భావః, ఆత్మదమనే స్వపరిభవే సతి, శక్తిస్సామర్థ్యం పరాక్రమ ఇతి యావత్ - న తూపశమేనౌదాసీన్యమ్-

'అన్యదా భూషణం పుంసాం శమో లజ్జేవ యోషితామ్.

Vedanta.Sangraham

పరాక్రమః పరిభవే వైయాత్యం సురతేష్వివ.'

ఇతి వచనాదితి భావః, ఖలైర్దుర్జనైః-సహ సంసర్గముక్తిస్సఙ్గత్యాగః-న తు తత్సహవాసాభిలాషః *'దుర్జనం దూరతస్త్యజే' దితి - 'దుర్జనః పరిహర్తవ్య' ఇత్యాదివచనాదితి భావః, ఇత్యేతే-నిర్మలాః నిష్కలఙ్కాః-గుణాస్సజ్జన సంగతివాఞ్ఛాదయో, యేషు పురుషేషు వసన్తి, తేభ్యో మహద్భ్యో నమః - ఇత్థం భూతగుణవిశిష్టానామేవ నమస్కారార్హత్వా దితి భావః. *'నమస్స్వస్తీ'త్యాదినా చతుర్థీ'త్త్రైరేవ భూర్విభూషితే'తి పాఠే త్రైర్నిర్మల గుణసంపన్నై రేవభూ రలంకృతా న త్వన్యైస్తేషామేవ చారుత్వాద్యతిశయహేతుత్వా దితి భావః.

శార్దూలవిక్రీడితమ్.

టీ. సజ్జనసంగతౌ=సజ్జనులతోడి సహవాసమునందు, వాంఛా = కోరిక, (ఇయ్యది మోక్షసాధక మని జ్ఞానవాసిష్ఠమునం దిట్లుచెప్పఁబడినది.—"మోక్షద్వారే ద్వారపాలా శ్చత్వారః పరికీర్తితాః, శమోవిచారస్సంతోషశ్చతుర్థస్సాధుసంగమః." "మోక్షద్వారము నందు 'శాంతి, విచారము, సంతోషము, సజ్జనసాంగత్యము' ; అను నలువురు ద్వార పాలురు గలరు." మఱియు శ్రీభాగవతమందును "మహత్సేవాం ద్వారమాహు ర్వి ముక్తేః," "ముక్తికి మహత్సేవయే ద్వారము." అని చెప్పఁబడినది. ఇంతియకాక (భర్తృహరియుఁ) తానును "సత్సంగతిః, కథయ కిం న కరోతి పుంసాం" అని చెప్పెను. కావున సత్సాంగత్యముత్కృష్టగుణ మనుట,) పరేషాం=ఇతరులయొక్క, గుణే=గుణమందు, ప్రీతిః = సంతోషము, (అనఁగా: "పరగుణపరమాణూన్ పర్వతీకృత్య నిత్యం నిజ హృది వికసన్తస్సంతి సంతః కియంతః" అని ముందుఁ జెప్పఁబోవురీతి అనియర్థము.) గురౌ=ఆచార్యునియందు, నమ్రతా = అడఁకువ, ("యస్య దేవే పరాభక్తిః యథాదేవే తథాగురౌ" అనఁగా: "దేవునియం దెట్టి యుత్తమభక్తిగలదో యట్టిభక్తియే గురువు నందుఁ జేయవలయును." అనునది మొదలగు ప్రమాణములచే నాచార్యునియం దత్యంత భక్తియుక్తుఁడై యుండుట.) స్వయోషితి = తనభార్యయందు, రతిః = సంభోగము, లోకాపవాదాత్ = లోకులనిందనుండి, భయం = భయము, శూలిని = శివునియందు, భక్తిః=అనురాగము, ఆత్మదమనే = మనోనిగ్రహమునందు, శక్తిః = సామర్థ్యము, [లేక ఆత్మ = తనయొక్క, దమనే = పరాభవమునందు (తనకు పరాభవము సంభవించినపుడు), శక్తి = సామర్థ్యము (పరాక్రమము). "అన్యదా భూషణం పుంసాం శమో లజ్జేవ యోషితాం, పరాక్రమః పరిభవే వైయాత్యం సురతేష్వివ." స్త్రీలకు లజ్జయెట్లో అట్లు పురుషులకు శాంతియే యలంకారము; కాని స్త్రీలకును మఱి సురతములయందు సిగ్గువదలుటవలె,

Vedanta Sangraham

పురుషులకు పరాభవమందు పరాక్రమ మనునదియే యలంకారము" అనురీతిగ నని భావము.] ఖలైః=దుర్మార్గులతోడ, సంసర్గముక్తిః=చేరికయొక్క(ను) వదలుట, ఏతేఽఈ, నిర్మలగుణాః=మంచిగుణములు, యేషు=ఎవరియందు, వసన్తి=కలవో, తేభ్యః మహద్భ్యః= అగొప్పవారికి, నమః కుర్మహే = నమస్కరించుచున్నాము.

తా. సత్సహవాసమునం దాసక్తియు, పరులగుణమునందుఁ బ్రీతియు, గురువులయందు అణఁకువయు, విద్యలయం దాసక్తియు, స్వభార్యయందు సంభోగము, జనాపవాదమునకు వెఱచుట, ఈశ్వరునియందు భక్తియు, అవమానము గలిగిన సామర్థ్యమును చూపుటయు, దుస్సహవాసమును విడుచుటయు, ఇట్టినిర్మలగుణములు గలవారికి నమస్కారము.

మ. సుకృతిశ్రేష్ఠులగోష్ఠియుం బరగుణస్తోమంబునం బ్రీతి దే
శికసంసేవయు విద్యయందు రుచి స్వస్త్రీకేళి లోకాపవా
దకథాభీతియు శంభుభక్తి దమనోద్యచ్ఛక్తియుం సాధుదూ
షకసాంగత్యవిముక్తియుం గలమనీషావంతులం గొల్చెదన్.

అవ. ఇఁక సజ్జనునకు స్వభావసిద్ధమగు గుణములను జెప్పుచున్నాఁడు:—

శ్లో. విపది ధైర్యమథాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః,
యశసి చాభిరతిర్వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధమిదం హి మహాత్మనామ్. 52

వ్యా.—అథైషాం నిసర్గసిద్ధగుణం - గణయతి - విపదీతి.—విపద్యాపత్కాలే, ధైర్యం నిర్వికారచిత్తత్వం - న తు దైన్యం, - 'మనసో నిర్వికారత్వం ధైర్యం సత్స్వపి హేతుష్వితి, అథానన్తరం వాక్యారమ్భే వా, అభ్యుదయే సంపది, క్షమా సహిష్ణుత్వం-న తూచ్ఛృఙ్ఖలతా, సదసి రాజవిద్వత్సభాయాం, వాక్పటుతా వాగ్మిత్వం-సరసవచన రచనా చాతుర్యమితి యావత్ - న తు మూకభావః. యుధి రణరఙ్గే, విక్రమః పరాక్రమో - న తు పలాయనం, యశః, స్వభిరతిః సంగ్రహేచ్ఛా - న త్వనాదరః, శ్రుతౌ వేదశాస్త్రాభ్యాసే వ్యసనమాసక్తి-ర్నతు నిర్వేద, ఇతీదం సర్వం * 'నపుంసక మనపుంసకే నే' త్యాదినా నపుంసకైకశేషః, మహాత్మనాం మహానుభావానాం, ప్రకృతిసిద్ధం స్వభావసిద్ధం హి - ని. 'సంసిద్ధి ప్రకృతీ సమే' 'స్వరూపం చ స్వభావశ్చ నిసర్గశ్చే' త్యమరః. ద్రుత విలమ్బితవృత్తమ్ - లక్షణం తూక్తమ్.

టీ. విపది = ఆపదయందు, ధైర్యం=కలఁతపడకుండుట, అథ = తరువాత, అభ్యుదయే = కలిమియందు, క్షమా = ఓర్పు, సదసి = సభయందు, వాక్పటుతా = మాటల చాకచక్యము, యుధి = యుద్ధమునందు, విక్రమః = పరాక్రమము, యశసి=కీర్తియందు, అభిరతిః చ = కోరికయు, శ్రుతౌ=వేదమునందు (లేక, వేదశాస్త్రములు వినుటయందు), వ్యసనం = ఆసక్తి, ఇదం=ఇది అంతయు, మహాత్మనాం=గొప్పమనసుగలవారికి, ప్రకృతి సిద్ధం హి = స్వభావ ప్రాప్తము గదా!

తా. ఆపదలు వచ్చినప్పుడు ధైర్యము, ఐశ్వర్యము వచ్చినపుడు ఓర్పు, సభయందు వాక్పాటవము, యుద్ధమునందు శౌర్యముచూపుట, కీర్తియం దాసక్తి, వేదశాస్త్రాభ్యాసమునందు చింత - ఇవి మహాత్ములకు స్వభావగుణములు.

ఉ. ఆపదలందు ధైర్యగుణ ◦ మంచితసంపదలందుఁ జాల్మియున్
భూపసభాంతరాళమునఁ ◦ బుష్కలవాక్చతురత్వ మాజి బా
హాపటుశక్తియున్ యశమునం దనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతి ◦ సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

అవ. సజ్జనులగువారి యాభరణములను దెలియజేయుచున్నాఁడు;—

శ్లో. కరే శ్లాఘ్యస్త్యాగః శిరసి గురుపాదప్రణయితా
ముఖే సత్యా వాణీ విజయి భుజయోర్వీర్యమతులమ్,
హృది స్వచ్ఛా వృత్తిః శ్రుతమధిగతం చ శ్రవణయో
ర్వినాప్యైశ్వర్యేణ ప్రకృతిమహతాం మణ్డనమిదమ్. 53

వ్యా.—అథైషాం ప్రసిద్ధవిలక్షణమణ్డనసంపత్తిమాహ—కరఇతి.—కరే హస్తే, శ్లాఘ్యః సకలలోక ప్రశస్తః, త్యాగో దానం, మణ్డనం-న తు కఙ్కణం - 'దానేన పాణిర్న తు కఙ్కణే నే'తి స్వేనైవాగ్రే వక్ష్యమాణత్వాత్, శిరసి గురుపాదయోః, ప్రణయితా అభివాదనతాత్పర్యం, మణ్డనం - నతు మణిహిరణ్మయకోటీరాదిః, ముఖే వక్త్రే, సత్యా వాణీ సూనృతభాషణం, మణ్డనం - నతు తామ్బూలచర్వణాది, భుజయో, రతులం నిరుపమానం, విజయి జయశీలం చ * జి దృక్షే' త్యాదినా ఇనిః, వీర్యం బలం, మణ్డనం - నతు కేయూరాది, హృది హృదయాన్తరఙ్గే, స్వచ్ఛావృత్తిః నిష్కళఙ్కవ్యాపారో, మణ్డనం - న తు హారరుచకాది - హృచ్ఛబ్దస్య వక్షఃస్థలవాచకత్వమపి సంభవతీతి కృత్వా అభేదేన నిర్దేశః, శ్రవణయోః, కర్ణయో రధిగతం శ్రుతం శాస్త్రమేవ -

ని. 'శ్రుతం శాస్త్రావధృతయో' రితి విశ్వః, మణ్డనం నతు కుణ్డలే-'శ్రోత్రం శ్రుతే నైవ న కుణ్డలే' నేతి వక్ష్యతి, ఇదం పూర్వోక్తదానాదికం సర్వం, మైశ్వర్యేణ ధనరత్న సంపత్త్యా, వినాపి * 'పృథగ్వినే 'త్యాదినా వికల్పా త్తృతీయా. ప్రకృత్యా స్వభా వేన, మహతాం మహాత్మనాం - సౌజన్యసంపన్నానామిత్యర్థః. * ప్రకృత్యాదిభ్య 'స్తృతీయే' తి తృతీయాసమాసః, మణ్డనం భూషణం - తస్యైవ లోకోత్తరరామణీయ కాదిహేతుత్వాదితి భావః. శిఖరిణీవృత్తమ్.

టీ. కరే = చేతియందు, శ్లాఘ్యః=పొగడఁదగిన; త్యాగః = ఈవి; (మండనం= ఆభరణము,) శిరసి = తలయందు, గురుపాద ప్రణయితా—గురు=ఆచార్యునియొక్క, పాద = పాదములయందు, ప్రణయితా = ప్రేమ; ముఖే= మొగమునందు, సత్యా=నిజ మైన, వాణీ = వాక్కు; భుజయోః = చేతులయందు, విజయి=జయశీలమై, అతులం = సాటిలేని, వీర్యం = బలము; హృది = మనస్సునందు, స్వచ్ఛా = నిర్మలమయిన, వృత్తిః= వ్యాపారము; శ్రవణయోః = చెవులయందు, అధిగతం= నేర్వఁబడిన, శ్రుతం=శాస్త్రము; ఇదం=ఇదియంతయు (త్యాగాదు లనుట), ఐశ్వర్యాదులు లేకున్నను, ప్రకృతిమహతాం= స్వభావముగ గొప్పవారలకు, మండనం = ఆభరణము.

తా. మహాత్ములకు ఐశ్వర్యములేమిచేత బంగారుసొమ్ములు లేక పోయినను ఈ క్రిందఁజెప్పఁబోవునవి స్వాభావికాలంకారములుగఁ గనం బడుచున్నవి. ఎట్లనః హస్తములకు సత్పాత్రదానము, శిరంబునకు గురు పాదనమస్కృతియు, ముఖంబునకు సత్యవచనమును, భుజంబులకు జయ స్వభావ మగుపరాక్రమమును, హృదయంబునకు అకలంకమయిన ప్రవర్తనయు, చెవులకు శాస్త్రశ్రవణమును ఇవియ అలంకారములు.

చ. కరమున నిత్యదానము ముఖంబున సూనృతవాణి యాఁదలం
గురుచరణాభివాదన మకుంఠితవీర్యము దోర్యుగంబునం
వరహృదయంబునం విశదవర్తన మంచితవిద్య వీనులం
సురుచిరభూషణంబు లివి శూరులకుం సిరి లేనియప్పుడున్.

అవ. మేలు గలుగుటకు మార్గమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. ప్రాణాఘాతాన్నివృత్తిః పరధనహరణే సంయమః సత్యవాక్యం
కాలే శక్త్యా ప్రదానం యువతిజనకథామూకభావః పరేషామ్,
తృష్ణాస్రోతోవిభఙ్గో గురుషు చ వినయః సర్వభూతానుకమ్పా
సామాన్యం సర్వశాస్త్రేష్వనుపహతవిధిః శ్రేయసామేష పన్థాః. 54

వ్యా.—గుణాఢ్యత్వే కో లాభ ఇత్యాశఙ్క్య తేషాం శ్రేయోహేతుత్వమాహ—ప్రాణేతి.—ప్రాణాఘాతాత్ప్రాణిహింసాయాః. నివృత్తిర్నివర్తనం చ - 'మా హింస్యాత్సర్వభూతాని', 'అహింసా పరమో ధర్మస్త్వధర్మః ప్రాణినాం వధః' ఇత్యాదినాఽగ్నీషోమీయపశ్వాలమ్భనవ్యతిరిక్తహింసాయా నిషేధశ్రవణాత్, పరధనహరణే సంయమో మనోరోధశ్చ 'పరద్రవ్యాణి లోష్టవ' ది' తి న్యాయాదితి భావః కాలే సమయే సత్యవాక్యం యథార్థభాషణం చ - తథా ధర్మోపదేశశ్రవణాదితి భావః- అత్ర 'బ్రాహ్మణార్థే గవామర్థే' ఇత్యాదిష్వసత్యవచనస్యాపి నిషేధాభావశ్రవణాత్కాల ఇత్యుక్తం, శక్త్యా ప్రదానం విత్తానుసారేణ త్యాగశ్చ - 'విత్తశాఠ్యం న కారయే' దితి వచనాదితి భావః. యువతిజనకథాయాం పరస్త్రీవృత్తాన్తకథనే - మూకభావస్తూష్ణీంభావశీలత్వం చ-'స్వప్నేఽప్యన్యవధూకథా మి' తి వచనాత్' పరేషామన్యేషాం-యాచకానామిత్యర్థః, తృష్ణా ధనలిప్సా - తస్యా ఏవ - స్రోతసః ప్రవాహస్య - విభఙ్గో నిరోధః- అభీప్సితదానేన మనోరథపరిపూరణం చేత్యర్థః-

'యాచమానజనమానసవృత్తేః పూరణాయ బత జన్మ న యస్య,
తేన భూమిరతిభారవతీయం న ద్రుమైర్న గిరిభిర్న సముద్రైః.'

ఇతి శ్రవణాదితి భావః, గురుషు విషయే, నమ్రత్వం చ - 'గురౌ నమ్ర తే' త్యుక్తత్వాదితి భావః, సర్వభూతేష్వశేషప్రాణి - ష్వనుకమ్పయా దయయా - సామాన్యం సమదర్శిత్వం చ, సర్వశాస్త్రేషు వేదవేదాన్తాది సకలాగమే, ష్వనుపహతః అవిచ్ఛిన్నః - విధి రధ్యయనవిధానం చ - యద్వా 'సర్వభూతానుకమ్పే'తి పృథక్పదం, తథా సర్వశాస్త్రేషు సామాన్యమవైషమ్యేణ తత్తత్సిద్ధాన్తానువర్తిత్వమ్, అనుపహతవిధిరలుప్తకర్మానుష్ఠానం చే, త్యేష గుణసముదాయః, శ్రేయసాం పన్థా అఖణ్డితైశ్వర్యాది శ్రేయః ప్రాప్తిమార్గః-స త్వేతద్వ్యతిరిక్తోఽన్యోఽస్తీత్యర్థః, ఏతాదృశగుణసంపత్తిస్సుజనానామేవేతి కృత్వా త ఏవ శ్లాఘ్యా ఇతి భావః; అథవా శ్రేయసాం ప్రశస్యానాం సుజనానాం సంబన్ధీ, పన్థాః తత్ప్రవృత్తిమార్గ ఇత్యర్థః-ప్రశస్యశబ్దాదీయసుని * 'ప్రశస్యస్య' ఇతి శ్రాదేశః. అత్ర 'వాఞ్ఛాసజ్జనసంగతౌ' విత్యాదిశ్లోకే షూక్తగుణాః ప్రాయేణ దైవసంపత్-అభిజాతానామేవ సంభవతి న త్వన్యేషాం - తదుక్తం భగవద్గీతాసు.—

'అభయం సత్త్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః,
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్,

Vedanta Sangraham

అహింసా సత్యమక్రోధ స్త్యాగశ్శాన్తిరపైశునమ్,
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్.
తేజః క్షమాధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా,
వదన్తి సంపదం దైవీమభిజాతస్య భారత.' ఇతి.

స్రగ్ధరావృత్తం—'మ్రభ్నైర్యానాం త్రయేణ త్రిమునియతియుతా స్రగ్ధరా కీర్తితేయమ్.' ఇతి లక్షణాత్.

టీ. ప్రాణ అఘాతాత్ = ప్రాణమును దీయుటనుండి, నివృత్తిః = మరలుట, పరధనహరణే-ఇతరుల డబ్బును గాఁజేయుటయందు, సంయమః=(మనస్సును) కట్టివేయుట, సత్యవాక్యం = నిజమైనమాట (నిజము పలుకుట), కాలే = వలసినప్పుడు, శక్త్యా=శక్తికొలఁది, ప్రదానం=ఇచ్చుట, పరేషాం=ఇతరులయొక్క, యువ...వః-యువతి=జవరాం డ్రయొక్క, జనం=జనముయొక్క, కథా = ప్రశంసలయందు, మూకభావః = మాటాడకుండుట (అనఁగా: స్త్రీప్రశంసచేయకుండుట), తృ...భంగః-తృష్ణా = ధనాశయనెడి, స్రోతః=నీటిచెఱువును, విభంగః=బిగవేయుట (లేక, ఆశయనెడి ప్రవాహమును నశింపఁజేయుట) గురుషు = ఆచార్యులయెడ, వినయః చ = అడఁకువయు, సర్వభూతానుకంపా = ఎల్లప్రాణములయందు దయ, సర్వశాస్త్రేషు=అన్నిశాస్త్రములయందు, సామాన్యం=సమభావము, అనుపహతవిధిః-అనుపహత = అడ్డగింపఁబడని, విధిః = విధి, (అనఁగా: విధినతిక్రమింపకుండుట) ఏషః = (ప్రాణాఘాతనివృత్తి మున్నగు) ఇది, శ్రేయసాం = శ్రేయస్సులకు, పంథాః = మార్గము. (ఇచట—ఏషః, శ్రేయసాం, సర్వశాస్త్రేషు, సామాన్యం = సమానముగా నుండునదియు, అనుపహతవిధిః = కొట్టఁబడని యాచరణము గలదియు, (నయిన) పంథాః = దారి. అని యొక రన్వయించిరి ; కాని ఆంధ్రపద్యకర్త యాయన్వయమును గైకొననందున నిట్లు వ్రాయఁబడినది. మఱియు సంస్కృత వ్యాఖ్యాత - సర్వభూతానుకంపా సామాన్యం = సమస్తప్రాణులయందును దయచే సమభావము, సర్వశాస్త్రేషు, అనుపహతవిధిః = అవిచ్ఛిన్నమగు నధ్యయన విధానమును, అని యన్వయించినాఁడు, యథారుచి గ్రాహ్యము.)

తా. జీవహింసను విడిచి పరులద్రవ్యమునందు మనసును బోనీక సత్యము పలుకుచు దేశకాలము లెఱిఁగి శక్తికొలఁది దానముచేయుచుఁ బరస్త్రీలవిషయముగుఱించి ఏమియుఁ బలుకక మౌనము వహించి అత్యాశను నిలిపి గురువులయందు వినయమును గనంబఱచుచు సకల

Vedanta Sangraham

ప్రాణులందు దయను గనంబఱచుచు సకల శ్రేయములకు మార్గము సకలశాస్త్రములందు సమభావమున నుండుట.

మ. పరహింసాపరకీయవిత్తహరణాఽభావంబు సత్యవ్రతా
దరముం దానపరత్వ మన్యవనితోఽదంతోక్తి మూకత్వముం
బరతృష్ణాఘురభంజనంబు గురునమ్రత్వంబునుం బ్రాణభృ
త్కరుణాశాస్త్రసమత్వసద్విధులు భద్రప్రాప్తికిన్ మార్గముల్.

అవ. సంపదాపదలయందు సజ్జనుని చిత్తవృత్తిని జెప్పుచున్నాఁడు:—

శ్లో. సంపత్సు మహతాం చిత్తం భవేదుత్పలకోమలమ్,
ఆపత్సు చ మహాశైలశిలాసఙ్ఘాతకర్కశమ్. 55

వ్యా.—అథాపత్సంపదోస్సుజనమనోవృత్తిమాహ—సంపత్స్వితి.—సంపత్సు ధనధాన్యవస్తువాహనాదిసమృద్ధిషు, మహతాం మహాత్మనాం, సజ్జనానాం, చిత్త, ముత్పలవత్కోమలం మృదులం, భవేత్ నతు కఠినమిత్యర్థః, విపత్సు దారిద్ర్యానర్థసంకటేషు, మహాశైలశిలాసంఘాతః పాషాణకూటః - తద్వత్కర్కశం కఠోరం చ భవేత్ - నత్వధైర్యవిశ్లథమిత్యర్థః - న కదాఽప్యుక్తవైపరీత్య - మన్యథా మాహాత్మ్యభఙ్గప్రసఙ్గాదితి భావః, వివేకినా మవివేకినాం చాయ మేవ పన్థాః ఆదరణీయ ఇతి తాత్పర్యమ్, అత్ర శైలస్య మహత్త్వవిశేషణం తచ్ఛిలాసంఘాతస్యాత్యన్తదుర్భేద్యత్వద్యోతనార్థమ్-ఉక్తం చైతదన్యత్రాపి—

'సౌజన్యామృతసిన్ధవః పరహితప్రారబ్ధవీరవ్రతా
వాచాలాః పరవర్ణనే నిజగుణాలాపే తు మౌనవ్రతాః
ఆపత్స్వప్యవిలుప్తధైర్యనిలయాస్సంపత్స్వనుత్సేకినో
మాభూవన్ ఖలవక్త్రనిర్గతవిషమ్లానాననాస్సజ్జనాః.' ఇతి

ఉపమాలంకారః.

టీ. సంపత్సు = సంపదలయందు, మహతాం=గొప్పవారియొక్క, చిత్తం=మనస్సు ఉత్పలకోమలం = నల్లగలువవలె మెత్తనిది, భవేత్ = అగును. కించ=మఱి, ఆపత్సు=ఆపదలయందు, మహా...ర్కశం-మహాత్ శైల = పెద్దకొండయొక్క, శిలా = రాళ్లయొక్క, సంఘాత = సమూహామువలె, కర్కశం = కఠినమైనది, (భవేత్ = అగును.)

తా. మహాత్ములమనంబు సంపదలు సంభవించునేని కలువకంటె కోమలంబుగ నుండును. ఆపదలు వచ్చునేని పెద్దకొండయందలి రాతి

Vedanta.Sangraham

గుండువలె కఠినముగ నుండును. అనఁగా సంపదలు వచ్చిన గర్వించి కఠినులు కా రనియు, ఆపదలు వచ్చిన వెలవెలఁ బో రనియు భావము.

తే. సంపదలు గల్గుతఱి మహాజనులహృదయ
మభినవోత్పలకోమలం బగుచు వెలయు
నాపదలు వొందునపుడు మహామహీధ్ర
రాశ్మసంఘాతకర్కశం బై తనర్చు.

అవ. సుజనజీవితమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. ప్రియా న్యాయ్యా వృత్తిర్మలినమసుభఙ్గేఽప్యసుకరం
త్వసన్తో నాభ్యర్థ్యాః సుహృదపి న యాచ్యః కృశధనః,
విపద్యుచ్చైః స్థైర్యం పదమనువిధేయం చ మహతాం
సతాం కేనోద్దిష్టం విషమమసిధారావ్రతమిదమ్. 56

వ్యా.— అథ ద్వాభ్యామేవ తద్వృత్తస్యాసాధారణ్యమాహ—ప్రియేతి॰ న్యాయాదనపేతా న్యాయ్యా నీతిప్రవణా, వృత్తిర్జీవనం - ని. 'వృత్తిర్వర్తన జీవనే' ఇత్యమరః, ప్రీణాతీతి ప్రియా ఇష్టా-న త్వన్యాయ్యా-తస్యా ఏవ శ్రేయస్కరత్వాదితి భావః. * 'ఇగుపధ జ్ఞాప్రీ కిరః కః' ఇతి కప్రత్యయః, అసుభఙ్గేఽపి ప్రాణప్రయాసేఽపి కిముతాన్యదేతి భావః, మలినం దుష్కర్మ అసుకర మకర్తవ్యం. న 'త్వాపత్కాలే నాస్తి మర్యాదే'తి న్యాయాత్సుకరం - తస్యైవైహికాముష్మికఫలదత్వాదితి భావః. * ఈషద్దు రి'త్యాదినా ఖల్ ప్రత్యయః - తతో నఞ్ సమాసః. అసన్తః కుమాకాస్తు, నాభ్యర్థ్యాః కస్మింశ్చిద్విషయేఽపి న ప్రార్థనీయాః - కింతు సన్త ఏవ-తేషాముపేక్ష్యత్వాదితి భావః, యద్యపి*న పదాదౌ ఖల్వాదయ' ఇత్యాహ వామనః - తథాఽపి కవిప్రౌఢ్యా తుశబ్దస్య పాదాదౌ ప్రయోగః, సుహృదపి ప్రాణప్రియబన్ధురపి కిముతాన్య ఇతి భావః. * 'సుహృద్దుర్హృదౌ మిత్రామిత్రయో' రితి నిపాతనాత్సాధుః, కృశధనః ధనహీనశ్చేత్, న యాచ్యః యోచితుం న యోగ్యః - ధనాదికమితి శేషః - కింతు ధనపరిపూర్ణ ఏవ - తథావిధయాచ్ఞాయా అనుచితత్వాదితి భావః, విపద్యనర్థసంకటేఽప్యుచ్చైః స్థైర్యం మహాస్థైర్యం న తు భయవిహ్వలత్వం - 'ఆపత్స్వవ్యవిలుప్తస్థైర్యనిధయః 'విపది' స్థైర్య మథాభ్యుదయే క్షమే' తి చోక్తత్వాదితి భావః, మహతాం పూజ్యానా, మనువిధేయ మనుకూలం, పదం వ్యవసితం చ - న త్వననుకూలం - తథాభూతస్యైవ శ్లాఘ్యత్వాదితి భావః - ని. 'పదం వ్యవసితత్రాణస్థానలక్ష్మాఙ్ఘ్రివస్తుష్వి' త్యభిధానాత్, ఇతీదమేతత్, విషమమసాధారణతయా దుష్కర మసిధారావ్రతమవ్యభిచరితవ్రతం సతాం సత్పురు

Vedanta Sangraham

షాణాం, కేనోద్దిష్టముపదిష్టం-న కేనాపీత్యర్థః - స్వతస్సిద్ధత్వాదితి భావః. అత్రాసిధారా వన్నిశితత్వాదసిధారాసంచారవత్సావధానేనైకాగ్రతయా విధేయత్వాద్వా అసిధారా వ్రతం - యద్వా అసిధారయా వ్యవహారతాం వ్రతం వీరవ్రతమిత్యర్థః - అథవా -

'యువా యువత్యా సార్ధం యన్ముగ్ధభర్తృవదాచరేత్,
అన్తర్నివృత్తసఙ్గస్స్యాదసిధారావ్రతం స్మృతమ్.'

ఇత్యుక్తమిత్యవధేయమ్. శిఖరిణీవృత్తమ్.

టీ. న్యాయ్యా = న్యాయమును దప్పని, వృత్తిః=బ్రదుకు, క్రియా=ఇష్టమైనది; అసుభంగే అపి=ప్రాణముయొక్క పోకడయందును, మలినం=చెడు పని, అసుకరం=చేయఁ దగనిది; అసన్తః తు=దుర్జను లన్ననో, అభ్యర్థ్యాః న=వేఁడఁదగినవారు కారు; సుహృత్ అపి=మిత్రుఁడేనియు, కృశధనః=సన్నగిల్లిన డబ్బుగలవాఁడు(పేదవాఁడు), నయాచ్యః= అడుగఁదగఁడు. విపది = ఆపదయందు, ఉచ్చైః = గొప్పదియగు, స్థైర్యం = ధీరత్వము; మహతాం = పెద్దలకు, అనువిధేయం=అనుసరించిచేయఁదగిన, పదం=పూనిక; ఇదం=ఈ, విషమం = చేయరాని, అసిధారావ్రతం = కత్తివాదర (పై కాలు తెగకుండ నడచుట వంటి) వ్రతము, సతాం = సత్పురుషులకు, కేన=ఎవనిచేత, ఉద్దిష్టం (ఉపదిష్టం) ఉపదేశింపఁబడినది ?

తా. న్యాయయుయినవృత్తి నవలంబించుటయు, ప్రాణాపాయము సంభవించినను అకార్యము లొనర్పకుండుటయు, దుర్జనులఁ బ్రార్థింపకుండుటయు, ప్రాణమిత్రుఁడైనను ధనహీనుఁ డగునేని వానిని యాచింపకుండుటయు, ఆపదలయందు ధైర్యము, మహాత్ముల కనుకూలముగ నడచుటయు అను ఈయసిధారావ్రతము సజ్జనులకు స్వభావముగఁ బట్టుపడినదిగాని ఒకరి యుపదేశముచేత రా లేదు.

మ. అసమానప్రియనీతివర్తనము ప్రాణాంతంబునందుణ్ మలీ
మస మగ్రాహ్య మదుష్టయాచన మసంశ్రితప్రార్థనాభావముణ్
వ్యసనావాప్తిని ధైర్యముం బుధజనౌత్యంతానుకూలత్వ మీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు మహాశ్రేణికిం దెల్పెనో.

అవ. మఱియు సుజనజీవితమునే జెప్పుచున్నాఁడు:—

శ్లో. ప్రదానం ప్రచ్ఛన్నం గృహముపగతే సంభ్రమవిధిః
ప్రియం కృత్వా మౌనం సదసి కథనం చాప్యుపకృతేః,

అనుత్సేకో లక్ష్మ్యాం నిరభిభవసారాః పరకథాః
సతాం కేనోద్దిష్టం విషమమసిధారావ్రతమిదమ్. 57

వ్యా.—ప్రదానమితి.—ప్రచ్ఛన్నం ప్రదానం గుప్తదానం - న తు ప్రకాశం-తథాభూతదానస్య మహాఫలశ్రవణాదితి భావః, గృహం నిజమన్దిరం, ప్రత్యుపగతే సతి అర్థినీతి శేషః, సంభ్రమవిధిః ప్రత్యుత్థానాభివాదనాది సత్వరవ్యాపారవిధానం చ న తు వైముఖ్యం - తస్యైవ శాస్త్రోదితాచారత్వాదితి భావః, ప్రియం తదభీష్టం, కృత్వా మౌనం తూష్ణీంభావ - శ్చాపరికీర్తనమితి యావత్ - న తు ప్రకటనం - 'కృతస్యాపరికీర్తనం,' 'న దత్త్వా పరికీర్తయే' దితి మనుస్మరణాదితి భావః, సదసి రాజవిద్వత్సభాయా ముపకృతేః, కథనం పరోపకారప్రఖ్యాపనం చ - న తు తత్ర తూష్ణీంశీలత్వమ్-అన్యథా కృతఘ్నత్వప్రసఙ్గాదితి భావః, లక్ష్మ్యాం సంపత్త్యా మనుత్సేకో గర్వరాహిత్యం - న తు మదాన్ధత్వం - 'సంపత్స్వనుత్సేకిన' ఇత్యుక్తత్వాదితి భావః, నిరభిభవసారా అనిన్దాపరాః, పరకథాః పురుషాన్తరప్రసఙ్గాశ్చ - న తు గర్హణపరాః - 'ఆత్మప్రశంసాం పరగర్హామితి చ వర్జయే' దిత్యాది స్మరణాత్, సతామిత్యాది వృత్తం చ పూర్వవత్.

టీ. ప్రచ్ఛన్నం = రహస్యమైన, ప్రదానం = ఈవి, (యాచకుఁడు) గృహం = ఇంటిని, ఉపగతే = పొందినవాఁడుగాఁగా, సంభ్రమవిధిః=ఆదరముసేయుట, ప్రియం = మంచిని, కృత్వా=చేసి; మౌనం=ఊరకుండుట (చెప్పుకొనకుండుట), అపి చ = మఱియు, సదసి=సభలో, ఉపకృతేః = (ఇతరుఁడుచేసిన) ఉపకారముయొక్క, కథనం = చెప్పుట, లక్ష్మ్యాం = సంపదయందు, అనుత్సేకః = గర్వములేకుండుట, నిర...సారాః-నిరభిభవ = తిరస్కారములేకుండుటయే, సారాః = సారముగాఁగల, పరకథాః = ఇతరులఁగూర్చిన ప్రశంసలు, (ఇదం...ఉద్దిష్టం—56-వ శ్లోకము కడపట చూడుము.)

తా. రహస్యముగ దానముసేయుటయు, గృహంబునకు వచ్చిన యర్థికి సంతోషముతోఁ బ్రియముసేయుటయు, చేసినమేలును చెప్పకుండుటయు, తన కితరులుచేసినమేలును సభలయందుఁ బలుకుటయు, సంపదలు వచ్చినప్పుడు గర్వము లేకుండుటయు, ఇతరులను గుఱించి నిందగా మాట్లాడకపోవుటయు అను ఈ అసిధారావ్రతము సజ్జనులకు స్వభావసిద్ధము.

మ. పొసఁగం దానము గుప్త మర్థి భవనంబుం జేరుచో సంభ్రమో
ల్లసదుత్థానవిధానముం బ్రియవిధుల్ గావించి మౌనంబు రా

Vedanta. Sangraham

జనభర్త మిత్రకృతిప్రకాశనముఁ గుశత్సాకన్మవై ముఖ్య మీ
యసిధారావ్రతచర్య యెవ్వఁడు మహాశర్యశ్రేణికిం దెల్పెనో.

అవ. అధముల మధ్యముల ఉత్తముల నాశ్రయించినవారి వృత్తిభేదములఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. సన్తప్తాయసి సంస్థితస్య పయసో నామాపి న శ్రూయతే
ముక్తాకారతయా తదేవ నలినీపత్రస్థితం దృశ్యతే,
అన్తస్సాగరశుక్తిమధ్యపతితం తన్మౌక్తికం జాయతే
ప్రాయేణాధమమధ్యమోత్తమజుషామేవంవిధా వృత్తయః. 58

వ్యా.—అథాధమమధ్యమోత్తమవృత్తిమాహ—సంతప్తాయసీతి.—సంతప్తాయపి సమ్యగగ్నితప్తాయఃపిణ్డే సంస్థితస్య నిక్షిప్తస్యేత్యర్థః, పయసో జలస్య, నామాఽపి నామధేయమాత్రమపి, న శ్రూయతే మూలతో ధ్వస్తమేవ భవతీత్యర్థ - స్వరూప దర్శనం తు కిము వక్తవ్యమితి భావః, తదేవ పయః, నళినీపత్రస్థితం పద్మినీపత్రగతం సత్, ముక్తాకారతయా మౌక్తికరూపేణ, దృశ్యతే న తు మౌక్తికత్వేనేత్యర్థః, తదేవ పయః, అన్తస్సాగరే సాగరాన్తరాళే - అన్తరిత్యవ్యయం - యా శుక్తిః ముక్తాస్ఫోటః-తస్యాః-మధ్యే ఉదరే-పతితం సత్, మౌక్తికం జాయతే మౌక్తికత్వేన పరిణమతీత్యర్థః* 'జ్ఞాజనోర్జే'తి జాదేశః-ముక్తైవ మౌక్తికమితి విగ్రహః * వినయాదిత్వాత్స్వార్థే ఠక్; అతః ప్రాయేణ భూమ్నా అధమ మధ్యమోత్తమ జుషాం నికృష్ట సాధార ణోత్కృష్టాశయా నాశ్రితవతా, మేవం విధాః నామాశ్రవణాదిరూపా, వృత్తయో వ్యాపారా, భవన్తీతి యథాక్రమమన్వయాద్యథాసంఖ్యాలంకారః అతః మహదాశ్రయ ఏవ కర్తవ్యః - 'నీచాశ్రయో న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయ' ఇతి వచనాత్. అత్రోత్తమమధ్యమాధమా ఇతి లోకప్రసిద్ధోద్దేశక్రమః కవినా న వివక్షిత ఇతి జ్ఞేయమ్. శార్దూల విక్రీడితమ్.

టీ. సంతప్తఅయసి = బాగుగ కాల్పఁబడిన యినుమునందు, సంస్థితస్య = ఉన్నట్టి (అనఁగా: చల్లినట్టి), పయసః = నీటియొక్క, నామఅపి = పేరునైతము, న శ్రూయతే= వినఁబడదు. తత్ ఏవ=అదియే, నలినీపత్రస్థితంసత్ = తామరాకుమీఁదనుండినదై, ముక్తా ఆకారతయా = ముత్యముయొక్క రూపముగలదిగా, దృశ్యతే = కనఁబడును. తత్ = అది (నీరు), అన్త...పతితం సత్ - అన్తస్సాగర = సముద్రములోపలి, శుక్తి=ముత్యపు చిప్పయొక్క, మధ్య = నడుమ, పతితం సత్ = పడినదై, మౌక్తికం = ముత్యముగా, జాయతే = అగును. ప్రాయేణ = తఱచుగా, అధమమధ్యమఉత్తమజుషాం = అధములను

మధ్యములను ఉత్తములను చేరినవారియొక్క, వృత్తయః = దశలు, ఏవం విధాః = ఇటువంటివిగా నున్నవి.

తా. కాలిన యినుముపైన పడిన నీటిచుక్క ఊరుపేరులేక నశించిపోవును. ఆబిందువే తామరపాకుమీఁద బడునేని ముత్యమువలెఁ గనఁబడును. ఆ బిందువే సముద్రాంతర్గత మగు ముత్తెపుచిప్పయందుఁ బడునేని మౌక్తికమణి యగును. కావున ఆశ్రయము ననుసరించినవారి కాయాశ్రయానుసారము నీచులు, మధ్యములు, ఉత్తములు, అను పేరులు వచ్చును.

ఉ. నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళసంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వముఁ గాంచు సముచితప్రభం
బౌరుషవృత్తు లిట్లధము మధ్యము నుత్తముఁ గొల్చువారికిన్.

అవ. మంచివా రగు పుత్త్రులుగాని మిత్త్రులుగాని భార్యలుగాని జన్మాంతర సుకృతములేక లభింప రనుచున్నాఁడు:—

శ్లో. యః ప్రీణయేత్సుచరితైః పితరం స పుత్త్రో
యద్భర్తురేవ హితమిచ్ఛతి తత్కళత్రమ్,
తన్మిత్త్రమాపది సుఖే చ సమక్రియం య
దేతత్ త్రయం జగతి పుణ్యకృతో లభన్తే. ౫౧

వ్యా.—అథ సత్పుత్త్ర కళత్ర మిత్త్ర సంపత్తిః పుణ్యకృదధీనేత్యాహ—య ఇతి.—యః పుత్త్రస్సుచరితైః వాక్యకరణాదిసదాచారైః, పితరం, ప్రీణయేత్ సంతోషయేత్ * 'ప్రీఞ్ తర్పణే' ఇత్యస్మాద్ధాతోశ్చురాదికాణ్ణిచి లిఙ్ * 'ధూఞ్ ప్రీఞోర్నుగ్వక్తవ్య, ఇతి నుగాగమః' స పుత్త్రః 'పున్నామ్నో నరకాత్త్రాయత' ఇతివ్యుత్పన్న ఇతి పుత్త్రశబ్దవాచ్యః న తూత్పన్నమాత్రః-

'జీవతోర్వాక్యకరణాత్ ప్రత్యబ్దం భూరిభోజనాత్,
గయాయాం పిణ్డదానేన త్రిభిః పుత్త్రస్య పుత్త్రతా.' ఇతి స్మరణాత్,

య, ద్భర్తుః పత్యుః, హితమిచ్ఛతి భయభక్తిభ్యాం హితాచరణతత్పరం భవతి, తదేవ, కళత్రం భార్యా - న తు యాదృచ్ఛికం - 'పతిభక్తిపరా సాధ్వీ శాన్తా సా సత్యభాషిణీతి పతివ్రతాధర్మత్వాత్ - ని. 'కళత్రం శ్రోణి భార్యయో' రిత్యమరః,

Vedanta Sangraham

య, చాపది అనర్థసంకటే, సుఖే సంపది చ, సమక్రియమవిషమాచారమిత్యర్థః - తుల్యవృత్తి, తదేవ, మిత్త్రం సుహృత్-న త్వాపత్సంపదోః త్యాగానువర్తనతత్పరమ్.

'ఆపద్గతం చ న జహాతి దదాతి కాలే సన్మిత్త్రలక్షణమిదం ప్రవదన్తి సన్తః.' ఇతి వక్ష్యమాణత్వాత్, దేతత్త్రయముక్తసత్పుత్త్రాదిత్రితయం, జగతి భువి, పుణ్యకృతో ధన్యాః, లభన్తే ప్రాప్నువన్తి-న త్వకృతసుకృతా ఇత్యర్థః. ఏవంవిధత్రితయలాభస్య మహాపుణ్యఫలత్వాదితి భావః. వసన్తతిలకావృత్తమ్.

టీ. యః = ఎవ్వఁడు, సుచరితైః = మంచినడవడులచేత, పితరం = తండ్రిని, ప్రీణయేత్=సంతోషపెట్టునో, సః=వాఁడు, పుత్త్రః=కొడుకు; యత్ =ఏది, భర్తుః ఏవ = మగనికే, హితం=మేలును, ఇచ్ఛతి=కోరునో, తత్ =అది, కళత్రం=భార్య, యత్ =ఎవఁడు ఆపది=కష్టమునందును, సుఖేచ=సుఖమునందును, సమక్రియం=సమానమైన పనిగలవాఁడో (ఒక్కరీతిగనే ప్రేమించియుండునో), తత్ = వాఁడే, మిత్త్రం=స్నేహితుఁడు, ఏతత్ త్రయం = ఈమూఁటిని (ముగ్గురిని), జగతి = లోకములో, పుణ్యకృతః=పుణ్యముచేసినవారు, లభంతే = పొందుదురు.

తా. మంచినడవడిచేతఁ దండ్రిని సంతోషపెట్టువాఁడే పుత్త్రుఁడు. భర్తకు హితముఁ గోరునదియే పెండ్లము. ఆపత్సమయమునందును సంపదలయందును సమానముగ చెలిమిచేయునతఁడే మిత్త్రము. ఇట్టి పుత్త్రుఁడు భార్యయు స్నేహితుఁడును పుణ్యాత్ములకుఁగాని లభింపరు.

చ. జనకునిఁ బూజలం గడుఁ బ్రసన్నునిఁ జేయునతండు పుత్త్రుఁ డే
వనిత మెలంగు భర్తృవశవర్తిని యై యది సత్కళత్ర మె
జనుఁడు విపత్తిసౌఖ్యసదృశక్రియుఁ డాతఁడు మిత్త్రుఁ డీత్రయం
బును జగతిఁ లభించుఁ గడుఁ బుణ్యముఁ జేసినయట్టివారికిన్.

అవ. లోకములో మిగుల గౌరవము నొందు పెద్దలనడవడిని వర్ణించుచున్నాఁడు:—

శ్లో. నమ్రత్వేనోన్నమన్తః పరగుణకథనైః స్వాన్గుణాన్ఖ్యాపయన్తః
స్వార్థాన్సంపాదయన్తో వితతపృథుతరారమ్భయత్నాః పరార్థే,
క్షాన్త్యైవాక్షేపరూక్షాక్షరముఖరముఖాన్దుర్జనాన్దుఃఖయన్తః
సన్తస్సాశ్చర్యచర్యా జగతి బహుమతాః కస్య నాభ్యర్చనీయాః. 60

వ్యా.—అథ సతాం తావదసాధారణగరిమాస్పదత్వేనాశేషోపాదేయత్వమాహ- నమ్రత్వేతి.—నమ్రత్వేన ప్రహ్వత్వేనైవ - ఉన్నమన్త ఔన్నత్యం ప్రాప్నువన్త-

Vedanta Sangraham

స్తథాభావస్యైవౌన్నత్యహేతుత్వాదితి భావః. పరేషాం - గుణకథనైస్సద్గుణ వర్ణనైః, స్వాన్ స్వకీయాన్, గుణాన్ సౌజన్యాదీన్, ఖ్యాపయన్తః ప్రకటయన్తః - న త్వాత్మప్రశంసయా - తాదృగ్భావస్యైవ నిజగుణప్రకటనహేతుత్వాదితి భావః, పరార్థే పరప్రయోజననిర్వహణే - వితతా విస్తృతా - పృథుతరా - చా రమ్భయత్నా ప్రారమ్భోత్సాహాః - యేషాం తే తథోక్తాః, సన్త ఏవ, స్వార్థాం త్స్వప్రయోజనాని, సంపాదయన్తో నిష్పాదయన్తః, పరకార్యసాధన పురస్కారేణైవాత్మీయకార్యసాధనతత్పరాః న త్వేకాన్తత ఇత్యర్థః - తథాభూతత్వస్యైవాత్మార్థకత్వాదితి భావః, క్షాన్త్యా సహనశీలత్వేనైవ, ఆక్షేపేణ నిన్దయా - రూక్షాక్షరాణి పరుష వాక్యాని - తైః ముఖరాణి వాచాలాని - ముఖాని యేషాం తాన్ పరుషభాషిణ ఇత్యర్థః దుర్జనాన్ ఖలాన్, దుఃఖయన్తః - న తూచ్ఛృఙ్ఖలతయా - తథావిధత్వస్యైవ తేషాం హృచ్ఛల్యప్రాయత్వాదితి భావః, అత ఏవ సాశ్చర్యచర్యా అత్యన్తాశ్చర్యకర చరిత్రాః, సన్తస్సత్పురుషాః, జగతి లోకే, బహుమతాః బహుమానితాస్సన్తః, కస్య వా పుంసో, నాభ్యర్చనీయాః న పూజనీయా ఇతి కాకుః; సర్వేషామప్యభ్యర్చనీయా ఏవేత్యర్థః.

టీ. నమ్రత్వేన = వంగినవారగుట (అణఁకువ)చేత, ఉన్నమన్తః = ఔన్నత్యము (గౌరవమును) బొందుచున్నవారును, పరగుణకథనైః = ఇతరుల గుణములను జెప్పుటలచే, స్వాన్ గుణాన్ = తమగుణములను, ఖ్యాపయంతః = వెల్లడించువారును, పరార్థే = ఇతరుల కార్యమందు, వితత...యత్నాః - వితత=విస్తరింపఁజేయఁబడినవై, పృథుతర=మిక్కిలి గొప్పవైన, ఆరంభ=ప్రారంభము, యత్నాః=ప్రయత్నమునుగలవారై, స్వఅర్థాన్ = తమపనులను, సంపాదయన్తః - నెఱవేర్చుకొనువారును, ఆక్షే...ముఖాన్ - ఆక్షేప=దూషణచేత, రూక్ష = కఠినములైన, అక్షర=అక్షరముల (మాటల) చేత, ముఖర = వాగుచున్న, ముఖాన్=నోరుగల, దుర్జనాన్ = చెడ్డవారిని, క్షాన్త్యాఏవ = ఓర్పుచేతనే, దుఃఖయంతః = దుఃఖపెట్టువారును, (కావుననే) సాశ్చర్యచర్యాః = ఆశ్చర్యముతోఁగూడిన నడవడిగలవారగు, సంతః = సత్పురుషులు, జగతి= లోకమునందు, బహుమతాః (సంతః)=గౌరవింపఁబడినవా రగుచు, కస్య=ఎవనికి, అభ్యర్చనీయాః = పూజింపఁదగినవారు కారు?

తా. సత్పురుషులు అణఁకువ గలిగియే ఔన్నత్యమును పొందుదురు. పరులగుణములనే శ్లాఘించుటచేత తమసహృదయత్వమును గనంబఱతురు. పరులకార్యసాఫల్యమునకై ఎక్కువ ప్రయత్నించి వారి

కార్యమును సానుకూలము చేయుచు తమ కార్యముల నొనర్చుచుందురు. తమ్మును కఠినముగ పరుషముగను నిందించు దుర్జనులయందు ఓర్పును గనంబఱచుచునే వారిని దుఃఖపెట్టుదురు. ఇట్టి ఆశ్చర్యకర మగు నడవడి గలమహాత్ము లెవరికిఁ బూజ్యులు గారు ?

చ. నతులగుచుం మహోన్నతిఁ దనర్చుచు నన్యగుణోక్తిచే గుణో
న్నతిఁ బ్రకటించుచుం బరజనప్రియకార్యసమర్థతం సము
చితనిజకార్యసంగ్రహముఁ జేయుచు నిష్ఠురవాదులం క్షమా
ధృతి నిరసించుచుం బరఁగు ధీరులు పూజ్యులు గారె యేరికిన్.

ఇది నీతిశతకమునందు సుజనపద్ధతివర్ణన మను
ఆఱవదశకము.

పరోపకారపద్ధతి

అవ. సుజనపద్ధతిని నిరూపించి సుజనులు పరోపకారులు గాన, ఆపరోపకార పద్ధతిని నిరూపించుచున్నాఁడు:—

శ్లో. భవన్తి నమ్రాస్తరవః ఫలోద్గమై
ర్నవామ్బుభిర్దూరవిలమ్బినో ఘనాః,
అనుద్ధతాస్సత్పురుషాస్సమృద్ధిభిః
స్వభావ ఏవైష పరోపకారిణామ్. 61

వ్యా.—అథ సౌజన్యస్య పరోపకారఫలకత్వాత్తన్నిరూపణానన్తరం పరోపకారపద్ధతిం వర్ణయతి—భవన్తీతి—తరవః పనసరసాలాదివృక్షాః, ఫలోద్గమైః ఫలభారైః, నమ్రాః అవనతా, భవన్తి, ఘనా మేఘాః, నవామ్బుభిర్నూతనోదకైరుపలక్షితాస్సన్తః దూరవిలమ్బినస్సర్వత్ర ప్రవర్షణార్థమన్తరిక్షసంచారిణో భవన్తి - సత్పురుషాస్సమృద్ధిభిరుపలక్షితా అపి, అనుద్ధతా అనుచ్చణ్డా భవన్తి - తీక్ష్ణస్వభావా న భవన్తీత్యర్థః - 'అనర్థితా' ఇతి పాఠే - అయాచితా భవన్తి - యాచ్ఞాం వినైవ పరహితమాచరన్తీత్యర్థః తథా ఏష ఉక్తనిజనమ్రత్వాదివ్యవహారః, పరోపకారిణాం పరహితాచరణతత్పరాణాం, స్వభావో నిసర్గసిద్ధ ఏవ న త్వాహార్యక ఇత్యర్థః, మహాన్తో హి పరోపకారార్థక్లేశం క్లేశత్వేన న గణయన్తి - తేషాం తస్య స్వాభావ్యాదితి భావః; తదుక్తం—

'పరోపకారాయ ఫలన్తి వృక్షాః పరోపకారాయ వహన్తి నద్యః,
పరోపకారాయ చరన్తి గావః పరోపకారార్థమిదం శరీరమ్.' ఇతి.

vedanta. Sangraham

అర్థాన్తరన్యాసోఽలంకారః. వంశస్థవృత్తమ్- 'జతౌ తు వంశస్థముదీరితం జరౌ.'

టీ. తరవః = చెట్టులు, ఫలోద్గమైః=పండ్లకాపులచేత, నమ్రాః=వంగునవి, భవంతి= అగును. ఘనాః = మేఘములు, నవఅంబుభిః = క్రొత్తనీళ్లచే, దూరవిలంబినః = (అంతట వర్షించుటకై యాకాశమునందు) దూరముగ వ్రేలాడునవి, భవంతి; సత్పురుషాః = సజ్జనులు, సమృద్ధిభిః=సంపదలచేత, అనుద్ధతాః=గర్వింపనివారు, (భవంతి); పరోపకారిణాం= ఇతరులకు మేలుసేయువారికి, ఏషః=ఇది (నమ్రత్వము మున్నగునవి), స్వభావః ఏవ = సహజమే.

తా. వృక్షములు ఫలకాలమున నమ్రములయి (వంగి)యుండును. నూతనాంబువులుగల మేఘములు క్రిందుగనే వ్రేలాడుచుండును. సత్పురుషులు సంపదలు వచ్చినప్పుడు గర్వము వహింపరు. ఇది పరోపకారపరాయణుల స్వభావము.

తే. తరువు లతిరసఫలభారగురుతఁ గాంచు
నింగి వ్రేలుచు నమృత మొసంగు మేఘుఁ
డుద్ధతులు గారు బుధులు సమృద్ధిచేత
జగతి నుపకర్తలకు నిది సహజగుణము.

అవ.—దయావంతులకు ముఖ్యములగు నలంకారములఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. శ్రోత్రం శ్రుతేనైవ న కుణ్డలేన దానేన పాణిర్న తు కఙ్కణేన,
విభాతి కాయః కరుణాపరాణాం పరోపకారేణ న చన్దనేన. 62

వ్యా.—అథైషాం ముఖ్యమణ్డనసంపత్తిమాహ—శ్రోత్రమితి—కరుణాపరాణాం దయాళూనాం - పరోపకారిణామిత్యర్థః, శ్రోత్రం కర్ణః - ని. 'కర్ణశబ్దగ్రహౌ శ్రోత్రం' మిత్యమరః, శ్రుతేన ధర్మశాస్త్రశ్రవణేనైవ, విభాతి ప్రకాశతే, కుణ్డలేన సువర్ణమణిమయకర్ణభూషణేన, న తు విభాతి; పాణిర్హస్తః, దానేన సత్పాత్రత్యాగేన, విభాతి, కఙ్కణేన కనకవలయేన న తు విభాతి; కాయో దేహః, పరోపకారేణ పరేషాం హితాచరణేన విభాతి, కస్తూరీ ఘనసారవిమిశ్రితపటీరపఙ్కలేపేనతు న విభాతి; మహాత్మనాం శ్రవణాదికమేవ స్వాభావికమణ్డనం న త్వన్యత్, తస్య నశ్వరత్వాదితి భావః. వృత్తముపజాతిః.

టీ. కరుణాపరాణాం=దయాపరులకు, శ్రోత్రం=చెవి, శ్రుతేనఏవ=(శాస్త్రముల) వినికిచేతనే, విభాతి = ప్రకాశించును. కుండలేన = అంటుజోడుచే, న=కాదు; పాణిః= చేయి, దానేన = ఈవిచేత, విభాతి; కంకణేనతు = మురుగుచేత నన్ననో, న = కాదు;

Vedanta. Sangraham

కాయః = దేహము, పరఉపకారేణ = ఇతరులకు ఉపకారముచేత, విభాతి; చందనేన= గంధముచేత, న = కాదు.

తా. దయావంతులగు సత్పురుషుల చెవులకు శాస్త్రశ్రవణ మలంకారముగాని కుండలములు గావు. హస్తంబులకు అలంకారము సత్పాత్ర దానము గాని కంకణములు గావు. దేహమున కలంకారము పరోప కారము గాని చందనము పూసికొనుట గాదు.

తే. అమరుఁ జెవి శాస్త్రమునఁ గుండలమునఁ గాదు
వలయమున నొప్పు దీవిచే వెలయుఁ బాణి
యురుదయాఢ్యుల మేను పరోపకార
కలన రాణించు గందంబు వలనఁ గాదు.

అవ: సత్పురుషులు యాచింపఁబడకయే దానముచేయుదురు అనివిస్తరించి చెప్పుచున్నాఁడు:—

శ్లో. పద్మాకరం దినకరో వికచం కరోతి
చన్ద్రో వికాసయతి కైరవచక్రవాలమ్,
నాభ్యర్థితో జలధరోఽపి జలం దదాతి
సన్తః స్వయం పరహితే విహితాభియోగాః. 63

వ్యా.—యదుక్త 'మనర్థితా స్సత్పురుషా' ఇత్యాది తదేవ ప్రపఞ్చయతి—పద్మాకరమితి.—దినం దివసం కరోతీతి దినకరస్సూర్యః, *'కృఞో హేత్వి' త్యాదినాట ప్రత్యయః, అభ్యర్థితో న భవతీతి నాభ్యర్థితః - అయాచితస్సన్నిత్యర్థః. * న శబ్దస్య సుప్సుపేతి సమాసః, పద్మాకరం పద్మవనం, వికచం వికసితం, కరోతి-ని. 'ప్రఫుల్లోత్ఫుల్ల సంఫుల్ల వ్యాకోచ వికచ స్ఫుటాః - ఫుల్లశ్చైతే వికసిత' ఇత్యమరః, తథా చన్ద్రోఽపి, కైరవచక్రవాళం కుముదషణ్డం - ని. 'సతే కుముదకైరవ' ఇత్యమరః, వికాసయతి వ్యాకోచయతి, తథా జలధరో వారివాహోఽపి * పచాద్యచ్, నాభ్యర్థితస్సన్నేవ, జలం దదాతి ప్రవర్షతి, తథాహి, సన్తస్సత్పురుషాః, స్వయమయాచితా ఏవేత్యర్థః, పరేషాం, హితే హితాచరణే, విహితాభియోగాః కృతాభినివేశాః - న త్వవబోధితా ఇత్యర్థః; అతో యుక్తమేవం హితాచరణమేతేషామితి భావః.

సామాన్యేన విశేషసమర్థనరూపోఽర్థాన్తరన్యాసః - 'సామాన్యవిశేషకార్యకారణభావాభ్యాం సదృత్తప్రకృతకార్యసమర్థనమర్థాన్తరన్యాస' - ఇతి సర్వస్వ సూత్రమ్.

వసన్తతిలకావృత్తమ్.

టీ. దినకరః = సూర్యుఁడు, నఅభ్యర్థితః (ఏకపదము) అపి = అడుగఁబడనివాఁడయ్యును, పద్మాకరం = తామరకొలనును, వికచం = పూచినదానిఁగా, కరోతి = చేయుచున్నాఁడు; చంద్రః = చంద్రుఁడు, అనభ్యర్థితఃఅపి, కైరవచక్రవాళం = తెల్లగలువల గుంపును, వికాసయతి = వికసిల్లఁ జేయుచున్నాఁడు; జలధరః= మేఘుఁడు, అనభ్యర్థితః అపి, జలం = నీటిని, దదాతి = ఇచ్చుచున్నాఁడు; (అగును). సంతః = సత్పురుషులు స్వయం = తమంతటతామే, పరహితే=ఇతరుల మేలునందు, విహితాభియోగాః = చేయఁ (వహింపఁ) బడిన పూనికగలవారు.

తా. సూర్యుఁడు ప్రార్థింపఁబడకయే తామరకొలనిని వికసింపఁ జేయును. చంద్రుఁడు ప్రార్థింపఁబడకయే కలువల వికసింపఁజేయుచున్నాఁడు. మేఘుఁడు యాచింపఁబడకయే నీటిని ఇచ్చుచున్నాఁడు. సత్పురుషు లెప్పుడు పరులకు హితమొనర్చుటయందే ఇష్టపడువారు.

తే. ద్యుమణి పద్మాకరము వికాసముగఁ జేయుఁ
గుముదహర్షంబు గావించు నమృతసూతి
యర్థితుఁడు గాక జలమిచ్చు నంబుధరుఁడు
సజ్జనులు దారె పరహితాచరణమతులు.

అవ. ఉత్తమమధ్యమాధముల వర్తనములఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. ఏతే సత్పురుషాః పరార్థఘటకాస్స్వార్థాన్ పరిత్యజ్య యే
సామాన్యాస్తు పరార్థముద్యమభృతః స్వార్థావిరోధేన యే,
తేఽమీ మానుషరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నన్తి యే
యే తు ఘ్నన్తి నిరర్థకం పరహితం తే కే న జానీమహే. 64

వ్యా.—అథ వ్యాపారతారతమ్యేన పురుషాణాముత్తమాదిభేదమాహ—ఏత ఇతి.—యే పుమాంసః, స్వార్థాన్ స్వప్రయోజనాని - ని. 'అర్థోఽభిధేయ రైవస్తు ప్రయోజన నివృత్తిషు' ఇత్యభిధానాత్, పరిత్యజ్య త్యక్త్వా, పరార్థఘటకాః పరప్రయోజనసంఘటనశీలాః, ఏతే, సత్పురుషాః పురుషోత్తమాః, సత్త్వస్య తేష్వేవాభివ్యక్తత్వాదితి భావః, యే తు స్వార్థస్యావిరోధేనావైషమ్యేణ - స్వార్థనిర్వాహతత్పరత్వేనైవేత్యర్థః, పరార్థం పరప్రయోజననిర్వాహార్థమ్, ఉద్యమభృత ఉద్యోగభాజః, తే సామాన్యాస్సాధారణా-మధ్యమపురుషా ఇత్యర్థః, యే తు, స్వార్థాయ స్వార్థనిష్పత్త్యర్థం, పరహితం, నిఘ్నన్తి నాశయన్తి, తేఽమీ, మానుషరాక్షసాః మానుష

Vedanta Sangraham

శబ్దవాచ్యా రాక్షసాః - తథా క్రూరాచారతత్పరత్వాత్పురుషాధమా ఇత్యర్థః, యేతు నిరర్థకం నిష్ఫలం ప్రయోజననివృత్తిరాహిత్యేనాపీతి యావత్, పరహితం ఘ్నన్తి, తే పుమాంసః, కే వా కథంభూతా వా, న జానీమహే ఉక్తత్రివిధపురుషవిలక్షణత్వాత్తాన్ జ్ఞాతుం న శక్నుమ ఇత్యర్థః-అత ఏవ పరమనీచా ఇత్యర్థః; ఉక్తపక్షేషు యః శ్రేయాన్ తత్పక్షాశ్రయణం కర్తవ్యమాయుష్మతేతి భావః. శార్దూలవిక్రీడితమ్.

టీ. యే=ఎవరు, స్వార్థాన్=తమప్రయోజనములను, పరిత్యజ్య=వదలి, పరా... టకాః-పర=ఇతరులయొక్క, అర్థ=ప్రయోజనములను, ఘటకాః = కూర్చువారో, ఏతే= వీరు, సత్పురుషాః=ఉత్తమపురుషులు; యే = ఎవరు, స్వా... ధేన-స్వార్థ=తమప్రయోజనములకు, అవిరోధేన=భంగములేకుండ, పరార్థం=ఇతరులకొఱకు, ఉద్యమభృతః = పూనిక గలవారో, (తే) తు =(వారు) అన్ననో, సామాన్యాః = సాధారణులు (అనఁగాః మధ్యములు); యే=ఎవరు, స్వార్థాయ = తమప్రయోజనముకొఱకు, పరహితం = ఇతరుల మేలును, నిఘ్నంతి=పాడుచేయుదురో, తేఅమీ=ఆవీరు,మానుషరాక్షసాః=మనుష్యులగు రాక్షసులు; యేతు=ఎవరన్న, నిరర్థకం=నిష్ప్రయోజనముగా (తమకు లాభము ఏమియు లేకున్నను), పరహితం=ఇతరులమేలును, నిఘ్నంతి=చెఱుపుదురో, తే=వారు, కే= ఎవరో (ఎట్టివారో), న జానీమహే = గుర్తెఱుఁగము.

తా. తమకార్యముల విడిచి పరులకార్యములను చేయువారు సత్పురుషులు. తమకార్యములకు భంగములేకుండ పరులకార్యముల నొనర్చువారు మధ్యములు. తమకార్యము నిమిత్తమై పరులకార్యమును చెడఁగొట్టువారు మనుష్యులలో రాక్షసులు. తమకు నష్టము లేకపోయి నను పరులకు నష్టముచేయువారల కేపేరు పెట్టవచ్చునో నాకు తెలియుట లేదు.

మ. తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్
దమకార్యంబు ఘటించుచున్ బరహితార్థవ్యాపృతుల్ మధ్యముల్
దమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్ వృథాస్వార్థభం
గము గావించెడువార లెవ్వరొ యెఱుంగన్ శక్యమే యేరికిన్.

అవ. సన్మిత్రలక్షణమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. పాపా న్నివారయతి యోజయతే హితాయ
గుహ్యం నిగూహతి గుణాన్ ప్రకటీకరోతి,

Vedanta Sangraham

ఆపద్గతం చ న జహాతి దదాతి కాలే
సన్మిత్రలక్షణమిదం ప్రవదన్తి సన్తః. 65

వ్యా.—అథసన్మిత్రలక్షణమాహ—పాపాదితి.—పాపాత్పాపాచరణాన్నివారయతి నివర్తయతి - ధర్మోపదేశేన దుష్కర్మప్రవృత్తేః విరమయతీత్యర్థః, * 'జుగుప్సావిరామే' త్యాదినా పఞ్చమీ, హితాయ యోజయతే సత్కర్మాచరణాయ ప్రవర్తయత ఇత్యర్థః-యద్వాశ్రేయస్సంగ్రహార్థం ప్రోత్సాహయతీత్యర్థః, గుహ్యం గోప్యం, నిగూహత్యాచ్ఛాదయతి - న కుత్రాపి ప్రకటయతీత్యర్థః, గుణాన్ సౌశీల్యాదిసద్గుణాన్, ప్రకటీకరోతి ప్రఖ్యాపయతి-న తు నిగూహతీత్యర్థః, ఆపద్గత మతిసంకటస్థ, మపి, న జహాతి న త్యజతి-'తన్మిత్రమాపది సుఖే చ సమక్రియం య'దిత్యుక్తత్వాదితి భావః; కాలే వ్యసనాది సమయే, దదాతి వాఞ్ఛితం దిశతి, తదిదం పాపనివారణాదికం సర్వం, సన్తస్సత్పురుషాః, స్సన్మిత్రస్యాకైతవ సుహృదః, లక్షణంస్వరూపం, ప్రవదన్తి వసన్తతిలకావృత్తమ్.

టీ. (మంచిమిత్రుఁడు) పాపాత్ = పాపమునుండి, నివారయతి = తప్పించును; హితాయ=మేలుకై, యోజయతే=ప్రేరేపించును; గుహ్యం=రహస్యమును, నిగూహతి = కప్పివేయును; గుణాన్ = (సౌశీల్యాది) గుణములను, ప్రకటీకరోతి = వెల్లడించును; ఆపద్గతంఅపి=సంకటములో నున్నవానినైనను, న జహాతి=వదలఁడు; కాలే = (వ్యసనమున్నగునవి) గలిగిన సమయమందు, దదాతి = (కోరినదానిని) ఇచ్చును, ఇదం = దీనిని (పైనఁ జెప్పినదానిని), సన్తః = పెద్దలు, సన్మిత్రలక్షణం = మంచిస్నేహితుని స్వరూపమునుగా, ప్రవదంతి = చెప్పుదురు.

తా. చెడుపనుల వారించుట, మంచిపనులఁ జేయుటకుఁ బ్రోత్సాహించుట, రహస్యసంరక్షణము, సద్గుణములఁ బ్రకటించుట, ఆపత్కాలమున విడువకుండుట, కాలముల కావశ్యక మగుదానిని ఇచ్చుట, ఇవి సన్మిత్రున కుండవలసిన లక్షణములు.

తే. అఘమువలన మరల్చు హితార్థకలితుఁ
జేయు గోప్యంబు దాఁచుఁ బోషించు గుణము
విడువఁ డాపన్ను లేవడివేళ నిచ్చు
మిత్త్రుఁ డీలక్షణంబుల మెలఁగుచుండు.

Vedanta Sangraham

అవ. మంచిమిత్త్రులు పరస్పరము క్షీరనీర (పాలలో నీరుగలసిన) న్యాయమున నుందు రనుచున్నాఁడు:—

శ్లో. క్షీరేణాత్మగతోదకాయ హి గుణా దత్తాః పురా తేఽఖిలాః
క్షీరోత్తాపమవేక్ష్య తేన పయసా స్వాత్మా కృశానౌ హుతః,
గన్తుం పావకమున్మన స్తదభవద్దృష్ట్వా తు మిత్త్రాపదం
యుక్తం తేన జలేన శామ్యతి సతాం మైత్త్రీ పున స్త్వీదృశీ. 66

వ్యా.—పున స్తదేవ క్షీరనీరదృష్టాన్తేన వర్ణయతి—క్షీరేణేతి—క్షీరేణ కర్త్రా, ఆత్మానం-గతముపగతం ప్రాప్తం - యదుదకం జలం - తస్మై స్వాత్మమిశ్రిత జలాయేత్యర్థః, పురా పూర్వం, తే ప్రసిద్ధాః, అఖిలాస్సమస్తా, శ్చ, గుణా నిజమాధుర్యధావళ్యాది గుణా, దత్తా హి వితీర్ణాః ఖలు - స్వగుణప్రదానద్వారా మైత్త్రీసంపాదితేత్యర్థః, అతః క్షీరోత్తాపం-క్షీరస్య శ్రవణార్థ మగ్నౌ నిక్షిప్తస్య దుగ్ధస్య-ఉత్తాపం సంతాప, మవేక్ష్య, తేన క్షీరమిశ్రితేన, పయసా ఉదకేన - ని. 'పయః క్షీరం పయోఽమ్బు చే' త్యమరః, స్వాత్మా స్వశరీరం, కృశానౌ వహ్నౌ, హుతః మిత్త్రసంతాపాసహనాత్సంశోషిత ఇత్యర్థః, తత స్తత్ క్షీరం కర్తృ, మిత్త్రస్య జల, స్యాపదం సంశోషరూపాం విపత్తిం, దృష్ట్వా, పావకం వహ్నిం, గన్తు, మున్మనః ఉద్యుక్త, మభవత్ * 'ఉత్క ఉన్మనా' ఇతి నిపాతనా త్సాధుః - జలసంశోషణే క్షీరాణాం బహి ర్నిర్గమనసంభవాదితి భావః, తదనన్తరం తేన జలేన, యుక్తం మిశ్రితం సత్, శామ్యతి ప్రశాన్తం భవతి * 'శమా మష్టానా మి'తి దీర్ఘః, తథా హి, సతాం మైత్త్రీ సౌహార్దం - మైత్త్రీ వ్యాఖ్యాతా, ఈదృశీ పునః పరస్పరవ్యసనాసహనశీలా ఖలు, అత ఏతద్యుక్తమితి భావః.

అత్ర స్వభావసిద్ధస్య క్షీరనీరవ్యవహారస్య పరస్పరసంతాపదర్శనహేతుకత్వే నోత్ప్రేక్షణాత్క్రియానిమిత్తక్రియాస్వరూపోత్ప్రేక్షా, సా చోక్తార్థాన్తరన్యాస నిర్వ్యూఢే త్యనయో ర్విజాతీయసంకరః. వృత్తముక్తమ్.

టీ. క్షీరేణ=పాలచేత, ఆత్మ...కాయ-ఆత్మ=తమ్మును, గత = పొందిన, (అనఁగా: తమతోఁ గలసియున్న యనుట. తమతో మైత్రిచేసిన, అని వ్యంగ్యము.) ఉదకాయ = నీటికి, పురా = ముందు, తే = (ప్రసిద్ధములగు) ఆ, అఖిలాః = సమస్తములైన, గుణాః = (తమతీపు, తెలుపు మున్నగు) గుణములు, దత్తాః హి = ఈయఁబడినవిగదా! (అందువలన) క్షీరోత్తాపం-క్షీర = పాలయొక్క, ఉత్తాపం=కాఁగుటను, (కష్టమును అని వ్యంగ్యము.) అవేక్ష్య=చూచి, తేన=ఆ, పయసా=నీటిచేత, స్వాత్మా=తన స్వరూపము, కృశానౌ=అగ్ని

Vedanta.Sangraham

యందు, హుతః=వేల్వఁబడినది. (ఆవిరియయ్యె ననుట, మిత్రునికష్టమును జూచి సహింపక యగ్ని ప్రవేశము చేసెనని వ్యంగ్యము.) తత్ తు=ఆ పాలు సైతము, మిత్రఆపదం=మిత్రము (అగు నీటి)యొక్క (ఆవిరి యగుటయును) ఆపదను, దృష్ట్వా = చూచి, పావకం = అగ్నిని, గంతుం=పొందుటకు (అగ్నిలోఁ బడుటకనుట), ఉన్మనః=ఉద్యుక్తము, అభవత్ = అయ్యెను. తేన=ఆ, జలేన=నీటితో, యుక్తంసత్ =కూడినదై, శామ్యతి=చల్లారుచున్నది. (నీళ్లు చల్లినచో పొంగు తగ్గుననుట. దుఃఖముదీఱి ఆత్మహత్యాప్రయత్నమును మానుకొనె నని వ్యంగ్యము.) సతాం=మంచివారియొక్క, మైత్రీ=స్నేహము, ఈదృశీపునః=ఇటువంటిది సుమా!

తా. పాలు తనయందు గలసినజలంబునకు తనగుణంబులన్నియు నిచ్చెను. తన కిట్టిసాయ మొనర్చినక్షీరమునకు గలుగుతపనమును గాంచి జలము అగ్నియందుఁ బడెను. తనకు మిత్రమగుజల మగ్నియందుఁ బడుటను చూచి క్షీరము తానుగూడ అగ్నియందుఁ బడఁబోఁగా దానితో మరల జలము కలియుటచేత శాంతిల్లుచున్నది. సజ్జనసహావాసము ఇంతయే అని యర్థము.

చ. క్షీరము మున్ను నీటి కొసఁగెఁ గె స్వగుణంబులు దన్నుఁ జేరుటం
క్షీరము దప్త మౌట గని । చిచ్చుఁటికెఁ వెతచే జలంబు దు
ర్వారసుహృద్విపత్తిఁ గని । వహ్నిఁ జొరం జనె దుగ్ధ మంతలో
నీరముఁగూడి శాంతమగు । నిల్చు మహాత్ముల మైత్రి యీగతిన్.

అవ. సత్పురుషు లెంతెంతవారికో యాశ్రయములుగా నుందు రని సత్పురుషుల మాహాత్మ్యమును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. ఇతః స్వపితి కేశవః కులమితస్తదీయద్విషా
మితశ్చ శరణార్థినాం శిఖరిణాం గణాః శేరతే,
ఇతోఽపి బడబానలః సహ సమస్తసంవర్తకై
రహో వితతమూర్జితం భరసహం చ సిన్ధోర్వపుః. 67

వ్యా.—అథైతన్మాహాత్మ్యమాహ—ఇత ఇతి—ఇతోఽస్మిన్ప్రదేశే, కేశవో విష్ణుః కుక్షిస్థాఖిలభువన ఇతి భావః, స్వపితి యోగానుసంధానేన నిద్రాతి * 'రుదాదిభ్య స్సార్వధాతుక' ఇతీడాగమః, ఇతోఽస్మిన్ప్రదేశే, తస్య కేశవస్య ఇమే తదీయాః * త్యదాదివృద్ధాచ్ఛః - యే ద్విషో హిరణ్యాక్ష రావణాదయ స్తేషాం, కులం సమూహః

స్త్విష్ఠతీతి శేషః, ఇతస్తతోఽన్యస్మిన్ ప్రదేశేఽపి, శరణార్థినో రక్షణాభిలాషిణః - ని. 'శరణం గృహరక్షిత్రో' రిత్యభిధానాత్, తేషాం శిఖరిణాం మైనాకాదిపర్వతానాం గణాశ్చ, శేరతే స్వపన్తి * 'శీఙో రుడ్' ఇతి రుడాగమః, ఇతస్తస్మాదప్యన్యస్మిన్ ప్రదేశే సమస్తా యే సంవర్తకాః ప్రళయకాలప్రవర్షి మేఘవిశేషాః - అత ఏవ పుష్కలావర్తక సంజ్ఞయా చ వ్యవహ్రియన్తే - తైస్సహ, బడబానలోఽపి వసతి- తస్మాత్, సిన్ధోస్సముద్రస్య, వపుశ్శరీరం, వితతం కేశవాధారత్వేన విస్తృతం, ఊర్జితం బడబానలాశ్రయత్వేఽప్యతివర్ధిష్ణు, భరసహం పర్వతభరణేన భారోద్వహనక్షమం చ అహో అప్రమేయానుభావత్వేనాత్యన్తాశ్చర్యమిత్యర్థః.

అత్ర లక్షయోజనపరిచ్ఛిన్నస్య సముద్రస్యాపరిచ్ఛిన్న కేశవాద్యాధారత్వకథనాదధికప్రభేదోఽలంకారః - 'ఆధారాధేయయోరానురూప్యాభావోఽధికే మత' ఇతి లక్షణాత్. పృథ్వీవృత్తమ్.

టీ. కేశవః=విష్ణువు, ఇతః = ఇచ్చట (ఒకచోట), స్వపితి=నిద్రించుచున్నాఁడు; ఇతః = ఇచ్చట (మఱియొకచోట), తదీయద్విషాం-తదీయ = తత్సంబంధులగు (విష్ణువు యొక్క), ద్విషాం=శత్రువులయొక్క, కులం=సమూహము, (ఉన్నది.) ఇతశ్చ=ఇచ్చటను (మఱియొకచోట), శరణార్థినాం = రక్షకునిఁ గోరిన, శిఖరిణాం = పర్వతములయొక్క, గణాః=సమూహములు, శేరతే = పరుండి యున్నవి. ఇతః అపి = ఇచ్చటను (మఱియొక చోటను). సమస్తసంవర్తకైః సహ - సమస్తమైన ప్రళయకాలమేఘములతోఁగూడ, బడబానలః-అపి=బడబాగ్నియు, (ఉన్నది.) సిన్ధోః = సముద్రముయొక్క, వపుః=శరీరము, వితతం=విశాలమైనదియు, ఊర్జితం = వృద్ధిఁబొందునదియు, భరసహంచ=బరువును ఓర్చునదియు, (అయియున్నది). అహో = ఔరా !

తా. సముద్రము, తనయందొకచోట వెన్నుని, ఒకచోట రక్కసులను, ఒకచోటఁ బర్వతసమూహమును, ఒకచోట బడబానలంబును వహించియున్నది. దీనిమహాత్వ మెంతగొప్పదైనది!

చ. ఒకయెడఁ బవ్వళించు హరి ; యొక్కయెడన్ వసియించు రాక్షస
ప్రకరము లొక్కచో నడఁగుఁ ; బర్వతసంఘము లొక్కెడన్ బలా
హకములతోడ నుండు బడబాగ్నియు ; విస్తృత మూర్జితంబునుం
బ్రకటభరక్షమం బగుచు ; భాసిలు నౌర సముద్ర మెంతయున్.

శ్లో. జాతః కూర్మః స ఏకః పృథుభువనభరాయార్పితం యేన పృష్ఠం
శ్లాఘ్యం జన్మ ధ్రువస్య భ్రమతి నియమితం యత్ర తేజస్విచక్రమ్,

Vedanta.Sangraham

సంజాతవ్యర్థపక్షాః పరహితకరణే నోపరిష్టాన్న చాధో
బ్రహ్మాణ్డోదుమ్బరాన్తర్మశకవదపరే జన్తవో జాతనష్టాః. 68

వ్యా.—అథ పరహితాచరణపరాకాష్ఠయా ద్వయోరేవ జన్మ సఫలం నత్వన్యేషామిత్యాహ—జాతఇతి.—కిం బహునా, అవతారేష్వపీత్యర్థ్యాహార్యమ్.—ఏకః కేవల, స్వకూర్మః ఆదికూర్మావతారఏవ, జాతః జన్మలాభవానిత్యర్థః, కుతః? యేన కూర్మేణ,పృథు ర్వ్యాయ - యో భువనభరశ్చతుర్దశవిష్టపభార - స్తస్మై తద్వహనార్థమిత్యర్థః - పృథు విపులమితి పృషకప్పదం వా, పృష్ఠం నిజకర్పరతల, మర్పితం దత్తం - నిరన్తరమధః ప్రదేశే స్థిత్వా దుర్భరభువనభారేణ జనితః క్లేశస్సోఢ ఇత్యర్థః, తథా, ధ్రువస్యోత్తానపాదే, ర్జన్మ శ్లాఘ్యం సకలలోకప్రశస్తం, కుతః? యత్ర యస్మిన్ ధ్రువే; తేజస్వినామ్ గ్రహనక్షత్రాదీనాం - చక్రం శింశుమారాఖ్యం గ్రహనక్షత్రమణ్డలం వా, నియమితం నియుక్తం స, న్ధ్రువమితి పర్యావర్తతే - తత్రభవా న్భగవదనుగ్రహవశాత్సకలలోకోన్నతమేరుశిఖర శిఖామణీ ర్ధ్రువః స్వాయత్తత్వేన తేజస్విచక్రం ప్రవర్తయతీతి శ్రీవిష్ణుపురాణ భాగవతాది కథాఽనుసంధేయా; తతః కిమత ఆహ—పరహితకరణే పరోపకారాచరణవిషయే, వ్యర్థో నిరర్థః అప్రయోజక ఇతి యావత్ - యః పక్షః-సంజాతో యేషాం తే సంజాత వ్యర్థపక్షాః-న తు సంజాతపరహితకరణసమర్థపక్షా ఇత్యర్థః, *సాపేక్షత్వేఽపి గమకత్వాత్సమాసః, అపరే ఉక్తాభ్యామన్యే, జన్తవః ప్రాణినః - నైచ్యోద్భావనార్థకోఽయం జన్తుశబ్దప్రయోగః, ఉపరిష్టా న్న ధ్రువవ దుపరిభాగే వర్తమానా న భవన్తీత్యర్థః, అధశ్చ న కూర్మవ దధస్తాద్వా వర్తమానా న భవన్తీత్యర్థః, కిం తు ఉదుమ్బరః జన్తుఫలాఖ్య వృక్షవిశేషః - తస్య ఫలముదుమ్బరం - ని. 'ఉదుమ్బరో జన్తుఫలో యజ్ఞాఙ్గో హేమదుగ్ధక' ఇత్యమరః * 'ఫలే లుగి' తి లుక్-బ్రహ్మాణ్డ ముదుమ్బరం తస్యాన్తః అన్త రాళే - అవ్యయ మేతత్, యే మశకా స్తైస్తుల్యం తద్వత్ * 'తేన తుల్యం క్రియా చే ద్వతి రి' తి వతి ప్రత్యయః, జాతా ఉత్పన్నాశ్చ తే నష్టాశ్చ జాతనష్టా భవన్తీతి శేషః * స్నాతానులిప్తవత్పూర్వకాలసమాసః; యతో న తైః కిమపి సాధిత మతో మశకవ న్నిష్ఫలజన్మభిః కిమస్యైరితి భావః.

రూపకోపమయో స్సంకరః స్రగ్ధరావృత్తమ్.

టీ. యేన = ఎవనిచేత, పృథు...రాయ-పృథు = పెద్దదియగు, భువన=లోకముల యొక్క, భరాయ = బరువుకొఱకు, పృష్ఠం = వీఁపు, అర్పితం = సమర్పింపఁబడినదో, సః = ఆ, కూర్మః = కూర్మరాజు, ఏకః = ఒక్కటియే, జాతః = పుట్టినది. (అనఁగా:

ఎల్లపుడు క్రిందనుండి లోకముల మోయుటవలన కలిగిన కష్టమును సహించినందున నితనిజన్మము సార్థక మనుట. యత్ర = ఎవనిచుట్టు, తేజస్విచక్రం-తేజస్వి = తేజముగల వానియొక్క (నక్షత్రతారాగ్రహములయొక్క), చక్రం = మండలము, నియమితం సత్=ఏర్పఱుపఁబడినదై, భ్రమతి=సుడియుచున్నదో, అ, ధ్రువస్య = ధ్రువునియొక్క, జన్మ=బ్రదుకు, శ్లాఘ్యం=కొనియాడఁదగినది. అపరే = ఇతరములగు, జన్తవః = ప్రాణులు. పరహితకరణే = ఇతరులకు మేలుసేయుటయందు. సం...పక్షాః - సంజాత = పుట్టినవారై, వ్యర్థ = నిష్ప్రయోజనమగు, పక్షాః=పక్షముగలవారు, (పుట్టి నిష్ప్రయోజకులలో చేరిన వారు) ఉపరిష్టాత్ న = (ధ్రువునకు) పైనను లేరు. అధశ్చ న = క్రిందను లేరు. (మఱి) ఉదుంబర=అత్తిపండువంటి, బ్రహ్మా...న్తః-బ్రహ్మాండ = బ్రహ్మాండముయొక్క, అంతః = లోపల, మశకవత్ = దోమలవలె, జాతనష్టాః = పుట్టి చచ్చినవారు.

తా. విస్తార మగు భూభారమును భరించిన ఆదికూర్మముయొక్క జన్మము, జ్యోతిశ్చక్రమును భ్రమింపఁజేయుటకు ప్రధానుఁడగు ధ్రువుని యొక్క జన్మము, ఈ రెండే లెక్కింపఁ దగినవి? తక్కిన వారందఱు పరోప కారము చేయఁజాలనివా రగుటచేత ఆదికూర్మమువలెఁ గ్రిందను ధ్రువునివలె ఊర్ధ్వభాగముననుఁ లేక బ్రహ్మాండ మను అత్తిపండులోని పురుగులవలెఁ బుట్టి నశించుచున్నారు.

చ. వితతజగద్భరంబు దన వీఁపునఁ దాల్చినకూర్మనాథుఁడున్
సతతము చంద్రభాస్కరుల చక్రముఁ ద్రిప్పుధ్రువుండు సజ్జనుల్
ప్రతిభ నజాండజంతుఫల రంధ్రవసన్మశకంబులట్లు నిం
దితవిఫలార్థసంగతి జనించి నశించుఁ దదన్యజంతువుల్.

అవ. సత్పురుషుల నడవడినిఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. తృష్ణాం ఛిన్ధి భజ క్షమాం జహి మదం పాపే రతిం మా కృథాః
సత్యం బ్రూహ్యనుయాహి సాధుపదవీం సేవస్వ విద్వజ్జనమ్,
మాన్యాన్మానయ విద్విషోఽప్యనునయ ప్రఖ్యాపయ ప్రశ్రయం
కీర్తిం పాలయ దుఃఖితే కురు దయామేతత్సతాం చేష్టితమ్. 69

వ్యా.—అథ విధేయలోకం సంబోధయం త్సదాచారం శిక్షయతి - తృష్ణా మితి.—హే జనేత్యధ్యాహార్యం సర్వత్రాపి - మధ్యమపురుష ప్రయోగ సంభవాత్, అలభ్యేషు పరధనేషు లాభాభిలాష స్తృష్ణా-తాం ఛిన్ది వైరాగ్యశస్త్రేణ విదారయ— అన్యథా అనేకాశాపాశనిబద్ధత్వేన క్లేశభాగిత్వం స్యాదితి భావః, పరిభవాదిషూత్పద్య

Vedanta Sangraham

మానేషు క్రోధప్రతిబన్ధః క్షమా - తాం - భజ సేవస్వ - అన్యథా ఉగ్రభావేన కార్యహానిస్స్యాదితి భావః, మదం విద్యాజనితదర్పం, జహి విజ్ఞానేన వినాశయ-అన్యథా వివేకశూన్యతయా అకార్యకరణప్రవృత్తౌ అనర్థప్రాప్తిస్స్యాదితి భావః, పాపే పాపకర్మాచరణే, రతిం ప్రీతిం, మా కృథాః అజ్ఞానేన మాకార్షీః-కిం తు 'ధర్మం చరే'త్యాద్యుపదేశవచనేన సత్కర్మాచరణ ఏవ రతిం కుర్విత్యర్థః - అన్యథా నిరయపాతస్స్యాదితి భావః. * కరోతేర్లుఙి థాసి 'న మాఙ్యోగ' ఇత్యట్ ప్రతిషేధః, సత్యం సూనృతం, బ్రూహి 'సత్యం వదే'తి వచనేన యథార్థమేవ వచనం వదేత్యర్థః-అన్యథా 'నానృతాత్పాతకం పర' మితి న్యాయా దవివేకిత్వప్రసక్తిస్స్యాదితి భావః, సాధుపదవీం సన్మార్గం, అనుయాహి ధర్మశాస్త్రానురోధేనానుసర - అన్యథోత్పథప్రతిపన్నత్వే వచనీయతాది దోషాపత్తిస్స్యాదితి భావః, విద్వజ్జనాన్ ఉపదేశేన కృతార్థీకరణశీలం పణ్డితమణ్డలం, సేవస్వ

'యస్తు పర్యటతే దేశాన్ యస్తు సేవేత పణ్డితాన్,
తస్య విస్తారితా బుద్ధిస్తైలబిన్దురివామ్భసి.'

ఇతి వచనాద్బుద్ధివైశద్యార్థం శుశ్రూషస్వ - అన్యథా బుద్ధ్యవైశద్యాశిక్షితత్వాద్యభియోగస్స్యాదితి భావః, మాన్యాన్ పూజ్యాన్మానయ యథార్హం పూజయ - అన్యథా

'సమాసమాభ్యాం విషమసమే పూజ్యే' ఇతి గౌతమసూత్రాత్,
'అపూజ్యా యత్ర పూజ్యన్తే పూజ్యాశ్చైవావమానితాః,
అయశో మహదాప్నోతి ధనాద్ధర్మాచ్చ హీయతే.'

ఇత్యాది స్మరణాచ్చ కీర్తి సుకృత ధన హీయమానత్వ రూపాశ్రేయఃప్రాప్తిస్స్యాదితి భావః, కిం బహునా, విద్విష శ్శత్రూనపి కిముతాన్యాన్, అనునయ - 'సమశ్శత్రౌ చ మిత్రే చే'తి భగవద్వచనాత్ప్రసాదయ - అన్యథా రన్ధ్రేషు పాతయిష్యన్తీతి భావః, ప్రశ్రయం గుర్వాచార్యాదిషు నమ్రత్వం వినయమితి యావత్, ప్రఖ్యాపయ 'గురౌ నమ్రతే'త్యుక్తత్వాత్ప్రకటయ - అన్యథా దుర్వినీతత్వాపవాదప్రసఙ్గస్స్యాదితి భావః; కీర్తిం పాలయ జన్మసాఫల్యార్థం కీర్తినిర్వహణే ప్రయత్నం కుర్విత్యర్థః - అన్యథా 'క్షితితలే కిం జన్మ కీర్తిం వినే'తి వచనాజ్జీవన్మృతత్వాపత్తిస్స్యాదితి భావః, దుఃఖితే సంజాతదుఃఖేషు భూతేష్విత్యర్థః* తారకాదిత్వా దితచ్-జాతావేకవచనం, దయాం దుఃఖప్రహాణేచ్ఛాలక్షణాం, కురు 'దుఃఖిషు కరుణే'తి శాస్త్రానురోధాద్విధేహి - అన్యథా చిత్తశుద్ధ్యసంభవాదితి భావః, కుతః? ఏతత్సర్వం తృష్ణాచ్ఛేదాదికం, సతాం సజ్జనానాం చేష్టితం వ్యాపారః, యది సౌజన్య యశఃకామీ తర్హ్యైవం ప్రవర్తస్వ - అన్యథా పురుషార్థలాభాసంభవాదితి భావః.

vedanta. Sangraham

టీ. తృష్ణాం = ఆశను, ఛిన్ధి = కోయుము; క్షమాం = ఓర్పును, భజ=పొందుము; మదం=గర్వమును, జహి=వదలుము; పాపే=దుష్టునియందు, రతిం=ప్రేమను, మాకృథాః= చేయకుము; సత్యం = నిజమును, బ్రూహి = పలుకుము; సాధుపదవీం = పెద్దలమార్గమును, అనుయాహి = అనుసరింపుము, విద్వత్ జనం = పండితలోకమును, సేవస్వ=సేవింపుము. మాన్యాన్ = పూజ్యులను, మానయ = పూజింపుము. విద్విషః అపి = శత్రువులనైనను, అనునయ = ఆదరింపుము; ప్రశ్రయం = అడఁకువను, ప్రఖ్యాపయ = వెల్లడింపుము (చూపుము); కీర్తిం = యశస్సును, పాలయ = కాపాడుకొనుము; దుఃఖితే = దుఃఖముగలవారియందు (జాత్యేకవచనము), దయాం = కనికరమును, కురు = చేయుము (వహింపు మనుట), ఏతత్ = ఇది, సతాం = సత్పురుషులయొక్క, చేష్టితం = నడవడి.

తా. అత్యాశను త్యజించి ఓర్పు కలిగి మదమును విడిచి దుష్కార్యములందు మనసును పోనీయక సత్యమునే పలుకుచు పెద్దలు పోయిన మార్గమున నడచుచు విద్వాంసుల సేవించుటయు, పూజ్యుల మన్నించుచు శత్రువునైనను చక్కఁగఁ జూచుచు పెద్దలయందు అడఁకువ కలిగి కీర్తికి భంగము రానివిధంబుగ చరించుచు దుఃఖితులయందు దయను గనంబఱచుచుండుము. ఇవి సత్పురుషుల లక్షణములు.

శా. ఆశాసంహరణంబు నోర్మియు మదత్యాగంబు దుర్దోషవాం
ఛాశూన్యత్వము సత్యముక్ బుధమతాచారంబు సత్సేవయుక్
వైశద్యంబును శత్రులాలనము మాన్యప్రీతియుం బ్రశ్రయ
శ్రీశాలిత్వము దీనులందుఁ గృపయుక్ శిష్టాలికిక్ ధర్మముల్.

అవ. సత్పురుషులు అరుదుగా నుందు రనుచున్నాఁడు:—

శ్లో. మనసి వచసి కాయే పుణ్యపీయూషపూర్ణా
స్త్రిభువన ముపకారశ్రేణిభిః ప్రీణయన్తః,
పరగుణపరమాణూన్ పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికసన్తః సన్తి సన్తః కియన్తః. 70

వ్యా.—ఈదృశా విరళా ఏవేతి నిగమయతి—మనసీతి.—మనసి వచసి కాయే మనోవాక్కాయేషు, పుణ్యమేవ-పీయూషమమృతం - తేన పూర్ణాః - కరణత్రితయే నాపి సత్కర్మాచరణతత్పరా ఇత్యర్థః * ని. 'పీయూషమమృతం సుధే' త్యమరః, త్రయాణాం భువనానాం సమాహారస్త్రిభువనం - లక్షణయా త్రిభువనస్థజనానిత్యర్థః*

vedanta.sangraham

'తద్ధితార్థే' త్యాదినా సమాసః * పాత్రాదిత్వాన్న స్త్రీత్వమ్, ఉపకారశ్రేణిభిస్త్రిభువనముపకుర్వన్తః? —

'తద్ధితార్థే' త్యాదినా సమాసః * పాత్రాదిత్వాన్న స్త్రీత్వమ్, ఉపకారశ్రేణిభిర్హితాచరణపరమ్పరాభిః, ప్రీణయన్తస్సన్తోషయన్తః. * 'ప్రీఞ్ ప్రీణన' ఇతిధాతోశ్ర్యాగాదికాణ్ణిచి శతృప్రత్యయః. * 'ధూఞ్ ప్రీఞోర్నుగ్వక్తవ్య' ఇతి నుగాగమః, పరేషాం గుణపరమాణూన్ అత్యల్పగుణానపీత్యర్థః. యతోఽణుర్నాస్తి స పరమాణురిత్యాహుః, పర్వతీకృత్య మహత్తరాన్ కృత్వా * అభూతతద్భావే చ్విః * 'ఊర్యాది చ్విడాచశ్చే'తి గతిసంజ్ఞాయాం *'కుగతిప్రాదయ' ఇతి సమాసః, నిత్యం ఖ్యాపయన్తః నిరన్తరం ప్రశంసన్తః తథా నిజహృది స్వాన్తఃకరణ ఏవ, వికసన్తః సంతుష్యన్త, స్సన్తః సత్పురుషాః, కియన్తః కతిపయే విరళా ఏవేత్యర్థః, సన్తి-నతు సాన్ద్రాః ఏతాదృశగుణసంపత్తే రసాధారణ్యాదితి భావః, నిజహృది వికసన్తస్సన్తి సన్తః కియన్తః ఇత్యేవపాఠః-తథాచోక్తం-సౌజన్యామృతసిన్ధవ ఇత్యాది. మాలినీవృత్తమ్.

టీ. మనసి = తలంపులోను, వచసి = మాటలోను, కాయే=చేష్టలోను, పుణ్య... పూర్ణాః - పుణ్య = పుణ్యమనెడి, పీయూషం = అమృతముతో, పూర్ణాః=నిండినవారు, త్రిభువనం = ముల్లోకములను, ఉపకారశ్రేణిభిః = ఉపకారములవరుసలచే, ప్రీణయంతః = సంతోషపెట్టువారును, పర...అణూన్-పర = ఇతరులయొక్క, గుణపరమాణూన్ = మిక్కిలి అల్పములగు గుణములను, పర్వతీకృత్య = కొండలుగాచేసి, నిత్యం= ఎల్లప్పుడును, నిజహృది = తమహృదయమునందు, వికసన్తః = ఆనందించువారును (అగు) సన్తః = పెద్దలు, కియన్తః = కొంతమంది, సన్తి = కలరు.

తా. మనోవాక్కాయములయందును సత్కర్మల నొనర్చుటయను అమృతముచేత పూర్ణులయి ముల్లోకములందున్నవారికి ఉపకారమొనర్చుచున్నవారలయి పరులయందుండిన అణువులవంటి సద్గుణములనైనను కొండంతగా భావించి వికసించుచున్నహృదయములు గలసజ్జనులు కొందఱుమాత్రమే యుందురు.

చ. హృదయవచశ్శరీరములలో నెంతయుఁ బుణ్యసుధాప్రపూర్ణులై
ముదము బహూపకారములలో మూఁడుజగంబులకున్ ఘటించుచున్
వదలక సాధుసద్గుణలవంబులు గొండలు సేసి మెచ్చుచున్
మదిని వికాసయుక్తు లగుమాన్యులు గొందఱు వొల్తు రిద్ధరన్.

ఇది నీతిశతకమునందు పరోపకారపద్ధతివర్ణన మను

ఏడవదశకము.

Vedanta.Sangraham

ధై ర్య ప ద్ధ తి

శ్లో. రత్నైర్మహార్హైస్తుతుషుర్న దేవా న భేజిరే భీమవిషేణ భీతిమ్,
సుధాం వినా న ప్రయయుర్విరామం న నిశ్చితార్థాద్విరమన్తి ధీరాః.

వ్యా.—రత్నైరితి—దేవా అమరాః, మహాబ్ధేః క్షీరార్ణవస్య సంబన్ధిభిః రత్నైః కౌస్తుభాదిమణిభిః-ని. 'రత్నం శ్రేష్ఠే మణావపీ'తి విశ్వః యద్వా - రత్నైః-ని. 'జాతౌ జాతౌ చ యచ్ఛ్రేష్ఠం తద్రత్నమభిధీయత' ఇతి వచనాత్ - ఐరావతోచ్చైశ్శ్రవః కల్ప వృక్షాదిశ్రేష్ఠజాతీయవస్తుభిః హేతుభిః, న తుతుషుస్తుష్టిం న ప్రాపుః - మథనసమయ ఇతి శేషః, తథా, బిభ్యత్యస్మాదితి భీమం * 'భీమాదయోఽపాదానే' ఇత్యపాదానార్థే భియః మక్ప్రత్యయ ఔణాదికః-తథాభూతం యద్విషం కాలకూటాఖ్యం-తేన హేతునా తస్మా దిత్యర్థః, భీతిం, న భేజిరే న ప్రాపురితి ధైర్యాతిశయోక్తిః.*విషేణేత్యత్ర 'భీత్రార్థానాం భయహేతు రి'త్యపాదానే పఞ్చమ్యా భావ్యం - తథాఽపి హేతుత్వమాత్రవివక్షయా ఽయం నిర్దేశఇతి మన్తవ్యం, కిం తు, సుధా మమృతం-వినా * 'పృథగ్వినే' త్యాదినా ద్వితీయా, విరామ మవసానం, న ప్రయయుః మథనాదితి శేషః-సుధోత్పత్తిం వినా న విరతా ఇత్యర్థః-అనేన శీలసంపత్తిరుక్తా, తథాహి-ధీరా మనస్వినః, నిశ్చితార్థా, న్న విర మన్తి విరామం న ప్రాప్నువన్తి-కిం త్వాఫలోదయం ప్రయతన్త ఏవేత్యర్థః. అతో ధైర్య శీల సంపన్నానాం దేవానామపీదం యుక్త మేవేతి భావః. *'జుగుప్సా విరామే' త్యా దినా పఞ్చమీ. * 'వ్యాఙ్పరిభ్యో రమ' ఇతి పరస్మైపదమ్.

అర్థాన్తరన్యాసోఽలంకారః. వృత్తముపజాతిః.

టీ. దేవాః=దేవతలు, మహాబ్ధేః=గొప్పసముద్రముయొక్క, రత్నైః =(కౌస్తుభము మొదలగు) మణులచేత (లేక, 'రత్న' శబ్దము శ్రేష్ఠవాచకమయినందున ఐరావతము, ఉచ్చైశ్శ్రవము, కల్పవృక్షము మున్నగుశ్రేష్ఠవస్తువులచేత), న తుతుషుః=సంతోషింపరైరి; భీమవిషేణ = భయంకరమగు (కాలకూట) విషముచేత, భీతిం=భయమును, న భేజిరే = పొందరైరి; సుధాం వినా=అమృతములేక (అమృతము లభింపక), విరామం=మానుటను, న ప్రయయుః=పొందకపోయిరి. (అమృతము పుట్టువఱకును చిలుకుచునేయుండిరి అనుట.) ధీరాః=పూనికగలవారు, నిశ్చితఅర్థాత్ = పూనుకొనినప్రయోజనమునుండి, న విరమంతి= విరమింపరు.

తా. అమృతమునకై పాలసంద్రమును మథింపుచున్న దేవతలు అందలి రత్నలాభమునకు సంతోషింపక అందు పుట్టిన కాలకూటవిషంబు

Vedanta Sangraham

నకు భయపడక యమృతము కలుగునంతదనుక తమపట్టు వదలరైరి. ధీరు లెప్పుడు తాము దలంచిన కార్య మగునంతవఱకు ప్రయత్నమును వదలరు.

తే. తనిసిరే వేల్పు లుదధిరత్నములచేత
వెఱచిరే ఘోరకాకోలవిషముచేత
విడిచిరే యత్న మమృతంబు వొడముదనుక
నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు.

అవ. ఉత్తమాదుల స్థైర్యతారతమ్యమును జెప్పుచున్నాడు:—

శ్లో. ప్రారభ్యతే న ఖలు విఘ్నభయేన నీచైః
ప్రారభ్య విఘ్ననిహతా విరమన్తి మధ్యాః,
విఘ్నైర్ముహుర్ముహురపి ప్రతిహన్యమానాః
ప్రారబ్ధముత్తమగుణా న పరిత్యజన్తి. 72

వ్యా.—ఉక్తమేవార్థంనీచాదివృత్తికథనద్వారా ద్రఢయతి—ప్రారభ్యతఇతి— నీచైరధమైః, విఘ్నభ్యోఽన్తరాయేభ్యో - యద్భయం తేన హేతునా, న ప్రారభ్యతే ఖలు-నోపక్రమ్యతే కార్యమితి శేషః-ని. 'విఘ్నోఽన్తరాయః ప్రత్యూహః' ఇత్యమరః, మధ్యాః మధ్యమాస్తు, కార్యం ప్రారభ్యోపక్రమ్య, విఘ్నై - ర్నిహతా విహ్వలీకృతా, స్సన్తో, విరమన్తి, విరతా భవన్తీత్యర్థః, ఉత్తమాః ఉత్కృష్టాః - గుణా స్థైర్యశీలాదయో- యేషాం తే తథోక్తాః పురుషశ్రేష్ఠాస్తు విఘ్నై, ర్ముహుర్ముహుః, పౌనఃపున్యేన, ప్రతిహన్యమానాః బమ్భజ్యమానా, అపి, ప్రారబ్ధముపక్రాన్తం కర్మ, న పరిత్యజన్తి; అతః కాలకూటబడబానలాదివిఘ్నాద్యుపహతత్వేఽపి ఉక్తగుణసంపన్నతయా దేవానాం సుధోత్పత్తిపర్యన్తం మథనం యుక్తమితి శ్లోకద్వయస్యాపి తాత్పర్యమ్. అత్ర ప్రకరణే కుత్రచిద్ స్థైర్యస్య కుత్రచిచ్ఛీలస్య కుత్రచి దుభయస్యాపి ప్రాధాన్యనిర్దేశ ఇతి ద్రష్టవ్యమ్- 'మనసో నిర్వికారత్వం స్థైర్యం సత్స్వపి హేతుష్వి' త్యుక్తలక్షణం స్థైర్యం - శీలం తు నియతకులోచితస్స్వభావ ఇతి వివేకః. 'శీలం స్వభావే సద్వృత్తా' విత్యభిధానాత్.

వసన్తతిలకావృత్తమ్.

టీ. నీచైః = అధములచేత, విఘ్నభయేన = విఘ్నములవలని భయముచే (విఘ్నములు గలుగు ననుభయముచే), న ప్రారభ్యతే = (పని) ఆరంభింపఁబడదు; మధ్యాః = మధ్యములు, ప్రారభ్య = ఆరంభించి, విఘ్ననిహతాస్సన్తః = విఘ్నముచేఁ జెఱుపఁబడిన

vedanta sangraham

వారై, విరమన్తి=(పనిని) మానుదురు. ఉత్తమగుణాః=మంచిగుణములుగలవారు, విఘ్నైః=ఆటంకములచే, ముహుర్ముహుః=మాటిమాటికి, ప్రతిహన్యమానాః అపి=మిక్కిలికొట్టఁబడుచున్నవారైనను, ప్రారబ్ధం = ఆరంభింపఁబడినదానిని, న పరిత్యజంతి = వదలరు.

తా. అధములు విఘ్నములు సంభవించు నని కార్యము నారంభింప వెఱతురు. మధ్యములు ఆరంభించి విఘ్నములు వచ్చినప్పుడు వదలెదరు. ధీరు లెన్నిపర్యాయము లెట్టివిఘ్నములు వచ్చినను తాము పట్టినకార్యమును విడువరు.

శా. ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాసంత్రస్తులై
యారంభించి పరిత్యజింతు రురువిఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్యమాను లగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్.

అవ. కార్యార్థి సుఖదుఃఖములను బరిగణింపక పని చేయు ననుచున్నాఁడు:—

శ్లో. క్వచిత్పృథ్వీశయ్యః క్వచిదపి చ పర్యఙ్కశయనః
క్వచిచ్ఛాకాహారః క్వచిదపి చ శాల్యోదనరుచిః,
క్వచిత్కన్థాధారీ క్వచిదపి చ దివ్యామ్బరధరో
మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం న చ సుఖమ్. 73

వ్యా.—అథోక్తగుణసంపన్నస్య కృచ్ఛ్రాకృచ్ఛ్రయోర్దుఃఖసుఖాపరిగణనయా కార్యసాధనత్వమాహ—క్వచిదితి.—క్వచిత్కుత్రచిద్దేశే కాలే వా, పృథ్వీశయ్యా యస్య స తథోక్తః - కఠినతరస్థణ్డిలశయనోఽపీత్యర్థః, క్వచిచ్చ, పర్యఙ్కే - హంసతూలికాతల్పే - శయనం స్వాపో - యస్య స తథోక్తః - మృదులతరశయ్యోఽపీత్యర్థః - ని. 'శయనం మఞ్చ పర్యఙ్క పల్యఙ్కాః ఖట్వయా సమాః'-'స్యాన్నిద్రా శయనం స్వాప' ఇత్యుభయత్రాఽప్యమరః, క్వచిచ్ఛాక ఏవాహారో యస్య నీరసాహారోఽపీత్యర్థః. క్వచిచ్చ, శాల్యోదనే శాల్యన్నే-రుచిః స్వాదో యస్య స తథోక్తః. షడ్రసోపేత మృష్టాన్నభోజనసంతుష్టోఽపీత్యర్థః, క్వచిత్కన్థాం జీర్ణవస్త్రశకలనిర్మితాచ్ఛాదనం ధారయతీతి కన్థాధార్యపి. క్వచిచ్చ దివ్యామ్బరధరః కనకపీతామ్బరధరోఽపి, కార్యార్థీ కార్యనివృత్త్యభిలాషీ - అర్థః అభిలాషః - తద్వానర్థీతి విగ్రహః. *'కృద్వృత్తే స్తద్ధితవృత్తి ర్బలీయ సీ'తి మహాభాష్యే, మనస్వీ మహామనాః ధీరః *ప్రశంసాయా మినిః, పృథ్వీశయ్యాదినా దుఃఖం చ న గణయతి, పర్యఙ్కశయ

నాదిశా సుఖం చ న గణయతి, కింతు సుఖదుఃఖయోస్సమానావస్థయైవ కార్యసాధన తత్పరో భవతీత్యర్థః.

టీ. క్వచిత్=ఒకచోట (లేక ఒకప్పుడు), పృథ్వీశయ్యః=భూమియే పఱుపుగాఁ గలవాఁడును. క్వచిచ్ చ, పర్యంకశయనః అపి = పట్టెమంచమునఁ బరుండుటగలవాఁడును, క్వచిత్, శాకఆహారః=కూరగాయ లాహారముగాఁ గలవాఁడును, క్వచిత్ చ, శాల్యోదన రుచిః అపి-శాలిఓదన=వరియన్నమునందు, రుచిః=రుచిగలవాఁడును; క్వచిత్, కంథాధారీ= బొంతను వేసికొన్నవాఁడును, క్వచిత్ చ, దివ్యఅంబరధరః అపి=ఉత్తమములగు వస్త్రములను ధరించినవాఁడును; (అగు) కార్యార్థీ=కార్యముఁగోరు, మనస్వీ=గొప్పమనస్సుగలవాఁడు, దుఃఖంచ = దుఃఖమును, న గణయతి = లెక్కింపఁడు, సుఖం చ = సుఖమును, న (గణయతి) = లెక్కింపఁడు.

తా. కార్యార్థి యగుధీరుఁడు వీలునుఁబట్టి ఒకచోట భూశయ్యయు, ఒకచోట పఱుపులయందు శయనించుటయు, ఒకతావున కాయగూరల నారగించుటయు, ఒకచోటను శాల్యోదనంబు సేవించుటయు, ఒకతావున బొంతగుడ్డను కట్టుకొనుటయు, ఒక చోట పీతాంబరముల ధరించుటయుఁ గలిగియుండును. కాని కష్టములు వచ్చినవని దుఃఖమును గాని సుఖము వచ్చినదని సంతోషముగాని పొందఁడు.

మ. ఒకచో నేలను బవ్వళించు నొకచో నొప్పారుఁ బూసెజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో నుత్కృష్టశాల్యోదనం
బొకచోఁ బొంత ధరించు నొక్కొకతఱిన్ యోగ్యాంబరశ్రేణి లె
క్కకు రానీయఁడు కార్యసాధకుఁడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్.

అవ. ధీరు లెప్పుడును న్యాయమార్గము వదల రని చెప్పుచున్నాఁడు:—

శ్లో. నిన్దన్తు నీతినిపుణా యది వా స్తువన్తు
లక్ష్మీః సమావిశతు గచ్ఛతు వా యథేష్టమ్,
అద్యైవ వా మరణమస్తు యుగాన్తరే వా
న్యాయ్యాత్పథః ప్రవిచలన్తి పదం న ధీరాః. 74

వ్యా.—అథ ధీరాః లోకనిన్దా స్తుతి ప్రాప్తా అపి న్యాయమార్గాన్న భ్రశ్యన్తీత్యాహ—నిన్దన్త్వితి.—నీతినిపుణా నయవిశారదాః, నిన్దన్తు, కథంచిద్దూషయన్తు, వా ఇతి అథవా, స్తువన్తు భూషయన్తు వా, లక్ష్మీ స్సంపత్, సమావిశతు ప్రాప్నోతు, వా

ఉత, యథేష్టం నిరర్గళం, గచ్ఛతు వా, అద్యైవ వేదానీ మేవ; మరణం నిధన, మస్తు వా, ఉత యుగాన్తరే కల్పాన్తరే వాఽస్తు. తథాఽపి, ధీరా ధైర్యశాలినః, న్యాయ్యా న్న్యాయా దనపేతా, త్పథో మార్గాత్, పద మేకపాదవిన్యాసమాత్రమపి, న ప్రవిచ లన్తి న భ్రశ్యన్తి, తేషాం న్యాయమార్గాపరిత్యాగ ఏవ పరమార్థో న నిద్రాస్తుత్యాదిరితి భావః

టీ. నీతినిపుణాః = నీతియందు నేర్పరులైనవారు, నిందంతు = దూషింతురుగాక! యదివా=కాదేని, స్తువంతు = పొగడుదురుగాక ! లక్ష్మీః = సంపద, సమావిశతు వా=కలుగునుగాక! యథేష్టమ్ = ఇచ్చవచ్చినట్లు, గచ్ఛతు వా = పోవునుగాక ! మరణం=చావు, అద్యఏవ వా=ఇప్పుడేకాని, యుగ అన్తరే వా=వేఱొకయుగమునందు.గాని, అస్తు=కలుగునుగాక ! ధీరాః=దిట్టలు, న్యాయ్యాత్ = న్యాయములేనిదిగాని, పథః=మార్గమునుండి, పదం=అడుగు (మాత్రముదూరమైనను), న ప్రవిచలన్తి = తొలఁగరు.

తా. నీతివేత్తలు నిందించినను భూషించినను సంపదలు వచ్చినను పోయినను మరణ మిప్పుడే కలిగినను కల్పాంతరమునకుఁ గలిగిన ధీరు లయినవారు న్యాయమార్గమును దాఁటి ఒక అడుగునైనను పెట్టరు.

శా. నీతిప్రౌఢవిహారులైననిపుణుల్ ౯ నిందింపనీ మెచ్చనీ
ఖ్యాతిం జెందినసంపదల్ నిలువనీ ౯ గాఢంబుగా సాగనీ
ఘాతం బిప్పుడు పొందనీ నియతిమైఁ ౯ గానీ యుగాంతంబునన్
నీతిశ్లాఘ్యపదంబు దప్పరు గదా ౯ నిత్యంబు ధీరోత్తముల్.

అవ. ధీరునిలక్షణమును, ధీరునిమహిమయుఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. కాన్తాకటాక్షవిశిఖా న ఖనన్తి యస్య
చిత్తం న నిర్దహతి కోపకృశానుతాపః,
కర్షన్తి భూరివిషయాశ్చ న లోభపాశై
ర్లోకత్రయం జయతి కృత్స్నమిదం స ధీరః. 75

వ్యా.—నను కో ధీరస్స వా కిం సాధయతీత్యాశఙ్క్యాహ—కాన్తేతి—యస్య చిత్తం, కాన్తాకటాక్షాః -

'యద్గతాగతవిశ్రాన్తి వైచిత్ర్యేణ వివర్తనమ్,
తారకాయాః కళాభిజ్ఞా స్తం కటాక్షం ప్రచక్షతే.'

ఇతి భావప్రకాశోక్తలక్షణలక్షిత కామిన్యపాఙ్గాలోకనాని - త ఏవ విశిఖా బాణా, న ఖనన్తి న భిన్దన్తి న సమ్మోహయన్తీతి యావత్, తథాకోపకృశానుతాపః క్రోధాగ్నిసం

తాపశ్చ న నిర్దహతి న వ్యాకులయతి, తథా భూరయో బలవత్తరా - విషయాః శబ్దా దీన్ద్రియార్థాశ్చ, లోభః పరస్వాపహరణే ప్రయత్నః; ఏతేన కామాదయోఽప్యుపలక్ష్యన్తే - తథా చ-లోభా ఏవ పాశా రజ్జవశ్చ - బన్ధనహేతుత్వాత్తేషాం పాశత్వారోపణం, న కర్షన్తి తృష్ణాయుక్తం న కుర్వన్తి - కర్షన్తీతి పాఠే న స్వాయత్తీకుర్వన్తీత్యర్థః, స ధీరః కృత్స్నమశేషం, లోకత్రయం స్వర్గాదిలోకత్రితయమపి, జయత్యాత్మాధీనం కరోతీత్యర్థః, తస్య న కించిదప్యసాధ్యమిత్యర్థః.

టీ. యస్య=ఎవనియొక్క, చిత్తం=మనస్సు, కాన్తా...విశిఖా-కాన్తా = ప్రియురాలియొక్క, కటాక్షవిశిఖాః = క్రేగంటిచూపులనెడి బాణములు, న ఖనంతి = గ్రుచ్చవో, ('లునంతి' అనుపాఠమున-ఛేదింపవో,) కోప...తాపః-కోప = కోపమనెడి, కృశాను = నిప్పుయొక్క, తాపః = సంతాపము, న నిర్దహతి = తగులఁబెట్టదో (కలతఁబెట్టదో), భూరివిషయాః చ-భూరి=అనేకములగు, విషయాః = (శబ్దస్పర్శాది) విషయములు, లోభపాశైః = ఆశలనెడు త్రాళ్లచే; నకర్షన్తి = లాగవో, సః ధీరః=ఆధీరుఁడు, కృత్స్నం = సమస్తమైన, లోకత్రయం = (స్వర్గము, మర్త్యము, పాతాళము అను) మూఁడులోకములను, జయతి = గెలుచును.

తా. ఎవనిమనస్సు కామినులచూపు లనుబాణములచే క్షతము కాదో, ఎవనిహృదయమును కోపాగ్ని దహింపదో, ఎవనిమనస్సు అత్యాశ యనుపాశములచే లాగఁబడదో అట్టిధీరుఁడు ముల్లోకముల జయించును.

ఉ. మానవతీకటాక్షశితమార్గణముల్ విదలింపఁ జాల వె
వ్వానిమనంబు కోపమయవహ్ని దహింపదు లోభపాశసం
తానము మాల్యచందనవితానములున్ వెత సేయ నోప నె
వ్వానివశంబునన్ మెలఁగువాఁడు జయించు జగంబు లన్నియున్.

అవ. ఎప్పుడును సహజమగు ధైర్యగుణమును మాన్పలేమని చెప్పుచున్నాఁడు:—

శ్లో. కదర్థితస్యాపి హి ధైర్యవృత్తేర్న శక్యతే ధైర్యగుణః ప్రమార్ష్టుమ్,
అధోముఖస్యాపి కృతస్య వహ్నే ర్నాధః శిఖా యాతి కదాచిదేవ.

వ్యా.—ధైర్యగుణస్య క్షయః కథంచిదపి న యుజ్యత ఇతి సదృష్టాన్తమాహ—కదర్థితస్యేతి—కుత్సితోఽర్థః కదర్థః * 'కోః కత్తత్పురుషేఽచీ'తి కుశబ్దస్య కదాదేశః. కదర్థీకృతః కదర్థితః - తస్య నీచైః కృతస్యాపి సతః, ధైర్యేణ వృత్తి ర్వర్తనం యస్య తస్య సంబన్ధి ధైర్యమేవ గుణః, ప్రమార్ష్టు మథః కర్తుం, న శక్యతే; తత్ర దృ

Vedanta.Sangraham

ప్టాన్తః - అధోముఖస్య కృతస్యావాఙ్ముఖీకృతస్యాపి సతో, వహ్నేః, శిఖా జ్వాలా, కదాచిదేవ కదాచిద, ప్యధో న యాతి - కింతూర్ధ్వమేవ ప్రసరతీత్యర్థః, తద్వద్ధీర స్యాపి ధైర్యగుణ ఇతి వివేకః. ఉపజాతివృత్తమ్.

టీ. కదర్థితస్యఅపి = తక్కువవాఁడుగాఁ జేయఁబడినను, ధైర్యవృత్తేః = ధైర్యముతోడి వర్తనగలవానియొక్క, ధైర్యగుణః = ధైర్యమనుగుణము, ప్రమార్ష్టుమ్ = తుడిచి వేయుటకు, నశక్య తేహి=వలను పడదుసుమా! (ఉదాహరణ మే మన:)—అధోముఖస్య= తలక్రిందు, కృతస్య అపి=చేయఁబడినవాఁడైనను, వహ్నేః=నిప్పుయొక్క, శిఖా=జ్వాల, కదాచిత్ ఏవ = ఒకానొకప్పుడు నైతఁను, అధః = (తల) క్రిందుగా, న యాతి = ప్రసరింపదు.

తా. ధైర్యవంతునికి ఎట్టిదుఃఖము సంభవించినను అతని ధైర్యమును పోఁగొట్టుట అసాధ్యము. అగ్నిని తలక్రిందుగా పెట్టినను అగ్ని జ్వాల యూర్ధ్వముగనే ప్రసరించునుగాని అధోముఖముగ ప్రసరింపదు.

తే. నియతిచేతఁ గదర్థితుం డయిన ధైర్య
పరుని ధైర్యగుణంబు మాన్పంగఁ దరమె
క్రిందు సేయంగఁ బడినట్టి కృష్ణపథుని
కీల యెందైన వ్రాఁడుగాఁ గెరలుఁ గాదె.

అవ. మంచినడవడిని చెఱుపుకొనుటకంటె మరణమే మే లనుచున్నాఁడు:—

శ్లో. వరం తుఙ్గాచ్ఛృఙ్గాద్గురుశిఖరిణః క్వాపి విషమే
పతిత్వాఽయం కాయః కఠినదృషద న్తే విదలితః,
వరం న్యస్తో హస్తః ఫణిపతిముఖే తీక్ష్ణదశనే
వరం వహ్నౌ పాత స్తదపి న కృతః శీలవిలయః. 17

వ్యా.—మరణోద్యోగో వా వరం న తు శీలవిలయ ఇత్యాహ—వరమితి.— అయం కాయో దేహః గురుశిఖరిణోఽ త్యున్నతపర్వతస్య శృఙ్గోత్సఙ్గాచ్ఛృఙ్గోపరి భాగా, త్క్వాపి కస్మింశ్చి, ద్విషమే వికటే, కఠినదృషదన్తే కర్కశపాషాణాన్తరాళే, పతిత్వా, విదళితః శకలితశ్చే, ద్వరం మనాక్ప్రియం, తథా హస్త, స్తీక్ష్ణదశనే విషాన లోగ్రదంష్ట్రే, ఫణిపతేః - ముఖే వక్త్రే, న్యస్త శ్చే ద్వరం, తథా వహ్నౌ పాతోఽగ్ని ప్రవేశోఽపి, వరం, కిం తు శీలవిలయస్సత్స్వభావత్యాగః, కృతశ్చే త్తదపి వర

Vedanta Sangraham

మసి మనాక్ప్రియ మపి, న భవతీత్యర్థః, ప్రాణప్రయాణేఽపి శీలం న త్యాజ్యమితి తాత్పర్యం - 'దైవా ద్వృతే వరః శ్రేష్ఠేత్రిషు క్లీబం మనాక్ప్రియ' ఇత్యమరః.

టీ. అయంకాయః = ఈశరీరము, గురుశిఖరిణః=పెద్దకొండయొక్క, తుంగాత్ = ఎత్తైన, శృంగాత్ = శిఖరమునుండి, (శృంగోత్సంగాత్-అనుపాఠమున శిఖరముయొక్క పైభాగమునుండి, అనియర్థము.) క్వఅపి = ఒకానొక, విషమే = హెచ్చుతగ్గులుగల (చదునుగాలేని), కఠినదృషత్ అన్తే = గట్టిఱాతియంచున, పతిత్వా=పడి, విదళితః=నజ్జునుజ్జయినది (అగుట) వరం = కొంచెము మేలు; హస్తః=చేయి. తీక్ష్ణదశనే = వాఁడికోఱలు గల, ఫణిపతిముఖే = ఆదిశేషుని నోటియందు; న్యస్తః = పెట్టఁబడినది (అగుటయైనను), పరమ్; వహ్నౌ = నిప్పులో, పాతః = పడుట, వరమ్; తత్ అపి=అట్లైనను, శీలవిలయః= మంచినడవడియొక్క నాశము, నవరమ్ = కొంచెమైనను మంచిదిగాదు.

తా. ఎత్తయిన పర్వతశిఖరమునుండి కఠినమయిన ఱాతిమీఁద పడి దేహమును వదలుటయు, భయంకరములగు విషజ్వాలల వెళ్లగ్రక్కు కోఱలుగల ఆదిశేషుని నోటియందు చేయిని పెట్టుటయు, అగ్నియందుఁ బడుటయు ఇవి ఒకపక్షమున మేలనవచ్చును గాని సత్స్వభావమును విడుచుటమాత్రము మేలుగాదు.

చ. ఉరుతరపర్వతాగ్రమునఁనుండి దృఢం బగుఱాతిమీఁద స
త్వరముగఁ ద్రెళ్లి కాయము హతంబుగఁ జేయుట మేలు గాలిమే
పరిదోరవాతఁ గేలిడుట యి బాగు హుతాశనమధ్యపాతముం
వర మగుఁ జారుశీలగుణవర్జన మర్హము గాదు చూడఁగన్.

అవ. శీలవంతునకు బాధకములుంగూడ సాధకము లగుచున్న వనుచున్నాఁడు:—

శ్లో. వహ్ని స్తస్య జలాయతే జలనిధిః కుల్యాయతే తత్క్షణా
న్మేరుః స్వల్పశిలాయతే మృగపతిః సద్యః కురఙ్గాయతే,
వ్యాలో మాల్యగుణాయతే విషరసః పీయూషవర్షాయతే,
యస్యాఙ్గేఽఖిలలోక వల్లభతమం శీలం సమున్మీలతి. 78

వ్యా.—నన్వేవం శీల స్యాత్యన్తావశ్యకత్వ ముక్తం, తద్భావే కో లాభ ఇత్యాశఙ్కాయామాహ—వహ్నిరితి.—తస్య పుంసః, 'వహ్నిర్దాహకోఽపీతి భావః, జలాయతే జలమివాచరతి - తద్వచ్ఛీతలో భవతీత్యర్థః * 'కర్తుః క్యఙ్సలోపశ్చే'తి క్యఙ్ * 'అకృత్సార్వధాతుకయోరి' తి దీర్ఘః - ఏవం సర్వత్ర యోజ్యం

Vedanta Sangraham

జలనిధిర్దుస్తరోఽపీతి భావః, కుల్యాయతే అల్పనదీవాచరతి, తస్యేతి సర్వత్రాన్వయోఽవగన్తవ్యః, తత్క్షణాత్తస్మిన్నేవ క్షణే - న తు విలమ్బేనేత్యర్థః, మేరుః స్వల్పశిలాయతే అల్పదృషదివాచరతి, మృగపతిస్సింహః - హింస్రోఽపీతి భావః, సద్యః కురఙ్గాయతే హరిణ ఇవాచరతి, వ్యాళస్సర్పః - విషరోషభీషణోఽపీతి భావః, మాల్యగుణాయతే పుష్పస్రగివాచరతి, విషమేవ -రసో ద్రవః ప్రాణప్రయాసహేతురితి భావః, పీయూషవర్షాయతే అమృతవృష్టిరివాచరతి, కస్యేత్యాకాఙ్క్షాయామాహ—యస్య పుంసోఽఙ్గేఽఖిలలోకానామశేషజనానాం - వల్లభతరమత్యన్తమనోహరం, శీలం సత్స్వభావః, సమున్మీలతి సముల్లసతి, తస్యేతి సంబన్ధః, శీలసంపన్నస్య దుఃఖహేతవోఽపి సుఖహేతవ ఏవ భవన్తి, అయమేవ పరమలాభ ఇతి భావః.

అత్ర వ్యఞ్జకాదౌపమ్యప్రతీతేరుపమాభేదః-

'ఇవాదిలోపే ద్వివిధే ణముల్ క్యచ్ చ క్యఙ్,
తథా వాక్యే సమాసే చ సప్తధైషా ప్రకీర్తితా.' ఇతి.

(ఏషా ఉపమేత్యర్థః.)

టీ. యస్య=ఎవనియొక్క, అంగే=దేహమందు, అఖిల...తమం-అఖిలలోక=సమస్త జనులకును, వల్లభతమం=మిక్కిలి యిష్టమైన, శీలం = మంచియాచారము, సమున్మీలతి=ప్రకాశించునో, తస్య=వానికి, వహ్నిః=అగ్ని, జలాయతే=నీటివలె నగును. జలనిధిః=సముద్రము, కుల్యాయతే=చిన్న కాలువవలె నగును. తత్క్షణాత్=ఆక్షణముననే, మేరుః=మేరు పర్వతము, స్వల్పశిలాయతే = చిన్నఱాయివలె నగును. మృగపతిః = సింహము, (మిగుల క్రూరజంతువైనను) సద్యః = వెంటనే, కురంగాయతే=లేడివలెనగును. వ్యాళః = త్రాచు (మహావిషము గలిగి బుసకొట్టుచున్నదైనను) మాల్యగుణాయతే = పూలదండదారము వలె నగును. విషరసః = విషరూపమయిన ద్రవము, పీయూషవర్షాయతే = అమృతంపు వానవలె నగును.

తా. ఎవఁడు-సత్స్వభావము కలిగియుండునో, అట్టివానికి అగ్ని జలమువలె చల్లగను, మేరుపర్వతము చిన్న ఱాతివలెను, సింగము జింక వలెను, సర్పము పూలమాలవలెను, విషము అమృతమువలెను అగును.

చ. అతనికి వార్ధి కుల్య యగు నగ్ని జలం బగు మేరుశైల మం
చితశిలలీల నుండు మదసింహము జింక తెఱంగుఁ దాల్చుఁ గో

పితఫణి పూలదండ యగు ♦ భీష్మవిషంబు సుధారసం బగున్
క్షితి జనసమ్మతం బగుసుశీల మ దెవ్వనియందు శోభిలున్.

అవ. శీలవంతుల కెప్పుడును సంతాపము గలుగ దనుచున్నాఁడు:—

శ్లో. ఛిన్నోఽపి రోహతి తరుః క్షీణోఽప్యుపచీయతే పునశ్చన్ద్రః,
ఇతి విమృశన్తస్సన్తః సన్తప్యన్తే న విప్లుతా లోకే. 79

వ్యా.—అథైషాం కదాఽపి సంతాపో న ప్రవర్తత ఇత్యాహ—ఛిన్నయితి.—తరుః ఛిన్నస్సన్నపి, పురా, రోహ త్యుద్గచ్ఛతి, చన్ద్రః, క్షీణః కృష్ణపక్షే దినక్రమేణ కృశస్సన్నపి, పున,రుపచీయతే ప్రవర్ధతే, ఇత్యేవం, విమృశన్తో మనస్యనుసందధానా స్సన్తః శీలసంపన్నా, లోకేషు బన్ధుజనేషు, విశ్లథేషు విప్లుతేషు సత్స్వపి, న సంతప్యన్తే, కిం తు తరుచన్ద్రదృష్టాన్తే నాభివృద్ధి మాశంసన్త ఏవ సన్తీ త్యర్థః. ఆర్యాభేదః.

టీ. తరుః = చెట్టు, ఛిన్నఃఅపి = నఱకఁబడినదయ్యును, పునః=మరల, రోహతి = ఎదుగును. చంద్రః = చంద్రుఁడు, క్షీణః అపి = సన్నగిల్లినవాఁడయ్యును, పునః=మరల, ఉపచీయతే = పెరుగుచు. ఇతి = అని, విమృశన్తః=విమర్శించుచు, సంతః=పెద్దలు, (శీలవంతులు), లోకే=లోకమందు, విప్లుతాఃసంతః = కష్టమునొందినవారై, న సంతప్యంతే= సంతాపము (దుఃఖము) నొందరు.

తా. సజ్జనులు, ఛేదింపఁబడిన వృక్షము మరల అంకురించుటయు, క్షీణించిన చంద్రుఁడు మరల వృద్ధినందుటయుఁ గాంచుచున్నవార లయి తమకు దుఃఖము కలిగిన సమయమున సంతాపము నందరు.

తే. ఖండితం బయ్యు భూజంబు ♦ వెండి మొలచు
క్షీణుఁ డయ్యును నభివృద్ధిఁ ♦ జెందు సోముఁ
డివ్విధమున విచారించి ♦ యొడలు దెగిన
జనములకు దాప మొందరు ♦ సాధుజనులు.

అవ. శీలమే సమస్తమునకు భూషణ మనుచున్నాఁడు:—

శ్లో. ఐశ్వర్యస్య విభూషణం సుజనతా శౌర్యస్య వాక్సంయమో
జ్ఞానస్యోపశమః శ్రుతస్య వినయో విత్తస్య పాత్రే వ్యయః,
అక్రోధ స్తపసః క్షమా ప్రభవితుర్ధర్మస్య నిర్వ్యాజతా
సర్వేషామపి సర్వకారణమిదం శీలం పరం భూషణమ్. 80

వ్యా.—శీలమేవాశేషభూషణ మిత్యాహ—ఐశ్వర్యస్యేతి—ఐశ్వర్యస్య స్వామ్యస్య, సుజనతా విభూషణం - న తు దౌర్జన్యం, శౌర్యస్య విక్రాన్తత్వస్య వాక్సంయమో వాఙ్నియమో, భూషణం న త్వసంబద్ధప్రలాపిత్వం, జ్ఞానస్య కర్తవ్యాకర్తవ్యవివేకస్యాత్మ విషయకస్య, వా, ఉపశమో విషయోపరతిః, విభూషణం న తు లోలుపత్వం, శ్రుతస్య శాస్త్రస్య, వినయో విభూషణం - న తు గర్వోద్రిక్తతా, విత్తస్య పాత్రే వ్యయః సత్పాత్రే ప్రతిపత్తిః, విభూషణం - న తు విటనటాదిషు, తపసశ్చాన్ద్రాయణాదే రక్రోధః క్రోధ రాహిత్యం * క్వచిత్ప్రసజ్యప్రతిషేధేఽపి నఞ్ సమాస ఇష్యతే, విభూషణం - న తు కోపశీలత్వం, ప్రభవితుః సమర్థస్య, క్షమా సహిష్ణుత్వం. భూషణం - న తూచ్చండతా, ధర్మస్య సత్పాత్రదానస్య, నిర్వ్యాజతా వ్యాజరాహిత్యం, విభూషణం - న తు ద్రవ్య నాశదుఃఖం, తథా సర్వకారణమ్ ఐశ్వర్యాది సమస్తనిదాన, మిదం పూర్వోపవర్ణిత మేవ శీలం, సర్వేషా మపి సర్వపుంసాం, పరం సౌజన్యాద్యపేక్షయాఽప్యుత్కృష్టం, భూషణమలంకారః. అతస్సర్వథాఽపి శీలమేవాశ్రయణీమితి తాత్పర్యమ్.

టీ. ఐశ్వర్య = దొరతనమునకు, సుజనతా = మంచితనము, విభూషణం = అలంకారము; శౌర్యస్య=పరాక్రమమునకు, వాక్సంయమః=మాటనియతి (అనఁగాః అసంబద్ధ ప్రలాపములాడకుండుట), విభూషణం; జ్ఞానస్య = తెలివికి, ఉపశమః=శాంతి, విభూషణమ్; శ్రుతస్య=శాస్త్రమునకు (వినికిని) వినయః=అణఁకువ, విభూషణం; విత్తస్య=ద్రవ్యమునకు, పాత్రే = యోగ్యునివిషయమై, వ్యయః = కర్చుపెట్టుట, విభూషణం; తపస=తపస్సునకు, అక్రోధః = క్రోధములేకుండుట, విభూషణమ్; ప్రభవితుః = సమర్థునకు, క్షమా=ఓర్పు, విభూషణమ్; ధర్మస్య = ధర్మమునకు, నిర్వ్యాజతా = డంబములేకుండుట, విభూషణమ్, సర్వకారణం = అన్నిటికిమూలమగు, ఇదంశీలం = ఈమంచినడవడి, సర్వేషాంఅపి = అన్నిటికిని, పరం = ఉత్కృష్టమైన, భూషణం = అలంకారము.

తా. సంపదలు కలిగి సుజనుఁడుగ నుండుటయు, శూరుఁడై మితభాషి యగుటయు, జ్ఞానముండి ఇంద్రియలోలత లేకుండుటయు, విద్యావంతుఁడై వినయముకలిగియుండుటయు, ధనముండి సత్పాత్ర యందు వినియోగించుటయు, తపస్వియై కోపము లేకుండుటయు, సమర్థుఁడై ఓర్పుండుటయు, నెపములేక ధర్మము నొనర్చుటయు ఇవన్నియు వానికి అలంకారముతో సమానము.

vedanta. Sangraham

ఉ. జానుగ భూతికిం దొడవు సజ్జనభావము శౌర్యలక్ష్మికిన్
మౌనము నీతి విద్యకు శమంబు సుబుద్ధికి విత్తవృద్ధికిన్
దానము దాల్మి శక్తికిని ధర్మనిరూఢి కదంభవృత్తియుం
బూనికతోడ సర్వగుణభూషణ మెన్నఁగ శీలమే సుమీ.

ఇది నీతిశతకమునందు ధైర్యపద్ధతివర్ణన మను
ఎనిమిదవదశకము.

దైవపద్ధతి

అవ. ధైర్యశీలములు దైవాయత్తము లగుటవలన, నాపద్ధతులు నిరూపించిన పిదప దైవపద్ధతిని నిరూపించుచు "పౌరుషముకన్న దైవమే బల" మని చెప్పుచున్నాఁడు:—

శ్లో. నేతా యస్య బృహస్పతిః ప్రహరణం వజ్రం సురాః సైనికాః
స్వర్గో దుర్గ మనుగ్రహః ఖలు హరే రైరావణో వారణః,
ఇత్యాశ్చర్యబలాన్వితోఽపి బలభిద్భగ్నః పరైః సఙ్గరే
తద్వ్యక్తం నను దైవమేవ శరణం ధిగ్ ధిగ్ వృథాపౌరుషమ్.

వ్యా.—అథ ధైర్యశీలయోరపి దైవాయత్తత్వాత్తన్నిరూపణానన్తరం దైవపద్ధతిం నిరూపయతి—నేతేతి.—యస్య బలభిదః, నేతా శిక్షకః హితాహితోపదేశకర్తా, బృహతాం వాచాం పతిర్బృహస్పతిః - న తు యః కశ్చిత్ * 'తద్బృహతోః కరపత్యోశ్చోరదేవతయోః సుట్తలోపశ్చే'తి సుడాగమ తలోపౌ, ప్రహరణమ్ ఆయుధం ప్రహారసాధనం తు, వజ్రం వజ్రాయుధం - పర్వతపక్షచ్ఛేదనేఽప్యకుణ్ఠితమితి భావః - న తు యత్కించిదయోమయం, సైనికాస్సురాః - న తు దుర్బలలౌకికాః, దుర్గం గుప్తిస్థానం, స్వర్గః స్వర్గలోకః - న తు మృత్పాషాణాదినిర్మితమ్, అనుగ్రహః పరిపాలనతాత్పర్యం, హరేః ఖలు సకలలోకాధీశ్వరస్య విష్ణోః నను - తస్యావరజభావేనావతీర్ణత్వా దితి భావః. న తు క్షుద్రదేవతాయాః, వారణో గజః, ఐరావణః న తు యః కశ్చిత్కలభః, ఇత్యనేన ప్రకారేణ స బలభిదిన్ద్రః, ఆశ్చర్యబలాన్వితోఽసాధారణత్వాదద్భుతకరశక్తిసహితోఽపి, సంగరే రణే, పరైర్దానవైః, ర్భగ్నో విదారితః, తత్తస్మాత్కారణాత్, వ్యక్తం స్ఫుటం యథా తథా, దైవమేవ, శరణం రక్షకం, నను, పురుషస్య కర్మ పౌరుషం * 'హాయనాన్త యువాదిభ్యోఽణి'తి యువాదిత్వాదణ్ - ని. 'పౌరుషం పురుషస్యోక్తే భావే కర్మణి తేజసీ'తి విశ్వః - పౌరుషం పురుషకారం, ధిగ్ధిక్ పౌనఃపున్యేన నిన్ద్యమిత్యర్థః, వృథా

వ్యర్థమప్రయోజకత్వాదితి భావః, ధిగ్ధిగితి * 'నిత్యవీప్సయో' రిత్యాభీక్ష్ణ్యే ద్విరుక్తిః, తద్యోగాత్పౌరుషమితి ద్వితీయా; అతః పౌరుషస్యాకించిత్కరత్వమేవాశ్రయణీయ మితి భావః.

"ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీ
ర్దైవం ప్రధానమితి కాపురుషా వదన్తి,
దైవం నిహత్య కురు పౌరుషమాత్మశక్త్యా
యత్నే కృతే యది న సిధ్యతి కోऽత్ర దోషః?"

ఇత్యాదివచనస్య అయమేవ దత్తజలాఞ్జలిరితి వేదితవ్యమ్.

అత్ర సాభిప్రాయవిశేషణత్వాత్పరికరాలంకారః. తదుక్తం.—'సాభిప్రాయ విశేషణం పరికర' ఇతి.

టీ. యస్య = ఎవనికి, నేతా = (హితాహితముల) నేర్పువాఁడు, బృహస్పతిః = వాచస్పతియో; ప్రహరణం = ఆయుధము, వజ్రం = వజ్రమో; (పర్వతముల రెక్కలు నఱికినను మొక్కపోని దని భావము.) సైనికాః = బంట్లు, సురాః = దేవతలో; దుర్గం= కోట, స్వర్గః=స్వర్గమో; (అనఁగా: మట్టిచే రాళ్లచేఁ గట్టఁబడినదిగా దనుట)అనుగ్రహః= అనుగ్రహము (పరిపాలనతాత్పర్యము-ప్రాపు) హరేః ఖలు = విష్ణువుదేకదా? (అనఁగా: విష్ణువే యతనికి తమ్ముఁడుగా (ఉపేంద్రుఁడుగా) బుట్టినందున ననుట) వారణః=ఏనుఁగు, ఐరావణః = ఐరావతమో (సముద్రునికొడుకో); ఇతి = ఇట్లు, ఆశ్చర్యబలాన్వితః అపి= మిక్కిలి విచిత్రమైనబలముతోఁ గూడుకొనినవాఁ డయినను, బలభిత్ = ఇంద్రుఁడు సంగరే = యుద్ధమందు, పరైః = శత్రువులచేత (రాక్షసులచేత), భగ్నః = ఓడింపఁబడెను. తత్ = కాఁబట్టి, వ్యక్తం = స్పష్టముగా, దైవమేవ=దైవమే, శరణం అనను=రక్షకముకదా! వృథా = వ్యర్థమయిన, పౌరుషం = పురుషునికృత్యము, ధిక్ ధిక్ = ఛీఛీ (మిక్కిలి నింద్య మనుట.)

తా. బృహస్పతి గురువై వజ్రమాయుధమై దేవతలు సేనలోనివారలయి స్వర్గముకోటయై విష్ణుమూర్తియనుగ్రహము గలవాఁడై ఐరావతగజంబుకలిగి ఈవిధంబుగ ఆశ్చర్యమును కలుగఁజేయు శక్తిగల ఇంద్రుఁడే శత్రువులచేత యుద్ధమునం దోడిపోయెను. కావున దైవబలమే ప్రధానముకాని పౌరుష మెందుకును పనికిరాదు.

చ. గురుఁడు గురుండు వాలు శతకోటి సుపర్వులు వాహినీపతుల్
సురభవనంబు కోట మధుసూదనుఁ డుర్కి సయిదోడు దంతి ది

vedanta.sangraham

క్కరిపతి గాఁగ నొప్పుబలసంఘాతియు దాయల కోడె నాజిలో
శరణము దైవమే పురుషశక్తి నిరర్థక మెన్నిభంగులన్.

అవ. బంధమోక్షములకును, హానివృద్ధులకును దైవమే కారణ మను చున్నాఁడు:—

శ్లో. భగ్నాశస్య కరణ్డపిణ్డితతనోర్మ్లానేన్ద్రియస్య క్షుధా
కృత్వాఽఖుర్వివరం స్వయం నిపతితో నక్తం ముఖే భోగినః,
తృప్తస్తత్పిశితేన సత్వరమసౌ తేనైవ యాతః పథా
స్వస్థాస్తిష్ఠత దైవమేవ హి పరం వృద్ధౌ క్షయే కారణమ్. 82

వ్యా.—అథ బన్ధమోక్షయోర్హానివృద్ధ్యోశ్చాపి దైవమేవ కారణమిత్యాహ— భగ్నేతి.—ఆఖుర్మూషకః కర్తా, నక్తం రాత్రౌ, వివరం బిలం, కరణ్డస్యైవేతి భావః, కృత్వా, భగ్నాశస్య భుగ్నత్వా ద్భగ్నమనోరథస్య కరణ్డే పిణ్డికాయాం - పిణ్డితా పుఞ్జీకృతా - తనుర్యస్య తథోక్తస్య - విహారప్రసారశూన్యతయాఽతికృచ్ఛ్రదశామాపన్న స్యేత్యర్థః, క్షుధా బుభుక్షావ్యసనేన, మ్లానేన్ద్రియస్య వినష్టేన్ద్రియపాటవ్య, భోగినః సర్పస్య, ముఖే, స్వయమేవదైవవశా, న్నిపతితః తతోఽసౌ భోగీ, తత్పిశితేన మూషక మాంసేన, తృప్తస్సన్, తేనైవ పథా వివరేణ, సత్వరం శీఘ్రం, యాతః బహిర్నిర్గత్య పలాయితః, హే జనా ఇతి శేషః, స్వస్థాః స్థిరచిత్తాస్సన్తః, తిష్ఠత, కుతః? వృద్ధౌ క్షయే చ దైవమేవ, పర ముత్కృష్టం, కారణం, హి, నత్వన్య, దతో మూషకభోగిదృష్టాన్తేన స్వస్థైర్భావ్యం, న తు వృథా పౌరుషైరితి భావః.

టీ. అఖుః=ఎలుక, నక్తం=రాత్రిలో, వివరం = (పాముబుట్టలోనికి) బొక్కను, కృత్వా=చేసికొని, భగ్నఆశస్య = భంగమొందిన (తప్పించుకొనిపోదుననెడి) యాశగలది కనుకనే, కరండపిండితతనోః=బుట్టలో చుట్టచుట్టఁబడిన శరీరముగలదై, క్షుధా=ఆఁకలిచేత, మ్లా..స్య - మ్లాన=వాడిన, ఇంద్రియస్య = ఇంద్రియములుగలదై (ఉన్న,) భోగినః = త్రాఁచుఁబాముయొక్క, ముఖే=నోటిలో, స్వయమేవ = తనంతటనే, నిపతితః = పడినది; (పిదప) అసౌ=ఈపాము, తత్పిశితేన=ఆదాని (ఎలుకయొక్క) మాంసముచే, తృప్తస్సన్ = కడుపునిండినదై, తేనపథాఏవ = ఆదారినే (అనఁగా: ఎలుక చేసినబొక్కగుండనే); సత్వరం=వడివడిగా, యాతః = పోయినది, స్వస్థాః తిష్ఠత = నెమ్మదిగానుండుఁడు; హి = ఏలనఁగా; వృద్ధౌ=మేలునందును, క్షయే = కీడునందును, దైవంఏవ = అదృష్టమే, పరం = అతిశయమైన, కారణం = కారణము.

తా. ఒకరాత్రియందు ఆహారార్థము యెలుక ఒకపెట్టెకు రంధ్రము చేసి అందులో దూరెను. అంతకుమున్ను ఒకపాము ఆపెట్టె యందుండెను. ఇరకటమువలన దానిదేహము ముద్దయి బయటికివెళ్లుట ఇఁక లేదని నిశ్చయించుకొని ఆఁకలిచేత ఇంద్రియపాటవము దప్పి కృశించుచుండెను. ఆయెలుక లోనికి ప్రవేశింపఁగానే సర్పము దానిని భుజించి ఆయెలుకచేసిన రంధ్రమునుండి బయటికి పాఱిపోయెను. కావున వృద్ధిక్షయములకు దైవమే కారణము. మీరు నెమ్మదిగ నుండుఁడు.

ఉ. రాతిరి మూషకంబు వివరం బొనరించి కరండబద్ధమై
భీతిలి చిక్కి యాస చెడి పెద్దయు డస్సినపామువాత సం
పాతముఁ జెందె దానిఁ దిని పాము దొలంగె బిలంబుత్రోవనే
యేతఱి హానివృద్ధులను నెక్కటి దైవము కారణం బగున్.

అవ. దైవమును నమ్మినవానికిని నమ్మనివానికిని గలుగు దశను వర్ణించుచున్నాఁడు:—

శ్లో. యథా కన్దుకపాతేనోత్పతత్యార్యః పతన్నపి,
తథా త్వనార్యః పతతి మృత్పిణ్డపతనం యథా. 83

వ్యా.— అథదైవాయతికతదన్యయోరవస్థామాహ—యథేతి.—ఆర్యో దైవాయతికః, పతన్నపి కుతశ్చిత్కారణాన్నీచైర్భవన్నపి, కన్దుకపాతేన దృష్టాన్తేన, యథోత్పతత్యుచ్ఛ్రియం ప్రాప్నోతి, తథా తద్వదేవ అనార్యః మృత్పిణ్డపతనం యథా సాన్ద్రమృత్కపాల మివ 'ఇవ వద్వా యథాశబ్దా' వితి దణ్డ్యాచార్యానుశాసనాత్, పతతి నిలీనో భవతీత్యర్థః.

టీ. (ఆర్యః=దైవమును నమ్మిన) సత్పురుషుఁడు, పతన్ అపి = (ఏదో కారణము వలన) పడుచు (తగ్గుచు)న్నను, కందుకపాతేన = చెండుపాటుగా, ఉత్ పతతి = పైకి ఎగయును. తథా = అట్టే, అనార్యః తు (దైవమును నమ్మని) దుష్టుఁ డన్ననో, మృత్పిండ పతనం యథా = బంకమట్టిముద్దపాటువలెనే, పతతి = పడును.

తా. చెండు క్రిందఁబడి మరల లేచునట్లు సజ్జనుఁడు హీనస్థితి నందినను వెంటనే ఉన్నతస్థితి నందును. మంటిముద్ద క్రిందఁబడి యట్లే యుండునట్లు దుర్జనుఁడు హీనస్థితినందిన యట్లే యుండును.

క. కందుకమువోలె సుజనుఁడు
గ్రిందం బడి మగుడ మీఁది కిన్నెగయుఁ జుమీ

Vedanta.Sangraham

మందుఁడు మృత్పిండమువలెఁ
గ్రిందం బడి యడఁగి యుండుఁ గృపణత్వమునన్.

అవ. దైవబలము లేనివాని కెక్కడను సుఖము గలుగ దని చెప్పుచున్నాఁడు:—

శ్లో. ఖర్వాటో దివసేశ్వరస్య కిరణైః సంతాపితే మస్తకే
వాఞ్ఛన్దేశమనాతపం విధివశాత్తాలస్య మూలం గతః,
తత్రాప్యస్య మహాఫలేన పతతా భగ్నం సశబ్దం శిరః
ప్రాయో గచ్ఛతి యత్ర దైవహతక స్తత్రైవ యాన్త్యాపదః. ౮౪

వా.—దైవోపహతస్య న కుత్రాపి సుఖప్రాప్తిరిత్యాహ—ఖర్వాట ఇతి.—ఖర్వాటః స్వభావలుప్తలోమశిరస్కః- ఆన్ధ్రభాషాయాం 'బట్టతలవాఁడు.' మస్తకే నిజశిరసి, దివసేశ్వరస్య సూర్యస్య, కిరణై స్సంతాపితే సతి, అనాతపమాతపశూన్యం దేశం ప్రతి, ద్రుతగతిః శీఘ్రగమనః, గచ్ఛన్, తాలస్య తాలవృక్షస్య, మూలం గతః తాలాధస్తాత్తిష్ఠతి, తత్ర తాలమూలేఽపి, పతతా వృన్తాద్గళతా, మహాఫలేన పృథులతరఫలేన. అస్య ఖర్వాటస్య శిరః, స్వశిరశ్శబ్దేన పటపటాయమానేన సహితం, సశబ్దం యథా తథా, భగ్నం విదళితం, నను కుత ఏత దిత్యాశఙ్క్య దైవప్రాతికూల్యా దిత్యాహ—దైవహతకో దైవోపహతః దైవానుగ్రహశూన్య ఇత్యర్థః, యత్ర యస్మిన్ దేశే గచ్ఛతి-యం దేశముద్దిశ్య గచ్ఛతి, తత్ర తముద్దిశ్య, ఆపద ఉపద్రవా అపి, ప్రాయో భూమ్నా, యాన్తి; తద్దేశస్య శకభయాద్గ్రామం విహాయ గచ్ఛతోఽరణ్యే వ్యాఘ్రగ్రహణమభూదిత్యర్థః, శార్దూలవిక్రీడితమ్.

టీ. ఖర్వాటః = బట్టతలవాఁడు, దివసేశ్వరస్య = సూర్యునియొక్క, కిరణైః=కిరణములచేత; మస్తకే = (బట్ట) తల, సంతాపితే = మిక్కిలి కాఁపఁబడఁగా, అనాతపం = ఎండలేని, దేశం = చోటును, వాంఛన్ = కోరుచు, విధివశాత్ = దైవవశమువలన, తాలస్య=తాటిచెట్టుయొక్క,మూలం=మొదటిని, గతః=పొందినవాఁడై,తత్ర అపి=అచ్చటసైతము, పతతా=పడుచున్న, మహాఫలేన = పెద్దపండుచేత, అస్య=వీనియొక్క, శిరః = తల, సశబ్దం = (ఫళ్లని) ధ్వనితోఁగూడునట్లు, భగ్నం = పగులఁగొట్టఁబడినది, దైవహతకః=దైవముచేఁ గొట్టఁబడినవాఁడు, యత్ర=ఎచ్చటికి, గచ్ఛతి=పోవునో, తత్రఏవ = అచ్చటికే, ఆపదః = ఆపదలు, ప్రాయః = తఱచుగా, యాంతి = పోవును.

తా. బట్టతలవాఁ డొకఁడు మధ్యాహ్న కాల సూర్యునివేడిమిచేత తనతల మాడుచుండుటకుఁ దాళఁజాలక నీడగలప్రదేశమును

Vedanta Sangraham

కోరి తాటిచెట్టు క్రిందికిఁ బోయెను. దైవికముగ అప్పు డాచెట్టునుండి యొకపండు వానితలమీఁదఁ బడి వానితల పటపటమని బ్రద్దలయ్యెను. దైవబలముచాలనివాఁ డెచటికిఁ బోయినను అచటికే ఆపదలన్నియుఁ బోవును.

మ. ధర ఖర్వాటుఁ డొకండు సూర్యకరసంతప్తప్రధానాంగుఁడై
త్వరతోడన్ బరువెత్తి చేరి నిలిచెన్ దాళద్రుమచ్ఛాయఁ ద
చ్ఛిరముం దత్ఫలపాతవేగమున విచ్ఛిన్నశబ్దయోగంబుగాఁ
బోరి దైవోపహతుండు వోవుకడకుం బోవుంగదా యాపదల్.

అవ. దైవమె యన్నిటికన్న బలీయ మనుచున్నాఁడు:—

శ్లో. గజభుజఙ్గవిహఙ్గమబన్ధనం శశిదివాకరయోర్గ్రహపీడనమ్,
మతిమతాం చ విలోక్య దరిద్రతాం విధిరహో బలవానితి మేమతిః.

వ్యా.—అతో దైవమేవ బలీయ ఇతివమ మతిః ప్రవర్తత ఇత్యాహ-గజేతి.—అయం స్పష్టార్థః. యతోఽత్యన్త దుర్గ్రహాణాం గజాదీనాం బన్ధనం, జగత్ప్రకాశకయో స్సూర్యాచన్ద్రమసోః రాహుగ్రహపీడనం, మతిమతాం ప్రాజ్ఞానాం, దరిద్రతామకించనత్వం చ, విలోక్య దృష్ట్వాఽపి, అహో ఆశ్చర్యమ్; అతస్సర్వస్యాపి దైవబలీయస్త్వం మన్యే, దైవమేవ మూలమితి తాత్పర్యమ్. ద్రుతవిలమ్బితమ్.

టీ. గజ...ధనం-గజ=ఏనుఁగులకు, భుజంగమ=పాములకు, విహంగమ=పక్షులకు, బంధనం = కట్టును, శశిదివాకరయోః = చంద్రసూర్యులకు, గ్రహపీడనం = (చంద్రునకు రాహువు, సూర్యునకు కేతువు) గ్రహపీడయు, మతిమతాం=బుద్ధిమంతులకు,దరిద్రతాంచ= పేదఱికమును, విలోక్య = చూచి, (చూడఁగా ననుట) అహో=ఔరా; విధిః=దైవము, బలవాన్ = బలీయము, ఇతి = అని, మే = నాయొక్క, మతిః = తలంపు.

తా. బంధింపశక్యముగాని గజసర్పవిహంగములయొక్క బంధనమును, సూర్యచంద్రాదులకుఁ గల గ్రహపీడయు, బుద్ధిమంతులకు దరిద్రమును చూడ నామనంబునకు దైవప్రభావము బలవత్తర మని నా యభిప్రాయము.

తే. ఫణులు గజములుఁ బక్షులుఁ బట్టువడుట
రవిసుధాకరులకు నైన రాహుబాధ

Vedanta.Sangraham

బుద్ధిమంతుల లేమియుఁ గొ బ్రోసఁగఁ జూచి
విధి బలాఢ్యుఁ డటంచు భావింతు మదిని.

అవ. గుణవంతుల నల్పాయువులను జేయుట బ్రహ్మయొక్క మూఢత్వ మను చున్నాఁడు:—

శ్లో. సృజతి తావద శేషగుణాకరం పురుషరత్నమలఙ్కరణం భువః,
తదపి తత్క్షణభఙ్గి కరోతి చేదహహా కష్టమపణ్డితతా విధేః. 82

వ్యా.—ఏవం చేద్విధేరపణ్డితతా స్యాదిత్యాశయేనాహ—సృజతీతి.—విధి, రశేషగుణాకరం సకల సద్గుణాశ్రయం, భువోఽలంకరణం మణ్డనం, పురుషరత్నం పురుష శ్రేష్ఠం, సృజతి తావన్నిర్మాతి ఖలు, తతః కిమత ఆహ—తదపి తథాఽపి సృజన్నపీత్యర్థః. తత్పురుషరత్నం, క్షణభఙ్గి క్షణమాత్రేణ భఙ్గురం నశ్వరమిత్యర్థః. కరోతి చేత్, విధే, రపణ్డితతా మౌఢ్యం, మహహా కష్ట మతి కృచ్ఛ్రమితి విషాదాతిశయాభిద్యోతకమహహేతి; కరోతి చేత్తత్పాణ్డిత్యమే వేత్యర్థః, తథా తాదృశపురుషరత్నస్య క్షణభఙ్గిత్వేనైవ నిర్మా ణాత్తు అపణ్డిత ఏవ విధిరితి పరమరహస్యమ్: ద్రుతవిలమ్బితమ్.

టీ. (విధిః=బ్రహ్మ,) అశేష...కరం-అశేష = సమస్తములైన, గుణ=గుణములకు, ఆకరం = గనియును, భువః = భూమికి, అలంకరణం = అలంకారమునగు, పురుషరత్నం = పురుషోత్తముని, సృజతితావత్ = పుట్టించునుగదా! తత్ అపి = అట్లయినను (అట్లు పుట్టించియు), తత్ = ఆపురుషోత్తముని, క్షణభంగి=క్షణములో చచ్చువానినిగా, కరోతిచేత్ = చేయునేని, విధేః= బ్రహ్మయొక్క, అపండితతా = తెలివిలేమి, అహహా = అయ్యయ్యో, కష్టం = దుఃఖకరము.

తా. దైవము సకల సద్గుణ సంపన్నుఁడును భూమికి అలంకారుఁడును అగు పురుషవర్యుని నిర్మించియు వెంటనే వానిని నశింపఁజేయు చున్నది. అయ్యయో దీనికిఁ దెలివిలేదు గదా!

క. గుణమునకు ఖని యగుపూరుష
మణి ధరణికి రచనముగ నమర్చినవిధి యా
గుణవంతుని వెసఁ దునిమిన
గుణహీనునిఁ గాఁగ నెన్నుకొనరే ధాతన్.

Vedanta Sangraham

అవ. ఎంతవాఁడైనసరే పాడువిధిని దప్పించుకొనలేఁ డనుచున్నాఁడు:—

శ్లో. అయమమృతనిధానం నాయకోఽప్యోషధీనాం
శతభిషగనుయాతః శమ్భుమూర్ధ్నోఽవతంసః,
విరహయతి న చైనం రాజయక్ష్మా శశాఙ్కం
హతవిధిపరిపాకః కేన వా లఙ్ఘనీయః. 87

వ్యా—కథంచిదపి దైవయోగో న లఙ్ఘ్య ఇత్యాహ—అయమితి.—అయం పరిదృశ్యమానశ్చన్ద్రః, అమృతస్య నిధానం స్థానమితి, ఓషధీనాం సంజీవిన్యాదీనాం, నాయకో నేతాఽపి; శతభిషజా నక్షత్రేణ - శతేన భిషగ్భిర్వైద్యై - శ్చానుయాతో ఽనుసృతోఽపి, కిం బహునా శమ్భోస్సకలలోకక్షేమఙ్కరస్య శంకరస్య, మూర్ధ్నో ఽవతంసశ్శిరోభూషణః, మప్యేనముక్తవిశేషణవిశిష్టం శశాఙ్కం, రాజయక్ష్మా క్షయ రోగో, న విరహయతి న త్యజతి ఖలు, అతో హతవిధేర్నష్టదైవస్య పరిపాకో నియోగః, కేన వా పుంసా, లఙ్ఘనీయో న కేనాఽపీత్యర్థః; హతేతి నిర్వేదానుసంధానార్థకః, రాజయక్ష్మేత్యత్ర రాజ్ఞశ్చన్ద్రస్య యక్ష్మా - రాజా చాసౌ యక్ష్మేతి వా విగ్రహః, యథాహ బాహటః—

'అనేకరోగానుగతో బహురోగపురోగమః,
రాజయక్ష్మా క్షయోఽశేషరోగరాడితి చ స్మృతః.' ఇతి.

టీ. అయం = ఇతఁడు (చంద్రుఁడు), అమృతనిదానం = అమృతమునకునిధి, ఓషధీనాం=సంజీవని మొదలగు (మందు) మొక్కలకు, నాయకఃఅపి = ప్రభువుగూడను; శత...యాతః-శతభిషక్ = నూఱుమంది వైద్యులచే, అనుయాతః = అనుసరింపఁబడిన వాఁడు(శతభిషఙ్నక్షత్రముచే వెంబడింపఁబడినవాఁడనివాస్తవికార్థము);శంభుమూర్ధ్నః = శివునితలకు, అవతంసః = భూషణము; కించ = అయినను, ఏవం = ఈ, శశాంకం = చంద్రుని, రాజయక్ష్మా=క్షయరోగము, నవిరహయతి=వదలదు, హత...పాకః-హతవిధి= పాడుదైవముయొక్క, పరిపాకః=పరిపాకము, కేనవా లంఘనీయః = ఎవనిచే దాఁటవలనగును.

తా. ఈకనంబడు చంద్రుఁడు అమృతమునకు స్థానము. సకలౌషధులకు రాజు. నూర్గురు వైద్యులు వెంటనే యుందురు. జగత్పరిపాలకుఁడగు శివునికిఁ దాను స్వయముగ నలంకారము. ఇట్టి చంద్రుని సైతము క్షయరోగము బాధించుచున్నది. దైవవిధి దాఁటుటకు ఎవఁడును సమర్థుఁడు కాఁడు.

vedanta. Sangraham

చ. శతభిషగాఢ్యుఁడున్ సతతఃశంభువతంసము నయ్యు నోషధీ
తతులకు నాథుఁ డయ్యును సుఃధారసశేవధి యయ్యుఁ దారకా
పతి దనరాజయక్ష్మభవఃబాధలఁ బాపఁగ నోపఁ డక్కటా
హతవిధికృత్య మెవ్వనికి నైన జగంబున దాఁటవచ్చునే.

అవ. ఆపదలు దైవాధీనము లనుచున్నాఁడు:—

శ్లో. ప్రియసఖ విపద్దణ్డాఘాతప్రపాతపరమ్పరా
పరిచయబలే చిన్తాచక్రే నిధాయ విధిః ఖలః,
మృదమివ బలాత్పిణ్డీకృత్య ప్రగల్భకులాలవ
ద్భ్రమయతి మనో నో జానీమః కిమత్ర విధాస్యతి. ౮౮

వ్యా.—మనోనియన్తాఽప్యయమేవేతి సఖాయం సంబోధయతి—ప్రియ ఇతి.- ప్రియశ్చాసౌ సఖా చ ప్రియసఖః - తస్య సంబుద్ధిః - హే ప్రియసఖ *'రాజాహస్సఖిభ్యష్టచ్' ఖల శ్శఠోఽయం విధిః. ప్రగల్భకులాలేన తుల్యం ప్రగల్భకులాలవత్ ప్రౌఢకుమ్భకార ఇవేత్యర్థః. * 'తేన తుల్యం క్రియా చేద్వతిః' ఇతి వతిః, మనో మదీయచిత్తం, మృదం మృత్తికా, మివ, బలాత్సామర్థ్యా, త్పిణ్డీకృత్య కపాలీకృత్య, విపదః ఆపదః - దణ్డాఘాతాః ముద్గరఘట్టనానీవ - తేషాం - ప్రపాతానాం చ-యా పరమ్పరా పౌనఃపున్యేనావృత్తిః - తస్యాః యః పరిచయస్సంస్తరో నిబిడావయవపరస్పరసన్నివేశశ్చ స ఏవ-బలం దార్ఢ్యం యస్య తస్మిన్, చిన్తా చక్రమివ తస్మి, న్నిధాయ భ్రమయతి, అత్ర భ్రమణే, కిం విధాస్యతి కిం కరిష్యతి వా, నో జానీమః, కులాలస్తు ఘటం కరిష్యత్యయం తు కిం విధాస్యతి న జానీమ ఇత్యర్థః.

టీ. ప్రియసఖ=ప్రియమిత్రమా, ఖలఃవిధిః = చెడ్డదైవము, ప్రగల్భకులాలవత్ = నేర్పరియగు కుమ్మరివలె, మనః = (నా) మనస్సును, మృదంఇవ - మట్టినివలె, బలాత్ = బలముతో (చేతికొలఁది), పిండీకృత్య = ముద్దచేసి, విపత్ ...బలే-విపత్ = ఆపదలనెడి, దండ = కఱ్ఱలయొక్క, ఆఘాత = దెబ్బలయొక్క, ప్రపాత = పాటులయొక్క, పరంపరా=వరుసలయొక్క, పరిచయ = అభ్యాసమనెడి, బలే = బలముగలదగు, చింతా చక్రే = చింతయనెడి సారెయందు, నిధాయ = పడవేసి, భ్రమయతి=త్రిప్పుచున్నది. అత్ర=ఇందు (త్రిప్పుటయందు), కింవిధాస్యతి=ఏమిచేయునో, న జానీమః = ఎఱుఁగము.

తా. ఈపాపిష్ఠిదైవము గడితేఱిన కుమ్మరివలె నామనస్సును ముద్ద చేసి విపత్తు లనియెడి కొయ్యలచేత నెల్లప్పుడుఁ గొట్టుచు చింత యను

వక్రమునఁ ద్రిప్పుచున్నాఁడు. ఏమిచేయుట కిట్లు చేయుచున్నాఁడో తెలియుట లేదు.

వ. కలితవిపత్తిదండపద కఘట్టనసేయుచు మన్ను కైవడిన్
ఖలుఁడు విధాత పిండితముగా నొనరించి నితాంతచింతయన్
బలితపుసారెపై నిలిపి పాయక డెంకము ద్రిప్పుచున్నవాఁ
డలమి కులాలురీతిఁ దెలియం గలవార మె యేమిసేయునో.

అవ. దైవము గొప్పవారి కొన్నియాపదల గలిగించినను ధైర్యము నెప్పుడును వదల రనుచున్నాఁడు:—

శ్లో. విరమ విరమాయాసాదస్మాద్దురధ్యవసాయతో
విపది మహతాం ధైర్యధ్వంసం య దీక్షితుమీహసే,
అయి జడవిధే కల్పాపాయే౽ప్యపేతనిజక్రమాః
కులశిఖరిణః క్షుద్రా నైతే న వా జలరాశయః. 89

వ్యా. ఏవమాపత్పరమ్పరాచరణే మహద్ధైర్యధ్వంసో భవిష్యతీతి న మన్తవ్యమితి విధిమలక్షీకృత్యోపాలభతే—విరమేతి—అయీతి ప్రశ్నే-ని. 'అయి ప్రశ్నానునయయో' రితి విశ్వః, జడేతి మాన్ద్యే - విధే హే దైవేతి సంబోధనత్రయమ్, అస్మాద్దురధ్యవసాయతో దురాగ్రహా, ద్య ఆయాస స్తస్మా, ద్విరమ విరమ ఆభీక్ష్ణ్యేన విరతో భవ * 'నిత్య వీప్సయో' రిత్యాభీక్ష్ణ్యే ద్విరుక్తిః, కో౽సావాయాస ఇత్యాశఙ్కాయామాహ—విపది త్వత్కృతాపది, మహతాం మహాత్మనాం ధైర్యధ్వంసం ధీరత్వప్రాస, మీక్షితు, మీహసే కాఙ్క్షసే, యత్ త్వ, మస్మాదాయాసాదితి సంబన్ధః, తస్యాత్యన్తాసంభావితత్వాత్త్వదాయాసస్యైవావశిష్టత్వాదితి భావః, కుతో౽సంభావితత్వమిత్యాశఙ్క్య దృష్టాన్తముఖేన ద్రఢయతి - కల్పాపాయే కల్పాన్తే౽పి అతిసంకటే౽పి కిముతాన్యదేతి భావః. అపేతాః వినష్టాః-నిజక్రమాః స్వమర్యాదాః యేషాం తే తథోక్తాస్సన్తః, ఏతే కులశిఖరిణో మహేన్ద్రాదిసప్తకులాచలా వా, జలరాశయస్సప్తసముద్రా వా, క్షుద్రానీచాః న ఖలు-కిం త్వత్యక్తమర్యాదా ఏవ వర్తన్తే, అతః దృష్టాన్తేన ధీరధైర్యధ్వంసనస్యాతిదుష్కరత్వాత్త్వదాయాస ఏవావశిష్టో న తు ఫలలాభ ఇతి భావః.

'మహేన్ద్రో మలయస్సహ్యశ్శుక్తిమానృక్షపర్వతః,
విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః,
'లవణేక్షుసురాసర్పిర్దధిక్షీరజలార్ణవాః.' ఇతి.

vedanta.Sangraham

టీ. అయిజడవిధే = ఓమూఢదైవమా!, విపది = ఆపదయందు, మహతాం=గొప్ప వారియొక్క, ధైర్యధ్వంసం = ధైర్యనాశమును, ఈక్షితుం = చూచుటకు, ఈహసే = కోరుచున్నావు, ఇతియత్ = అనునదియేదో, ఆయాసాత్ = కష్టమైన, అస్మాత్ = ఈ, దురధ్యవసాయతః = చెడ్డపూనికనుండి, విరమవిరమ = విరమింపుము విరమింపుము. ఏతే= ఈ, కులశిఖరిణః (వా) = కులపర్వతములుగాని (మహేంద్రము, మలయము, సహ్యము, సానుమంతము, ఋక్షపర్వతము, వింధ్యము, పారియాత్రము ఇవి కులపర్వతములు.), జలరాశయః| వా=సముద్రములుగాని, కల్పఅపాయేఅపి = కల్పాంతమునందును, అపే... మాః — అపేత = పోయిన, నిజక్రమాః = తమమర్యాదలుగల; క్షుద్రాః = అల్పములు, న = కావు.

తా. ఓ తెలివిలేని దైవమా! మహాత్ములకు ఆపదలను కలిగించి వారిధైర్యమునకు భంగముకలుగఁజేయఁ జూచుచున్నావుగాని ఇది సాధ్యము గాదు. కల్పాంతముననైనను కులపర్వతములు సప్తసముద్రములును తమ మేరలుతప్పునట్టి నీచములు కావుకదా?

చ. దొసఁగులు వచ్చువేళ గుణ ధుర్యులధైర్యగుణంబు సర్వముం
బస చెడునంచుఁ జూచెదవు పాపపుదైవమ యీదురాగ్రహ
వ్యసనము మాను మాను ప్రళ యంబున వీతనిజక్రమంబు లై
సపి సెడ వించుకంతయును సాగరముల్ గులపర్వతంబులున్.

అవ. అన్నిటికిని దైవమే శరణ మనుచున్నాఁడు:—

శ్లో. దైవేన ప్రభుణా స్వయం జగతి యద్యస్య ప్రమాణీకృతం
తత్తస్యోపనమేన్మనాగపి మహాన్నై వాశ్రయః కారణమ్,
సర్వాశాపరిపూరకే జలధరే వర్ష త్యపి ప్రత్యహం
సూక్ష్మా ఏవ పత న్తి చాతకముఖే ద్విత్రాః పయోబిన్దవః. ౯౦

వ్యా.—తథాఽపి దైవమేవ శరణమిత్యాహ—దైవేనేతి.—ప్రభుణా సమర్థేన, దైవేన, జగతి లోకే, యస్య పుంసః, యద్వస్తు, ప్రమాణీకృతం నిర్దిష్టం, తద్వస్తు తస్యోపనమేత్ సంగచ్ఛేత, మహానాశ్రయో, మనాగీషదపి, నైవ కారణం న సాధనం హి - బహుఫలప్రాప్తావితి శేషః, తత్ర దృష్టాన్తః—సర్వాశాపరిపూరకే సకలలోకమనోరథపరిపూరకే - సకలదిగన్తవ్యాప్తఫలకే వా, జలధరేఽమ్బువాహే * పచాద్యచ్, అహన్యహని ప్రత్యహమ్*'అవ్యయం విభక్తీ'త్యాదినా ఽవ్యయీ

భావః-అహ్నశ్చ 'నపుంసకమన్యతరస్యా మి'తి సమాసాన్తః, వర్షతి సత్యపి, చాతకస్య స్తోకకపక్షిణో, ముఖే చఞ్చ్వాపుటే, సూక్ష్మా అణవ ఏవ, తథాఽపి ద్వౌవా త్రయోవా, ద్విత్రా ఏవ * 'సంఖ్యయావ్యయాసన్నే' త్యాదినా బహువ్రీహిః * 'బహువ్రీహౌ సంఖ్యేయే డజబహుగణా' దితి డచ్ ప్రత్యయః, పయోబిన్దవో జలకణాః, పతన్తి - న త్వాశ్రయమహత్తయా బహుఫలలాభ, స్తత్రాపి దైవస్యైవ నియన్తృత్వాదితి భావః. తస్మాత్సర్వథా దైవమేవ శరణమితి తాత్పర్యమ్. ని. 'స్తోకక శ్చాతకస్సమా' ఇత్యమరః.

టీ. ప్రభుణా=సమర్థమగు, దైవేన = దైవముచే, జగతి = లోకములో, యస్య= ఎవనికి, యత్=ఏది, ప్రమాణీకృతం=ఏర్పఱుపఁబడినదో, తస్య = వానికి, తత్ = అది, స్వయం=తనంతట, ఉపనమేత్=దొరకును, మహాన్ = గొప్ప, ఆశ్రయః = ఆధారము, మనాక్ అపి = కొంచెమైనను, కారణం = హేతువు, నైవ = కానేకాదు; (ఎట్లన:) సర్వా . రకే-సర్వ = అందఱియొక్క, ఆశా = కోరికలను, పరిపూరకే = నెరవేర్చునట్టి, (సర్వఆశా=అన్నిదిక్కులను, పరిపూరకే = నిండించునట్టి, అని యర్థాంతరము.) జలధరే = మేఘము, ప్రత్యహం=ప్రతిదినము, వర్షతిసతిఅపి = వర్షించుచున్నను, చాతకస్య=వానకోయిలయొక్క, ముఖే = నోటియందు, సూక్ష్మాః = చిన్నవి, ద్విత్రాః=రెండుమూఁడు, పయఃబిందవః = నీటిబొట్లు, తపన్తి = పడును.

తా. ఎవని కెంత యని దైవము నిర్ణయించునో అయ్యది వానికి తనంతటనే దొరకును. దీనికై ఒకరి నాశ్రయింప నక్కఱ లేదు. నలుదిక్కుల వ్యాపించి మేఘము ప్రత్యహము వర్షించుచున్నను చాతకము నోటియందు సూక్ష్మబిందువులు రెండో మూఁడో పడునుగాని ఎక్కువ పడవు గదా ?

తే. ఎవ్వనికి నిజ్జగంబున నెంతఫలము
దైవకృత మగునది వొందుఁ దప్ప కతనిఁ
గారణము గాదు వెనుఁబ్రాపు ఘనునిఁ జేరు
చాతకమువాతఁ బడు నల్పజలకణములు.

ఇది నీతిశతకమునందు దైవపద్ధతివర్ణన మను
తొమ్మిదవదశకము.

Vedanta Sangraham

కర్మపద్ధతి

అవ. సర్వము దైవాధీన మని దైవపద్ధతిని ముగించినపిదప ఆదైవము సైతము కర్మాధీనముగనే యున్న దని నిరూపించుచు దైవముకన్నను కర్మయే గొప్పదనుచున్నాఁడు-

శ్లో. నమస్యామో దేవాన్నను హతవిధే స్తేఽపి వశగా
విధిర్వన్ద్యః సోఽపి ప్రతినియతకర్మైకఫలదః,
ఫలం కర్మాయత్తం కిమమరగణైః కిం చ విధినా
నమ స్తత్కర్మభ్యో విధిరపి న యేభ్యః ప్రభవతి. 91

వ్యా. యదుక్తం దైవేన ప్రభుణేత్యాదిసందర్భేణ దైవస్యైవాత్యన్తావశ్యకత్వం, తస్యాపి కర్మనియమ్యత్వేనాస్వాతన్త్ర్యాదిత్యాశయేన దైవపద్ధతినిరూపణానన్తర్యేణ కర్మపద్ధతిం నిరూపయిష్యం, స్తత్రాపి సర్వదేవనియామకత్వే విధే—స్తన్నియామకత్వేన కర్మణః ప్రాబల్యమితి పరమ్పరామనువిదధాతి—నమస్యామ ఇతి—దేవానిన్ద్రాదీ, న్నమస్యామోఽభివాదయామః, న త్వేకాన్తతయా తేషామేవాభివాద్యత్వ, మేతన్నియామకస్య కస్యచిద్విధేః విద్యమానత్వాత్, సోఽప్యభివాద్య ఏవేత్యాశయేనాహ—తే దేవా అపి హతో యో విధిర్బ్రహ్మా తస్య, వశగా నను నియమ్యాః ఖలు-అతో విధిరపి వన్ద్యః న త్వస్యాపి స్వాతన్త్ర్యమిత్యాహ—సోఽపి విధిరపి, ప్రతినియతం యత్కర్మణ ఏకం ఫలం తద్దదాతీతి తథోక్తః-యత్ఫలం కర్మణః ప్రతినియతం తత్ప్రదో న తు స్వతన్త్ర ఇత్యర్థః, తథా చ ఫలం కర్మాయత్తం యది కర్మాధీనం చే, దపరైః దేవైః కిం, విధినా చ కిం న కించిదపీత్యర్థః-తస్యైవ ఫలదానస్వామ్యాదితి భావః, తత్తస్మాత్కర్మభ్యోజ్యోతిష్టోమతపోదానాదిరూపేభ్యోనమః, యతః విధిరపి, యేభ్యః కర్మభ్యో, న ప్రభవతి న సమర్థో భవతి-స్వాతన్త్ర్యేణ ప్రవృత్తేరభావాదితి భావః.

అత్ర పూర్వపూర్వస్యోత్తరోత్తరం ప్రత్యుత్కర్షావహత్వాన్మాలాదీపకాఖ్యోఽలంకారః-తల్లక్షణం తూక్తమ్.

టీ. దేవాన్ = దేవతలను, నమస్యామః = నమస్కరించుచున్నాను. (అయినను) తేఅపి = వారుసైతము, హతవిధేః = పాడుదైవమునకు, వశగాఃనను=స్వాధీనులుసుమా ! (కాఁబట్టి) విధిః = దైవము, వంద్యః = కొనియాడఁదగినది. (కాని) సఃఅపి = ఆదైవము సైతము, ప్రతి...దః - ప్రతినియత = నిర్ణయింపఁబడిన, కర్మ = కర్మముయొక్క, ఏక= ముఖ్యమయిన, ఫల=ఫలమును, దః=ఇచ్చునది, ఫలం = ఫలము, కర్మఆయత్తం = కర్మకు

Vedanta. Sangraham

అధీనమైనది; (కావున) అమరగణైః కిం = దేవతాసమూహములతో నేమి? విధినాచ కిం = దైవముతోడను (బని) యేమి? తత్ = కాఁబట్టి, యేభ్యః=ఏకర్మములపై, విధిరపి= దైవమునయితము, న ప్రభవతి = చాలదో, కర్మభ్యః = (ఆ) కర్మములకు, నమః = నమస్కారము.

తా. దేవతలకు నమస్కారము. వారు సైతము పాడుదైవమునకు లోఁబడినవారుగాన దైవమునకు మ్రొక్కెదను. ఆదైవము కర్మానుసారముగ ఫలము నిచ్చును గాన కర్మకు నమస్కారము. ఫలము కర్మాధీనము గావున దేవతలతోడను దైవముతోడను పనికేమి దేవతలచేత దాఁట శక్యముగాని కర్మమునకే మ్రొక్కెదను

చ. శిథిలత లేనిభక్తి నతి సేయుదు వేల్పుల కాసుపర్వులున్
విధివశవర్తులావిధియు విశ్రుతకర్మఫలప్రదాత య
య్యధికఫలంబు కర్మవశ మట్లగుటం బనియేమి వారిచే
విధి కధికంబు గర్మ మని వేమఱు మ్రొక్కి భజింతుఁ గర్మమున్.

అవ. కర్మముయొక్క ప్రాధాన్యమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. బ్రహ్మా యేన కులాలవన్నియమితో బ్రహ్మాండభాండోదరే
విష్ణుర్యేన దశావతారగహనే క్షిప్తో మహాసఙ్కటే
రుద్రో యేన కపాలపాణిపుటకే భిక్షాటనం సేవతే
సూర్యో భ్రామ్యతి నిత్యమేవ గగనే తస్మై నమః కర్మణే. 92

వ్యా. యదుక్తం విధిరపి న యేభ్యః ప్రభవతీతి తత్ప్రపఞ్చయతి-బ్రహ్మేతి.— యేన కర్మణా కర్త్రా బ్రహ్మా చతుర్ముఖో, బ్రహ్మాండమేవ భాణ్డం - తస్యోదరే, కులాలేన కుమ్భకారేణ తుల్యం కులాలవ, న్నియమితః వివిధవస్తు నిర్మాణకర్మ ణ్యేవ నియోజితః, యేన విష్ణుః కుక్షిస్థాఖిలభువనోఽపి, మహా సంకటేఽతి కృచ్ఛ్రతరే, దశావతారా ఏవ గహానమరణ్యాని-తత్ర క్షిప్తో నిర్దిష్టః, యేన కర్మణా, రుద్రో మృత్యుఞ్జయోఽపీతి భావః, కపాలం బ్రహ్మశిర ఏవ - పాణిపుటకే కరతలస్థభిక్షాహారణోచితభాజనం తత్ర, భిక్షాటనం సేవతే; కపాలస్థభిక్షాన్నం భుఙ్క్తే ఇత్యర్థః, కించ యేన సూర్యోఽపి సకలలోకప్రకాశకోఽపీతి భావః, నియమిత ఇతి శేషః, గగనేఽన్తరిక్షే నిత్యమేవ న తు క్షణమాత్రమపి విశ్రమావకాశ, ఇతి భావః, భ్రామ్యతి పరివర్తతే. * 'వా భ్రాశ' త్యాదినా వికల్పాత్ శ్యన్ప్రత్యయః, తస్మై సకలనియన్త్రే కర్మణే నమః - తథాభూతస్యైవాభివాదనాచిత్యాదితి భావః.

vedantasangraham

టీ. యేన=దేని (కర్మ)చేత, బ్రహ్మా=బ్రహ్మ, బ్రహ్మా...దరే=బ్రహ్మాండ-బ్రహ్మాండము లనెడు, భాండ = కుండలయొక్క, ఉదరే = లోపల, కులాలవత్ = కుమ్మరివలె, నియమితః = ఆజ్ఞాపింపఁబడెనో, యేన, విష్ణుః = విష్ణువు, మహాసంకటే = గొప్పగొప్పయిఱుకటమైన, దశ...గహనే-దశఅవతార = పదియవతారములనెడి, గహనే = అరణ్యములో, క్షిప్తః=త్రోయఁబడెనో, యేన, రుద్రః=శివుఁడు, కపాలపాణిపుటకే = తలపుఱ్ఱె యనెడి పంచపాత్రయందు, భిక్షాఅటనం = బిచ్చమునకుఁ దిరుగుట, సేవతే=చేయుచున్నాఁడో, (యేన) సూర్యః=సూర్యుఁడు, గగనే=ఆకాశమునందు, నిత్యం=ఎల్లప్పుడును, భ్రామ్యతి= సుడియునో, తస్మై = ఆ, కర్మణే = కర్మమునకు, నమః = మ్రొక్కు.

తా. బ్రహ్మ దేనిచేతఁ గుండవలె నుండు బ్రహ్మాండమధ్యమున నుండ నియోగింపఁబడెనో, దేనిచేత విష్ణువు పదియవతారము లెత్తుట యను కష్టమునకుఁ బాల్పడెనో రుద్రుఁడు దేనిచేత పుఱ్ఱెను పాత్రగాఁ గొని బిచ్చగాఁడై దిరిగెనో, దేనిచేత సూర్యుఁడు ఆకాశమున సర్వదా తిరుగుచుండెనో అట్టికర్మకు నమస్కారము.

చ. నలువ కులాలుభంగి నలి ॥ నప్రభవాండమునందు దేనిచే
నిలిచె దశావతారవనసీమ్నిఁ దిక్కుఁడయ్యెఁ మురారి దేనిచేఁ
బెలుచఁ గపాలహస్తుఁడయి ॥ భిక్షుకుఁ డయ్యెఁ బురారి దేనిచే
నల రవి దేనిచేఁ దిరుగు ॥ నాఘనకర్మము వంద్యమే కదా.

అవ. కర్మము సకలనియామక మగుటవలన దాని నమస్కరించి, సకలశ్రేయములకు నిదాన మగుట నయ్యది యవశ్య మాచరింపఁదగిన దని చెప్పుచున్నాఁడు:—

శ్లో. యా సాధూంశ్చ ఖలాన్ కరోతి విదుషో మూర్ఖాన్ హితాన్ ద్వేషిణః
ప్రత్యక్షం కురుతే పరోక్షమమృతం హాలాహలం తత్క్షణాత్,
తామారాధయ సత్క్రియాం భగవతీం భోక్తుం ఫలం వాఞ్ఛితం
హే సాధో వ్యసనైర్గుణేషు విపులేష్వాస్థాం వృథా మాకృథాః. 93

వ్యా.—ఏవం శ్లోకద్వయేన సకలనియామకత్వకథన పూర్వకమభివాదనీయతోపయోగాత్సవ్యయమభివాద్య సంప్రతి బహుశ్రేయోహేతుత్వాత్తస్యోపాదేయతామాహ—యేతి.—యా సత్క్రియా ఖలాంశ్చ దుర్జనానపి, సాధూన్కరోతి, మూర్ఖానజ్ఞానినోఽపి, విదుషః పణ్డితాన్, కరోతి, ద్వేషిణోఽపి, హితాం త్సుహృదః, కరోతి, పరోక్ష మతీన్ద్రియమపి వస్తు, ప్రత్యక్షమిన్ద్రియగోచరం, కురుతే, తథా, హాలాహలం విషమపి, తత్క్షణాత్సద్య ఏ, వామృతం కరోతి - తాదృశసామర్థ్య

Vedanta Sangraham

స్వభావాదితి భావః, అతః హే సాధో సజ్జన నిపుణేతి వా-'సాధుస్సమర్థో నిపుణే వే' తి వైశికాయాం, వాఞ్ఛితమభిలషితం, ఫలం భోక్తుమిచ్ఛసి చేదితి శేషః, భగవతీం తాం, సత్క్రియాం సత్కర్మారాధయ-తస్యాః అశేషఫలదాయకత్వాదితి భావః,కిం తు వ్యసనైః విపులేష్వాపద్భూయిష్ఠేషు, గుణేషు, రజస్తమః ప్రభృతిషు వృథావ్యర్థ,మాస్థామాసక్తిం, మాకృథా మా విధేహి, తస్యాః క్లేశైకఫలకత్వాదితి భావః, కరోతేర్లుఙ్. *నమాఙ్యోగ ఇత్యట్ ప్రతిషేధః.

అత్ర ఖలాదీనాం సాధుత్వాదికగణాశక్యవస్తుకరణరూపో విశేషాలంకారః.

టీ. యా=ఏది (సత్క్రియ), తత్ క్షణాత్=అనిమిషముననే, ఖలాన్ చ=దుష్టులను సైతము, సాధూన్=మంచివారినిఁగా, కరోతి=చేయునో, మూర్ఖాన్ = తెలివిలేనివారిని, విదుషః=పండితులనుగా, (కరోతి), ద్వేషిణః = శత్రువులను, హితాన్ = స్నేహితులనుగా, (కరోతి), పరోక్షం=ఎదుట కనఁబడనిదానిని, ప్రత్యక్షం = ఎదుటఁగనఁబడుదానిఁగా, (కరోతి), తాం = ఆ, సత్క్రియాం భగవతీం = సత్క్రియ యనెడి దేవతను, హేసాధో=ఓసజ్జనుఁడా! వాంఛితం = కోరిన, ఫలం = ఫలమును, భోక్తుం = అనుభవించుటకు, ఆరాధయ=పూజింపుము. వ్యసనైః=ఆపదలచే, విపులేషు-గొప్పవియగు, గుణేషు=గుణములయందు, ఆస్థాం=ఆసక్తిని, మాకృథాః=చేయకుము.

తా. ఓయినేర్పరి! నీవు కోరినకోర్కులను పొందఁ దలఁచితివేని దుర్జనుల సజ్జనులుగను, మూర్ఖుని విద్వాంసునిగను, శత్రువుల మిత్రులుగను, ఇంద్రియాగోచరమును గోచరించుదానిగను, విషము నమృతముగను, జేయఁజాలినసత్కర్మము నారాధింపుము, ఇతర విషయములకయి పాటుపడకుము.

మ. ఖలునిన్ సజ్జనుఁ గాఁగ మూర్ఖజను సంఖ్యావంతునిం గాఁగ దా
యల సన్మిత్రులఁగా నగోచరముఁ బ్రత్యక్షంబుగాఁ బ్రాణహృ
త్కలనం బైనమహావిషం బమృతముం గాఁ జేయు సత్కర్మము
జ్జ్వలనిష్ఠానిధివై భజింపుము వయస్యా వాంఛితార్థాప్తికిన్.

అవ. వృద్ధిక్షయములు గూడ కర్మాధీనములే కాన పుణ్యకర్మను జేసికొను మని యుపదేశించుచున్నాఁడు:—

శ్లో. శుభ్రం సద్మ సవిభ్రమా యువతయః శ్వేతాతపత్రోజ్జ్వలా
లక్ష్మీరిత్యనుభూయతే చిరమను స్యూతే శుభే కర్మణి,

Vedanta Sangraham

విచ్ఛిన్నే నితరామనఙ్గకలహక్రీడాత్రుటత్తన్తుకం
ముక్తాజాలమివ ప్రయాతి ఝటితి భ్రశ్యద్దిశోఽదృశ్యతామ్. 94

వ్యా.—వృద్ధిహాన్యోరప్యేతన్మూలకత్వమేవేత్యాహ—శుభ్రమితి.—చిరం చిరకాలమారభ్యానుస్యూతేఽనువర్తమానేఽపి*'షివు తన్తుసంతానే'ఇతి ధాతోః కర్తరి క్తః. *'ఛ్వోశ్శూడనునాసికే చే'తి ఊఠి యణాదేశః, శుభే కర్మణి పురాకృతవిశేషే సంభవతి సతీత్యర్థః, శుభ్రం సద్మ సౌధాదికం, సవిభ్రమాస్సవిలాసా, యువతయస్తరుణ్యః, శ్వేతాతపత్త్రేణైకశ్వేతచ్ఛత్త్రేణోజ్జ్వలా,లక్ష్మీరాజ్యశ్రీరిత్యేతదఖిలమిత్యర్థః, అనుభూయతేఽనుభుజ్యతే, జన్మాన్తరీయఫలహేతుత్వాత్తస్యేతి భావః, విచ్ఛిన్నే శుభకర్మణి వినష్టే సతి, నితరామతిశయేన, అనఙ్గకలహో రతిరణస్స ఏవ క్రీడా కేళిస్తయా హేతునా త్రుటన్ ఛిద్యమానస్తన్తుర్యస్య తత్తథోక్తం *శేషే కప్ప్రత్యయః, ముక్తాజాలమివ భ్రశ్యత్ స్రస్తత్, సద్మాదికమితి శేషః, ఝటితి ద్రాగ్దిశో యాతి, 'యత్ర యత్ర స్థితం గేహే తత్ర తత్ర వినశ్యతీ'తి న్యాయాదితీతి భావః, దృశ్యతాం విలోక్యతామిత్యర్థః. అన్వయవ్యతిరేకాభ్యాం వృద్ధిహాన్యోరస్యైవ కారణత్వం ద్రష్టవ్యమితి భావః.

టీ. శుభేకర్మణి = మంచికర్మము (పూర్వజన్మమునందలి కర్మ ననుసరించిన యదృష్టవిశేషము), చిరం=బహుకాలము, అనుస్యూతేసతి = కూడగ్రుచ్చఁబడినదిగాఁగా (అనఁగా: ఈజన్మమునఁ దన ననుసరించివచ్చునెడల), శుభ్రం = పరిశుభ్రమైన, సద్మ = ఇల్లు, సవిభ్రమాః=విలాసములతోఁ గూడిన, యువతయః = స్త్రీలు, శ్వేతా...జ్జ్వలా - శ్వేత ఆతపత్త్ర = తెల్లగొడుగుచేత, ఉజ్జ్వలా = ప్రకాశించు, లక్ష్మీః = సంపదయును, (అనఁగా: తెల్లగొడుగు రాజచిహ్నముగను ఏకచ్ఛత్త్రాధిపత్యముగ నేలు రాజ్యలక్ష్మి యని భావము.) ఇతి = అనునది, (శుభ్రంసద్మ ఇత్యాదు లనుట) అనుభూయతే = అనుభవింపఁబడుచున్నది. విచ్ఛిన్నేసతి = (ఆశుభకర్మము) తెగిపోఁగా (నశింపఁగా), నితరాం = మిక్కిలి, అనంగ...న్తుకం-అనంగకలహ=మన్మథయుద్ధ (కతిసరతి) క్రీడచేత, త్రుటత్ = తెగుచున్న, తంతుకం=దారముగల, ముక్తాజాలమివ = ముత్తెపుముత్తమువలె, (ఆమంచి యిల్లు మొదలగునవి) ఝటితి = వెంటనె, దిశః = దిక్కులకు, భ్రశ్యత్ = చెదరిపోయి, అదృశ్యతాం=కనఁబడకుండుటను, ప్రయాతి=పొందుచున్నది.

తా. మంచికర్మ యుండునేని, మంచిమేడలు, విలాసవతులగు జవ్వనులును, ఏకచ్ఛత్త్రాధిపత్యముగల రాజ్యలక్ష్మియు నివి మొదలగునవి కలుగును. ఆసత్కర్మతొలఁగునేని మేడలు మొదలగు సకల సంపదలు

తికేళియందు తెగినముత్యాలపేరులోని ముత్యములవలె నలుగడలం జెదరిపోవును.

న. లలితనికేతనప్రియవిలాసవతీధవళాతపత్రస
ద్విలసితవైభవం బనుభవింపఁబడుఁగా సుకృతానువృత్తిచేఁ
జెలువగుపుణ్యకర్మము నశించిన నంగజసంగరత్రుట
త్కలితగుణోరుమౌక్తికనికాయములట్లు దొలంగు సంపదల్.

అవ. ఏపని చేసినను ముందుగా దానిపర్యవసానమును గనుఁగొని చేయవలయును గాని తొందరపడి చేయఁగూడ దనుచున్నాఁడు:—

శ్లో. గుణవదగుణవద్వా కుర్వతా కార్యమాదౌ
పరిణతి రవధార్యా యత్నతః పణ్డితేన,
అతిరభసకృతానాం కర్మణామావిపత్తే
ర్భవతి హృదయదాహీ శల్యతుల్యో విపాకః. 95

వ్యా.— అథేష్టామాచరణప్రకారమాహ— గుణవదితి.— గుణవద్గుణయుక్త గుణవద్గుణరహితం, వా యత్కార్యజాతం త, త్కుర్వతాఽనుతిష్ఠతా, ఽనేన, పణ్డితేన పరిజ్ఞాత్రా, పరిణతిః పరిపాకావస్థా, యత్నతః అతిప్రయత్నేన - సావధానేనేతి యావత్, అవధార్యాఽనుసంధేయా, యత్నత ఏవ కర్మజాతమారబ్ధవ్యం సమాలోచ్య పరిణతిపర్యన్తమిత్యర్థః, అన్యథాఽనర్థమాహ—అతిరభసకృతానాం సహసాఽనుష్ఠితానాం, కర్మణాం గుణవతాం వేతి శేషః, ఆవిపత్తేర్నిష్పత్తిపర్యన్తం * కల్పాదాఙో సమాసః - వి పూర్వాత్పద్యతేర్నిష్పత్త్యర్థత్వముపసర్గవశా-ద్ధాతూనా నేకార్థత్వాదిత్యవగన్తవ్యం, హృదయదాహీ మనస్సంతాపకారీ, కుత? శ్శల్యతుల్యః ల్యప్రాయో, విపాకః పరిపాకదశా, భవతి; అతస్సావధానేనైవ కర్మజాతమారమ్భణీయం, తథాభూతస్యైవ చిత్తసమాధాయకత్వాదితి భావః.

టీ. గుణవత్ (వా) = గుణముగలది (గాని), అగుణవత్ = గుణములేనిదిగాని, ార్యం = (ఒకానొక)పనిని, కుర్వతా=చేయునట్టి, పండితేన=వివేకిచేత, పరిణతిః = పరిపాకము, ఆదౌ = మొదట, యత్నతః = పూనికతో, అవధార్యా = ఆలోచింపఁదగినది, లేదేని యనర్థము వచ్చు ననుచున్నాఁడు.—)అతి...తానాం - అతిరభస = మిక్కిలి ొందరతో, కృతానాం=చేయఁబడిన, కర్మణాం=పనులకు, ఆవిపత్తేః = (తాను) చచ్చు కు, శల్యతుల్యః = ములికితోఁ బోలినదై, హృదయదాహీ = మనస్సును గాల్చునట్టి, పాకః = విపరీతఫలము, భవతి = కలుగును.

తా. పండితుఁ డగువాఁడు మంచిదో చెడ్డదో యగు నొకకార్యమును చేయఁ బూనునేని ప్రయత్నముగ నాలోచింపవలయును. అట్లుగాక అతిత్వరగ ఆలోచింపక చేసినకార్యములయొక్క ఫలితము మరణపర్యంతము శల్యమువలె బాధించును.

తే. సగుణనిర్గుణ కార్యముల్ ౯ సలుపు సుమతి
సేత పరిణతిఁ గడుఁ బ్రతీ ౯ క్షింపఁ దగును
బరుపకర్మవిపాకంబు ౯ ఫలముదనుక
హృదయము దహించు శల్యంబు ౯ రీతి జగతి.

అవ. కర్మభూమిని బుట్టియుఁ గర్మ నాచరింపనినరుఁడు పరమమూఢుఁ డను చున్నాఁడు:

శ్లో. స్థాల్యాం వైదూర్యమయ్యాం పచతి తిలఖలం చాన్దనైరిన్ధనౌఘైః
సౌవర్ణైర్లాఙ్గలాగ్రైర్విలిఖతి వసుధామర్కతూలస్య హేతోః,
ఛిత్త్వా కర్పూరఖణ్డాన్ వృతిమిహ కురుతే కోద్రవాణాం సమన్తాత్
ప్రాప్యేమాంకర్మభూమిం న భజతి మనుజో యస్తపో మన్దభాగ్యః.

వ్యా.—అతస్తత్కర్మానుష్ఠాతుః దుర్మేధస్కతామాహ—స్థాల్యామితి.—సమనుజః ఇహ లోకే - విదూరాత్ప్రభవతి వైదూర్యం వాలవాయజమణిః - ని. 'వైదూర్యం వాలవాయజ మి' త్యమరః* 'విదూరాఞ్ఞ్యః' ఇతి ఞ్యప్రత్యయః - అత్ర విదూరశబ్దో వాలవాయస్యాదేశః పర్యాయో వాత్రోపచరితో వా - తేన 'వాలవాయాద్గిరేరసౌ ప్రభవతి - న విదూరాన్నగరాత్ - తత్ర సంస్కృతో' ఇత్యాక్షేపః ప్రత్యుక్తః-

'వాలవాయో విదూరం చ ప్రకృత్యన్తరమేవ వా,
నవైతత్రేతి చేద్బ్రూయాజ్జిత్వరీవదుపాచరేత్.'

వైదూర్యమయ్యాం వైదూర్యమణివికారాయాం * వికారార్థే మయట్; స్థాల్యాం పాత్రే, చాన్దనైశ్చన్దనతరుసంబన్ధిభిః, రిన్ధనౌఘైః కాష్ఠభారైః, తిలఖలం తిలపిష్టం, పచతి, తథా, సౌవర్ణైస్సువర్ణవికారైః, ర్లాఙ్గలాగ్రైః ర్హలముఖైః, రర్కతూలస్య హేతోరర్కాఖ్యవృక్షతూలార్థమిత్యర్థః. *'షష్ఠీ హేతుప్రయోగే' ఇతి షష్ఠీ, వసుధాం భువం, విలిఖతి కర్షతి, తథా కర్పూరఖణ్డాన్ కర్పూరకదళీకాండాం, శ్ఛిత్త్వా, కోద్రవాణాం కోరదూషాఖ్యసస్యవిశేషాణాం-ని. 'కోరదూష స్తు కోద్రవ' ఇత్యమరః, సమన్తాత్సర్వతోఽధికమిం

vedanta. Sangraham

త్యర్థః, వృతిమావరణం, కురుతే, కోఽసావీదృశో దుర్భగ ఇత్యాశఙ్కాయామాహ—

ఇమాం కర్మభూమిం కర్మాచరణయోగ్యభూమిం, ప్రాప్య మన్దభాగ్యో మనుజ, స్తపశ్చాన్ద్రాయణాది, కర్మ, న భజతి న సేవతే, స ఇతి సంబన్ధః; వైదూర్యపాత్రే తిలపిష్టపచనాదిప్రాయం కర్మ భువ్యస్యాం తపోననుష్ఠాన మిత్యర్థ అతస్సర్వథా సత్కర్మానుష్ఠేయం శ్రేయస్కామేనేతి తాత్పర్యమ్.

అత్ర యస్తపో న భజతి స తిలఖలం పచతీత్యాది విశిష్టభజన పచనాద్యోర్వాక్యార్థయోర్నిర్దిష్టైకత్వాసంభవాత్సాదృశ్యలక్షణాయామసంభవద్వస్తుసంబన్ధో వాక్యార్థవృత్తిర్నిదర్శనాభేద ఇత్యేతత్సర్వం మూర్ఖపద్ధతౌ వ్యాఖ్యాతమితీహోపరమ్యతే.

టీ. ఇమాం=ఈ, కర్మభూమిం=కర్మలుచేయఁదగిన ప్రదేశమును, ప్రాప్య=పొంది, మందభాగ్యః = అదృష్టహీనుండైన, యః మనుజః = ఏమనుష్యుఁడు, తపః = తపస్సును, న భజతి = చేయఁడో, సః = అతఁడు, వైడూర్యమయ్యాం = వైడూర్యమణులతోఁ జేయఁబడిన, స్థాల్యాం=పాత్రమం, చాందనైః = చందనసంబంధములైన, ఇంధనౌఘైః= కట్టెలమొత్తముతో, తిలఖలం = తెలికపిండిని, పచతి = వండును; సౌవర్ణైః = బంగారు సంబంధమునవైన, లాంగల అగ్రైః=నాఁగేటికఱ్ఱలతో, అర్కతూలస్య హేతోః=జిల్లేడు ప్రత్తినిమిత్తమై, వసుధాం = భూమిని, విలిఖతి=దున్నును; కర్పూరఖండాన్=కర్పూర వృక్షముల బోదెలను, ఛిత్వా=నఱికి, కోద్రవాణాం=అరికపైరుయొక్క, సమంతాత్ = చుట్టును, వృతిం=కంచెను, ఇహ=ఇచట, కురుతే=చేయును.

తా. కర్మభూమి యగు ఈభరతఖండమున జన్మించియు ఎవఁడు తపము నాచరింపఁడో అట్టిభాగ్యహీనుఁడు వైడూర్యమణిచేత నిర్మింపఁబడిన వంటకుండయందు మంచిగంధపుకట్టెలతో తెలికపిండిని వండువానితోడను, జిల్లేడువేరుకొఱకు బంగారునాఁగలితో భూమిని దున్నువానితోడను, కర్పూరపుటరంటుల నఱికి వానితో ఆళ్లకు కంచెవేయువానితోడను సమానుఁ డగును.

మ. చెలు వారత్నఘటంబునం దతఁడు సు శ్రీఖండఖండంబులం
దిలపిణ్యాకము వండె నారుగల క ర్థిన్ సప్తపర్ణావృతుల్
నిలిపెన్ జిల్లెడుదూదికై పుడమి దు న్నెన్ బైఁడినాఁగేళ్ల ని
మ్ములఁ గర్మక్షితిఁ బుట్టి యెవ్వఁడు దపం బుల్ సేయఁ డప్రాజ్ఞతన్.

Vedanta Sangraham

అవ. పుణ్యకర్మమే సఫలముగాని యన్యముగా దనుచున్నాఁడు:—

శ్లో. నైవాకృతిః ఫలతి నైవ కులం న శీలం
విద్యాపి నైవ నచ యత్నకృతాపి సేవా,
భాగ్యాని పూర్వతపసా ఖలు సఞ్చితాని
కాలే ఫలన్తి పురుషస్య యథైవ వృక్షాః. 97

వ్యా. పుణ్యవిశేష ఏవ సఫలం న త్వన్యదిత్యాహ—నేతి.—ఆకృతిరాకార సంపత్తిరేవ, న ఫలతి ఫలకారణం న భవతీత్యర్థః, కులం సద్వంశో వా, నైవ ఫలతి శీలం సత్స్వభావో వా, న ఫలతి, విద్యాఽపి వేదవేదాఙ్గశాస్త్రికాఽపి, నైవ ఫలతి, యత్నకృతా ప్రయత్నానుష్ఠితా, సేవా రాజాదిపరిచర్యా చ, న ఫలతి, కిం తు పూర్వతపసా పురాకృతసుకృతేన సంచితాని సంపాదితాని, పురుషస్య సంబన్ధీని, భాగ్యాని, వృక్షా యథా వృక్షా ఇవేత్యర్థః - 'ఇవవద్వా యథా శబ్దా' వితి దణ్డ్యాచార్యానుశాసనాత్, కాలే పరిపాకసమయ ఏవ, ఫలన్తి ఖలు, తపోజనితభాగ్యవిశేషవ్యతిరేకేణ ఫలజనకం న కించిదస్తీత్యర్థః.

టీ. ఆకృతిః = రూపము (చక్కఁదనము), న ఏవ ఫలతి = ఫలింపనే ఫలింపదు. కులం = (మంచి)జాతియు, నైవ (ఫలతి), శీలం=(మంచి) నడవడియు, న (ఏవఫలతి), విద్యా అపి=చదువుగూడ, నైవ (ఫలతి), యత్నకృతా = పూనికతోఁ జేయఁబడిన, సేవా అపి=కొలువును, నచ (ఏవఫలతి), (ఇంక నే మన:) పూర్వతపసా=మునుపటి తపస్సుచే, సంచితాని = కూడఁబెట్టఁబడిన, పురుషస్య = మనుజునియొక్క, భాగ్యాని = పుణ్యములు, వృక్షాః యథా=చెట్లవలె, కాలే ఏవ = (పరిపాక)సమయమునందే, ఫలంతి ఖలు=ఫలించుచున్నవి గదా?

తా. పురుషునకు ఆకారముగాని కులముగాని స్వభావముగాని విద్యగాని ప్రయత్నపూర్వకముగ చేసినసేవగాని ఫలము నొసంగవు. పూర్వకృతమయినతపస్సువలనఁ గలిగినభాగ్యమే వృక్షములవలె కాలమునకు ఫలము నొసంగును.

తే. రమ్యరూపంబు విద్యయు ॥ రాజసేవ
కులము శీలంబుఁ జాలవు ॥ ఫల మొసంగఁ
బూర్వపుణ్యసంచితభాగ్య ॥ ములు ఫలించుఁ
గాలమునఁ బనసాదివృ ॥ క్షముల కరణి.

శ్లో. మజ్జత్వమ్భసి యాతు మేరుశిఖరం శత్రూన్ జయత్వాహవే
వాణిజ్యం కృషిసేవనాది సకలా విద్యాః కలాః శిక్షతామ్,
ఆకాశం విపులం ప్రయాతు ఖగవత్కృత్వా ప్రయత్నం పరం
నాభావ్యం భవతీహ భాగ్యవశతో భావ్యస్య నాశః కుతః? 98

వ్యా.—సర్వథాఽపి భావ్యభావినోరావశ్యకత్వం కర్మవశాదేవేత్యాహ— మజ్జత్వితి. అమ్భసి, మజ్జతు మగ్నో భవతు - జలస్తమ్భాదినేతి భావః; మేరుశిఖరం, యాతు గచ్ఛతు - యోగానుసంధానాదినేతి భావః, ఆహవే యుద్ధే, శత్రూన్ జయతు, వాణిజ్యం క్రయవిక్రయాది, కృషిః కర్షణం - సేవనం - పరిచర్యా-దౌత్యాదినేతి భావః-తే కృషిసేవనే చ-తథా సకలాః సమస్తాః, విద్యాః వేదవేదాఙ్గాదయః-

'అఙ్గాని వేదాశ్చత్వారో మీమాంసాన్యాయవిస్తరః,
పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతాశ్చతుర్దశ.'

ఇత్యేతాశ్చతుర్దశవిద్యాః, కళా ఇతిహాసాగమప్రభృతీశ్చతుష్షష్టికళాః శిక్షతామ్ అభ్యస్యతు, తథా, పరముత్కృష్టం, ప్రయత్నం పాదుకాసిద్ధ్యాత్మకం, కృత్వా ఖగవత్పక్షితుల్యం, విపులమాకాశం ప్రయాతు, తథాఽపి కర్మవశతో ధర్మాధర్మాత్మకకర్మవశాదిహాస్మిన్ లోకే, అభావ్యమభావి, ఫలం న భవతి, తథా భావ్యస్యావశ్యమ్భావినః ఫలస్య, నాశః కుతః? తస్య బ్రహ్మణాఽపి నివారయితుమశక్యత్వాత్ - యద్భావి తద్భవత్యేవ యదభావి న తద్భవే' దితి న్యాయాదితి భావః. అత్రామ్భోమజ్జనాదీనాం చతుష్షష్టికళాస్వేవాన్తర్భూతత్వమవగన్తవ్యం, తాశ్చ కళా మదీయ శృఙ్గాటకే సంఖ్యాతాస్తత్రైవ ద్రష్టవ్యా ఇతీహోపరమ్యతే.

టీ. (పురుషుఁడు), అంభసి=నీటియందు, మజ్జతు = మునుఁగునుగాక! మేరుశిఖరం=మేరువు నెత్తమును, యాతు=పోవుఁగాక! ఆహవే=యుద్ధమునందు: శత్రూన్ = శత్రువులను, జయతు=గెలుచునుగాక! వాణిజ్యం = వర్తకమును, కృషిసేవనేచ=సేద్యమును కొలువును, సకలాః=సమస్తములైన, విద్యాః = (వేదమున్నగు) చదువులను, కలాః = (ఇతిహాసాది) చతుష్షష్టికళలను, శిక్షతాం = నేర్చునుగాక! పరం = గొప్ప, ప్రయత్నం=ప్రయత్నమును, కృత్వా=చేసి ఖగవత్=పక్షివలె, విపులం=విశాలమైన, ఆకాశం=ఆకాశమునుగూర్చి, ప్రయాతు = పోవుఁగాక! (ఏపని చేసినను) భాగ్యవశతః=పుణ్యవశమువలన, ఇహ=ఈలోకమందు, అభావ్యం=కలుగఁదగనిది, న భవతి=కలుగదు. భావ్యస్య=కలుగవలసినదానికి, నాశః=నాశము, కుతః=ఎక్కడిది?

తా. వర్తకముచేయుట, పైరుపెట్టుట, కొలువుకొలుచుట మొదలగు పనులెన్ని చేసినను, ఎన్నివిద్యలు నేర్చినను, ఎంతకష్టపడినను

vedanta sangraham

అదృష్టము లేక యేమాత్రఫలమును గలుగదు, మంచి యదృష్టము గలిగినయెడల వానికి ఫలము గలుగనీయక యడ్డపడుటకు నెవరికిని సాధ్యము గాదు.

చ. సలిలముఁ జొచ్చినం గనక శైలముఁ జేరిన వైరివీరులం
గెలిచిన రాజసేవఁ దిల కించిన వేదము లభ్యసించినం
గళలలెల్లం గెల్లంగిన ఖగత్వము దాల్చినఁ గర్మనిఘ్నతా
కలన నభావ్య మైన పని గాదు వినాశము లేదు భావికిన్.

అవ. ఆపదలయందు సైతము పూర్వపుణ్యమే రక్షించు ననుచున్నాఁడు:—

శ్లో. వనే రణే శత్రుజలాగ్నిమధ్యే మహార్ణవే పర్వతమస్తకే వా,
సుప్తం ప్రమత్తం విషమస్థితం వా రక్షన్తి పుణ్యాని పురాకృతాని.

వ్యా.—అతిసంకటస్థస్యాపి ప్రాచీనపుణ్యసద్భావే తు న క్షతిరిత్యాహ—వన ఇతి.—అయం తు స్పష్టార్థః.

టీ. వనే=అడవియందు, రణే=యుద్ధమునందు, శత్రు...మధ్యే-శత్రు = పగవారియొక్కయు, జల=నీటియొక్కయు, అగ్ని=నిప్పుయొక్కయు, మధ్యే=నడుమను, మహార్ణవే=పెద్దసముద్రమునను, పర్వత మస్తకేవా=కొండశిఖరమునఁగాని, సుప్తం = నిద్రించువానిని, ప్రమత్తం=ఒడలుదెలియనివానిని, విషమస్థితంవా = ఆపదలయందున్న వానినిగాని, పురాకృతాని = పూర్వమందుఁ జేయఁబడిన, పుణ్యాని = పుణ్యములు, రక్షంతి=రక్షించును.

తా. పురుషుని అడవియందును, యుద్ధమునందును, శత్రువుల మధ్యను, నీళ్లలోను, నిప్పునను, మహాసముద్రమునను, కొండచివరను, నిదురలోను, కైపులోను, అపాయమునను పురాకృతసుకృతములు కాపాడును.

క. కాననమున రణమున సలి, లానలరిపుమధ్యమున మహాబ్ధి నగాగ్ర
స్థానమున మత్తునిద్రితుఁ, బూనికతోఁ బూర్వపుణ్యము లురక్షించున్.

అవ. వేయేల? పుణ్యవంతుఁ డెచ్చటనేని సర్వసౌఖ్యముల నొందుచున్నాఁడు.—

శ్లో. భీమం వనం భవతి తస్య పురం ప్రధానం
సర్వో జనః సుజనతాముపయాతి తస్య,
కృత్స్నా చ భూర్భవతి సన్నిధిరత్నపూర్ణా
యస్యాస్తి పూర్వసుకృతం విపులం నరస్య. 100

వ్యా.—కిం బహునా, సుకృతినస్తావత్సర్వమప్యానుకూల్యమేవ ప్రయాస్తీతి నిగమయతి.—భీమమితి.—యస్య పుంసః, భీమం హింస్రాదిప్రాచుర్యేణ భయఙ్కరం, వనమరణ్యానీ కర్తృ, ప్రధానం నియతం, పురం, భవతి, తద్వదశేషభోగసాధనం భవతీత్యర్థః, తస్య సర్వోఽశేషోఽపి, జనః, స్వజనతాం కింకరతాం, ముపయాతి, తస్య కృత్స్నా చతుస్సముద్రాన్తా, భూః,సన్నిధిభిస్సమీచీనైః రత్నైశ్శర్మపద్మాదినవనిధానైర్నిక్షేపైర్వా-రత్నైః శ్రేష్ఠవస్తుభిశ్చ - పూర్ణా భవతి, సమస్తఫలాని ప్రసూత ఇత్యర్థః, కస్యేత్యత ఆహ—యస్య, నరస్య, విపులం బహుళం, పూర్వసుకృతం పురాకృతసత్కర్మ సంజాతం పుణ్యం,మస్తి వర్తతే తస్యేతి సంబన్ధః, అతస్సత్కర్మాచరణతత్పరేణైవ భవితవ్యం శ్రేయస్కామేనేతి సందర్భాభిప్రాయః.

టీ. యస్య=ఏ, నరస్య - పురుషునకు, విపులం = విస్తారమైన, పూర్వసుకృతం = పురాకృతపుణ్యము, అస్తి = కలదో, తస్య = అతనికి, భీమం = భయంకరమైన, వనం = అరణ్యము, ప్రధానంపురం = ప్రధానపట్టణము, భవతి=అగును. తస్య = అతనికి, సర్వః జనః = లోకమంతయు, సుజనతాం = సౌజన్యమును, (పాఠాం - స్వజనతాం = బంధుభావమును.) ఉపయాతి=పొందును. కృత్స్నాచ=సమస్తమైన, భూః చ =భూమియు, సన్ని...పూర్ణా-సన్నిధి=మంచినిధులతోడను, రత్న=మణులతోడను, పూర్ణా=నిండినది, భవతి=అగును.

తా. ఎవనికి తొలుత సంపాదింపఁబడిన యనల్పమైన పుణ్య ముండునో, వానికి భయంకరమైన యడవియును భోగార్హ మగునగర మగును. పెఱవారెల్లరును బంధువు లగుదురు. భూమియంతయు రత్నపు గనులతోడను మంచివస్తువులతోడను నిండినదై యుండును.


తే. భువనమునఁ బూర్వసంభృత ♦ పుణ్యరాశి
యగుచు నుదయంబు గాంచిన♦సుగుణనిధికి
వనము పుర మగుఁ బరు లాత్మ♦జనము లగుదు
రవని నిధిరత్నపరిపూర్ణ ♦ యయి ఫలించు.

ఇది నీతిశతకమునందు కర్మపద్ధతివర్ణన మను పదవదశకము.

మ. యమునానీలసరోజసౌరభరసవ్యాసంగిభృంగీకులో
పమకంఠద్యుతిలిప్తశేషభుజగప్రాలంబజాంబూనదా
ద్రిమహాకార్ముకరూఢగాఢపదమౌర్వీసంప్రయుక్తత్రివి
క్రమశాతాంబకపాతితాంబరచరక్రవ్యాత్పురాట్టాలకా.

క. సుమనోనాయక సంభృత
సుమనోర్చిత పదబిసప్రసూన భవానీ
సుమనోహార సురనిర్ఝర
సుమనోదామార్ద్ర జటాజూటోద్దేశా.

నీతిశతకము సమాప్తము.



Vedanta. Sangraham

శ్రీ ర స్తు

భర్తృహరిసుభాషితము

శృంగారశతకము



అవతారిక. శ్రీమద్రాజర్షిశ్రేష్ఠుఁ డగుభర్తృహరి శృంగారరసానుభవము గూడ నీతిపూర్వకముగాఁ జేయఁదగినదికాని, దానికి విరుద్ధముగాఁ జేయరా దని తెలియఁ జేయుచు, మొదట నీతిబోధకై నీతిశతకమును రచించి పిదప శృంగారరస మనుభూతమై, యనంతరమున వైరాగ్యము గలిగించుటకు హేతు వగు నని యెంచి, మొదట శృంగార శతకమును వర్ణించి తర్వాత వైరాగ్యశతకమును వర్ణింపఁగల నని మనంబున నెంచి, శృంగారశతకమును బ్రారంభింపఁ గోరినవాఁడై శృంగారరసమునకు మన్మథుఁడు ముఖ్యుఁ డగుటవలన మొదట మన్మథనమస్కారరూప మైనమంగళమును జేయుచున్నాఁడు:—

శ్లో. శమ్భుస్స్వయమ్భుహరయో హరిణేక్షణానాం
యేనాక్రియన్త సతతం గృహకర్మదాసాః,
వాచామగోచరచరిత్రవిచిత్రితాయ
తస్మై నమో భగవతే మకరధ్వజాయ. 1

వ్యా.—శంభ్వితి—అత్ర స్వయంభుశబ్దస్య శమ్భుశబ్దవదౌణాదికడుప్రత్యయాన్తత్వమవగన్తవ్యమ్ - న తు * 'భువస్సంజ్ఞాన్తరయోః క్విబి' తి క్విప్ప్రత్యయాన్తత్వమ్ - అన్యథా 'స్వయంభూర్దేవోఽసా' విత్యాదావివ దీర్ఘప్రసఙ్గాత్, తథా చ, యేన మకరధ్వజేన, శమ్భు స్వయమ్భు హరయః హర విరిఞ్చి మురారయః సంహారసృష్టి స్థితి కర్తృత్వేన సకలభువనాధీశ్వరా అపీతి భావః, హరిణేక్షణానాం హరిణవన్మనోహరలోచనానాం పార్వతీ సరస్వతీ శ్రీ దేవీనాం. సతతమ్*'సమోవా హిత తయో రి' తి వచనాత్ సమో మకారస్య లోపః, గృహే కుమ్భదాసాః జలకుమ్భభారవాహక భృత్యాః, అక్రియన్త తాసు తాదృక్ప్రేమముత్పాద్య తథా విధేయాకృతా ఇత్యర్థః, కిముతాన్య ఇతి భావః.*కృఞః కర్మణి లఙ్ తఙ్ -అర్ధనారీశ్వరత్వాచ్చ శమ్భోః, స్వయమ్భువశ్చ సరస్వతీ నికేతనీకృతముఖత్వాత్ః హరేర్వక్షఃస్థలస్థాపితలక్ష్మీకత్వాచ్చైవముక్తమిత్యవగన్తవ్యమ్, అత ఏవ, వాచామగోచరమవాఙ్మానసగోచరం - యచ్చరిత్రం మాహాత్మ్యమ్ - తేన విచి

Vedanta Sangraham

త్రవత్కృతో విచిత్రితః - తస్మై అత్యన్తాశ్చర్యకారకాయేత్యర్థః. ని. 'విస్మయోఽద్భుత మాశ్చర్యం చిత్ర మి'త్యమరః. * విచిత్రశబ్దా 'త్తత్కరోతీ'తి ణ్యన్తాత్కర్మణి క్తః-ణా విష్ఠవద్భావే విస్మితో'ర్లుక్, భగవతే సకలలోకారాధ్యాయ-యద్వా-చతుర్వ్యూహమధ్య ప్రవిష్టత్వాత్ప్రద్యుమ్నరూపేణ భగవత్పుత్రత్వాద్వా తద్రూపాయేత్యర్థః.

'ఆత్మావై పుత్ర నామాసి.'

'పతిర్జాయాం ప్రవిశతి గర్భో భూత్వా స్వమాతరమ్,

తస్యాం పునర్నవో భూత్వా దశమే మాసి జాయత.'

ఇత్యాది శ్రుతేః, తస్మై మకరధ్వజాయ మకరకేతనాయ కామదేవసార్వభౌమాయ, నమః. *'నమస్స్వస్తీ' త్యాదినా చతుర్థీ వసన్తతిలకావృత్తమ్.

టీ. శమ్భుస్వయంభుహరయః = శివ-బ్రహ్మ-విష్ణువులు, యేన=ఎవని (మన్మథుని) చేత, హరిణ ఈక్షణానాం = లేడికన్నులవంటి కన్నులు గలస్త్రీలకు (పార్వతీసరస్వతీ లక్ష్ములకు), సతతం=ఎల్లపుడు, గృహకర్మదాసాః = ఇంటిపని బానిసవాండ్రుగా, అక్రియంత=చేయఁబడిరో, వాచా... తాయ - వాచాం = వాక్కులకు, అగోచర = అందని, చరిత్ర=పనులచేత, విచిత్రితాయ = చిత్రంపఁబడిన, తస్మై=ఆ, మకరధ్వజాయభగవతే= మన్మథదేవునికొఱకు, నమః=దండము.

తా. ఒకటి చేయుటకును, ఒకటిచేయకుండుటకును, చేసినదానిని మఱియొక్కవిధంబుగాఁ జేయుటకును జాలినవార లయినను, బ్రహ్మవిష్ణు శివులను ఏ మన్మథుఁడు మృగాక్షులగు కాంతలయొక్క పనివాండ్ర నుగా నెల్లప్పుడు చేసెనో అట్టి యనిర్వాచ్య మైన వింత యగు చరిత్ర గలవాఁడు గనుక నైశ్వర్యవంతుఁ డగు పూవిల్తునికి నమస్కారము. (అని కృతికర్త మన్మథునికి నమస్కారము గావించెను. ఈశ్వరుఁడు పార్వతిని తనయర్ధాంగమున నుంచుకొని యుండుటచేతను, విష్ణువు లక్ష్మినిఁ దనఱొమ్ముననే దాల్చియున్నందునను, బ్రహ్మ సరస్వతిని తన వాక్కునందే యుంచుకొనియుండుటచేతను ఈప్రకారము వర్ణింపఁ బడినది.)

ఉ. శంకరపద్మగర్భమురశాసనులన్ భువనేశులన్ నిరా
తంకధృతిన్ మృగాక్షులకు ౹ దాసులఁ జేసినమేటికిం గురం
గాంకవసంతమిత్త్రునకు ౹ నంజలిఁ జేసెద వాగతీతని
శ్శంకచరిత్రచిత్రునకు ౹ షడ్గుణహారికి శంబరారికిన్.

స్త్రీ ప్ర శం స

అవ. ఆలంబనవిభావము లగు స్త్రీపురుషులలో స్త్రీలు ప్రధాన లగుటవలన బందొమ్మిదిశ్లోకములతో స్త్రీప్రశంసను జేయఁబూని మొదట స్త్రీలు చిఱునగవు మొదలగు వానిచేఁ బురుషులను వశపఱచుకొందు రని చెప్పుచున్నాఁడు:—

శ్లో. స్మితేన భావేన చ లజ్జయా భియా
పరాఙ్ముఖైరర్ధకటాక్షవీక్షణైః,
వచోభిరీర్ష్యాకలహేన లీలయా
సమస్తభావైః ఖలు బన్ధనం స్త్రియః. 2

వ్యా.—తత్ర ఆలమ్బనవిభావయోః స్త్రీపురుషయోర్మధ్యే స్త్రీణాం ప్రశస్తత్వా దేకోనవింశత్యాశ్లోకైః ప్రథమం స్త్రీప్రశంసాం చికీర్షుస్తత్రాదౌ తావత్తాసాం బన్ధనహేతుత్వమాహ— స్మితేనేతి —స్మితేన యౌవనాదిమదవికారజనితాకస్మికమన్దహాసేన- 'ఆకస్మికం తు హసితం యౌవనాదివికారజమి'తి వచనాత్ - బాల్య యౌవన సంధా వుత్పన్నః శృఙ్గారవిషయః ప్రథమాన్తఃకరణవికారో భావస్తేన చ - తదుక్తం—

చిత్తస్య వికృతిః సత్త్వం వికృతేః కారణే సతి,
తతోఽల్పా వికృతిర్భావో 'బీజస్యాదివికారవత్.' ఇతి-

'హావేనే' తి పాఠే 'ఈషద్దృష్టవికారాస్స్యాద్భావో హావః ప్రకీర్తిత' ఇత్యుక్తలక్షణేన చేష్టావిశేషేణ చ, లజ్జయా కుచకుమ్భదోర్మూలాచ్ఛాదనవదనవినమనదరనిమీలితనయనత్వానుభావక మనస్సంకోచనరూప వ్రీడయా చ -'చేతస్సంకోచనం వ్రీడానఙ్గరాగస్తవాదిభి రి' తి లక్షణాత్, భియా, ఆకస్మికభయజనితత్రాసేనేత్యర్థః. తదుక్తమ్— 'ఆకస్మికభయాచ్చిత్తక్షోభస్త్రాసః ప్రకీర్తితః' ఇతి, లజ్జయా గుణైరితి పాఠే ఆసామేవాలమ్బనభూతానాం రూపయౌవనాదిగుణై రిత్యర్థః - 'ఆలమ్బనగుణోరూప యౌవనాదిరుదాహృతః' ఇత్యుక్తత్వాత్, పరాఙ్ముఖైః హ్రియార్ధాస్ఫుటప్రాసారిభి రిత్యర్థః అర్ధకటాక్షవీక్షణైః అసమగ్రాపాఙ్గావలోకనైశ్చ-కటాక్షలక్షణంతు-సంగీతరత్నాకరే—

'యద్గతాగతవిశ్రాన్తవైచిత్ర్యేణ వివర్తనమ్,
తారకాయాః కళాభిజ్ఞాస్తత్ కటాక్షం ప్రచక్షతే.' ఇతి-

వచోభిశ్శుకకోకిలమధురతరమృదులాలాపైశ్చ, ఈర్ష్యయా పరోత్కర్షాసహనరూపాసూయయా,—యః కలహస్తేన చ- పరోత్కర్షాసహిష్ణుత్వ మీర్ష్యాం ప్రాహుర్మనీషి

vedanta.Sangraham

ణః' ఇతి లక్షణాత్-యద్వా-ఈర్ష్యయా కలహేన ప్రణయకలహేన చేతి ద్వన్ద్వైకవద్భావః.*'సర్వో ద్వన్ద్వో విభాషైకవద్భవతీ' త్యనుశాసనాత్, లీలయా వాగాదిభిః ప్రియానుకరణరూపవిలాసవిశేషేణ చ-'లీలా ప్రియానుకరణం వాగ్భిర్గత్యాఽథచేష్టయే' తి లక్షణాత్, కిం బహునా ? సమస్తభావైః స్తమ్భరోమాఞ్చస్వేదాదిసాత్త్వికభావైః హర్షౌత్సుక్యావహిత్థాదిసఞ్చారిభావైశ్చేత్యర్థః, స్త్రియః బన్ధనం ఖలు, పుంసాం సంసారబన్ధహేతవః ఖల్విత్యర్థః, లిఙ్గవచనవ్యత్యయో నిత్యనపుంసకత్వేన జాత్యభిప్రాయేణ చ- 'వేదాః ప్రమాణమ్' ఇతి వద్ద్రష్టవ్యః;

అత్ర స్మితకటాక్షాలాపాః అనుభావాః - 'కార్యభూతోఽనుభావస్స్యాత్కటాక్షాదిశ్శరీరజ' ఇత్యుక్తత్వాత్, లజ్జాభయేర్ష్యాః సంచారిభావాః, భావలీలే శృఙ్గారచేష్టావిశేషౌ, ఇతి ద్రష్టవ్యమ్ - తదుక్తమ్.—

'భావో హావశ్చ హేలా చ మాధుర్యం ధైర్యమిత్యపి.
లీలా విలాసో విచ్ఛిత్తిర్విభ్రమః కిలకిఞ్చితమ్.
మోట్టాయితం కుట్టమితం బిబ్బోకో లలితం తథా,
కుతూహలం చ చకితం విహృతం హాస ఇత్యపి.
ఏవం శృఙ్గారచేష్టాస్స్యురష్టాదశవిధా మతాః.' ఇతి-

ఈదృశసాధనసంపన్నానాం స్త్రీణాం బన్ధహేతుత్వం కిం వక్తవ్యమితి భావః. తథా చైతాసాం శృఙ్గారనాయికానాం మధ్యే భావలజ్జాభయవత్యో ముగ్ధాః, స్మితార్ధకటాక్షమధురాలాపవత్యో మధ్యమాః, ఈర్ష్యాకలహలీలావత్యః ప్రౌఢా, శ్చేతి వివేకః.

'ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా,
లజ్జామన్మథమధ్యస్థా మధ్యా మోదితయౌవనా
స్మరమన్దీకృతవ్రీడా ప్రౌఢా సంపూర్ణయౌవనే' తి.

వంశస్థవృత్తమ్.

టీ. స్మితేన=(యౌవనాదిమదవికారములచే నాకస్మికముగ జనించిన) చిఱునగవు చేత, భావేన=భావముచేతను, (భావ మనఁగా: బాల్యయౌవన దశలసంధిలో మొట్ట మొదట శృంగారవిషయమున జనించినమనోవికారము.) లజ్జయా = (స్తనములను బాహుమూలమును గప్పుకొనుట, తలవంచుట, కొంచెముగ కనులుమూయుట మొదలగు చేష్టలచే మనస్సంకోచము గలిగించు) సిగ్గుచేతను, భియా=(ఆకస్మికమగు) బెదరు చేతను, పరాఙ్ముఖైః = (సిగ్గుచే) పెడమొగమైన, అర్ధకటాక్షవీక్షణైః=సగముక్రేగంటి చూపులచేతను, వచోభిః=(చిలుక కోయిల మున్నగువాని కలకలపుపలుకులవంటి) పలు

Vedanta.Sangraham

కలచేతను, ఈర్ష్యాకలహేన-ఈర్ష్యా=ఇతరులగొప్పను సహింపమిచేఁ గలిగిన, కలహేన = పోట్లాటచేతను, లీలయా = (ప్రియుని స్వాధీనముచేసికొను) విలాసము చేతను, (వేయేల?) సమస్తభావైః-సమస్తములగు (సాత్త్విక - సంచారి) భావములచేతను, స్త్రియః=ఆఁడువాండ్రు, (పురుషులకు) బంధనం ఖలు=కట్టుగదా !

తా. స్త్రీలు చిఱునవ్వులచేతను, చేతులు మొదలగునవి త్రిప్పుట చేతను, సిగ్గుచూపుటచేతను, భయపడుటచేతను, పెడమోము చూపుట చేతను, కడగన్నులు సగముమూసి తెఱచి చూచుటచేతను, మాటల చేతను, పొలయలుకచేతను, సొగసులచేతను, మఱి యనేకచేష్టలచేతను పురుషులను గట్టివేయుదురు.

చ. చెలువపుఁదేటలేనగవు ◊ చేతను భావముచేత సిగ్గుచే
నలువగులీలచేత సుగు ◊ ణంబులచేఁ గడగంటిచూపుచేఁ
గలహముచేత విందు లగు ◊ కందువమాటలచే నసూయచేఁ
బెలుచన నెంతవారి వల ◊ పింతురు కాంతలు పెక్కుభంగులన్.

అవ. స్త్రీలకు కటాక్షాదులు స్వవిషయమున భూషణములుగను, పురుషుల మీఁదికి ఆయుధములవలె నున్నవి యని చెప్పుచున్నాఁడు:—

శ్లో. భ్రూచాతుర్యాత్ కుఞ్చితాక్షాః కటాక్షాః
స్నిగ్ధా వాచో లజ్జితాన్తాశ్చ హాసాః,
లీలామన్దం ప్రస్థితం చ స్థితం చ
స్త్రీణామేతద్భూషణం చాయుధం చ. 3

వ్యా.—ఉక్తమర్థం ప్రకారాన్తరేణాహ-భ్రూచాతుర్యాదితి.—భ్రువోః-శ్చాతుర్యాల్లలితాక్షేపవైచిత్ర్యాత్, కుఞ్చితాని కుణీకృతాన్యక్షీణి యేషాం తే తథోక్తాః* 'బహువ్రీహౌ సక్థ్యక్ష్ణోః స్వాఙ్గాత్షచ్' ఇతి షచ్, కటాక్షాః అపాఙ్గేక్షణాని చ, ఏతేన రేచితభ్రుకుట్యాఖ్యౌ వ్యాపారవిశేషావుక్తౌ, తదుక్తమ్—

'స్యాద్భ్రువోర్లలితాక్షేప ఏకస్యా ఏకరేచితమ్,
ద్వయోర్మూలసమాక్షేపకౌటిల్యాద్భ్రుకుటిం విదుః.' ఇతి-

స్నిగ్ధాః స్నేహపరిప్లుతా, వాచశ్చ-స్నేహలక్షణం తు-

'విస్రమ్భే పరమాం కాష్ఠామారుఢే దర్శనాదిభిః,
యేనాన్తరఙ్గం ద్రవతి స స్నేహ ఇతి కథ్యతే.' ఇతి-

vedanta Sangraham

లజ్జితమన్తం యేషాన్తే లజ్జితాన్తా లజ్జావసానా, హాసాశ్చ - తథాభూతహాసానామేవ మోహనత్వాత్-అన్యథా హాస్యరసాపర్యవసానాదితి భావః, లీలామన్దం లీలామధురం, ప్రస్థితం ప్రస్థానమ్ గమనమితి యావత్, స్థితమవస్థానం చేత్యుభయత్రాపి * భావేక్తః, ఇత్యేతత్సర్వం స్త్రీణాం భూషణం చ చాతుర్యాతిశయహేతుత్వాత్, ఆయుధం శస్త్రం చ యువజనవిషయసాధనత్వాదితి భావః.

అత్ర కటాక్షాదీనాం లక్షణాని ప్రాగేవోక్తాని, సంచారలీలాశృఙ్గారచేష్టా, భ్రుకుట్యాదయోఽన్యే అనుభావా ఇతి జ్ఞేయమ్; తథా లీలామన్థరగమనస్య పద్మినీనియత లక్షణాత్ప్రియేణ తాసాం లజ్జాతిశయత్వం సూచ్యతే...తదుక్తం రతిరహస్యే—

'వ్రజతి మృదు సలీలం రాజహంసీవ తన్వీ
త్రివళిలలితమధ్యా హంసవాణీ సువేషా,
మృదు శుచి లఘు భుఙ్క్తే మానినీ గాఢలజ్జా
ధవళకుసుమవాసో వల్లభా పద్మినీ స్యాత్."

అత్ర భ్రుకుట్యాదిసముదాయే భూషణత్వాయుధత్వరూపణాద్రూపకాలంకారః, శాలినీవృత్తమ్.

టీ. భ్రూచాతుర్యాత్-భ్రూ=కనుబొమలయొక్క, చాతుర్యాత్ = నేర్పువలన, కుంచి...క్షాః-కుంచిత=కుదింపఁబడిన,అక్షాః=కన్నులుగల, కటాక్షాః=క్రేగంటిచూపులును, స్నిగ్ధాః=అనురాగముతోఁగూడిన, వాచః=మాటలును; లజ్జితాన్తాః=సిగ్గుచే నందములయిన, హాసాః=నవ్వులును, లీలామందం=విలాసముచే (మురువు) మెల్లనైన, ప్రస్థితం=నడకయు, స్థితం చ=నిలుకడయు, ఏతత్=ఇది, స్త్రీణాం = ఆఁడువారికి, భూషణం = అలంకారము, ఆయుధం చ=శస్త్రమును, (అగును.)

తా. కనుబొమలు నేర్పుతో వంచి యరకన్ను వెట్టి కడగంటితోఁ జూచుటయు, తిన్ననిపలుకులును, సిగ్గుతోఁగూడిన చిఱునగవులును, కులుకునడకయు, ముసిముసినగవును స్త్రీలకు స్వభావసిద్ధములైన భూషణంబులుగను, పురుషులను వశపఱచుకొనుట కాయుధములుగను నగుచున్నవి.

తే. భ్రూలతాక్షేపకుంచిత ‡ స్ఫురణఁదాల్చు
కలికిచూపులు నెయ్యంపుఁ ‡ బలుకుఁ దీపు
సిగ్గునగవులు చెన్నగు ‡ చిన్నినడలు
సొమ్ము లాయుధములు ముద్దు ‡ గుమ్మలకును.

Vedanta.Sangraham

అవ. శృంగారరసమున కాధారమైన యతివను ఐదుశ్లోకములచే వర్ణించుచున్నాఁడు:—

శ్లో. క్వచిత్సభ్రూభఙ్గైః క్వచిదపి చ లజ్జాపరిగతైః
క్వచిద్భీతిత్రస్తైః క్వచిదపి చ లీలావిలసితైః,
కుమారీణామేతై ర్మదనసుభగై ర్నేత్రవలితైః
స్ఫురన్నీలాబ్జానాం ప్రకరపరికీర్ణా ఇవ దిశః. 4

వ్యా—అథ శృఙ్గారానుభావదృగ్విలాసాన్ సపరికరం వర్ణయతి—క్వచిదితి—క్వచిత్ కుత్రచిత్, సభ్రూభఙ్గైః భ్రుకుటిరేచితాఖ్యభ్రూవ్యాపారసహితైః, క్వచిదపి చ, లజ్జయా, పరిగతైః ప్రత్యావృత్తైశ్చ, స్వానుకూల్యప్రకాశకైరిత్యర్థః. తదుక్తమ్—'సవ్రీడాలోకనేనైవ స్వానుకూల్యప్రకాశన మి' తి, క్వచిద్భీతిత్రస్తైః, బహుళభయసమ్భ్రాన్తైః, క్వచిదపి చ, లీలాభిర్గతప్రత్యాగతవిలాసవిశేషై ర్హేతునా-విలసితైః కమనీయైః ఉజ్జ్వలైర్వా, తథా మదనేన - సుభగైర్మనోహరైః విరక్తస్యాపి చిత్తక్షోభకరై రిత్యర్థః. 'యద్దర్శనాద్విరక్తోఽపి క్షుభ్యతే తత్సమన్మథ' మితి లక్షణాత్, ఏతైరుక్తప్రకారైః, కుమారీణాం తరుణీనామ్, ఉత్పలాక్షీణామితి భావః. * 'వయసి ప్రథమే' ఇతి జీప్, నేత్రవలితై ర్నయనవిలాసైః, ర్దిశః, స్ఫురతాం వికసితానాం నీలాబ్జానాం నీలోత్పలానాం-ప్రకరై ర్నికురుమ్బైః, పరికీర్ణా ఇవ వ్యాక్షిప్తా ఇవ, లక్ష్యన్త ఇతి శేషః. ప్రసిద్ధక్రియాధ్యాహారో న దోష ఇత్యాహ వామనః—'లిఙ్గాధ్యాహారా' విత్యత్ర.

అత్ర నయనవిలాసానాం ప్రియజనాదిరమ్యవస్తుదర్శనచాపలం వినా అసమ్భవాత్కుతూహలం నామ శృఙ్గారచేష్టితం సూచ్యతే—'కుతూహలం రమ్యదృష్టౌ చాపలం పరికీర్తిత' మితి లక్షణాత్. భ్రుకుట్యాదీనాం లక్షణం ప్రాగేవోక్తమ్; తథా నయనవలనక్రియయా వికీర్ణత్వక్రియోత్ప్రేక్షణాత్ క్రియానిమిత్తక్రియాస్వరూపోత్ప్రేక్షా.

'యత్రాన్యదపి సంబన్ధాదన్యత్వేనోపకీర్తితమ్,
ప్రకృతం హి భవేత్ప్రాజ్ఞా స్తాముత్ప్రేక్షాం ప్రచక్షతే'

ఇతి లక్షణాత్; తయా చ నయనానాం నీలోత్పలసామ్యం గమ్యతే. తేన చోపమా వ్యజ్యత ఇత్యలంకారేణాలంకారధ్వనిః. శిఖరిణీవృత్తమ్.

టీ. క్వచిత్ = ఒకచోట, సభ్రూభంగైః = బొమముడిపాటుతోఁగూడినవియు, క్వచిత్ అపిచ = ఇంక నొకచోట, లజ్జాపరిగతైః = సిగ్గును బొందనవియు, క్వచిత్, భీతిత్రస్తైః=భయముచే బెదరినవియు, క్వచిత్ అపిచ, లీలావిలసితైః=విలాసములచే నంద

మైనవియు, మదనసుభగైః = కాలముచే సుందరములగు, కుమారీణాం = లేజవరాండ్ర యొక్క, నేత్రవల్లితైః=కనుత్రిప్పులచేత, దిశః=దిక్కులు, స్ఫుర...బ్జానాం-స్ఫురత్ = పూచుచున్న, నీలఅబ్జానాం=నల్లగలువలయొక్క, ప్రకరపరికీర్ణాః ఇవ = మొత్తములచే వెదచల్లఁబడినవివలె, (ఉండును.)

తా. ముద్దరాండ్రు కొన్నిచోట్లఁ గనుబొమలు ముడివెట్టుకొనియు, కొన్నిచోట్ల సిగ్గుచేఁ దలవంచుకొనియుఁ గొన్నితావులం దులికిపడియు, కొన్నిచోటులందుఁ దమసొగసులఁ జూపియు, కొన్నిచోట్ల కమలములంబోలుమోములం జూపియు, కన్నులఁ ద్రిప్పియు నంతట నల్లకలువలు వికసించియున్నవో యనునట్లు చేయుదురు.

ఉ. భ్రూలతికావిభంగయుతసీములు సభయంబులు సత్రపంబులు
ద్వేలవిలాసముల్ మదనదీపనముల్ రుచిరంబులైనకాం
తాలసమాననేత్రవలితంబులచే దిశలెల్ల విస్ఫుర
న్నీలసరోజపత్త్రములు నిండె ననం గనుపట్టె నెంతయున్.

అవ. స్త్రీల స్వభావసిద్ధమైనభూషణములఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. వక్త్రం చన్ద్రవికాసి పఙ్కజపరీహాసక్షమే లోచనే
వర్ణః స్వర్ణమపాకరిష్ణురలినీజిష్ణుః కచానాం చయః,
వక్షోజావిభకుమ్భవిభ్రమహరౌ గుర్వీ నితమ్బస్థలీ
వాచాం హారి చ మార్దవం యువతిషు స్వాభావికం మణ్డనమ్, 5

వ్యా.—అథ యదుక్తముద్దీపనవిభావశ్చతుర్విధఇతి, తత్ర ప్రథమోద్దిష్టాలమ్బనగుణకథనముత్తరత్ర కరిష్యతి ఇత్యుపేక్ష్య 'స్మితేన' ఇత్యాదిశ్లోకత్రయేణ కాశ్చిచ్ఛృఙ్గారచేష్టాః కేచిదనుభావాః సంచారిణశ్చ వర్ణితాః. ఇదానీం తు తదలంకరణం వివక్షుస్తస్య నైసర్గికాహార్యభేదేన ద్వైవిధ్యాదాహార్యకమనుపదమేవ లక్ష్యత ఇతి మనసి కృత్వా సంప్రతి నైసర్గికం మణ్డనమాహ—వక్త్రమితి—చన్ద్రవద్వికసతి తాచ్ఛీల్యే ణినితి చన్ద్రవికాసి సున్దరమిత్యర్థః. *తాచ్ఛీల్యే ణినిః, వక్త్రం వదనం చ, పఙ్కజానాం పద్మానాం పరిహాసక్షమే అవహేళనసమర్థే తత్సదృశీ ఇతి యావత్, లోచనే నయనే, పరీహాసే త్వత్ర * 'ఉపసర్గస్య ఘఞ్యమనుష్యే బహుళ' మితి దీర్ఘః,స్వర్ణం చమ్పకపుష్పం * 'పుష్పమూలేషు బహుళమ్' ఇతి లుక్-త దపాకరిష్ణుః తత్సదృశ ఇత్యర్థః. ఏతేన పద్మి

Vedanta. Sangraham

నీత్వం సూచ్యతే-'కాఽపి చామేస్యయగౌ రీ' తి లక్షణాత్, వర్ణో దేహకాన్తిశ్చ, తథా అలినీనాం భృఙ్గాఙ్గనానాం జిష్ణుర్జయశీలః తత్సన్నిభ ఇత్యర్థః.'*గ్లాజిస్థశ్చక్స్నుఃరి'తి క్స్నుః ప్రత్యయః, కచానాం చయః కేశపాశశ్చ, ఇభకుమ్భయోర్విభ్రమహరౌ విలాసహారిణౌ, కరివరశిరఃపిణ్డకల్పావిత్యర్థః.- ని. 'కుమ్భౌ తు శిరస పిణ్డా వి'త్యమరః, వక్షోజౌ కుచకుమ్భౌ చ, గుర్వీ-దుర్భరా * 'వోతో గుణవచనా ది'తి జీష్-నితమ్బస్థలీ కటీపశ్చాద్భాగశ్చ-ని. 'పశ్చాన్నితమ్బః స్త్రీకట్యా' ఇత్యమరః. *'జానపదే' త్యాదినా అకృత్రిమార్థే జీష్' హరతీతి హారి మనోహరం * పూర్వవణ్ణిణిః, వాచాం, మార్దవం వాఙ్మాధుర్యం మధుర కోమలాలాపశ్చేత్యర్థః. ఏతత్సర్వం, యువతిషు తరుణీషు, స్వాభావికం స్వభావసిద్ధం* "తత ఆగత' ఇతి ఠక్, మణ్డనం తరుణీనామేతన్నైసర్గికాలంకరణమిత్యర్థః.

అత్ర చన్ద్రవికాసీత్యాదిశబ్దాః ప్రాయశస్సాదృశ్యవాచకాః, అత ఏవోపమాలంకారః. తదుక్తమాచార్యదణ్డినా—

> 'స్పర్ధతే జయతి ద్వేష్టి హసతీర్ష్యత్యసూయతి
> తదన్వేత్యనుబధ్నాతి తచ్ఛీలతి నిషేధతి
> తచ్చ వాఽనుకరోతీతి శబ్దాస్సాదృశ్యవాచకాః.' ఇతి.

టీ. చంద్రవికాసి = చంద్రునివలె ప్రకాశించు, వక్త్రం=ముఖమును, పంక...క్షమే-పంకజ = తామరలను, పరిహాస = ఎగతాళిచేయుటయందు, క్షమే = నేర్పుగల, లోచనే=కన్నులును, స్వర్ణం = బంగారును, అపాకరిష్ణుః = త్రోసివేయునట్టి, వర్ణః = (మేని) చాయయు, అలినీజిష్ణుః = ఆఁడుతుమ్మెదలయొక్క (ను) జయించు, కచానాం చయః=కొప్పును, ఇభ...హరౌ-ఇభ = ఏనుఁగులయొక్క, కుంభ = కుంభస్థలముయొక్క విభ్రమ=విలాసమును, హరౌ = అపహరించు, వక్షోజౌ = చనులును, గుర్వీ=గొప్పదగు, నితంబస్థలీ = పిఱుఁదుకట్టును, వాచాం = మాటలయొక్క, హారి = మనోహరమగు, మార్దవంచ=మృదుత్వమును, యువతిషు=జవరాండ్రకు, స్వాభావికం=సహజమైన, మండనం = అలంకారము.

తా. చంద్రమండలముంబోలు మోమును, కమలములను గేలి సేయఁ గలనేత్రములును, బంగారును మించినమేనిసొరును, తుమ్మెదలను గెల్వఁజాలు కేశసమూహమును, ఏనుఁగుకుంభముల సొంపుమీఱెడి స్తనములును, లావుపిఱుఁదులును మిక్కిలి తిన్ననైన పలుకులును జవరాండ్రకుఁ బుట్టుకతోడ వచ్చెడి యలంకారములు.

vedanta Sangraham

ఉ. తమ్ముల నేలుకన్నులు సుధానిధిఁ బోలుమొగంబు మత్తభృం
గమ్ముల గెల్చుకొప్పు కనకద్యుతి మీఱుమెఱుంగు కుంభికుం
భమ్ముల నవ్వు గుబ్బచనుబంతులు గొప్పపిఱుందు తేనియల్
చిమ్మెడుముద్దుఁబల్కులును జేయనిసొమ్ములు సుందరాంగికిన్.

అవ. ముద్దరాలియొక్క సొగసులు రమ్యము లని వర్ణించుచున్నాఁడు.—

శ్లో. స్మితం కిఞ్చిన్ముగ్ధం సరళతరళో దృష్టివిభవః
పరిస్పన్దో వాచామభినవవిలాసోక్తిసరసః,
గతానామారమ్భః కిసలయితలీలాపరికరః
స్పృశన్త్యాస్తారుణ్యం కిమివ హి న రమ్యం మృగదృశః. 6

వ్యా.—అథాలమ్బనగుణాం యౌవనమాహ—స్మితమితి.—స్మితం మన్దహాసః కిఞ్చిదీషన్ముగ్ధం సున్దరం భవతీతి యథాయోగమధ్యాహార్యమ్. ని. 'ముగ్ధః సున్దరమూఢయోః' ఇత్యమరః, బాల్యయౌవనమధ్యస్థత్వేన తరుణ్యాః ప్రాగల్భ్యాభావాత్ స్మితస్యేషన్ముగ్ధత్వముక్తమిత్యవగన్తవ్యమ్. దృష్టివిభవో విలోకనసంపత్తిః, సరళమ్ అకుటిలం యథా తథా తరళశ్చఞ్చలో భవతి, వాచాం పరిస్పన్దో వాగ్వ్యాపారోఽపి అభినవా నూతనా విలాసా యాసాం తా యా ఉక్తయో వచనాని తాభిః సరసో రసయుక్తః రుచిర ఇతి యావత్, భవతి, గతానాం గతీనామ్ *కర్తరి క్తః, ఆరమ్భ ఉపక్రమః, కిసలయితః పల్లవితః * తారకాదిత్వాదితచ్ - లీలాపరికరో విలాససమృద్ధిర్యస్య తథోక్తః - విలాససంబన్ధబన్ధురో భవతీత్యర్థః. అత స్తారుణ్యం యౌవనం స్పృశన్త్యా మృగదృశ స్తరుణ్యాః సమ్బన్ధి, కిమివ కిం వా, రమ్యం మనోహరం; న హి భవతి, సర్వమపి రమ్యమేవ భవతీత్యర్థః. ఇయం ముగ్ధానాయికా—'ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా' ఇతి లక్షణాత్.

అత్ర శ్లోకద్వయే శ్లాఘ్యవిశేషణయోగాదుదాత్తతా నామ గుణః—'శ్లాఘ్యైర్విశేషణైర్యోగో యస్యాశ్చ స్యాదుదాత్తతా' ఇతి లక్షణాత్. శిఖరిణీవృత్తమ్.

టీ. స్మితం=చిఱునవ్వు, కించిత్ = కొంచెమును, ముగ్ధం = చక్కనిదియు, దృష్టివిభవః=చూపులసోయగము, సరళతరళః = వంకరలేక మెఱయునది, వాచాం = మాటలయొక్క, పరిస్పందః = వ్యాపారము, అభి...సరసః-అభినవ=క్రొత్త, విలాస = సొంపుగల, ఉక్తి = మాటలచేత, సరసః = రసవంతమైనది; గతానాం=నడకలయొక్క, ఆరంభః =ప్రారంభము, కిస..కరః-కిసలయిత = చిగిర్చిన (క్రొత్తగా పుట్టిన), లీలా = విలాసములనెడి, పరికరః=పరివారముగలది; తారుణ్యం=యౌవనమును, స్పృశంత్యాః=అందుకొను

Vedanta. Sangraham

చున్న, మృగదృశః = లేడికన్నులవంటి కన్నులుగలది - సుందరిది, కింఇవ=ఏది, రమ్యం=రమణీయమైనది, న హి=కాదు?

తా. మోమునందలి చిఱునగవు, చక్కనైన చంచలదృష్టి, క్రొత్తలైన సరసంపుఁబలుకులు పలుకుట, ఒయ్యారపుటారంభదశ యగు నడకలతీరు, వీనిలోఁ బ్రాయమున నుండు మృగాక్షి కేది రమ్యముగా నుండదు? అన్నియు రమ్యములుగానే యుండును.

ఉ. ఇంచుకముద్దు లేనగవు కింపగునవ్యవిలాససూక్తు ల
భ్యంచితలోలదృష్టియు నవారుణపల్లవమండలంబు ని
ర్మించు సలీలయానములు మేలుగ యౌవనలక్ష్మితోడ వ
ర్తించుమృగాక్షిచందము లతిప్రమదంబు ఘటింపఁజాలవే.

అవ. కన్నులు మొదలగు పంచేంద్రియములకును మనస్సనెడి యాఱవయింద్రియమునకును విషయీభూతంబు లగుపదార్థములెల్ల నొకయంగనయందే యున్నవి యని ప్రశ్నోత్తరముగా వర్ణింపఁబడుచున్నది:—

శ్లో. ద్రష్టవ్యేషు కిముత్తమం? మృగదశః ప్రేమప్రసన్నం ముఖం
ఘ్రాతవ్యేష్వపి కిం? తదాస్యపవనః శ్రావ్యేషు కిం? తద్వచః,
కిం స్వాద్యేషు? తదోష్ఠపల్లవరసః స్పృశ్యేషు కిం? తద్వపు
ర్ధ్యేయం కిం నవయౌవనే సహృదయైః సర్వత్ర తద్విభ్రమాః. 7

వ్యా.—అథ చక్షుఃప్రభృతిషడిన్ద్రియాణామత్రైవ లోకోత్తరప్రతినియతవిషయాన్వర్ణయతి—ద్రష్టవ్యేష్వితి—అత్ర ప్రశ్నోత్తరమాలికయాఽన్వయః కార్యః. ద్రష్టుం యోగ్యాని ద్రష్టవ్యాని-తేషు దర్శనీయేషు వస్తుషు * యోగ్యార్థే తవ్యత్ప్రత్యయః, ఉత్తమం శ్రేష్ఠం వస్తు కిమితి ప్రశ్నః, ప్రేమప్రసన్నమ్ అనురాగవికసితం ప్రేమదాయీత్యర్థః 'ద్రవీభూతం మనో యత్ర దర్శనే ప్రేమదాయిని'ఇతి లక్షణాత్, మృగదృశ్యాస్తరుణ్యా, ముఖం వదనమిత్యర్థః ఏవముత్తరత్రాపి - చక్షుఃప్రీతికరత్వాదితి భావః, ఘ్రాతవ్యేషు ఆఘ్రాతవ్యేషు కిముత్తమమితి ప్రశ్నః, తదాస్యపవనస్తస్యాః తరుణ్యాః-ఆస్యపవనో ముఖమారుతః-తస్యైవ ఘ్రాణతర్పణత్వాదితి భావః - యద్యపి ఘ్రాణేంద్రియవిషయో గన్ధః న తు పవనః-తథాఽపి తస్యాః పద్మినీజాతిత్వాత్తదాస్యపవనే తస్య సక్రమణాత్ పీణాః శ్రూయన్తే-భేర్యః శ్రూయన్తే-పుష్పాణ్యాఘ్రాయన్తే' ఇత్యాదివద్గన్ధసమ్బన్ధిని పవనే తద్ధర్మస్యోపచరితత్వాన్న విరోధః, శ్రావ్యేషు శ్రోతవ్యేషు-అత్ర * యో

గ్యార్థే యత్ప్రీత్యయోః - ఏవముత్తరత్రాపి, ఉత్తమం కిమ్, తదుచ్యతే తస్యాస్తరుణ్యాః-వచః మృదుమధురభాషణమ్-తస్యైవ శ్రవణానన్దకరత్వాదితి భావః-స్వాద్యేషు అనుభవయోగ్యేషు ఉత్తమం కిమ్, తస్యా ఓష్ఠః పల్లవ ఇవ తస్య-రసః అధరామృతమిత్యర్థః. తస్యైవ రసనేన్ద్రియతృప్తిహేతుత్వాదితి భావః. స్పృశ్యేషు స్పర్శనయోగ్యేషు వస్తుషు ఉత్తమం కిమ్, తస్యా వపుః కుసుమసుకుమారశరీరమిత్యర్థః. తస్యైవ నిరుపమత్వగిన్ద్రియసౌఖ్యావహత్వాదితి భావః. ఉత్తమం ధ్యేయం ధ్యానార్హం కిమ్-ధ్యాతవ్యేష్విత్యర్థః, నవయౌవనం తరుణీనవతారుణ్యమేవ - తస్యైవాత్యన్తమనోరఞ్జకత్వాదితి భావః, అథ సర్వథా ముఖ్యం ధ్యేయమాహ—సహృదయైర్హృదయాలుభిః - రసికజనైరిత్యర్థః సర్వత్ర సర్వదేశేషు సకలకాలేషు వా, తస్యాస్తరుణ్యా విభ్రమా విలాసాః, ధ్యేయా ఇతి శేషః. అత్ర తత్తత్ప్రసిద్ధవిషయాణామేకత్ర సమష్టివర్ణనాన్మహాన్ శృఙ్గారపరిపోషాతిశయ ఉక్తః. ఏతేనాస్యా లోకోత్తరమాభిరూప్యం సూచ్యతే, తథా చోత్తమవిషయాకాఙ్క్షిభిర్విశిష్టతరుణీసమ్భోగ ఏవ కర్తవ్య ఇతి ఫలితార్థః. అత్ర ప్రశ్నోత్తరయోశ్చాతుర్యాతిశయార్థమసకృన్నిబన్ధనాదుత్తరాలఙ్కారభేదః.

'ఉత్తరాత్ ప్రశ్న ఉన్నేయో యత్ర ప్రశ్నోత్తరే తథా,
బహుధా చ నిబధ్యేతే తదుత్తరముదీర్యతే.' ఇతి.

టీ. సహృదయైః = రసికులచే, సర్వత్ర = అంతట, దృష్టవ్యేషు = చూడఁదగిన వానియందు, ఉత్తమం = మంచిది, కిం=ఏది? మృగదృశః = సుందరియొక్క, ప్రేమ ప్రసన్నం=ప్రీతిచే వికసించిన, ముఖం=మొగము; ఘ్రాతవ్యేష్వపి = వాసనఁజూడఁదగిన వానిలోను, కిం=ఏది (ఉత్తమమ్) ? తత్ అస్యపవనః = ఆ (సుందరి)యొక్క, నోటి గాలి; శ్రావ్యేషు=వినఁదగినవానిలో, కిమ్...? తత్ వచః = ఆపెమాటలు; స్వాద్యేషు = రుచిచూడఁదగినవానిలో, కిం...? తత్ ఓష్ఠపల్లవరసః = ఆపె మోవిచిగురుపానకము; స్పృశ్యేషు = తాకఁదగిన వానిలో, కిమ్...? తత్ వపుః = ఆపెశరీరము; ధ్యేయం = ధ్యానింపఁదగినది, కిమ్...? నవయౌవనే = ఎలప్రాయము నందలి, తత్ విభ్రమాః=ఆపె విలాసములు.

తా. రసికు లగువారు ప్రాయమున నుండునప్పుడు చూడఁదగినది యేది? (అని ప్రశ్న.) లేడికంటి యగుజవరాలి ముద్దుగులుకు తేటయైన మోము. (అని యుత్తరము.) దీనిచే నేత్రేంద్రియతృప్తికరం బగురూపము నను విషయము చెప్పఁబడినది. వాసనచూడఁదగినవానిలో నుత్తమ మేది?

(అని ప్రశ్న.) ఆమచ్చెకంటి కమ్మతావియే. (అని యుత్తరము.) దీనిచే నాసికేంద్రియవిషయము చెప్పఁబడినది. వినఁదగినవానిలో శ్రేష్ఠమైన దేది? (అని ప్ర.) ఆచిలుకలకొలికి యొక్క పలుకులె (అని యుత్త.) దీనిచే శ్రోత్రేంద్రియవిషయము సూచితంబయ్యె. పానము చేయఁదగిన వస్తువులలో నుత్తమద్రవ్యమేది? (అని ప్రశ్న.) ఆముగుదయొక్క కెమ్మోవి చిగుళ్ల తియ్యనిపానమే (అని యుత్త.) దీనిచే జిహ్వేంద్రియవిషయము చెప్పఁబడియె. తాఁకఁదగినవానిలో మేలైనది యేది ? (అని ప్రశ్న.) మెలఁతల మెత్తని మేనుదీఁగయె. (అని యుత్త.) దీనిచే త్వగింద్రియవిషయము చెప్పఁబడియె. ఎల్లప్పుడు మనసునఁ జింతింపఁదగిన దేది? (అని ప్రశ్న.) ఆయంగనలతళుకుబెళుకులె (అని యుత్త.) దీనిచే మానసేంద్రియవిషయంబు చెప్పఁబడియె. లోకంబున నుత్తమవిషయాభిలాషగలవా డుత్తమస్త్రీసంభోగమే చేయవలయును.

సీ. చూడంగఁ దగినవస్తువులందు ఘన మెద్ది?
తుల లేక తగు వెలందుల మొగంబు;
వలపు గైకొనఁ దగువానిలో నెయ్యది?
ముగువలవదనాబ్జమారుతంబు;
వీనుల కింపైన వానియం దెయ్యది?
కోమలాంగులముద్దుపలుకుపలుకు;
తనువు సోఁకిన సుఖం బొనరించు నెయ్యది?
మెలఁతల సొబగైన మేనుదీవ;
తే. యతిమధుర మెద్ది? కాంతాధరామృతంబు;
సరసజనులకుఁ జింతింపఁ జాలు నెద్ది ?
పువ్వుఁబోఁడుల వెలలేని జవ్వనంబు;
వెలయు నెల్లెడఁ బడఁతులవిభ్రమములు.

అవ. స్త్రీలకు లోఁబడనిపురుషుఁడు లేఁ డని చెప్పుచున్నాఁడు:—

శ్లో. ఏతాశ్చలద్వలయసంహతి మేఖలోత్థ
ఝఙ్కారనూపురరవాహృతరాజహంస్యః,
కుర్వన్తి కస్య న మనో వివశం తరుణ్యో
విత్రస్తముగ్ధహరిణీసదృశైః కటాక్షైః. 8

వ్యా.—అథాసాం ముఖాద్యలఙ్కరణవర్ణనద్వారా సకలలోకసమ్మోహకత్వమాహ—ఏతా ఇతి—చలన్త్యో గలితవైచిత్ర్యాద్వలమానే యే వలయసంహతిమేఖలే వలయసంహతిః కఙ్కణశ్రేణిః-మేఖలాశబ్దేన కాఞ్చీవాచినా తన్నిబద్ధాః కిఙ్కిణ్యో లక్ష్యన్తే-తదుత్థస్తదుత్పన్నో యో-ఝుంకారో ఝుణఝుణత్తేన-నూపురాభ్యాం మఞ్జులనినాద మఞ్జీరాభ్యాం చ పరాజితాః తిరస్కృతా రాజహంస్యః కలహంసాఙ్గనా-యాభిస్తాః కలనాదసున్దరమన్దగమనరాజహంసరమణీయా ఇత్యర్థః. ని. 'రాజహంసో నృపశ్రేష్ఠే కాదమ్బకలహంసయోః' ఇతి విశ్వః, *'జాతేరస్త్రీవిషయాదయోపధాత్' ఇతి జీష్—శైషికస్య కపో వైభాషికత్వాన్న ప్రయోగః, ఏతాః పూర్వోక్తాస్తరుణ్యః కించిదూనవింశతివార్షికాః స్త్రియ ఇత్యర్థః. విత్రస్తా చకితా-ముగ్ధాఽప్రౌఢా చ-యా హరిణీ కురఙ్గీ-తత్సదృశైః - తద్విలోకననిభైరిత్యర్థః, కటాక్షైరపాఙ్గవీక్షణైః, ఏతేనైతాసాం పద్మినీత్వం సూచ్యతే—'చకితమృగదృగాభే ప్రాన్తరక్తే చ నేత్రే' ఇతి లక్షణాత్, కస్య మనో, వివశం సమ్మోహితం, న కుర్వన్తి కుర్వన్త్యేవేత్యర్థః. తరుణీలక్షణముక్తం రతిరహస్యే—

'బాలా స్యాత్ షోడశాబ్దా తదుపరి తరుణీ వింశతేర్యావదూర్ధ్వమ్,
ప్రౌఢా స్యాత్ పఞ్చపఞ్చాశదవధి పరతో వృద్ధతామేతి నారీ.'

వయోలక్షణముక్తమ్—

'నిదాఘశరదోర్బాలా పథ్యా విషయిణో భవేత్,
హేమన్తే తరుణీ యోగ్యా ప్రౌఢా వర్షావసన్తయోః,
సన్తతం సేవ్యమానాపి హీలా ప్రథయతే బలమ్.' ఇతి.

అత్ర రాజహంసీపరాజయస్య సాదృశ్యపర్యవసానాదేకా ఉపమా; హరిణీసదృశైరిత్యత్ర చాన్యా, అనయోః పరస్పరనైరపేక్ష్యాత్సజాతీయసంసృష్టిః. ఏతాశ్చ మధ్యమా నాయికాః—'లజ్జామన్మథమధ్యస్థా మధ్యమోదితయౌవనా' ఇతి లక్షణాత్.

వసన్తతిలకావృత్తమ్.

టీ. చల...హంస్యః - చలత్ = కదలుచున్న, వలయసంహతి = కడియముల మొత్తమునుండియు, మేఖలా=ఒడ్డాణమునుండియు, ఉత్థ=బయలుదేఱిన, ఝుంకార=ఝుణఝుణధ్వనిచేతను, నూపుర=అందెలయొక్క; రవ=చప్పుళ్ల చేతను, ఆహృత=లాగఁబడిన, రాజహంస్యః=ఆఁడుహంసలుగల (అంచయాన లనుట), ఏతాః=ఈ, తరుణ్యః=జవరాండ్రు, విత్ర. దృశైః-విత్రస్త=బెదరిన, ముగ్ధ=అందమగు, హరిణీ=లేడి (చూపుల)తో, సదృశైః=సమానములైన, కటాక్షైః=క్రేగంటిచూపులతో, కస్య=ఎవనియొక్క మనః=మనస్సును, వివశం=స్వవశము తప్పినదానినిగా, న కుర్వంతి=చేయరు ?

తా. చేతికడియములయొక్కయు, నడుమునందలి యొడ్డాణముల యొక్కయు, కాళ్లయందెలయొక్కయుఁ గలరవములచే రాయంచల నోడించినయతివలు మిక్కిలి బెదరినలేళ్లచూపులఁబోలు తమక్రీఁగంటి చూపులం బర్వఁజేసి యీపుడమియందలి యేపురుషునిమనసును లోఁబఱచుకొనఁజాలరు? స్త్రీలు పురుషుల నన్ని తెఱఁగులచేతను వశపఱచు కొనఁగల రనుట.)

మ. కరచంచన్మణికంకణక్వణరణత్కాంచీగుణస్వర్ణనూ
పురనాదాహృతరాజహంసరమణుల్ పూర్ణేందుబింబాననల్
ధర నెవ్వానిమనంబు నేకొనరు ముగ్ధత్రస్తవల్గన్మృగీ
తరళాలోకనతుల్యవిభ్రమదృగంతస్తోమపాతంబులన్.

శ్లో. కుఙ్కుమపఙ్కకళఙ్కితదేహా గౌరపయోధరకమ్పితహారా,
నూపురహంసరణత్పదపద్మా కం న వశీకురుతే భువి రామా. 9

వ్యా.—కుఙ్కుమేతి.—కుఙ్కుమపఙ్కేన కాశ్మీరజకర్దమేన—ని. 'అథకుఙ్కుమం కాశ్మీరజన్మాగ్నిశిఖమ్'—'పఙ్కోఽస్త్రీ శాదకర్దమౌ' ఇత్యుభయత్రాప్యమరః. అథవా ఘుసృణాపరపర్యాయకుఙ్కుమకుసుమరఞ్జితచన్దనపఙ్కేన-ని. 'కుఙ్కుమం ఘుసృణమ్' ఇత్యభిధానరత్నమాలాయామ్. యద్వా కుఙ్కుమేన పఙ్కేన - సిన్దూరాపరనామ శృఙ్గారభూషణాఖ్యద్రవద్రవ్యవిశేషేణ చ- ని. 'సిన్దూరం నాగసమ్భవమ్, చీనపిష్టం చ గాన్ధారం పఙ్కం శృఙ్గారభూషణమ్' ఇత్యమరః, కలఙ్కితశ్చిహ్నితో దేహో యస్యా స్సా-కుఙ్కుమసిన్దూరాదిరఞ్జకద్రవ్యశృఙ్గారితాకారేత్యర్థః. అత ఏవ గౌరయో రరుణయోః—యద్వా పద్మినీత్వాత్ శ్రీఫలసచ్ఛాయయోః-'స్తనయుగళమనిన్ద్యశ్రీశ్రీఫలశ్రీవిడమ్బి' ఇతి లక్షణాత్-పయోధరయోః కుచకుమ్భయోః - కమ్పితాశ్చలితా హారా ముక్తావలయో - యస్యాస్సా తథోక్తా, నూపురౌ మఞ్జీరా వేవ హంసౌ—హంసావివ నూపురౌ వా-తాభ్యాం రణతీ శబ్దాయమానే - పదే ఏవ పద్మే-పద్మే ఇవ పదే వా-యస్యాస్సా అత ఏవ రూపకోపమయోః సాధకబాధకప్రమాణాభావా త్సన్దేహసఙ్కరః, రామా సున్దరీ భువి కం పురుషం, న వశీకురుతే న స్వాయత్తీకురుతే, జితేన్ద్రియమపి స్వాయత్తీకురుత ఇత్యర్థః. ని. 'వశ ఆయత్తతాయాం చ' ఇతి విశ్వః. *అభూతతద్భావే చ్విః - 'ఊర్యాదిచ్విడాచశ్చ' ఇతి గతిసంజ్ఞాయామ్ - 'కుగతిప్రాదయః' ఇతి సమాసః. అత్ర సుప్సుపేత్యనువృత్తేః.

Vedanta.Sangraham

అత్ర హారాణాం కమ్పితత్వవిశేషణేన పయోధరయోరత్యన్తపటుత్వం సూచ్యతే, అన్యథా కమ్పనాయోగాత్, తేన చాత్యుత్కటయౌవనసమ్పత్తిశ్చ గమ్యతే, పయోధరయోశ్చ గౌరత్వవిశేషణేన యౌవనసమృద్ధిర్వ్యజ్యతే; ఏతేనాలమ్బనగుణలాభ ఉక్తః. ఏవం కుఙ్కుమపఙ్కేత్యనేన కటస్థోద్దీపనభావః కథితః; తథా హారనూపురాత్మకాలమ్బనాలఙ్కరణమభ్యుట్టఙ్కితమ్; రణత్పదపద్మేత్యనేనసూచితో లీలాగతివిశేషరూపానుభావశ్చ; తథా చైవంవిధసామగ్రీసముల్లసితేన,

'ఆభిరూప్యమకాఠిన్యమఙ్గానాం చాతిమార్దవమ్,
ఏవమాదిగుణావస్థా ప్రథమే యౌవనే భవేత్,' ఇత్యుక్త్యా-
'కృతాధరాఙ్గసంస్కారా సఖీకేళిషు లాలసా,'

ఇత్యుక్తచేష్టావిశిష్టయౌవనపరిపూర్ణేన రమయతీతి రామేతి వ్యుత్పత్త్యా లోకోత్తరలావణ్యసమ్పన్నేనాలమ్బనవిభావేనోదితే శృఙ్గారరసార్ణవే కో వా న నిమజ్జతీతి భావః. అత్ర శ్లాఘ్యవిశేషణయోగాదుదాత్తతా నామ గుణః, లక్షణం తూక్తమ్, తథాత్యన్తసుకుమారార్థసన్దర్భితత్వాత్కైశికీవృత్తిః - 'అత్యన్తసుకుమారార్థసన్దర్భా కైశికీ మతా' ఇతి లక్షణాత్. దోధకవృత్తమ్- 'దోధకవృత్తమిదం భభభా గౌ' ఇతి లక్షణాత్.

టి. కుంకుమ...దేహా-కుంకుమ=కుంకుమయొక్క, పంక=బురదచేత, కళంకిత = గుఱుతుగల, దేహా=శరీరము గలదియు, గౌర ..హారా - గౌర=ఎఱ్ఱని, పయోధర = పాలిండ్లయందు, కంపిత=కదలుచున్న, హారా = ముత్యాలపేరులు గలదియు, నూపు... పద్మా - నూపురహంస=(ధ్వనియందు) హంసలవంటియందెలచేత, రణత్ = మ్రోగుచున్న, పదపద్మా = అడుగుదమ్ములుగలదియు, (అగు) రామా = సుందరి, భువి = భూమియందు, కిం=ఎవనిని, న వశీకురుతే = స్వాధీనముచేసికొనదు ?

తా. కుంకుమపువ్వుతోఁగూడిన మైపూఁత పూసికొని, బంగరు వన్నెగల గుబ్బలపై ముత్తెపుసరము లదురుచుండ, తమ్మిరేకులఁబోలు కాలియందెలు ఘల్లుఘల్లుమని మ్రోఁతలు మ్రోఁగుచుండ నతివలకుఁ బుడమియందుఁ బురుషు లెవ్వరు వశులుగాక యుందురు? జితేంద్రియుల నైనను మగువలు తమ సొగసులచే లోఁబఱచుకొందురు.

చ. గొనబగు మేన సంకుమద ౹ కుంకుమపంక మెసంగ సిబ్బెపుం
జనుఁగవ రత్నహారములు ౹ సారెఁ బెనంగఁ బదాంబుజంబులన్

మొనసినగిల్కుటందియలఁబ్రోఁత చెలంగ ననంగవైభవం
బెనయఁగఁ గుల్కు కల్కి సొబగెవ్వనిఁ దా వలపింప దిమ్మహిన్.

అవ. అబలలు సబలలే యని వారినేర్పును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. నూనం హి తే కవివరా విపరీతవాచో
యే నిత్యమాహురబలా ఇతి కామినీస్తాః,
యాభిర్విలోలతరతారకదృష్టిపాతైః
శక్రాదయోఽపి విజితా_స్త్వబలాః కథం తాః? 10

వ్యా.—అథైతాసాం ప్రాగల్భ్యం వర్ణయతి—నూనమితి.—తే కవివరాః కవీశ్వరా, విపరీతవాచో వ్యత్యస్తవచనాః, నూనం సత్యం హి, తే క ఇత్యాశఙ్కాయామాహ—యే కవివరాస్తాః ప్రసిద్ధాః, కామినీః, అబలాః దుర్బలా, ఇతి నిత్యః మాహుః బ్రువతే, వర్ణయన్తీత్యర్థః. త ఇతి సమ్బన్ధః. *'బ్రువః పఞ్చానామాదిత ఆహో బ్రువః' ఇతి ఉసాదేశః-బ్రువ ఆహాదేశశ్చ, కథం విపరీతవాచ ఇత్యాశఙ్క్య తాసాం ప్రాగల్భ్యం సాధయతి—యాభిః కామినీభిర్విలోలతరా అతితరళాస్తారకాః కనీనికా-యేషు తే తథోక్తా యే - దృష్టిపాతా లోచనప్రసారాస్తైర్దృక్ప్రేరణైః * 'కర్తృకరణయో స్తృతీయా' ఇతి తృతీయా - 'తారకాక్ష్ణః కనీనికా' ఇత్యమరః, శక్రాదయ ఇన్ద్రాదయోఽపి - కిముతాన్య ఇతి భావః, విజితా నిర్జితాః-స్వాయత్తీకృతా ఇత్యర్థః. తాస్తు కామిన్యః - కథమబలాః కుతో దుర్బలాః? కింతు ప్రబలా ఏవేత్యర్థః, వీక్షణమాత్రేణైవేన్ద్రాద్యుజ్జయినీనాం బలిష్ఠత్వం కిం వక్తవ్యమ్. అత ఏతాసాం దౌర్బల్య ప్రతిపాదకాః కవయ ఏవ దుర్బలవాచో న తు తా ఇతి భావః.

అత్రోత్తరవాక్యార్థస్య పూర్వవాక్యార్థసమర్థకత్వాద్వాక్యార్థహేతుకం కావ్యలిఙ్గమలఙ్కారః—'హేతోర్వాక్యపదార్థత్వే కావ్యలిఙ్గముదాహృతమ్' ఇతి లక్షణాత్. వసన్తతిలకావృత్తమ్.

టీ. యే = ఎవరు, (కవివరులు) తాః కామినీః = ఆయువతులు, అబలాః ఇతి= అబలలు (బలములేనివారు) అని, నిత్యం = ఎల్లపుడును, ఆహుః=చెప్పుదురో, తేకవివరాః=ఆకవీంద్రులు. నూనం=నిజముగా, విపరీతవాచః హి=తప్పుడుమాట (కూఁత) లు గలవారుసుమా! యాభిః=ఏస్త్రీలచేత, విలో...పాతైః-విలోలతర=మిక్కిలి కదలునట్టి తారక=నల్లగ్రుడ్డులు గల, దృష్టిపాతైః=చూపువ్రేటులచేత, శక్రాదయః అపి = ఇంద్రాదులు సైతము, విజితాః = గెలువఁబడిరో, తాః=ఆస్త్రీలు, అబలాః కథం=అబలలు (బలములేనివారు) ఎట్లు (అగుదురు)?

Vedanta.Sangraham

తా. జవరాండ్రను జూచి వీరుబలము లేనివా రని యెల్లప్పుడు వర్ణించెడికవులు ప్రత్యక్షమునకు విరుద్ధముగామాటాడువారు. ఇది నిక్కము. స్త్రీలు చంచలములగు తమ గ్రుడ్డుల నిట్టటు త్రిప్పుటచేత నే సర్వరాక్షస సంహారము గావించిన యింద్రాదులను కూడ గెల్చిరి. అట్టి కామినుల నెట్లు అబల లని చెప్పఁదగును. కావున వారు దుర్బల లని చెప్పు కవులు మాటలపటిమ లేనివా రుగాని వా రెన్నటికిని అబలలు గారు.

చ. అతివలఁ జూచి వీ రబలలంచు వచించు మహాకవీంద్రు లు
ద్ధతవిపరీత వాదు లిదిదబ్బర గాదు విలాసినీసము
చితతరశాక్షిపాతములచే గెలువంబడి రింద్ర ముఖ్యులుక్
ధృతి నటువంటివా రబల లేగతి నైరి తలంచి చూడఁగన్.

అవ. మన్మథుఁడు కామినులకుఁ బనివాఁ డని చెప్పఁబడుచున్నది:—

శ్లో. నూనమాజ్ఞాకర స్తస్యాః సుభ్రువో మకరధ్వజః,
యత స్తన్నేత్రసంచారసూచితేషు ప్రవర్తతే. 11

వ్యా.—అథ కామదేవస్య కామినీకింకరత్వముత్ప్రేక్ష్యతే—నూనమితి—మకరధ్వజః కామదేవ స్తస్యాః ప్రసిద్ధాయాః పూర్వోక్తాయా వా, సుభ్రువః కామిన్యాః- జాతావేకవచనమ్ - సుభ్రువామిత్యర్థః, ఆజ్ఞాం కరోతీత్యాజ్ఞాకరః కింకరః * 'కృఞో హేతు-' ఇత్యాదినా టప్రత్యయః, నూనమిత్యుత్ప్రేక్షాయామ్: కుతః? యతః కారణ స్తస్యాః సుభ్రువో - నేత్రసంచారేణ దృష్టిప్రసారేణ - సూచితేషు సంజ్ఞాపితేషు, ప్రవర్తతే - యథా లోకే స్వామిదృష్టిసూచితే భృత్యః ప్రవర్తతే తద్వదిత్యర్థః. అతః కామినీనాం నూనమయం కింకర ఇతి భావః; కామినీకటాక్షమాత్రేణైవ జనస్య మన్మథావేశసమ్భవాదియముత్ప్రేక్షా; సా చ, నూనమితి వ్యఞ్జక సద్భావాద్వాచ్యా. త దుక్తమ్—

'మన్యే శఙ్కే ధ్రువం నూనం ప్రాయ ఇత్యేవమాదిభిః,
ఉత్ప్రేక్షా వ్యజ్యతే శబ్దై రివశబ్దోఽపి తాదృశః' ఇతి.

ఏతేన తాసామప్రతిహతజగద్వశీకరణసామర్థ్యం వ్యజ్యతే. అనుష్టుప్.

టీ. మకరధ్వజః=మన్మథుఁడు, నూనం=నిశ్చయముగా, సుభ్రువః=చక్కనికనుబొమలు గల, తస్యాః=ఆయువతికి, ఆజ్ఞాకరః=బంటు; (దొర ఎవరిని చూపి కొట్టుమనునో బంటు వానిని కొట్టునుగదా? అట్లే యనుట) యతః=ఏల యన, తన్నే... తేషు-తత్=

ఆయువతియొక్క; నేత్ర=కన్నులయొక్క, సంచార=చలనములచే, సూచిత=చూపఁబడిన, ఇషు=బాణములు గలుగునట్లుగా, (లేక, సంచార=చలనములకు, సు+ఊచితేషు=మిక్కిలి తగినటువంటి..., లేక, సూచిత = చూపఁబడినవారిపై, ఇషు=బాణములు గలుగునట్లుగా, లేక, సూచితేషు = చూపఁబడినవారియందు, లేక, 'ఇషుః', అనుపాఠమున-బాణములు గలవాఁడై) ప్రవర్తతే=ప్రవర్తించుచున్నాఁడు.

తా. మరుఁ డతివయొక్క విధేయుఁ డగు సేవకుఁడేమో. కావుననే యతివలు కంటిచూపుచేఁ జూపఁబడినవారికడకుఁ బోవుచుండును. లోకంబునఁ బ్రభువు పొమ్మన్న చోటికిఁ బనివాఁ డేగుచుండును. అట్లే మరుఁడు కాంతలు దృష్టితోఁ గనఁబఱచిన వారిమీఁదికిఁ బోవుచుండును గావున నతివల కితఁడు పనివాఁడై యుండనోపును. కామినీజనంబుల క్రీఁగంటి చూడ్కులు పడినమాత్రముననే పురుషులు మన్మథునిబారిఁ దగులుదురు.

క. నారీజనముల కాజ్ఞా
కారి యగుభటుండు మరుఁడు గాఁబోలుఁ జుమీ
వారికటాక్షము సోఁకిన
వారియెడన వాఁడిఁ జూపి వర్తించుఁగదా.

అవ. ఒకకామి యొకానొక కాంతను శ్లాఘించునట్లు శ్లేషమూలమున దానిని సంబోధించువిధంబు నీరెండుశ్లోకములచేఁ జెప్పుచున్నాఁడు:—

శ్లో. కేశాః సంయమినః శ్రుతేరపి పరం పారం గతే లోచనే
అన్తర్వక్త్రమపి స్వభావశుచిభిః కీర్ణం ద్విజానాం గణైః,
ముక్తానాం సతతాధివాసరుచిరౌ వక్షోజకుమ్భావిమౌ
విత్థం తన్వి వపుః ప్రశాన్తమపి తే రాగం కరోత్యేవ నః. 12

వ్యా.—అథ రాగిణః శ్లేషవైచిత్ర్యాత్కామినీప్రశంసాపరం వచనం సమ్బోధన మభిధాయాహ ద్వాభ్యామ్-కేశా ఇతి.-కేశాః శిరోరుహాః, సంయమినః సంయతాః సమ్యఙ్నియమవన్తశ్చ, లోచనే అపి శ్రుతేః పరం పారం కర్ణాన్తవిశ్రాన్తత్వం వేదాన్తపరిశీలన తాత్పర్యం చ, గతే, అన్తర్వక్త్రం వక్త్రాభ్యన్తరమపి, స్వభావతః నిసర్గాచ్ఛుచిభిః శుభ్రైః పవిత్రైశ్చ, ద్విజానాం దన్తానాం విప్రాణాం చ -ని. 'దన్తవిప్రాణ్డజా ద్విజాః' ఇత్యమరః. గణైః, కీర్ణం వ్యాప్తమ్ ఇమౌ ఏతౌ ఇతి హస్తనిర్దేశః, వక్షోజకుమ్భౌ కుచకుమ్భౌ, ముక్తానాం మౌక్తికహారాణాం జీవన్ముక్తానాం చ, సతతాధివాసేన నిరన్తరావస్థానేన సన్తతనివాసేన చ,రుచిరౌ-ని. 'ముక్తా తు మౌక్తికే ముక్తః'-'ప్రాప్తముక్తా తు మోచితః' ఇత్యుభయ

Vedanta. Sangraham

త్రాపి విశ్వః. అతః హే తన్వి - ఇత్థముక్తప్రకారేణ, తే వపుః శరీరం ప్రశాన్తం ప్రసన్నమ్-వైరాగ్యసాధనసంపత్తిమదపీతి యావత్ * 'వాదాన్త' ఇత్యాదినా నిపాతః, నోఽస్మాకం, రాగమనురక్తిమ్ - సమ్భోగాభిలాషమేవేతి యావత్, కరోతి ఉత్పాదయతి-న తు వైరాగ్యమితి విరోధః - స చోక్తరీత్యా ఆభాసితత్వాద్విరోధాభాసోఽలఙ్కారః - 'ఆభాసత్వే విరోధస్య విరోధాభాస ఇష్యతే' ఇతి లక్షణాత్, స చ శ్లేషప్రతిభోత్థాపిత ఇతి తయోరఙ్గాఙ్గిభావేన సంకరః; లోచనే అన్తర్వక్త్రమిత్యత్ర * ప్రగృహ్యత్వాత్ప్రకృతిభావః * 'ఈదూదేద్ద్వివచనం ప్రగృహ్యమ్' ఇతి ప్రగృహ్యసంజ్ఞా. శార్దూలవిక్రీడితమ్.

టీ. హే తన్వి=ఓకృశాంగీ, తే=నీయొక్క, కేశాః=వెండ్రుకలు, సంయమినః = చక్కని నియమముగలవి (ముడిగలవి అని వాస్తవార్థము), లోచనే అపి = కన్నులును, శ్రుతేః=వేదముయొక్క (చెవియొక్క), పరం = ఉత్తమమైన, పారం = తుదను, గతే= పొందినవి. (అనఁగా వేదాంతమును ఉపనిషత్తులను) పఠించినవి- (చెవియవతలియంచు వఱకు వ్యాపించినవి-మిక్కిలి వాలుగన్నులనుట.) వక్త్రం=నోరు, అంతః=లోపల, స్వభావ శుచిభిః - స్వభావ = ప్రకృతిచేతనే, శుచిభిః=పవిత్రులైన (తెల్లనైన), ద్విజానాం = బ్రాహ్మణులయొక్క (దంతములయొక్క) గణైః = సమూహములచేత, కీర్ణం=వ్యాప్తమైనది (సహజముగ పవిత్రు లగు బ్రాహ్మణులసంఘముచేఁ జుట్టుకొనఁబడినది—సహజముగ తెల్లని పలువరుస గలది). ఇమౌ=ఈ, వక్షోజకుంభౌ = చనుగిండ్లు, ముక్తానాం=ముక్తుల (పుణ్యపురుషుల)యొక్క (ముత్యములయొక్క), సత...చిరా-సతత = ఎల్లప్పుడు, అధివాస=కాఁపురము (ఉనికి)చేత, రుచిరౌ=ప్రకాశించునవి. ఇత్థం = ఇట్లు, తే=నీయొక్క, వపుః=శరీరము, ప్రశాంతం అపి=శాంతినిఁ (విరక్తిని) బొందినదైనను, నః=మాకు, రాగం ఏవ=అనురాగమునే, కరోతి=చేయుచున్నది.

తా. ఓకాంతా! నీకేశములు సంయములు (చక్కని నియమంబు గలవి). నీకన్నులో శ్రుతిపారంగతములై యున్నవి (ఉపనిషద్విచారము చేయునవిగనున్నవి). నీనోటిరంధ్రమును స్వభావశుద్ధద్విజగణములతోఁ గూడియున్నది (చక్కనినడతగలబ్రాహ్మణగణములతోఁ గూడియున్నది). ఈ నీకుచకుంభములును ముక్తుల కెల్లప్పు డునికిరైయె యున్నవి. (జీవన్ముక్తుల కెల్లప్పుడు తావరమై వెలయుచున్నది). ఓసన్ననిమేనిఁగగలదానా! నీమే నిట్లు శాంతమైయున్నను (వైరాగ్యసాధనసంపత్తిగలదిగ నున్నను)

Vedanta Sangraham

మాకు రాగమునే (సంభోగాభిలాషనే) కల్గించుచున్నది. ఇది యొక్క- వింతగదా! (శాంతులకడఁ జేరినవారికి వైరాగ్యము గలుగవలసి యుండఁగా, సంభోగాభిలాష గలిగించుట యనునది విరోధము). ఓతన్వీ! నీ నెఱికురులు ముడివేయఁబడియున్నవి. నీకన్నులు చెవితుద నొందుచున్నవి. నీవదనంబునఁ దెల్లనిపల్వరుస లున్నవి. నీగుబ్బపాలిండ్లు ము త్తెపుసరులతో నెల్లప్పుడు వెలయుచున్నవి. నీశరీర మిట్లు తేట దనము గలిగియుండుటచే మాకు రాగమును గలిగించుట వింతగాదు. అని పరిహారము.

ఈశ్లోకమున స్త్రీశరీరము శాంతమయ్యు రాగజనకంబుగా నున్న దనుటచే విరోధము. అది పైఁజెప్పినతీరున నాభాసిత మగుటచే విరోధా భాసాలంకారము. సంయమి, శ్రుతి, ద్విజాదిపదములకు శ్లేషము చెప్పు టచే రెంటికిని సంకరము.

ఉ. వావిరిఁ గన్నుదోయి శ్రుతిపారగ మెంతయు సంయముల్ కురుల్
 భావశుచి ద్విజప్రకరభాజన మెన్న ముఖాంతరంబు ము
 క్తావళిరమ్యముల్ కుచము లక్కట యిట్లు ప్రశాంతమయ్యు రా
 జీవదళాక్షి మేను విరచించుచు నున్నది మాకు రాగమున్.

శ్లో. ముగ్ధే ధానుష్కతా కేయమపూర్వా త్వయి దృశ్యతే,
 యయా విధ్యసి చేతాంసి గుణైరేవ న సాయకైః. 13

వ్యా.—ముగ్ధ ఇతి.—ధనుః ప్రహరణమస్య ధానుష్కః ధన్వీ* ప్రహరణమ్; ఇతి ఠక్* 'ఇసుసుక్తాన్తా త్కః. ని. 'ధన్వీ ధనుష్మాన్ధానుష్కః' ఇత్యమరః. తస్య భావస్తత్తా, హే ముగ్ధే సున్దరి-ని. 'ముగ్ధస్సుందరమూఢయోః' ఇత్యమరః. యద్వా హే ఉదయద్యౌవనభావే, త్వయ్యపూర్వా అదృష్టచరా-అసాధారణీతి యావత్ - ధాను ష్కతా దృశ్యతే, ఇయం ధానుష్కతా, కా కీదృశీ - న జ్ఞాయత ఇత్యర్థః. కుతః? యయా ధానుష్కతయా హేతునా, చేతాంసి యువజనమనాంసి దుర్లక్ష్యాణీతి భావః, గుణా మాధుర్య-రూపయౌవనాదయశ్చ తైరేవ, విధ్యసి సంప్రహరసి, సాయకైః బాణైస్తు, న విధ్యసి, యతః లోకే ధానుష్కాః ప్రౌఢా ఏవ సులక్ష్యాణ్యేవ లక్ష్యాణి బాణైరేవ విధ్యన్తి, త్వం తు ముగ్ధాఽసి దుర్లక్ష్యాణ్యపి లక్ష్యాణి మౌర్వీభిరేవ విధ్యసీతి కృత్వా త్వదీయధానుష్కతాయా అపూర్వత్వాదజ్ఞేయత్వమితి భావః; స్త్రీణాం రూప యౌవనగుణసంపత్తిరేవ పరప్రహరణసాధనమితి ఫలితార్థః.

vedanta.sangraham

అత్ర పూర్వవాక్యార్థస్యోత్తరవాక్యార్థసమర్థితత్వాద్వాక్యార్థహేతుకం కావ్యలిఙ్గమ్; తచ్చ గుణయోః శ్లేషభిత్తికాభేదాధ్యవసాయమూలాతిశయోక్తిర్విరోధ్యాభాసయోర్విరోధాభాసేన సఙ్కరః; తేన చ ప్రసిద్ధాద్ధానుష్కాదుపమానాదుపమేయభూతముగ్ధాయా ఆధిక్య ప్రతీతేర్వ్యతిరేకో వ్యజ్యత ఇత్యలఙ్కారేణాలఙ్కారధ్వనిః. అనుష్టుప్.

టీ. హేముగ్ధే=ఓపిల్లా ! (ముద్దరాలా!) యయా=దేని చేత, చేతాంసి = మనస్సులను, గుణైః ఏవ=అల్లెత్రాడులచేతనే (రూపలావణ్యాది గుణములచేతనే),విధ్యసి=వేధించుచున్నావో, సాయకైః=బాణములచే, న (విధ్యసి)=వేధింపవో, (అటువంటి) అపూర్వా=మును పెక్కడలేని, ధానుష్కతా = విలుకేర్పరితనము, త్వయి = నీయందు, దృశ్యతే=కనఁబడుచున్నది, ఇయం కా=ఇది యెట్టిది ?

తా. ఓముద్దరాలా ! నీయెడ క్రొత్తదైన విలుకానితనము గన్పట్టుచున్నది. లోకంబునఁ బ్రోడలగు విలుకాండ్రు చక్కఁగాఁ గనఁబడు లక్ష్యవస్తువులనే బాణములతోఁ గొట్టుదురు. నీవన్ననో ముగ్ధవయ్యుఁ (మూఢవయ్యు, అందగత్తెవయ్యు) గంటికిఁ గనఁబడని లక్ష్యములగు మనస్సులను గుణములచేతనే (అల్లెత్రాటిచేతనే, సౌందర్యాదిగుణముల చేతనే) గొట్టుచున్నావు. ఇది వింతగదా! (అనఁగా నీవు నీసౌందర్యాది గుణంబులచే మామనస్సులను ఆకర్షించుచున్నావు అని సమాధానము.)

క. శరములచే భేదింపక, నిరతముఁ జేసెదవు హృదయనిర్భేదము భా
సురగుణములచే నద్భుత, కరచాపప్రౌఢి నీకె కలదు లతాంగీ.

శ్లో. సతి ప్రదీపే [1]సత్యగ్నౌ సత్సు తారా [2]రవీన్దుషు,
వినా మే మృగశాబాక్ష్యా తమోభూతమిదం జగత్ . 14

వ్యా.—సతీతి—ప్రదీపే అర్థప్రకాశదీప్తార్చిషి, సతి విద్యమానేఽపి అగ్నౌ తథాభూతే వహ్నౌ, చ సత్యపి, 1. 'సత్యర్కే' ఇతి పాఠే త్రిలోకప్రకాశకే సూర్యే, సత్యపి, తథా తారా2. మణీన్దుషు తిమిర నిరాసకత్వేన ప్రసిద్ధేషు నక్షత్రపద్మరాగాదిమాణిక్యచన్ద్రేషు, సత్స్వపి. తథా ప్రసిద్ధయా పూర్వానుభూతయా వా, మృగశాబస్య బాలహారిణస్యేవాక్షిణీ యస్యాస్తయా, ప్రియతమయా వినా *బహుప్రీహౌ సక్థ్యక్ష్ణోః స్వాఙ్గాత్షచ్, * 'షిద్గౌరాదిభ్యశ్చ' ఇతి ఙీష్ - ఇదం జగన్మే మమ, తమోభూతమన్ధకారమయమ్, లక్ష్యత ఇతి శేషః, తస్యా ఏవ మమ నయనజ్యోతిష్ట్వాదితి భావః.

అత్రాన్ధకారనిరాకరణసమర్థత్వేన ప్రసిద్ధే ప్రదీపాదికారణసముదాయే సత్యపి తన్నిరాసరూపకార్యానుత్థానాద్విశేషోక్తిరలంకారః. 'తత్సామగ్ర్యామనుత్పత్తిర్విశేషోక్తిర్నిగద్యతే' ఇతి లక్షణాత్; తథా ప్రదీపాదిసద్భావేఽపి తమోభూతత్వమితి విరోధశ్చ వ్యజ్యతే; తేన చాస్య మహామోహాన్ధత్వం వస్తు గమ్యత ఇత్యలంకారేణ వస్తుధ్వనిః. వృత్తం పూర్వవత్.

టీ. ప్రదీపే=దీపము, సతి=ఉన్నను, అగ్నౌ = నిప్పు, సతి = ఉన్నను, తారారవి ఇందుషు=చుక్కలు, సూర్యుఁడును, చంద్రుఁడును, సత్సు = ఉన్నను, మృగశాబలక్ష్మ్యా వినా=లేడిపిల్లకన్నులవంటి కన్నులుగలది (నాప్రియురాలు) లేక, ఇదం = ఈ, జగత్= లోకము, తమోభూతం=చీఁకటియైనది.

తా. వెలుఁగు నిచ్చుటకు పగటిపూట సూర్యుఁడును, రాత్రులందు చంద్రుఁడు, నక్షత్రములు, అగ్నిహోత్రుఁడు, దీపము మొదలగు వస్తువులున్నను, ఆ లేడిపిల్లకన్నులంబోలు కన్నులు గల యామగువ లేమిచే నీజగమెల్ల నిరులు గ్రమ్మియున్నట్లే తోఁచుచున్నది. ఆ కాంతయే నాకంటికి వెలుతురు నిచ్చినది కావున నది లేక నేను జడుఁడనై యున్నాను. అని యొక కాముకుఁడు తన చెలికానితోఁ జెప్పుకొనెను.

ఆ. పెక్కుదివియ లున్న ♦ జక్కవచెలి యున్న
రిక్కరాయఁ డున్నఁ ♦ జుక్క లున్నఁ
జిన్ని లేడిచూడ్కి ♦ చేడియ నెడఁబాయు
నప్పు డంధకార ♦ మయ్యె జగము.

శ్లో. ఉద్వృత్తః స్తనభార ఏష తరళే నేత్రే చలే భ్రూలతే
రాగాధిష్ఠితమోష్ఠపల్లవమిదం కుర్వన్తు నామ వ్యథామ్,
సౌభాగ్యాక్షరపఙ్క్తికేవ లిఖితా పుష్పాయుధేన స్వయం
మధ్యస్థాఽపి కరోతి తాపమధికం రోమావలిః కేన సా. 15

వ్యా.—ఉద్వృత్త ఇతి —ఉద్వృత్తోఽత్యన్తవర్తులః ఉత్పథగతశ్చ, ఏష ఇతి పురోవర్తినో హస్తనిర్దేశః, స్తనభారశ్చ, తరలే లీలావిలోలే చపలే చేతి గమ్యతే, నేత్రే, చలే రేచితాదివిలాసచఞ్చలే స్థిరత్వహీనే చ, భ్రూలతే చ, రాగేణ లౌహిత్యేన మాత్సర్యేణ చాధిష్ఠితమ్-తద్భూయిష్ఠమిత్యర్థః ని. 'రాగశ్చ రక్తేమాత్సర్యే క్లేశాదౌ లోహితేషు చ, ఇత్యుభయత్రాపి విశ్వః, శాశ్వతశ్చ, ఇదమితి నిర్దేశః, ఓష్ఠపల్లవం అధరకిసలయం,

చేత్యేతాసీతి శేషః. వ్యథాం మనఃపీడాం, కుర్వన్తు, నామేతి కుత్సాయామ్, ఖలానాం పరపీడాకరణస్య స్వాభావికత్వాదితి భావః; కిం తు పుష్పాయుధేన కామదేవేన, స్వయం స్వహస్తేన, లిఖితా, సౌభాగ్యాక్షరమాలికా సౌభాగ్యవ్యఞ్జకపుణ్యవర్ణపఙ్క్తిరివస్థితేత్యుత్ప్రేక్షా, తథా మధ్యస్థా అవలగ్నప్రదేశవిలగ్నా తటస్థాఽపి, సా రోమావలిః రోమరాజిః, కేన వా హేతునా, అధికం, తాపం కరోతి మనస్సంతాపయతి, విశిష్టతటస్థస్య పరసంతాపకరణానౌచిత్యాదితి భావః.

అత్ర పూర్వార్ధే ఉద్వృత్తత్వాదిపదార్థానాం శ్లేషభఙ్గ్యా స్వాభావ్యేన చ విశేషణగత్యా పీడాకరణం పదార్థం ప్రతి హేతుత్వకథనాత్పదార్థహేతుకమేకం కావ్యలిఙ్గమ్: ఉత్తరార్ధే తు తటస్థపదార్థస్య శ్లేషభఙ్గ్యైవ కేన సంతాపయతీత్యాక్షేప పదార్థం ప్రతి హేతుత్వకథనాదపరం చ; తచ్చోక్తోత్ప్రేక్షయా సాపేక్షితత్వాత్సంకీర్ణమ్; తత్పూర్వవాక్యకావ్యలిఙ్గేన నైరపేక్ష్యాత్సంసృజ్యత ఇత్యనయోః సజాతీయ సంసృష్టిః; వితేన స్తనభారాదేర్లోకోత్తరలావణ్యసంపన్నత్యమత్వ స్తజనస మ్మోహకత్వేన సూచ్యతే. శార్దూలవిక్రీడితం వృత్తమ్.

టీ. ఉద్వృత్తః = మదించిన (పైకి ఉబికి గుండ్రనైయున్న), ఏషః స్తనభారః= ఈచనులబరువు (అనఁగా: బరువయినచనులు), తరళే=చపలము లయిన (అందము లయిన), నేత్రే=కన్నులు, చలే=చంచలములైన, భ్రూలతే=బొమతీఁగలు, రాగా ..తమ్ - రాగ= మచ్చరముచే (ఎఱుపుచే), అధిష్ఠితం=పొందఁబడిన, ఇదం ఓష్ఠపల్లవం=ఈమోవిచిగురు, వ్యథాం=కష్టమును, కుర్వన్తునామ = చేసినను చేయునుగాక. పుష్పాయుధేన=మన్మథుని చేత, స్వయం = తనంతటనే, లిఖితా = వ్రాయఁబడిన, సౌ .. క్తికా ఇవ - సౌభాగ్య= పెనిమిటి ప్రేమించుటయొక్క (తన్ను ప్రియుఁడు నిష్కపటముగఁ బ్రేమించె నని తెలుపునట్టి), అక్షరపఙ్క్తికా ఇవ (స్థితా) = అక్షరములబంతివలె నున్న, సా రోమావళిః = ఆనూఁగారు, మధ్యస్థా అపి=(ఏపక్షమునను జేరక) తటస్థముగనున్నను (నడుము మీఁద నున్నదయ్యును, కేన = దేనిచేత, అధికం = మిక్కిలి, తాపం = సంతాపమును, కరోతి = చేయుచున్నది ?

తా. ఈయుద్వృత్తమయిన (గర్వించిన; అని బాహ్యార్థము. గుండ్రనైన; అని అంతరార్థము.) చనుల బరువును, ఈచపలములైన (నిలుకడలేని; బా. కదలుచుండు=అంత.) ఈచంచలము లయిన కనుబొమలును, రాగములుగల (మచ్చరము గలదగు; అని బా. ఎఱుపుగల; అని అంత.)

Vedanta Sangraham

వ్యథను గలిగించినను గలిగింపనీ. మన్మథుండు స్వయముగా వ్రాసిన సౌభాగ్యమును దెల్పునక్షరపంక్తియో యనఁదగిన యీనూఁగారుమధ్యస్థమయినను (తిన్నదై యున్నను; బా. నడుమునున్నను, అంత.) మీఁదు మిక్కిలిగాఁ దాపంబు గలిగించుచున్నది. ఏ కారణముచేతనో తెలియకున్నది. లోకంబున గర్వచాపలద్వేషాదిగుణములు గలవారు పరులకు హాని చేయుట సహజమే. నెమ్మదిగలవాఁడు గూడ నొరులను బాధించుట యాశ్చర్యకరంబుగా నున్నది. నీచనుల యుబ్బును, అదరుపాటును, బెళుకు కనులచూడ్కులును, నీకనుబొమ్మలలీలలును, నీయెఱ్ఱని కెమ్మోవి చిగురును మనమునకు వ్యథను గలిగించుచున్నవి. వీఁయన్నిటికంటె నెక్కువగా మరుఁడు వ్రాసినయక్షరములబంతియో యనఁదగు నీనూఁగారు నన్ను మదనానిలసంతప్తునిఁ జేయుచున్నది. నీయెడ మరులు గలిగి, నిన్నుఁ బొందుటకు వీలుగానిచే నన్నీ యంగములెల్ల వెతలఁ ద్రోయుచున్నవి. నన్ను దయతోఁ జూచి నీతోడిపొందను గ్రహింపుము.

చ. గరువపుఁజన్నులుం బెళుకు గన్నులు నిల్కడలేని కన్బొమల్
మరియును నెఱ్ఱవాలుఁజిగిమోవియుఁ దాపముఁ జేయగాఁ దగుఁ
స్మరలిఖితోరుభాగ్యలిపిజాల మనం దగి మధ్యవర్తియై
పరఁగినరోమరాజియును బాయక తాపముఁ జేయు నాయమే.

శ్లో. ముఖేన చన్ద్రకాన్తేన మహానీలైః శిరోరుహైః,
కరాభ్యాం పద్మరాగాభ్యాం రేజే రత్నమయీవ సా. 16

వ్యా.—ముఖేన ఇతి—చన్ద్రకాన్తేన ఇన్దుసున్దరేణ చన్ద్రకాన్తమణిరూపేణ చేతి గమ్యతే, ముఖేన చ, మహానీలైరతిమేచకైః సింహలద్వీపసంభవేన్ద్రనీలైశ్చ-శిరోరుహైః కున్తలైశ్చ - 'సింహలస్యాకరోద్భూతా మహానీలాస్తు తే స్మృతాః' ఇతి భగవానగస్త్యః, తథా పద్మస్య రాగ ఇవ రాగో యయోస్తా తాభ్యాం పద్మరాగరూపాభ్యాం చ, కరాభ్యామ్. సా సున్దరీ, రత్నమయీ రత్నరూపేవ, రేజే. * 'తత్ ప్రకృతవచనే మయట్' * 'టిడ్ఢాణఞ్-', ఇత్యాదినా ఙీప్. అనుష్టుప్.

టీ. చంద్రకాంతేన = చంద్రునివలె నందమైన (చంద్రకాంతమణియైన, అని మఱియొక యర్థము), ముఖేన=ముఖముచేతను, మహానీలైః = మిక్కిలి నల్లనైన (ఇంద్రనీలమణులైన), శిరోరుహైః=తలవెండ్రుకలచేతను, పద్మరాగాభ్యాం=తామరలయొఱుపు

Vedanta Sangraham

వంటి యెఱుపుగలవైన (కెంపు లయిన), కరాభ్యాం = చేతులచేతను, సా = ఆకాంత, రత్నమయీ ఇవ=మణులచేఁ జేయఁబడినదియో యన, రేజే=ప్రకాశించెను.

తా. చంద్రకాంతమణిరూప మైన మోమును, గొప్పనీలముల రూపు దాల్చినకురులును. పద్మరాగమణిరూపము లైన కరంబులు గలది యగుటంజేసి, యాచెలువ రత్నమయ మై యున్నట్లు కానిపించెను. ఆసుందరియొక్క మోము చందురునిమాడ్కి మనోహరముగను, నెఱికురులు మిక్కిలి నల్లవిగను, హస్తములు తామరపూవులమాడ్కి నెఱ్ఱగను నున్నవి.

తే. మిగుల శశికాంత మైననెమ్మోముచేత
నెఱి మహానీలరుచు లైననెఱులచేత
జలజరాగము లయినహస్తములచేత
రత్నమయ మనఁ గామినీరత్న మమరె.

శ్లో. గురుణా స్తనభారేణ ముఖచన్ద్రేణ భాస్వతా,
శనైశ్చరాభ్యాం పాదాభ్యాం రేజే గ్రహమయీవ సా. 17

వ్యా.—గురుణేతి.—గురుణా దుర్భరేణగీష్పతిరూపేణ చ- ని. 'గురుస్తు గీష్పతౌ శ్రేష్ఠే గురౌ పితరి దుర్భరే' ఇత్యుభయత్రాపి శబ్దార్ణవే. స్తనభారేణ చ, భాస్వతా ప్రకాశవతా భాస్కరేణ చ- ని. 'భాస్వాన్ భాస్కరసూర్యయోః' ఇతి విశ్వః. ముఖ మేవ చన్ద్రస్తేన చ, శనైశ్చరాభ్యాం మన్దగమనాభ్యాం శనైశ్చరాఖ్యగ్రహాభ్యాం చ, పాదాభ్యాం చ సా గ్రహమయీవ రేజే, ప్రక్రియా తు పూర్వవత్.

అత్ర శ్లోకద్వయేఽపి శ్లేషమహిమ్నా రత్నమయత్వగ్రహమయత్వోత్ప్రేక్ష ణాత్ శ్లేషసంకీర్ణేయముత్ప్రేక్షా; తయా చాస్యా లోకోత్తరాకారరూపలావణ్య సౌన్దర్యకాన్తివిశేషభాగ్యసౌభాగ్యాదిసకలకల్యాణగుణాభిరామత్వం గమ్యతే; ఏతచ్చ మదీయశృఙ్గారశృఙ్గాటకే రుక్మిణీవల్లభవ్యాఖ్యానే 'నిధిమయీ గ్రహమయీ' ఇత్యత్ర విస్తరేణ ప్రపఞ్చితమితీహోపరమ్యతే. అనుష్టుప్.

టీ. గురుణా=గొప్పదియైన (బృహస్పతియైన, అనియర్థాంతరము), స్తనభారేణ = చనులబరువుచేతను భాస్వతా=కాంతి గల (సూర్యునిచేతను), ముఖచంద్రేణ = ముఖము అనెడి చంద్రునిచేతను, శనైశ్చరాభ్యాం=మెల్లగ నడచు (శనైశ్చరు లయిన), పాదాభ్యాం=అడుగులచేతను, సా = ఆకాంత, గ్రహమయీ ఇవ = గ్రహరూపిణియో యన

(అనఁగా: బ్రహ్మ గ్రహములచేతనే యామెయవయవముల నిర్మించెనో యనునట్లు), రేజే=ప్రకాశించెను.

తా. స్తనభార మనెడి గురువును, వెలుఁగు గలవాఁడగు ముఖ మనెడి చంద్రుఁడును, శనైశ్చరము లగుపాదంబులును గలది యాట వలన నాసుందరి గ్రహమయి యుండునట్లు మెఱయుచుండెను. ఆ మగువయొక్క మోము చంద్రునివలెను, స్తనములు మిక్కిలి బరువు గలవిగను, పాదములు తిన్ననినడక గలవిగాను నుండెను.

క. గురు వగుకుచభారంబును
సరసకళాభాస్వదాస్యచంద్రుండు శనై
శ్చరము లగుచరణములుఁ గల
కరిగమన దనర్చె నౌర గ్రహరూప యనన్.

శ్లో. తస్యాః స్తనౌ యది ఘనౌ జఘనం చ హారి
వక్త్రం చ చారు తవ చిత్త కిమాకులత్వమ్,
పుణ్యం కురుష్వ యది తేషు తవాస్తి వాఞ్ఛా
పుణ్యైర్వినా న హి భవన్తి సమీహితార్థాః. 18

వ్యా.—తస్యా ఇతి.—తస్యాస్తరుణ్యాః స్తనౌ, ఘనౌ నిబిడౌ యద్యపి, జఘనం కటిపురోభాగశ్చ, హారి మనోహారి యద్యపి- ని. 'స్త్రీకట్యాః క్లీబే తు జఘనం పురః' ఇత్యమరః. వక్త్రం చ చారు మనోజ్ఞం యద్యపి, హేచిత్త, తవ, ఆకులత్వం లోలుపత్వం, కిం కిమర్థమ్? మాస్త్విత్యర్థః, తావన్మాత్రేణాసంభవాదితి భావః. తర్హి కిం కర్తవ్యమిత్యత ఆహ—తేషు స్తనాదిషు, తవ, వాఞ్ఛా సంభోగాభిలాషః, ఉ స్తి యది వర్తతే చేత్, తర్హి పుణ్యం సత్కర్మ, కురుష్వ సమాచర. కుతః? పుణ్యైర్వినా సమీహితార్థా వాఞ్ఛితార్థా, న భవన్తి హి ఖలు, జ్యోతిష్టోమాదిసత్కర్మాచరణేన రమ్యాభసంభోగవత్స్వేన చిత్పుణ్యవిశేషేణ తవాపి తత్సంభోగః సంభవిష్యతీతి భావః అర్థాన్తరన్యాసాలంకారః.

వసన్తతిలకా.

టీ. తస్యాః = ఆపెయొక్క, స్తనౌ=చన్నులు, ఘనౌ=గొప్పవి (ఒండొకటి కదిసినవి అని కాని), జఘనం చ=మొలయు, హారి=అందమైనది, వక్త్రం చ = ముఖమును, చారు=సుందరమైనది, యది=అయినందులకు, చిత్త = ఓమనసా! తవ = నీకు, ఆకులత్వం కిం=కలఁత యేల? తేషు=వానియందు, తవ = నీకు, వాంఛా యది=కోరికయేని, పుణ్యం=

పుణ్యమును, కురుష్వ=చేసికొనుము. (ఏల యన) పుణ్యైః వినా=పుణ్యములులేక, సమీహిత అర్థాః=కోరఁబడిన వస్తువులు, న భవంతి హి=కలుగవుగదా?

తా. ఆనాతియొక్క గుబ్బలు గొప్పవిగా నున్న నేమి? ఆయుగ్మలి పిఱుఁదులు మనోహరంబుగా నున్న నేమి? ఆయతివ మోము చక్కనిదిగ నున్న నేమి? ఓమనసా! నీ కేల యీకాఁవరపాటు? నీకు వానియందుఁ గోర్కి గలదేని, తపస్సు దానము మొదలగు పుణ్యకార్యములను జేయుము. దానధర్మాదులం జేయక కోరినకోర్కు లబ్బునే? జ్యోతిష్టోమాదియాగంబుల నొనరించువారికి రంభాదితెలిగంటియన్నువలసంభోగ మబ్బినట్లు, ఏదియో పుణ్యవిశేష మున్న నే కాని యోమనసా! నీకట్టియుత్తమాంగనయొక్క సంభోగము దొరక నేరదు.

చ. సుదతిపయోధరంబు లతిసుందరముల్ జఘనంబు రమ్య మా
వదనము హృద్య మంచుఁ జలోవర్తన మేటికి నీకుఁ జిత్తమా
కదలక వానిపైఁ దలఁపు గల్గినఁ బున్నెము లాచరింపు మిం
పొదవ లభించునే సుకృతయోగము లేక సమీహితార్థముల్.

అవ. సుందరస్త్రీలవిలాసమహిమను వర్ణింపుచున్నాఁడు:—

శ్లో. ఇమే తారుణ్యశ్రీనవపరిమళాః ప్రౌఢసురత
ప్రతాపప్రారంభాః స్మరవిజయదానప్రతిభువః,
చిరం చేతశ్చోరా అభినవవికారైకగురవో
విలాసవ్యాపారాః కిమపి విజయన్తే మృగదృశామ్. 19

వ్యా —అథ విలాసవర్ణనం నిగమయతి —ఇమే ఇతి.—తారుణ్యశ్రియో యౌవనసంపదో- నవపరిమలా నూతనపరిమలప్రాయాః తద్వదభివ్యఞ్జకా ఇత్యర్థః యద్వా తారుణ్యశ్రియో నవోఽపూర్వః పరిమలః సౌభాగ్యవిశేషో యేషాం తే తథోక్తాః, ప్రౌఢసురతం ప్రచణ్డరతిస్తత్ర యః ప్రతాపః సామర్థ్యమ్ తస్య-ప్రారమ్భా ఉపక్రమాః, స్మరస్య జగజ్జిత్వరస్య మన్మథస్య విజయదానే-ప్రతిభువః, లగ్నకాః. ని. 'స్యుర్లగ్నకాః ప్రతిభువః' ఇత్యమరః. యథా ప్రతిభువః అథమర్ణాత్ ధనముద్ధృత్య ఉత్తమర్ణాయ దాతుం సమర్థాస్తథా ఇమేఽపి దిగ్విజయమాకృష్య స్మరాయ దాతుం సమర్థా ఇత్యర్థః, చిరం చిరకాలమారభ్య, చేతశ్చోరాః చిత్తాకర్షకాః మనోహరా ఇతి యావత్, అభినవ

Vedanta Sangraham

వికారై రాకస్మికభయకమ్పానుకరణాదిప్రత్యగ్రయౌవనవికారై రేక గురవోఽత్యన్తభూయిష్ఠా, మృగదృశాం తరుణీనాం సంబన్ధిన ఇమే పూర్వోపవర్ణితా, విలాసవ్యాపారాః శృఙ్గారచేష్టావిశేషాః కిమపి అనిర్వాచ్యతయా, విజయన్తే సర్వోత్కర్షేణ వర్తన్తే. *'విపరాభ్యాం జేః' ఇత్యాత్మనేపదమ్. శిఖరిణీవృత్తమ్.

టీ. మృగదృశాం=లేడికన్నులుగలస్త్రీలయొక్క, తారు...మళాః - తారుణ్యా=యౌవనముయొక్క, శ్రీ=సంపదయొక్క, నవపరిమళాః = క్రొత్తతావులను, ప్రౌఢ... రమ్భాః-ప్రౌఢసురత=కఠినరతులయందలి, ప్రతాప=నేర్పుయొక్క, ప్రారంభాః=ఉపక్రమములును, స్మర...భువః-స్మర = మన్మథునియొక్క, విజయ = గెల్పును, దాన=ఇచ్చుటయందు, ప్రతిభువః = పూటకాపులు, చిరం = బహుకాలమునుండి, చేతః చోరాః= మనసుయొక్క దొంగలును, అభి...భవః-అభినవ = క్రొత్తలైన, వికార = మనోవికారములకు, ఏకగురవః=ప్రధాన గురువులు నగు, ఇమే=ఈ, విలాస వ్యాపారాః = శృంగారచేష్టలు, కిమపి = చెప్ప నలవి గాకుండునట్లు, విజయన్తే=అన్నిటికన్న మిన్నలై యున్నవి.

తా. లేడి కన్నులంబోలు కన్నులుగల చెలువలయొక్క యీశృంగారచేష్టలు జవ్వనముచే గడు మెఱయు నసియు, విస్తారమగు మరుకేళి సల్పుటయందుఁ గల నేర్పునకుఁ బ్రారంభదశను దెల్పునవియు, మరునికి గెల్పు నొసఁగుటకుఁ బూటకాఁపులును, విడువక కాముకుల డెందములను జూఱగొనునవియు, క్రొత్తక్రొత్తసింగారంపువికారములను బోధింపగ నేర్పఁగలవియు నై యింతింతనరానిమహిమతోఁగూడి వెలయుచున్నవి.

చ. కనఁదగు నిండుజవ్వనపుఁగల్మికిఁ దావ్రలు ప్రౌఢసంగమం
బునకు నుపక్రమక్రియలు పుష్పధనుర్జయదానదక్షవా
జ్మనసిజచిత్తహారులు వికారనిదానము లైన కామినీ
జనులవిలాసకృత్యములు సంతతరమ్యతరంబు లెన్నఁగన్.

అవ. కామినులయం దెక్కువ మోహము గలవానియొక్క సర్వస్వమును వారపహరింతు రని చెప్పుచున్నాఁడు:—

శ్లో. ప్రణయమధురాః ప్రేమోద్గారా రసాశ్రయతాం గతాః
ఫణితిమృదులా ముగ్ధప్రాయాః ప్రకాశితసమ్మదాః,
ప్రకృతిసుభగా విస్రమ్భార్ద్రాః స్మరోదయదాయినో
రహసి కిమపి స్వైరాలాపా హరన్తి మృగీదృశామ్. 20

వ్యా.—ప్రణయ ఇతి.—

'విస్రమ్భ పరమాం కాష్ఠామారూఢే దర్శనాదిభిః,

యేనాన్తరఙ్గం ద్రవతి స స్నేహ ఇతి కథ్యతే.'

ఇత్యుక్తలక్షణః స్నేహః ప్రణయశబ్దేన వివక్షితః. తేన ప్రణయేన మధురాః సంతాపహరాః. 'శీతలీక్రియతే తాపో యేన తన్మధురం స్మృతమ్, ఇతి లక్షణాత్, ప్రేమ్ణా అనురాగవిశేషేణ - ఉదారా రమ్యాః - మనోహరా ఇతి యావత్, రసాశ్రయతాం శృఙ్గారాస్పదత్వం గతాః - శృఙ్గారరసప్రసరోల్లసితా ఇత్యర్థః. భణిత్యా సందర్భవిశేషేణ - ‡ మధురాః మాధుర్యగుణయుక్తాః అమృతప్రాయా ఇత్యర్థః, ముగ్ధప్రాయాః సౌకుమార్యభరితాః - శ్రుతిరఞ్జకా ఇత్యర్థః. ప్రకాశితోఽభివ్యఞ్జితః సమ్మదః సంభోగౌత్సుక్యం - మైత్త్రే తథోక్తాః, ప్రకృతిసుభగాః స్వభావరుచిరాః, విస్రమ్భార్ద్రాః విశ్వాసపరిప్లుతాః, అత ఏవ, స్మరోదయదాయినో జితేన్ద్రియస్యాపి మన్మథోద్రేకావహాః, మృగీదృశాం సంబన్ధిః స్వైరాలాపాః నర్మోక్తయ ఇతి యావత్, రహసి కమపి హరన్తి యద్వా రహసి స్వైరాలాపా ఇత్యన్వయః, కిమపి హరన్తి, యద్వా అనిర్వాచ్యతయా మనోహరా భవన్తీత్యర్థః.

అత్ర శ్లోకద్వయే సమర్థసహిష్ణోః శృఙ్గారస్య పాకసమయేఽప్యాస్వాద్యమానత్వాదన్తర్బహిఃస్ఫురణేన ద్రాక్షాపాకోఽనుసంధేయః. 'ద్రాక్షాపాకః స కథితో బహిరన్తఃస్ఫురద్రసః' ఇతి లక్షణాత్; తథా శ్లేషప్రసాదాదయో దణ్డ్యాచార్యోక్తా దశ ప్రాణాశ్చ ప్రాయేణాత్ర సన్తి. నిపుణైరున్నేయా ఇతి సంక్షేపః; ప్రకరణేఽస్మిన్ప్రియశో నాయకా అనుకూలా దక్షిణాశ్చాఽనుసంధేయాః. 'ఏకాయత్తోఽనుకూలః స్యాత్తుల్యోఽనేకత్ర దక్షిణః' ఇతి లక్షణాత్ - హరిణీవృత్తమ్.

టీ. ప్రణయమధురాః - ప్రణయ = బలిమాలుటయందు, మధురాః=మనసును కరగించునవియు, ప్రేమఉద్గారాః = ప్రీతిని గ్రక్కునవియు, రసాశ్రయతాం ఆనందమునకు, లేక శృంగారరసమునకు, ఉనికిపట్టగుటను, గతాః=పొందినవియు, భణితి మృదులాః = ముచ్చటలయందు ముద్దుగుల్కునవియు, ముగ్ధప్రాయాః = గోలతనము మెండుగాఁగలవియు, ప్రకాశితసంమదాః = తెలుపఁబడిన వలపు గలవియు, ప్రకృతి సుభగాః = పుట్టువుచేతనే సొంపైనవియు, విస్రంభఆర్ద్రాః=నమ్మకముచేత తడిసినవియు (అనఁగా; మిక్కిలి నమ్మకము గలవి యనుట), స్మరా...దాయినః - స్మర ఉదయ = కామోత్పత్తిని (కామవికారములను), దాయినః = కలిగించునవియు, (అగు) మృగీదృశాం=హరిణాక్షులయొక్క, రహసి=రహస్యమునందలి, స్వైర ఆలాపాః=చనవుతోఁడి మాటలు; కిమపి=చెప్పనలవిగాకుండ, హరంతి = (మనస్సును) లాగుచున్నవి.

Vedanta Sangraham

తా. లేడికన్నులవంటి కన్నులు గలయంగన లేకతంబునఁ జనవుతో మాటాడుమాటలు ప్రేమచే దియ్యనివియు, అనురాగమును వెలువరించునవియు, శృంగారరసమున కాదరువు లైనవియు, మాటాడురీతిచే మధురములును, స్పష్టములు గానివియు, నిబ్బరంపుసంతసమును వెలిపుచ్చునవియు, స్వభావముచేతనే సొంపులును, నమ్మికచే సరసములును, మన్మథవికారము గలిగించునవియు నై కాముకుల యావర్ధనమును దోఁచుకొనుచున్నవి.

మ. ప్రణయశ్రీమధురంబు లుజ్జ్వలరసప్రాచుర్యముల్ ప్రేమభూ
షణముల్ దర్శితహర్షముల్ రుచిరవిశ్వాసార్ద్రముల్ హృద్యముల్
ఫణితిశ్రావ్యము లంగజప్రభవముల్ ప్రాణేశ్వరీనర్మభా
షణముల్ నామదిఁ గొల్లలాడెడి రహస్యక్రీడలం దెప్పుడున్.

ఇది శృంగారశతకంబున స్త్రీప్రశంస యను
ఒకటవవింశతి.

సంభోగవర్ణనము

అవ. శృంగారము సంభోగశృంగార మని, విప్రలంభశృంగార మని ద్వివిధము. కవి సంభోగశృంగారమును మీఁద సవిస్తరంబుగా వర్ణించువాఁడై, మొదట నొకశ్లోకముచే విప్రలంభశృంగారమును వర్ణింపుచున్నాఁడు:—

శ్లో. విశ్రమ్య విశ్రమ్య వనే ద్రుమాణాం
ఛాయాసు తన్వీ విచచార కాచిత్,
స్తనోత్తరీయేణ కరోద్ధృతేన
నివారయన్తీ శశినో మయూఖాన్. 21

వ్యా.—అథ సంభోగవిప్రలమ్భభేదవిభిన్నయోః శృఙ్గారయోర్మధ్యే సంభోగశృఙ్గారం సప్రపఞ్చముత్తరత్ర వర్ణయిష్యన్నాదౌ విప్రలమ్భశృఙ్గారమేకేనాహ— విశ్రమ్య ఇతి — కాచిత్తన్వీ కృశాఙ్గీ, వనద్రుమాణాం, ఛాయాసు చన్ద్రాతపరహితాధఃప్రదేశేషు - విశ్రమ్య విశ్రమ్య పునః పునః శ్రమమపనీయ * వీప్సాయాం ద్విర్భావః. ని. 'ఛాయాత్వనాతపే కాన్తే' ఇతి విశ్వః, విచచార సంచకార-కేళీవనసంచారస్య విరహిజనవినోదోపాయత్వాదితి భావః. కథంభూతా సతీ? కరోద్ధృతేన హస్తోత్క్షిప్తేన,

స్తనోత్తరీయేణకుచకుమ్భాచ్ఛాదనపటాఞ్చలేన, శశినశ్చన్ద్రస్య,మయూఖాన్కిరణాన్ - ఆతపానితి యావత్, నివారయన్తీ నిరాకుర్వన్తీ-గ్రీష్మస్మణోవ్యజనేనేవేతి భావః, చన్ద్రకిరణానాం విరహిణీజనసన్తాపకరత్వాత్తన్నివారణోక్తిః, ఏతేన దశావస్థాపక్షే షష్ఠీ మన్మథావస్థా - తథా చ చతుర్థీ జాగరావస్థా - తథా ఉత్తరీయేణ శశిమయూఖానామనివారణీయత్వవివేకాభావాచ్చిత్తవిభ్రమప్రతీతేః కామశాస్త్రోక్త ద్వాదశావస్థాపక్షే దశమీ ఉన్మాదావస్థా సూచ్యతే - తన్వీత్యనేన కార్శ్యావస్థా చ కథితా. తదుక్తమ్—

'దృఙ్ మనస్సఙ్గసంకల్పా జాగరః కృశతాఽరతిః,
హ్రీత్యాగోన్మాదమూర్ఛాన్తా ఇత్యనఙ్గదశా దశ,' ఇతి;

కామశాస్త్రోక్తాస్తు—

'చక్షుః ప్రీతిర్మనస్సఙ్గః, సంకల్పోఽథ ప్రలాపితా,
జాగరః, కార్శ్యమరతిర్లజ్జాత్యాగో, ఽథ సంజ్వరః,
ఉన్మాదో, మూర్ఛనం చైవ, మరణం చరమం విదుః. ఇతి;

ఇయం చ విరహోత్కణ్ఠితా—

'చిరయత్యధికం కాన్తే విరహోత్కణ్ఠితోన్మనా.' ఇతి లక్షణాత్.

ఉపజాతివృత్తమ్.

టీ. కాచిత్=ఒకానొక, తన్వీ = కృశాంగి (సుందరి), వనే=ఉద్యానవనమందు, కరఉద్ధృతేన-కర = చేతితో, ఉత్ ధృతేన = ఎత్తిపట్టుకొనఁబడిన, స్తన ఉత్తరీయేణ = చనుపయ్యటచే, శశినః=చంద్రునియొక్క, మయూఖాన్ = కిరణములను, నివారయంతీ= అడ్డగించుచు, ద్రుమాణాం = చెట్లయొక్క, ఛాయాసు = నీడలయందు, విశ్రమ్య విశ్రమ్య = విశ్రమించి విశ్రమించి, విచచార=తిరిగెను.

తా. ఒకానొకకాంత ప్రియవిరహముచేఁ జిక్కినమేను గలదై, యొక్కవనంబునఁ బ్రొద్దుపుచ్చ వచ్చి యచ్చటఁ గాయుచుండు పండు వెన్నెలలతాపంబు సైరింపఁ జాలక తనపైఁటకొంగు నెత్తి యావెన్నెలలు దనపైఁ బడకుండునట్లు నివారించుచుఁ జెట్లయొక్క దట్టములైన నీడలయందు మాటిమాటి కలసటఁ దీర్చుకొనుచుఁ దిరుగుచుండెను.

చ. వి: హాకృశాంగి యైనఘనవేణి యొకర్తు వనంబులోపలం
దరువులనీడలందు నుచితంబుగ మాటికి విశ్రమించి బం
ధుగతి సంచరించెఁ జనుదోయిని బయ్యెదకొంగుఁ గేలఁ దా
వెరవుగఁ బూని యగ్గలపువెన్నెలకాఁకఁ దొలంగఁ జేయుచున్.

Vedanta Sangraham

అవ. కవి సంభోగశృంగారమును వర్ణింపఁ బూని యందు బాహ్యము, ఆభ్యంతరము అను ద్వివిధశృంగారములలో మొదటిది యగు ఆలింగనాదిరూప మైన బాహ్యశృంగారమును రెండుశ్లోకములచే వర్ణింపుచున్నాఁడు:—

శ్లో. అదర్శనే దర్శనమాత్రకామా
దృష్ట్వా పరిష్వఙ్గరసైకలోలాః,
ఆలిఙ్గితాయాం పునరాయతాక్ష్యా
మాశాస్మహే విగ్రహయోరభేదమ్. 22

వ్యా.—అథ సంభోగశృఙ్గారః—స చ బాహ్యాభ్యన్తరభేదేన ద్వివిధః, వాత్స్యాయనేనాప్యస్య ద్వివిధస్యాఽపి ప్రకారాన్తరేణ ద్వివిధత్వముక్తమ్;—

'బాహ్యమాభ్యన్తరం చేతి సురతం ద్వివిధం స్మృతమ్,
తత్రాద్యం చుమ్బనాశ్లేషనఖదన్తక్షతాదికమ్,
ద్వితీయం సురతం సాక్షాన్నానాకరణకల్పితమ్.' ఇతి.

తత్ర ప్రథమమాలిఙ్గనరూపం సోపస్కారమాహ ద్వాభ్యామ్—

అదర్శన ఇతి.—అత్ర యత్తచ్ఛబ్దాధ్యాహారేణాన్వయః కార్యః, అదర్శనే ప్రియతమవిషయకదర్శనాభావే సతి * క్వచిత్ప్రసజ్యప్రతిషేధేఽపి నఞ్సమాసఇష్యతే-యథా అదర్శనమశ్రవణమభాషణమనుచ్చారణమిత్యాద్యభియుక్తోక్తైః, దర్శనమాత్రమేవ కామోఽభిలాషో యస్యాః సా తథోక్తా - తావన్మాత్రాభిలాషిణీత్యర్థః. తతో దృష్ట్వా, ప్రియతమమితి శేషః. పరిష్వఙ్గసుఖే ఆలిఙ్గనజనితసుఖే - ఏకం ముఖ్యం యథా తథా - లోలా సతృష్ణా. ని. 'లోలశ్చలసతృష్ణయోః' ఇత్యమరః.యా-ఆయతాక్షీతి శేషః, తస్యామాయతాక్ష్యాం కర్ణాన్తవిశ్రాన్తలోచనాయాం ప్రియతమాయాం. పునరాలిఙ్గితాయాం సంపరిష్వక్తాయాం సత్యామ్, విగ్రహయోః శరీరయోః. ని. 'శరీరం వర్ష్మ విగ్రహః' ఇత్యమరః. అభేదమ్ ఐక్యమ్, ఆశాస్మహే-తాదృగ్గాఢాలిఙ్గనసుఖమనుభవితుమభిలషామహే ఇత్యర్థః. తద్యథా—'ప్రియయా స్త్రియా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద నాన్తరమేవాయం పురుషః' ఇత్యాదిశ్రుతేః ప్రియతమాగాఢాలిఙ్గనపరిష్వఙ్గే విగలితవేద్యాన్తరత్వేన బ్రహ్మానన్దసబ్రహ్మచారి సుఖవిశేషసంభవాత్తథావిధాలిఙ్గనాశంసనం యుక్తమేవేతి భావః. తదుక్తం రతిరహస్యే—

'తత్సౌఖ్యం పరతత్త్వవేదనమహోఽఽనన్దోపమం మూఢధీః,
కో వా నిన్దతి సూక్ష్మమన్మథకలావైచిత్ర్యమూఢో జనః.' ఇతి;

అన్యత్రాప్యుక్తమ్—

'ప్రౌఢాలిఙ్గనచుమ్బనామితసుఖా ప్రచ్ఛన్నవేద్యాన్తరమ్' ఇతి;
వృత్తం పూర్వవత్.

టీ. అదర్శనే=చూచుటకు లేనప్పుడు (చూడకముందు), దర్శ...కామాః-దర్శన మాత్ర=చూచుటయందు మాత్రము, కామాః=కోరికగలవారము (అగుదుము.) దృష్ట్వా = చూచి, పరి...లోలాః-పరిష్వంగ = ఆలింగనముయొక్క, రస=ఆనందమునందు; ఏక = ముఖ్యముగా, లోలాః=ఆసక్తిగలవారము, (ఆగుదుము.) పునః = మరల, ఆయతాక్ష్యాం= ఆవాలుగంటి,ఆలింగితాయాం=కౌఁగిలింపఁబడఁగా, విగ్రహయోః=శరీరములకు, అభేదం= వేఱులేకుండుటకు (ఐక్యమును), ఆశాస్మహే = కోరుదుము. (ఇచట కొందఱీ రీతి నన్వయింతురు—యా = ఏది, ...దర్శనమాత్రకామా = చూచుటయందు మాత్రము కోరికగలదియో; ...పరిష్వంగరసైకలోలా = కౌఁగిలింతయొక్క యానందమునందు ముఖ్యముగ నాసక్తిగలదియో, (తస్యాం=ఆ,) ఆయతాక్ష్యాం...)

తా. ఒకచెలువను జూడకుండునంతవఱకు దానిదర్శనమైన మన కబ్బునా యని కోరుచుందుము. చూచిన తర్వాత దానిబిగికౌఁగిలింతల యందే యాస గలిగియుందుము. ఆమచ్చెకంటి నాలింగనము చేసి కొన్నతర్వాత మారెండుమేను లెప్పటికిని వీడకుండవలె నని కోరు చుందుము.

ఉ. బాలిక నన్నుఁ గన్గొననిపట్టున దర్శనమాత్ర మబ్బినం
జాలునటంచుఁ గోరె మది ; చక్కఁగఁ గన్నుల నన్నుఁ జూచి ప్రో
యాలు కవుంగిలింపవలె ; నంచుఁ దలంచెఁ దమిం గవుంగిటన్
మేలుగఁ జేర్చుకొన్న నిరు మేనులు నొక్కటి సేయఁ గోరితిన్.

అవ. పుష్పమాలికలు, అగరు, గంధము మొదలగువానిని ధరించుటతోఁగూడఁ జేసిన ప్రియాసంగమమే స్వర్గసుఖద మని వర్ణించుచున్నాడు:—

శ్లో. మాలతీ శిరసి జృమ్భణోన్ముఖీ
చన్దనం వపుషి కుఙ్కుమావిలమ్,
వక్షసి ప్రియతమా మదాలసా
స్వర్గ ఏష పరిశిష్ట ఆగతః. 23

వ్యా.—ఏవం పరమానన్దానుసంధాయకత్వేన పరిష్వఙ్గస్యాపవర్గత్వముక్త్వా సంప్రతి స్వర్గరూపత్వమాహ.—మాలతీ.—శిరసి మాలతీతి జాతి కుసుమమాలికేత్యర్థః. ని. 'సుమనామాలతీ జాతిః' - 'పుష్పే జాతిప్రభృతయః' ఇత్యుభయత్రాప్యమరః.

*పుష్పమాలేషు బహులమ్' ఇతి లుక్, ముఖే జృమ్భణం మదనమదజనితజృమ్భశ్చ - ని.'జృమ్భస్తు త్రిషు జృమ్భణమ్' ఇత్యమరః. యద్వా సంభోగౌత్సుక్యసూచక రాగవిలాస స్ఫూర్తిశ్చ, వపుషి, కుఙ్కుమావిలం కాశ్మీరజ మిశ్రితం ఘుసృణరసమసృణితం వా, చన్దనం పాటీరపఙ్కం చ వక్షసి, మదాలసా మదేన మన్థరా, ప్రియతమా గాఢాలిఙ్గిత మత్తకాశినీ చ, ఇత్యేషోఽయం సముదాయః, స్వర్గః స్వర్గశబ్దవాచ్యః. ఆగమః ఏతద్వ్యతి రిక్తస్వర్గాభిధాయకశాస్త్రం తు, పరిశిష్టః వదానభిజ్ఞత్వాదముఖ్యః, స్వర్గపదవాచ్య ముఖ్యార్థబోధకాన్య ఇత్యర్థః, అన్యథైతత్స్వర్గత్వేనైవ వదేదితి భావః.స్వర్గసమానసౌఖ్య ప్రదోఽయమేవేతి పరమార్థః. రథోద్ధతావృత్తం.'రాన్నరావిహ రథోద్ధతా లగౌ' ఇతి లక్షణాత్.

టీ. శిరసి=తలయందు, జృంభణఉన్ముఖీ = పూచుటకు సిద్ధముగా నున్న, మాలతీ= జాజిపూవులమాలయును, వపుషి = దేహమునందు, కుంకుమ ఆవిలం = కుంకుమపూవుతోఁ గూడిన, చందనం = గంధమును, వక్షసి=ఱొమ్మున, మద అలసా=(యౌవన) మదముచే సోలుచున్న, ప్రియతమా=ప్రియురాలు, ఏషః=ఇది (భోగము), పరిశిష్టః = మిగిలినదై, ఆగతః = (ఈలోకమునకు) వచ్చిన, స్వర్గః = స్వర్గము, (స్వర్గమునందలి భోగమే యనుట.)

తా. ఏమానవుఁ డరవిరిసిన జాజిపూవులమాలను ధరించి కుంకుమ పువ్వుతోఁ జేర్చిన చందనము మేని కలఁదుకొని మనోహర యగు ప్రేయ సిని ఱొమ్మునఁ జేర్చుకొనుచున్నాఁడో వాఁ డీలోకంబుననే స్వర్గసుఖంబు ననుభవించుచున్నాఁడు.

చ. తలపయి మాలతీకుసుమదామము నెమ్మెయిఁ గుంకుమంబుతోఁ
గలసినకమ్మతావి విరిగంధపుఁబూఁత వెడందఱొమ్మునం
దలికులనీలకుంతల మదాలస నీలసరోరుహాక్షియుం
గలుగుట నింద్రభోగ మనఁగాఁ దగదే మణి వేఱె యున్న దే.

అవ. ఇఁక నాభ్యంతరశృంగారమును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. ప్రాఙ్మామేతి మనాగనాగతరసం జాతాభిలాషం తతః
సవ్రీడం తదను శ్లథీకృతతను ప్రత్యస్తధైర్యం పునః,
ప్రేమార్ద్రం స్పృహణీయనిర్భరరహఃక్రీడాప్రగల్భం తతో
నిశ్శఙ్కాఙ్గవికర్షణాధికసుఖం రమ్యం కులస్త్రీరతమ్.

వ్యా.—అథాభ్యన్తరసంభోగం వర్ణయితు ముపక్రమతే.—ప్రాగితి.—ప్రాక్ ప్రారమ్భే, మనాక్ అల్పం, మా మేతి మాస్తు మాస్త్వితి నిషేధవచనేన, అనాగతః అనుత్పన్నః రసోఽనురాగవిశేషో యస్మింస్తత్, మౌగ్ధ్యాదితి భావః. తతో నిషేధానన్తరం జాతోఽఙ్కురితో ఽభిలాషో వాఞ్ఛా యస్మింస్తత్తథోక్తమ్. తదన్వభిలాషానన్తరమ్ * 'అనుర్లక్షణే'ఇతి కర్మప్రవచనీయత్వాద్వితీయా, నీవీవిస్రంసనాదిషు మన్దోద్యమనభావో వ్రీడా తయా సహ సవ్రీడమ్ - * 'తేన సహ-' ఇతి తుల్యయోగే బహువ్రీహిః, * 'వోపసర్జనస్య' ఇతి సహభావస్య సత్వమ్. అథ వ్రీడానన్తరం, శ్లథోద్యమం నిరాకరణే శిథిలప్రయత్నమ్, పునరుద్యమనాభావానన్తరమ్- పునః శబ్దోఽత్రానన్తర్యార్థకః, ప్రధ్వస్తం విగలితం-ధైర్యం ప్రాతిలోమ్యలక్షణమ్ యస్మింస్తత్తథోక్తమ్-అఙ్గీకృతాభిముఖ్యమిత్యర్థః. తతః ప్రేమార్ద్రం ప్రణయరసపరిప్లుతమ్. తతః స్పృహణీయా అన్యోన్యమభిలషణీయాః-నిర్భరా ఉద్వేలాశ్చ-యాః రహఃక్రీడా ఏకాన్తకేలయః విస్రమ్భవిహారా ఇత్యర్థః-తాభిః ప్రగల్భం ప్రౌఢమ్. తతో నిస్సఙ్గేనా ప్రతిబన్ధేన - అఙ్గవికర్షణేన కుచాద్యవయవమర్దనేన అధికం సుఖం పరమానన్దో-యస్మింస్తత్తథోక్తమ్, కులస్త్రీరతం స్వస్త్రీసంభోగః రమ్యం సున్దరమ్-అత్యన్తమనోహరమితి యావత్; ఏతచ్చ ప్రథమసమాగమపరత్వేన ద్రష్టవ్యమ్ అన్యథోక్తవ్యవహారాసంభవాదితి భావః. కులశబ్దవ్యావృత్తసంభోగ స్యాదిత అరభ్య ప్రాగల్భ్యఘటితత్వేనోక్తవిలక్షణత్వాదన్యాదృశో ద్రష్టవ్యః.

నాయికా తు ముగ్ధా, నాయకస్తూత్తమోఽనుకూలః కామతన్త్రేషు నిపుణః, అన్యథోక్తక్రమసంభోగాసంభవాదితి మన్తవ్యమ్ సంభోగలక్షణముక్తం రతిరహస్యే —

'అనుకూలౌ నిషేవేతే యత్రాఽన్యోన్యం విలాసినౌ,
దర్శనస్పర్శనాదీని స సంభోగ ఉదాహృతః.' ఇతి

అత్ర మా మేతి వాగారమ్భసూచితైరనుభావైర్జాతాభిలాషమిత్యుక్తేన రత్యాఖ్యస్థాయిభావేన, సవ్రీడమిత్యనేనోపలక్షితైః సంచారిభావైః, అవశిష్టైర్విశేషణైర్వ్యఞ్జ్యాయశం ప్రతీయమానైరనుభావాదివిశేషైః కులస్త్రీ ఇత్యుక్తేనాలమ్బనవిభావేన ప్రతీయమానో రససార్వభౌమ, శృఙ్గారో నిస్సఙ్గాఽఙ్గవికర్షణాఽధికసుఖమిత్యనేన పరిపోషాతిశయం ప్రాప్నోతీతి వేదితవ్యమ్. శార్దూలవిక్రీడితమ్.

టీ. ప్రాక్=మొదట, మనాక్ = కొంచెము, మామాఇతి=వలదువలదని, అనాగత రసం = వెలువడని రుచిగలదియు. తతః=తరువాత, జాతఅభిలాషం = పుట్టినకోరికగలదియు, (తదను=పిదప) సవ్రీడం = సిగ్గుతోఁ గూడునట్లు, శ్లథీకృతతను = సడలింపఁబడిన యవయవములు గలదియు, పునః=తరువాత, ప్రత్యస్తధైర్యం=తొలఁగిన దిట్టతనముగలదియు, ప్రేమ ఆర్ద్రం=ప్రీతిచే తడిసినదియు (పూర్ణానురాగము గల దనుట) స్పృహ

Vedanta Sangraham

గల్భం-స్వప్రహణీయ = కోరదగిన, నిర్భర=మితిలేని, రహఃక్రీడా=ఏకాంతకేళియందు, ప్రగల్భం = గట్టితనముగలదియు, తతః = అటుతరువాత, నిశ్శంక...సుఖం-నిశ్శంక = భయములేని, అంగ = అవయవములయొక్క, వికర్షణ = రాపిడిచేత, అధిక = ఎక్కువైన, సుఖం=ఆనందముగలదియు, (అగు) కులస్త్రీరతం=కులకాంతపొందు, రమ్యం = మనోహరమైనది.

తా. రతి గలుగకముందు వలదు వల దని యడ్డుబాటుతోఁ గూడినదియు, అనంతర ముదయించినరాగము గలదియు, ఆపైని సిగ్గుతోఁ గూడినదియు, తరువాత వివశమైన శరీరము గలదియు, పిదప విడువఁబడిన ధైర్యము గలదియు, అనురాగముతో నిండినదియు, కమనీయమై గాఢానురాగయుక్తమైన ఏకాంతక్రీడచే ప్రౌఢమైనదియు, అంతనుండి జంకులేక కుచాద్యవమర్దనము వలన మించిన సుఖము గలిగిన కులకామినీసురతమే మనోహరమైనది.

ఉ. ఆది మితాదరంబు తదనంతర మంచితరాగ మంత ల
జ్జోదయరమ్య మంత శిథిలోద్యమ మంత నితాంతధైర్యవి
చ్ఛేదము ప్రేమపూరము విశేషవివిక్తవిహార మంత నా
హ్లాదకరాంగసంగము కులప్రమదారత మల్పసౌఖ్యమే.

శ్లో. ఉరసి నిపతితానాం స్రస్తధమ్మిల్లకానాం
ముకులితనయనానాం కించి దున్మీలితానామ్,
ఉపరిసురతఖేదస్విన్నగండస్థలానాం
అధరమధు వధూనాం భాగ్యవన్తః పిబంతి. 25

వ్యా.—అథ యదుక్తమ్ 'నానాకరణకల్పితమ్' ఇతి, తత్ర నానాకరణాని ధైనుకాదిబన్ధవిశేషాః, తేషాం మధ్యే ఏకం బన్ధవిశేషం వివక్షుస్త దనుకూలముపరిసురతమాహ:- ఉరసీతి.—ఉరసి నిపతితానాం పురుషాయితబన్ధవశాద్వక్షఃస్థల మధిష్ఠితానామ్, అత ఏవ స్రస్తధమ్మిల్లకానాం రతిరభసవిశ్లథకచప్రచయానామ్ - ని. 'ధమ్మిల్లః సంయతాః కచాః, ఇత్యమరః. ముకులితనయనానాం సుఖపారవశ్యాల్లజ్జానుభావానుకరణాద్వా వినిమీలితలోచనానామ్, తథాఽపి కిఞ్చిదున్మీలితానామ్ ఈషన్ముకులితలోచనానామ్-అన్యథా

అనౌచిత్యాదితి భావః. అత ఏవ ఉపరిసురతే యః-ఖేదః శ్రమ స్తేన స్విన్నాని స్వేదా ర్ద్రాణి-గణ్డస్థలాని యాసాం తాసామ్-'శ్రమః ఖేదో హి రత్యాదేర్జాతః స్వేదాదిభూమ కృత్' ఇతి లక్షణాత్, వధూనాం ప్రియతమానాం సంబన్ధి, అధరమధు అధరామృతం, భాగ్యవన్తః భాగ్యశాలినః, పిబన్తి స్త్రీముఖస్య నిజముఖసామ్ముఖ్యాదశ్లేశేనాధరం చుమ్బ న్తీత్యర్థః. ఏతచ్చ పుణ్యకృతామేవ సంభవతి, న త్వన్యేషామతఏవ భాగ్యవన్త ఇత్యుక్తమ్; తథా బాహ్యాసురత విశేషరూపమపి చుమ్బనమారభ్యాభ్యన్తరాఙ్గతయా కథితమిత్యవ గన్తవ్యమ్.

పురుషాయితలక్షణముక్తం రతిరహస్యే.—

'స్వేచ్ఛయా శ్రమిణి వల్లభే లథా యోషిదాచరతి పౌరుషాయితమ్.' ఇతి. నాయికాస్తు ప్రగల్భాః.—

'స్మరమన్దీకృతవ్రీడా ప్రౌఢా సంపూర్ణయౌవనా' ఇతి లక్షణాత్. నాయికా. కామతన్త్రకుశలాః అనుకూలాశ్చ, స్వభావోక్తిరలంకారః—

'స్వభావోక్తిరసౌ చారు యథావద్వస్తువర్ణనమ్' ఇతి లక్షణాత్.

మాలినీవృత్తమ్.

టీ. ఉరసి = రొమ్మున, నిపతితానాం = వ్రాలినవారును, స్రస్తధమ్మిల్లకానాం = జాఱినకొప్పుగలవారును, ముకుళితనయనానాం = మూసినకన్నులుగలవారును, కించిల్ = కొంచెము, ఉన్మీలితానాం = (కన్నులు) తెఱచియున్నవారును, ఉపరి...లానాం-ఉపరి సురత=పురుషాయితరతియందలి, ఖేద = అలయికచే, స్విన్న=చెమర్చిన, గండస్థలానాం = చెక్కిలిప్రదేశముగలవారును, (అగు) వధూనాం = యువతులయొక్క. అధరమధు = అధరామృతము, భాగ్యవంతః=అదృష్టవంతులు, పిబంతి=పానముచేయుదురు.

తా. సిగవీడ నానందపారవశ్యమున మూసియు మూయని కను దమ్ములతోఁ గూడి పురుషాయితక్రీడచేఁ జెక్కులు చెమర్ప రొమ్మున వ్రాలిన కామినులయధరామృతము పుణ్యవంతులు గ్రోలుదురు.

ఉ. అక్కున వ్రాలి కొప్పు విడి యల్లలనాడఁగఁ గన్నుదామరల్
చక్కఁగ మోడ్చి చొక్కి పురుషాయితసంజనితశ్రమంబునం
జెక్కుల ఘర్మబిందువులు చిందఁగ విందొనరించుబోంట్లమే
ల్చొక్కపుమోవితేనె చవిఁజూతురు భాగ్యముఁ గల్గునేర్పరుల్.

అవ. జ్ఞానపూర్వముగాఁ జేయుసంభోగసుఖమే సఫల మని చెప్పుచున్నాఁడు:—

శ్లో. ఆమీలితనయనానాం యః సురతరసోఽను సంవిదం భాతి,
మిథునైర్మిథోఽవధారితమవితథమిదమేవ కామనిర్వహణమ్. 28

వ్యా.—అథ జ్ఞానపూర్వకమేవ సురతానుభవః సార్థకః. న త్వన్య ఇత్యాహ:— ఆమీలిత ఇతి.—ఆమీలితనయనానాం సుఖపారవశ్యాద్దరముకుళిత నయనానాం, యూనాం యః సురతరసః సురతాస్వాదః, సంవిదం అను జ్ఞానమనుసృత్య భాతి-అయమేతాదృశ ఇతి జ్ఞానగోచరతయా ప్రతిభాతీత్యర్థః. ఇదమేవ జ్ఞానపూర్వకసురతానుభవ ప్రతిభానమేవ, అవితథం అవ్యర్థమ్ - సార్థకమిత్యర్థః, కామస్య మన్మథస్య కామపురుషార్థస్య వా - నిర్వహణం ప్రతిష్ఠాపనమ్-ఉజ్జీవనమితి యావత్, న త్వన్యదాభాసత్వాదితి భావః. మిథునైః, రసజ్ఞైః స్త్రీపురుషైః - ని. 'స్త్రీపుంసౌ మిథునం ద్వన్ద్వ'మిత్యమరః. మిథోఽన్యోన్యం, అవధారితం నిశ్చితమ్ - అనుభవినామేవార్థనిశ్చయసంభవాదితి భావః; జ్ఞానపూర్వకసురతానుభవ ఏవ కామపురుషార్థ ఇతి ఫలితార్థః. అత ఇత్థంభూతసురతమేవ కర్తవ్యమ్ - న త్వన్యాదృశమ్ - తస్య క్లేశమాత్రఫలకత్వాదితి తాత్పర్యమ్. ఆర్యావృత్తభేదః.

టీ. ఆమీలితనయనానాం=కొంచెము మూసినకన్నులుగలవారి (నాయికానాయకులయొక్క), యః=ఏ, సురతరసః=సంభోగానందము, సంవిదంఅను=జ్ఞానము ననుసరించి, భాతి=ప్రకాశించుచున్నదో (అనఁగా ఈసంభోగ మిటువంటి దని తెలియుచు ననుభవింపఁబడుచున్నదో), ఇదంఏవ=ఇదియే (ఈజ్ఞానమే - అనుభవమే), అవితథం = వ్యర్థము కాని, కామనిర్వహణమ్ - కామ = కామ(పురుషార్థ)మునొక్క, నిర్వహణం = నెఱవేర్చుట, (అని) మిథునైః = (ఆలుమగల) జంటలచేత, మిథః=పరస్పరము, అవధారితం = నిశ్చయింపఁబడినది.

తా. సురతశ్రమమునఁ గన్నులరమోడ్చినతరుణులగు స్త్రీపురుషులు తెలివితోఁ గూడి యేసంభోగ సుఖము ననుభవింతురో, ఆసుఖానుభవమే కామపురుషార్థమునకు సాఫల్యమని యారసజ్ఞులగు స్త్రీపురుషులొండొరులు నిర్ధారణ చేసియున్నారు.

తే. కన్నులరమోడ్చి విహరించు చున్నవారి
సురతభోగంబు తెల్వితోఁ బరఁగెనేని
రమ్యమగు నిది కామని ర్వహణ మనుచు
నాయికానాయకులకు ని ర్ణయముగాదె.

అవ. స్త్రీపురుషుల కవస్థాభేదముచే నుచితముగామిని, దోషమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. ఇదమనుచితమక్రమశ్చ పుంసాం
యదిహ జరాస్వపి మాన్మథా వికారాః,

vedantasangrahah

యదపి చ న కృతం నితమ్బినీనాం
స్తనపతనావధి జీవితం రతం వా. 27

వ్యా.—అథ సురతావధిం కథయన్నిగమయతి.—ఇదమితి.—ఇహాస్మిం లోకే, పుంసా మిద, మనుచితం అన్యాయ్యమ్, అక్రమో నిర్మర్యాదశ్చ, కిమిదమిత్యాశఙ్క్యాహ-జరాసు వార్ధకావస్థాస్వపీత్యర్థః. మాన్మథా వికారాః సురతవ్యాసఙ్గాః కృతా ఇతి యత్, ఇదమితి సంబన్ధః కిం తు యౌవనావధికసురతమేవ న్యాయ్యం మర్యాదా గోచరం చేత్యర్థః. తదుపరితన సురతస్యాభాసత్వాదితి భావః. తథా నితమ్బినీనాం స్త్రీణాం చ, తదనుచితమ్; కిం తదిత్యత ఆహ— స్తనపతనమ్ అవధిః మర్యాదా యస్య తత్తథోక్తం, జీవితం జీవనం వా, రతం వా సురతం వా, న కృతమితి యత్, బ్రహ్మణేతి శేషః, తదితి సంబన్ధః, స్త్రీణాం తావత్ స్తనపతనావధికమేవ జీవనం కర్తవ్యం, సురతమపి తదవధికమేవ, అన్యథా 'పఞ్చపఞ్చాశదవధి పరతో వృద్ధతామేతి నారీ' ఇతి కామ శాస్త్రోక్తేర్వృద్ధానాం సంభోగానర్హత్వాత్ - 'త్యజేదన్త్యకులోద్భూతాం వృద్ధస్త్రీం కన్యకాం త్యజేత్' ఇతి నిషేధస్మరణాత్ - 'ఆలిఙ్గనం లమ్బపయోధరాణాం స్త్రీణాం చ దుఃఖత్రయమేవ భూమౌ.' ఇతి లమ్బస్తననితమ్బినీసంభోగస్య దుఃఖరూపత్వాచ్చేతి భావః యథాహ మాఘః—

'అయమపి జరయా ప్రకామగుర్వీరలఘువిలమ్బిపయోధరోపరుద్ధాః,
సతత మసుమతా మగమ్యరూపాః పరిణతదిక్కరికాస్తటీర్బిభర్తి.' ఇతి.

అత్ర స్త్రీణాం పురుషాణాం చ యౌవనకృతసురతమేవ రమణీయమితి తాత్పర్యమ్.

పుష్పితాగ్రా వృత్తమ్—'అయుజి నయుగరేఫతో యకారో యుజి చ నజౌ జరగాశ్చ పుష్పితాగ్రా.' ఇతి లక్షణాత్.

టీ. ఇహ=ఇచ్చట (ఈలోకములో), పుంసాం = మగవారికి, జరాసుఅపి = ముది దశయందును, మాన్మథాః = మన్మథసంబంధములయిన, వికారాః = చేష్టలు, (ఇతి) యత్=అనునదియేదియో, నితంబినీనాం = స్త్రీలకును, స్తన...వధి- స్తన=చనులయొక్క, పతన=జాఱుట, అవధి=హద్దుగా, జీవితం వా=బ్రదుకుగాని, రతం వా=సంభోగముగాని, న కృతం=చేయఁబడలేదు. (ఇతి) యత్=అనునదియేదియో, ఇదం=ఇది, అనుచితం = తగనిది, అక్రమశ్చ = క్రమములేనిదియు, (అన్యాయ్య మనుట.)

తా. ఈపురుషులు ముసలివారయిన పిదపఁ గూడ మన్మథవికారంబు గలిగియుండునట్లొనర్చుటయు, స్త్రీలు కుచములు జారిపోవునంత

వఱకే బ్రతికియుండునట్లుగాని, సురతము సలుపునట్లుగాని యుండవలె నని యేర్పాటు చేయకపోవుటయు మిక్కిలి యనాగరికముగాను, న్యాయ విరుద్ధముగాను నున్నది.

చ. ఇది యుచితంబు గానిపని యిమ్మహిలో మగవారి కెంతయుఁ
మదనసుఖాభిలాషములు మావక యున్కి జరాభరంబునం
గొదమమిటారిముద్దుచను గుబ్బలు జాఱినవెన్క బోంట్లకుఁ
మదనసుఖంబు జీవితము మాన్పఁడు తామరచూలి జాణయే.

అవ. సుఖానుభవమునకు జవ్వనము ముఖ్యమని మూఁడుశ్లోకములచే వర్ణింపు చున్నాఁడు —(దేశాంతరమునఁ గొల్వుగొల్చుప్రాయపువారివచనము.)

శ్లో. రాజం స్తృష్ణామ్బురాశేర్న హి జగతి గతః కశ్చిదేవావసానం
కో వాఽర్థోఽర్థైః ప్రభూతైః స్వవపుషి గలితే యౌవనే సానురాగే
గచ్ఛామః సద్మ యావద్వికసితనయనేన్దీవరాలోకినీనా [నామ్.
మాక్రమ్యాక్రమ్య రూపం ఝటితి న జరయా లుప్యతే ప్రేయసీ

వ్యా.—యదుక్తం సురతానుగుణ్యేన యౌవనస్యాత్యన్తావశ్యకత్వం త్రిభిర్వర్ణ యతి. తత్రాదౌ చిరప్రవాసనిర్విణ్ణానాం రాజసేవాతత్పరాణాం యూనాం వచనమే తత్ —రాజన్నితి.— హే రాజన్, జగతి అస్మిన్ లోకే, కశ్చిదేవ కశ్చిదపి పుమాన్, తృష్ణా ధనలిప్సా - సైవామ్బురాశిః సముద్రస్తస్య అవసానం పారం, న గతో హి న ప్రాప్తః ఖలు; కిన్తు మగ్న ఏవేత్యర్థః తృష్ణాయా అపరిచ్ఛిన్నత్వాదమ్బురాశిత్వరూపణమ్. అథ యావత్కాఙ్క్షితార్థలాభేఽపి న తైః ప్రయోజనసిద్ధిరిత్యాహ - ప్రభూతైః ప్రచురైః - ని. 'ప్రభూతం ప్రచురం ప్రాజ్యమ్' ఇత్యమరః. అర్థైర్ధనైః, కో వార్థః కిం ప్రయోజనమ్? న కిమపీత్యర్థః. అకించిత్కరత్వాదితి భావః. ని. 'అర్థోఽభిధేయ రైవస్తుప్రయోజననివృత్తిషు' ఇత్యమరః. కస్మిన్ కథం భూతే సతి? స్వవపుషి నిజశరీరే (అధికరణే) సానురాగే సంభోగేచ్ఛాజనకే అనురాగసహితే వా యౌవనే, గలితే సతి-కోఽర్థ ఇతి సంబన్ధః - ధనలాభాదపి యౌవనమేవాస్మాకం బలీయ ఇత్యర్థః. అతస్తావ త్తత్పూర్వమేవ, సద్మ స్వగృహం ప్రతి, గచ్ఛామో యాస్యామః, యావత్ యదా, వికసితాని ఉత్ఫుల్లాని - కుముదాని కైరవాణి - ఇన్దీవరాణి నీలోత్పలాని చ తత్సదృశా ఆలోకా నేత్రాణి - ఆసాం సన్తీతి తథోక్తాసామ్ - సితాసితాబ్జదలమనోహరనయనా నామిత్యర్థః. ని. 'సితే కుముదకైరవే' - 'ఇన్దీవరం చ నీలేఽస్మిన్' ఇత్యుభయత్రాప్య

vedanta.sangraham

మరః. ప్రేయసీనాం ప్రియతమానాం సంబన్ధి, రూపం యౌవనప్రయుక్తసౌన్దర్యం జరయా, ఆక్రమ్యాక్రమ్య అభీక్ష్ణమాక్రమ్య, ఝడితి అఞ్జసా. ని. 'ద్రాగ్ఝడిత్యఞ్జసాఽహ్నాయ' ఇత్యమరః. న లుప్యతే న హ్రియతే, తావదితి సంబన్ధః - అన్యథా శశకాపాయే బిలఖననవద్గమనవైఫల్యాద్వృద్ధస్త్రీగమననిషేధాచ్చేతి భావః. ని. 'యావత్తావచ్చ సాకల్యేఽవధౌ మానేఽవధారణే' ఇత్యమరః.

టీ. రాజన్=ఓరాజా! జగతి = లోకములో, కశ్చిత్ ఏవ = ఎవ్వఁడును, తృష్ణా అంబురాశేః=ఆశయనెడి సముద్రముయొక్క, పారం=ఆవలిగట్టును, న గతః హి=పొందఁడాయెఁగదా? స్వవపుషి = తనదేహమునుండి, స అనురాగే = అనురాగముతోఁగూడిన, యౌవనే = జవ్వనము, గళితే=జాఱఁగా, ప్రభూతైః = గొప్పవైన, అర్థైః=ధనములతో, అర్థః=ప్రయోజనము, కః వా = ఏమి? వికస...సీనాం - వికసిత = విప్పారిన, నయనఇందీవర=నల్లగలువలవంటి కన్నులతో,ఆలోకినీనాం= చూచునట్టి,ప్రేయసీనాం=ప్రియురాండ్రయొక్క, రూపం=రూపము, జరయా = ముసలితనముచే, ఆక్రమ్యఆక్రమ్య = పైకొనిపైకొని, ఝడితి = తటాలున, యావత్ = ఎంతలో, న లుప్యతే = పోఁగొట్టఁబడదో, (తావత్ = అంతలో,) సద్మ = ఇంటికి, గచ్ఛామః = వెళ్లెదము.

తా. ఓరాజా! ఆశ యనునది సముద్రమును బోలినది. లోకంబున నాసముద్రపు దరిఁజూచినవాఁ డొక్కఁడయినను లేఁడు. మాదేహమున జవ్వనంబు జారకయుండునపుడే సుఖంబుల ననుభవింపవలయును. యౌవన ముడిగిన పిదప నీయపారధన మున్న నేమి యుపయోగము? కావునఁ బుడమిఱేఁడా! విరిసిన కలువలంబోలు కన్నులతోఁ జూచు మా ప్రియురాండ్రయొక్క రూపంబు ముదిమిచేఁ జెడిపోకమునువే మా యిండ్లకుఁ బోయి సుఖంబుల ననుభవింప నుత్తరు వొసఁగుము.

శా. ఆశాసాగరపార మేరికిని శక్యం బౌనె చేరంగ భో
గాశాయుక్తము జవ్వనంబు గళితం బైనన్ ధనం బేల ధా
త్రీశా! యింటికిఁ బోదుమే ప్రియవధూహృద్యోల్లసద్రూపరే
ఖాశోభాలిశయంబు దుర్భరజరాక్రాంతంబు గాకుండఁగన్.

అవ. సర్వానర్థములకు జవ్వనము మూల మని చెప్పుచున్నాఁడు.—

శ్లో. రాగస్యాగారమేకం నరకశతమహాదుఃఖసంప్రాప్తిహేతు
ర్మోహస్యోత్పత్తిబీజం జలధరపటలం జ్ఞానతారాధిపస్య,

vedanta.Sangraham

కన్దర్పస్యైకమిత్త్రం ప్రకటితవివిధస్పష్టదోషప్రబన్ధం
లోకేఽస్మిన్నహ్యనర్థవ్రజకులభవనం యౌవనాదన్యదస్తి. 29

వ్యా.—అథానర్థమూలమాహ— రాగస్యేతి.—రాగస్య మాత్సర్యస్య, ఏకమ్ అగారం ముఖ్యాయతనమ్ అనురాగైకస్థానమితి వా, తథా, నరకశతేషు నిరయపరమ్పరాసు-యాని మహాదుఃఖాని తీవ్రయాతనాస్తేషాం సంప్రాప్తిహేతుః ప్రాప్తిసాధనమ్-అగమ్యాగమనాదిదుష్కర్మ ప్రవర్తకత్వాదితి భావః. మోహస్య ప్రత్యస్తరాసక్తిరూపస్య, ఉత్పత్తిబీజం జన్మకారణమ్. ని. 'హేతుర్నా కారణం బీజమ్'ఇత్యమరః. జ్ఞానతారాధిపస్య ప్రబోధచన్ద్రస్య, జలధరపటలమ్ అభ్రబృన్దం-జ్ఞానప్రకాశ ప్రతిబన్ధకమిత్యర్థః. కన్దర్పస్య కామదేవస్య, ఏకం మిత్త్రం ముఖ్యబన్ధుః, ప్రకటితో-వివిధో నానావిధః - స్పష్టః ప్రకాశశ్చ - దోషప్రబన్ధః పాతకసంబన్ధో-యస్య తత్తథోక్తమ్-యద్యౌవనమితి శేషః, అతో ఽస్మిన్ లోకే; తస్మాద్యౌవనాదన్యత్ ఇతరత్, అనర్థానాముక్తవిధానాం - వ్రజస్య సమూహస్య-కులభవనమ్ ఉత్పత్తినికేతనం, నాస్తి హి, ఇదమేవాత్యన్తానర్థమూలమిత్యర్థః; తదుక్తమ్.—

'యౌవనం ధనసంపత్తిః ప్రభుత్వమవివేకితా,
ఏకైకమప్యనర్థాయ కిము యత్ర చతుష్టయమ్?" ఇతి.

టీ. రాగస్య = అనురాగమునకు (లేక, మాత్సర్యమునకు), ఏకం = ముఖ్యమైన అగారం=ఇల్లు, నర... హేతుః-నరకశత = నరకముల నూఱులయందలి, మహాదుఃఖ = గొప్పదుఃఖముయొక్క, సంప్రాప్తి=రాకకు, హేతుః = కారణము, మోహస్య=అజ్ఞానమునకు, ఉత్పత్తిబీజం = జన్మకారణము, జ్ఞానతారాధిపస్య= తెలివి యను చంద్రునకు, జలధరపటలం=మొయిలుమొత్తము, కందర్పస్య = మన్మథునకు, ఏకమిత్రం=ముఖ్యస్నేహితుఁడు, ప్రక...బంధం-ప్రకటిత = వెలిపుచ్చఁబడిన, వివిధ = అనేకప్రకారములగు, స్పష్ట=స్ఫుటమైన, దోషప్రబంధం = తప్పులు కుప్పలుగలదియు, అస్మిన్ = ఈ, లోకే= లోకమందు, అనర్థ...భవనం-అనర్థ=కీడులయొక్క; వ్రజ=సమూహమునకు, కులభవనం= వంశపరంపరగవచ్చిన యిల్లు, (అగునట్టిది) యౌవనాత్ = యౌవనముకంటె, అన్యత్ = మఱియొకటి, నాస్తిహి = లేదుగదా !

తా. యౌవన మనునది యాశకుఁ బ్రధానస్థానము. పెక్కుపాపములను, తీరని వ్యసనంబులను బొందుటకుఁ గారణ మైనది. మోహమును గలిగించు విత్తనము. జ్ఞాన మను చంద్రునికి మొయిళ్ళుల గుంపు వంటిది. (మొయిళ్ళుల గుంపు చంద్రమండలమును గ్రమ్మునట్లు జ్ఞానమును

Vedanta.Sangraham

గ్రమ్మునది.) మరునికి విడువని నెచ్చెలి. పెక్కులైన పాపములను నిర్భయముగాఁ జేయించునది మంచిపనులకుఁ బ్రతిబంధక మయినది. ఇట్లు చేటులకుఁ బుట్టినింటి వంటిది. జవ్వనమునకు మించినది మఱొక్కటి యీ భూలోకముననే లేదు.

చ. రతిపతిచేతివాలు ఘన ♦ రాగనివాసము నీతివైరి దు
ర్గతిశతదుఃఖమోహజని ♦ కారణ ముజ్జ్వలబోధతారకా
పతినిబిడాభ్రబృందము శు ♦ భప్రతిబంధము దోషసంగసం
గత మగు నేగి జవ్వనము ♦ కన్న జగంబున వేఱె యున్న దే.

అవ. ఇట్టి సర్వానర్థమూలమయిన యౌవనమున వికారము నొందనిపురుషుఁడు ధన్యుఁ డని చెప్పుచున్నాఁడు:—

శ్లో. శృఙ్గారద్రుమనీరదే ప్రసృమరక్రీడారసస్రోతసి
ప్రద్యుమ్నప్రియబాన్ధవే చతురవాఙ్ముక్తాఫలోదన్వతి,
తన్వీనేత్రచకోరపార్వణవిధౌ సౌభాగ్యలక్ష్మీనిధౌ
ధన్యః కోఽపి న విక్రియాం కలయతే ప్రాప్తే నవే యౌవనే. 30

వ్యా.—ఇత్థం భూతే యౌవనే కశ్చిదేవ నిర్విక్రియ ఇత్యాహ—శృఙ్గార ఇతి.—శృఙ్గారః సంభోగవిప్రలమ్భరూప శృఙ్గారరస ఏవ ద్రుమో వృక్ష - స్తస్య నీరదే అమ్బువాహే - అఙ్కురితత్వకన్దలితత్వపల్లవితత్వపుష్పితత్వ రూపావస్థాభిః పరిపోషావహ ఇత్యర్థః, ప్రసృమరో వ్యాపనశీలో - యః క్రీడారసో మన్మథకేలి- స్తస్య స్రోతసి ప్రవాహే - అవిచ్ఛేదేన ప్రవర్తక ఇత్యర్థః. అథవా ప్రసృమరక్రీడానాం రసస్రోతసి రసప్రవాహే - యథేచ్ఛావిహారాన్విత ఇత్యర్థః, ప్రసృమరేత్యత్ర *సృఘస్యదః క్మరచ్ ప్రద్యుమ్నస్య కన్దర్పస్య-ప్రియబాన్ధవే ఆప్తబన్ధౌ * స్వార్థేఽణ్ ప్రత్యయః. ని. 'ప్రద్యుమ్నో మీనకేతనః, కన్దర్పో దర్పకోఽనఙ్గః' ఇత్యమరః. చతురవాచో నిపుణవాక్యాన్యేవ - ముక్తాఫలాని మౌక్తికమణయః- తేషాముదన్వతి సముద్రే- సరససంలాపోత్పత్తినికేతనభూత ఇత్యర్థః - 'ఉదన్వానుదధౌ చ' ఇతి నిపాతనాత్సాధుః. సముద్రస్య ముక్తాకరత్వముక్తం రత్నశాస్త్రే—

'కరీక్షుజీమూతవరాహశఙ్ఖమత్స్యాహిశుక్త్యర్ణవవేణుజాని,
ముక్తాఫలాని ప్రథితాని లోకే తేషాం తు శుక్త్యుద్భవమేవ భూరి.' ఇతి.

తన్వీనాం విలాసినీనాం - నేత్రాణ్యేవ చకోరాః చన్ద్రికాపాయిపక్షివిశేషా స్తేషాం పార్వణవిధౌ పూర్ణచన్ద్రే-తద్వదుల్లాసక ఇత్యర్థః.- *పర్వణి భవః పార్వణ ఇతి విగ్రహః - ని.

Vedanta. Sangraham

'విధుర్విష్ణా చన్ద్రమసి' ఇత్యమరః. సౌభాగ్యలక్ష్మ్యాః సౌన్దర్యసంపదో - నిధౌ నిధానే- కదాచిదపి స్వావస్థానదశాయాం సౌన్దర్యలక్ష్మీర్న క్షీయత ఇత్యర్థః. నవే యౌవనే నూతనే వయసి, ప్రాప్తే సతి, కోఽపి ధన్యః కశ్చిదేవ సుకృతీ, విక్రియాం మన్మథవికారం, న కలయతే న ప్రాప్నోతి; ఈదృశస్తు విరల ఇతి భావః.

శ్లోకద్వయేఽపి నిరవయవరూపకాలంకారః. శార్దూలవిక్రీడితమ్.

టీ. శృంగా...దే-శృంగార = శృంగారమనెడి, ద్రుమ = వృక్షమునకు, నీరదే= మేఘమయినదియు, ప్రసృ...స్రోతసి-ప్రసృమర = వ్యాపించునట్టి, క్రీడా = సంభోగ మందలి, రస=రస (అభిలాష) మనెడి రస (జల) మునకు, స్రోతసి=ప్రవాహమయినదియు, ప్రద్యుమ్నప్రియబాంధవే = మన్మథునకు నెయ్యంపుచుట్టమయినదియు, చతు...న్వతి- చతుర = చిత్రములైన, వాక్ = మాటలనెడి, ముక్తాఫల = ముత్యాలపూసలకు, ఉద న్వతి = సముద్రమైనదియు, తన్వీ...విధౌ-తన్వీ = కృశాంగులయొక్క, నేత్ర = కన్ను లనెడి, చకోర=వెన్నెలపులుఁగులకు, పార్వణవిధౌ=పున్నమచందురుఁడైనదియు, సౌభాగ్య లక్ష్మీవిధౌ=సౌందర్యసంపదకు గనియైనదియు, (అగు) నవే యౌవనే = క్రొత్తప్రాయము, ప్రాప్తే (సతి) = రాఁగా, కోఽపి ధన్యః = ఎవఁడో పుణ్యవంతుఁడు, విక్రియాం = (మనో) వికారమును, న కలయతే=పొందఁడు. (తెలియుగా నందఱుఁ బొందుదు రనుట.)

తా. మేఘంబు వర్షించి చెట్లను పెంపొందించునట్లు, శృంగార రసమును బెంచునదియు, పాఱుచుండు క్రీడారసం బనెడి యుదకప్రవా హము వంటిదియు, మరుని కనుఁగుబంటు వైనదియు (ప్రియబంధువు మాడ్కి మన్మథునికిఁ బ్రేమగూర్చునదియు), జాణపలుకు లనెడి ముత్తెము లకు సంద్రము మాడ్కి నునికిపట్టును, చకోరపక్షులను బున్నమ చందు రుఁడు సంతోష పెట్టునట్లు తీఁగెఁబోఁడుల కన్నుల కింపొదవునదియు, సౌందర్యసంపదకు నునికియు నైన యౌవనము దేహమున నెలకొన్న యప్పుడు పుణ్యాత్ముఁ డెవ్వఁడో యొక్కఁడు చిత్తవికారంబు నొందఁడు గాని తక్కిన యందఱు చపలు లగుదురు.

ఉ. మారునికూర్మిచుట్టము సశమంచితకేళిరసప్రవాదంబు శృం
గారమహీజనీరదము శకంజముఖీజనదృక్చకోరరా
కారజనీశమండలము శకాంతవచోమణివార్ధి యౌవనం
బారయఁ జెందుచో వికృతి శనందనివాఁడె కృతార్థుఁ డిమ్మహిన్.

Vedanta.Sangraham

అవ. యౌవన మనర్థమూలము గనుక, కామినులను విడిచినయెడల నాయౌవన మనర్థములకుఁ గారణముగాదు గదా యని శోకించి, మగువల విడుచుట కష్ట మని మూఁడు శ్లోకములచే వర్ణించుచున్నాఁడు:—

శ్లో. సంసారేఽస్మిన్నసారే కునృపతిభవనద్వారసేవాకళఙ్క-
వ్యాసఙ్గవ్యస్తధైర్యం కథమమలధియో మానసం సంనిదధ్యుః,
యద్యేతాః ప్రోద్యదిన్దుద్యుతినిచయభృతో న స్యురమ్భోజనేత్రాః
ప్రేఙ్ఖత్కాఞ్చీకలాపాః స్తనభరవినమన్మధ్యభాజస్తరుణ్యః. 31

వ్యా.—యదుక్తం యౌవనస్యానర్థమూలత్వం తత్ కామినీపరిత్యాగేఽత్యన్త దూరాపాస్తమిత్యాశఙ్క్య తాసామపరిత్యాజ్యతాం త్రిభిర్వర్ణయతి.—సంసార ఇతి.- అమలధియో నిర్మలమతయో మహాన్తః, మానసం నిజం మనః, అసారే నిస్సారే, అస్మిన్ పరివర్తమానే, సంసారే కలత్రాదిపోషణవ్యాసఙ్గరూపే, కునృపతిభవనద్వారస్య కుత్సిత రాజమన్దిరప్రతిహారస్య-సేవా అనువర్తనమేవ - కలఙ్కోఽపవాదః - తత్ర యో వ్యాసఙ్గః - అత్యాసక్తిస్తేన వ్యస్తం - ధైర్యం ధీరత్వం యస్య తత్తథోక్తమ్, ఈదృక్కష్ట కర్మాసక్తమలినమిత్యర్థః. కథం సంనిదధ్యుః సమాదధ్యుః, న కథంచిదపీత్యర్థః. కిం న స్యాచ్చేదిత్యత ఆహ—ప్రోద్యన్ ఉదిత్వరో-య ఇన్దుః తస్య ద్యుతిరివ ద్యుతిర్యేషాం తాని చన్ద్రధవలాని మాఞ్జిష్ఠాని వా - ఉద్యద్విశేషణ సామర్థ్యాత్ - తాని సిచయాని అంశుకాని-బిభ్రతీతి తథోక్తాః, అమ్భోజే ఇవ నేత్రే యాసాం తాః పద్మపలాశవిశాల లోచనా ఇత్యర్థః. ప్రేఙ్ఖత్కాఞ్చ్యః క్వణద్రశనా ఏవ - కలాపా భూషణాని - యాసాం తాః - యద్వా కాఞ్చ్యేవ భూషణాని యాసాం తాః, ని. 'కలాపో భూషణే బర్హే' ఇత్యమరః. స్తనభరేణ కుచకుమ్భగౌరవేణ - వినమన్తి అవనతాని - మధ్యాని వలగ్నాని - భజన్తీతి తథోక్తాః - పీవరకుచాః కృశోదర్యశ్చ ఇత్యర్థః. ఏతేన సౌన్దర్యాఽతిశయ ఉక్తః, ఏతాః ప్రసిద్ధాస్తరుణ్యో యువతయః - న స్యుర్యది న భవేయుర్యది - తర్హి కథం సంనిదధ్యురితి సంబన్ధః; అతో విశిష్టతరుణీనాం విద్యమానత్వాదేవ సుధియామప్యేవంభూతా భవన్తీత్యర్థః. తస్మాత్తరుణ్యో దుష్పరిహారా ఇతి భావః. తదుక్తమ్.—

'అసాధా విహ సంసారే దుర్వారే మకరధ్వజే,
కులే చ కామినీమూలే కా వా స్యాత్పరికల్పనా?'

అత్రోత్తరవాక్యార్థస్య పూర్వవాక్యార్థసమర్థకహేతుత్వాత్కావ్యలిఙ్గభేదః. స్రగ్ధరా.

vedanta-sangraham

టీ. ప్రోద్య—భృతః-ప్రోద్యత్ =ఉదయించుచున్న, ఇందు=చంద్రునియొక్క-ద్యుతి=(కాంతివంటి) కాంతిగల, సిచయ =చీరలును (చందురుకావివలి వెపుచీరలననుట), భృతః=ధరించువారును, అంభోజనేత్రాః = తామరలవంటి కన్నులుగలవారును, ప్రేంఖత్ ...లాపాః-ప్రేంఖత్ = కదలుచున్న, కాంచీ=ఒడ్డాణము నెడు, కలాపాః=సొమ్ములుగల వారును, స్తన...భాజః- స్తనభర = చనులబరువుచే, వినమత్ =వ్రాలుచున్న, మధ్య=నడుమును, భాజః=పొందినవారును, (అగు), ఏతాః తరుణ్యః = ఈ(ప్రసిద్ధలగు) యువతులు, నస్యుః యది = ఉండరేని, అమలధియః = నిర్మలబుద్ధిగలవారలు, అసారే = సారములేని, అస్మిన్ =ఈ, సంసారే=సంసారమునందు, కు...ధైర్యం-కున్నృపతి = దుష్టరాజులయొక్క, భవనద్వార = దేవిడీహజారములయందలి, సేవా = కొలువుయొక్క, కళంక = దోషము యొక్క, వ్యాసంగ=సంబంధముచేత, వ్యస్త=చెదరిన, ధైర్యం = దీమసముగల, మానసం= మనస్సును, కథం = ఎట్లు, సన్నిదధ్యుః = కుదుర్చుకొందురు ?

తా. ఈ నిస్సారమయిన సంసారమునందుఁ జక్కఁగా నుదయించిన చంద్రునికాంతిసమూహమువంటి కాంతి గలవలువలు దాల్చినవారును, కమలనేత్రలును, ఘల్లుఘల్లుమని రవళించు చిరుగజ్జెల యొడ్డాణములు ధరించినవారును, గబ్బిగుబ్బలబరువుచేఁ గొంచెమువంగిన నడుము గలవారునైన యీ ప్రమదలుండరేని నిర్మలమనస్సుగల పండితులు చెడ్డరాజులవాఁకిళ్లయందుఁ గొలువుకొలుచుటయం దలవాటుచే ధైర్యము వీడిన తమ మనసుల నెట్లు ధరింపఁగలరు ? (చెడుదొరల కొలువువలని దుఃఖముచేఁ గలవరము నొందినవారయినను పురుషులు పైఁజెప్పినగుణములు గల స్త్రీలను బొందుటచేత నిలుకడ గల మనస్సు కలవా రగుదురు.

చ. జలజవిలోచనంబులును ♦ సన్నపుఁజందురకావిచీరెలుం
గులుకు మెఱుంగుఁజన్నులును ♦ గొంచెపుఁగౌనులు రత్నకింకిణీ
కలరశనాగుణంబులును ♦ గల్గినకాంతలు గల్గరేని గా
సిలి మతిమంతు లేటికి వ ♦ సింతురు రాజగృహాంగణంబులన్.

అవ. స్త్రీలపైనియాశ పురుషులను మ్రొక్కునట్లుచేయు నని చెప్పుచున్నాఁడుః—

శ్లో. సిద్ధాధ్యాసితకన్దరే హరవృషస్కన్ధావరుగ్ణద్రుమే
గఙ్గాధౌతశిలాతలే హిమవతః సానౌ స్థితే శ్రేయసి,
కః కుర్వీత శిరః ప్రణామమలినం మ్లానం మనస్వీ జనో
యద్విత్రస్తకురఙ్గశాబనయనా న స్యుః స్మరాస్త్రం స్త్రియః. 32

Vedanta.Sangraham

వ్యా.—సిద్ధేతి - సిద్ధైర్యోగిభిః - అధ్యాసితా అధిష్ఠితా - కన్దరా గుహా-యస్మిం స్తత్తథోక్తే ఏతేన తపస్సిద్ధిహేతుత్వం సూచ్యతే, హరస్య నిత్యసన్నిహితస్య-యో వృషో వాహనభూతో మహోక్ష స్తస్య స్కన్ధేన హంసపీరేవ - కకుదేతి యావత్ - అవరుగ్ణాః భగ్నాః-ద్రుమా యస్మిన్ తత్తథోక్తమ్. * 'రుజో భఙ్గే' కర్మణి క్తః. * 'ఓదితశ్చ' ఇతి నిష్ఠానత్వే ణత్వమ్. ఏతేనాఽఖిలశ్రేయఃప్రదశివసాన్నిధ్యముక్తమ్, గఙ్గాధౌతాని గఙ్గాప్రక్షాలితాని - శిలాతలాని, యస్మిన్ తత్తథోక్తే - ఏతేనాఽత్యన్తపవిత్రత్వ ముక్తమ్. అత ఏవ శ్రేయసి శ్రేష్ఠే-శ్రేయస్కరే - వా, హిమవతో గిరేః సంబన్ధిని స్థాచే ప్రదేశే స్థితే సతి, కో వా మనస్వీ సుమేధాః ధీరో జనః * 'ప్రశంసాయామినిః, శిరో నిజోత్తమాఙ్గం, ప్రణామేన కున్నృపతిపాదవన్దనేన - మలినం కలఙ్కితమ్, అత ఏవ మ్లానం ఉత్కర్షహీనం, కుర్వీత, 'మలినం మానమ్' ఇతి పాఠే - మానం నిజాభిమానం (కర్మ) - శిరః ప్రమాణామేన నిజోత్తమాఙ్గవినమనేన-మలినం ప్రతిష్ఠాహీనం-కుర్వీత, నకో ఽపీత్యర్థః. కుతః? యద్యస్మాత్కారణాత్, విత్రస్తకురఙ్గశాబనయనాః పద్మినీజాతిత్వా చ్చకితబాలహరిణేక్షణాః, అత ఏవ, స్మరాస్త్రం మహావీరస్య స్మరస్య జగద్విజయసాధన భూతబాణ ఇత్యర్థః. * లిఙ్గవచనవ్యత్యయో నిత్యనపుంసకత్వేన జాత్యభిప్రాయేణ వా 'వేదాః ప్రమాణమ్' ఇత్యాదివద్ద్రష్టవ్యః ఇత్యుక్తం ప్రాక్, స్త్రియః న స్యుశ్చేత్, అతః అమోఘమదనశస్త్రభూతస్త్రీణామపరిత్యాజ్యతయా విద్యమానత్వాదేవ మనస్వినామపీదృ గ్దురవస్థాపత్తిరితి భావః. వృత్తముక్తమ్.

టీ. విత్రస్త...నయనాః - విత్రస్త=బెదరిన, కురంగశాబ = లేడిపిల్లలయొక్క, నయనాః = (కన్నులవంటి) కన్నులుగలవారును, స్మరఅస్త్రం=మన్మథబాణమును, (అగు) స్త్రియః = ఆఁడువాండ్రు, న స్యుః యత్ = లేరేని, సిద్ధా...కందరే-సిద్ధ=యోగులచే, అధ్యాసిత = ఉండఁబడిన, (యోగులకాఁపురమయిన,) కందరే = చరియలుగలదియు, హర...ద్రుమే - హర = శివునియొక్క, వృష=ఎద్దుయొక్క, స్కంధ=మూఁపురముచే, అవరుగ్ణ=విఱువఁబడిన, ద్రుమే = చెట్లుగలదియు, గంగా...తలే - గంగా = గంగచేత, ధౌత=కడుగఁబడిన, శిలాతలే = ఱాతిప్రదేశములుగలదియు, (అగు) హిమవతః = హిమవంతముయొక్క, సానౌ = చఱియయందు, శ్రేయసి = పుణ్యము, లేక మోక్షము, స్థితే సతి = సిద్ధముగా నుండఁగా, కః మనస్వీ = ఏబుద్ధిమంతుఁడు, శిరః=(తన)తలను, ప్రణామ మలినం = (ఒకరికి) వంగుటచేత మాసినదిగాను, మ్లానం = వాడినదిగాను, కుర్వీత = చేసి కొనును.

తా. వెఱచిన జింకకూనల కన్నులంబోలిన కన్నులుగల యంగ నలు మన్మథుని తూఁపులుగా రేని, సిద్ధులు వసించెడి గుహాలతోఁ గూడి,

Vedanta Sangraham

ఈశ్వరుని వాహనంబగు నందికేశుని దేహముచే పిఱువఁబడిన చెట్లచే వెలయుచు, గంగాజలముచేఁ బావనం బగు ఱాతిప్రదేశము గలిగి యుండు నుపద్రవము లేని హిమవంతముయొక్క ప్రదేశమున్నప్పుడు, ఏధీరుఁడగు మానవుఁడు రాజులకు సాష్టాంగముగాఁ బ్రణమిల్లి తనశిరస్సును మలినమయి వాడునట్లు చేసికొనును ? లోకంబున స్త్రీలు మన్మథ వికారంబుఁ గలిగింపఁజాలనివా రయినయెడల, మనుజులు సంసారములఁ బాసి, హిమవంతమున కేగి తపస్సు చేయుచుందురు. అట్లుకాక మన్మథ వికారమునకు వారు కారణభూతులై యున్నందుననే పురుషులు రాజుల యడుగులకు మడుగులొత్తుచు వారిచుట్టును దిరుగుచుందురు.

శా. గంగాధౌతశిలాతలంబు హరగో స్కంధప్రదేశాహతో
త్తుంగక్ష్మాజము సిద్ధసేవితగుహా స్తోమంబు శీతాచలో
త్సంగంబుండఁగ నెవ్వఁ డోపు నృపపా దంబుల్ దలందాల్ప సా
రంగీశాబవిలోచనల్ మనసిజా స్త్రంబుల్ సతుల్ లేనిచోన్.

అవ. స్త్రీలే బంధహేతువు లని చెప్పుచున్నాఁడు:—

శ్లో. సంసార ! తవ పర్యన్తపదవీ న దవీయసీ,
అన్తరా దుస్తరా న స్యుర్యది రే మదిరేక్షణాః. 33

వ్యా.—సంసార ఇతి.—హే సంసార, తవ, పర్యన్తపదవీ అవసానసీమా, న దవీయసీ న దవిష్ఠా భవతి - న దూరతరేతి యావత్ - కిన్తు నేదీయస్యేవేత్యర్థః. * దూరశబ్దాదీయసుని 'ఉగితశ్చ' ఇతి ఙీప్ * 'స్థూలదూర-' ఇత్యాదినా యణాదిపరలోప పూర్వగుణౌ, కుతః? తే తవ, అన్తరా మధ్యే, దుస్తరా మహానద్య ఇవ తరితుమశక్యాః * 'ఈషద్దుః—' ఇత్యాదినా ఖల్ప్రత్యయః. మదిరేక్షణాః స్త్రియః, న స్యుర్యది న సంభావితాశ్చేత్, న దవీయసీతి సంబన్ధః, సంభావితత్వాదేవ దవీయసీత్యర్థః; ఏతేన సంసారపారగమనప్రతిబన్ధిన్యః స్త్రియ ఇత్యుక్తమ్, తత్పరిత్యాగే తు శ్రేయస్సంభవ ఇతి భావః. పూర్వశ్లోకేఽప్యత్రాఽపి చ పూర్వతరశ్లోకవత్కార్యమున్నేయమ్. అనుష్టుప్.

టీ. రేసంసార = ఓసి సంసారమా! అంతరా=నడుమ, దుస్తరాః=కీఁద (దాఁట) రాని, మదిరేక్షణాః=మదించిన కన్నులుగలవారు (సుందరీమణులు) న స్యుః యది=లేకుందురేని, తవ = నీయొక్క, పర్యంతపదవీ = తుదముదారి, దవీయసీ=దూరమైనది, న=కాదు.

Vedanta-Sangraham

తా. ఓసంసారసముద్రమా! నడుము దాటు నశక్యులయినయతివలుండరేని, నీయావలిగట్టునకుఁ బోవుదారి యంతదవ్వు గాదు. ప్రమదల మూలమున యీసంసారమునకుఁ గట్టువడి యుండవలసినది కాని, వారు లేనిచో సంసారము విడుచుట యంతకష్టము గాకయుండును.

తే. అమితసంసార! నీదుప । ర్యంతపదవి
గతి దలంప దవీయసి । గాదు సూవె
యర్థి నీలోనఁ గడవంగ । నలవిగాని
ఖంజరీటాయతాక్షులు । గలుగరేని.

పక్షద్వయనిరూపణము

అవ. స్త్రీలయం దనురాగము గలుగునిమిత్తము సంభోగశృంగారమును వర్ణించి మరల వారిని వదలుట బుద్ధిమంతులకు నసాధ్యము గావున నందఱు వారియందే తగులు గలిగియుందురు. అట్టి సంసారులకు శ్రేయస్సు గలుగు టెట్లని యాక్షేపించి స్త్రీలను ప్రేమతోఁ జూచువారి కిలోకసౌఖ్యములును, స్త్రీలను వదలినవిరాగులకుఁ బరలోక సౌఖ్యములును గలుగు నని తెలుపుటకై యనురక్తి, విరక్తి యను రెండుపక్షములను ఇంక నేడు శ్లోకములచే జెప్పుచున్నాఁడు:—

శ్లో. దిశ వనహరిణేభ్యో వంశకాణ్డచ్ఛవీనాం
కబళముపలకోటిచ్ఛిన్నమూలం కుశానామ్,
శకయువతికపోలాపాణ్డుతామ్బూలవల్లీ
దళమరుణనఖాగ్రైః పాటితం వా వధూభ్యః. 34

వ్యా.—ఇత్థం స్త్రీణాం పరిహర్తుమశక్యత్వే తదాసక్తస్య కుతః శ్రేయః ప్రాప్తిరిత్యాశఙ్కాయాం తదత్యన్తాత్యాజ్యయోరప్యైహికాముష్మికఫలసాధనత్వమేవేతి మనసి కృత్వా తదుభయమిదానీం తావన్నిరూపయితుం ప్రతిజానీతే—'అథ పక్షద్వయనిరూపణమితి' - అత స్త్రీణాం పరిత్యాజ్యత్వకథనానన్తరం పక్షయోః విరక్త్యనురక్తిరూపపక్షయోః ద్వయస్య నిరూపణం క్రియతే, తత్ప్రకారమావింశతిసమాప్తేర్వర్ణయతి.—దిశేతి.—హే జనేత్యధ్యాహార్యమ్. వనే పుణ్యారణ్యే, హరిణేభ్యః కురఙ్గేభ్యః-తపః ప్రసక్త్యా నిర్భీకత్వేన తేషాం సమీపవర్తిత్వాదితి భావః. ఉపలకోట్యా నిశితపాషాణప్రాన్తేన - ఛిన్నాని లూనాని మూలాని - యస్య తథోక్తమ్ - తత్ర

Vedanta Sangraham

లవిత్రాదిసాధనాన్తరాసంభవాన్మూలానాముపలకోటిచ్ఛిన్నత్వముక్తమ్, వంశకాణ్డస్య వంశకరీరస్య-ఛవిరివ ఛవిర్యేషాం తేషామ్ సరసానామిత్యర్థః, కుశానాం, కబళం గ్రాసం వా-దిశ, తపశ్చరణసమయ ఇతి శేషః; అథవా వధూభ్యః ప్రియతమాభ్యోఽరుణనఖానామగ్రైః-పాటితం శకలితం-శకయువతీనాం శకాఖ్యదేశీయతరుణీనాం-కపోలవదాపాణ్డు-ఆసమన్తాద్ధవలం, యత్తామ్బూల వల్లీదలం నాగవల్లీపత్త్రం తద్వాదిశ, సంసరణసమయ ఇతి శేషః; ఉక్తోభయమేవ పరమసౌఖ్యనిదానమ్ ఉభయత్ర, నాన్యదితి భావః. ఏవముత్తరత్రాపి యథాయోగమూహనీయమ్.

అత్ర నఖానామారుణ్యగ్రహణం మహాభాగ్యలక్షణత్వేన సుఖిత్వద్యోతనార్థమ్. తదుక్తమ్ సాముద్రికైః—

'పాణీ పాదతలే రక్తే నేత్రాన్తశ్చ నఖస్తథా,
తాలు జిహ్వాఽధరోష్ఠం చ సప్తరక్తస్సుఖీ భవేత్.' ఇతి.

మాలినీ.

టీ. వనహరిణేభ్యః = అడవిజింకలకు, వంశ...వీనాం-వంశకాండ=వెదురు మోసు యొక్క, ఛవీనాం=(కాంతివంటి) కాంతిగల, కుశానాం = దర్భలయొక్క, ఉపల... మూలం-ఉపలకోటి = రాతియంచులచే, ఛిన్న = కోయఁబడిన, మూలం = వేరులుగల, కబళం (వా)=గ్రాసము(కడి)ను (గాని), వధూభ్యః = స్త్రీలకు, అరుణనఖాగ్రైః = ఎఱ్ఱని గోరుకొనలచే, పాటితం = చీల్చఁబడిన, శక...దళం-శకయువతి = శకదేశస్త్రీలయొక్క కపోల=చెక్కిళ్లవలె, ఆపాండు = కొంచెము తెల్లనైన (గోధుమవన్నెగల), తాంబూలవల్లీ దళం వా = తములపాకునుగాని, దిశ = ఇమ్ము.

తా. ఓమనుజుఁడా! నీవు పావనమయిన యరణ్యమున బెదరు లేక దగ్గఱకేతెంచిన జింకలకు వెదురుమొలకలవలెఁ బసరుగల దర్భలను కత్తెరకొళ్ల యంచులతోనఱికి మేతపెట్టుము. (విరక్తుఁడవేని యడవియందు వసింపుము అని భావము.) లేదా: శకదేశపుఁటతివల చెక్కిళ్లవలె నంతటఁ దెల్లనైన తమలపాకులను నీయెఱ్ఱని గోళ్లకొనలతోఁ జీల్చి యింతుల కిమ్ము. (అనురక్తుఁడవేని యింటనుండి స్త్రీలంగూడి విహరింపుము అనుట.)

చ. శిలమొన మూలముల్ చిదిమి ౹ చెన్నుగ వేణుకరీరకాంతిచే
లలితములైనదర్భకబ ౹ ళంబులు లేళ్ళకు నిమ్ము కానలోఁ
గలితశకాంగనావిపుల ౹ గండవిపాండురనాగవల్లికా
దళముల గోళ్ళఁ ద్రుంచి వని ౹ తాతతికైన నొసంగుమిమ్మఁన్.

శ్లో. అసారాః సన్త్వేతే విరతివిరసా వాథ విషయా
జుగుప్స్యన్తాం యద్వా నను సకలదోషాస్పదమితి,
తథాఽప్యేతద్భూమౌ న హి పరహితాత్పుణ్యమధికం
న చాస్మిన్ సంసారే కువలయదృశో రమ్యమపరమ్. 35

వ్యా.—అసారా ఇతి—తే ప్రసిద్ధాః, సర్వే, పాపహేతుత్వాత్పాపాః-విషయాః శబ్దాదయః-స్రక్చన్దనవనితాదయో వా, అసారాః అస్థిరాః - నిస్సారా ఇతి వా- ని- 'సారో బలే స్థిరాంశే చ'. ఇత్యభిధానాత్, తథా, విరతౌ పరిణతిసమయే-విరసాః అనర్థకలా ఇతి వా, యద్వా సకలదోషాస్పదమ్ రాగద్వేషమోహాద్యశేషదోషప్రతిష్ఠాపనమ్ ఇతి వా* 'ఆస్పదం ప్రతిష్ఠాయామ్' ఇతి నిపాతనాత్సుడాగమః-లిఙ్గవచనవ్యత్యయస్తు పూర్వవద్ద్రష్టవ్యః, జుగుప్స్యన్తాం పరిత్యజ్యన్తామ్-పరిత్యాగే పరమసుఖలాభాదితి భావః. తథా చ వక్ష్యతి—'స్వయం త్యక్తా హ్యేతే శమసుఖమనన్తం విదధతి' ఇతి* 'గుపేర్నిన్దాయామ్'ఇతి సన్నన్తాత్ కర్మణి యకి విధౌ లోటి తఙ్; తథాఽప్యుక్తప్రకారో విషయాణాం జుగుప్స్యత్వేఽప్యేతద్భూమౌ అస్యాం భువి, పరహితాత్ పరోపకారకరణాత్, అధికం అతిరిక్తం, పుణ్యం, న హి నాస్తి ఖలు.

'శ్లోకార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రన్థకోటిభిః,
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్.'

ఇతి వచనాదిదమేవాత్యన్తపుణ్యమిత్యర్థః. అథాస్మిన్సంసారే చ, కువలయదృశ ఉత్పలాక్ష్యాః * 'అన్యారాదితరర్తే-' ఇత్యాదినా పఞ్చమీ, అపరం అన్యత్, రమ్యం వస్తు నాస్తి-ఇయమేవాత్యన్తం మనోహరేత్యర్థః. అతో దోషదృష్ట్యా విషయాన్పరిత్యజ్య శమసుఖానుభవతాత్పర్యేణ వా స్థాతవ్యమ్, అన్యథా పరహితాచరణతత్పరేణ సాంసారికతయా వా వర్తితవ్యమ్, న తు ప్రకారాన్తరేణేతి భావః. శిఖరిణీ.

టీ. ఏతే=ఈ, విషయాః=(స్రక్చందనవనితాభోగాది) విషయములు, అసారాః=సారములేనివియు విరతివిరసాః = పరిణామమునందు చప్పనైనవియు సంతు=అగుఁగాక! యద్వా=లేక, నను=ఓయీ, సకల...స్పదం-సకల=సమస్తములైన, దోష=పాతకములకు, ఆస్పదం=పుట్టినిల్లు, ఇతి = అని; జుగుప్స్యంతాం = నిందింపఁబడుఁగాక! తథాపి = అయినను, ఏతద్భూమౌ = ఈభూమియందు, పరహితాత్ = పరోపకారముకంటె, అధికం = గొప్పదయిన, పుణ్యం=పుణ్యము, న=లేదు. అస్మిన్ సంసారే=ఈసంసారమునందు, కువలయదృశః = కలువకంటికంటె, అపరం = మఱియొకటి, రమ్యం చ = ఇంపైనదియు, న=లేదు.

Vedanta Sangraham

తా. ఈసంసారములు (శబ్దాదివిషయములు లేక పుష్పచందన వనితాదులు) సారహీనములుగానైనను, మొదట మనసున కింపుగా నున్నను గొనను నీరసములుగా నుండిన నుండుఁగాక. లేక చెలువుల కన్నిటి కిర వని యంద ఆవిషయముల సేవగింతురుగాక. అయినను భువిని పరోపకారమునకంటె మించినపుణ్యము లేదు. ఈసంసారమునఁ గలువకంటులకంటె సొబగయినవస్తు వేదియు లేదు.

చ. దురితనిదానముల్ సకల ౯ దోషగృహంబులు సారహీనముల్
పరిణతిఘోరముల్ విషయ ౯ పద్ధతు లెంతయుఁ గుత్సితంబు లి
ద్ధరను బరోపకారసుకృ ౯ తంబును బోలవు పుణ్యముల్ మనో
హారతరవస్తువుల్ కువల ౯ యాక్షులకన్నను గల్గ వెవ్వియున్.

అవ. పర్వతనితంబ స్త్రీనితంబములలో నేది యాశ్రయింపఁదగిన దని యడుగు చున్నాఁడు:—

శ్లో. మాత్సర్యముత్సార్య విచార్య కార్య
మార్యాః సమర్యాదమిదం వదన్తు,
సేవ్యా నితమ్బాః కిము భూధరాణా
ముత స్మరస్మేరవిలాసినీనామ్. 36

వ్యా.—మాత్సర్యమితి.—ఆర్యాః పణ్డితాః మాత్సర్యమ్ అసూయాం - పక్షపాతమితి యావత్, ఉత్సార్య నిరాకృత్య - తస్య యథార్థకథనప్రతిబన్ధకత్వాదితి భావః. కార్యం కర్తుం యోగ్యమ్ - విధేయమిత్యర్థః, విచార్య ఊహాపోహాభ్యాం సమ్యగాలోచ్య, తతః, సమర్యాదం మర్యాదయా సన్మార్గానతిక్రమణేన సహితం యథా భవతి తథా, ఇదం ఏతత్, వదన్తు కథయన్తు కిమిదమిత్యత ఆహ-ధరన్తీతి ధరాః *పచాద్యచ్ - భువో ధరా భూధరాస్తేషాం భూధరాణాం, నితమ్బాః కటకప్రదేశాః, సేవ్యాః కిము ఆశ్రయణీయా వా, ఉత అథవా, స్మరస్మేరాః స్మరోల్లసితాః మదనమదోత్కటా ఇత్యర్థః, యద్వా స్మరేణ మన్మథావేశేన హేతునా-స్మేరాః సంభోగౌత్సుక్యసూచకమన్దస్మితసున్దరవదనారవిన్దా ఇత్యర్థః, * 'ష్మిఙ్ ఈషద్ధసనే' ఇతి ధాతోః * 'నమికమ్పి-'ఇత్యాదినా రప్రత్యయః. అథవా విషయమాత్రవిశ్రాన్తివిరహేణ విశృఙ్ఖలవృత్తిత్వమదమన్థరత్వాది గుణవిశిష్టకటాక్షవీక్షణాని-స్మేరశబ్దవివక్షితాని. తదుక్తం భావప్రకాశే.—

'అపరిచ్ఛిన్నవిషయం మదమన్థరమీలితమ్,

స్ఫురద్భ్రూపక్ష్మతాయుక్తం తత్ స్మేరమితి కథ్యతే.' ఇతి.
తాని చ స్మరప్రధానాని యాసాం తాసాం స్మరస్మేరాణాం-విలాసినీనాం విలసనశీలానాం తరుణీనామ్ 'వా కమలస-' ఇత్యాదినా ఘినుణ్ప్రత్యయః. నితమ్బాః కటిప్రదేశాః ఆశ్రయణీయా వా, ఇదం వదన్త్వితి సమ్బన్ధః; యది వైరాగ్యం స్యాత్తర్హి గిరినితమ్బాః సేవ్యాః అన్యథా విలాసినీనితమ్బా ఇతి త్వదీయప్రశ్నస్యేదముత్తరం న త్వన్యదస్తీతి భావః. ని 'కటకోఽస్త్రీ నితమ్బోఽద్రేః' - 'పశ్చాన్నితమ్బః స్త్రీకట్యాః' ఇతి చోభయత్రాప్యమరః.

అత్రపూర్వార్ధే,ఏకవర్ణస్య పునఃపునరావృత్తేర్వృత్త్యనుప్రాసః శబ్దాలంకారః—
'ఏకద్విప్రభృతీనాం చ వర్ణానాం తు యదా భవేత్,
పునరుక్తిరసౌ నామ వృత్త్యనుప్రాస ఇష్యతే.' ఇతి లక్షణాత్.

అయం చ నితమ్బా ఇత్యత్ర ద్వయానామపి నితమ్బానాం ప్రకృతత్వాత్కేవల ప్రకృతత్వగోచరేణ ఏకనాళావలమ్బిఫలద్వయవదేకశబ్దాదర్థద్వయప్రతీతేః కేవలార్థ ప్రవణేన విజాతీయేనోత్తరవాక్యస్థేన శ్లేషేణ తిలతణ్డులవత్ పరస్పరనైరపేక్ష్యాత్ సంసృష్టిః కించిచ్చమత్కారాతిశయమావహతీతి కావ్యస్య మహానుత్కర్షః ప్రతిపాదిత ఇతి రహస్యమ్. వృత్తముపజాతిః.

టీ. ఆర్యాః=పెద్దలు, మాత్సర్యం=మచ్చరమును, ఉత్సార్య=తొలఁగించి, కార్యం= చేయఁదగినదానిని, విచార్య = ఆలోచించి, సమర్యాదం = మర్యాదతోఁ గూడునట్లు (న్యాయ్యముగా), ఇదం = దీనిని, వదంతు = చెప్పుదురుగాక; (దేని ననఁగాః) సేవ్యాః= ఆశ్రయింపఁదగినవి, భూధరాణాం=కొండలయొక్క, నితంబాః కిము=నెత్తములా? ఉత = లేక, స్మర...విలాసినీనాం-స్మర=మన్మథునిచే (కామముచే), స్మేర=చిఱునవ్వుగల (లేక, వికసించిన), విలాసినీనాం = నెరజాణలయొక్క, నితమ్బాః కిము = పిఱుఁదులా ?

తా. కార్యాకార్యములనెఱుఁగఁగల యోపండితులారా !మీరు మచ్చరంబు మాని, శాస్త్రానుసారంబుగ నే నడుగఁబోవువానిలో నేది చేయఁదగినదో చెప్పుఁడు. పర్వతనితంబములు (మధ్యభాగములు) ఆశ్రయింపవలెనా ! మదనవికారంబును చిఱునగవును గలస్త్రీలనితంబములు (కటిపశ్చాద్భాగములు) ఆశ్రయింపవలెనా ?

ఉ. ఆరయ మత్సరంబు విడనాడి సమంచితకార్యనిశ్చయో
దారవిచారులై సరసత న్వచియింతురు గాక సజ్జనుల్

ధారుణి సేవ్యముల్ గిరిని తంబములో మఱి కాక మన్మథ
స్మేరవిలాసినీజనవి శేషనితంబములో తలంపఁగన్.

అవ. ఈసంసారమునఁ బండితులకు రెండువిధములుగాఁ గాలంబు గడచుచున్నది యని చెప్పుచున్నాఁడు:—

శ్లో. సంసారే స్వప్నసారే పరిణతితరలే ద్వే గతీ పణ్డితానాం
తత్త్వజ్ఞానామృతౌఘప్లవలలితధియాం యాతు కాలః కథఞ్చిత్,
నో చేన్ముగ్ధాఙ్గనానాం స్తనజఘనఘనాభోగసమ్భోగినీనాం
‡స్ఫారోరః శాయినీనాం స్మరసమరకళాకౌశలీదేశికానామ్. 37

వ్యా.—సంసార ఇతి.—స్వప్నస్య సార ఇవ సారో యస్మిన్ సః - మిథ్యాభూత ఇత్యర్థః. * 'సప్తమ్యుపమానే' ఇత్యాదినా బహువ్రీహిః. తథా పరిణత్యాం పరిణామావస్థాయాం - తరలే అస్థిరే - అశాశ్వత ఇత్యర్థః, సంసారే సంసృతౌ, పణ్డితానాం పరిజ్ఞాతౄణాం, ద్వే, గతీ అవస్థే, విద్యేతే ఇతి శేషః. కే ద్వే ఇత్యాశఙ్కాయామాహ—తత్త్వజ్ఞానమేవ - అమృతామ్భః అమృతప్రాయజలం - తత్ర ప్లవ ఇవ-లలితా రుచిరా - యద్వా తత్త్వజ్ఞానామృతామ్భసి - ప్లవః ప్లవనమ్-క్రీడేతి యావత్-తత్ర లలితా ఉల్లాసవతీ - ధీర్యేషాం తత్త్వజ్ఞానోల్లసితబుద్ధినామ్ సతామిత్యర్థః, కథంచిదతిప్రయత్నేన, కాలో, యాతు గచ్ఛతు అతిక్రామత్విత్యర్థః-ని. 'కథమాది తథాప్యన్తః యత్నగౌరవబాధయోః' ఇత్యమరః. 'కాలః కదాచిత్' ఇత్యపపాఠః, ఇయమేకావస్థా; నో చేదేవం న స్యాచ్చేత్తర్హి, స్తనయోర్ఘనజఘనే విపులకటిపురోభాగే చ-ఆభోగసంభోగినీనాం విస్తృతసంభోగేచ్ఛావతీనామ్ - యద్వా స్తనయోర్ఘనజఘనస్య నిబిడతరజఘనస్య చ-య ఆభోగో విస్తార-స్తత్ర సంభోగినీనామ్ కుచమర్దన - నిధువన రూపబాహ్యాభ్యన్తర సంభోగాకాఙ్క్షిణీనామిత్యర్థః. ఏతేన సమానురాగిత్వముక్తమ్ అన్యథా ఆభాసప్రసఙ్గాత్, తదుక్తమ్—

'ఏకత్రైవానురాగశ్చేత్తిర్యఙ్మ్లేచ్ఛగతోఽపి వా,
యోషితో బహుసక్తిశ్చ రసాభాసస్త్రిధా మతః,' ఇతి,

ముగ్ధాఙ్గనానాం సున్దరస్త్రీణాం నవయౌవనానాం వా, 'ఉదయద్యౌవనా ముగ్ధా' ఇతి లక్షణాత్. ‡స్థూలోపస్థస్థలీషు వర్తులోచ్ఛూనమదనసదనప్రదేశేషు, *'జానపద-' ఇత్యాదినా అకృత్రిమార్థే జీష్, స్థగితమాచ్ఛాదితం - యత్కరతలం - తస్య స్పర్శః సంపర్కః- ఏవ లీలా తత్ర-ఉద్యమ ఉద్యోగో యేషాం తేషాం సతామ్ - కామినీమోహానోపస్థ

Vedanta-Sangraham

స్పర్శసుఖమనుభవతాం సతామేవేత్యర్థః. కాలో యాతు, ఇయం చైకావస్థా, ఇమే ద్వే ఏవోత్తమే గతీ, న త్వేతద్వ్యతిరిక్తం గత్యన్తరమస్తీత్యర్థః, సర్వదా జ్ఞాననిష్ఠయా వా కామగోష్ఠ్యా వా పణ్డితానాం కాలో యాపయితవ్యః, స త్వన్యథేతి భావః. స్థూలోప స్థేత్యనేన ఆసాం చిత్రిణీజాతిత్వం సూచితమ్, తదుక్తం రతిరహస్యే—

'మదనసదనమస్యా వర్తులోచ్ఛూనమన్త
ర్మృదు మదనజలాఢ్యం రోమభిర్నాతిసాన్ద్రైః,
ప్రకృతిచపలదృష్టిర్బాహ్యసంభోగసక్తా
రసయతి మధురాల్పం చిత్రిణీ చిత్రరక్తా.' ఇతి;

ఏతజ్జాత్యనుకూలసురతనియతయామోఽపి తత్రైవోక్తః

'వ్రజతి రతిసుఖార్థీ చిత్రిణీమగ్రయామే
భజతి దినరజన్యోర్హస్తినీం చ ద్వితీయే,
గమయతి చ తృతీయే శఙ్ఖినీమార్ధరాత్రే
రమయతి రమణీయాం పద్మినీం తుర్యయామే.' ఇతి;

మతాన్తరే తు ద్వితీయయామ ఇత్యుక్తమ్—

'ఘనకుచనఖఘాతైర్ముష్టిఘాతైశ్చ మధ్యే
రతినియతకరైశ్చ ప్రీతయుక్తైర్వచోభిః,
అనృతతరకథాభిస్తత్ర యామే ద్వితీయే
సుగుణసహితమన్తశ్చిత్రిణీం సంలభేత.' ఇతి,

స్రగ్ధరా.

టీ. స్వప్నసారే = కలయొక్క, సత్త్వవంటి సత్త్వగలదియు (అనగా; కలవలెనె యసత్యమైన దనుట), పరి...రళే-పరిణతి = పరిణామమునందు, తరళే = నిలుకడలేనిదియు, (అగు) సంసారే=సంసారమునందు, పండితానాం = తెలివిగలవారికి, ద్వేగతీ = రెండుదోవలు: (అవి యేవన)తత్త్వ...ధియాం - తత్త్వజ్ఞాన=పరమాత్మవిజ్ఞానమనెడి, అమృతఓఘ = అమృతప్రవాహములో, ప్లవ=తేలుటయందు, లలిత = ఉత్సాహముగల, ధియాం=బుద్ధిగలవారికి, కాలః = కాలము, కథంచిత్ = అతికష్టముగా, యాతు = కడచునుగాక; నోచేత్ = లేకున్న, స్తన...నీనాం - స్తన=చన్నులయు. జఘన=మొలయు, ఘన=గొప్ప, ఆభోగ = విరివియొక్క, సంభోగినీనాం = అనుభవముగలవారై, స్ఫార = పెద్దదయైన, ఉరః=ఱొమ్ముమీద, శాయినీనాం = పరుండునట్టి, ముగ్ధ అంగనానాం= ముద్దరాండ్రగు స్త్రీలకు, స్మరసమర = సంభోగముయొక్క, కళా = విద్యయందలి, కౌశలీ = నేర్పుయొక్క, దేశికానాం = ఆచార్యులగువారికి, (కాలః, యాతు.)

Vedanta Sangraham

తా. ఈయస్థిర మయిన సారము లేని సంసారమునందుఁ దిరుగు పండితులు పరబ్రహ్మవిచార మనెడి యమృతమునందు మునుఁగుట యను తెప్పయందుఁ బొరలుచుండు తెలివిగలవారై కాలంబు పుచ్చెదరు. కాదేని గబ్బిగుబ్బలును, వెడఁదలగు పిఱుఁదులును గలవారగు చక్కని మగువల మరుగీములం దాశతోడఁ దమ చేతులను దడవుచుండుట యందు మక్కువ గలిగి కాలంబు పుచ్చెదరు. (సంసారమునఁ దత్త్వజ్ఞాన మొక్కగతి స్త్రీలనితంబములందుఁ జేతులనుంచుకొని యుండుట రెండవగతి. ఈ రెంటిలో మొదటి దగు తత్త్వజ్ఞానము లేనపుడు, స్త్రీ నితంబసేవనమే తత్త్వజ్ఞానమువలె సుఖదాయక మని భావము.)

శా. సారం బెక్కడ లేక మిథ్య యగుసంసారంబునన్ మార్గముల్
బారం జూచిన రెండు పండితులకున్ బ్రహ్మానుసంధానయో
గారూఢత్వము రూపవద్యువతిరమ్యస్థూలమీనధ్వజా
గారన్యస్తకరారవిందకృతయోగస్పర్శలీలాస్థితిన్.

శ్లో. ఆవాసః క్రియతాం గాఙ్గే పాపహారిణి వారిణి,
స్తనద్వయే తరుణ్యా వా మనోహారిణి హారిణి. 38

వ్యా.—ఆవాస ఇతి.—పాపాని హరత్యభీక్ష్ణమితి పాపహారి-
'గాఙ్గం వారి మనోహారి మురారిచరణచ్యుతమ్,
త్రిపురారిశిరశ్చారి పాపహారి పునాతు మామ్.'
'పాపాపహారి దురితారితరఙ్గధారి దూరప్రచారి గిరిరాజగుహావిహారి,
ఝఙ్కారకారి హరిపాదరజోవిహారి గాఙ్గం పునాతు పరిశశ్వదభకారి వారి.'

ఇత్యాదినా సమస్తపాపక్షయకర ఇత్యర్థః. * 'బహులమాభీక్ష్ణ్యే' ణినిః, గాఙ్గే గఙ్గాసంబన్ధిని, * 'తస్యేదమ్, ఇత్యణ్ప్రత్యయః, వారిణి, ఆవాసః క్రియతామ్, స్నానపానాదినా బాహ్యాభ్యన్తరశుద్ధి సంపాదనద్వారా స్వర్గాపవర్గప్రాప్త్యర్థం తత్ర నివాసో విధీయతా మిత్యర్థః. తథా చ శ్రుతిః—

'సితాసితే సరితే యత్ర సంగతే తత్రాప్లుతాసో దివముత్పతన్తి,
యే వై తన్వాం విసృజన్తి ధీరాస్తేజనాసో అమృతత్వం భజన్తే' ఇతి-

స్మృతిశ్చ—

'గఙ్గా తుఙ్గతరఙ్గిణీ భవభయక్లేశాపహా సర్వదా,

మర్త్యానామపగాహనాత్సకృదపి స్వర్గేఽపి సంస్థాపినీ.' ఇత్యాది-
అథవా మనోహారిణి అత్యన్తమనోహరే * పూర్వవణ్ణినిః, కుతః ? హారిణి ముక్తాహారవతి *అత్ర మత్వర్థీయ ఇని ప్రత్యయః, తరుణ్యా నవయౌవనాయాః, స్తనద్వయే ఆవాసః పరిశీలనతాత్పర్యం క్రియతామ్,తరుణీస్తనాశ్రయస్యైవ నిరతిశయసుఖహేతుత్వాదితి భావః.

అత్ర తరుణీగ్రహణం స్తనద్వయస్య పతనాభావేన పాటవాతిశయద్యోతనార్థమ్, అన్యథాఽభాసప్రసఙ్గాత్; ఏతేన మణిహిరణ్మయకఙ్కణయోరివ స్తనద్వయహారయో రప్యన్యోన్యరామణీయకప్రకాశపరిపోషావహత్వేన విశిష్టస్తనద్వయస్యాశ్రయణయోగ్య త్వం సూచితమిత్యవగన్తవ్యమ్, యథాహ శ్రీహర్షః—'తరుణీస్తనఏవ దీప్యతే మణిహారా వలిరామణీయకమ్' ఇతి.

అత్ర పూర్వోత్తరవాక్యస్థయోరనుప్రాసయమకయోః శబ్దాఽలంకారయోః సం సృష్టిః స్పష్టా. అనుష్టుప్.

టీ. పాపహారిణి = పాపములను బోఁగొట్టు, గాంగే=గంగదైన, వారిణి (వా) = నీటియందుఁ (గాని), హారిణి = ముత్యాలపేరులుగల, మనోహారిణి=ఇంపైన, తరుణ్యాః= జవరాలియొక్క, స్తనద్వయే వా=చనుదోయిమీఁదఁగాని, ఆవాసః = కాఁపురము, క్రియ తాం=చేయఁబడుఁగాక !

తా. విరక్తుఁ డగువాఁడు సకలపాపంబులఁ బోఁగొట్టి పుణ్యముల నొసఁగెడి గంగానదీతీరంబునఁ గాశిమొదలగు పుణ్యక్షేత్రములందు వసింపఁదగును. అట్లు వసించి మోక్షము నొందవలయు ననుట. లేదా, ముత్యాలహారములచే నొప్పెడి జవరాలి గబ్బిగుబ్బలదోయియందు రమించి యిహలోకసౌఖ్యములం గుడువవలయును.

తే. అఖిలపాతకభయహారి ౯ యైనగాంగ
వారియందైన యువమనో ౯ హారి యగుచు
హారి యగుకల్కికుల్కుమి ౯ టారిచన్ను
దోయియందైన వాసంబు ౯ నేయవలయు.

అవ. కవి తానే ప్రశ్న కుత్తర మిచ్చుచున్నాఁడు:—

శ్లో. కిమిహ బహుభిరుక్తైర్యుక్తిశూన్యైః ప్రలాపై
ర్ద్వయమిహ పురుషాణాం సర్వదా సేవనీయమ్,

అభినవమదలీలాలాలసం సున్దరీణాం
స్తనభరపరిఖిన్నం యౌవనం వా వనం వా. 39

వ్యా.—పాన్థస్త్రీతి.—అధునేదానీమ్, వసన్తసమయ ఇత్యర్థః. పాన్థస్త్రీణాం ప్రోషితభర్తృకాణాం, విరహానలస్య వియోగాగ్నేః - ఆహుతికలాం ఆహుతి కలనామ్ తత్సామ్య మిత్యర్థః. 'కలా శిల్పే కాలభేదే చన్ద్రాంశే కలనా కలా' ఇతి వైజయన్తీ. ఆతన్వతీ ఆదధానా తద్వదుద్దీపికేత్యర్థః. తనోతేశ్శతరి * 'ఉగితశ్చే'తి జీప్. మాకన్దేషు రసాలవిశేషేషు - విద్యమానేతి శేషః. మఞ్జరీ - పుష్పమఞ్జరీ, పికాఙ్గనాభిః కోకిలాభిః, సోత్కణ్ఠమాలోక్యతే సానన్ద ముద్వీక్ష్యతే - ఇష్టత్వాదితి భావః. తథా పాటలా ఫలేరుహాఖ్య వృక్షవిశేషః-ని. 'పాటలిః పాటలా మోఘా కాచ స్థాలీ ఫలేరుహే' త్యమరః*'పుష్పమూలేషు బహుళమ్' ఇతి లుపి * యుక్తవద్వ్యక్తి వచనే భవతః-నవపాటలా పరిమళ ప్రాగ్భారస్య నూతన పాటలీకుసుమగన్ధసంపత్తేః- పాటచ్చరా మలిమ్లుచాః తద్గన్ధాపహారిణ ఇత్యర్థః. తథా క్లాన్తివితానస్య క్లాన్తిసమూహస్య - తానవం తనుత్వం - కుర్వన్తీతి క్లాన్తివితానతానవకృతః * కరోతేః క్విప్, అప్యే మన్దాః, తే ప్రసిద్ధా శ్శైత్యమాన్ద్యసౌరభ్యయుక్తాః, శ్రీఖణ్డశైలానిలా మలయ

మారుతాః, వాన్తి ప్రసరన్తి* 'వాగతిగన్ధనయోః' ఇతిధాతోర్లట్. ఏతేన విరహిణాం దురన్తదుఃఖజనకత్వం సంయుక్తానాం పరమానన్దకత్వం చాస్యోక్తమిత్యవగన్తవ్యమ్.

అత్ర వియోగాగ్నిరిత్యత్ర రూపకమ్; ఆహుతికలామిత్యత్రోపమయా సాపేక్షత్వాత్సంకీర్ణం సచ్ఛాద్దేనానుప్రాసేన సంకీర్యతే. వృత్తం పూర్వవత్.

టీ. అధునా = ఇప్పుడు, పాంథ...కలాం-పాంథస్త్రీ = బాటసారుల పెండ్లాల యొక్క (అనఁగా: భర్తృవియోగమునొందినవారియొక్క యనుట), విరహానల = ఎడఁబాటుఅనెడి నిప్పుయొక్క, ఆహుతికలాం = హవిస్సుయొక్కపనిని, ఆతన్వతీ = చేయుచున్నదై (అనఁగా: హవిస్సు వంటిదై యనుట) మాకందేషు = తియ్యమామిడిచెట్ల యందలి, మంజరీ = పూగుత్తి, పికాంగనాభిః = ఆఁడుకోయిలలచేతను, సఉత్కంఠం = ప్రేమతో, ఆలోక్యతే=చూడఁబడుచున్నది. నవ = క్రొత్త, పాటలా = కలిగొట్టు పూల యొక్క, పరిమళ = వాసనయొక్క, ప్రాగ్భార = మొత్తముయొక్క, పాటచ్చరాః = దొంగలును, క్లాంతి...కృతః-క్లాంతి=బడలికలయొక్క, వితాన = సమూహముయొక్క, తానవ=అల్పత్వమును, కృతః=చేయునవియు, అల్పాః=మందములును, (అగు), తే=ఆ, శ్రీ...నిలాః-శ్రీఖండశైల=మలయపర్వతముయొక్క, అనిలాః = వాయువులు, వాన్తి = వీచుచున్నవి.

తా. ఈవసంతర్తువునందు బాటసారుల యతివల విరహ మనెడు నగ్నియందు వేల్చెడి హోమద్రవ్యమో యనఁదగియుండు మామిడి చిగుళ్ళను ఆఁడుకోయిలలు తమితోఁ జూచుచున్నవి. మఱియు మలయ మారుతములు క్రొత్తగాఁ బూచిన శిరీషపుష్పముల నెత్తావిని జూఱ కొనుచు నలసటను దీర్చునట్టివై వీచుచున్నవి.

చ. వరలు వియోగినీవిరహవహ్నికి నాహుతిలీలఁ బొల్చు భా
సురసహకారమంజరులఁ గో జూచి మదించెఁ బికంబు లిత్తఱిఁ
సురతపరిశ్రమాతిశయసూదనముల్ విహరించెఁ బాటలీ
పరిమళభారచోరములుఁబంధురచందనశైలవాతముల్.

శ్లో. ప్రథితః ప్రణయవతీనాం తావత్పదమాతనోతు హృది మానః,
భవతి న యావచ్చన్దనతరుసురభిర్మలయపవమానః. 85

వ్యా.—ప్రథిత ఇతి.—ప్రథితః ప్రసిద్ధః దృఢతర ఇతి యావత్, మానః ప్రియతమస్యాన్యస్త్రీసక్తిత్వజనితేర్ష్యాకృతకోపః—

'స్త్రీణామీర్ష్యాకృతః కోపో మానోఽన్యాసఙ్గిని ప్రియే,
శ్రుతే వానుమితే దృష్టే' ఇతి దశరూపకే.

ప్రణయవతీనాం ప్రియతమానాం హృది, తావత్తావత్పర్యన్తం, పదం స్థానం, ఆతనోతు కరోతు-లిప్సత్విత్యర్థః'.*సమ్భావనాయాం లోట్. ని. 'పదం వ్యవసితత్రాణస్థానలక్ష్మాఙ్ఘ్రి వస్తుషు' ఇత్యమరః. కియత్పర్యన్తమిత్యత ఆహ—చన్దనతరుసురభి, శ్రీఖణ్డద్రుమపరిశీలన సుగన్ధిః. 'సుగన్ధౌ చ మనోజ్ఞే చ సురభిర్వాచ్యలిఙ్గవత్' ఇతి విశ్వః. మలయపవమానో మలయమారుతః, యావత్పర్యన్తం న భవతి న ప్రసరతి. తావదితి సమ్బన్ధః. సామాన్యస్య విశేషపర్యవసానాత్ప్రసరణార్థత్వం భువో ద్రష్టవ్యమ్. ని. 'యావత్తావచ సాకల్యేఽవధౌ మానేఽవధారణే' ఇత్యమరః. అస్యాత్యన్తోద్దీపకత్వాన్మానిన్యోఽతిదృఢమపి నిజమానం విహాయ ప్రియతమపరతన్త్రాః స్వయమేవ భవన్తీత్యర్థః. ఆర్యాభేదః.

టీ. చందనతరుసురభిః-చందనతరు = గంధపుచెట్లచేత, సురభిః = పరిమళించునట్టి మలయపవమానః = మలయమారుతము, యావత్ = ఎంతవఱకు, న భవతి = కలుగదో తావత్ = అంతవఱకు, ప్రణయవతీనాం = అనురాగము గలవారి (స్త్రీల) యొక్క, హృది=మనస్సునందు, ప్రథితః = ప్రసిద్ధమగు, మానః = (తన ప్రియుఁ డితరనాయికతో గూడినట్లు చూచికాని, వినికాని, యూహించికాని మిగుల నీర్ష్యనువహించుటచేఁగలిగిన) ప్రణయకోపము, పదం = ఉనికిని, ఆతనోతు = చేయునుగాక !

తా. లోకమున మగువలు దమభర్తలన్యకాంతలను గూడి రన్న యీసుచే, వారు తమకడకు వచ్చినను పెడమోముపెట్టి మాటలాడక బిఱ్ఱుగలిగి కోపముతో నుందురు. అట్టివారు చందనవృక్షములలోనుండి వీచుకమ్మనితావిగలదక్షిణపుగాలి సోఁకఁగానే మదనపరవశలై కోపము వీడి తమంతటఁ దామే ప్రియులకడ కేగుదురు.

తే. అంగజునిగంధసింధురం బనఁగఁ బరఁగు
మలయజసుగంధి మలయాద్రిమారుతంబు
మలయ దెందాఁక నందాక మానవతుల
మానసంబుల నెలకొని మాన మమరు.

శ్లో. సహకారకుసుమకేశరనికరభరామోదమూర్ఛితదిగన్తే,
మధురమధువిధురమధుపే మధౌ భవేత్కస్య నోత్కణ్ఠా. 86

vedanta.Sangraham

వ్యా.—సహకారేతి.—సహకారకుసుమానాం రసాలవిశేషప్రసూనానామ్-ని. 'ఆమ్రశ్చూతో రసాలోఽసౌ సహకారోఽతిసౌరభః' ఇత్యమరః. యే కేసరనికరాః కిఞ్జల్కపుఞ్జాః - తేషాం యే భరాస్సమృద్ధయః - తేషా - మామోదేన పరిమళవిశేషేణ-మూర్ఛితా వ్యాప్తా-దిగన్తా యస్మిన్ తస్మిన్, మధురేణ మాధుర్యగుణయుక్తేన-మధునా మకరన్దేన-విధురా విహ్వలా ఉన్మత్తా ఇతి యావత్-మధుపా భృఙ్గా యస్మిన్ తస్మి, న్నిత్థమస్యోక్తముద్దీపకత్వమిత్యర్థః. మధౌ వసన్తే, కస్య జనస్య స్త్రియో వా పురుషస్య వేత్యర్థః. ఉత్కణ్ఠా సంభోగౌత్సుక్యం, న భవేన్నోత్పద్యేత? అతస్సర్వస్యాపి ఉత్పద్యేత ఏవేత్యర్థః. అతో మానత్యాగో యుజ్యత ఇతి భావః. అనుప్రాసః శబ్దాలంకారః. వృత్తం పూర్వవత్.

టీ. సహ...దిగన్తే-సహకార=తియ్యమామిడి,కుసుమ=పుష్పములయొక్క, కేసరనికరభర=కింజల్కసమూహముల బరువుల, ఆమోద=సువాసనలచే, మూర్ఛిత = ఆక్రమింపఁబడిన, దిక్ అన్తే=దిక్కులయొక్క కొనలు గలదియు, మధుర...మధుపే-మధుర=తీయని, మధు = మకరందముచేత, విధుర=మదించిన, మధుపే = తుమ్మెదలు గలదియు (అగు), మధౌ = వసంతఋతువునందు, కస్య=ఎవనికి, ఉత్కణ్ఠా = (సురతమునకు) ఇచ్ఛ, న భవేత్=కలుగదు.

తా. వసంతర్తువునందుఁ దియ్యమామిడిపూఁతయొక్క కింజల్కముల కమ్మనితావులు దిక్కులెల్ల వ్యాపించియుండును. తుమ్మెదలు పూఁదేనియలు గ్రోలుటయందు విసుఁగు చెందియుండును. ఇట్టి మనోహర మగు ఋతువునం దెవరి కాశ పుట్టకుండును? అందఱును వసంతకాలమునఁ బ్రేమతో వనంబుల సొంపుఁ జూచుచుందురు.

తే. సరససహకారకుసుమకేసరసమూహ
గురుతరామోదమయదిగంతరము మధుర
మధువిధురమధుపము మధుమాససమయ
మెవ్వనికి వేడ్క వాటింప దిజ్జగమున.

అవ. గ్రీష్మర్తువును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. అచ్ఛాచ్ఛచన్దనరసార్ద్రతరా మృగాక్ష్యో
ధారాగృహాణి కుసుమాని చ కౌముదీ చ,
మన్దో మరుత్సుమనసః శుచి హర్మ్యపృష్ఠం
గ్రీష్మే మదం చ మదనం చ వివర్ధయన్తి. 37

Vedanta Sangraham

వ్యా.—అథ త్రిభిర్గ్రీష్మం వర్ణయతి— అచ్ఛాచ్ఛేతి.—అచ్ఛాచ్ఛోచ్ఛః స్వచ్ఛః - యశ్చన్దనరసః పటీరద్రవః - ని. 'గుణే రాగే ద్రవే రసః' ఇత్యమరః తేన - ఆర్ద్రతరా అత్యన్తార్ద్రా - స్నానాపశాన్త్యర్థం సాన్ద్రచన్దనపఙ్కచర్చితాఙ్గా ఇత్యర్థః. మృగాక్ష్యః తరుణ్యశ్చ, ధారాగృహాణి జలయన్త్రవేశ్మాని, కుసుమాని-మల్లికాదీని, కౌముదీ చన్ద్రికా చ, సుమనసో జాత్యాస్సంబన్ధీ గ్రీష్మకాలేఽతివికాససమ్భవాత్, తత్కుసుమపరిశీలనజనితామోదభరిత ఇత్యర్థః. ని. 'సుమనా మాలతీ జాతిః ఇత్యమరః. మన్దో మరుత్ మన్థరగన్ధవాహశ్చ, శుచి శుభ్రం-సుధాలేపేనేతి భావః. హర్మ్యపృష్ఠం సౌధోపరిప్రదేశశ్చేతి, గ్రీష్మే ఋతౌ మదం- హర్షవ్యతికరం, మదనం చ, వివర్ధయన్తి ఉద్దీపయన్తి.

అత్రాపి ద్వితీయస్సముచ్చయాలఙ్కార ఊహ్యః. వసన్తతిలకావృత్తమ్.

టీ. అచ్ఛ...తరాః—అచ్ఛఅచ్ఛ = తెల్లతెల్లని, చన్దనరస = గంధపురసముచే, ఆర్ద్రతరాః=మిక్కిలితడిసైన, మృగాక్ష్యః=లేడికన్నులవంటి కన్నులుగల స్త్రీలును, ధారాగృహాణి = (నీటి) ధారలయిండ్లును, కుసుమానిచ = పుష్పములును, కౌముదీచ = వెన్నెలయును, సుమనసః=జాజియొక్క, మన్దమరుత్ = మెల్లనిగాలియు, శుచి = తెల్లనైన, హర్మ్యపృష్ఠం=మిద్దెయొక్క పైప్రదేశమును, గ్రీష్మే=వేసవికాలమున, మదం = హర్షమును, మదనంచ-మన్మథుని వివర్ధయన్తి = పెంచును.

తా. గ్రీష్మర్తువునందు నిర్మల మగు మేలైనచందనముఁ బూసికొన్న వారలగు మచ్చెకంటులును, నీటిధారలు పడుయంత్రములుగలగృహములును, పుష్పములును, వెన్నెలయు, తిన్ననిగాలియు, జాజిపూవులు, తెల్లనైన మేటి యుప్పరిగలు ఇవియన్నియుఁ బురుషులకు మదమును, మన్మథవికారమును వృద్ధిచెందించుచున్నవి.

చ. అతిసితచందనార్ద్రరుచిరాంగులు భామినులుల్ సుగంధసం
గత సుగుమందమారుతముఁ గౌముదియుల్ జలయంత్రగేహము
న్నతశుచి సౌధభాగము ఘనం బగువాసనఁ బూనుపుష్పసం
తతియు మదంబు దర్పకుని దర్పముఁ బెంపుగఁ జేయు వేసవిన్.

శ్లో. స్రజో హృద్యామోదా వ్యజనపవనశ్చన్ద్రకిరణాః
పరాగః కాసారో మలయజరజః సీధు విశదం,
శుచిః సౌధోత్సఙ్గః ప్రతను వసనం పఙ్కజదృశో
నిదాఘార్తా హ్యేతత్సుఖముపలభన్తే సుకృతినః. ౭౬

వ్యా.—స్రజ ఇతి.—హృద్యామోదా మనోహరగన్ధాః, స్రజః పుష్పమాలికాశ్చ, వ్యజనపవనస్తాళవృన్తసమీరణశ్చ-ని. 'వ్యజనం తాళవృన్తక' మిత్యమరః. చన్ద్రకిరణాశ్చ, పరాగస్సుమనోరజశ్చ, కాసారః క్రీడాసరశ్చ, మలయజరజశ్చన్దనక్షోదశ్చ; విశదం నిర్మలం, శేరతే అనేనేతి శీధు మద్యం చ 'శీఙో ధుక్' ఇత్యౌణాదికో ధుక్ప్రత్యయః. శుచి శుభ్రః విహారయోగ్య ఇత్యర్థః. సౌధోత్సఙ్గః - ప్రాసాదోపరిప్రదేశశ్చ, ప్రతను వసనం సూక్ష్మాంబరం, పఙ్కజదృశః పద్మపలాశలోచనా, శ్చేత్యేతత్సర్వం భోగసాధనమ్ *-'నపుంసకమ్-' ఇత్యాదినా నపుంసకైకశేషః. నిదాఘర్తౌ గ్రీష్మర్తౌ* 'ఋద్ధుణః'ఇతి రపరో గుణః. విలసతి విజృమ్భమాణే సతి సుకృతినః పుణ్యశాలినః; లభన్తే ప్రాప్నువన్తి. కథ మసుకృతినామీదృగ్భోగసాధనలాభ ఇతి భావః. శిఖరిణీ.

టీ. హృద్య ఆమోదాః=మనోహరమగు సువాసనగల, స్రజః=పుష్పమాలికలును, వ్యజనపవనః=విసనకఱ్ఱల గాలియు, చన్ద్రకిరణాః=చంద్రుని వెలుంగులును, పరాగః=పువ్వుల పుప్పొడియు, కాసారః=(క్రీడకుఁ దగిన) సరస్సును, మలయజరసః = గంధపుద్రవమును, విశదం=నిర్మలమైన, సీధు మద్యమును, శుచిః=శుభ్రమైన, (విహారమునకు యోగ్యమైన), సౌధ ఉత్సఙ్గః = మిద్దెయొక్క పైప్రదేశమును, ప్రతను = సన్నని, వసనం=వస్త్రమును, పఙ్కజదృశః = పద్మపత్రములవంటి కన్నులు గలస్త్రీలును, అను, ఏతత్ = దీనిని, నిదాఘఋతౌ=గ్రీష్మఋతువు, విలసతి సతి = విజృంభించుచుండఁగా, సుకృతినః = పుణ్యాత్ములు, లభన్తే=పొందుదురు.

తా. వేసవికాలంబున నెండకు డస్సి పుణ్యవంతులు కమ్మనివాసన గల పూలదండలను, విసనకఱ్ఱలగాలిని, చంద్రకిరణములను పుప్పొడిని, కొలఁకులను, స్వచ్ఛమగు మద్యమును, తెల్లని మేడల పైభాగములను, సన్ననిబట్టలను, కమలములంబోలు నేత్రములు గల స్త్రీలను వీనిని బొంది సుఖింతురు.

ఉ. కమ్మనిదండలున్ సురఁటిగాడ్పులు వెన్నెలయుం బరాగపుం
జమ్మును మంచిగందమును సన్నపువల్వలు సీధుపానముం
దమ్ముకొలంకు మేడయును దామరసాక్షు లనంగ నొప్పుభో
గమ్ములు పుణ్యవంతులకుఁ గాని లభింప వటండ్రు వేసవిన్.

శ్లో. సుధాశుభ్రం ధామ స్ఫురదమలరశ్మిః శశధరః
ప్రియావక్త్రామ్భోజం మలయజరసశ్చాతిసురభిః

Vedanta.Sangraham

స్రజో హృద్యామోదా స్తదిదమఖిలం రాగిణి జనే
కరోత్యన్తః క్షోభం న తు విషయసంసర్గవిముఖే. 69

వ్యా.—సుధేతి—సుధయా లేపనద్రవ్యేణ శుభ్రమ్, యద్వా సుధా అమృతం తద్వచ్ఛుభ్రమ్-'సుధా స్యాల్లేపనద్రవ్యేఽమృతే చ' ఇతి విశ్వః. అతిసురభి అత్యన్తసుగన్ధి, రాగిణి విషయాసక్తే, విషయసంసర్గవిముఖే విరక్తే - విరక్తస్య తేషామకిఞ్చిత్కరత్వాదితి భావః. నిగదిత వ్యాఖ్యాన మన్యత్. వృత్తం పూర్వవత్.

టీ. సుధాశుభ్రం=గచ్చుపూయుటచే తెల్లనైన, ధామ = ఇల్లు, స్ఫురత్ అమల రశ్మిః=ప్రకాశించు తెల్లని కిరణములు గల, శశధరః=చంద్రుఁడు, ప్రియావక్త్రఅమ్భోజం= కాంతయొక్క మోముఁ గమలము, అతిసురభిః=మిక్కిలి సుగంధి యగు, మలయజరసః= గంధపుద్రవము, హృద్యఆమోదాః=మనోహరమగు సువాసనగల, స్రజః=పుష్పమాలికలు, అను, తత్ ఇదమ్ అఖిలం=ఆ యీసర్వమును, రాగిణి=విషయాసక్తుఁడగు, జనే=మనుష్యునికి, అన్తః క్షోభం = మనస్సునందు కలవరమును, కరోతి = చేయును, విషయసంసర్గవిముఖేతు=విరక్తునికన్ననో, (న కరోతి)=చేయదు.

తా. సున్నపుఁబూతచేఁ దెల్లనైనయిల్లును, వెలుఁగు చున్న వెల్లనైన కిరణములు గల చంద్రుఁడును, ప్రియురాలియొక్క కమలముం బోలు ముఖమును, మిక్కిలి పరిమళించుచున్న గంధపుఁబొడియుం, మనోహరమగు వాసన గల పూవులదండలు ఇవియన్నియు సంసారసక్తి గలవారికి మనంబున గలవరమును గలిగించునుగాని, విషయసుఖములం దపేక్షలేనివారి కెట్టిహానియుఁ జేయఁజాలవు.

తే. కలువచెలియును బూవుదండలును మంచి
గంధమును గేళిసౌధంబుఁ గలికిమోముఁ
గాముకునకు వికారంబుఁ గలుగఁజేయుఁ
గలఁక వాటింప వెపుడు నిష్కామునకును.

అవ. వర్షర్తువును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. తరుణీవైషా దీపితకామా వికసితజాతీపుష్పసుగన్ధిః,
ఉన్నతపీనపయోధరభారా ప్రావృట్ తనుతే కస్య న హర్షమ్. 70

వ్యా.—అథ వర్షాసమయ వర్ణనమారభతే—తరుణీతి.—ఉద్దీపిత ఉత్పాదితః - కామో మన్మథః సురతాభిలాషో వా-యయా సా తథోక్తా, వికసన్తి వికస్వరాణి-యాని

జాతీపుష్పాణి తైః-శోభనో ,గన్ధో యస్యాస్సా తథోక్తా-ఏకత్ర జాతీకుసుమవికాస సంభవాత్-అన్యత్ర తత్కుసుమాలంకృతత్వాచ్చేతి భావః.* 'గన్ధస్యేదుత్పూతి సు సురభిభ్యః' ఇతి గన్ధశబ్దస్య ఇకారోఽన్తాదేశః, యద్యపి 'గన్ధశబ్దస్యేత్త్వే తదేకాన్తగ్రహణమ్' ఇత్యుక్తమ్.తథాఽపి కవీనాం నిరఙ్కుశత్వాత్పర్యనుయోగః, ఉన్నత ఉత్తుఙ్గః - పీనః పీవరశ్చ - పయోధరభారోఽ మ్భోధరబృన్దం చ - అన్యత్ర స్తనభరశ్చ - యస్యాః సా తథోక్తా-ని. "స్తనామ్భోధౌ పయోధరౌ" ఇతి వైజయన్తీ. అత ఏవ తరుణ్యా వేష ఇవ వేషో యస్యాః సా కామినీవ మోహనకారిణీత్యర్థః. ప్రావృడ్ వర్షాః. కస్య పుంసో హర్షం సంభోగౌత్సుక్యం, న తనుతే సర్వస్యాపి తనుత ఏవేత్యర్థః. శ్లేషానుప్రాణితేయ ముపమా.

టీ. దీపితకామా=రేపబడిన కామము గలదియు, వికసిత...గన్ధిః-వికసిత=వికసించిన, జాతీపుష్ప=జాజిపువ్వులచే, సుగన్ధిః=సువాసనగలదియు, ఉన్నత=పొడవై, పీన=బలసిన, పయోధర=మేఘములయొక్క, (అని వర్షాకాలపరము) పాలిండ్లయొక్క, (అని తరుణీ పరము) భారా=బరువు గలదియు (అగు) ఏషా ప్రావృట్ = ఈ వర్ష ఋతువు, తరుణీ ఇవ=మోహనకారిణివలె, కస్య = ఎవనికి, హర్షం = సంభోగసంతోషమును, న తనుతే = చేయదు.

తా. కామమును వృద్ధిచేయునదియు, పూచిన జాజిపూవుల కమ్మనితావిగలదియు, ఎత్తైన గొప్పపయోధరములు గలదియు, (స్త్రీపక్షమున గబ్బిగుబ్బలుగలదియు) నైన వర్షర్తువు జవరాలివలె నెవరికి సంతసమును గలిగింపదు.

క. కామోద్దీపకయు సము
ద్దామపయోధరవిరాజితయు జాతిసుమ
స్తోమసుగంధియు నై స
ర్వామోద మొనర్చుఁ బ్రావృడంగన భళిరే.

శ్లో. వియదుపచితమేఘం భూమయః కన్దళిన్యో
నవకుటజకదమ్బామోదినో గంధవాహాః,
శిఖికులకలకేకారావరమ్యా వనాన్తాః
సుఖినమసుఖినం వా సర్వముత్కణ్ఠయంతి. 91

వ్యా.— వియదితి —ఉపచితాః పరిచితాః - మేఘా యస్మిం స్త త్తథోక్తమ్ ఘనాఘనసంచారవదిత్యర్థః. వియత్ ఆకాశం చ, కన్దలాని అఙ్కురాణి ఆసాం

సన్తీతి కన్దలిన్యో, భూమయో భూప్రదేశాశ్చ, నవో నూతనః-కుటజానాం గిరిమల్లికానాం కదమ్బానాం నీపకుసుమానాం చ-ఆమోదో గన్ధవిశేష ఏషామస్తీతి తథోక్తా గన్ధవాహః ఉద్యానపవనాశ్చ-ని. 'కుటజో గిరిమల్లికా' ఇత్యమరః కే మూర్ధ్ని కాయన్తి ధ్వనయన్తి కేకా మయూరవాణ్యః. ని-'కేకా వాణీ మయూరస్య' ఇత్యమరః. శిఖికులానాం మయూరనికరాణాం-యాః కలకేకారావా-అవ్యక్తమధురకేకాస్వరా-స్తైరమ్యా మనోహరా, వనాన్తాశ్చ కేళీవనమధ్యప్రదేశాశ్చ, సుఖినం దుఃఖినం వా, సర్వమ్ అశేషం జనమ్, ఉత్కణ్ఠయన్తి సంభోగౌత్సుక్యవన్తం కుర్వన్తీత్యర్థః. ఉద్దీపకత్వాదితి భావః. ఉత్కణ్ఠాశబ్దాత్ * తత్కరోతి-' ఇతి ణ్యన్తాల్లట్. మాలినీ.

టీ. ఉపచితమేఘం=దట్టమైన మబ్బులు గల, వియత్=ఆకసముకు, కన్దళిన్యః = అంకురములుగల, భూమయః=భూప్రదేశములును, నవ... మోదినః—నవ=క్రొత్తలైన, కుటజ=కొండమల్లెలయొక్కయు, కదమ్బ = నీపపుష్పములయొక్కయు, ఆమోదినః= సువాసనలు గల, గన్ధవాహః = ఉద్యానవాయువులును, శిఖి...రమ్యాః-శిఖికుల=నెమళ్ల సమూహములయొక్క, కల=అవ్యక్త మధురమైన, కేకారవ=కూతలయొక్క ధ్వనిచే, రమ్యాః=మనోహరములగు, వన అన్తాః=అడవిమధ్యప్రదేశములును, సుఖినం=సుఖపురుషుని, అసుఖినంవా=సుఖపరాఙ్ముఖునిగాని, సర్వం=అందఱను, ఉత్కణ్ఠయన్తి=కామాతురులుగఁ జేయుచున్నది.

తా. దట్టములయిన మబ్బులతోఁ గూడిన యాకసంబును, పుట్టకొక్కులతోఁ గూడిన పొలములును, అప్పుడే పూచిన యడవిమల్లెపూలకావితోఁ గూడి వీచెడు వాయువులును, నెమళ్లగుంపుల యింపగు కూఁతలతోఁగూడి మనోహరంబులై యుండువనప్రదేశములును, ఈవస్తువులు సుఖవంతునినైనను, దుఃఖవంతునినైనను అందఱిని సంతోషపఱచును.

చ. జలధరమాలికాఖచితచారునభంబు నవాంకురప్రభా
లలితమహీతలంబును గళలస్వనకేకికులోల్లసద్వన
స్థలములు జాతినీపకుటజస్ఫుటగంధిలగంధవాహముల్
నెలకొని యెల్లవారలకు నిండుముదంబు ఘటించె నత్తఱిన్.

అవ. ప్రియలం బాసినబాటసారులదశను వర్ణించుచున్నాఁడు:—

శ్లో. ఉపరి ఘనం ఘనపటలం తిర్యగ్గిరయోఽపి నర్తితమయూరాః,
క్షితిరపి కన్దళధవళా దృష్టిం పథికః క్వ పాతయతి.

వ్యా.—ఉపరీతి—ఉపరి ఉపరిష్టా ద్ఘనం సాన్ద్రం, ఘనపటలం మేఘబృన్దమ్, వర్తత ఇతి శేషః. ని. 'ఘనాః కఠిన సఙ్ఘాత మేఘకాఠిన్య ముద్గరాః' ఇతి వైజయన్తీ. తిర్యగ్ దిక్షు ఇత్యర్థః. మహ్యా మతిశయేన రమన్త ఇతి మయూరాః * పృషోదరాదిత్వా త్సాధుః, నర్తితా నృత్యన్తః స్వార్థే ణిచి * 'గత్యర్థాకర్మక - ' ఇత్యాదినా వర్తమానే కర్తరి క్తః. * 'మతిబుద్ధి-' ఇతి వర్తమానతా - యద్వా నర్తితా మేఘబృన్దేన నాటితాః- మేఘోదయే తేషాం ఉల్లాసవశేన నాట్యసంభవాత్-తథా భూతా మయూరా యేషు తే తథోక్తా, గిరయోఽపి, వర్తన్త ఇతి శేషః. క్షితిరపి భూమిరపి, కన్దలై ర్నానావిధా ఙ్కురై - ర్ధవలా స్వచ్ఛా, అతః పన్థానం గచ్ఛతీతి పథికః పాన్థః* 'పథష్కన్', ఇతి ష్కన్ప్రత్యయః. దృష్టిం, క్వ కుత్ర, పాతయతి ప్రసారయతి? న కుత్రా పీత్యర్థః. సర్వత్రాప్యుద్దీపనసంభవాదితి భావః. మహత్కష్టమత్ర విరహిణామితి పరమార్థః. ఆర్యా భేదః.

టీ. ఉపరి=పైభాగమునందు, ఘనం = సాన్ద్రమైన, మేఘపటలం = మేఘసమూహము, తిర్యక్ = నలుదిక్కులయందు, నర్తితమయూరాః = ఆడింపఁబడిన నెమళ్లుగల, గిరయః అపి=పర్వతములును (ఉన్నవి), క్షితిరపి = భూమియును; కన్దళధవళా = అంకురములచేఁ దెల్లనిది; పథికః=పాంథుఁడు, దృష్టిం=చూపును, క్వపాతయతి=ఎక్కడ ప్రసరింపఁ జేయును.

తా. మేఘములు నెమళ్లు పుట్టగొడుగులు మొదలగునవి విరహులకుఁ గామోద్దీపకములు గనుక ప్రియాంగనలఁ బాసి తిరుగుచుండు బాటసారులు తమదృష్టులను మీఁదనే యుంచుచుఁ బోవుదమనిన పైన దట్టములైన మేఘములున్నవి. అడ్డముగాఁ జూచుచుఁ బోవుద మనిన నెమళ్లు పర్వతములయందు నాట్యములాడుచున్నవి. క్రిందఁ జూచుచుఁ బోవుదమనిన పుడమియుఁ బుట్టగొడుగులచేఁ దెల్లపాఱియున్నది. పైనను గ్రిందను రెండుపార్శ్వములందునుగాక బాటసారి తనదృష్టి నేతట్టునకు బోనిచ్చుచుఁ బోఁగలఁడు? (కావున నట్టిసమయములందుఁ గాంతతోడి యునికియే మంచిది.)

తే. మీఁద మబ్బులమోసులు । మిసిమిచూపఁ
బుడమియును గందళమ్ములఁ । బొదల నాడు
నెమ్మిగమితోడ దెసల శై । లమ్ము లుండ
విరహిజనుఁ డెందుఁ దనదృష్టి । విరియఁజేయు.

Vedanta. Sangraham

శ్లో. ఇతో విద్యుద్వల్లీవిలసితమితః కేతకితరోః
స్ఫురద్గన్ధః ప్రోద్యజ్జలదనినదస్ఫూర్జితమితః,
ఇతః కేకీక్రీడాకలకలరవః పక్ష్మలదృశాం
కథం యాస్యన్త్యేతే విరహదివసాః సమ్భృతరసాః. 93

వ్యా.—ఇత ఇతి.—ఇతోఽస్మిన్ప్రదేశే, విద్యుద్వల్లీనాం తటిల్లతానాం-విలసితం స్ఫురణమ్, భవతీతి శేషః. ఇతః ప్రదేశే, కేతకితరోః కేతక్యాఖ్యవృక్షస్య-తత్కుసుమస్యేత్యర్థః. * 'జ్యాపోః సంజ్ఞాచ్ఛన్దసోర్బహులమ్' ఇతి హ్రస్వః. కాలిదాస ఇతివత్. స్ఫురన్ వ్యాప్నువానో, గన్ధశ్చ వర్తత ఇతి శేషః. ఇతః ప్రోద్యత్ప్రవృద్ధం, జలదనినదస్య మేఘగర్జితస్య-స్ఫూర్జితం ఆరవం చ, భవతీతి శేషః. ఇతశ్చ కేకినాం శిఖావలానాం-క్రీడాసు కేలిషు-యః కలకలరవః కోలాహలధ్వనిః-ని. 'శిఖావలః శిఖీ కేకీ' 'కోలాహలః కలకలః' ఇతి చామరః. యద్వా కలకలరవః అత్యన్తావ్యక్తమధురప్రకారస్వనశ్చ, సముజ్జృమ్భత ఇతి శేషః. పక్ష్మాణ్యాసాం సన్తీతి పక్ష్మలాః * సిధ్మాదిత్వాల్లచ్ప్రత్యయః. తథాభూతా దృశో యాసాం తాసాం నారిప్లవలోచనానామ్, ఏతే ప్రసిద్ధాః, సంభృతరసాః సంపూర్ణశృఙ్గారాః-ఉద్దీపకా ఇత్యర్థః. విరహదివసా వియుక్తవాసరాః, కథం-యాస్యన్తి-అతిక్రమిష్యన్తి? న కథం చిదపీత్యర్థః; దురన్తత్వాద్దివమేకం యుగం భవిష్యతీతి భావః. శిఖరిణీవృత్తమ్.

టీ. ఇతః=ఈచోట, విద్యు...సితం—విద్యుద్వల్లీ=మెఱుపుఁదీఁగయొక్క, విలసితమ్ = స్ఫురణము, ఇతః = ఈచోట, కేతకి తరోః = మొగలిచెట్టుయొక్క, స్ఫురన్ = వ్యాపించుచుండు, గన్ధః = సువాసన, ఇతః, ప్రోద్య...ర్జితం—ప్రోద్యత్ = ప్రవర్ధమానమగుచున్న, జలద=మేఘపు, నినద = గర్జయొక్క, స్ఫూర్జితం = మ్రోఁత, ఇథః, కేకీ... రవః—కేకీ=నెమళ్లయొక్క క్రీడా=ఆటలయందలి, కలకలరవః=కోలాహలధ్వని, కావున సంభృతరసాః, సంభృత=సంపూర్ణమై, రసాః = శృంగారరసముగల, ఏతే = ఈ, విరహదివసాః = వియోగదినములు, పక్ష్మలదృశాం = దట్టపు ఱెప్పలచేఁ గప్పఁబడిన కన్నులుగల స్త్రీలకు, కథం=ఏవిధముగ, యాస్యన్తి=అతిక్రమించుచు, లేక కడచును.

తా. ఒకతట్టు మెఱుపుఁదీఁగెలు మెఱయుటయు, ఒకతట్టు మొగలిపూలయొక్క సువాసనయు, మఱియొకప్రక్కఁ గ్రమ్ముచుండు మొగుళుల యుఱుములును, వేఱొకప్రక్క నెమళులయొక్క యాటలయందలి యవ్యక్తమధుర మగుధ్వనులును అను నీశృంగారరసోద్దీపకము లగుపదార్థములతోఁగూడిన యీదినములను, విరహిణులగు కాంత లెట్టులు

గడపఁగలరు? పైఁజెప్పిన యన్నివస్తువులు విరహోద్దీపకములు గావున నీదినంబులందు విరహిణులగు స్త్రీలు బాధపడుదు రని భావము.

ఉ. ఇక్కడఁ గ్రొమ్మెఱుంగుఁదివె ? లిక్కడఁ గేతకిగంధవైభవం
బిక్కడ భూరిగర్జితము ? లిక్కడ మత్తమయూరనిస్స్వనం
బక్కట యీరసోజ్జ్వలము ? లైనపినబులు మన్మథార్తి పెం
పెక్కు వియోగినీజనుల ? కెట్లు చనం గల వెన్ని చూడఁగన్?

శ్లో. అసూచీసంచారే తమసి నభసి ప్రౌఢజలద
ధ్వనిప్రాజ్ఞమ్మన్యే పతతి పృషతానాం చ నిచయే,
ఇదం సౌదామన్యాః కనకకమనీయం విలసితం
ముదం చ మ్లానిం చ ప్రథయతి పథి స్వైరసుదృశామ్. 94

వ్యా.—అసూచీతి,—తమసి అన్ధకారే, న విద్యతే సూచీసంచారో యస్మిం స్తస్మిన్సూచ్యగ్రమాత్రస్యాప్యనవకాశప్రదే- గాఢతమే సతీతి యావత్, తథా, నభసి అన్తరిక్షే చ, ప్రౌఢః ప్రగల్భః - గమ్భీర ఇతి యావత్ యో-జలదధ్వనిర్మేఘ గర్జితం-తేన-ప్రాజ్ఞం వాచాలమాత్మానం మన్యత ఇతి ప్రాజ్ఞమ్మన్యే - బహులతర మేఘ నిర్హ్రాదవతి సతీత్యర్థః. * 'ఆత్మమానే ఖశ్చ' ఇతి ఖశి ముమాగమః. తథా పృషతానాం బిన్దూనాం చ-నిచయే సన్దోహే-పతతి సతి-ని. 'పృషన్తి బిన్దుపృషతౌ' ఇత్యమరః. కనక కమనీయం కనకనికషరేఖాసున్దర, మిదం ప్రవర్తమానం, సౌదామన్యా విద్యుతః. ని. 'తడిత్సౌదామనీ విద్యుత్' ఇత్యమరః. విలసితం స్ఫురణం (కర్తృ) స్వైరసుదృశాం అభి సారికాణాం, పథి ప్రియగృహమార్గే, ముదం మార్గప్రదర్శకత్వాత్సంతోషం. మ్లానిమ్ ఆత్మప్రకాశనహేతుత్వాత్ మ్లానిం చ * 'గ్లై మ్లై హర్షక్షయే' ఇత్యస్మాద్ధాతోః 'వీజ్యా జ్వరిభ్యో నిః' ఇత్యౌణాదికో నిప్రత్యయః, ప్రథయతి ప్రకటయతి కరోతీత్యర్థః. 'కాన్తాభిసరణోద్యుక్తా స్మరార్తా సాభిసారికా' ఇతి లక్షణాత్ కాన్తముద్దిశ్య నిగూఢ మభిసరణశీలానాం స్త్రీణాముపయోగానుపయోగాభ్యాం హర్షాహర్ష హేతుత్వాదితి భావః. ని. 'కాన్తార్థినీ తు యా యాతి సంకేతం సాఽభిసారికా' ఇత్యమరః.

వృత్తం పూర్వవత్.

టీ. తమసి=అంధకారము, అసూచీసఞ్చారే = సూదికదలికలేనిది అగుచుండ, నభసి=ఆకసము, ప్రౌఢ...మన్యేసతి, ప్రౌఢ=గంభీరమైన, జలదధ్వని=మేఘగర్జనము

చేత, ప్రాజ్ఞమ్మన్యే=వాచాలునిగా తలఁచుకొనునది కాఁగా, పృషతానాం=వర్ష బిందువులయొక్క, నిచయే = సమూహము, పతతిసతి = పడుచుండఁగా, కనకకమనీయం=బంగారమువలె-బంగారు రేఖవలె, కమనీయం = సుందరమైన, సౌదామన్యాః=మెఱపుయొక్క, ఇదంవిలసితం = ఈస్ఫురణము - మెఱయుట, స్వైరసుదృశాం=అభిసారికలకు - కాంతార్థినులై పోవువారికి, పథి = మార్గమున ముదంచ=(దారిచూపుటచే) సంతోషమును, మ్లానించ = (ఆత్మప్రకాశనహేతువుచే) ఖేదమును, ప్రథయతి=ప్రకటించుచున్నది.

తా. దట్టములయిన మబ్బుల యుఱుములతోఁగూడిన వర్షర్తువునందు సూది దూఱుటకుఁ గూడ వలనుపడనంత దట్టమయిన చీకటియందు వానచినుకులు గురియునప్పుడు ఈపసిడివంటి చాయగల మెఱుపువెలుఁగు బాటలందు యథేచ్ఛాసంచారముగల కాంతలకు సంతసమును, వ్యసనమును గలిగించుచున్నది.

చ. ఘనతిమిరంబు సూది కవశక్యమొసంగమి మీఁద వారిద
స్వనముల మిన్ను పిక్కటిలి వారికణంబులు రాలుచుండఁగాఁ
గనకపురేఖలం దెగడు కాఱుమెఱుంగులు జారకామినీ
జనములకుఁ ముదంబును విషాదమునుం బ్రకటించెఁ ద్రోవలన్.

శ్లో. ఆసారేణ న హర్మ్యతః ప్రియతమైర్యాతుం బహిశ్శక్యతే
శీతోత్కమ్పనిమిత్తమాయతదృశా గాఢం సమాలిఙ్గ్యతే,
జాతాః శీకరశీతలాశ్చ మరుతో రత్యన్తఖేదచ్ఛిదో
ధన్యానాం బత దుర్దినం సుదినతాం యాతి ప్రియాసఙ్గమే. 95

వ్యా.—ఆసారేణేతి—ప్రియతమైర్వల్లభైః, ఆసారేణ ధారాసంపాతేన హేతునా - ని. 'ధారా సంపాత ఆసారః' ఇత్యమరః. హర్మ్యతః. ప్రాసాదాత్ ధామతః' ఇతి పాఠే గృహాత్ -ఉభయత్రాపి * పఞ్చమ్యాస్తసిల్. 'అప పరి బహి' రిత్యాదినా సమాసవిధానజ్ఞాపకాత్' బహిర్యోగే పఞ్చమీ. బహిర్యాతుం, న శక్యతే న సమర్థ్యతే. 'శక్ల శక్తౌ' - భావే లట్. 'శకధృష' ఇత్యాదినా తుమున్ ప్రత్యయః. తథా ఆయతదృశా దీర్ఘదృశా తరుణ్యా, శీతేన-యదుత్కమ్పో గాత్రవేపథు-స్తన్నిమిత్తమ్ - తన్నివారణార్థమిత్యర్థః. గాఢ మతిదృఢం, సమాలిఙ్గ్యతే పరిరభ్యతే - పూర్వవల్లట్. తథా, శీకరైరమ్బుకణైః-శీతలాః శిశిరాః - ని. 'శీకరోఽమ్బుకణాః స్మృతః' ఇత్యమరః. రత్యన్తే సురతావసానే - యః ఖేదః శ్రమ - స్తంఛిన్దన్తీతి తథోక్తాః

సురతసంరమ్భజనితశ్రమాపహారిణ ఇత్యర్థః. 'శ్రమః, ఖేదోఽథ రత్యాదేర్జాతః స్వేదాతిభూమికృత్' ఇతి లక్షణాత్. మరుతశ్చ, జాతాః ప్రసృతాః, అతః; ధన్యానాం పుణ్యశాలినాం, ప్రియాసఙ్గమే ప్రియాసంభోగే సతి, దుర్దినం దుష్టదినమపి మేఘచ్ఛన్నదినం చ. ని. 'మేఘచ్ఛన్నేఽహ్ని దుర్దినమ్' ఇత్యమరః. సుదినతాం సుదివసత్వం యాతి అన్యేషాం తు తదేవ భవతీత్యర్థః. బతేతి విస్మయే. ని. 'బత ఖేదానుకమ్పామన్త్రణసంతోష విస్మయే' ఇత్యభిధానాత్.

అత్ర దుర్దినమపి సుదినతాం యాతీతి స్ఫురతో విరోధస్యోక్తసమాధానాద్విరోధాభాసోఽలఙ్కారః. 'ఆభాసత్వే విరోధస్య విరోధాభాస ఇష్యతే' ఇతి లక్షణాత్. శార్దూలవిక్రీడితమ్.

టీ. ప్రియతమైః=వల్లభులకు, ఆసారేణ=వర్షాధారచే, హర్మ్యతః = మేడనుండి, బహిః=వెలుపలికి, యాతుం=పోవుటకు, నశక్యతే=శక్యముగాదు, ఆయతదృశా=దీర్ఘములైన కన్నులుగలస్త్రీ, శీతో...నిమిత్తం-శీత = చలిచేనైన, ఉత్కంపనిమిత్తం = వడకుమూలముగా, గాఢం=బిగువుగా, సమాలిఙ్గ్యతే = కౌఁగిలించుచున్నది, శీకరశీతలాః = నీటికణములచే చల్లనైన, మరుతశ్చ=వాయువులును, జాతాః = ప్రసరించినవి; బత = ఆహా, ధన్యానాం=పుణ్యశాలురకు, ప్రియాసఙ్గమే సతి=ప్రియతోడికూడిక ఉండఁగా, దుర్దినం=దుష్టదినమైనను (మేఘాచ్ఛాదనదినమైనను) సుదినతాం=మంచిదిన మగుటను, యాతి = పొందుచున్నది.

తా. జడివాన కురియుటచేఁ బ్రియులగువారు మేడలు విడిచి వెలుపటఁ బోవుటకు వీలుకాదు. విశాలనేత్రలగు పొలఁతులు చలికి వణఁకుచుఁ దమ ప్రియులను గట్టిగఁ గౌఁగిలించుకొందురు. అలసటను బాగుగాఁ బోఁగొట్టునట్టి చల్లనితుంపురులతోఁ గూడిన గాలులు వీచుచుండును. కావున దుర్దినము (సూర్యరశ్మిలేనిదినము 'దుర్దినము' అనఁబడును.) పుణ్యాత్ములకుఁ దమయతివలతోడి కూడికచే సుదినత్వము నొందుచుండును.

ఉ. కేరుచు మేడనుండి వెలికిం జన శక్యము గాక యుండె నా
సారముచేత శీతమునఁ జవ్వనికౌఁగిలి గ్గలై శీకరో
దారసమీరణంబు సురతశ్రమవారణ మయ్యె దుర్దినం
బారయ నయ్యెడన్ సుదినమయ్యెఁ గృతార్థుల కంగనారతిన్.

అవ. శరదృతువును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. అర్ధం సుప్త్వా నిశాయాః సరభససురతాయాససన్నశ్లథాఙ్గః
ప్రోద్భూతాసహ్యతృష్ణో మధుమదనిరతో హర్మ్యపృష్ఠే వివిక్తే,
సంభోగక్లాన్తకాన్తాశిథిలభుజలతావర్జితం కర్కరీతో
జ్యోత్స్నాభిన్నాచ్ఛధారం పిబతి న సలిలం శారదం మన్దపుణ్యః.

వ్యా.—.అత్రైకేన శరదం వర్ణయతి—అర్ధమితి.—నిశాయాః రాత్రేః అర్ధమ్-యామద్వయమిత్యర్థః ని. 'పుంస్యర్ధోఽర్ధం సమేంఽశక' ఇత్యమరః. *అత్యన్తసంయోగే ద్వితీయా సుప్త్వా శయిత్వా-నిద్రయా యామద్వయం గమయిత్వేత్యర్థః. తతః మధ్యే ఇతి శేషః. సరభసం సోద్వేగం-యత్సురతమాభ్యన్తరసంభోగః - తేన-య - ఆయాసః, శ్రమ-స్తేన-సన్నాని పరిఖిన్నాని-అతఏవ - శ్లథాని శిథిలాని-అఙ్గాన్యవయవా యస్య స తథోక్తః.

'మధ్యం నక్తముదాహృతం శరది చ ప్రత్యూషకాలో హిమే.'

ఇతి భోజవచనా దర్ధరాత్రకృతసురతపరిశ్రాన్త ఇత్యర్థః. ఏతేనైతస్య నాయకస్య కామతన్త్రకుశలత్వం, నాయికాయాః శఙ్ఖినీత్వం చ సూచ్యతే. తృతీయయామస్య తత్సురతయోగ్యకాలత్వాత్. తదుక్తం రతిరహస్యే.—

'రమయతి చ తృతీయే శఙ్ఖినీ మార్ద్రభావం,
గమయతి రమణీయాం పద్మినీం తుర్యయామే,' ఇతి.

అన్యత్రాప్యుక్తం—

'కుసుమితవనమధ్యే కూచిమారస్తృతీయే,
తిమిరనిబిడయామే శఙ్ఖినీం సంలభేత.' ఇతి.

అత ఏవ ప్రోద్భూతా ప్రకర్షేణోత్పన్నా - అత ఏవాసహ్యా స్వతః శమయితుమశక్యా-తృష్ణా పిపాసా-యస్య స తథోక్తః తథా, మధునా సంభోగప్రాక్కాలీనమద్యపానేన-యో మదో మోహ-స్తేన నిరతః పరవశ ఇత్యర్థః. 'మదిరాదికృతో మోహో హర్షవ్యతికరో మద' ఇతి లక్షణాత్. వివిక్తే విజనే ని. 'వివిక్తౌ పూతవిజనౌ' విత్యమరః. అన్యథా విస్రమ్భవిహారానుభవాదితి భావః. హర్మ్యపృష్ఠే ప్రాసాదోపరిప్రదేశే, కర్కరీతః గలన్తికాఖ్యసచ్ఛిద్రకుణ్డికాయాః * పఞ్చమ్యాస్తసిః - ని. 'కర్కర్యాలూ ర్గలన్తికే' త్యమరః. సంభోగక్లాన్తాయ స్సురతాయాసపరిశ్రాన్తాయాః - కాన్తాయాస్స్వప్రియతమాయాః-శిథిలయా నిస్సహాయా-భుజలతయా-ఆవర్జితం ధారాకారేణ దత్తమితి స్వాదాతిశయోక్తిః, శారదం శరత్కాలసంబన్ధి సలిలం హంసోదకమిత్యర్థః. జ్యోత్స్నయా చన్ద్రి

కయా-భిన్నా మిలితా-అత ఏవాచ్ఛ ధారా యస్మిన్ కర్మణి తద్యథా తథా, మన్దపుణ్యో భాగ్యహీనో-న పిబతి-భాగ్యసంపన్నస్తు పిబతీత్యర్థః. హంసోదకలక్షణముక్తం ద్రవ్యరత్న మాలాయామ్—

'అహ్ని తప్తమహిమాంశురశ్మిభిశ్శీతమమ్బు శశిరశ్మిభిర్నిశి,
ఏవమేవ తదహర్నిశం స్థితం తచ్చ హంసజలనామకం స్మృతమ్'. ఇతి.

ఏతత్పానే గుణసంపత్తిరపి తత్రైవోక్తా—

'ప్రసాదకం త్రిదోషఘ్నం హృద్యం లఘు చ శీతలం,
వృష్యం మనోహరం స్వాదు విషఘ్నం కాన్తికృత్పరమ్.' ఇతి.

శరద్యేతత్పానే నియమశ్చాప్యుక్తోఽన్యత్ర—

'కర్పూరాగరుజం సితాద్యభిరసైర్హంసోదకం వాసితం,
సౌధం చాతిమనోహరం శిశిరతో ముగ్ధాఙ్గనాలిఙ్గనమ్.' స్రగ్ధరావృత్తమ్

టీ. నిశాయాః=రాత్రియొక్క, అర్ధం = సగము, సుప్త్వా=నిద్రించి, సరభ...... ఙ్గః—సరభస = వేగముతోఁ గూడిన, సురత = అభ్యంతర సంభోగముయొక్క, ఆయాస=శ్రమచేత, సన్న=సొక్కిన, శ్లథ = సడలిన, అఙ్గః = అవయవములు గలిగిన వాఁడును, ప్రోద్భూత = స్పష్టముగఁ బొడమిన, అసహ్యా=శమించుటకు శక్యముకాని, తృష్ణః=దాహముగలవాఁడును, మధుమదనిరతః=మద్యపానముచేఁ గలిగిన క్రైపుచేత, పరవశుఁడును; హర్మ్యపృష్ఠే=మిద్దెయొక్క పైప్రదేశమునందు వివిక్త=ఏకాంతమున, కర్కరీతః=ముక్కుచెంబునందుండి, సమ్భోగ...వర్జితం-సమ్భోగ=సురతముచే, క్లాన్త = శ్రమఁజెందిన, కాన్తా=(తన) ప్రియయొక్క, శిథిల=సడలిన, భుజలతా = తీఁగవంటి భుజముచేత, ఆవర్జితం=(ధారగా) పంపఁబడిన, సలిలం=నీటిని, శారద=శరత్కాలమునకు సంబంధించిన (హంసోదక మని యర్థము)దానిని, జ్యోత్స్నా...ధారం-జ్యోత్స్నా= వెన్నెలలచే, భిన్న=మిళితమై, అచ్ఛ=స్వచ్ఛమైన, ధారం=నీటిధార కలదానిని, మన్ద పుణ్యః=భాగ్యహీనుఁడు, న పిబతి=త్రాగఁడు.

తా. ఎట్టులో సగమురాత్రివఱకు నిద్రించి, యావల నిబ్బర మైన సంభోగమందలి యలసటచే డస్సిన వీడినయంగములు గలవాఁ డును, విశేషమైన యోర్వరానియాసగలవాఁడగుటచే మద్యపానమునం దెక్కువ మక్కువగలవాఁడును నై యేపురుషుఁడే కాంతస్థలంబున, సంభోగమునఁ దనప్రియుని గట్టిగఁ గౌఁగిలించికొని, సంభోగాంతమున డస్సినదై తనచేతికట్టును వీడినఁయుతివ తనశిథిలభుజనుచేఁ దెచ్చియిచ్చిన

వెన్నెలతోఁగూడిన నిర్మలధారగల శరత్కాలమందలి యుదకంబును ద్రావఁడో, ఆపురుషుఁ డదృష్టహీనుఁడు (ఏపురుషుఁడు శరత్కాలంబున సుకృతశ్రమముచే డస్సినవాఁడై మేడయొక్క పైభాగమున నట్టి కాంత దెచ్చియిచ్చినయుదకంబును ద్రాగునో, ఆపురుషుఁడు ధన్యుఁడని భావము.).

చ. ప్రియముగ రేసగంబు నిదురించి నితాంతరతాంతవిహ్వలుం
డయి దగఁ జెంది యాసవమదాలసుఁడై రతిఖిన్న కామినీ
శయమునఁ గర్కరీగళితచంద్రవిభాచ్ఛశరజ్జలంబు లా
రయఁ గృతపుణ్యుఁ డింపెసఁగఁ ద్రాగు రమాస్థితసౌధసీమలన్.

అవ. హేమంతఋతువును వర్ణించుచున్నాఁడు:—

శ్లో. హేమన్తే దధిదుగ్ధసర్పిరశనా మాఞ్జిష్ఠవాసోభృతః
కాశ్మీరద్రవసాన్ద్రదిగ్ధవపుషశ్ఛిన్నా విచిత్రై రతైః,
వృత్తోరుస్తనకామినీజనకృతాశ్లేషా గృహాభ్యన్తరే
తామ్బూలీదళపూగపూరితముఖా ధన్యాః సుఖం శేరతే. 97

వ్యా.—అథ ద్వాభ్యాం హేమన్తం వర్ణయతి—హేమన్త ఇతి.—హేమన్తే హేమన్తఋతౌ, దధి ప్రసిద్ధం దుగ్ధసర్పిషీ క్షీరఘృతౌ-తాన్యశనం యేషాం తే తథోక్తాః-నను దుగ్ధాజ్యాదీనాం శైత్యావసాదకత్వేన సేవనం భవతు - దధిసేవనస్య తదతిరేకకరత్వాత్తత్సేవనం కథం యుక్తమితి చేన్న - తస్యాప్యాయుష్కామస్య హేమన్తే సేవనోపయోగాత్. తదుక్తం చారుచర్యాయామృతుచర్యాప్రస్తావే సర్వజ్ఞభోజరాజేన—

త్రిషు చ దధి నిషేవ్యం గ్రీష్మకాలే వసన్తే
శరది చ పరివర్జ్యం వాఞ్ఛతా దీర్ఘమాయుః,
యది ఖలు పరివాఞ్ఛా సేవ్యతాం సర్వకాలం
సహగుడమధుపాత్రే శర్కరాముద్గయూషైః. ఇతి.

మఞ్జిష్ఠయా రఞ్జకద్రవ్యేణ రక్తాని మాఞ్జిష్ఠాని-వాసాంసి సురక్తవసనాని-బిభ్రతీతి తథోక్తాః * 'తేన రక్తం రాగా ది' త్యణ్ప్రత్యయః-యదపి-

'నిర్వాతం భవనం సరక్తవసనం పథ్యాః పరం సేవనమ్.' ఇతి.

వసన్తసమయయోగ్యత్వేన సురక్తవసనధారణమభిహితం తథాఽపి మతాన్తరే ఏవముక్తమితి న విరోధః. కాశ్మీరద్రవేణ కుఙ్కుమపఙ్కేన-సాన్ద్రం యథా తథా-దిగ్ధాని

రూషితాని - వపూంషి యేషాం తే తథోక్తాః, విచిత్రైర్బాహ్యాభ్యన్తరరూపేణ నానా విధైః రతైః, ఛిన్నాః శ్రాన్తాః, వృత్తౌ వర్తులౌ - ఊరూ పీనౌ చ- స్తనౌ యాసాం తా స్తథోక్తా-యాః కామిన్య స్తా ఏవ జన- స్తేన కృతాశ్లేషాః విహితపరిరమ్భాః. తదుక్తం—

'కస్తూర్యాఽగరుకుఙ్కుమై రతికృతం పానం తటాకస్థితం,
శీతం నైవ విదీర్యతే ప్రియతమై రాలిఙ్గనం కమ్బళమ్.' ఇతి.

తథా తామ్బూలీదళై ర్నాగవల్లీదళైః-పూగైః క్రముకైశ్చ-పూరితాని ముఖాని వక్త్రాన్తరాళాని-యేషాం తే తథోక్తా స్తామ్బూలచర్వణరతాః-తత్పరా ఇత్యర్థః. ని. 'ఘోణ్టాతు పూగః క్రముక' ఇత్యమరః. ఇత్థంభూతా ధన్యాః సుకృతినః; గృహాభ్యన్తరే మన్దిరాన్తరాళే, సుఖం యథా తథా, శేరతే స్వపన్తి. *'శీఙో రుడ్' తి రుడాగమః. తామ్బూలస్య మానసోల్లాసాది బహుగుణ హేతుత్వా త్తచ్చర్వణోక్తిః తదుక్తం చారుచర్యాయాం—

'మనసో హర్షణం శ్రేష్ఠం రతిదం మదకారణం,
ముఖరోగహరం హృద్యం దీపనం వస్తిశోధనం,
ముఖశోధి క్రిమిహరం తామ్బూలం శ్రీకరం పరమ్.' ఇతి.

తత్కాలానుగుణోపచారత్వేన వీర్యవృద్ధికరత్వేన చ ప్రథమం దధిక్షీరాజ్యప్రాజ్యమృష్టాన్నం భుక్త్వాఽనన్తరం కుఙ్కుమకస్తూర్యాది మిశ్రిత చన్దనలేపనపూర్వకం వివిధసురత సంరమ్భ సంభోగపరిశ్రాన్తాః కాన్తాసమాలిఙ్గితగాత్రాశ్చ సన్తస్తామ్బూలచర్వణరతాః సుకృతశాలిన స్సుఖేన నిదాతగృహాభ్య'న్తరే స్వపన్తీతి సముదాయార్థః.

శార్దూలవిక్రీడితమ్.

టీ. హేమన్తే=హేమంతఋతువునందు, దధి . రశనా-దధి = పెరుగు, దుగ్ధ= పాలు, సర్పిః = నేయియు, అశనాః = భుజించువారును, మాఞ్జిష్ఠ..భృతః—మాఞ్జిష్ఠ= చెంగావి, వాసః = వస్త్రములను, భృతః = ధరించువారును, కాశ్మీ...వపుషః—కాశ్మీర ద్రవ=కుంకుమను నలఁదికొనుటచే, సాన్ద్రై = దట్టముగా, దిగ్ధ = పూయఁబడిన, వపుషః = దేహముగలవారును, విచిత్రైః= (బాహ్యాభ్యంతరరూపములచే) నానావిధములైన, రతైః= సంభోగములచే, ఛిన్నాః = అలసినవారును, వృత్తో...శ్లేషాః—వృత్త = గుండ్రములైన, ఉరు=గొప్ప, స్తన=పాలిండ్లుగల, కామినీజన = కాంతలచే, కృత = చేయఁబడిన, ఆశ్లేషాః=కౌఁగిలింతలుగలవారును, తామ్బూలీ...ముఖాః—తామ్బూలీదళ=తమలపాకులతోను, పూగ = వక్కలతోను, పూరిత = నిండింపఁబడిన, ముఖాః = నోరుగలవారును,

Vedanta Sangraham

(అయి), ధన్యాః=పుణ్యశాలురు, గృహాభ్యన్తరే=ఇంటిలోపల, సుఖం=సుఖముగ, శేరతే=నిదురింతురు.

తా. హేమంతర్తువునందు ధన్యులగుపురుషులు పాలు పెరుగు నెయ్యి చక్కఁగా వేసికొని భుజించుచు, చెంగావి బట్టలను గట్టుకొని, దట్టముగా మేనికి కుంకుమపూఁతఁ బూసికొని నానావిధసురతములచే డస్సినవారలై, బలిసినతొడ లుబ్బుగుబ్బలుం గలకాంతలచేఁ గట్టిగఁ గౌఁగిలింపఁబడినవారలై తాంబూలము చక్కఁగా నమలుచు, గదులలో సుఖముగా నిదురింతురు.

చ. ఘృతదధిదుగ్ధభోజన మొ ి గిఁ భుజియించి సురంగవస్త్రముల్
హితముగఁ దాల్చి కుంకుమము ి హెచ్చుగ మేన నలంది ధన్యుల
ద్భుతరతిఖిన్ను లై విడెము ి ఫుక్కిట నుంచి పృథుస్తనాంగనా
కృతపరిరంభు లై కడు ర ి మింతురు మేడలలోన సీతునన్.

శ్లో. ప్రోద్యత్ప్రౌఢప్రియఙ్గుద్యుతిభృతి వికసత్కున్దమాద్యద్ద్విరేఫే
కాలే ప్రాలేయవాతప్రచలవిలసితోదారమన్దారధామ్ని,
యేషాం నో కణ్ఠలగ్నా క్షణమపి తుహినక్షోదదక్షా మృగాక్షీ
తేషామాయామయామా యమసదనసమా యామినీ యాతియూ
[నామ్.

వ్యా.—ప్రోద్యదితి.—ప్రోద్యన్త్యః ఉదిత్వరాః - ప్రౌఢాః ప్రవృద్ధాశ్చ యాః ప్రియఙ్గవః ఫలిన్యః-తాభిర్ద్యుతిముపచయజనితశోభాం-బిభర్తీతి తథోక్తే-ని 'ప్రియఙ్గుః ఫలినీ ఫలీ' త్యమరః- ద్వౌ రేఫౌ వర్ణవిశేషౌ యస్య స ద్విరేఫో భ్రమరశబ్దః. ఉపచారాత్తదర్థోఽపి ద్విరేఫ ఉచ్యతే * యథాహ కైయటః — 'శబ్దధర్మేణాఽప్యర్థస్య వ్యపదేశో దృశ్యతే-యథా భ్రమరశబ్దస్య ద్విరేఫత్వాద్ద్విరేఫో భ్రమరః.' వికసద్భిః-కున్దైర్మాఘ్యకుసుమైః-మేద్యన్తో ద్విరేఫాయస్మిన్ తస్మిన్-ని 'మాఘ్యం కున్దమి' త్యమరః. * 'పుష్పమూలేషు బహుళ' మితి లుక్. యద్యపి కున్దవికసనం శిశిరర్తులక్షణం తథాఽపి తత్ప్రత్యాసత్త్యోక్తమితి న విరోధః. ప్రళయాదాగతం ప్రాలేయం హిమం * 'తత ఆగత' ఇత్యణ్. * 'కేకయమిత్రయుప్రళయానాం యాదే రియ' ఇతి. యశబ్దస్య ఇయాదేశః - ప్రాలేయవాతైస్తుషారవాయుభిః - ప్రచలం చఞ్చలమ్ - అత ఏవ విలసితం ప్రకాశమాన - ముదారం రమ్యం చ - మన్దారాణాం సంతానకతరూణాం-ధామ స్థానం-

Vedanta Sangraham

యస్య తస్మిన్-యద్వా-మన్దారాణాం పారిభద్రకతరూణాం-ధామేతి ఉభయత్రాప్యుపచయహేతుత్వాదితిభావః. ని. 'పారిభద్రో నిమ్బతరుర్మన్దారః పారిజాతక' ఇత్యమరః. ఏవం భూతే కాలే హేమన్తసమయే, యేషాం యూనాం తరుణానాం, తుహినక్షోదే శీతనివారణే దక్షా-కుచకుమ్భయోరాఢ్యసంభవేన తదాలిఙ్గనాన్నివారణసమర్థేత్యర్థః. మృగాక్షీ తరుణీ క్షణమల్పకాలమపి *అత్యన్తసంయోగే ద్వితీయా, కణ్ఠలగ్నా కణ్ఠావసక్తా-కణ్ఠాలిఙ్గనతత్పరేతి యావత్, నో న భవతీత్యర్థః. తేషాం యూనాం, ఆయామాః అత్యన్తదీర్ఘా-యామాః ప్రహరాః-యస్యాస్సా, విరహవేదనావశా త్తథా ప్రతీయమానయా మేత్యర్థః. యామినీ రజనీ, యమసదనసమా యమలోకకల్పా - దురన్తదుఃఖావహేత్యర్థః, యాతి గచ్ఛతి, తదానీమఙ్గనాప్లవాలిఙ్గనమన్తరేణ దురన్తవిరహవేదనామహానద్యాస్తరితుమశక్యత్వాదితి భావః. ని. 'ద్వౌ యామప్రహరౌ సమౌ' ఇతి, 'రజనీ యామినీ తమీ' ఇతి చాప్యమరః.

అనుప్రాసోపమయోశ్శబ్దార్థాలంకారయోస్సంసృష్టిః.   స్రగ్ధరావృత్తమ్.

టీ. ప్రోద్యత్=దట్టముగా పూయుచున్న, ప్రౌఢ=ప్రవర్ధమానమైన, ప్రియఙ్గు=ప్రేంకణపుఁదీఁగలయొక్క, ద్యుతి = శోభను, భృతి = తాల్చినదియు, వికస...రేఫే - వికసత్=విరియుచున్న, కుంద=మొల్లలచే, మాద్యత్ = మత్తిల్లుచున్న, ద్విరేఫే = తుమ్మెదలు గలదియు, ప్రాలేయ..ధామ్ని-ప్రాలేయవాత = తుషారవాయువుచే, ప్రచల = కదలుచు, విలసితం = ప్రకాశమానమై, ఉదారం=రమ్యమైన, మన్దార=మన్దారపుష్పములకు, ధామ్ని=స్థానమును, (అగు) కాలే = (హేమంత) ఋతువునందు, యేషాం యూనాం = ఏతరుణ వయస్కులకు, తుహి...దక్షా - తుహిన = మంచును, క్షోద = నివారించుట యందు, దక్షా = సమర్థయైన, మృగాక్షీ = మచ్చెకంటి, క్షణమపి = అల్పకాలమైనను, కణ్ఠలగ్నా-కణ్ఠ = మెడయందు, లగ్నా = తగులుకొనినది, నో = కాదో (కౌఁగిలింపదో యనుట), తేషాం = వారికి, యామినీ = రాత్రి, ఆయామయామా = నిడుదజాములుగల, యమసదనసమా = యమలోకకల్పమై (మిక్కిలి దుఃఖమును గలిగించునదై,) యాతి = కడచును.

తా. దట్టముగాఁ బూచిన ప్రేంకణపుఁ బూవులకాంతిఁ దాల్చినదియు, విరియుచున్న మొల్లలంచుఁ దిరుగుచు మత్తిలియున్న తుమ్మెదలుగలదియు, మంచుగాలి వీచుటచేఁ గదలుచున్న వికసించిన మందార పుష్పములదండలు గలదియునైన హిమవంతర్తువునందు మంచుగాలి వలని బాధ దీర్పఁగల మచ్చెకంటి నిముసమైనను ఏపురుషులను గౌఁగి

లింపదో, యాపురుషుల కాహిమవంత ర్తువునందలి నిశుదజాములు గల రాత్రి నరకసమమై బహుకష్టముతోఁ గడచును.

స్రగ్ధర. ప్రోవక్షత్ప్రౌఢప్రియంగు ౯ స్ఫుటరుచియుతమై ౯ ఫుల్లమల్లీమతల్లీ
మాద్యత్సారంగమై హైమ ౯ మనపవనచల ౯ న్మంజుమందారభూజా
తదోక్షతం బైన హేమం ౯ తముస విరహాసంతప్తులౌ వారికెల్ల [_]రిన్.
సద్యామాయామరాత్రుల్ ౯ చను విషమయమ ౯ స్థానసాదృశ్యమూ

అవ. శిశిరర్తువును వర్ణించుచున్నాఁడు —

శ్లో. చుమ్బన్తో గణ్డభిత్తీ రలకవతి ముఖే సీత్కృతా న్యాదధానాః
వక్షస్సూత్కఞ్చుకేషు స్తనభరపులకోద్భేద మాపాదయన్తః,
ఊరూ నాకమ్పయన్తః పృథుజఘనతటాత్స్రంసయన్తోంశుకాని
వ్యక్తం కాన్తాజనానాం విటచరితభృతః శైశిరా వాన్తి వాతాః. ౧౧

వ్యా.—అథ ద్వాభ్యాం శిశిరర్తుం వర్ణయన్ నిగమయతి—చుమ్బన్త ఇతి—కాన్తాజనానాం-గణ్డా భిత్తయ ఇవ తాః - గణ్డభిత్తీః కపోలస్థలీః, చుమ్బన్తః 'స్తన నయన కపోలాన్ చుమ్బనస్థాన మాహుః' రితి రతిరహస్యోక్తేరితి భావః. అత ఏవాలకవతి విశ్లేషణవశాచ్చూర్ణకున్తలాలంకృతే-ముఖే - ని. 'అలకాశ్చూర్ణకున్తలా' ఇత్యమరః. సీత్కృతాని సీత్కారాణి - సీదిత్యనుకరణశబ్దః. ఆదధానాః కుర్వాణాః - ఉత్పాదయన్త ఇత్యర్థః. వక్షస్సు ఉరస్థలీషు, ఉత్కఞ్చుకేషు ఉద్గ్రథితకూర్పాసకేషు సత్స్వపి, స్తనభరేషు - పులకోద్భేదం రోమాఞ్చప్రాదుర్భావ, మాపాదయన్తః - ఇతి సాత్త్వికోక్తిః, ఊరూన్ సక్థిని ఆకమ్పయన్తః, ప్రచాలయన్తః, పృథు విశాలం - యజ్జఘనతటం జఘనప్రదేశ స్తస్మా, దంశుకాని పరిధానాం శుకగ్రన్థీనీత్యర్థః. స్రంసయన్తః విశ్లథయన్తః, అత ఏవ - వ్యక్తం స్ఫుటం-విటానాం పల్లవికానామివ - చరితాని - కృత్యాని బిభ్రతీతి తథోక్తాః, శిశిరస్యైతే శైశిరాః - శిశిరర్తుసంబంధినః - 'తస్యేద మి' త్యణ్. వాతా. వాన్తి సంచరన్తి; విటసాధారణవిశేషణవిశిష్టత్వా ద్వాతానాం తచ్చరితభరణం యుక్తమితి భావః. తదుక్తం రతిరహస్యే—

'అలకచుబుకగణ్డం నాసికాగ్రం చ చుమ్బన్
పునరుపహితసీత్కం తాలు జిహ్వాం చ భూయః,
భరితలిఖితనాభీమూలవక్షోరుహోరు
శ్లథయతి ధృతధైర్యః శ్లాఘయిత్వాథ నీవీమ్.' ఇతి.

అత్ర విటచరితభృత ఇత్యత్ర ఉపమాలంకార, స్స చ వ్యక్తమిత్యనేనాభివ్యక్తి తయో త్ప్రేక్షయాఽఙ్గేన సంకీర్యత ఇతి సంక్షేపః వృత్తం పూర్వవత్.

టీ. ఈశిశిరఋతువున వీచుగాడ్పులు విటులు సేయుపనులను చేయుచున్న వనుట.——కాన్తాజనానాం = జవరాండ్రయొక్క, గణ్డభిత్తీః = గోడలవంటి చెక్కిళ్లను, చుమ్బన్తః = ముద్దిడుచు, అలకవతి = ముంగురులుగల, ముఖే = మోమునందు సీత్కృతాని.సీత్కారములను, ఆదధానాః = కావించుచు, (సీత్ అనుట చలిచేత నని వాయుపరార్థము; మోవికాటుచేత నని విటపరార్థము) వక్షస్సు=ఉరఃస్థలములు, ఉత్కఞ్చుకేషు (సత్స్వపి)=పైనఁదొడిఁగింపఁబడిన అవికలుగలవియైనను, (వాయుపరార్థము) వదలివేయఁబడిన అవికలు గలవి (విటపరార్థము), స్తన ..ద్భేదం—— స్తనభర=వలుదపాలిండ్లయందుఁ పులక = గగుర్పాటుయొక్క, ఉద్భేదమ్ = పొడమటను, ఆపాదయన్తః = కలిగించుచు, ఊరూన్ = తొడలను, ఆకమ్పయన్తః = వణఁకించుచు, పృథు జఘన తటాత్=విశాలమగు మొలప్రదేశమునందుండి; అంశుకాని = చీరలను, స్రంసయన్తః = విడఁదీయుచు, వ్యక్తం = స్ఫుటముగా, విటచరిత భృతః=విటుల కృత్యములను దాల్చినవై, శైశిరాః = శిశిర ఋతుసంబంధములైన, వాతాః = వాయువులు, వాన్తి = సంచరించుచున్నవి, లేక, వీచుచున్నవి.

తా. శిశిరర్తువునందలి గాడ్పులు జవరాండ్రచెక్కిళ్లను ముద్దిడుచు (తాఁకుచు), ముంగురులు గలమోమున సీత్కారములు గావించుచు గుత్తపుఅవికెలు దొడిఁగినను చలిచే గగుర్పాట్లు పుట్టించుచు, తొడలఁ గదలించుచు వలుఁదపిఱుఁదులనుండి కోకలు వీడఁజేయుచు విటులుచేయుపనులం జేయుచు వీచుచున్నవి.

ఉ. చెక్కులు ముద్దుగొంచు ముఖసీమను సీత్కృతులన్ ఘటించుచుం
జక్కని చన్గవం బులకజాలములన్ మొలపించుచుం గటిం
జెక్కినచేలముం దొలఁగఁజేయుచు శైశిరమారుతంబు లిం
పెక్కఁగఁ గాంతలందు విటకృత్యముఁ బూని చరించు నిత్తఱిన్.

శ్లో. కేశానాకులయన్ దృశో ముకులయన్ వాసో బలాదాక్షిప
న్నాతన్వన్పులకోద్గమం ప్రకటయన్నఙ్గేషు కంపం శనైః,
వారం వారముదారసీత్కృతకృతో దన్తచ్ఛదాన్ పీడయన్
ప్రాయః శైశిర ఏష సంప్రతి మరుత్కాన్తాసు కాన్తాయతే. 100

వ్యా. కేశానితి.—కేశాన్ శిరోరుహాన్, ఆకులయన్ వ్యాకులీకుర్వన్-ఏకత్ర విశ్లేషణాదన్యత్ర కేళిసంరమ్భాచ్చేతి భావః. దృశో, ముకుళయన్నిమీలయన్-ఏకత్ర పరుషస్పర్శవశా దపరత్ర సుఖపారవశ్యాచ్చేతి భావః. వాసో జఘనాంశుకం, బలాత్ప్రసహ్యాక్షిపన్ ఆకర్షన్ - ఏకత్ర వేగవశాదపరత్ర సంభోగేచ్ఛయా చేతి భావః. పులకోద్గమం రోమాఞ్చం, మాతన్వన్నుత్పాదయన్ - ఏకత్ర శీతలస్పర్శాదన్యత్ర శృఙ్గారోద్బోధనాచ్చేతి భావః. ఆవేగేనోద్వేగేన - యః కమ్పో గాత్రవేపథు స్తం, శనైః ప్రకటయ న్మన్దమభివ్యఞ్జయన్-ఇతి విశేషణద్వయేన సాత్త్వికోక్తిః, ఉదారాణి మనోజ్ఞాని-సీత్కృతాని కుర్వన్తీతి తథోక్తాన్, 'ఛాద్యన్తే ఏభిరితి ఛదాః * 'పుంసి సంజ్ఞాయాం ఘః ప్రాయే ణే' తి ఘప్రత్యయః. ఛాదేర్ఘే ఉద్వ్యుపసర్గస్యే'తి హ్రస్వః. దన్తానాం ఛదాః, తానధరోష్ఠాన్, వారం వారం పునః పునః, పీడయన్-ఏకత్ర శైత్యాతిశయేనాన్యత్ర దన్తక్షతేన చ వ్యథయన్నిత్యర్థః. ఏషోఽయం, శైశిరో మరుత్ శిశిరమారుతః, సమ్ప్రతీదానీం శిశిరర్తౌ, ప్రాయో భూమ్నా, కాన్తాసు కామినీషు విషయే, కాన్తాయతే-

'కథాభిః కమనీయాభిః కామ్యైర్భోగైశ్చ సర్వదా,
ఉపచారైశ్చ రమయేద్యస్స కాన్త ఇతీరితః.'

ఇత్యుక్తలక్షణః కాన్త ఇవాచరతి - ఉక్తవిశేషణైః కాన్తసాదృశ్యలాభాత్స ఇవ వర్తత ఇత్యర్థః. *'ఉపమానాదాచార, ఇతి క్యజ్ *'అకృత్సార్వధాతుకయోర్దీర్ఘః.'

అత ఏవోపమా - సాచ ప్రాయశ్శబ్దాదివ్యఞ్జితోత్ప్రేక్షయా సంకీర్యతే. తదుక్తమాచార్యదణ్డినా—

'మన్యే శఙ్కే ధ్రువం నూనం ప్రాయ ఇత్యేవమాదిభిః,
ఉత్ప్రేక్షా వ్యజ్యతే శబ్దైరివశబ్దోఽపి తాదృశః.' ఇతి.

శార్దూలవిక్రీడితమ్.

టీ. సమ్ప్రతి = ఇపుడు, ఏషః = ఈ, శైశిరః = శిశిరకాలపు, మరుత్ = గాలి, ప్రాయః=తఱచుగా, కాన్తాసు = జవరాండ్రయెడల, కేశాన్ = తలవెండ్రుకలను, ఆకులయన్=చిక్కుపఱచుచు, దృశః = కన్నులను, ముకులయన్=మూయుచు, వాసః = వస్త్రమును, బలాత్ = బలవంతముగా, ఆక్షిపన్ = ఈడ్చివైచుచు, పులకఉద్గమమ్ = గగుర్పాటుయొక్క మొలపించుటను, ఆతన్వన్ = కలిగించుచు, అఙ్గేషు = అవయవములయందు, శనైః=తిన్నగా, కమ్పం=వణఁకును; ప్రకటయన్=వెల్లడిపఱచుచు, ఉదార...

Vedanta Sangraham

కృతః- ఉదార = మనోజ్ఞమైన, సీత్కృత = సీత్కారమును, కృతః = చేయు, దన్తచ్ఛదాన్ = క్రిందిపెదవులను, వారంవారం=పలుమాఱు, పీడయన్ = నొప్పించుచు, కాన్తాయతే=ప్రియునివలె నాచరించుచున్నవి.

తా. వాయువు తలవట్టి యీడ్చుచు, కన్నులను మూయుచు, బలాత్కారముగా బట్టఁబట్టి లాగుచు, గగుర్పాటు పుట్టఁజేయుచు, మెల్లమెల్లఁగ నంగముల వణఁకు పుట్టించుచు, మాటిమాటికి గొప్ప సీత్కారములఁ జేయుచు; నొడుగఱచుచుఁ దఱుచుగాఁ గాంతలందుఁ బ్రియుని మాడ్కి నాచరించుచున్నాఁడు.

ఉ. వేసలిఁ గ్రొన్ననల్ చెదర ౯ విప్పుచుఁ గన్నుల మూయుఁ జేయుచుం
బూనిన సీత్కృతుల్ నెఱపు ౯ మోవుల నొక్కుచు నీవు లూడ్చుచున్
జానుగ మేనులం బులక ౯ జాలములన్ వెలయించుచున్ బర
స్త్రీనికరంబునందుఁ బతి ౯ రీతిఁ జరించు సమీరుఁ డత్తఱిన్.

ఉ. ఉపనిషదర్థవేద్య దురి ౯ తోగ్ర భవామయవైద్య వాసరా
ధిపశశివహ్నినేత్ర సము ౯ దీర్ణపవిత్రచరిత్ర సత్కృపా
స్నపితసమస్తలోక కర ౯ సంగతదివ్యపినాక భీకర
ద్విపసురవైరిభంజన సు ౯ ధీజన రంజన నిర్గతాంజనా.

ఉత్సాహ.—

తారకాసురారిజనక ౯ దక్షయాగభంజనా
తారకాచలేంద్రవాస ౯ దానకల్పభూరుహా
తారకాధినాయకావ ౯ తంస భవపయోధిసం
తారకాభిధాన యాతు ౯ ధానవైరిసన్నుతా.

క. దండధరచండవిక్రమ, దండనపాండిత్యమండి ౯ త ప్రబలభుజా
దండ సుపర్వాలయకో, దండ యఖండప్రమోద ౯ తాండవలోలా.

శృంగారశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

భ ర్తృ హ రి సు భా షి త ము

వై రా గ్య శ త క ము

తృ ష్ణా దూ ష ణ ము

శ్లో. చూడోత్తంసితచారుచన్ద్రకలికాచంచచ్ఛిఖాభాస్వరో
లీలాదగ్ధవిలోలకామశలభః శ్రేయోదశాగ్రేస్ఫురన్,
అన్తఃస్ఫూర్జదపారమోహతిమిరప్రాగ్భారముచ్చాటయం
శ్చేతస్సద్మని యోగినాం విజయతే జ్ఞానప్రదీపో హరః. 1

వ్యా. చూడేతి. చూడోత్తంసితస్య శిరోభూషణీకృతస్య, - చన్ద్రస్య - చారుకలికయా మనోహరకోరకేనేవ - చఞ్చచ్ఛిఖయా ప్రకాశమానాగ్రేణ - భాస్వరః ప్రకాశమానః, విలోలః చఞ్చలః-కామ ఏవ శలభః-యః లీలయా విలాసేన-దగ్ధోయేన, శ్రేయసాం శుభానాం - దశాసు అవస్థాసు-అగ్రే పురతః - స్ఫురన్ ప్రకాశమానః, అన్తర్మనసి - స్ఫూర్జతః విజృమ్భమాణస్య - అపారస్య అనన్తస్య - మోహతిమిరస్య - ప్రాగ్భారం గురుం ప్రాక్ప్రదేశమ్, ఉచ్చాటయన్ నిరస్యన్, జ్ఞానప్రదీపః జ్ఞానప్రకాశకః, హరః భక్తానాం జ్ఞానాజ్ఞానకృత మానసిక వాచిక కాయికపాపహారీ భగవాన్ సామ్బశివః, యోగినాం సనకాదీనాం, చేతస్సద్మని మనస్యేవ గృహే, విజయతే సర్వోత్కర్షేణ వర్తతే.

ప్రథమతః చూడోత్తంసితేతి వాక్యే చన్ద్రపదగ్రహణాత్ భక్తానాం తాపహారీత్యర్థో లభ్యతే, లీలాదగ్ధేతి వాక్యే కామశలభపదగ్రహణాత్ మహాశత్రుసంహారీతి లభ్యతే, అన్తఃస్ఫూర్జదితి వాక్యే మోహతిమిరపదగ్రహణాత్ యథా ఉదిత స్సూర్యః సర్వతిమిరాణి నాశయతి తథా అయమపి అజ్ఞాననాశం కరోతీతి, చేతస్సద్మనీతి వాక్యే జ్ఞానదీపపదగ్రహణాత్ కామక్రోధాది షడ్వర్గరహితనిర్మలచిత్తానాం నిస్సఙ్గానాం యోగినాం చేతసి యథా వర్తతే తథా భక్తానాం సర్వాజ్ఞాననాశనం కుర్వన్ జ్ఞానప్రదీపో హరో విజయత ఇత్యభిప్రాయః. శార్దూలవిక్రీడితమ్.

Vedanta Sangraham

టీ. శివునిదీపముగ నుపమించి చెప్పుచున్నాఁడు. చూడో...భాస్వరః— చూడా=సిగయందు, ఉత్తంసిత=చుట్టఁబడిన పుష్పములదండగాఁ జేయఁబడిన, చారు= సొగసైన, చంద్రకలికా=చందురునికల యనెడి, చఞ్చత్ = ఒప్పు (ఇది చంద్రపరము) లేక చలించు (ఇది శేఖరపరము), శిఖా = జ్వాలచేత, భాస్వరః = ప్రకాశించినదై, లీలా...శలభః—లీలా=విలాసముగా, దగ్ధ=కాల్పఁబడిన, విలోల = చంచలమనస్సుగల, కామ=మన్మథుఁడను, శలభః = మిడుతఁ గలదియు, శ్రేయః = శుభమగు, దశా=అవస్థ యందు, అగ్రే = ముందుగా, స్ఫురన్ = ప్రకాశమానమగుచు, అన్త...ప్రాగ్భారం - అన్తః=మనస్సునందు, స్ఫూర్జత్=విజృంభించుచున్న, అపార = అంతములేని, మోహ= అజ్ఞానమను, తిమిర = అంధకారముయొక్క, ప్రాగ్భారం = మొత్తమును, ఉచ్చాటయన్ = మాయమగునట్లు వెడలఁగొట్టుచు, జ్ఞానప్రదీపః = జ్ఞానజ్యోతి, (అగు); హరః = శివుఁడు, యోగినాం = యోగులయొక్క; చేతఃసద్మని=మనస్సనునింటియందు, విజయతే=సర్వశ్రేష్ఠుఁడైయున్నాఁడు. భక్తులమానసిక వాచిక కాయిక సంబంధములగు పాపములను బోఁగొట్టువాఁడైన భగవంతుఁడు సాంబశివుఁడు సనకాదియోగుల మనో గృహములయందు సర్వోత్కృష్టుఁ డైయున్నాఁడు.

తా. శివుఁడు దీపముఁగను, నాతఁడు ప్రసాదించు జ్ఞానము వెలుతురుగను, నాతని సిగయందలి చంద్రుఁడు జ్వాలగను, నాతనిని దగ్గతే దహింపఁబడిన మన్మథుఁడు మిడుతగను, శుభావస్థయందు ముందుగా శివుఁడు దోఁచుట మంచివత్తికొనయం దుండు దీపపువెలుఁగుగను, యోగులమనస్సులు ఇండ్లవంటి వనియు అజ్ఞానము చీఁకటివంటి దనియు చెప్పి దానిని పోఁగొట్టు సాంబశివుఁడు యోగులమనస్సులలో మెలఁగుచు సర్వోత్కృష్టుఁడై యున్నాఁ డనుచున్నాఁడు.

క. శ్రీరమణధృతమృదంగగ
భీరధిమింధిమిసినాద ఽ భేదక్రమయో
గ్యారంభగుంభనటన
శ్రీరంజిత సుఖనివేశ ! ఽ శ్రీసోమేశా.

చ. కలితవతంసితేందుకలి ఽ కాశిఖచే విలసిల్లి చిత్తభూ
శలభము నుగ్గుసేసి శుభ ఽ సారదశాగ్రమునన్ వెలుంగుచున్
బలవదపారమోహభర ఽ గాఢతమోహరణంబు సేయుచుం
దెలివి వెలుంగు పొల్చు శివ ఽ దేవుఁడు యోగిమనోంబుజంబులన్,

అవ.—వైరాగ్యసిద్ధికి సాధనము తృష్ణను విడనాడుట. ఆయుపదేశము చేయుచున్నాఁడు.—

శ్లో. భ్రాన్తం దేశమనేకదుర్గవిషమం ప్రాప్తం న కించిత్ఫలం
త్యక్త్వా జాతికులాభిమానముచితం సేవా కృతా నిష్ఫలా,
భుక్తం మానవివర్జితం పరగృహేష్వాశంకయా కాకవ
త్తృష్ణే ! జృమ్భసి పాపకర్మపిశునే నాద్యాపి సంతుష్యసి. 2

వ్యా.—అథ రాగస్య తృష్ణామూలకత్వాత్తద్గర్హణం వినా న వైరాగ్యసిద్ధిరిత్యభిప్రేత్య తత్సిద్ధ్యర్థమాదౌ తావత్తత్పరిపన్థిభూతాం తృష్ణాం దూషయతి—భ్రాన్తమిత్యాది నవభిశ్శ్లోకైః తత్ర ప్రథమం స్వకర్మకష్టనివేదనపూర్వకం తృష్ణాం సంబోధ్య త్రిభిర్దూషయతి—భ్రాన్తమితి—అనేకైర్బహుభి - ర్దుర్గైః పార్వత వార్క్ష జల దుర్గాదిభిః - విషమం వికటం దుస్సంచారమిత్యర్థః, దేశం, భ్రాన్తం సంచరితం, తథాఽపి, కించి దల్పమపి, ఫలం ధనం, నప్రాప్తం న లబ్ధం. బహుఫలాపేక్షయైవ దుర్గమ విదేశసంచారః కృతః-ఫలం త్వీషదపి న ప్రాప్త మిత్యర్థః - అత్ర దేశశబ్దస్య నపుంసకత్వం నిఘణ్ట్వన్తరేషు మృగ్యం - యద్వా - దేశముద్దిశ్య భ్రాన్తం * భావే క్తప్రత్యయః. అథవా - ని. 'నీవృజ్జనపదౌ దేశవిషయౌ వి' త్యభిధానాత్ - పుంలిఙ్గస్యాపి దేశశబ్దస్య నపుంసకత్వసంబన్ధ మనువర్తత ఇతి భాష్యకారప్రయోగా దిష్యతే. తథా, ఉచిత మనురూపం, జాతికులయోః - జాతిః బ్రాహ్మణత్వాదిః - కులం సద్వంశః- తయోరభిమానమిత్యర్థః. * సాపేక్షత్వేఽపి గమకత్వాత్సమాసః, త్యక్త్వా విసృజ్య, నిష్ఫలా ఫలశూన్యా, సేవా పరిచర్యా, కృతా - ధనాఢ్యానామితి శేషః, ఉభయత్రాపి కష్టమేవావశిష్టం న త్వన్య త్కించిదపీత్యర్థః. ని. 'లాభనిష్పత్తియోగేషు బలే శక్త్యే ధనేఫల' మితి వైజయన్తీ, తథా మానవివర్జిత మభిమానశూన్యం యథా తథా-బహుమానవిహీనమితి వా, ఆశఙ్కయా ఆకాఙ్క్షయా - లోలుపత్వేనేతి యావత్, పరగృహేషు, కాకేన బలిభుజా-తుల్యం కాకవత్ * 'తేన తుల్యం క్రియా చేద్వతిః' ఇతి వతిప్రత్యయః, భుక్తమ్ అభిమానత్యాగేఽపి న బహుమానపూర్వకం కిం తు సావమానమేవ దత్తం పరాన్నపిణ్డ మభ్యవహృతమిత్యర్థః. తథాఽపి, పాపకర్మణాం పాపాత్మనాం - పిశునే సూచికే-యేషాం తృష్ణా త ఏవ పాపిష్ఠా ఇతి భావః- యద్వా - పాపకర్మణాం దుష్కర్మణాం - పిశునే ప్రవర్తికే- ఇత్యర్థః. ఏతద్వ్యతిరేకేణ దుష్కర్మప్రవర్తకాన్తరాభావాదితి భావః, హే తృష్ణే విషయస్పృహే. జృమ్భసి ప్రవృద్ధా భవసి, కిం త్వద్యాపి ఈదృక్కష్టకర్మప్రవర్తనదశాయామపీతి

భావః, న సంతుష్యసి సంతుష్టా న భవసి - విరతిం న ప్రాప్నోషీత్యర్థః. ఇతః పరమపి కించిద్దుష్టకర్మ కారయితు మపేక్షాఽస్తీవ ప్రతిభాతీతి భావః. శార్దూలవిక్రీడితమ్.

టీ. అనేకదుర్గవిషమం = అనేకములగు పోవుటకశక్యములైన ప్రదేశములచే సంచరించుటకు యోగ్యముగాని, దేశం = దేశమున, భ్రాన్తం = సంచరించితిని. కిఞ్చిత్ = అల్పమైనను, ఫలం = ప్రయోజనము-(ధనము), ప్రాప్తం న = లభ్యపడినది కాదు, ఉచితం=తగిన, జాతికుల అభిమానం = జాతియందును, సద్వంశమునందును గల ప్రీతిని, త్యక్త్వా = వదలి, నిష్ఫలా = ప్రయోజనకారికాని, సేవా=కొలువు, కృతా= చేయఁబడినది, మానవివర్జితం = అభిమానమును వదలి, పరగృహేషు = ఇతరుల ఇండ్ల యందు, కాకవత్ = కాకివలె, ఆశఙ్కయా=జంకుతో, భుక్తం=భుజించితిని, పాప కర్మపిశునే = పాపకార్యములయందు ప్రవర్తించేదానా! తృష్ణే = ఓ ఆశా! జృంభసి= విజృంభించుచున్నావు. అద్యాపి=ఇప్పుడును, నసంతుష్యతి=తనివిం జెందవు.

తా. అడవులతోఁ గొండలతో నదులతోఁ దిరుగరానిదేశ మెల్లఁ దిరిగి తిరిగి విసికితిని. లేశమైనను లాభము కలుగలేదు. ఉండవల సిన జాత్యభిమానమును గులాభిమానమును విడిచి నిష్ఫలమైన సేవా వృత్తి నాచరించితిని. సిగ్గు వోనాడి కాకివలె నితరుల కొంపల బెదరుచుఁ దిండిదింటిని. పాపకర్మలకుఁ బాల్పఱుచు నో యాశా! ఇంకను బెచ్చు పెరుఁగుచునే యుంటివిగాని పరితృప్తి చెందవు గదా!

చ. విసికితి దుర్గదుర్విషయవిభ్రమయుక్తిఁ గులాభిమానముల్
బసచెడ సేవ చేసితి విపన్నుఁడనై పరగేహసీమ వా
యసమువలెన్ భుజించితిఁ బ్రయత్నము నిష్ఫలమై నశించె సం
తసపడవుగ్రకర్మపిశునత్వము చూపెద వాశ యేటికిన్?

శ్లో. ఉత్ఖాతం నిధిశఙ్కయా క్షితితలం ధ్మాతా గిరేర్ధాతవో
నిస్తీర్ణస్సరితాంపతిర్నృపతయో యత్నేన సంతోషితాః,
మన్త్రారాధనతత్పరేణ మనసా నీతాః శ్మశానే నిశాః
ప్రాప్తం కాణవరాటకోఽపి న మయా తృష్ణే! సకామా భవ. 3

వ్యా.—ఉత్ఖాత మితి.—నిధిశఙ్కయా నిక్షేపోఽత్ర తిష్ఠతీతి భ్రాన్త్యా క్షితి తలం కించిదిష్టకాదినిచితభూతలం, ముత్ఖాతమవదారితం-తత్ర న కించిల్లబ్ధమిత్యర్థః, తథా గిరేః, ర్ధాతవః మనశ్శిలాద్యాః, ధ్మాతాః సువర్ణభావం ప్రాప్స్యన్తీతి ధియా అగ్ని మూషాయాం సమూలికావిశేషం నిక్షిప్య యావత్ప్రాణం ఫూత్కారైస్సంతాపితా

vedanta.Sangraham

ఇత్యర్థః. తథాఽపి న కించిజ్జ్ఞాతమితి భావః. * 'ధ్మాశబ్దాగ్ని (వక్త్ర) సంయోగ యోః రి' త్యస్మాద్ధాతోః కర్మణి క్తః - ని. 'ధాతుర్మనశ్శిలాద్యద్రే రి'త్యమరః. అన్యత్రాప్యుక్తం—

'సువర్ణరూప్య తామ్రాశ్మ హరితాళ మనశ్శిలాః
గైరికాఞ్జన కాశ్మీర లోహ సీసా స్సహిఙ్గులాః
గన్ధకాభ్రకమిత్యాద్యా ధాతవో గిరసంభవాః. ఇతి.

అత్ర సువర్ణ రూప్యవ్యతిరేకేణైవ యోజ్య-మన్యథా ప్రకృతాసంగతేరితి, తథా, సరితాం పతిస్సముద్రో, నిస్తీర్ణః, ద్వీపాన్తరేషు వాణిజ్యేన బహుధనం సంపాదయిష్యామీతి సాంయాత్రికభావేన విలఙ్ఘిత ఇత్యర్థః. నృపతయో రాజానశ్చ, యత్నేన భవ్యాను వర్తనరూపప్రయత్నేన, సంతోషితాః, తథా మన్త్రారాధనతత్పరేణ మన్త్రజపతాత్పర్యవతా మనసా హేతునా, శ్మశానే ప్రేతభూమౌ, నిశా రాత్రయో, నీతా యాపితాః. భూతప్రేతపిశాచాదిభ్యో భయ మవిగణయ్య నిధ్యాదిప్రదర్శకదేవతాభిముఖీకరణసాధనమన్త్రజపతాత్పర్యేణ నిశాసు శ్మశానే స్థితమిత్యర్థః, తథాఽపి మయా, కాణవరాటకః అన్ధకపర్దోఽపి, న ప్రాప్తః - ధనం తు దూరాపాస్తమితి భావః. ని. 'కపర్దశ్చ వరాటక' ఇతి హలాయుధః. అతః, తృష్ణే, సకామా సఫలమనోరథా, భవ త్వత్ప్రతిజ్ఞాతార్థనివృత్తేః సిద్ధసంకల్పా భవేత్యర్థః. ఇత్థమనర్థహేతుభూతయా తృష్ణయా వృథావ్యాపారజనితశ్రమ ఏవావశిష్టో న వాఞ్ఛితలాభ ఇత్యత స్తదున్మూలనే యత్నః కర్తవ్య ఇతి భావః. వృత్తం పూర్వవత్.

టీ. నిధిశఙ్కయా=నిక్షేప(మున్నదను, భ్రమచేత, క్షితితలం = భూప్రదేశము ఉత్ఖాతం=త్రవ్వఁబడినది, గిరేః = కొండయొక్క, ధాతవః = (మనశ్శిలాది) ధాతువిశేషములు, ధ్మాతాః=(బంగారముగా మారునని మూలికలతో నింపిన మూసలను నిప్పునం దుంచి గొట్టములతో) ఊఁదఁబడినవి, సరితాం పతిః = సముద్రము, నిస్తీర్ణః = దాఁటఁబడినది, నృపతయః=రాజులు, యత్నేన = ప్రయత్నముతో, సన్తోషితాః = సంతోషపెట్టఁబడిరి. మన్త్రా...పరేణ-మన్త్ర=మంత్రములతోడి, ఆరాధన = జపమునందు, తత్పరేణ=ఆసక్తమైన, మనసా=మనస్సుచే, శ్మశానే=ప్రేతభూమియందు, నిశాః = రాత్రులు, నీతాః = కడపఁబడినవి, కాణవరాటకః అపి=గ్రుడ్డిగవ్వయైనను, మయా = నాచే, నప్రాప్తః = పొందఁబడలేదు, తృష్ణే=ఓ ఆశా! సకామా భవ=సంకల్పసిద్ధవు గమ్ము.

తా. నిక్షేపము దొరకు నను నాశతో నేలఁ ద్రవ్వితిని. బంగారు కొఱకై కొండలమీఁది మణిశిల మొదలగు ధాతువులఁ గరగించితిని.

సముద్రప్రయాణములఁ గావించితిని. కష్టపడి వారి మనసువచ్చునట్లు నడచుకొని రాజుల సంతస పెట్టితిని. మంత్రారాధనముల నొనర్చుచు శ్మశానములందుఁ బెక్కురాత్రులు గడపితిని. ఇంతచేసియు నేనొక గ్రుడ్డిగవ్వనైనఁ గాంచనైతిని. ఆశా! యింక సంతోషపడి యూరకుండుము.

చ. నిధి యనుశంక భూతలము ద్రవ్వితి నావచే మహో
దధిఁ దరియించితిన్ శిఖరిధాతువు లూఁదితి రాజుఁ గొల్చితిన్
వ్యథ గొని ఘోరమంత్రజప మర్థి నొనర్చితి గవ్వయైన నే
విధమునఁ బొందనైతిఁ గదవే ముద మందఁగదే దురాశరో.

శ్లో. ఖలోల్లాపాస్సోఢాః కథమపి తదారాధనపరై
ర్నిగృహ్యాన్తర్బాష్పం హసితమపి శూన్యేన మనసా,
కృతో విత్తస్తమ్భప్రతిహతధియామఞ్జలిరపి
త్వమాశే! మోఘాశే! కిమపరమతో* నర్తయసి మామ్. 4

వ్యా.—ఖలోల్లాపా ఇతి.—ఖలానాం దుర్జనానా, ముల్లాపాః దుర్భాషితాని, తదారాధనపరై స్తత్సేవాతత్పరై - రస్మాభిరితి శేషః. కథమ ప్యతికృచ్ఛ్రేణ, సోఢాః క్షాన్తాః - అన్యథాభావే కార్యభఙ్గో భవేదితి భయాదితి భావః తథా, అన్తరభ్యన్తర ఏవ-బాష్పం తదాలాపశ్రవణజనితాశ్రు, నిగృహ్య నియమ్య, శూన్యేన నిరుత్సుకేన, మనసా ఉపలక్షితై ర్నిర్భిన్నాన్తఃకరణై రిత్యర్థః, హసితం హాసోఽపి కృత ఇతి శేషః * కర్తరి క్తః. దురాలాపైరాక్షిప్తా అపి తే సంతోషవన్త ఏవ న తు నిర్విణ్ణా - అతో విశ్వసనీయా ఇతి బుద్ధ్యుత్పాదనార్థం నిర్విషయమిథ్యాహాసోఽపి విరచిత ఇత్యర్థః. తథా, విత్తేన ధనేన - యః స్తమ్భో జడీభావ-స్తేన ప్రతిహతా మూఢా వివేకశూన్యేతి యావత్ - ధీర్యేషా స్తేషాం ధనదుర్మదాన్ధానామిత్యర్థః. ని. 'స్తమ్భ స్థూణా జడీభావా వి' త్యమరః. అఞ్జలిరపి కృతః ప్రహ్వీభావోఽపి విహితః తథాఽపి న కిఞ్చి ల్లబ్ధమితి భావః. అతః మోఘాశే వ్యర్థమనోరథే ఆశే తృష్ణే-ని. 'ఆశా తృషా దిశోః ప్రోక్తే'తి విశ్వః. త్వం, మా, మతోఽస్మాత్ఖలాలాపాదిసహనాదికృత్యాత్, అపరమితరత్, కిం కార్యం, నర్తయసి నాటయసి-మయా కిం కార్యం కారయసీతి యావత్ - న కిమపీత్యర్థః, నాటయితవ్యార్థస్య వైయర్థ్యాదితి భావః; నను పూర్వశ్లోకే మయేత్యేకవచనం ప్రయుక్తం - అత్ర తు తదారాధనపరైరితి బహుత్వం-కథమేతత్సమఞ్జసమితి చేత్సత్యం - తృష్ణోపహతానాం బహుత్వాత్తత్ప్రయుక్తతత్కర్మ కర్తృభేదేన క్వచిదేకవచనం క్వచి

Vedanta Sangraham

ద్బహువచనం చ వివక్షితమిత్యవధేయమ్; ఏవముత్తరత్రాపి యోజ్యమ్. శిఖరిణీవృత్తమ్ - 'రసై రుద్రైశ్ఛిన్నా యమనసభలాగశ్శిఖరిణీ' తి లక్షణాత్.

టీ. ఖలఉల్లాపాః = దుర్జనులయొక్క దుర్భాషితములు, తదారాధనపరైః-తత్ = వారిని, ఆరాధన=కొలుచుటయందు, పరైః = ఆసక్తులగువారిచేత, కథమపి = ఏవిధముననో, సోఢాః=సహింపఁబడినవి; అన్తః=లోలోపుగనే, బాష్పం = కన్నీటిని, నిగృహ్య= అడంచుకొని, శూన్యేన = నిరుత్సుకమగు, మనసా = అంతఃకరణముతో, హసితమపి= నవ్వునుకూడ నవ్వితిమి, విత్త...ధియాం-విత్త = ధనముచేనైన, స్తంభ = జడత్వముచే, ప్రతిహత = కొట్టఁబడిన (వివేకశూన్యమైన), ధియాం = బుద్ధిగలవారికి, అఞ్జలిరపి = చేతులను జోడించుట సైతము, కృతం = చేయఁబడినది, మోఘ = వ్యర్థమగుమనో రథముగల, ఆశే=ఓ ఆశా, త్వం = నీవు, మాం = నన్ను, ఇతఃపరం = ఇంతకంటెను, కిం నర్తయసి=ఇంక ఏమాట ఆడించెదవు?

తా. నీచులఁ గొలుచుచు వారిదుర్భాషలెల్ల సైఁచితిని. పొరలి వచ్చు కన్నీటిని లోలోన మ్రింగి మనసునలేని వెడనవ్వు సయితము నవ్వితిని. ధనగర్వముచే మతిమాలినవారికి దోసిలి యొగ్గితిని. ఆశా! నీకోరిక యీడేఱ లేదు. ఇంక నన్నేమి యాడించెదవు?

చ. పలువలు పల్కుమాట లొకభంగి సహించితి బాష్పవారి లో
పలనె హరించి శూన్యమగుభావమునన్ వెడనవ్వు నవ్వితిన్
బొలుపఱె విత్తజాడ్యహతబుద్ధుల కంజలి చేసితిం గటా
తలఁకక యింక నేపనికిఁ దార్చెదు నన్ను దురాశ నీవిటన్.

శ్లో. అమీషాం ప్రాణానాం తులితబిసినీపత్రపయసాం
కృతే కిం నాస్మాభిర్విగలితవివేకైర్వ్యవసితం,
యదాఢ్యానామగ్రే ద్రవిణమదనిస్సంజ్ఞమనసాం
కృతం వీతవ్రీడైర్నిజగుణకథాపాతక మపి. 5

వ్యా.—అథ తృష్ణాదుర్విలసితేనైవ మహదనుచితమప్యాచరితమిత్యాహ—అమీషామితి.—కించ, తులితాని సమీకృతాని-బిసినీపత్రపయాంసి-యేషాం తేషాం-నళినీదళగతజలలవతరళానాం-క్షణభఙ్గురాణా మిత్యర్థః, అమీషామవిశ్వసనీయానాం ప్రాణానాం కృతే - ఏతత్పాలనత్రాణార్థమిత్యర్థః. ని. 'అర్థే కృతే శబ్దౌ ద్వౌ తాదర్థ్యేఽవ్యయసఞ్జితా వి' తి వచనాత్, విగళితః భ్రష్టః - వివేకః కర్తవ్యాకర్తవ్య విచారో - యేషాం తైరస్మాభిః, కిం దుష్కర్మ, న వ్యవసితం నోద్యుక్తం - సర్వమపి వ్యవసితమేవే

Vedanta. Sangraham

త్యర్థః, కుతః? యదస్మాత్కారణాత్, ద్రవిణమదేన ధనమదేన, నిస్సంజ్ఞాని స్తమ్భితాని - మనాంసి యేషాం తేషాం - విమర్శశూన్యాన్తఃకరణానా; మాఢ్యానాం - ని. 'ఇభ్య ఆఢ్యో ధనీ స్వామీ' త్యమరః. అగ్రే పురస్తాత్, * మ్లానవ్రీడైర్నిర్లజ్జై, రస్మాభి, ర్నిజగుణకథాపాతకంస్వకీయవిద్యావినయాదిగుణప్రశంసారూపపాపమపి, కృతం తచ్చ నిషిద్ధమ్ 'ఆత్మప్రశంసాం పరగర్హణమివ వర్జయేత్'ఇత్యాపస్తమ్బస్మరణాత్. 'ఆత్మప్రశంసా మరణం పరనిన్దా తథైవ చే'తి వచనాదాత్మగుణప్రశంసైవాత్మోపఘాతః-తస్య చ నిరయప్రాపకత్వే నిపాతకత్వం చ; నిజగుణప్రఖ్యాపనేన ధనం సంపాద్య తేన ప్రాణాన్ సంతర్పయిష్యామ ఇత్యాశయేనేదృశానుచితమాచరితం - తథాఽపి న తల్లబ్ధమిత్యపిశబ్దార్థః.

టీ. తులిత...పయసాం-తులిత = సామ్యముచేయఁబడిన, బిసినీపత్ర=తామరాకులోని, పయసాం=నీరుగల, అమీషాం= ఈ, ప్రాణానాం కృతే = ప్రాణములకొఱకు, విగళితవివేకైః=మతిమాలిన, అస్మాభిః=మాచేత, కిం=ఏది, నవ్యవసితం = యత్నింపఁబడలేదు? యత్ =దేనిచే (ఏకారణముచేనన), ద్రవి...నసాం-ద్రవిణమద = ధనమదముచే, నిస్సంజ్ఞ = స్తంభీభూతమైన, లేక మైమఱచిన, మనసాం=మనస్సుగల, ఆఢ్యానాం = ద్రవ్యవంతులయొక్క, అగ్రే=ఎదుట, పీతవ్రీడైః = పోయినసిగ్గుగల (సిగ్గులేక). నిజ...పాతకమపి-నిజగుణకథా - స్వగుణకీర్తనము (అను), పాతకమపి = పాపముకూడ, కృతం = చేయఁబడినది.

తా. తామరాకులోని జలబిందువులవలెఁ జంచలములైన యీ ప్రాణములకొఱకై మతిమాలిన మన మెట్టిదుష్కార్యము చేయఁబూనము? ధనమదముచే మది మఱచియున్న ధనికులచెంత సిగ్గువదలి స్వగుణసంకీర్తన మనుపాతకమును సయిత మార్జించుకొంటిమి.

మ. నళినీపత్రగతాంబుచంచలము లెన్నం బ్రాణముల్ వీనికై
గళితప్రజ్ఞత మేము చేయనియసత్కార్యంబు లేదేమియుఁ
బలవద్విత్తమదాతిరేకజనితాపస్మారులైనట్టి లు
బ్ధులమ్రోలన్ నిజసద్గుణస్తుతి మహాదోషంబు గావించుటన్.

శ్లో. క్షాంతం న క్షమయా గృహోచితసుఖం త్యక్తం న సంతోషత
స్సోఢో దుస్సహశీతవాతపవనక్లేశో న తప్తం తపః,
ధ్యాతం విత్తమహర్నిశం నియమితప్రాణైర్న శమ్భోః పదం
తత్తత్కర్మ కృతం యదేవ మునిభి స్తైస్తైః ఫలైర్వంచితాః. 6

vedanta. Sangraham

వ్యా.—అథ యద్యప్యుచితతమేవాచరితం తథాఽపి తస్యాయాథాతథ్యాన్న ఫలోపధాయకమభూ దిత్యాహ—క్షాన్తమితి.—సత్యేవమపి పరిభవహేతౌ మనసోఽనుద్వేగః క్షమా - తయా, న క్షాన్తం న సోఢమ్ - అవమానాదికమితి శేషః - కిం త్వశక్తతయై వేతి భావః, తథా, గృహే ఉచితం యుక్తం, యత్ సుఖం మృష్టాన్నభోజనకళత్రసంభోగాదిజనితానన్దాది, తచ్చ, సంతోషతః కిము నేన తుచ్ఛేనేతి పరితోషా, న్న త్యక్తం - కిం త్వసంభావితబ్రహ్మచర్యైకై వేతి భావః, తథా, దుస్సహాః స్సోఢుమశక్యాః - యే శీతవాతతపనైః - క్లేశా దుఃఖాని తే, సోఢాః క్షాన్తాః - దేహయాత్రార్థం దేశాన్తరసంచారే తేషా మనుభూతత్వాదితి భావః, తపశ్చాన్ద్రాయణాదికం తు, న తప్తం న చరితం, తథా, నియమితప్రాణై రన్తఃప్రత్యాహృతప్రాణై, రస్మాభిః, అహశ్చ నిశా చాహర్నిశమ్ - అహోరాత్రం * 'అచతురే' త్యాదినా నిపాతనాత్సాధుః, విత్తం, ధ్యానం చిన్తితం, శంభోః పదం న ధ్యాతం, అతో మునిభి, ర్య ద్యత్కర్మ కృతమ్, అవమానసహనాదికమాచరితం, తత్తదేవ కర్మ, అస్మాభిశ్చ కృతం, కింతు తైస్తైస్తత్తత్కర్మనియతైః, ఫలై ర్వఞ్చితా వర్జితాః, తేషామయథాచరణేన వైగుణ్యాత్ఫలభాజో న జాతా ఇత్యర్థః; క్షాన్త్యాదినైవ యద్యవమానాదికం క్షాన్తం స్యాత్తర్హి ఫలలాభో భవేదేవ - న తు తదాచరితమ్; అయం చానర్థస్తృష్ణా దుర్విలసితమూల ఏ వేతి ఫలితార్థః. శార్దూలవిక్రీడితం వృత్తం-లక్షణం తూక్తమ్.

టీ. క్షాన్త = ఓర్చితిమి, నక్షమయా = సైరణచేతకాదు సుమా, గృహోచిత సుఖం = సంసారసౌఖ్యము, త్యక్తం = విడనాడఁబడినది, సంతోషతః న=ఆనందముచేత కాదు సుమా, దుస్సహ, శీత, వాతతపనక్లేశః = సహింపరాని, చలి, గాలి, ఎండల శ్రమ, సోఢః = ఓర్వఁబడినది, తపః న తప్తం = తపస్సుచేయఁబడలేదుసుమా, విత్తం = ధనము. అహర్నిశం = రేయింబవళ్లు, ధ్యాతం = ధ్యానింపఁబడినది, నియమితప్రాణైః=నిగ్రహింపఁబడిన మనోవృత్తులుగల (మాచే), శమ్భోః పదం న (ధ్యాతం)=శివునిచరణము ధ్యానింపఁబడలేదు సుమా, మునిభిః=మునులచే, యత్కర్మ = ఏ (పైచెప్పిన అవమానసహనాదులైన) కర్మము, కృతం=చేయఁబడినదో, తత్తత్కర్మ = ఆయాకర్మ (మాచేత), కృతం = చేయఁబడినది, తైః తైః ఫలైః = ఆయాఫలములచేత, వఞ్చితాః = మోసగింపఁబడితిమి సుమా.

తా. నిందావమానాదులను సహించియుంటిమి, కాని యది క్షమవలనఁ గాదు. సంసారసౌఖ్యమును విడనాడితిమి కాని యది పరమానందముతోఁ గాదు. ఎండవానలకోర్చియుంటిమి గాని యది తప మొనరించుటకై కాదు. రేయనక పవ లనక ధనమును ధ్యానించితిమి కాని

Vedanta Sangraham

మనోవృత్తులనాపి శివచరణముల ధ్యానింప లేదు. మునులుచేయు నాయా కర్మలఁ జేయనేచేసితిమి కాని వాని ఫలములు మమ్ము మోసపుచ్చెను.

మ. క్షమచేఁగా దవమానమోర్చుట మహాశాసంతుష్టిచేఁ గాదు గే
హమునం దైనసుఖంబు మానుట తపోవ్యాసక్తిచేఁ గాదు దు
ర్దమశీతోష్ణజయంబు కాదు హరుపైఁ ధ్యానంబు విత్తంబుపై
నమరెఁ మాకు మునీంద్రకృత్యములు లేవాసత్ఫలాభ్యున్నతుల్.

శ్లో. భోగా న భుక్తా వయమేవ భుక్తా స్తపో న తప్తం వయమేవ తప్తాః,
కాలో న యాతో వయమేవ యాతా స్తృష్ణా న జీర్ణా వయమేవ జీర్ణాః.

వ్యా.—అథ త్రిభిర్జరాదూషణద్వారా తృష్ణాం నిన్దతి—భోగా ఇతి.— భుజ్యన్త ఇతి భోగాః స్రక్చన్దనాదివిషయాః, న భుక్తా నానుభూతాః, కింతు వయమేవ భుక్తాః తత్ప్రాప్త్యర్థం దురన్తచిన్తయా గ్రస్తాః, తథా, తపః వ్రతోపవాసాదిపుణ్యం, న తప్తం నాచరితం, కింతు వయమేవ తప్తాః ఆధ్యాత్మికాదితాపత్రయేణ సంతాపితాః తథా, కాలో న యాతః న గతః-తస్యాఖణ్డదణ్డాయమానత్వేన యానాసంభవాదితి భావః, కింతు వయమేవ యాతాః జీవితావధికాలముల్లఙ్ఘ్యావసానం ప్రాప్తా ఇత్యర్థః, అథవా కాలో న యాతః సదాచారసజ్జనసహవాసాదినా న గతః - తథా చేచ్ఛ్రేయో భవేదేవేతి భావః. కింతు వయమేవ యాతాః దేహగేహాదియోగక్షేమానుసంధానలమ్పటత్వేన కాలమతిక్రమ్య గతా ఇత్యర్థః, తథా తృష్ణా, న జీర్ణాః న శిథిలా-తచ్ఛైథిల్యహేతోరనుపస్థితత్వాదితి భావః, కింతు వయమేవ జీర్ణాః తృష్ణాసహకృతజరయా శిథిలాఙ్గా జాతా ఇత్యర్థః. అతః ఇతః పరం వా, క్షిప్రం ఖట్వాఙ్గధారిచిన్తనేనైవ తృష్ణోన్మూలనహేతుస్సంపాదనీయ ఇతి భావః.

ఇన్ద్రోపేన్ద్రవజ్రాలక్షణశ్రవణాదుపజాతివృత్తమ్.—'అనన్తరోదీరితలక్ష్మభాజౌ పాదౌ యదీయావుపజాతయస్తాః' ఇతి లక్షణాత్.

టీ. భోగాః = (స్రక్చందనవిషయములు మొదలగునవి) భోగములు, నభుక్తాః = అనుభవింపఁబడ లేదు. వయమేవ = మేమే, భుక్తాః = (కాలముచే) భుజింపఁబడితిమి, తపః = (వ్రతములు, ఉపవాసములు మొదలగునవి) తపస్సు, నతప్తాః = ఆచరింపఁబడలేదు. వయమేవ = మేమే, తప్తాః = (ఆధ్యాత్మిక, అధిభౌతిక, అధిదైవికములను తాపత్రయములచే) తపింపఁబడితిమి, కాలః=కాలము, న యాతః=గడవలేదు, వయమేవ = మేమే, యాతాః = పోయితిమి, (అనఁగా జీవింపవలసినకాలము గతింపఁగా అవసానకాలము

Vedanta Sangraham

ప్రాపించినది యనుట. తృష్ణా = ఆశ, నజీర్ణా=శిథిలత నొందలేదు, వయమేవ = మేమే, జీర్ణాః = శైథిల్యము నొందితిమి.

తా. భోగములు మాచే ననుభవింపఁబడలేదు. మేమే యనుభవింపఁబడితిమి. తపస్సు మాచేఁ దపింపఁబడ లేదు. మేమే తద్దయు సంతప్తులమైతిమి. కాలము పోవుటలేదు. మేమే పోవువారము. ఆశ బిగిదప్ప లేదు. మేమే బిగి దప్పినవార మైతిమి.

క. భోగానుభవంబు తపో
యోగము కాలంబు చనుటయును ఘనతృష్ణో
ద్యోగవిరామము లే దహ
హా గురుత వహించి తృష్ణ యలజడి తెచ్చెన్.

శ్లో. వలిభిర్ముఖమాక్రాన్తం పలితై రంకితం శిరః,
గాత్రాణి శిథిలాయన్తే తృష్ణైకా తరుణాయతే. 8

వ్యా.—వలిభిరితి— వలిభిర్జరావిశ్లథచర్మరేఖాభి, ర్ముఖం వక్త్రమాక్రాన్తం - వైరూప్యం ప్రాపిత మిత్యర్థః. పలితేన జరసా శౌక్ల్యేన, శిరః మస్తకమ్, అఙ్కితం చిహ్నితం - శిరః కేశాదయో ధవళా జాతాః ఇత్యర్థః. తథా, గాత్రాణి కరచరణాద్యవయవాః - అవయవివాచినో గాత్రశబ్దస్యావయవార్థత్వం లక్షణయా వేదితవ్యమ్ - అవయవావయవినోరభేదవివక్షయా వా - న చ వక్త్రబాహుళ్యవివక్షాయాం యథాశ్రుతమేవ సమఞ్జసమితి వాచ్యం - ముఖం శిర ఇత్యేకవచనప్రయోగవిరోధాత్ - ననుతత్రాపి జాత్యేకవచనగ్రహణే న కోఽపి విరోధ ఇతి చేఽత్క్రమనేన బకబన్ధప్రయాసేనేత్యలమతిప్రసఙ్గేన, శిథిలాయన్తే శిథిలానీవాచరన్తి జరాజర్జరభావశ్లిష్టసంధిబన్ధతయా కార్యకరణాసమర్థాని జాయన్త ఇత్యర్థః. కింతు, ఏకా తృష్ణా, తరుణాయతే తరుణీవాచరతి - బలిష్ఠా జాతేత్యర్థః. జరయా సర్వమప్యేవం విశకలితం న తృష్ణేతి మహదేతదాశ్చర్యమితి భావః. ఉభయత్రాపి * 'కర్తుః క్యఙ్సలోపశ్చే' తి క్యఙ్ * 'అకృత్సార్వధాతుకయోర్దీర్ఘః.' ఇతి దీర్ఘః.

శ్లోకాఖ్యమేత దానుష్టుభం వృత్తం - లక్షణం తు నీతిశతకాద్యపద్యే ఉక్తమ్.

టీ. వలిభిః=ముడుతలచే, ముఖం= మొగము, ఆక్రాన్తం = ఆవరింపఁబడినది. (విరూపముఁ జెందినది అని భావము.) పలితైః=నరసినవెండ్రుకలచే, శిరః = తల, అఙ్కితం = చిహ్నముగలది, గాత్రాణి = అవయవములు, శిథిలాయన్తే = పట్టువదలుచున్నవి, కాని,

vedanta. Sangraham

తృష్ణా ఏకా = ఆశమాత్రము, తరుణాయతే = జవ్వనివలె యాచరించుచున్నది. (విజృంభించుచున్నది.)

తా. మొగమెల్ల ముడుత లావహిల్లినవి. తలయెల్ల నరసినది, అంగములు పట్టువదలుచున్నవి. ఒక్కయాశమాత్రము విజృంభించుచున్నది.

క. కరచరణాద్యవయవముల
భర ముడిగెఁ వళులు మొగముపై నిండారెఁ
శిరసెల్లఁ దెల్ల వాఱెను
దరిమాలినతృష్ణ యొకఁడొతరుణతఁ బూనెన్.

శ్లో. నివృత్తా భోగేచ్ఛా పురుషబహుమానోఽపి గలిత
స్సమానాస్స్వర్యాతాస్సపది సుహృదో జీవితసమాః,
శనైర్యష్ట్యుత్థానం ఘనతిమిరరుద్ధే చ నయనే
అహో మూఢః కాయస్తదపి మరణాపాయచకితః. ౧

వ్యా.—నివృత్తేతి.—భోగేచ్ఛా విషయానుభవస్పృహా, నివృత్తా, అత్ర జరాదూషణాభినివేశ పారవశ్యేనేత్థముక్తం - తేన "తృష్ణైకా తరుణాయత" ఇత్యవిరోధః. పురుష ఇతి యో, బహుమానస్సమ్మాన, స్సోఽపి గళితః అపగత - స్తత్ప్రయోజక పౌరుషాద్యపాయాదితి భావః. యద్వా - పురుషాణాం బహుమాన స్తత్కర్తృకసమ్మాన - స్సోఽపి గళితః - పూర్వవత్పురుషాదినా న బహుమన్యత ఇత్యర్థః. ఇదానీం తాదృశ గౌరవలాభాదితి భావః. అథ పరేతబాన్ధవశోచనాపదేశేన స్వస్యాపశతాం సూచయన్నాహ—జీవితసమాః ప్రాణతుల్యాః - అత్యన్తప్రాణతుల్యా ఇత్యర్థః. సుహృదో బన్ధవశ్చ, సమానాస్సబహుమానా స్సన్త స్సపది సద్యఏవ జరావస్థాయాః ప్రాగేవేత్యర్థః. స్వర్యాతాః స్వర్గం గతాః - నిజసుకృతపాకేన పుణ్యలోకం గతా ఇత్యర్థః. జరాదుర్దశాపత్త్యా బహుమానరహితోఽహం న యాతో హీనజీవన ఇతి భావః. యద్వా - సమానాస్సవయసః - జీవితసమా బన్ధవశ్చ - సపది సద్యఏవ దురవస్థాపత్తేః పూర్వమేవేతి భావః - స్వర్యాతా లోకాన్తరం గతాః - న త్వహమిత్యర్థః. ని. 'స్వరవ్యయం స్వర్గనాకత్రిదివత్రిదశాలయాః' ఇత్యమరః. నను కంచిత్కాలం స్థీయతాం కిమనేన అమఙ్గళాశంసనేనేత్యత ఆహ—శనైర్యష్ట్యుత్థానం, యష్ట్యుత్థానం యష్ట్యవష్టమ్భనేనోత్థానం - ప్రాప్త మితి శేషః. పాదపాటవవిఘట్టనాత్స్వయముత్థానే సంచారే

vedanta.Sangraham

వా శక్తిర్నాస్తీత్యర్థః. న త్వేతావన్మాత్రమేవ - కింతు నయనే చక్షుషీ చ * ప్రగృహ్యత్వాదస్య అహో ఇత్యనేన సంధ్యభావః. ఘనం నిబిడం - యత్తిమిరం పటలాఖ్య నేత్రరోగవిశేషో వైద్యశాస్త్రప్రసిద్ధః. ని. 'తిమిరం ధ్వాన్తే నేత్రామయేఽపి చ' ఇతి విశ్వప్రకాశశ్చ, తేన రుద్ధే నిరుద్ధశుద్ధప్రసారే అర్థగ్రహణాసమర్థే జాతే ఇత్యర్థః. అన్ధక పఙ్గుజీవనాద్వరం మరణమేవేతి భావః. ఏతత్సర్వమనర్థజాతం జరాకృతమేవేతి హృదయం. తదపి తథాఽపి, మూఢః జ్ఞానహీనః, కాయో దేహః, మరణేన యోఽపాయో విశ్లేషః - నాశ ఇతి యావత్ - తస్మాచ్చకితో భీతః భవతీతి శేషః; అత్ర దేహిధర్మః తదుపాధౌ దేహే ఉపచర్యతే, అహో ఈదృక్కష్టదశాయామపి జీవితాశైవ బలీయసీ న విజ్ఞానోదయ ఇత్యాశ్చర్యమిత్యర్థః. ఏతదపి తృష్ణావిలసితమేవేతి భావః. శిఖరిణీ వృత్తమ్.

టీ. భోగఇచ్ఛా=భోగమునందలి కోరిక, నివృత్తా = అడుగంటినది. పురుషబహుమానః అపి=పురుషుఁడనను సమ్మానముగూడ, గళితః=జాఱిపోయినది, జీవితసమాః = ప్రాణసమానులు, సమానాః=వయస్సు మొదలగువానిచే సమానులు, సుహృదః = చెలికాండ్రు, సపది=త్వరగా, స్వః=స్వర్గమునకు, యాతాః=గతించిరి. శనైః=మెల్లఁగ, యష్టి = కఱ్ఱచే, ఉత్థానం=లేచుట, (కలిగినది), నయనే చ = కన్నులును, ఘనతిమిరరుద్ధే = దట్టమైన పొరలచేఁ గ్రమ్మఁబడినవి. తదపి=అయినను, అహో=అయ్యో! మూఢః=తెలివిలేని, కాయః = దేహము, మరణఅపాయచకితః = చావుచేతనైన అపాయమునకు భయపడినది (గానున్నది)

తా. అనుభవింపవలయు ననెడుకోరిక యడుగంటినది. పురుషుఁడనను కొనుబింకము చల్లనారినది. ప్రాణసమానులైన తోడిచెలికాండ్రు స్వర్గస్థులైరి. నేనా మూఁడుకాళ్లముదుసలినైతిని. కఱ్ఱలేనిది నిలువఁజాలను. కనులు పొరలు గ్రమ్మి యగపడుటలేదు. అయ్యో! ఈ సిగ్గుమాలినకాయ మిట్టియవస్థనున్నను, ప్రాణములు వదలవలయునే యని భయపడుచునే యున్నదిగదా!

శా. భోగాపేక్ష తొలంగెఁ బూజ్యత చెడెన్ బోరానిమిత్రుల్మహా
భాగుల్ సెల్లిరి దండ మూఁతగొనుటల్ ప్రాప్తించెఁ గన్నుల్తమో
రోగచ్ఛన్నము లయ్యె దేహము జరారూఢంబు ప్రాణానిల
త్యాగాపాయభయంబునన్ వడఁకెడుఁ గోదా నెంత సమ్మూఢమో.

vedanta.sangraham

శ్లో. ఆశానామ నదీ మనోరథజలా తృష్ణాతరంగాకులా
రాగగ్రాహవతీ వితర్కవిహగా ధైర్యద్రుమధ్వంసినీ,
మోహావర్తసుదుస్తరాతిగహనా ప్రోత్తుఙ్గచిన్తాతటీ
తస్యాః పారగతా విశుద్ధమనసో నన్దన్తి యోగీశ్వరాః 10

వ్యా.—నన్వేతాదృశతృష్ణాముల్లఙ్ఘ్య స్వాత్మసుఖానుభవతత్పరా యే కేచన మహాన్తస్సన్తి కిమిత్యాశఙ్క్య సన్త్యేవేతి నిగమయన్ తస్యాః పృథగ్జనదుస్తరతరత్వ ద్యోతనార్థం మహానదీత్వం రూపయతి—ఆశేతి—మృష్టాన్నపానభోజనవిచిత్రామ్బర భూషణషోడశవార్షికకామినీసంభోగాదిగోచరమానసవ్యాపారా మనోరథా స్త ఏవ జలాని యస్యా స్సా తథోక్తా, అప్రాప్యేష్వప్యర్థేషు ప్రాప్త్యభిలాషవిశేషాః తృష్ణా-స్తాభిరేవ తరఙ్గైః కల్లోలై - రాకులా సఙ్కులా, అభిమతవస్తుషు స్నేహో రాగః - ఉపలక్షణమేతద్ద్వేషాదీనాం - తథా చ రాగద్వేషాదయ ఏవ - గ్రాహా న క్రాదయ-స్త్వస్యాం స న్తీతి తథోక్తా, తత్తత్పదార్థలాభాలాభగోచరాః వితర్కాః - త ఏవ విహగాః కారణ్డవాదిపక్షిణో యస్యాం సా తథోక్తా, 'మనసో నిర్వికారత్వం ధైర్యం సత్స్వపి హేతుష్వి' త్యుక్తలక్షణం ధైర్యం-తదేవ ద్రుమః-తం ధ్వంసయతి ఉన్మూలయతీతి తథోక్తా, అజ్ఞానం మోహ ఏవ - తద్వృత్తయో దమ్భదర్పాదయో లక్ష్యన్తే. తథా చ - మోహాః అజ్ఞానవృత్తయ - ఏవావర్తా జలభ్రమా-స్తైస్సుదుస్తరా సుష్ఠు తరితుమశక్యా, అతిగహనా-ఏకత్ర దుర్విభావ్యస్వాభావ్యాదన్యత్ర దురవగా హత్వాచ్చేత్థమితి నిర్ణేతుమశక్యేత్యర్థః. ఇష్టాధిగమజనితధ్యానం చిన్తా-చిన్తా బహువిధ త్వేఽపి చిన్తానాం తటద్వయరూపణోపయోగార్థం ద్విత్వం వక్ష్యతే-తథా ప్రోత్తుఙ్గే అత్యున్నతే-చిన్తే ఏవ తటే-యస్యాస్సా తథోక్తా ఆశానామ నైకవిధాత్యాయతతృష్ణా-ని. 'దశాఽవస్థాఽనేకవిధాఽత్యాశా తృష్ణాఽపి చాయతే' త్యమరః. నామేతి ప్రసిద్ధౌ-ఆశేతి ప్రసిద్ధేత్యర్థః. యా నదీ వర్తత ఇతి శేషః-యత్తదోర్నిత్యసంబన్ధాత్, తస్యా ఆశానద్యాః, పారం గతాః జ్ఞానప్లవేనేతి భావః, అత ఏవ విశుద్ధమనసో నిర్మలాన్తః కరణా, యోగీశ్వరా మహాయోగినః,నన్దన్తి బ్రహ్మానన్దమనుభవన్తీత్యర్థః, అతస్సర్వథా తృష్ణా తరణోపాయోఽన్వేషణీయః శ్రేయస్కామేనేతి భావః.

టీ. ఆశానామ=ఆశ యనునది, నదీ=ఏఱు, మనోరథజలా=(మృష్టాన్న పానభోజ నము, విచిత్రాంబరభూషణధారణము, షోడశవార్షికకామినీసంభోగము మొదలగు) కోరిక లనునీళ్లుగలది, తృష్ణా...కులా-తృష్ణా = (పొందరానివస్తువును పొందవలయునను)

Vedanta.Sangraham

ఆశలనెడు, తరఙ్గ=అలలచే, ఆకులా = అల్లకల్లోలమగుచున్నది. రాగ...వతీ-రాగ=అను రాగములను, గ్రాహవతీ = మొసళ్లుగలది, వితర్క-విహగా-వితర్క = సందేహములను, విహగా=పక్షులుగలది, ధైర్య...సినీ - ధైర్య = ధైర్యమను, ద్రుమ=చెట్టును, ధ్వంసినీ= పెల్లగించివేయునది. మోహ..స్తరా- మోహ=అజ్ఞానముచే జేయఁబడువ్యాపారములను, ఆవర్త=కీడులచే, సుదుస్తరా=బొత్తిగా దాఁటనలవిగానిది. అతిగహనా=మిక్కిలి లోఁతైనది, ప్రోత్తుఙ్గత...టీ-ప్రోత్తుఙ్గ=మిక్కిలి ఎత్తైన, చిన్తా=చింతలను,తటీ=తీరములు గలది. తస్యాః=దానియొక్క, పారగతాః = అవలియొడ్డునుఁ జేరిన, విశుద్ధమనసః= పరిశుద్ధహృదయులగు, యోగీశ్వరాః = యోగీశ్వరులు, నన్దంతి = ఆనందమునఁ జెలంగుదురు.

తా. కోరిక లనుజలము, అభిలాష లనుతరంగములు, అనురాగవతు లను మొసళ్లు, సందేహము లనుపక్షులు, అజ్ఞాన మనెడి సుడులు, ఎడతెగని చింత యనెడియొడ్లును గల్గి ధైర్య మనువృక్షమును బెల్లగించి వేయునట్టి యాశ యనుడాఁటరానినదిని, పరిశుద్ధహృదయులైన యోగీశ్వరులు తరించి యావల నానందమునఁ జెలఁగుచుందురు.

చ. కలితమనోరథంబు లుదకంబులు తృష్ణలు భూరివీచికా
వళు లను రాగముల్ మకరవర్గము మోహవితర్కముల్ సుడుల్
పులుఁగులు గాఁగ ధైర్యఫలభూజము గూల్చుదురాశ పేరిపు
ష్కలనది దాఁటి నిత్యసుఖసంపదఁ గాంతురు యోగిపుంగవుల్.

ఇతి తృష్ణాదూషణం నామ ప్రథమదశకమ్.

—— విషయపరిత్యాగవిడంబనము ——

అవ. ఆశను దూషించినపిదప విషయపరిత్యాగానుకరణమును జెప్పుచున్నాఁడు:—

శ్లో. న సంసారోత్పన్నం చరితమనుపశ్యామి కుశలం
విపాకః పుణ్యానాం జనయతి భయం మే విమృశతః,
మహద్భిః పుణ్యౌఘైశ్చిరపరిగృహీతాశ్చ విషయా
మహాన్తో జాయంతే వ్యసనమివ దాతుం విషయిణామ్. 11

వ్యా.—యదుక్తం యోగినస్తృష్ణానదీం తీర్త్వా నన్దన్తీతి-తత్ర విషయపరిత్యాగ మన్తరా తదసంభవాదథ విషయపరిత్యాగవిడమ్బనోచ్యతే—అథేతి.—అథతృష్ణాదూషణానన్తరం, విషయాణాం రూపాదీనాం - ని. 'రూపం శబ్దో గన్ధరసస్పర్శాశ్చ

విషయా అమీ' త్యమరః యద్వా - స్రక్చన్దనవనితాదిభోగ్యవస్తూనాం - పరిత్యాగః సన్న్యాస - స్తస్య విడమ్బనాఽనుకరణమభినయ ఇతి యావత్ - ఉచ్యత ఇతి శేషః - తత్ప్రకారమేవాహ దశభిః—న సంసారోత్పన్నమితి.—సంసారే అనాదిభవపరమ్పరాయా-ముత్పన్న ముదితం-ఫలోద్దేశే నానుష్ఠితమితి యావత్, చరితం పుణ్యాచరణమ్* 'ఆదికర్మణి కర్తరి చే' తి కర్తరి క్తః. కుశలం క్షేమకరం, నానుపశ్యామి నానుసందధామీత్యర్థః, కుత ఏతద్వైపరీత్యమిత్యాశఙ్క్య తత్రోపపత్తిమాహ—విపాక ఇతి పుణ్యానాం పురాకృతసుకృతానాం, విపాకస్సంపద్రూపపరిపాకః. విమృశతః తత్ఫలం పరామృశతః, మే మమ, భయం, జనయత్యుత్పాదయతి-తత్పర్యాలోచనే సంపదాం పుణ్యవ్యయలభ్యత్వేన విపద్రూపత్వాద్భయజనకత్వమిత్యర్థః. అత ఏవోక్తం కవికులసార్వభౌమేన శ్రీహర్షేణ-'పూర్వపుణ్యవిభవవ్యయలబ్ధాస్సంపదో విపద ఏవ విమృష్టా' ఇతి. అథవా - పుణ్యానాం జ్యోతిష్టోమాదిసత్కర్మణాం,విపాకః స్వర్గాదిరూపఫలపరిణామః, విమృశతః పూర్వోత్తరం పర్యాలోచయతో, మే, భయం జనయతి. 'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తీతి' భగవద్వచనాత్. యావన్నియతకాలం స్వర్గసుఖమనుభూయ పుణ్యక్షయే సతి పునర్మర్త్యలోకప్రవేశే మహావిషాదగర్భనిరయవాసజన్మపరమ్పరాదుఃఖప్రభవత్వాద్భయఙ్కరత్వమిత్యర్థః. అతః కుశలం న పశ్యామీతి సంబన్ధః. ఏవం తత్ఫలభూతానాం భోగానామప్యనర్థహేతుత్వమేవేత్యాహ—మహద్భిః భూయిష్ఠైః. పుణ్యౌఘైః పుణ్యసంచయైః-హేతుభి, శ్చిరపరిగృహీతా శ్చిరకాలమారభ్య సంగృహీతా, విషయాశ్చ భోగా అపి, విషయిణాం విషయాసక్తానాం, వ్యసనం విపత్తిం దుఃఖమితి యావత్, దాతుమివ దాతుమేవ-ఇవశబ్దోఽత్రావధారణార్థకః-న తూత్ప్రేక్షాభివ్యఞ్జకః-అన్యథాఽర్థాన్తరన్యాసాదితి వేదితవ్యం. మహాన్తః ప్రవృద్ధా, జాయన్తే భవన్తి - వ్యసనప్రదానప్రవణైవ ఏతద్వృద్ధిః నాన్యదానప్రవణేత్యర్థః. ఏవమైహికాముష్మికభోగానామనిష్టానుబన్ధిత్వాత్తత్త్యాగ ఏవ శ్రేయానితి భావః. శిఖరిణీవృత్తమ్.

టీ. సంసార ఉత్పన్నం = సంసారమునందుఁబుట్టిన, చరితం = చర్య, కుశలం = మేలనని, న అనుపశ్యామి=అగుపడుటలేదు. (ఏలన), పుణ్యానాం = సుకృతములయొక్క, విపాకః=పరిణామము, విమృశతః = విచారించుచున్న, మే=నాకు, భయం = భయమును, జనయతి=కలిగించుచున్నది,(ఏలయన) మహద్భిః పుణ్యౌఘైః=గొప్పపుణ్యముల సమూహములచేత, చిరపరిగృహీతాః=చాలకాలము ఆరంభింపఁబడి అనుభవింపఁబడిన, విషయాః=భోగములు—స్రక్చందనవనితా విత్తములు—లేక, రూప రస గన్ధ శబ్ద స్పర్శాదులచే

Vedanta Sangraham

ననుభవింపఁదగినవియన్నియు—, విషయిణాం = భోగాసక్తులకు, వ్యసనం = దుఃఖమును, దాతుమివ=ఇచ్చుటకే, మహాన్తః=ప్రవృద్ధములు, జాయన్తే=అగును. ఈతీరున విషయము లైహికాముష్మికభోగముల కనిష్టానుబంధములగుచే వానిని వదలుటయే మేలనుట.

తా. సంసారప్రుఁజర్య మేలుగా నా కగపడుటలేదు. పుణ్యముల పరిణామమును విచారింపఁగా భయమునే కలిగించుచున్నది. ఎన్ని పూర్వపుణ్యములచేతనో లభించు చందన వనితాది విషయములును దఱిగిపోవుటచే దుఃఖమునే కలిగించుచున్నవి.

చ, భవమునఁ బుట్టుసత్క్రియ శుభం బని చూడము పుణ్యకర్మగౌ
రవఫల మైనసంపద కళంబు భయావహ మెన్నిచూచినం
బ్రవిమలపూర్వపుణ్యసముపార్జితచందనముఖ్యభోగవై
భవమును భోగశీలుర కపాయము చేయను వృద్ధిఁబొందెడున్

అవ. విషయములను త్యజించుట సుఖమొసఁగును.—

శ్లో. అవశ్యం యాతారశ్చిరతరముషిత్వాఽపి విషయాః
వియోగే కో భేద స్త్యజతి న జనో యత్స్వయమమూన్,
వ్రజన్తస్స్వాతన్త్ర్యాదతులపరితాపాయ మనస
స్స్వయం త్యక్తా హ్యేతే శమసుఖమనన్తం విదధతి. 12

వ్యా.—అథ సర్వథా విషయాః పరిత్యాజ్యా ఇతి వక్తుం తేషాం వ్యవస్థితి మాహ - అవశ్యమితి.—విషయా భోగా, శ్చిరతరం బహుకాలమ్, ఉషిత్వా స్థిత్వాఽపి * 'వసతి క్షుధో రి' తీడాగమః. * 'వచి స్వపీ' త్యాదినా సంప్రసారణమ్. అవశ్యం నియతం సిద్ధమితి యావత్, యాతారో గన్తారః-ఆగమాపాయిత్వేనాస్థిరత్వాత్పరిచయా నాదరేణ పురుషం త్యక్త్వా యాతార ఏవ - న తు పరిచయవశాద్యావజ్జీవక స్థాతార ఇత్యర్థః. తదుక్తం భగవతా—

'మాత్రాస్పర్శాశ్చ కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః,
ఆగమాపాయినోఽ నిత్యాస్తాం స్తితిక్షస్వ భారత.' ఇతి.

* యాతేర్లృట్, అతః వియోగే విషయవిరహే, కో భేదః కో వా విశేషః న కోఽపీత్యర్థః. స్వకర్తృకత్యాగే వా పురుషకర్తృకత్యాగే వా తస్య జాయమానత్వా దితి భావః. తథాహి. యద్యస్మాత్కారణాత్, జనో విషయాసక్తః పుమాన్, అమూన్ విషయాన్, స్వయం న త్యజతి గుణాన్ గృహీత్వా న విసృజతి - స్వయమేవ త్యజతి చేత్తర్హి తేన కృతార్థో భవేదితి భావః. ఏతేన విషయకర్తృకత్యాగే తు న కృతార్థత్వ

మితి సూచ్యతే. నను కుత ఏతద్వైషమ్యమిత్యాశఙ్క్య తత్ర వ్యవస్థామాహ—స్వాత న్త్ర్యాత్ కర్తృత్వాత్-స్వాచ్ఛన్ద్యాదితి యావత్ * 'స్వతన్త్రః కర్తే' త్యనుశాసనాత్, వ్రజన్తః పురుషం విసృజన్తస్సన్తః - విషయా ఇతి శేషః, మనసః, అతులపరితాపాయ దురన్తసంతాపాయ భవన్తీతి శేషః = అత్యన్తదుఃఖకారిణో భవన్తీత్యర్థః. స్వయం స్వేన కర్త్రా పురుషేణ, త్యక్తాః తుచ్ఛత్వభావనయా విసృష్టాశ్చేత్తర్హి, ఏతే విషయాః, అనన్త మపరిచ్ఛిన్నం శమసుఖం తృష్ణోపశాన్తిసుఖం, పరమానన్దమితి యావత్, విదధతి కుర్వన్తి హి-హి రవధారణే-తదుక్తం—

'యచ్చ కామసుఖం లోకే యచ్చ దివ్యం మహత్సుఖమ్,
తృష్ణాశమసుఖస్యైతే నార్హతష్షోడశీం కళామ్.' ఇతి;

అతోఽనర్థాపాదకవిషయకర్తృకత్యాగాత్పూర్వమేవ స్వయం తత్త్యాగతత్పరేణ భవి తవ్యం శ్రేయస్కామేనేతి భావః. వృత్తం పూర్వవత్.

టీ. విషయాః=శబ్దాదిభోగములు, చిరతరం=బహుకాలము, ఉషిత్వాఅపి=ఉండి యును, అవశ్యం=తప్పక, యాతారః = విడనాడునవి, యత్ = ఎందుచేత, జనః=మను జుఁడు, అమూన్=వీనిని; స్వయం=తనంతట, నత్యజతి=విడువఁడో, (తత్ = అందుచేత) వియోగే=(ఇవితామే) విడనాడుటయందు, కోభేదః=ఏమి భేదము? స్వాతన్త్ర్యాత్=స్వయ ముగనే, వ్రజన్తః సన్తః=వీఁడిపోవునవియై; మనసః = మనస్సునకు; అతులపరితాపాయ = తులలేని దుఃఖముకొఱకు, (వ్యసనమును కలిగించు ననుట) స్వయం = తానుగానే, (పురు షుని)త్యక్తాః=విడివడినవై; ఏతే=ఇవి, అనన్తం=అంతములేని, శమసుఖం = పరమానంద మును, విదధతి హి=యథార్థముగ చేయును.

తా. విషయానుభవములు చిరకాల మున్నను నెప్పటికేని తప్పక విడనాడునవియే. ఇట్టిచోఁ బురుషుఁడు వానిని దానే యేల విడువరాదు? ఎట్లయిన నేమి? ఇదికాక వానియంత నవి విడనాడిపోవునేని మనస్సు కెంతో సంతాపము కలుగును. కావునఁ దానే త్యజించివైచినచో మిక్కిలి మనశ్శాంతిని పొందఁగలఁడు గదా!

చ. ఉరుగతితోడ నేగుఁ దడవుండియు భోగము లట్టివానిఁ దా
నరుఁడు పరిత్యజింపఁడు కొనంగనఁ దద్విరహాంబు భిన్న మే
పురుషునిభోగముల్ విడిచి భూరిమనోవ్యథ లాచరించు నా
పురుషుఁడె భోగముల్ విడిచి పొందు నిరామయశాంతిసౌఖ్యముల్

అవ. బ్రహ్మజ్ఞానులు భోగములను విడనాడఁగలరు. ఇతరులు వదల లేరు:—

శ్లో. బ్రహ్మజ్ఞానవివేకినోఽమలధియః కుర్వన్త్యహో దుష్కరం
యన్ముంచన్త్యుపభోగభాఞ్జ్యపి ధనాన్యేకాన్తతో నిస్పృహాః,
న ప్రాప్తాని పురా న సంప్రతి న చ ప్రాప్తౌ దృఢప్రత్యయో
వాఞ్ఛామాత్రపరిగ్రహాణ్యపి పరం త్యక్తుం న శక్తా వయమ్. 13

వ్యా.— నను కీదృగ్విధాః పురుషా విషయత్యాగసమర్థా ఇత్యాకాఙ్క్షాయాం జ్ఞానిన ఏవ సమర్థా న తు మాదృశా ఇత్యాహ— బ్రహ్మేతి— బ్రహ్మజ్ఞానేన యో - వివేక స్తత్త్వవిచార, స్తేన-నిర్మలా నిష్కళఙ్కా - అసంభావనాదిరహి తేతి యావత్ -సా ధీర్యేషాం తే జ్ఞానవన్త ఇత్యర్థః. దుష్కరం కర్తుమశక్యం; కుర్వన్తి, అహో ఇత్యాశ్చర్యే, కిం తద్దుష్కరమిత్యాహ—యద్యస్మాత్, దుపభోగం భజన్తీత్యుపభోగభాఞ్జి స్రక్చన్దనాదిభోగసాధనత్వే నానుభూయమానాన్యపీత్యర్థః, ధనాని విత్తాని, నిస్పృహా స్సన్తః, ఏకాన్తం నితాన్తతః నిరవశేషమితి యావత్, ముఞ్చన్తి విసృజన్తి, ఇదమేవాతి దుష్కరమత్యన్తాశ్చర్యం చేత్యర్థః. వయమస్తు ద్విధా జ్ఞానినస్తు, పురా పురాతనకాలే న సంప్రాప్తాన్యాధిగతాన్ తత సంప్రతీదానీం వర్తమానకాలేఽపి, ప్రాప్తౌ వా భవిష్యత్కాలలాభేఽపివా, న దృఢప్రత్యయాన్న దృఢవిశ్వాసాన్ - అవిశ్వసనీయానితి యావత్ -కాలత్రయేఽప్యసంభావ్యమానానిత్యర్థః. ని. 'ప్రత్యయోఽధీన శపథ జ్ఞాన విశ్వాస హేతు' ష్వి త్యమరః. కిం తు, వాఞ్ఛామాత్రపరిగ్రహాన్మనోరథమాత్రసంగృహీతాన్ - మనో వ్యాపారమాత్రగోచరీకృతానపీత్యర్థః. అనుభూయమానాం స్తు కిము తేతి భావః. విషయానితి శేషః త్యక్తుం, పరమత్యన్తం, న శక్తా అసమర్థా - అత స్త ఏవ ధన్యా ఇతి భావః. 'శకధృషే' త్యాదినా తుమున్; విషయపరిత్యాగే బ్రహ్మజ్ఞానమేవ ముఖ్యసాధన మతస్తత్సంపాదనేన తత్పరిత్యాగోఽవశ్యం కర్తవ్య ఇతి ఫలితార్థః.

శార్దూలవిక్రీడితమ్.

టీ. బ్రహ్మజ్ఞానవివేకినః = బ్రహ్మజ్ఞానముచే తత్త్వవిచారమును జేయువా రగు, అమలధియః=నిర్మలచిత్తులు, యత్ =ఎందుచేత, ఉపభోగభాఞ్జి అపి=భోగింపఁబడుచున్న దానినైనను, ధనాని=ధనములను, ఏకాన్తతః=సంపూర్ణముగ, నిఃస్పృహాః = నిస్పృహులై, అపేక్ష లేనివారై; ముఞ్చన్తి = విడుతురో; (తత్ =అందుచేత) దుష్కరం= అశక్యమైనదానిని, కుర్వన్తి = చేయుచున్నారు; అహో = ఆశ్చర్యము; పురా = పూర్వము, ప్రాప్తాని న = లభించినవి కావు, సంప్రతి = ఇప్పుడు, న = లేవు, ప్రాప్తౌ=

vedanta.Sangraham

భవిష్యత్తున సిద్ధించుటయందు, దృఢప్రయత్నాః న = గట్టివిశ్వాసము లేదు, వాఞ్ఛామాత్రపరిగ్రహాణి అపి=మనోరథముచే మాత్రమే పట్టుగలవానినైనను, త్యక్తుం = వదలుటకు, వయం=మేము, పరం = అత్యన్తము, శక్తాః న = సమర్థులము కాము.

తా. బ్రహ్మజ్ఞానముచేఁ బరిశుద్ధమగుచిత్తము గలధన్యు లెంత దుష్కరకార్యములనేని చేయఁజాలుదురు. ఇదె భోగోపయుక్తమయినను ధనమును నిస్పృహులై సంపూర్ణముగాఁ బరిత్యజించుచున్నారు గదా! అద్దిరా! మనకన్నలో ఇంతకుము న్నీధనము కలిగియుండలేదు. ఇప్పుడు చేకుఱలేదు. ముందు రాఁబోవు ననెడునమ్మకము లేదు. తలంపులమాత్రమే కలుగున దయ్యు నీధనమును వీడలేకున్నాము.

ఉ. అనఘులు బోధపూర్ణులు మహాత్ములు భోగనిధాన మౌమహా
ధనముఁ బరిత్యజింతురు గతస్పృహులై పరమాద్భుతంబుగా
మునుపును బొందకిప్పుడును ముట్టక యింకనుఁ జెందలేక నె
మ్మనమునఁదోఁచుభోగములమానఁగఁజాలము మే మొకింతయున్.

శ్లో. ధన్యానాం గిరికందరేషు వసతాం జ్యోతిః పరం ధ్యాయతా
మానన్దాశ్రుజలం పిబన్తి శకునా నిశ్శఙ్కమఙ్కేశయాః,
అస్మాకం తు మనోరథోపరచితప్రాసాదవాపీతట
క్రీడాకాననకేళికౌతుకజుషామాయుః పరం క్షీయతే. 14

వ్యా.—ఉక్తమేవార్థం భఙ్గ్యన్తరేణాహ—ధన్యానామితి.—గిరికన్దరేషు గిరిగహ్వరేషు-ని. 'దరీ తు కన్దరో వా స్త్రీ' త్యమరః. వసతాం వివిక్తతయా వర్తమానానాం - 'వివిక్తసేవీ లఘ్వాశీ' తి వచనా దితి భావః. తథా, పరం జ్యోతిః పరం బ్రహ్మ. ధ్యాయతాం, ధన్యానాం పుణ్యశాలినాం - ని. 'సుకృతీ పుణ్యవాన్ ధన్య' ఇత్యమరః. ఆనన్దేనయే-అశ్రుకణాః బాష్పబిన్దవః-తాన్, నిశ్శఙ్కం తేషాం తపః ప్రశాన్తత్వాన్నిర్భయం యథా తథా, అఙ్కే * శేరత ఇత్యఙ్కేశయాః ఉత్సఙ్గవర్తినః* 'అధికరణే శేతే రి' త్యచ్ప్రత్యయః, శకునాః పక్షిణః, పిబన్తి, కింతు, మనోరథేన వాఞ్ఛామాత్రే - ణోపరచితాః యాః - ప్రాసాదేషు - హర్మ్యేషు - వాపీతటేష్వల్పసరస్తీరేషు - క్రీడాకాననేషూద్యానేషు చ - కేళయో విహారా - స్తాసు - కౌతుకజుషామౌత్సుక్యభాజా - మస్మాక, మాయుః పరమ్ ఆయురేవ, క్షీయతే నశ్యతి - దుర్లభవిషయచిన్తాతత్పరైః వృథా కాలో యాపితః-న తు తత్ బ్రహ్మజ్ఞానం సంపాదితమ్ -, అతో వయమపి తథా న ధన్యా ఇతి భావః. వృత్తముక్తమ్.

vedanta.Sangraham

టీ. గిరికన్దరేషు=కొండగుహాలలో, వసతాం = నివసించుచు, పరంజ్యోతిః = పరబ్రహ్మమును, ధ్యాయతాం=ధ్యానించుచుండు, ధన్యానాం=పుణ్యశాలురయొక్క, ఆనన్ద అశ్రుజలం = ఆనందబాష్పములను, నిశ్శంకం = జంకులేక, అఙ్కేశయాః = తొడలపై నెక్కిన, శకునాః=పక్షులు, పిబంతి=త్రాగుచున్నవి, అస్మాకం తు=మాకన్ననో, మనో... జుషాం-మనోరథ=వాఞ్ఛలమాత్రముననే, ఉపరచిత = నిర్మింపఁబడిన, ప్రాసాద=మేడలందును, వాపీతట=దిగుడుబావుల గట్టులయందును, క్రీడాకానన = విహారయోగ్యములగు వనములయందును, కేళి = విలాసములయందలి, కౌతుకజుషాం = కుతూహలమును పొంది యుండఁగా, ఆయుః పరం = ఆయుష్యమే, క్షీయతే = తుదిముట్టుచున్నది.

తా. కొండగుహాలందు వసించి నిరంతరముఁ బరబ్రహ్మచింతనము కావించు ధన్యాత్ములకన్నులనుండి తొఁరఁగునానందబాష్పములను, దొడలకయి నెక్కి పక్షులు త్రావుచుండును. కోరికలపై, గోరికలతో మనముననే మేడలు, దిగుడుబావులు, పూఁదోఁటలు నిర్మించుకొని వానివిలాసములకై యువ్విళ్లూరు మనయాయుష్య మిట్లు తుదముట్టుచుండును.

చ. గిరిగుహాలఁ వసించి వృషకేతనచింతన మాచరించుస
త్పురుషులసమ్మదాశ్రుకణపుంజముఁ గ్రోలుచు నంకశయ్యలం
దిరవుగ నుండుఁ బక్షులు సమిద్ధమనఃకృతసౌధవాపికా
వనవనకేళిశీలు రగుఁవారల కాయువె విక్షతం బగున్.

అవ. విషయభోగాభిలాష నిర్విణ్ణునిసైతము విడువదు.—

శ్లో. భిక్షాఽశనం తదపి నీరస మేకవారం
శయ్యా చ భూః పరిజనో నిజదేహమాత్రమ్,
వస్త్రం సుజీర్ణ శతఖణ్డమయీ చ కన్థా
హాహా ! తథాఽపి విషయాన్న జహాతి చేతః. 15

వ్యా.—అథ కస్యచిద్విషయాభిభూతస్య నిర్వేదనవచనమభినీయాహ—భిక్షాశనమితి —భిక్షా భైక్షమిత్యర్థః, అశన మాహారః, తదపి భిక్షాన్నాశనమపి, నీరసం మధురామ్లాదిరసహీనం, తదప్యేకవారం - న తు ద్విత్రివారమిత్యర్థః, శయ్యా శయనీయం చ, భూః - సాఽప్యాస్తరణాదిరహితేతి భావః, పరిజనః, సేవకజనః, నిజదేహమాత్రం స్వస్య స్వయమేవ పరిజనో న తు కశ్చిదన్యోఽస్తీత్యర్థః, వస్త్ర మాచ్ఛాదనం చ, విశీర్ణా శత ఖణ్డమయీ విశేషేణ జీర్ణాఽనేక చీవరశకలనిర్మితా, కన్థా, తథాఽపి ఈదృక్కష్టదశాయామపి, విషయాః భోగవాఞ్ఛాః, న పరిత్యజన్తి న విస్మ

vedanta.Sangraham

జన్తి-మామితి శేషః, హాహేతి విషాదవిస్మయాతిశయాభినివేదనార్థాద్విరుక్తిః, పాపిష్ఠా ఇమే విషయాః హతమేవ ఘ్నన్తీతి భావః.

అత్ర విషయపరిత్యాగకారణసామగ్ర్యాం సత్యాం కార్యానుదయా ద్విశేషోక్తిరలంకారః. 'తత్సామగ్ర్య మనుత్పత్తిర్విశేషోక్తి ర్నిగద్యత' ఇతి లక్షణాత్.

వసన్తతిలకావృత్తమ్.

టీ. అశనం=అన్నము, భిక్షా=ఇంటింటికి దిరిగి యాచించి తెచ్చుకొనినది, తదపి = అదియును, నీరసం=నిస్సారమైనది (తీపు, పులుసు మొదలగు రసములేవియు కలియనిది)-అదియును-ఏకవారం=ఒక్కపూటయే, శయ్యాచ=పడకయు, భూః = రిత్తనేల, పరిజనః = పరివారము, నిజదేహమాత్రం = తనశరీరముమాత్రమే. వస్త్రంచ=కట్టుబట్టయు, సుజీర్ణ... మయీ-సుజీర్ణ = మిక్కిలి చినిఁగిపోయిన, శతఖణ్డమయీ = నూఱుప్రేలికలతోఁగూడిన. కన్థా=బొంత, తథాపి=అటులైనను, హాహా=అద్దిరా! చేతః = మనస్సు, విషయాత్ = విషయేచ్ఛలను (అందుండి), న జహాతి = మరలదు.

తా. భిక్షమే యాహారము, అదియు నిస్సారమయినది; అందును నొక్కపూఁటయే. వట్టి నేలయే సెజ్జ. తనశరీరమేతక్క మఱొక పరివారములేదు. చినిఁగిపోయిన ప్రాఁతప్రేలికలతోఁ గూర్చినబొంతయే కట్టుబట్ట. అద్దిరా ! అట్లయినను విషయేచ్ఛలనుండి మనసు మరల కున్నది గదా !

చ. నిరతముఁ దిండి బిచ్చ మగుఁ నీరస మద్దియు నొక్కపూఁటయే
ధరణితలంబు సెజ్జ సతతంబును దోడు శరీరమాత్రమే
చిరుఁగులచీరతునకగమిచేత నమర్చినబొంత పుట్ట మీ
కరణి మెలంగినన్ విషయకాంక్ష లొకింతయుఁ బాయవక్కటా !

అవ. పురుషులకు విరక్తిపుట్టించుటకైన స్త్రీదూషణ.—

శ్లో. స్తనౌ మాంసగ్రన్థీ కనకకలశావిత్యుపమితౌ
ముఖం శ్లేష్మాగారం తదపి చ శశాఙ్కేన తులితమ్,
స్రవన్మూత్రక్లిన్నం కరివరశిరస్స్పర్ధి జఘనం
ముహుర్నిన్ద్యం రూపం కవిజనవిశేషైర్గురు కృతమ్. 16

వ్యా.—అథ విషయాణాం కామినీప్రాధాన్యాత్తద్దూషణాభావే తత్పరిత్యాగో న సుకర ఇతి మనసి నిధాయ తాం దూషయతి - స్తనావితి.—స్తనౌ కుచౌ, మాంసగ్రన్థీ మాంసపిణ్డౌ, తథాఽపి, కనకకలశౌ అనర్ఘ్యహిరణ్మయకుమ్భౌ, విత్యుపమితౌ, [illegible] మావిషయాకృతౌ-కనకకలశకల్పత్వేనోపవర్ణితావిత్యర్థః. ముఖం వక్త్రం తు, శ్లేష్మాగారం

Vedanta.Sangraham

కఫ లాలా దన్తమలాది స్థానం, తదపి చ; శశాఙ్కేన సుధారసమయేన చన్ద్రేణ, తులితం సమీకృతం - తత్తుల్యత్వేనోపవర్ణితమిత్యర్థః. * అత్ర తులితశబ్దస్య సాదృశ్యవాచిత్వా త్తద్యోగేఽపి న * 'తుల్యార్థై రతులోపమాభ్యా' మితి తృతీయాప్రతిషేధః - అత్ర సూత్రే సదృశవాచిన ఏవ గ్రహణాదితి, జఘనం కటి పురోభాగస్తని. 'పశ్చాన్నితమ్బః స్త్రీకట్యాః క్లీబే తు జఘనం పుర' ఇత్యమరః, స్రవతా మదనసదనద్వారాభావాద్ద్రవతా-మూత్రేణ-క్లిన్నమార్ద్రమ్ - అపవిత్రమిత్యర్థః, తదపి, కరివరశిరఃస్పర్థి మదజలపరిప్లుతి శ్లాఘ్యగజేన్ద్రకుమ్భస్థలసదృశమిత్యుపవర్ణితమితి భావః, అతః, ముహుః పౌనఃపున్యేన, నిన్ద్యం గ్రన్థ్యాద్యాకారేణ జుగుప్స్యం, రూపం స్తనాద్యవయవస్వరూపం - కామిన్యా ఇతిశేషః, కవిజనవిశేషైః తత్తద్విద్విశేషకల్పనాచతురకవీశ్వరైః; గురు కృతం కనకకలశాది సాదృశ్యవర్ణనేన శ్రేష్ఠం, కృతం, కవిజనవాఙ్మాత్రసారమేవై తద్రూపం న తు స్వతస్సిద్ధ సారవదితి భావః. అత్ర మాంసగ్రన్థిత్వేన స్తనయోర్మర్దనానర్హత్వం, శ్లేష్మాగారత్వేన ముఖస్య చుమ్బనాద్యయోగ్యత్వం, స్రవన్మూత్రక్లిన్నత్వేన జఘనస్య హేయతయా సంభోగాపాత్రత్వం చ, సూచితమ్. ఏతత్కృత ఏవ కామినీనాం సంభోగాస్పదత్వేనాభి మతత్వమ్ - ఇదమేవేత్థం జుగుప్సితత్వేన దూషితం చేత్తర్హి కిమన్యత్కామిన్యాం భోగ యోగ్యమస్తీతి శ్లోకతాత్పర్యమ్ - తదుక్తమ్...

'హాసోఽస్థిసందర్శనమక్షియుగ్మమత్యుజ్జ్వలం తత్కలుషం వసాయాః,
స్తనౌ చ పీనౌ పిశితాస్రపిణ్డౌ స్థానాన్తరే కిం నరకో న యోషిత్?' ఇతి.

శిఖరిణీ.

అవ. విషయములకుఁ గారణభూతులు స్త్రీలు. వారిని దూషించినగాని పురుషులను వైరాగ్యము పొడమ నేరదు:—

టీ. కవిజనవిశేషైః=(కల్పనాచతురులగు)కొందఱుకవులచే, మాంసగ్రన్థీ=మాంసపు ముద్దలగు, స్తనౌ=చన్నులను, కనక కలశౌ = బంగరుకుండలు, ఇతి = అని, ఉపమితౌ = పోల్పఁబడినవి, శ్లేష్మ ఆగారం=కఫమునకు నెలవగు; ముఖం=మొగము, శశాఙ్కేన=చందురునితో, తులితం = పోల్పఁబడినది, స్రవ...క్లిన్నం-స్రవత్ = ద్రవించుచున్న, మూత్ర = మూత్రముచే, క్లిన్నం = తడిసిన, జఘనం = కటిప్రదేశము, కరివర శిరః = శ్రేష్ఠమగు నేనుఁగుయొక్క కుంభస్థలముతో, స్పర్ధి=ఈసుగలిగియున్నది, (అని యిట్లు), ముహుః = పలుమాఱు, నిన్ద్యంరూపం = ఏవగింపురూపు, గురు=శ్రేష్ఠముగా, కృతమ్ = చేయఁబడినది. (వర్ణింపఁబడినది.)

తా. మాంసపుముద్ద లైన స్తనములను బంగరుకుండ లనియుఁ, గఫమునకు నెలవగు మొగములు జంద్రబింబ మనియు, మూత్రావసిక్త

Vedanta Sangraham

మగుజఘనస్థలమును నేనుంగు కుంభస్థల మనియు నీవిధముగా సేవగింపఁ దగిన కామినీరూపమును గొందఱు కవులు పెద్దచేసి పొగడుదురు.

చ. స్తనములు మాంసపిండములు ౕ చక్కనిబంగరుకుండలంచు నా
ననము కపాలయంబు తుహినద్యుతితుల్యమటంచు మూత్రభా
జనజఘనస్థలంబు కరిౕచారుశిరస్సమ మంచుఁ గామినీ
జనమలినాంగముల్ సుకవిౕచాతురి వర్ణన కెక్కె నిమ్మహిన్.

శ్లో. ఏకో రాగిషు రాజతే ప్రియతమాదేహార్ధధారీ హరో
నీరాగేషు జనో విముక్తలలనాసఙ్గో న యస్మాత్పరః,
దుర్వారస్మరబాణపన్నగవిషవ్యావిద్ధముగ్ధో జన
శ్శేషః కామవిడంబితాన్న విషయాన్ భోక్తుం న మోక్తుం క్షమః.

వ్యా.—అథైకః పరమేశ్వర ఏవైకాన్తతోఽనురక్తో విరక్తశ్చ అన్యస్తు తథాఽననురక్తత్వా దవిరక్తత్వాచ్చ పరిక్లిష్ట ఏవేత్యాహ—ఏక ఇతి—ప్రియతమాయాః పార్వత్యాః-దేహస్య శరీరస్య-అర్ధం-అర్ధభాగమ్ *‘అర్ధం నపుంసక మి’ తి సమాసః-తద్ధరతీతి తథోక్తః - మహాకాముకతయా క్షణమాత్రవిశ్లేషస్యాప్యసహిష్ణుత్వాన్నిజదేహవామార్ధపరిక్లప్తప్రియతమ ఇత్యర్థః - వామార్ధధారీతి చ పాఠః, ఏక ఏవ హరో, రాగిష్వనురక్తేషు - కాముకేష్విత్యర్థః రాజతే అప్రతినిధిత్వేన ప్రకాశతే-తాదృశకాముకాన్తరస్యానుపలభ్యమానత్వాదితి భావః, తథా, నీరాగేషు విరక్తేష్వపి, విముక్తస్త్యక్తో - లలనాసఙ్గో యోషిదాసక్తి - ‘ర్యేన స తథోక్తో, జనః వైరాగ్యపురుషో, యస్మాద్ధరాత్, పరోఽన్యో, నాస్తి - తపశ్చరణసమయే మదనదహనాదినా తాదృగ్వైరాగ్యప్రకటనాత్తథావిధవిరక్తో న కశ్చిదస్తీత్యర్థః, కింతు, దుర్వారాః నివారయితుమశక్యాః - స్మరబాణా ఏవ - పన్నగాస్సర్పా-స్తేషాం విషేణ గరళేన-తత్సదృశేన వ్యామోహేన చ - వ్యావిద్ధో వ్యాక్షిప్తః - అత ఏవ-ముగ్ధో మూఢో నిశ్చేష్టశ్చ శేషః అవశిష్టః, జనః, కామేన మన్మథేన హేతునా-విడమ్బితాననుకృతాన్-స్వీకృతానితి యావత్; విషయాన్ స్త్రీసంభోగాదీన్, భోక్తుమనుభవితుం వా, మోక్తుం త్యక్తుం వా, న క్షమః తాదృగనురాగ విరాగోత్కర్షాభావా త్తథావిధభోగత్యాగయో రసమర్థ ఇత్యర్థః: కర్తు మకర్తు మన్యథా కర్తుం సమర్థః పరమేశ్వర ఏక ఏవానురక్తేషు విరక్తేషు చ పరాం కాష్ఠాం ప్రాప్త, స్తదన్యస్సర్వోఽప్యుభయ భ్రష్ట ఏవేతి భావః, స్మరబాణపన్నగేత్యత్ర రూపకాలంకారః. శార్దూలవిక్రీడితమ్.

టీ. నీరాగేషు=విరాగులయందు, విముక్తలలనాసఙ్గః - విముక్త = విడువఁబడిన, లలనా=జవ్వనితోడి, సఙ్గః=తగులాటముగలవాఁడైన, జనః=పురుషుఁడు యస్మాత్ = ఏ మహేశ్వరునికంటె, పరః=అధికుఁడు, న=లేఁడో, ప్రియ...ధారీ-ప్రియతమా=ప్రియురాలియొక్క, (పార్వతియొక్క), దేహ=శరీరముయొక్క, అర్ధ=సగమును, ధారీ=ధరించువాఁడైన, హరః=ఆశివుఁడు, ఏకఏవ=ఒక్కఁడే, రాగిషు=కాముకులయందు, రాజతే=ప్రకాశించుచున్నాఁడు, శేషఃజనః (తు)=శేషించినజనుఁడు అన్ననో,దుర్వార...ముగ్ధః- దుర్వార=వారింపశక్యముకాని, స్మరబాణ = మన్మథబాణములను, పన్నగ = పాములయొక్క, విష=విషముచేతను, వ్యావిద్ధ=కొట్టఁబడి; ముగ్ధః = మూర్ఛితుఁడై, కామవిడంబితాన్ =మోసముగా చేయఁబడిన, విషయాన్ =స్త్రీసంభోగాదులను, భోక్తుం = అనుభవించుటకును, మోక్తుం వా=వీడుటకును, క్షమః న=సమర్థుఁడు కాఁడు.

తా. తనయఱమేను నెచ్చెలికర్పించిన హరుఁడొక్కఁడే కాముకులలోఁ దొలుత నెన్నఁదగినవాఁడు. మన్మథుని నిర్దహించి స్త్రీసంగవిరహితుఁడై నెగడిన యాహరుని కంటె విరాగి మఱి యెవ్వఁడు గలఁడు? చెఱకువిలుతునితూపులపోటు లనెడుపాముకాటులచే మైమఱపుఁజెందు తక్కినజను లట్లు విషయోపభోగములను బడయ లేరు. విడువను లేరు.

చ. కాముకులందు మేసగముఁ గాంతకు నిచ్చెను శంకరుండె ని
ష్కాములలోనఁ బంచశరశాసనుకన్నఁ బరుండుఁ గల్గఁడు
ద్దామమనోజబాణవిషదగ్ధులు తక్కినమూఢు లోపరే
సీముల భామినీసుఖముఁ జేరి భుజింపఁ బరిత్యజింపఁగన్.

అవ. విషయములు దుష్టములని యెఱింగియు, వానిని వదలమి యాశ్చర్యము:—

శ్లో. అజానన్దాహాత్మ్యం పతతు శలభో దీపదహనే
స మీనోఽప్యజ్ఞానాద్బడిశయుతమశ్నాతు పిశితమ్,
విజానన్తోఽప్యేతే వయమిహ విపజ్జాలజటిలా
న్న ముఞ్చామః కామానహహ గహనో మోహమహిమా. 18

వ్యా.—అథ విషయదోషపరిజ్ఞానేఽప్యత్యాగే కారణమాహ—అజానన్నితి.- శలభః పతఙ్గః, దహ్యతే అనేనేతి దాహః *కరణే ఘఞ్ - తస్య ఆత్మనః స్వభావస్య భావో దాహాత్మ్యం భస్మీకరణస్వాభావ్యమిత్యర్థః. ని. 'ఆత్మా దేహే ధృతౌ జీవే స్వభావే పరమాత్మని' నీతి విశ్వః. అజానన్ అనవబుధ్యన్, తీవ్రదహనే జాజ్వల్యమానాగ్నౌ, పతతు ప్రవిశతు - ప్రవిశ్య భస్మీభవత్విత్యర్థః. * సంభావనాయాం

Vedanta. Sangraham

లోట్, తథా, స ప్రసిద్ధో, మీనో మత్స్యోఽపి అజ్ఞానాదాత్మవినాశకారణమేతదిత్యవివేకాత్, బడిశయుతం మత్స్యవేధనసందానితమ్ - అయోమయవక్రకణ్టకాగ్రస్యూతమిత్యర్థః, పిశితం మాంస, మశ్నాతు భక్షయతు-ఆమిషలోభాత్కణ్టకగిళనేన గళనిరోధాత్సోఽపి మ్రియతామిత్యర్థః - నాత్రానయోరపరాధః-నాజ్ఞానమపరాధ్యతి-'పతఙ్గమాతఙ్గకురఙ్గభృఙ్గమీనా హతాః పఞ్చభిరేణ పఞ్చ' 'తిచన్యాయాదితి భావః-ని. 'బడిశం మత్స్యవేధనం' - 'పిశితం తరసం మాంస' మితిచామరః, కిం త్వివహాస్మిన్ లోకే, విజానన్తోఽపి వినిపాతహేతవ ఇతి వివేకవన్తోఽ, ప్యేతే వయం, విపజ్జాలైరాపత్పరమ్పరాభి-ర్జటిలాన్ గ్రథితాన్ - ఉపద్రవహేతూనపీత్యర్థః. * పచాదిపత్వాన్న, త్వర్థీయే లచ్ప్రత్యయః, కామాన్విషయాన్, న్న ముఞ్చామో న త్యజామః-విషయస్వరూపపరిజ్ఞానేఽప్యముఞ్చతామస్మాకమేక ఏవాపరాధ ఇతి భావః * 'శే ముచాదీనా మి'తి నుమాగమః విచార్యమాణే నాస్మాకమప్యపరాధః-ప్రబలతరకారణసద్భావాదిత్యాహ— మోహస్య అజ్ఞానస్య, మహిమా మాహాత్మ్యం, గహనో దుర్విజ్ఞేయః-అఘటనఘటనాపటుతరావిద్యావిలాసమహిమ్నా లోకే జనః అవిహితమపి కరోతి-అతో నాస్మాకమపరాధ ఇతి భావః. శిఖరిణీవృత్తమ్.

టీ. శలభః=మిడుత, దాహాత్మ్యం = దహించు స్వభావముగలదియనుటచు, అజానన్ =ఎఱుంగక, దీపదహనే=దీపపునిప్పునందు, పతతు = పడనిమ్ము, సః మీనఅపి = చేపయును, అజ్ఞానాత్ = తెలివిలేమివలన, బడిశయుతం = గాలముతోఁగూడుకొనిన, పిశితం= మాంసమును, అశ్నాతు = తిననిమ్ము, ఇహ— ఈలోకమున, ఏతేవయం = ఈమనము, విజానన్తః అపి = వివేకవంతులమయ్యును, విపత్ జాలజటిలాన్ = ఆపత్పరంపరతో దట్టమైన, కామాన్ = విషయములను, న ముఞ్చామః = వదలలేకయున్నాము, మోహమహిమా=అజ్ఞానముయొక్క మాహాత్మ్యము, అహహ=అత్యాశ్చర్యము, గహనః=ఊహింపనలవికానిది.

తా. తగులఁ బెట్టునని యెఱుఁగమిచే మిడుత దీపపుమొగ్గపైఁ బడును. తెలియక పోవుటచేఁ జేప గాలమున నున్న యెరను దినును. ఈ మనమన్ననో కుప్ప తెప్పలుగా నాపదలు కలవని యెఱిఁగియుండియు విషయేచ్ఛలను మానలేకున్నాము. అజ్ఞానమాహాత్మ్య మెట్టిదో గదా!

చ. తెలియక నాశహేతువగుతీవ్రతరానలకీలలోపలన్
శలభము చొచ్చుఁగాక మతిచాలక మీనము గాలపుంగొనం

Vedanta-Sangraham

గలపిశితంబు లా మెసఁగుం గాక యెటెంగియు మేము దుఃఖదో
హాలవనితా సుఖంబు విడనాడము మోహమహత్త్వమెట్టిదో.

అవ. రోగప్రతిక్రియలను జనులు భోగములని భ్రమపడుచున్నారు.—

శ్లో. తృషా శుష్యత్యాస్యే పిబతి సలిలం శీతమధురం
క్షుధార్తశ్శాల్యన్నం కబళయతి మాంసాదికలితమ్,
ప్రదీప్తే కామాగ్నౌ సుదృఢతరమాలిఙ్గతి వధూం
ప్రతీకారం వ్యాధేస్సుఖ మితి విపర్యస్యతి జనః. 19

వ్యా—అజ్ఞానమహిమ్నైవ సుఖాభావేప్యన్నపానాదివిషయేషు సుఖబుద్ధిం కరోతీత్యాహ—తృషేతి.—తృషా తృష్ణయా, ఆస్యే వక్త్రే, శుష్యతి శోషం ప్రాప్నోతి సతి, శీతం చ తన్మధురం చేతి విశేషణయోరపి మిథో విశేషణవిశేష్యభావవివక్షాయాం* 'విశేషణం విశేష్యేణ బహుళ మి'తి సమాసః-శైత్యగుణయుక్తం సంతాపహారం చేత్యర్థః- 'శీతలీక్రియతే తాపో యేన తన్మధురం స్మృత' మితి లక్షణాత్ - యద్వా-మధురం శర్కరాపానకవన్మాధుర్యసంయుక్తం - సలిల ముదకం-పిబతి, తథా, క్షుధార్తః బుభుక్షా పీడితస్సన్, మాంసాదినా మాంసఘృతపయో దధ్యాదివ్యఞ్జనద్రవ్యేణేత్యర్థః - కలితం రుచిరం స్వాదూకృతమిత్యర్థః,* కలిః కామధేనుః, శాల్యన్నం. కబళయతి భుఙ్క్తే, తథా కామాగ్నౌ మదనదహనే, ప్రదీప్తే ప్రజ్వలితే సతి - మన్మథోద్రేకే సతీత్యర్థః, సుదృఢతరమతిగాఢం, వధూం స్త్రియ, మాలిఙ్గత్యాశ్లిష్యతి, అతః, వ్యాధేః క్షుత్తృష్ణాది రూపామయస్య, ప్రతీకారం తదుపశాన్తికరాన్నపానాలిఙ్గనరూపౌషధసేవనరూపప్రతి క్రియామిత్యర్థః, సుఖం భోగ ఇతి, జనో, విపర్యస్యతి విపర్యస్తబుద్ధిం ప్రాప్నోతి-న తు తత్త్వం జానాతీత్యర్థః, అలస్మింస్తద్గ్రహో విపర్యాసః, అయం చ అజ్ఞానదుర్విలాస ఏవేతి భావః.

టీ. తృషా=దాహముచే, ఆస్యే=నోరు, శుష్యతిసతి=ఎండుచుండ, శీతమధురం = చల్లని తియ్యని, సలిలం=నీటిని, పిబతి=త్రాగుచున్నది. క్షుధార్తః సన్=ఆఁకలిచేఁ బీడింపఁ బడినవాఁడై, మాంస ఆదికలితం = మాంసము మొదలగువానిచేఁ గూడిన, శాల్యన్నం = వరియన్నమును, కబళయతి = భుజించును, కామాగ్నౌ = మన్మథాగ్ని, ప్రదీప్తేసతి = ప్రజ్వలింపఁగా, సుదృఢతరం=అతిగాఢముగా, వధూం=జవరాలిని, ఆలిఙ్గతి = కౌఁగిలించు కొనును, వ్యాధేః=(క్షుత్పిపాసాదిరూపములతోడి) రోగముయొక్క, ప్రతీకారం = ఉపశాంతిని-మందును-సుఖమ్ ఇతి=భోగము అని, జనః=మనుష్యుఁడు, విపర్యస్యతి=పొరఁబడుచున్నాఁడు.

తా. దప్పిచే నోరెండినప్పుడు చల్లనిమంచినీరు త్రావును. ఆఁకొన్నప్పుడు మాంసాదులతో శాల్యన్న మారగించును. మరులురేఁగినప్పుడు జవరాలిని బిగ్గకవుంగిలించుకొనును. ఇఁక వీనినెల్ల సౌఖ్య మని తలంచుచున్నాఁడు.

ఉ. శీతలవారిఁ ద్రావు వడఁ జెందినవాఁడు క్షుధార్తుఁ డిష్టమృ
ష్టాతతభక్ష్యమాంసకలితాన్నము సాపడు మన్మథాగ్నితా
పాతురుఁ డైనవాఁడు జవరాలిఁ గవుంగిటిలోనఁ జేర్చు నీ
రీతిని రోగశాంతికరసత్కృత్యము భోగ మనంగఁ జెల్లునే.

శ్లో. తుఙ్గం వేశ్మ సుతాస్సతామభిమతాస్సఙ్ఖ్యాతిగాస్సంపదః
కళ్యాణీ దయితా వయశ్చ నవమిత్యజ్ఞానమూఢో జనః,
మత్వా విశ్వమనశ్వరం నివిశతే సంసారకారాగృహే
సందృశ్య క్షణభఙ్గురం తదఖిలం ధన్యస్తు సన్న్యస్యతి. 20

వ్యా.—ఏవం తావదజ్ఞో జనస్సంసారవిషయాసక్త్యా బద్ధో భవతి - జ్ఞానీ తు సర్వసఙ్గం పరిత్యజ్య కృతకృత్యో భవతీతి నిగమయతి—తుఙ్గమితి.—వేశ్మ ప్రాసాదాది, తుఙ్గమున్నతం, సుతాః పుత్రాస్సతాం సాధూనాం-విదుషామ్, అభిమతా ఇష్టాస్సంప్రాప్తవిద్యావినయాదిగుణా ఇత్యర్థః, * 'మతిబుద్ధీ' త్యాదినా వర్తమానార్థే క్తః- అత ఏవ * 'క్తస్య చ వర్తమాన ఇతి షష్ఠీ - ప్రతిపదవిధానా షష్ఠీ న సమస్యత ఇతి వక్తవ్య మితి సమాసనిషేధః. సంపదః ధనధాన్యాదిద్రవ్యసమృద్ధయః, సంఖ్యాతిగాః అసంఖ్యేయాః-అపరిమితా ఇత్యర్థః. దయితా ప్రియతమా - కల్యాణీ అనుకూలాదిగుణసంపన్నత్వాచ్ఛోభనా. తదుక్తమ్.—

'అనుకూలాం విమలాఙ్గీం కులజాం కుశలాం సుశీలసంపన్నామ్,

పఞ్చలకారాం భార్యాం పురుషః పుణ్యోదయాల్లభతే.'

వయశ్చ, నవం నూతనం - యౌవనమిత్యర్థః. ని. 'వయః పక్షిణి బాల్యాదా' విత్యమరః. ఇత్యేవ, మజ్ఞానేన మోహేన-మూఢో వివేకశూన్యో, జనః, విశ్వం గృహాపత్యవిత్తదారాదిప్రపఞ్చమ్, అనశ్వరం శాశ్వతం, మత్వా ఆలోచ్య, సంసార ఏవ కారాగృహం బన్దిగృహం-తత్ర, నివిశతే ప్రవిశతి - తదాసక్తో భవతీత్యర్థః.-న తు తస్యానర్థమూలత్వం జానాతీతి భావః *'నేర్విశ' ఇత్యాత్మనేపదమ్. అతిసంకటతయా పరమనిర్బన్ధహేతుత్వా

Vedanta.Sangraham

త్సంసారస్య కారాగృహత్వరూపణం. ని. 'కారా స్యాద్బన్ధనాలయ' ఇత్యమరః. ధన్యస్తు జ్ఞానీ-తు శబ్దః పూర్వస్మాద్వైలక్షణ్యం ద్యోతయతి, తదేవాహ—తదఖిలం వేశ్మాద్యశేష ప్రపఞ్చం, క్షణభఙ్గురమశాశ్వతం, సందృశ్య సమ్యగాలోక్య * సంపూర్వాద్దృశేః క్త్వా ల్యబాదేశః, సన్న్యస్యతి-న తత్రాసక్తో భవతి-కిం తు విరక్తో భవతీతి భావః; అతః జ్ఞానేన సర్వానర్థమూలమజ్ఞానం నిరస్య కృతకృత్యేన భవితవ్యమితి తాత్పర్యమ్.

శార్దూలవిక్రీడితమ్.

టీ. తుఙ్గం=ఎత్తైన, వేశ్మ=ఇల్లు, సతాం = సత్పురుషులకు, అభిమతాః=ఇష్టులగు, సుతాః=పుత్రులు, సఙ్ఖ్యఅతిగాః=లెక్కకుమించిన, సంపదః=ధనధాన్యాది ద్రవ్య సమృద్ధి, కల్యాణీ=అనుకూలాది సంపన్నత్వముగల, దయితా=ఇల్లాలును, నవం వయః=నిండుయౌవనము, ఇతి=అను, విశ్వం=సమస్తమును, అజ్ఞానమూఢః=మోహముచే వివేకశూన్యుఁడగు, జనః=మనుష్యుఁడు, అనశ్వరం = శాశ్వతమని, సంసారకారాగృహే=సంసారమను చెఱసాలలో, నివిశతే = ప్రవేశించును - చిక్కుపడును; ధన్యః తు = ధన్యాత్ముఁడు, తత్ అఖిలం=దానినంతయు, క్షణభంగురం=నిమిషములో నశించునదిగా (అశాశ్వతమైన దని), సందృశ్య=ఎఱిఁగి, సన్న్యస్యతి=వదలును.

తా. మేడ చాల పెద్దది, కొడుకు లడకువ గలవారు, సంపదలు మితిలేనివి, ఇల్లాలు మనసుమెచ్చినది. వయస్సు నిండుజవ్వనము. ఇట్లని యజ్ఞానము గలమనుజుఁడు మోహపడి విశ్వమెల్ల శాశ్వత మని తలఁచి సంసార మనుచెఱసాలలోఁ జిక్కువడును. ధన్యులగువా రిది యెల్ల క్షణభంగుర మని తృణీకరించి సన్న్యసించుచున్నారు.

చ. పొడవులు మాడువుల్ ఘనులుఁపుత్త్రులు పెక్కులు రమ్యసంపదల్
పడఁతుక చారుశీల యెలఁప్రాయ మటంచు సరుండు మూఢుఁడై
కడు జగ మెల్ల శాశ్వతముఁగాఁ గొని సంసృతిబందిలోపలం
బడు నిది మాయయంచు మతిమంతుఁడు దా విడుచున్నమస్తమున్.

ఇది వైరాగ్యశతకమునందు విషయపరిత్యాగవిడమ్బన మను

ద్వితీయదశకము.

—॰ యాచ్ఞాదైన్యదూషణము ॰—

శ్లో. దీనా దీనముఖైస్సదైవ శిశుకై రాకృష్టజీర్ణామ్బరా
క్రోశద్భిః క్షుధితై ర్నిరన్నవిధురా గృహ్యా న చేద్గేహినీ,

యాఞ్చాభఙ్గభయేన గద్గదగళత్రుట్యద్విలీనాక్షరం
కో దేహీతి వదేత్స్వదగ్ధజఠరస్యార్థే మనస్వీ పుమాన్. 21

వ్యా.—అథ యాఞ్చాదైన్యదూషణమారభతే - అత్ర అభిప్రాయః విషయాణాం యాఞ్చాదైన్యప్రయోజకత్వాద్విషయపరిత్యాగవిడమ్బనానన్తర్యేణైతత్ప్రయోజ్య యాఞ్చాజనితదైన్యమపి దూషణీయమేవేతి. అతస్తత్ప్రసఙ్గానన్తరమేతద్దూషయితుమారభతే-దీనేత్యాదిశ్లోకదశకేన—దీనా దీనముఖైరితి.—దీనా దరిద్రా, అత ఏవ, దీనాని శోభాహీనాని ముఖాని యేషాం తైః, కుతః, క్రోశద్భిః రుదద్భిః, తత్కృతః, క్షుధితైః సంజాతక్షుద్భిః-బుభుక్షితైరిత్యర్థః. క్షుధాశబ్దోఽప్యాబన్తస్తస్మాత్ * 'తదస్య సంజాతం తారకాదిభ్య ఇతచ్' ఇతీతచ్ప్రత్యయః-తారకాదిరాకృతిగణః-క్షుధితి ధకారాన్తపక్షే తు-క్షుధం ప్రాప్తైః క్షుధితైః క్షుధాతురైః * కర్తరి క్తః * 'వసతి క్షుధోరిడి'తీడాగమః, శిశుకైరత్యన్తబాలకైః * అల్పార్థే కప్రత్యయః. సదా సర్వదైవాకృష్టమన్నపానాదియాఞ్చాపూర్వకమాక్షిప్తం - జీర్ణామ్బరం విశీర్ణవస్త్రం - యస్యాస్సా, తథా, నిరన్నా అన్నపానరహితా-అత ఏవ - విధురా విహ్వలా - నిరన్నా చ సా విధురా చేతి విశేషణసమాసః-అన్నాభావాత్క్లిష్టజీవనేత్యర్థః. ని. 'విధురః ప్రత్యవేతే స్యాత్క్లిష్టవిశ్లిష్టయోరపీ'తి విశ్వః, గేహినీ గృహిణీ, దృశ్యా దృష్టిగోచరా, న చేన్న స్యాద్యది, తర్హి మనస్వీ సుమేధాః-ధైర్యశాలీ * ప్రశంసాయామినిః, కః పుమాన్, యాఞ్చాభఙ్గాద్యద్భయం తేన, గద్గదో హీనస్వరః - అనుకరణశబ్దోఽయం - యో-గళః కణ్ఠః - తత్ర - త్రుట్యన్తి శకలీభవన్తి-అత ఏవ-విలీనాన్యనుచ్చారితప్రాయాణ్యక్షరాణి వర్ణా-యస్మిన్ కర్మణి తద్యథా తథా, స్వస్య-దగ్ధః ప్లుష్టో-యో జఠరః ఉదరం - తస్యార్థే తత్పూరణార్థమిత్యర్థః. ని. అర్థే కృతే చ శబ్దౌ ద్వౌ తాదర్థ్యేఽవ్యయసంజ్ఞితా' విత్యమరః, దగ్ధశబ్దోఽత్ర నిర్వేదాభిద్యోతకః. యథోక్తం సురేశ్వరవార్తికే—'అస్య దగ్ధోదరస్యార్థే కిం న కుర్వన్త్యసాంప్రత' మితి, దేహీతి, వదేత్ బ్రూయాత్, న కోఽప్యర్థః, తస్యాః దృశ్యత్వాదీదృగవస్థాపన్నో భవత్యతోఽనర్థమూలత్వాత్ తత్పరిత్యాగోఽవశ్యం కర్తవ్య ఇతి భావః. శార్దూలవిక్రీడితమ్.

టీ. దీనా = దరిద్రురాలును, దీనముఖైః = వ్రేలాడు మొగములుగలవారై, క్రోశద్భిః=ఏడ్చుచున్న, క్షుధితైః=ఆఁకలిగొన్న, శిశుకైః = బిడ్డలచే, సదాఏవ = ఎల్లప్పుడును, ఆకృష్టజీర్ణ అమ్బరా = లాగఁబడిన చింపిగుడ్డగలదియు, నిరన్నవిధురా = అన్నము లేమిచే శొగులుచున్నదియు, (అగు), గేహినీ=ఇల్లాలు, దృశ్యా=కంటియెదుట కనఁబడు

Vedanta Sangraham

నచి, న చేత్=కానిచో, మనస్వీ = మేధాశాలియైన మానియగు, కః పుమాన్=ఏపురుషుఁడు, యాచ్ఞాభఙ్గభయేన-యాచ్ఞా = యాచించుటయొక్క, భఙ్గ=ప్రయోజనము లేమి యగుటవలని, భయేన=దిగులుచేత, గద్గద=డగ్గుత్తికతోడి, గళ=గొంతునందు, త్రుట్యత్ = తడఁబడుచు, విలీన=ఉచ్చారణపైకిరాని, అక్షరం యథాతథా=అక్షరములు గలుగునట్లుగా, స్వదగ్ధజఠరస్య అర్థే=తనపాడుపొట్టకొఱకు, దేహి ఇతి=ఇమ్ము అని, వదేత్=చెప్పును?

తా. బిక్క మొగములతో నాఁకట నేడ్చుచుఁ జినిఁగిపోయిన చీర చెఱఁగు లాగుచు బిడ్డలు వెన్నాడ నన్నము లేక పొంగులు వెండ్ల మే కన్నుల కగపడకుండినచోఁ దనపాడుపొట్టకై యాచన నేమిసేయుదురో యనుభయముచే డగ్గుత్తికపడి నుడువులు తడఁబడ "దేహి" యని వివేకియగువాఁ డెవఁడు యాచింపఁబూనును?

ఉ. ఆకొని యేడ్చు లేఁజిఱుత లన్నముకై తనకొంగు లాగఁ బె
ల్లాఁకట సోఁకుచుండెడు నిజాంగనదుర్దశఁ జూడఁడేని యా
చ్ఞాకలనావిభంగభయసంభృతగద్గదశూన్యకంఠుఁడై
చేకొని దేహి యంచనుగఁ జేరునె కాలినపొట్ట కెవ్వఁడున్.

శ్లో. అభిమతమహామానగ్రన్థిప్రభేదపటీయసీ
గురుతరగుణగ్రామామ్భోజస్ఫుటోజ్జ్వలచన్ద్రికా,
విపులవిలసల్లజ్జావల్లీవితానకుఠారికా
జఠరపిఠరీ దుష్పూరేయం కరోతి విడమ్బనమ్. 22

వ్యా.—ఇదానీం వైశ్వానరమూలం జఠరం నిన్దతి—అభిమతేతి.—అభిమతః కీర్తిప్రతిష్ఠావహత్వాదిష్టః-యో మహామానగ్రంథిర్గరిష్ఠాభిమానగ్రన్థిః-తస్య-ప్రభేదే విశ్లేషణే-పటీయసీ సమర్థతరా * పటుశబ్దాదీయసున్యగితశ్చేతి జీప్. గురుతరా అతిశయేన వర్తమానా-యే గుణగ్రామాః గామ్భీర్యధైర్యాదిగుణగణాః-తఏవాఽమ్భోజాని తేషాం స్ఫుటం యథా తథా-ఉజ్జ్వలచన్ద్రికా పూర్ణిమా కౌముదీ-తత్సంకోచహేతుభూతేత్యర్థః. విపులం విస్తృతం యథా తథా-విలసత్ప్రకాశమానం - యల్లజ్జావల్లీవితానం వ్రీడాలతావితతి-స్తస్య కుఠారికా పరశుః తదుచ్ఛేదనసాధనభూతేత్యర్థః. దుష్పూరా పూరయితుమశక్యా - ప్రత్యహమన్నపానాదిపూరితాఽపి పర్యాప్త్యభావాదితి భావః. * 'ఈషద్దు

రి'త్యాదినా ఖల్వ్రిత్యయః. ఇయం జఠరముదరమేవ పిఠరీ కుణ్డీ-ని. 'పిఠరః స్థాల్యుఖా కుణ్డ మి'త్యమరః.*గౌరాదిత్వాత్ జీష్-తథా చ కృష్ణామృతస్తవే—'జఠరపిఠరీపూర్తయే నర్తితాసీ'తి. విడమ్బనం యాచ్ఞానుకరణం, కరోతి యాచ్ఞాదైన్యమస్మాభిరభినాటయ తీత్యర్థః. ఏతద్వ్యతిరేకేణ దైన్యకారిణీన కాఽప్యస్తీతి భావః; 'వల్లీకఠోరకుఠారి' కేతి పాఠే నిశితతరపరశురిత్యర్థః.

రూపకాలంకారః. హరిణీవృత్తం - 'భవతి హరిణీ న్సౌ మ్రౌ స్లౌ గోరసామ్బుధి విష్టపై' రితి లక్షణాత్.

టీ. అభిమత...పటీయసీ-అభిమత = (కీర్తి ప్రతిష్ఠలను వహించుటచే) ఇష్టమగు, మహత్ = గొప్ప, మాన=తన గౌరవముయొక్క, గ్రన్థి=గనుపును, ప్రభేద=పగల్చుట యందు, పటీయసీ=మిక్కిలి సమర్థమును, గురుతర...చన్ద్రికా-గురుతర=మిక్కిలి అతిశయ ములగు, గుణగ్రామ = గాంభీర్యధైర్యాదిగుణసమూహములను, అమ్భోజ = తామరలను, స్ఫుట = విశదముగా, ఉజ్జ్వలచంద్రికా = వెలుఁగుచున్న (పున్నమనాఁటి) వెన్నెలయును, విపుల...కుఠారికా-విపుల=మిక్కిలి, విలసత్ = ప్రకాశించుచున్న, లజ్జా=సిగ్గను, వల్లీ వితాన=తీఁగల సమూహమునకు, కుఠారికా = గొడ్డలియు (అయి), దుష్పూర=నిండించు టకు శక్యముగాని, ఇయం జఠరపిఠరీ = ఈకడుపు అనుకుండ, విడమ్బనం=మోసమును, కరోతి=చేయుచున్నది.

తా. ఈకడుపు పనుబాన గౌరవమును దొలఁగించును. వెన్నెల తామరపూల ముకుళింపఁ జేయునట్లు సద్గుణములనెల్ల సంకోచింపఁ జేయును. గాఢముగా నల్లుకొన్న లజ్జ యనుతీవను జిఱుగొడ్డలివోలెఁ దెగఁద్రెంచును. దీనికి నిండు యనుమాట లేదు.

శా. మానగ్రంథివిభేదనక్షమము శుంభద్ధైర్యగాంభీర్యము
ఖ్యానేకప్రియసద్గుణాంబుజసమూహజ్యోత్స్న లజ్జాలతా
హానిస్ఫారకుఠారధార జఠరం బన్నట్టిపెన్బాన యా
రా నిండారదు దైన్యవృత్త్యభినయప్రాగల్భ్యముం జూపుచున్.

అవ. బంధువులనడుమ దరిద్రుఁడై బ్రతుకుటకంటె బిచ్చమెత్తిబ్రతుకుట మేలు అనుచున్నాఁడు:—

శ్లో. పుణ్యే గ్రామే వనే వా మహతి సితపటచ్ఛన్నపాలీం కపాలీ
మదాయ న్యాయగర్భద్విజహుతహుతభుగ్ధూమధూమ్రోపకణ్ఠే,

ద్వారం ద్వారం ప్రవిష్టో వరముదరదరీపూరణాయ క్షుధార్తో
మానీ ప్రాణైస్సనాథో న పునరనుదినం తుల్యకుల్యేషు దీనః. 23

వ్యా.—అథ మానినస్తావద్భృష్టయాచ్ఞాయా వరమన్యత్ర భిక్షాశనతాత్పర్యేణ ప్రాణధారణమిత్యాహ—పుణ్యగ్రామ ఇతి.—న్యాయగర్భం మీమాంసాశాస్త్రోక్త ప్రకారగర్భితం యథా తథా - యద్వా - నీయన్తే జ్ఞాప్యన్తే - బుభుత్సితార్థా విభిరితి న్యాయాః - వేదశాస్త్రపురాణాదయః- తే గర్భే కుక్షౌ-యేషాం తే న్యాయగర్భాః అధీతాఖిలవిద్యా ఇత్యర్థః. ని. 'కుక్షిభ్రూణార్భకా గర్భా' ఇత్యమరః. తథాభూతా-ద్విజాః బ్రాహ్మణాః-తైః-హుతాః ఆజ్యాదిహవిర్భిస్సన్తర్పితాః - యే-హుతభుజోఽగ్నయస్తేషాం ధూమేన-ధూమ్రాణి కృష్ణలోహితవర్ణాని-ఉపకణ్ఠాని అన్తిమప్రదేశాః-యస్య తస్మిన్-ని. 'ధూమ్ర ధూమలౌ కృష్ణలోహితే'-'ఉపకణ్ఠాన్తికాభ్యర్ణాభ్యగ్రా అప్యభితోఽవ్యయ' మితి చామరః. అత ఏవ-పుణ్యే పవిత్రే, మహతి విపులే చ, విశేషణద్వయేన నిస్సంకోచ సంచారార్హత్వం సూచ్యతే. గ్రామే అగ్రహారే, వనే అరణ్యే వా-తత్రాపి వానప్రస్థాదీనాం విద్యమానత్వాదితిభావః. సితపటేన శ్వేతవస్త్రేణ-ఛన్నాపరేషాం దృష్టిగోచరత్వాభావార్థమాచ్ఛాదితా-తథా విశిష్టాచారాత్ - పాలిరశ్రిర్యస్యాస్తాం-ని. 'పాలిస్త్ర్యశ్ర్యఙ్కపఙ్క్తిష్వి' తి వైజయన్తీ. కపాలీం భిక్షాహరణోచిత శరావ, మాదాయ గృహీత్వా, క్షుధార్తః క్షుత్పీడితః, మానీ అభిమానవాన్ పురుష ఇతి శేషః, ఉదరమేవ - దరీ గిరి గహ్వరం-తస్యాః - పూరణాయ పూర్త్యర్థమిత్యర్థః. * తాదర్థ్యే చతుర్థీ-అథవా-ఉదరం పూరితుమిత్యర్థః. * 'తుమర్థాచ్చ భావవచనా ది'తి చతుర్థీ, ద్వారం ద్వారం ప్రతి ద్వారం గృహమేధినామితి శేషః. * 'నిత్యవీప్సయోరి'తి వీప్సాయాం ద్విరుక్తిః. ప్రవిష్టః భిక్షార్థమిత్యర్థః. ప్రాణైస్సనాథస్సహితశ్చేత్ భిక్షాశనేన ప్రాణధారణతత్పరస్స్యాచ్చేదిత్యర్థః, వరం మనాక్ప్రియం. ని. 'దైవాద్వృతే వరశ్శ్రేష్ఠే త్రిషు క్లీబం మనాక్ప్రియ' మిత్యమరః. దినేదినే అనుదినం ప్రత్యహమిత్యర్థః. * యథార్థేఽవ్యయీభావః, తుల్యకుల్యేషు సమానకుల్యేషు సమానకులోద్భవేషు తన్మధ్య ఇత్యర్థః, దీనః పునః దైన్యవాంశ్చేన్న వరం-బన్ధుమధ్యే యాచ్ఞాదైన్యనీచజీవనాద్వరం భిక్షాన్నేన ప్రాణధారణం - 'న బన్ధుమధ్యే ధనహీనజీవన' మితి వచనాదితి భావః. అత్ర యద్యపి - 'త్యజన్త్యసూన్ శర్మ చ మానినో వరం త్యజన్తి న త్వేకమయాచితవ్రత' మితి వచనాన్మానినః సర్వథా అయాచితత్వమేవ ముఖ్యవ్రతం తథాఽపి యది క్షుధాతురత్వేన యాచ్ఞాప్రవృత్తి

Vedanta Sangraham

స్యాన్న్వృత్తదా కుత్ర చిదపరిజ్ఞాతదేశే శ్రోత్రియగృహేషు కపాలభిక్షాన్నభక్షణేనోదర పూరణం కర్తవ్యం - న తు బన్ధుజనయాచ్ఞా ప్రాణసంకటేఽపి - తస్యాః పరమనైచ్యావహత్వాదితి గూఢాభిసంధిః.

స్రగ్ధరావృత్తం. తదుక్తం కేదారేణ—'మ్రభ్నైర్యానాం త్రయేణ త్రిమునియతి యుతా స్రగ్ధరా కీర్తితేయమ్.'

టీ. న్యాయ...కర్త్రే-న్యాయగర్భం = మీమాంసాదిశాస్త్రోక్తప్రకారము, ద్విజ = బ్రాహ్మణులచేత, హుత=హోమము గావింపఁబడిన, హుతభుక్ = అగ్నియొక్క, ధూమ= పొగచే, ధూమ్ర=కృష్ణలోహితవర్ణముగల, ఉపకణ్ఠే = సమీపముగల, పుణ్యేగ్రామేవా = అగ్రహారమునందుఁగాని, మహతివనేవా=గొప్పయడవియందుఁగాని, సితపటచ్ఛన్నపాలీం= తెల్లగుడ్డచేఁ గప్పఁబడిన యంచులుగల, కపాలీం = బిచ్చమెత్తుటకుఁ దగినమూఁకుడును, ఆదాయ = కైకొని, క్షుధాఆర్తః = ఆఁకటిచే పీడింపఁబడువాఁడైన, మానీ = మానవంతుఁడు, ఉదరదరీపూరణాయ=పొట్టయను గుహను నింపుటకొఱకు, ద్వారంద్వారం = ప్రతియింటి వాకిటిని, ప్రవిష్టః=చొచ్చి, ప్రాణైః సనాథఃచేత్ = ప్రాణములతోఁగూడిన, వాఁడగునేని (బ్రదుకునేని), వరం=మేలు, పునః = కాని, అనుదినం = ప్రతిదినమును, తుల్యకుల్యేషు=బంధువులనడుమ, దీనః=దరిద్రుఁడైయుండుట, న (వరం)=మేలుకాదు.

తా. యథాన్యాయముగా వ్రేల్చు బ్రాహ్మణు లగ్నిహోత్రపు ధూమముతోఁ బొలుపారు పవిత్రమయిన యొకగ్రామమునఁగాని లేక యరణ్యమునఁగాని భిక్షాపాత్రఁ గైకొని దానిపైఁ దెల్లవస్త్రముఁ గప్పికొని యిల్లిల్లును బిచ్చమెత్తి యాఁకొన్నపొట్ట నించుకొనుచుంట మేలుగాని యభిమానవంతుఁడై బ్రదుకఁ గోరువాఁడు సమానులగు తన కులపువారిని దీనతతో యాచించి దినములు గడుపుట యనుచితము.

వ్యా.—అథ సర్వస్యాపి కాలనియమ్యత్వాత్తన్మహిమానం దశభిర్వర్ణయతి - తత్రాదౌ తస్య నియామకత్వం ప్రకటయ న్నమస్కరోతి - నేతి—అత్ర సర్వత్రాఽపి తచ్ఛబ్దః పూర్వానుభూతవిషయః - అత ఏవ న యచ్ఛబ్దాపేక్షా - తదుక్తం కావ్యప్రకాశే—'ప్రక్రాన్తప్రసిద్ధానుభూతార్థగోచర స్తచ్ఛబ్దో న యచ్ఛబ్దమపేక్షత' ఇతి. తథా చ, సా పూర్వానుభూతా, రన్తుం యోగ్యా రమ్యా - మనోహరా, నగరీ రాజధానీ చ, తత్ర, స, మహాన్ సామ్రాజ్యభారధారేయతయా పూజ్యః, నృపతిః రాజా చ, * తస్యేతి సంబన్ధసామాన్యే షష్ఠీ సర్వత్ర సంబధ్యతే - తస్య నృపతేస్తత్ సామన్త చక్రం ప్రత్యర్థి రాజమణ్డలం - యద్వా - సేవార్థం సమాగతాఖణ్డమణ్డలాధిపతివారశ్చ - తస్య పార్శ్వే స్థితమితి శేషః. సా విదగ్ధపరిషత్ విద్వత్సభా చ - అథవా - విదగ్ధానాం కర్తవ్యార్థచతురాణాం పరిషత్ సముదాయశ్చ - 'కృత్యవస్తుషు చాతుర్యం వైదగ్ధ్యం పరికీర్తితమ్' ఇతి లక్షణాత్, తస్య తాశ్చన్ద్రబిమ్బమివాననం యాసాం తాస్సున్దర్యశ్చ, తస్య స, ఉద్వృత్తః ఉత్పథగతః - ఉద్దణ్డ ఇతి యావత్, రాజపుత్రనివహః రాజకుమారవర్గశ్చ, తస్య తే. వన్దినస్స్తుతిపాఠకాశ్చ-ని. 'వన్దినః స్తుతిపాఠకా' ఇత్యమరః. తస్య తాః కథాశ్చ, శ్రవ్యవాచశ్చేతి, సర్వమశేషమపి, యస్య కాలస్య, వశాదాయత్తత్వాత్. ని. 'వశ ఆయత్తతాయాం చే' త్యమరః. స్మృతిపథం స్మరణమార్గం*బుభూవురిత్యాదినా సమాసాన్తోఽచ్ప్రత్యయః. అగాత్ ప్రాపత్ - కాలమహిమ్నా సర్వమపి నష్టమభూదిత్యర్థః. సర్వసంహర్తుః కాలస్య మహిమా వర్ణ్యత ఇతి భావః. * 'ఇణో గాలుఙీ' తి ఇణో లుఙి గాదేశః, తస్మై కాలాయ, నమః ప్రహ్వీభావః - 'కాలః కలయతామహ' మితి భగవద్వచనాత్కాలో భగవానేవ తథా చ తన్నమస్కారరూపమఙ్గళాచరణం యుజ్యత ఇతి భావః, * 'నమస్స్వస్తీ' త్యాదినా చతుర్థీ. శార్దూలవిక్రీడితమ్.

టీ. రమ్యా = మనోహరమైన, సానగరీ = పూర్వమున అనుభవింపఁబడిన రాజధానియును, మహాన్=సామ్రాజ్యభారమును వహించినందుచే పూజ్యుఁడైన, సః నృపతిః= ఆరాజును, తస్య = ఆతనియొక్క, పార్శ్వే=ప్రక్కను, తత్ సామంతచక్రం=ప్రత్యర్థి (సామంతులు) రాజమండలమును, సావిదగ్ధపరిషత్ = ఆపండితసభయును, తాః చన్ద్రబింబాననాః=చంద్రమండలమువంటి మొగములుగల యాసౌందర్యవతులును, ఉద్వృత్తః గర్వితులగు, సః రాజపుత్ర నివహశ్చ = ఆరాకొమరుల సమూహమును, తే వన్దినః = ఆస్తుతిపాఠకులును, తాః కథాశ్చ = ఆసల్లాపములును, సర్వం = ఎల్లను, యస్యవశాత్ = దేనిమూలముగ, స్మృతిపథం = స్మరణమార్గమును, అగాత్=పొందెనో, తస్మై కాలాయ = ఆకాలమునకు, నమః = నమస్కారము.

vedanta sangraham

తా. సొగసయిన యారాజధాని, మహోన్నతుఁడైనయారాజు, ఆసామంతరాజమండలము, అక్కడ సభదీరియుండు నావిద్వత్సమూహము, పొగరు మీఱు నారాజపుత్త్రనివహము, ఆస్తోత్త్రపాఠకులు, ఆ కథాలాపములు నివి యన్నియు దేనిమహిమమున స్మరింపవలసివచ్చెనో యట్టికాలమునకు నమస్కారము.

మ. అది మేలైనపురంబు పూజ్యచరితుం డారాజు రాణ్మండలం
బది పార్శ్వంబున నావిదగ్ధసభ వారబ్జాస్య లత్యుద్ధతం
బది రాజన్యక మద్ది వందినికరం బా గాథలున్ సర్వమున్
గదలం జేసిన కాలమూర్తికి నమస్కారంబు సత్కీర్తికిన్.

శ్లో. యత్రానేకే క్వచిదపి గృహే తత్ర తిష్ఠత్యథైకో
యత్రాప్యేక స్తదను బహవ స్తత్ర నైకోఽపి చాన్తే,
ఇత్థం చేమౌ రజనిదివసౌ దోలయన్ద్వావివాక్షౌ
కాలః కాళ్యా భువనఫలకే క్రీడతి ప్రాణిశారైః. 42

వ్యా.—అథాస్యాతిధూర్తసామ్యేన సర్వప్రాణినియన్తృత్వమాహ.—యత్రేతి.—యత్ర యస్మిన్ గృహే - వేశ్మని కోష్ఠే చ, క్వచిదపి కదాచిత్ - యద్వా - యత్ర క్వచిదపి యస్మిన్ కస్మింశ్చి ద్గృహే, అనేకః బహుళః, ప్రాణీ శారశ్చ తిష్ఠతి, అథానన్తరం తత్ర తస్మిన్నేవ గృహే, కదాచిదేక స్తిష్ఠతి. ఏకత్ర కాలభేదవశాదన్యత్ర పరిణామవశాచ్చేతి భావః. తథా-యత్ర యస్మిన్ గృహే, కదాచిదేక స్తిష్ఠతి, తదను తదనన్తరం-బహవశ్చ తిష్ఠన్తీతి శేషః. తత్ర తస్మిన్ గృహే, అన్తే అవసానకాలే-ద్యూతసమాప్తౌ చ, ఏకోఽపి చ న తిష్ఠతి, ఇత్థముక్తరీత్యా, భువనం ఫలకమివ శారప్రవర్తనోచితకోష్ఠయన్త్రమివ - తస్మిన్, నేయైః ప్రవర్తనీయైరితి యావత్, ప్రాణినః శారాః-ద్యూతగూఢా ఇవ అక్షోపకరణానీవేతి యావత్-తైస్సాధనైః ని. 'పల్యాణే స్త్రీ విహఙ్గే నా (శారో) ద్యూతగూఢే నపుంసక' మితి వైజయన్తీ. కల్యాః కలనాసమర్థః దేవనచతురశ్చ, కాలః కర్తా అతిధూర్తశ్చ గమ్యతే, రజని దివసౌ రాత్ర్యహనీ కర్మణీ, ద్వావక్షౌ పాశకావివ. ని. 'పణోఽక్షేషు గ్లహోఽక్షాస్తు దేవకాః పాశకాశ్చ తే' ఇత్యమరః. లోలయన్ పౌనఃపున్యేన గృహ్ణన్ విసృజంశ్చేత్యర్థః. క్రీడతి దీవ్యతి - ప్రాణిసంయోగవియోగయోః వృద్ధిక్షయాదీనాం చ కాల ఏవ కర్తేతి భావః.

అత్రాక్షావివేతి స్పష్టోపమాలిఙ్గాత్సర్వత్రోపమితసమాసః-అత ఏవోపమాలంకారః;

Vedanta Sangraham

యది చాక్షక్రీడనోపయోగిత్వాద్రూపకమేవాశ్రయణీయమిత్యభిమానస్తదైకదేశవర్తి రూపకముపమాత్వఙ్గమితి సంక్షేపః. మన్దాక్రాన్తావృత్తమ్.

టీ. యత్ర క్వచిత్ గృహే = ఏయొకానొకయింట - జూదపుపలకలోని గడి యందు, అనేకే = అనేకులు - పెక్కుకాయలు, (ఉండినవో), అథ = పిమ్మట, తత్ర= ఆయింట ఆగడిలో, ఏకః = ఒకఁడు-ఒకకాయ, (ఉండునో), తదను=పిదప. బహవః = అనేకులు - పెక్కుకాయలు. (ఉందురో - ఉండునో), తత్ర = అందు, అన్తే=కడపట, ఏకోఽపి = ఒకఁడును-ఒకకాయయును, న=ఉండఁడు-ఉండదు; ఇత్థం = ఈచెప్పఁబడిన తీరున, కాలః = కాలపురుషుఁడు, ఇమౌ=ఈ, రజనిదివసౌ = రేయింబవళ్లను, ద్వౌఅక్షౌ ఇవ=రెండుపాచికలుగా, భువనఫలకే = లోకమను జూదపుపలకయందు, దోలయన్ = దొర్లించుచు, కాళ్యాసహ=కాళితోడ, ప్రాణిశారైః=ప్రాణులను పాచికలతో, క్రీడతి= (జూదమును) ఆడుచున్నాఁడు.

తా. లోకమనెడు నాటపాళిపైఁ గాళియుఁ గాలుఁడు నను నిర్వురు జూదరులు రేయును, బవలు నను రెండుపాచికలను దొర్లించుచు నాడుచున్నారు. ఈ యాటయం దేగడిని దొలుతఁ బెక్కుకాయ లుండునో యాయింటఁ దుద నొకటిమాత్ర ముండుట సంభవించును. తొలుత నేయింట నొకకాయయే యుండునో పదపడి పెక్కుకాయ లుండి యంతమునకు నొకకాయయు లేకపోవుట సంభవించును. అట్లే యేగృహమునఁ దొలుతఁ బెక్కురుందురో యందుఁ దుదకొక్కఁ డుండు టయుఁ దొలుత నేయింట నొక్కఁ డుండునో యందుఁ బిదపఁ బెక్కురుం టయు నంతమున నెవరు లేకపోవుటయుఁగూడ సంభవించును.

శా. ఏయింటన్ వసియించుఁ బెక్కు లొకఁ డాయింటం బ్రవర్తించు నే
చాయన్ నిల్చు నొకండు పెక్కు లచటన్ సంధిల్లు నొండైన లే
దాయింటన్ మది నిట్లు రాత్రిదినరూపాక్షద్వయిం జిమ్ముచుం
జేయుం గాలుఁడు క్రీడ లోకఫలకశ్రేణిన్ నృశారంబులన్.

శ్లో. ఆదిత్యస్య గతాగతైరహరహస్సంక్షీయతే జీవితం
వ్యాపారైర్బహుకార్యభారగురుభిః కాలో న విజ్ఞాయతే,
దృష్ట్వా జన్మజరావిపత్తిమరణం త్రాసశ్చ నోత్పద్యతే
పీత్వా మోహమయీం ప్రమాదమదిరామున్మత్తభూతం జగత్. 43

వ్యా.—అథ నిత్యప్రమత్తోఽయం లోకో నైతన్మహిమానం జ్ఞాతుం శక్నోతీ త్యాహ—ఆదిత్యస్యేతి—ఆదిత్యస్య సూర్యస్య గతాగతైరుదయాస్తమయైరితి యావత్,

Vedanta Sangraham

అహరహః ప్రత్యహమ్-అహన్యహనీత్యర్థః. *వీప్సాయాం ద్విరుక్తిః *అత్యన్తసంయోగే ద్వితీయా, జీవితమాయుస్సంక్షీయతే వినశ్యతి, కాలక్రమేణాయుఃక్షయో భవతీత్యర్థః.* 'క్షి క్షయే' ఇత్యస్మాద్ధాతోః కర్తరి లట్, తథాఽపి, సోఽయం న జ్ఞాయత ఇత్యాహ— బహవోఽనేకే-యే కార్యభారాః దేహగేహాదినిమిత్తకర్తవ్యార్థ పరమ్పరాః - తైర్గురుభిర్గరిష్ఠైర్వ్యాపారైర్జీవనోపాయోద్యోగైః కాలోఽపి జీవితక్షయకరసమయోఽపి, న జ్ఞాయతే. కార్యశతపర్యాకులవ్యాపారపారవశ్యాన్నావబుధ్యత ఇత్యర్థః. తథా, జన్మజరావిపత్తి మరణమ్-ఉత్పత్తిజరావస్థాపన్నిధనానీత్యర్థః. * 'సర్వో ద్వన్ద్వో విభాషైకవద్భవతీ' త్యేకవద్భావః. దృష్ట్వా త్రాసో భీతిశ్చ, నోత్పద్యతే నోదేతి, కింతు జగత్సర్వోఽపి లోకః, మోహమయీమజ్ఞానప్రచురాం బుద్ధివిపర్యాసకారిణీమితి యావత్. * ప్రాచుర్యే మయట్ - టిత్త్వాత్ జీప్. ని. 'ప్రమాదోఽనవధానతే' త్యమరః. మదిరా మద్యం-తాం, పీత్వా నిషేవ్య, ఉన్మత్తభూతం క్షీబకల్పం-వివేకశూన్యమితి యావత్, భవతీతి శేషః; కాలేనైవ ప్రమాదం ప్రాపితోఽయం లోకః కథంకారమేతన్మహిమానం జ్ఞాస్యతీతి భావః.

ఏతదాది శ్లోకపఞ్చకం శార్దూలవిక్రీడితమ్.

టీ. ఆదిత్యస్య=సూర్యునియొక్క, గతాగతైః = అస్తమయముచేతను ఉదయముచేతను, అహరహః = ప్రతిదినము, జీవితం=ఆయుస్సు, సంక్షీయతే = నశించుచున్నది. బహు...గురుభిః-బహు=అనేక, కార్యభార = దేహమునకు గేహమునకు చేయవలసిన కార్యపరంపరలచే, గురుభిః = గొప్పలైన, వ్యాపారైః = జీవనోపాయనముకై పాటులచేత, కాలః=కాలము, నవిజ్ఞాయతే = తెలియఁబడకున్నది. జన్మజరావిపత్తి మరణం = పుట్టువు, ముదిమి, ఆపత్తు, చావు అనువానిని, దృష్ట్వా=చూచి, త్రాసశ్చ = భీతికూడ, న ఉత్పద్యతే = పుట్టకున్నది. జగత్ = లోకము, మోహమయీం=అజ్ఞానముతో నిండిన, ప్రమాదమదిరాం = పొరబాటనెడిమద్యమును, పీత్వా=త్రాగి, ఉన్మత్తభూతం=మత్తిల్లినదైనది.

తా. సూర్యునియుదయాస్తమానములచే నాఁడు నాఁటికి నాయువు తఱిగిపోవుచుండుటను, ఎడతెగనిపనులలో మునిఁగి తేలుచు జనులు గుఱుతింపకయున్నారు. పుట్టుచున్న వారిని, గిట్టుచున్న వారిని, ముదుసళ్లగుచున్న వారిని, ఇడుమలఁ గుడుచువారిని చూచుచుండియు భయపడకున్నారు. కల్లుత్రావినకైపెక్కిన ట్లజ్ఞానముచే మతిదప్పి జగమెల్ల పిచ్చఁబడియున్నది.

vedanta.sangraham

చ. అనుదినముఁ నశించుఁ బరమాయువు సూర్యునిరాకపోకలన్
ఘనబహుకార్యభారములఁ గాలము పోవుట గానరాదు సం
జననజరామయంబులును జావును జూచి భయంబు లేదు దు
ర్జనభువనంబు మోహమదిరారసవిహ్వల మయ్యె నయ్యయో!

శ్లో. రాత్రిస్సైవ పునస్స ఏవ దివసో మత్వా ముధా జన్తవో
ధావన్త్యుద్యమిన స్తథైవ నిభృతప్రారబ్ధత త్తత్క్రియాః,
వ్యాపారైః పునరుక్తభుక్తవిషయై రేవంవిధేనామునా
సంసారేణ కదర్థితా వయమహో మోహాన్న లజ్జామహే. 44

వ్యా.—ఉక్తమేవార్థం భఙ్గ్యన్తరేణాహ - రాత్రిరితి. రాత్రి రియం ప్రవర్తమానా రజనీ, సైవ పునః గతరాత్రిసదృశ్యేవేత్యర్థః-పునశ్శబ్దో వాక్యాలంకారే-అథవా రాత్రిః పునః భూయోఽపి, సైవ గతరాత్రిరేవ-నైతద్భేదో విజ్ఞాయత ఇతి భావః, తథా, దివసః అహః, స పునస్స ఏవ గతదివససదృశ ఏవేత్యర్థః-పూర్వవద్వికల్పోఽత్రాఽప్యూహ్యః, ఇతి మత్వా బుద్ధ్వాఽపి, జన్తవః ప్రాణినః, ఉద్యమినః తత్తదర్థసాధనోద్యోగవన్తః, తథైవ, నిభృతం నిగూఢం పరేషా మప్రకాశమితి యావత్-ప్రారబ్ధా ఉపక్రాన్తా స్తత్తత్క్రియా స్తత్తదర్థసాధకకర్మాణి - యేషాం తే తథోక్తాశ్చ సన్తః, పునరుక్తభూతాః పునఃపునరనుభూతకల్పాశ్చర్వితచర్వణప్రాయా ఇతి యావత్ - తథాభూతా విషయాః జగ్ధి యద్భావ్యాదిభోగాయేషు తైర్వ్యాపారై శ్చేష్టాభిః, ముధా వ్యర్థం, ధావన్తి - వృథా ప్రయాస మన్తరేణ ఫలాన్తరసంభవాదితి భావః, కిం త్విత్థంవిధేనైవం ప్రకారే, ణామునా పరివర్తమానేన, సంసారేణ, కుత్సితోఽర్థః కదర్థః * 'కోః కత్తత్పురుషే చే'తి కుశబ్దస్య కదాదేశః-కదర్థవన్తః కృతాః కదర్థీకృతాః హీనార్థీకృతా అపి * కదర్థశబ్దాత్తత్కరోతీతి ణ్యన్తాత్కర్మణి క్తః.*ణావిష్ఠద్భావే విన్మతో ర్లుక్, వయం, మోహాదజ్ఞానా, న్న లజ్జామహే న జిహ్రీమః, అహో ఏవం కాలమహిమ్నా నిస్సార్య తిరస్కృతా అపి లజ్జాం న ప్రాప్నుమ ఇత్యాశ్చర్యమిత్యర్థః.

టీ. రాత్రిః=రాతిరి, పునః=మరల, సైవ = అదియే, దివసః=పగలు, పునః=మరల, సఏవ = అదియే, (అని). మత్వా = ఎఱిఁగి, ముధా = వ్యర్థముగా, జన్తవః = ప్రాణులు, ఉద్యమినః = యత్నముగలవారై, తథైవ = ఎప్పటివలెనే, నిభృత...క్రియాః-నిభృత = రహస్యముగా, ప్రారబ్ధ = ఆరంభింపఁబడిన, తత్తత్క్రియాః సన్తః=ఆయాపనులుగలవారు అగుచు, ధావన్తి = పరుగిడుదురు, పునరుక్తభుక్తవిషయైః = మరల మరల అనుభవింపఁ

బడిన విషయములగల, వ్యాపారైః = చేష్టితములచేత, ఏవంవిధేన = ఈవిధమైన, అమునా సంసారేణ = ఈసంసారముచేత, కదర్థితాః = పీడింపఁబడిన వారమైన, వయం=మనము, మోహాత్ = అజ్ఞానమువలన, న లజ్జామహే = సిగ్గుపడకున్నాము; అహో=ఏమి కాల మహిమ? ఆశ్చర్యము.

తా. పోయినరాత్రియే మరల వచ్చును. పోయినపగలే మరల వచ్చును. ఇది యెఱిఁగియు నజ్ఞాను లూరక యేవో పను లారంభించి, పూనికతో నేమోమునిఁగిపోవుచున్నట్లు పరుగులిడుచుందురు. ఆపనులా చేసినవే మరల మరలఁ జేయఁబూనుకొన్నవి. ఈలాటిసంసారముచే నవమానితులమై యజ్ఞానమువలన సిగ్గిలకున్నాము.

ఉ. వచ్చినరాత్రులే తిరిగి వచ్చుట వోయినవాసరంబులే
వచ్చు టెఱింగి గూఢతరవర్తనులై పునరుక్తకార్యముల్
నిచ్చలు సేయుచుం జనులు నిష్ఫలవృత్తిఁ జరింతు రీభవా
భ్యుచ్చయరీతిచేఁ జెడి కుబుద్ధులు సిగ్గు వహింప రెంతయుఁ.

శ్లో. నధ్యాతం పదమీశ్వరస్య విధివత్సంసారవిచ్ఛిత్తయే
స్వర్గద్వారకవాటపాటనపటుర్ధర్మోఽపి నోపార్జితః,
నారీపీనపయోధరోరుయుగళం స్వప్నేఽపి నాలిఙ్గితం
మాతుః కేవలమేవ యౌవనవనచ్ఛేదే కుఠారా వయమ్. 45

వ్యా.—అథ లోకే తావత్పురుషాణాం ధర్మార్థకామమోక్షరూపచతుర్విధపురుషార్థసంపాదనసాధనీభూతతయా పరమేశ్వరపదధ్యానేజ్యాధ్యయనయశోవిత్తార్జన గురుశుశ్రూషాఙ్గనాలిఙ్గనాదయో యథాయోగం విధేయాః, అస్మాభిస్తు తేషాం మధ్యే న కశ్చిదపి విరచితః, అతోఽస్మజ్జన్మ నిరర్థమివ జాతమితి వారంవారం శోచతాం వచనమభినయాహ—న ధ్యాతమిత్యాదిభిః త్రిభిః. — న ధ్యాతమితి.-సంసారవిచ్ఛిత్తయే సంసారోచ్ఛేదార్థం మోక్షప్రాప్త్యర్థమిత్యర్థః. ఈశ్వరస్య శంభోః * 'స్థేశభాసే'త్యాదినా వరచ్. పదం పాదారవిన్దయుగళమిత్యర్థః. విధివత్ విధ్యర్హం - యథాశాస్త్రమిత్యర్థః. * 'తదర్హ మి'తి వతిప్రత్యయః. న ధ్యాతమ్ ఏకాగ్రచిత్తతయా న ధ్యానవిషయీకృతం - యతః 'శమ్భుపాదామ్బుజధ్యానం సాక్షాన్మోక్షైకసాధన' మిత్యనేకపురాణేతిహాససంహితావచనైః స్సాక్షాన్మోక్షసాధనతయా విధేయమిత్యభిహితం శమ్భుపదధ్యానం న విహితమతస్తత్సాధ్యమోక్షపురుషార్థో న సంపాదిత ఇతి భావః. తథా ధర్మార్థసంపాదనానుశోచనం కథయన్తి—అత్ర 'అథాతో ధర్మజిజ్ఞాసే' త్యుప

క్రమమాణస్సూత్రకృన్మహర్షిర్ధర్మస్య ప్రాధాన్యేన స్వతసిద్ధం పురుషార్థత్వం మన్యతే. ఫలం త్వానుషఙ్గికమ్ - అన్యే పునస్సాక్షాత్పరమ్పరయా చ స్వర్గాపవర్గపురుషార్థద్వయసాధనతయా సుఖహేతౌ చన్దనే సుఖత్వవదౌపచారికం మన్యన్తే - తత్ర చ ద్వితీయం పక్షమాశ్రిత్యాహ—స్వర్గేతి—అత్ర స్వర్గశబ్దోఽపవర్గస్యాప్యుపలక్షకః-తథా చ స్వర్గాపవర్గద్వారయోః కవాటే-తయోః పాటనే విదళనే-పటుస్సమర్థః-స్వర్గాపవర్గసాధక ఇత్యర్థః, ధర్మో జ్యోతిష్టోమాదిరపి నోపార్జితః న సంపాదితః, యతః-'జ్యోతిష్టోమే స్వర్గకామో యజేత'-'ధర్మాత్సుఖం చ జ్ఞానం చ జ్ఞానాన్మోక్షమవాప్నుయా' దిత్యాదిశ్రుతిస్మృతిభిః పురుషార్థద్వయసాధనత్వేనావశ్యమనుష్ఠేయ ఇతి బోధితో ధర్మోఽపి నానుష్ఠితః. అతస్తత్సాధ్యపురుషార్థద్వయమపి న సిద్ధమితి భావః. అత్ర దేహళీదీపన్యాయేన స్వర్గాపవర్గసాధకత్వకథనం ధర్మస్య కిఞ్చిదతిశయం ద్యోతయతి - తతో న పౌనరుక్త్యమిత్యనుసంధేయం, తథా నారీణాం పీనా పీవరౌ యౌ పయోధరౌ స్తనౌ తయోః ఊరు దుర్భరం యద్యుగళం పీవరదుర్భర కుచకుమ్భయుగ్మమిత్యర్థః-యద్వా పయోధరయో రూర్వోశ్చ యుగళం పయోధరయుగళమూరుయుగళం చేత్యర్థః. తత్, స్వప్నేఽపి స్వప్నావస్థాయామపి కిముత జాగ్రదవస్థాయామితి భావః. నాలిఙ్గితం నాశ్లిష్టం-

'సంసారే పటలాన్తతోయతరళే సారం యదేకం పరం,
యస్యాయం చ సమగ్ర ఏవ విషయగ్రామప్రపన్నో జనః,
తత్సౌఖ్యం పరతత్త్వవేదనమహానన్దోపమం మన్దధీః
కో వా నిన్దతి సూక్ష్మమన్మథకళావైచిత్ర్యమూఢో జనః?'

ఇత్యాది కామశాస్త్రోక్త్యా కామపురుషార్థస్యాప్యుపాదేయత్వాత్తన్నిష్పాదకత్వేనాధిగతమఙ్గనాకుచకుమ్భాలిఙ్గనాధరచుమ్బనాదికమపి న కృతమతస్తన్నిష్పాద్యకామపురుషార్థోఽపి న సమర్థిత ఇతి భావః. అయమేవ భావ ఉత్తరపద్యద్వయేఽప్యనుసంధేయః; అత్ర బాహ్యసురతే పయోధరాలిఙ్గనం సురతప్రయోజ్యగ్రామ్యకరణే డోలాయితబన్ధే ఊరుయుగళాలిఙ్గనమితి వివేకః. అత్ర వాత్స్యాయనీయాః—

'బాహ్యమాభ్యన్తరం చేతి ద్వివిధం రతిముచ్యతే,
తత్రాద్యం చుమ్బనాశ్లేషనఖదన్తక్షతాదికమ్,
ద్వితీయం సురతం సాక్షాన్నానాకరణకల్పితమ్.' ఇతి-

కిం తు కేవలమత్యన్తం మాతుర్జనన్యా, యౌవనం తారుణ్యమేవ - వనం సుపుష్పితోద్యానం-తస్య ఛేదే విదారణే, వయం కుఠారాః పరశవ ఏవ, యౌవనస్య పుత్రోత్పత్త్య

Vedanta. Sangraham

వధికత్వా త్తదుచ్ఛేదనసాధనభూతాఏవ - నత్వర్థాన్తరసాధకాః. అతో్ఽస్మ నిరర్థకమస్మ జ్జన్మేతి భావః.

టీ. సంసారవిచ్ఛిత్తయే = సంసారవిచ్ఛేదముకొఱకు - మోక్షప్రాప్త్యర్థ మనుట, ఈశ్వరస్య = శివునియొక్క, పదం = చరణము, విధివత్ =యథాశాస్త్రముగ, న ధ్యాతం= (ఏకాగ్రచిత్తముతో) ధ్యానింపఁబడలేదు; స్వర్గ...పటుః - స్వర్గద్వార = స్వర్గంపుద్వారముయొక్క, కవాట = తలుపును, పాటన = తెఱచుటయందు, పటుః = సమర్థమగు, ధర్మోఽపి = (జ్యోతిష్టోమాదికర్మలనుజేసి) పుణ్యమునైనను, న ఉపార్జితః = సంపాదింపఁబడినదికాదు; నారీ...యుగళం-నారీ=స్త్రీలయొక్క, పీన=బలిసిన, పయోధర=పాలిండ్లయొక్క, ఊరు=గొప్పదగు, యుగళం = జంట, స్వప్నేఽపి = స్వప్నమునందైనను, న ఆలిఙ్గితం = కౌఁగిలింపఁబడినది కాదు; మాతుః = తల్లియొక్క, యౌవనవనచ్ఛేదే=తారుణ్యమనెడి సుపుష్పితోద్యానవనమును నఱకుటయందు, వయం=మేము, కేవలం కుఠారా ఏవ = గొడ్డండ్రము మాత్రమే.

తా. సంసారవిచ్ఛేద మగునట్లు మోక్షప్రాప్తికై యీశ్వరధ్యానము జేయమైతిమి, స్వర్గద్వారముఁ దెఱపించు ధర్మమునేని కావింపమైతిమి. ఒండె జవరాండ్ర బిగిచనుదోయి స్వప్నముననైనఁ గౌఁగిలించుకొని యెఱుఁగము, నిశ్చయముగా మేము తల్లుల యౌవనమును బాడుసేయుటకు జన్మించితిమి.

ఉ. శ్రీరమణీయశంభుపద ♦ చింత యొనర్చుట లేదు గోపుర
ద్వారకవాటపాటనసు ♦ ధర్మము సేయుట లేదు సుందరీ
హారికుచోరులబ్ధిఁగల ♦ నైన నెఱుంగము మాతృయౌవనో
దారవనీకుఠారములు ♦ మై జనియించినవార మిమ్మహిన్.

శ్లో. నాభ్యస్తా భువి వాదిబృన్దదమనీ విద్యా వినీతోచితా
ఖడ్గాగ్రైః కరికుమ్భపీఠదళనై ర్నాకం న నీతం యశః,
కాన్తాకోమలపల్లవాధరరసః పీతో న చన్ద్రోదయే
తారుణ్యం గతమేవ నిష్ఫల మహో! శూన్యాలయే దీపవత్. 46

వ్యా.—నేతి.—దమ్యతే భజ్యతే అనయేతి దమనీ భఞ్జనీ - ప్రతివాదిబృన్దానాం ప్రతిభటవాదీశ్వరనివహానాం-దమనీ-అథవా - ప్రతివాదినాం బృన్దాని దమయతీతి తథోక్తా - సంప్రదాయశుద్ధ దేశికాచార్యశిక్షానిబన్ధన నిష్కృష్టవక్తృప్రయుక్త పీఠ్యాతిశయవర్ధమానప్రతివాదిపాణ్డిత్యగర్వనిర్వాపణసమర్థేత్యర్థః * 'కృత్యల్యుటో

బహుళ' మిత్యభయత్రాపి కర్మకర్తరి ల్యుట్ - టిత్త్వాత్ జీప్, తథా, వినీతానాం సాధూనాముచితా సహృదయహృదయాహ్లాదినీత్యర్థః - యద్వా - వినీతానాం వినయవిధేయత్వాదిగుణోపేతానాం - శిక్షితానామితి యావత్ - ఉచితా అభ్యాసార్హా - ని. 'అభ్యాసేఽప్యుచితం న్యాయ్య' మిత్యమరః. విద్యా వేదశాస్త్ర పురాణాదిరూపా, నాభ్యస్తా నాభ్యాసవిషయీకృతా - సమ్యక్ న పరిశీలితేతి యావత్ - అధీతాఽపి విద్యా సమ్యక్పరిశీలనాభావే ఫలవదర్థావబోధకాపర్యవసాయిత్వా దనధీతప్రాయైవ భవతీతి భయాత్ - 'ఆవృత్తిరసకృదుపదేశా' దితి న్యాయేన తత్పరిశీలనస్య కౢప్తేశ్చ సర్వథా పరిశీలనస్యావశ్యకత్వమ్ - ప్రథమతః అనధీతైవ చేన్న తత్ర ప్రత్యుత్తరావకాశః - ఏవం వ్యవస్థాయాం సత్యాం 'విద్యా నామ నరస్య రూపమధిక' మిత్యాది వచనేన కీర్తిప్రతిష్ఠావిజ్ఞానాదిఫలసాధనతయా అధ్యయనపూర్వకమభ్యసనీయేతి బోధితా విద్యా నాధీతా నాభ్యస్తా చ - తత స్తత్సాధ్యఫలజాతమపి న సఙ్గృహీతమితి భావః. తథా, కరికుమ్భాః పీఠానీవ తేషాం దళనై ర్విదారకైః-అథవా కరికుమ్భపీఠాని దళయన్తీతి తథోక్తాని - తైః * శత్రుసేనాసంరమ్భవిజృమ్భమాణ కరికుమ్భస్థలపాటననిరాఘాటపాటవైరిత్యర్థః. * 'దళ విదళన' ఇతి ధాతోః పూర్వవల్ల్యుట్, ఖడ్గాగ్రైః, యశః కీర్తిః, నాకం స్వర్గం - ని. 'స్వర్గాన్తరిక్షయోర్నాక' ఇత్యమరః. న నీతం న ప్రాపితం, క్షత్త్రధర్మేణ లోకాన్తరశ్లాఘనీయకీర్తిరపి న సంపాదితేత్యర్థః. యథా లోకే ప్రాసాదాద్యున్నతస్థానం ప్రాపణీయం వస్తు వేణుదణ్డాగ్రాదినా ప్రాపయన్తి తద్వదితి ధ్వనిః. అథవా - ఖడ్గాగ్రైః ఖడ్గధారాభి స్సాధనై ర్యాని కరికుమ్భపీఠానాం దళనాని విదారణాని-తైర్హేతుభిః-శత్రుసేనాదన్తినివహారున్తుదఖడ్గప్రహారై రిత్యర్థః. యశః నాకం న నీతం - 'కీర్తిం స్వర్గఫలామాహురాసంసారం విపశ్చిత' ఇత్యాదివచనైః స్వర్గసాధనత్వేన నివేదితాఽపి కీర్తిర్న సంపాదితా - తత స్తత్సాధ్యఫలలాభో న జాత ఇతి భావః. అత్రక్షితితలే 'కిం జన్మ! కీర్తిం వినే' తి వచనాజ్జన్మసాఫల్యార్థం కీర్తేః పృథఙ్ముఖ్యత్వేన సంపాదనీయత్వాదానుషఙ్గికఫలత్వాత్సాధనాన్తరత్వాత్స్వర్గమాత్రసాధకత్వాచ్చ 'స్వర్గద్వారకవాటపాటనపటు ర్ధర్మోఽపి నోపార్జిత'ఇత్యనేన న పౌనరుక్త్యమిత్యవగన్తవ్యం. 'నాకం న నీతం యశ' ఇత్యత్ర * 'నీ వహ్యోర్నే'తి వచనాద్ద్వికర్మకాన్నయతేః కర్మణి క్తప్రత్యయః. అత ఏవ యశసః ప్రథమాన్తస్య ప్రధానకర్మత్వమ్ - అన్యత్త్రాకథితం చేతి -

'ప్రధానకర్మణ్యాఖ్యేయే లాదీనాహు ర్ద్వికర్మణామ్,
అప్రధానే దుహాదీనాం ణ్యన్తే కర్తుశ్చ కర్మణః.'

vedanta.sangraham

ఇతి వచనాత్. తథా చన్ద్రోదయే చన్ద్రోదయసమయే; కాన్తాయాః ప్రియతమాయాః కోమలో మృదులో యః - పల్లవాధరః కిసలయకల్పాధరోష్ఠః - తస్య-రసః అధరామృత మిత్యర్థః, న పీతః నాస్వాదితః. ని. 'తిక్తాదా చామృతే చైవ నిర్యాసే పారదే ధ్వనౌ - రస' ఇతిశబ్దార్ణవే. 'పల్లవాధరసుధా పీతే' తి పాఠే స్పష్టోఽర్థః-అతో న తృతీయపురుషార్థో ఽపి సంపాదిత ఇతి భావః. తటస్థోద్దీపనవిభావస్య చన్ద్రస్య శృఙ్గారరసనిమిత్తకారణత్వాత్త దుదయోక్తిః తదుక్తం శృఙ్గారతిలకే—'మలయానిలచన్ద్రాద్యాస్తటస్థాః పరికీర్తితా' ఇతి, అతస్తారుణ్యం యౌవనం, శూన్యాలయే నిర్జనగేహే, దీపేన తుల్యం దీపవత్ * 'తేన తుల్యం క్రియా చేద్వతి' రితి వతిప్రత్యయః, నిష్ఫలం నిరర్థకమేవ, గతం - యథా శూన్యగృహదీపస్య కస్యచి దప్యనుపయోగాన్నిరర్థకత్వం తథా తారుణ్యస్యాపి కస్యచిదప్యర్థస్యాసాధకత్వాన్నిరర్థకత్వమిత్యర్థః. అహో ఇత్యాశ్చర్యే విషాదే వా. తద్ధి తగతేయముపమా.

టీ. భువి - భూమిలో, వాదిబృందదమనీ = ప్రతివాదుల సమూహమును గెలుచు నదై, వినీత ఉచితా = వినయవిధేయాదిగుణోపేతులకు తగినదైన, విద్యా = వేదశాస్త్ర పురాణాదులు, నాభ్యస్తా = అభ్యసింపఁబడినవి కావు; కరికుమ్భపీఠదళనైః = ఏనుఁగుల యొక్క పీఁటములవంటి కుంభస్థలములను చీల్చునవి యగు, ఖడ్గాగ్రైః = కత్తివాదరలచే, యశః = కీర్తి, నాకం = స్వర్గమును, నీతం న = పొందింపఁబడినది కాదు; చన్ద్రోదయే = చంద్రోదయకాలమున, కాన్తా...రసః-కాన్తా = ప్రియురాలియొక్క, కోమల = మృదు వైన, పల్లవాధర=చిగురువంటి మోవియొక్క, రసః = అమృతము, పీత్వా న = అనఁబడ లేదు, తారుణ్యం=జవ్వనము, శూన్య ఆలయే=పాడుపడిన ఇంట, దీపవత్ = దీపమువలె, నిష్ఫలమేవ = వ్యర్థముగానే, గతం = గడచినది. అహో = ఆశ్చర్యము.

తా. ప్రతివాదుల నణఁగఁ ద్రొక్కఁజాలిన యుత్తమోచితమగు విద్య నభ్యసింపనైతి. సమరమునందు శత్రుగజకుంభస్థలముల ఖడ్గాగ్ర ములతోఁ జీల్చి స్వర్గమంటుయశము నేని యార్జింప లేనయితిని. చందురు పొడుపున నెచ్చెలి చిఱుదొండపండువంటిమోవి నొక్కి తేనియ నాని తనియనేని తనియనైతిని. ఇస్సిరో! ఎందునకునుగాని నాతారుణ్యముఁ బాడుకొంపలోని దీపమట్లు నిరుపయుక్తముగాఁ గడచెనుగదా!

చ. వలనుగ విద్య నేర్చి ప్రతి । వాదుల గెల్చుట లేదు కుంభిని
ర్దళన నిశాతఖడ్గముల । దైవతలోకమునందుఁ గీర్తులుం
నిలుపుట లేదు చారురమ । ణీమధురోష్ఠముఁ గ్రోలలేదు ని
ష్ఫల మయి జవ్వనం బరిగెఁ । బాడుగృహంబున దీపముంబలెన్.

శ్లో. విద్యా నాధిగతా కళఙ్కరహితా విత్తం చ నోపార్జితం
శుశ్రూషాఽపి సమాహితేన మనసా పిత్రోర్న సమ్పాదితా,
ఆలోలాయతలోచనాః ప్రియతమాస్స్వప్నేఽపి నాలిఙ్గితాః
కాలోఽయం పరపిణ్డలోలుపతయా కాకైరివ ప్రేరితః. 47

వ్యా.—విద్యేతి.—కళఙ్కరహితా నిష్కళఙ్కా - సప్రమాణేత్యర్థః, విద్యా, నాధిగతా నాభ్యస్తా నాధీతేతి యావత్ - 'నాభ్యస్తా ప్రతివాదిబృన్దదమనీ' త్యత్ర ఉక్తభావ ఏవాత్రాప్యనుసంధేయః, విత్తం త్యాగభోగపర్యాప్తం ధనం చ నో పార్జితమ్-

'యస్యాస్తి విత్తం స నరః కులీన స్స పణ్డిత స్స శ్రుతవాన్ గుణజ్ఞః,
స ఏవ వక్తా స చ దర్శనీయస్సర్వే గుణాః కాఞ్చన మాశ్రయన్తి.'

ఇత్యుక్తేః-

'ధనమార్జయ కాకుత్స్థ ధనమూలమిదం జగత్,
అన్తరం నాభిజానామి నిర్ధనస్య మృతస్య చ.'

ఇత్యాదివచనే చ బహుఫలసాధనతయా అర్జనీయమిత్యుపదిష్టం విత్తం నార్జితం - తత స్తత్సాధ్యఫలమపి న సాధితమితి భావః, నను-

'అర్థానామర్జనే దుఃఖమర్జితానాం చ రక్షణే,
రక్షితానాం వ్యయే దుఃఖం ధిగర్థం దుఃఖభాజనమ్.'

ఇతి నిషేధోక్తేః కథం తదుపార్జనాభావానుశోచనమితి చేత్సత్యం - తస్యావ్యవహితావిసంవాద్యైహికాముష్మికఫలజనకత్వేనాభ్యర్హితత్వాత్పురుషార్థపర్యవసానాచ్చ న దోష ఇతి మన్తవ్యం, తథా, సమాహితేన సావధానేన ప్రసన్నేనత్యర్థః, మనసా అన్తఃకరణేన - అన్తఃకరణశుద్ధిపూర్వకం విహితస్య కర్మణః ఫలజనకత్వనియమాదితి భావః. పిత్రోర్మాతాపిత్రోరిత్యర్థః, ని. 'మాతాపితరౌ పితరౌ వి' త్యమరః, *'పితా మాత్రే' త్యేకశేషః. శుశ్రూషా పరిచర్యా సేవేతి యావత్. ని. 'శుశ్రూషా శ్రోతుమిచ్ఛాయాం పరిచర్యావధానయో' రితి విశ్వః న సంపాదితా న కృతా-

'మాతాపితృసమం దైవం సర్వేషాం న హి విద్యతే,
తస్మాత్సమర్చయేన్నిత్యం పితరౌ దేవ రూపిణౌ.'

ఇత్యాదివచనైః సర్వేశ్వరారాధనకల్పతయా బహుఫలదాయకత్వేన కర్తవ్యేతి బోధిత పితృసేవా న కృతా - తత స్తత్సాధ్యఫలమపి న సంపాదిత మితి భావః, ఆలోలే చఞ్చలే తరళే - ఆయతే కర్ణాన్తవిశ్రాన్తే చ - లోచనే యాసాం తాః - జగన్మోహనయన విలాసవత్య ఇత్యర్థః. ప్రియతమా అత్యన్తమనోవినోదకారిణ్యః సంభోగయోగ్యాస్స

మానురాగిణ్యా స్తరుణ్య ఇత్యర్థః. అన్యథా రసాభాసప్రసక్తాత్, స్వప్నేఽపి నాలిఙ్గితాః ఏతేనాత్యన్తమిథ్యాభూతస్వప్నాలిఙ్గనాభావానుశోచనేన జాగ్రద్దశాయాం తస్యాత్యన్తా సంభావితత్వం సూచ్యతే, ననుకామనిష్పత్త్యర్థమఙ్గనాలిఙ్గనాధరచుమ్బనాదికమావశ్యకం-తత్ర పూర్వశ్లోకే అధరచుమ్బనముక్తం-కిం తు పూర్వతరశ్లోకోక్తమేవ ఆలిఙ్గనం పునరత్రాప్యుక్త-మతః పౌనరుక్త్యదోషః ప్రసక్త ఇతి చేన్న-తత్ర కతిపయాఙ్గనాలిఙ్గనాభావమాత్రానుశోచనమత్ర తు సర్వాఙ్గనాలిఙ్గనాభావానుశోచనమితి న దోషప్రసక్తిరితి వేదితవ్యమ్; కిం త్వయం పరివర్తమానః, కాలః, కాకైర్బలిభుగ్భిరివ అస్మాభిరితి శేషః. పరపిణ్డేషు పరాన్నేషు - లోలుపతయా లాలసతయా - సావమానపరపిణ్డాదనకుక్షిమ్భరితయేత్యర్థః. ప్రేర్యతే యాప్యతే - న త్వర్థసాధకతయేతి భావః. ని. 'పరాన్నః పరపిణ్డాద' ఇత్యమరః * ప్రపూర్వాదీరయతేః కర్మణి లట్, ఏతత్సర్వం కాలవిలసితమేవేతి తాత్పర్యమ్; యద్యప్యత్ర వైరాగ్యప్రకరణే ధర్మార్థ పితృశుశ్రూషావిద్యాయశోఽధిగమానాం యథా కథఞ్చిత్పురుషార్థోపయోగితయా తదభావానుశోచనం వక్తుం యుక్తం-న త్వఙ్గనాలిఙ్గనాదిసంభోగాభావానుశోచనం - తదపి శ్లోకత్రయేణ త్రివారసిద్ధ్యర్థం కథయితు మత్యన్తాయుక్తం-నను విద్యాధ్యయనాభావే ద్వివారానుశోచనం న యుక్తమితి చేన్న-తస్యా ఉపాదేయత్వేన శతకృత్వస్తదభావానుశోచనేఽప్యనౌచిత్యాభావాత్-అన్యస్య త్వనుపాదేయత్వాదేతదనుశోచనమనుచితమివ ప్రతిభాతి-తథాఽపి తస్యాపి పురుషార్థమధ్యపరిగణనయా సంపాతాపాతత్వాత్-ప్రసూతిభాజో విశ్వస్య శ్రీపుంసాభ్యామేవ నిష్పన్నత్వాత్కామస్య పురుషార్థత్వేన చ పితృఋణవిమోచనహేతుభూతతయా చ తాదృశశాస్త్రస్య మహాపురుషప్రణీతత్వాత్ - 'ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభేతి' భగవద్వచనాత్తద్విరుద్ధస్యైవానుపాదేయత్వాత్-అత్ర తు తదవిరుద్ధస్యైవ తత్కామస్య వివక్షితత్వేనోపాదేయత్వాచ్చ తదేవానుశోచితు ముచితం, యద్వా - లోకే తావదుత్తమవస్త్వలాభే అధమవస్త్వపేక్షా - తస్యాప్యలాభే తదనుశోచనం ప్రాయశః ప్రసిద్ధం-యథా పిపాసితస్యాలబ్ధ శర్కరాపానకస్యారనాళాపేక్షాయాం తదలాభే అనుశోచనం-తద్వత్కాలవిప్రలబ్ధస్యానధిగతపరమార్థానామపేక్షాయాం పదలాభేఽనుశోచనముచితమేవ, అత ఏవ శ్లోకత్రయేఽపి ప్రతిశ్లోకం పూర్వార్ధే ఉత్తమమధ్యమభేదేన పక్షద్వయాభావానుశోచనముక్త్వా అధమత్వాతిశయేన తృతీయపక్షే తదభావానుశోచనముక్తమిత్యల మతిప్రపఞ్చేన.

టీ. కళఙ్కరహితా = నిర్దోషమైన, విద్యా=శాస్త్రము, న అధిగతా=అభ్యసింపఁబడలేదు; విత్తంచ = ధనమును, న ఉపార్జితం = సంపాదింపఁబడినదికాదు, సమాహి

Vedanta. Sangraham

తేన = సావధానముగల, మనసా=మనస్సుతో, పిత్రోః = మాతాపితరులకు, శుశ్రూషా పరిచర్యా, సంపాదితా న = చేయఁబడినది కాదు; ఆలోలాయతలోచనాః = చంచలములును-కర్ణాంత విశ్రాంతములును నగు జగన్మోహన నయన లగు, యువతయః = కామినులు, స్వప్నేఽపి - కలయందైనను, ఆలిఙ్గితాః న = కౌఁగిలింపఁబడినవారు కారు; అయం కాలః = ఈకాలము, కాకైః ఇవ = కాకులచేతవలె, పరపిణ్డలోలుపతయా = ఇతరుల యన్నమును తినుటయందలి యాసచే, ప్రేరితః = కడపఁబడినది.

తా. నిష్కళంకమయిన విద్యను నేర్వలేదు. ధనము నార్జింపలేదు. నిలుకడ గలమనసుతోఁ దలిదండ్రులకు సేవ కావింపలేదు. చంచలవిశాల నయన లగు మించుఁబోండ్లకౌఁగిలింతల స్వప్నమునన్నైన నందుకొనలేదు. కాకులవలెఁ బరపిండములకై తిరిగి కాలమును గోలుపోయితిమి.

చ. వినయవిశేషహృద్య లగు విద్యలు నేర్చుటలేదు నీతిచే
ధనమును గూర్పలేదు తలి దండ్రులసేవయుఁ జేయలేదు చ
క్కనిచిగురాకుఁబోండ్లబిగి కౌఁగిలియుం గలనైనలేదు గో
బ్బున సమయంబు కాకులకుఁ బోలె గతించెఁ బరాన్నభుక్తులన్.

శ్లో. వయం యేభ్యో జాతాశ్చిరపరిగతా ఏవ ఖలు తే
సమం యైస్సంవృద్ధాస్స్మృతివిషయతాం తేఽపి గమితాః,
ఇదానీమేతే స్మః ప్రతిదివసమాసన్నపతనా
గతాస్తుల్యావస్థాం సికతిలనదీతీరతరుభిః. 43

వ్యా.—అథ కాలవికలనావిపాకవచనమాహ—వయమితి—వయం యేభ్యో మాతాపితృభ్యో, జాతా ఉత్పన్నాస్తే చిరపరిచితా ఏవ చిరకాలపరిచయవన్త ఏవ వినష్టా ఏవేత్యర్థః ఖలుశబ్దోఽత్ర నిశ్చయే వాక్యాలంకారే వా, తథా యైర్జనైస్సమం, సంవృద్ధాస్సమ్యగ్వృద్ధిం గతాః-'సంవృత్తా' ఇతి పాఠే ప్రవృత్తా ఇత్యర్థః. తేఽపి, స్మృతివిషయతాం స్మరణగోచరత్వం, గమితాః ప్రాపితాః కాలేనేతి శేషః-తేఽపి నష్టా ఇత్యర్థః * గమేర్ణ్యన్తాత్కర్మణి క్తః * 'గతిబుద్ధీ'త్యాదినా అణి కర్తుః కర్మణి 'ణ్యన్తే కర్తుశ్చ కర్మణ' ఇతి వచనాత్ - అథవా గమితా గతా ఇత్యర్థః. స్వార్థే ణిచ్ 'రామో రాజ్యమకారయది' తి వత్, ఇదానీం వార్ధకావస్థాయామేతే వయం, ప్రతి దివసం ప్రత్యహం * యథార్థేఽవ్యయీభావః, ఆసన్నం సమీపవర్తి - పతనం నిధనం యేషాం తే తథోక్తాః, అత ఏవ, సికతాఽస్మిన్నస్తీతి సికతిలం సైకతప్రాయం * 'దేశే లుబిలచౌ చే' త్యనేన తదస్త్యస్మిన్నిత్యర్థే ఇలచ్ ప్రత్యయః - యన్నదీతీరం నదీతట

Vedanta Sangraham

ప్రదేశః - తత్ర యే - తరవః వృక్షాస్తైస్తుల్యావస్థాం గతాః సమదశాం ప్రాప్తాః స్మః, శీఘ్రమేవ యాస్యామ ఇత్యర్థః. ఏతత్సర్వం కాలకృతమేవ - అన్యథా కథమన్యస్యేదృక్సామర్థ్యమితి భావః.

అత్ర యే తరఙ్గభఙ్గ్యా ఘాతైస్సికతాపనయే అవిలమ్బేన తరుణాం నిర్మూలః- తద్ద్యోతనార్థం నదీతీరస్య సికతిలవిశేషణం-

ని. 'స్త్రీ శర్కరా శర్కరిలశ్శార్కరశ్శర్కరావతీ,
దేశ ఏ వాదిమా వేవమున్నేయాః సికతావతి.' ఇత్యమరః.

శిఖరిణీవృత్తమ్.

టీ. వయం=మేము, యేభ్యః = ఎవరినుండి, జాతాః=పుట్టితిమో, తే=వారు, చిరపరిగతాః ఏవఖలు=బహుకాలమునకు మునుపే చచ్చినవారలేకదా; యైః సమం = ఎవరితోఁగూడ, సంవృద్ధాః = చక్కఁగాఁ బెరిగితిమో, తేఽపి = వారును, స్మృతివిషయతాం=స్మరణకువచ్చుటను, గమితాః = పొందింపఁబడిరి; ఇదానీం = ఇప్పుడు (వార్ధకావస్థలో), ప్రతిదివసం=దినదినమునకు, ఆసన్నపతనాః = దగ్గఱిన చావుకలవారమై, సిక... తరుభిః-సికతిల = ఇసుకగలదైన, నదీతీర = ఏటిగట్టునందలి, తరుభిః=చెట్లతో, తుల్యఅవస్థాం = సమానమగు దశను, గతాః=పొందినవారమై, ఏతేస్మః = ఇదిగో ఉన్నాము.

తా. మమ్ముఁ గన్న తలిదండ్రులు గతించి చిరకాలమైనది. ఎవరితోఁ బెరిగితిమో వారును స్మరణీయులైరి. ఇప్పు డీమాకును, ఇసుకపాఱుగానున్న యేటిదరిని గలచెట్టునకువలెఁ గూలుకాలము చేరువగుచున్నది.

ఉ. తాలిమి మాలి కన్నతలి ♦ దండ్రులఁ దోడ మెలంగువారలం
గాలము గొలువుచ్చె నని ♦ కానరు ఘోరజరాభరార్తులై
తూలుచు నిత్యసన్నిహిత ♦ దుర్దశులై సికతాలగన్నదీ
కూలమహామహీజముల ♦ కుఱా సరివత్తురు మూఢమానసుల్.

శ్లో. ఆయుర్వర్షశతం నృణాం పరిమితం రాత్రౌ తదర్ధం గతం
తస్యార్ధస్య పరస్య చార్ధమపరం బాలత్వవృద్ధత్వయోః,
శేషం వ్యాధివియోగదుఃఖసహితం సేవాదిభిర్నీయతే
జీవే వారితరఙ్గచఞ్చలతరే సౌఖ్యం కుతః ప్రాణినామ్. 49

వ్యా.—అథ ప్రాణినాం విచార్యమాణే సుఖలేశస్యాప్యవకాశో నాస్తీత్యాహ— ఆయురితి.—నృణాం మర్త్యానామాయుః జీవితావధికాలః, వర్షశతం శతసంవత్సరాత్మకం, పరిమితం క్లప్తం-బ్రహ్మణేతి శేషః. ని. 'వింశత్యాద్యాస్సదైకత్వే సర్వాస్సంఖ్యేయసంఖ్య

యో' రిత్యమరః. తదర్ధం తస్య వర్షశతస్యార్ధం - పఞ్చాశద్వత్సరాత్మకం, రాత్రౌ గతం. ఇన్ద్రియవ్యాపారోపరమరూపనిద్రావస్థయా గళితం భవతీత్యర్థః. పరస్య తస్య జాగరూకేణ వర్తమానస్యార్ధస్య పఞ్చాశద్వత్సరాత్మకస్యాపర మన్యదర్ధం - పఞ్చవింశతిసంవత్సరాత్మకం, బాలత్వవృద్ధత్వయోర్గతమజ్ఞానాశక్తత్వావస్థావిషయతయా నష్టమిత్యర్థః. ద్వాదశసంవత్సరాత్మకమేకమర్ధం బాలత్వే అన్యద్వృద్ధత్వ ఇతి వివేకః. శేషం పఞ్చవింశతిసంవత్సరాత్మకమేతదవశిష్టార్ధం, వ్యాధిభిః రోగైః - వియోగదుఃఖైః పుత్త్రకళత్త్రాది విరహప్రయుక్తదుఃఖైస్సహితం సత్ -సేవాదిభిః స్వజీవనార్థం విత్తవత్సు పరిచర్యాదికష్ట కర్మభిర్నీయతే అతివాహ్యతే. అతః వారితరఙ్గవచ్చఞ్చలతరే అతిచఞ్చలే క్షణిక ఇత్యర్థః. జీవే జీవనే, ప్రాణినాం, సౌఖ్యం సుఖం, కుతః? న కుతోఽపీత్యర్థః; ఉక్తరీత్యా విచార్యమాణే సుఖలేశస్యాప్యనవకాశా దితి భావః.

టీ. నృణాం=మర్త్యులకు, ఆయుః = జీవితకాలము, వర్షశతం = నూఱుసంవత్సరములు, పరిమితం=క్లప్తముగ గణింపఁబడినది. తదర్ధం = దానిలో సగము, రాత్రౌ=రాతిరియందు, గతం=చనినది. తస్య పరస్య అర్ధస్య = ఆవేఱుసగములో, అపరం అర్ధం = మఱియొకసగము, బాలత్వ వృద్ధత్వయోః = పసితనమునను, ముదిమియందును, గతం=కడచినది, శేషం=కొరవ, వ్యాధివియోగాదుఃఖసహితం సత్=రోగములయు, ఎడబాపులయు, దుఃఖముతోఁకూడినదై, సేవాదిభిః = కొలువు మొదలగువానిలో, నీయతే = కడపఁబడుచున్నది. (కావున), వారి...తరే - వారి తరఙ్గ = నీటియలవలె, చఞ్చలతరే = మిక్కిలి యస్థిరమైన, జీవే=బ్రతుకునందు, ప్రాణినాం = జనులకు, సౌఖ్యం = సుఖము, కుతః = ఎక్కడిది ?

తా. మనుజుల కాయుఃపరిమితి 100 వత్సరములు, అందు సగము (50) వేండ్లు నిద్రలోఁ బోవును. మిగిలిన 50 సంవత్సరములలోఁ బసితనము, ముసలితనములో 25 వర్షములు పోవును. రోగములతోను, ఎడఁబాటులతోను, దుఃఖములతోను నిండినతక్కు 25 వత్సరములును బొట్టకై సేవాదికృత్యములతోఁ గడపవలయును. మఱి యీజీవితమన్ననో నీటివలెఁ జంచలము. ప్రాణుల కింక సౌఖ్య మెట్లు ?

ఉ. ఆయువు నూఱువత్సరము ♦ లందు సగంబు నశించె నిద్రచే
నాయఱలో సగంబు గత ♦ మయ్యెను బాల్యజరాప్రసక్తిచేఁ
బాయక తక్కినట్టిసగఁ ♦ బాలు గతించుఁ బ్రయాసవృత్తిచే
నాయువు చంచలం బగుడుఁ ♦ బ్రాణుల కెట్లు సుఖంబు చేకుఱున్,

శ్లో. క్షణం బాలో భూత్వా క్షణమపి యువా కామరసికః
క్షణం విత్తైర్హీనః క్షణమపి చ సమ్పూర్ణవిభవః,
జరాజీర్ణైరఙ్గైర్నట ఇవ వలీమణ్డితతను
ర్నరస్సంసారాన్తే విశతి యమధానీయవనికామ్. 50

వ్యా.—అథ కాలత్రయయుక్తబాల్యాద్యవస్థాక్రమేణ మర్త్యః సర్వోఽపి మ్రియత ఇత్యుపసంహరతి—క్షణమితి.—క్షణం క్షణమాత్రమేవ కాలమిత్యర్థః *అత్యన్తసంయోగే ద్వితీయా, బాలః శిశుర్భూత్వా. తథా క్షణమపి, కామేన మన్మథేన రసికః శృఙ్గారరసాభినివిష్టః - యద్వా - కామ్యన్తే అభిలష్యన్త ఇతి కామాః - కామినీ సంభోగాదివిషయాస్తేషు - రసికః అనురాగవాన్, యువా తరుణశ్చ, భూత్వా, తథా క్షణం, విత్తైర్హీనో నిర్ధనో, భూత్వా, క్షణమపి సంపూర్ణవిభవః పరిపూర్ణధనశ్చ భూత్వా. ని. 'అర్థ రై విభవా అపీ'తి పర్యాయేష్వమరః. తథా, క్షణం జరయా-జీర్ణైః శిథిలైః - విశ్లిష్టసంధిబంధైరితి యావత్ - అఙ్గైరుపలక్షితః, అత ఏవ, వలీభిర్విశ్లిష్ట చర్మభఙ్గీభి-ర్మణ్డితా భూషితా చిహ్నితేతి యావత్ - * 'మడి భూషణ'ఇతి ధాతోః కర్మణి క్తః- తనుర్గాత్రం-యస్య తథోక్తా, భూత్వా, నరస్సర్వోఽపీత్యర్థః. నటస్తత్తద్వేషధారీ నర్తక ఇవ - సంసారస్య బాల్యయౌవనాద్యవస్థానుభవరూపసంసారకపట నాటకస్య - నాట్యప్రసఙ్గాదమ్బరస్య చ-అన్తేఅవసానే, యమో ధీయతేఽత్రేతి యమధానీ యమరాజధానీ సంయమనీ నామ్నా యమపురీ * 'కరణాధికరణయోశ్చే'తి ల్యుట్ టిత్త్వాత్ ఙీప్. సా యవనికా ప్రతిసీరా తిరస్కరణీవ-తాం విశతి మృతో భవతి-అన్యత్ర ప్రవిష్టో భవతీత్యర్థః. ని. 'ప్రతిసీరా యవనికే' త్యమరః. నటే విశేషణాని యోజ్యాని.

ఉపమాలంకారః. శిఖరిణీవృత్తమ్.

టీ. నరః = మర్త్యుఁడు, నట ఇవ = నట్టువునివలె, క్షణం = నిమిషము, బాలః = బాలుఁడు. భూత్వా = అయి, క్షణమపి = నిమిషమే, కామరసికః = భోగరసికతతోను. యువా=పడుచువాఁడును, (అయి), క్షణం=నిమిషము, విత్తైః=ధనముచే, హీనః=లేమిగల వాఁడు - కొఱవడినవాఁడును, (అయి), క్షణమపి = నిముసములోపుగనే, సంపూర్ణవిభవః=పరిపూర్ణధనముగలవాఁడు, (అయి), జరాజీర్ణైః = ముసలితనముచే శిథిలమైన, అఙ్గైః = అవయవములతో, వలీ...తనుః-వలీ=ముడుతలచే, మణ్డిత = చిహ్నితములైన, తనుః = దేహముగలవాఁడు, (అయి), సంసారఅన్తే = బాల్యయౌవనాద్యనుభవరూపసంసారమను

కపటనాటకముయొక్క అవసానమునందు, యమధానీయవనికాం = తెరవంటిదగు యమపురిని (సంయమిని), విశతి = చొచ్చును (చచ్చు ననుట).

తా. సంసార మనెడు కపటనాటకమున నరుఁ డను నట్టువు, కొలఁది కాలము బాలుఁడుగను, మఱికొంత కాలము భోగరసికతతోఁ బడుచువాఁడుగను, ఇంకఁ గొంత కాలము దరిద్రుఁడుగను, మఱియుఁ గొంత కాలము ఐశ్వర్యశాలిగను, ఆపైఁ గొంత కాలము ముడుతకాళ్ల ముదుసలిగను నటించి తుదకు యమపుర మను తెరమఱుఁగునకుఁ జొచ్చును.

ఉ. బాలకుఁడై క్షణంబు యువభావయుతుం డయి కొంత కాల ము
ద్వేలదరిద్రుఁ డై క్షణము విత్తసమన్వితుఁడై క్షణంబు జీ
ర్ణాలసగాత్రుఁడై నటునియట్ల నటించి తుదిన్ నరుండు యా
మ్యాలయనామ మైనతెరయందుఁ జొరంబడు సత్వరంబుగన్.

ఇది వైరాగ్యశతకమునందు కాలమహిమానువర్ణన మను
ఐదవ దశకము.

యతినృపతిసంవాదము

శ్లో. త్వం రాజా వయముప్యుపాసితగురుప్రజ్ఞాభిమానోన్నతాః
ఖ్యాతస్త్వం విభవైర్యశాంసి కవయో దిక్షు ప్రతన్వన్తి నః,
ఇత్థం†మానధనాతిదూరముభయోరప్యావయోరన్తరం
యద్యస్మాసు పరాఙ్ముఖోఽసి వయమప్యేకాన్తతో నిఃస్పృహాః. 51

వ్యా.—అథ ఇహ కశ్చిత్కశ్చిద్భాగ్యోదయాదిత్థంభూతకాలవైషమ్యం జ్ఞాత్వా వైరాగ్యాద్యది యతిర్భవేత్తదా నైరపేక్ష్యాత్తృణమివ జగజ్జాలమాలోకయన్నవధీరితానువర్తనేచ్ఛా రాజ్ఞా సహ సంవాదం కర్తుం శక్నుయాన్నాన్యథా. అతో నిరఙ్కుశత్వయతిభావోఽవశ్యం సంభావనీయ ఇతి వివేకినాం జ్ఞాపయితుం తత్సంవాదప్రకారమాహ — త్వమితి.—త్వం, రఞ్జయతీతి రాజా మహోన్నత ఇత్యర్థః. వయముప్యుపాసితాస్సేవితా - గురవః ఆచార్యాః - యయా సా తథోక్తా - 'ఆచార్యవాన్ పురుషో వేద' ఇతి శ్రుతేః - నిరన్తరగురుసేవాతత్పరేత్యర్థః. యద్వా - ఉపాసితా - గురూపాసనావశాత్సంపాదితా - గురుః శ్రేష్ఠా చ యా ప్రజ్ఞా త్రైకాల్యగోచరబుద్ధివిశేషప్రవృత్తి-స్తయా యోఽభిమాన అగ్రహస్తేనోన్నతాః ఉత్కృష్టాః, త్వం, విభవైర్ధన

Vedanta Sangraham

సంపద్భిః, ఖ్యాతః సర్వత్ర ప్రసిద్ధః, తథా, కవయః విద్వాంసః - యద్వా-విచిత్ర ప్రబన్ధవచనరచనాచాతురీధురీణప్రతిభాసంపన్నాః కవయితారః, నోఽస్మాకం, యశాంసి కీర్తీః, దిక్షు దిగన్తరాళేషు, ప్రతన్వన్తి విస్తారయన్తి-ఏతే మహాన్తస్సంతతపరిచర్యాభినన్దితాచార్య కృపాకటాక్షలబ్ధప్రజ్ఞాభిమానమానస మహోత్సవశాలినః జ్ఞానవిజ్ఞానసంపన్నా మోక్షసామ్రాజ్యపట్టభద్రాస్తృణీకృత బ్రహ్మపురన్దరా ఇత్యస్మానపి కీర్తయన్తీత్యర్థః. తస్మాద్వయమపి ఖ్యాతా ఏవేతి భావః. అతః ఇత్థమనేన ప్రకారేణ, త్వం చాహం చాహం - తయోః - *'త్యదాదీని సర్వైర్నిత్య' మిత్యేకశేషః, ఉభయోరప్యన్తరం-తారతమ్యం,†మానధనాభ్యామతిదూరమత్యన్తవిప్రకృష్టం--త్వం కేవలం ధనవాన్-వయం తు ప్రజ్ఞాప్రయుక్తాభిమానధనవన్తః - అతః తవ చాస్మాకం చ సుమేరుసర్షపయోరివ మహదన్తర మిత్యర్థః. అతస్త్వమస్మాసు విషయే, పరాఙ్ముఖః అనాదరపరో, ఽసి యది-తర్హి, వయమప్యేకాన్తతో, నిస్పృహాః నిరపేక్షా-అనాదరపరా ఇత్యర్థః - త్వయీతి శేషః, అనాదరేఽప్యవస్థానే నాస్మాకమత్ర ప్రయోజనమస్తి - తవాస్మాస్వాదరశ్చేదస్మాకమపి త్వయ్యాదరస్తద్వశాదత్ర స్థాస్యామః-అన్యథాన్యత్ర గమిష్యామ ఇతి భావః. అత్ర 'త్వం రాజా వయ మి'త్యుపక్రమే 'వయమప్యేకాన్తతో నిస్పృహా' ఇత్యుపసంహారే చ బహువచనం ప్రయుజ్య ఆవయోరితి ద్వివచనప్రయోగః కథం యుజ్యత ఇతి చేత్సర్వేషాం సముదాయవివక్షయా వా ఆత్మసంభావనాయాం బహువచనప్రయోగేణ వా యుక్తత్వాన్న కోఽపి విరోధః. ఏవముత్తరత్రాఽపి ద్రష్టవ్యమ్. శార్దూలవిక్రీడితం వృత్తమ్.

టీ. త్వం = నీవు, రాజా = రాజవు - గొప్పవాఁడవు. వయమపి = మేమును, ఉపా...న్నతాః-ఉపాసిత=సేవింపఁబడిన, గురు = ఆచార్యులుగలవారై, ప్రజ్ఞా = త్రికాలములయందును జరుగుసంగతులు గోచరించు బుద్ధివిశేషప్రవృత్తియొక్క, అభిమాన = ఆగ్రహము-గర్వముచే, ఉన్నతాః=గొప్పవారము. త్వం=నీవు, విభవైః = ధనసంపత్తులచే, ఖ్యాతః=ప్రసిద్ధుఁడవు, నః = మాయొక్క, యశాంసి=కీర్తులను, కవయః = విద్వాంసులు, లేక, విచిత్రప్రబంధ వచన రచనాచాతురీ ధురీణసంపన్నులగు కవులు, దిక్షు = దిగంతరాళములయందు, ప్రతన్వన్తి=విస్తరింపఁజేయుదురు. ఇత్థం = ఇట్లు, మానద=గర్వమును ఖండించువాఁడా, ఆవయోః ఉభయోరపి = మనకు ఇరువురకును, అన్తరం = భేదము, నఅతిదూరం=మిక్కిలి దూరముకాదు. అస్మాసు=మావిషయమున, పరాఙ్ముఖః = పెడమొగముగలవాఁడవు, అసి యది=అగుదువేని, వయమపి=మేమును, ఏకాన్తతః=పూర్ణముగా-బొత్తిగా, నిఃస్పృహాః = ఆశలేనివారము.

తా. నీవు దొరవు; మేము గురుశుశ్రూషచే నార్జించిన ప్రజ్ఞా విభవముచే నధికులము. సొమ్మున నీవు పేరెత్తినవాఁడవు; జ్ఞానమున మాకీర్తిని కవులు దిగంతముల నించుచున్నారు. ఇవ్విధమున నీకును మాకును భేద మంతగా లేదు. నీవే మమ్ము లెక్కసేయవేని నిఃస్పృహులమగు మేమూ ని న్నాశించువారము.

ఉ. రాజవు నీవు మేము గురు । రాట్కలితప్రతిభాభిమానవి
భ్రాజితమానసాత్ములము । భవ్యధనప్రథితుండ వీవు స
ద్రాజి నుతించు మాయశము । దవ్వు సుమీ మనవాసి మమ్ము ని
ర్వ్యాజతఁ జూడవేని యనురాగము మాకును లేదు నీయెడన్.

శ్లో. అర్థానామీశిషే త్వం వయమపి చ గిరామీశ్మహే యావదర్థం
శూర స్త్వం వాదిదర్పవ్యుపశమనవిధావక్షయం పాటవం నః,
సేవన్తే త్వాం † ధనాఢ్యా మతిమలహతయే మామపి శ్రోతుకామా
మయ్యప్యాస్థా న తే చేత్త్వయి మమ సుతరా మేష రాజన్గతోఽస్మి.

వ్యా.—ఉక్తమేవార్థం భఙ్గ్యన్తరే ణాహ—అర్థానామితి.—త్వ, మర్థానాం ధనానామీశిషే ఈశ్వరో భవసి తథా వయమపి చ, యావానర్థో యావదర్థం-యావదభిధేయం యథా తథేత్యర్థః. * 'యావదవధారణే' ఇత్యవ్యయీభావః. ని. 'అర్థోఽభిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిష్వి'త్యమరః. గిరాం శాస్త్రవచనానా, మీశ్మహే-అశేషశాస్త్రవిశేషార్థానాం ప్రభవామ ఇత్యర్థః. 'విద్మహే' ఇతిపాఠే గిరాం యావదర్థ మశేషవిశేషార్థానిత్యర్థః. విద్మహే జానీమహే, తథా, త్వం, శూరః శౌర్యవాన్-రిపుదమన ఇతి శేషః, తథా, నోఽస్మాకం, వాదిదర్పవ్యుపశమనవిధౌ ప్రతివాదిగర్వనిర్వాపణవిధానే - ని. 'విధి ర్విధానే దైవే చే' త్యమరః. అక్షయ మవినాశి, పాటవం సామర్థ్య-మస్తీతి శేషః. త్వాం, † ధనాఢ్యా ధనస్వామినః. ని. 'ఇభ్య ఆఢ్యో ధనీ స్వామీ' త్యమరః. సేవన్తే భజన్తే-తదవినాశార్థం తదభివృద్ధ్యర్థం చేతి భావః. యద్వా ధనాఢ్యా ధనాఢ్యత్వాభిలాషిణః - రాజసేవయా ధనసంపాదనేచ్ఛవ ఇత్యర్థః. త్వాం సేవన్తే, మామప్యస్మానపీత్యర్థః, మతిమలహతయే బుద్ధిజాడ్యనివృత్త్యర్థమ్-

'యస్తు పర్యటతే దేశాన్ యస్తు సేవేత పణ్డితాన్,
తస్య విస్తారితా బుద్ధిస్తైలబిన్దురివామ్భసి.'

ఇతి వచనాదితి భావః. యద్వా-మతిమలాని రాగద్వేషాదయః-తేషాం హతయే ప్రక్షాళనార్థం - బుద్ధిశుద్ధిద్వారా జ్ఞానావాప్త్యర్థమిత్యర్థః. శ్రోతుం కామోఽభిలాషో యేషాం తే శ్రోతుకామాః - శుశ్రూషవః-'గురుముఖాచ్ఛ్రోతవ్య మి'తి న్యాయేనాస్మన్ముఖాచ్ఛాస్త్రార్థశ్రవణేచ్ఛవః - 'గురుశుశ్రూషయా విద్యే'త్యుపదేశవచనవిశ్వాసవన్తశ్శిష్యా ఇత్యర్థః. సేవన్త ఇతి సంబన్ధః. * 'తుం కామమనసో ర'పీతి తుమునో మకారలోపః. అతః హే రాజన్, తే మయ్యపి, ఆస్థా న చేదనాదరో యది, తదా మమ త్వయ్యపి, నితరామత్యన్తం * అవ్యయత్వాదాంప్రత్యయః, అనాస్థా నిరపేక్షత్వాదితి భావః. 'ఏష రాజన్ గతోఽస్మి' ఇతి పాఠ అన్యత్ర గమిష్యామీత్యర్థః. *వర్తమానసామీప్యే వర్తమానప్రత్యయః; స్వస్య నిరఙ్కుశత్వద్యోతనార్థ మేతచ్ఛబ్దప్రయోగః;పూర్వశ్లోకోక్త భావ ఏవాత్రాప్యనుసంధేయః. స్రగ్ధరావృత్తమ్.

టీ. త్వం = నీవు, అర్థానాం = ధనములకు, ఈశిషే = దొరవు. వయమపిచ = మేమును, యావదర్థం = సర్వార్థబోధకమగు నర్థమెంతో యంతవఱకు, గిరాం = శాస్త్ర వచనములకు, ఈశ్మహే = దొరలము. త్వం శూరః=నీవు శౌర్యవంతుఁడవు, నః=మాకును, వాది...విధా-వాది=ప్రతివాదులయొక్క, దర్ప = గర్వముయొక్క, వ్యుపశమనవిధౌ = అడఁగించుటయందు, అక్షయం = కొఱతపడని, పాటవం = నేర్పు, (కలదు)-త్వాం = నిన్ను, ధనాన్ధాః = ధనముచే గ్రుడ్డియైనవారు, సేవన్తే = సేవించుచున్నారు. మామపి = నన్నును, మతిమలహతయే = బుద్ధిదోషశాంతికై, శ్రోతుకామాః = వినఁగోరికగలవారు, (సేవన్తే), హేరాజన్=ఓరాజా, తే=నీకు, మయి=నాయందు, ఆస్థా న చేత్ =అనాదరమైనయెడల, మమ=నాకు, త్వయి అపి = నీయందును, సుతరాం = బొత్తిగా, (న = లేదు,) ఏషః = ఇదే, గతః అస్మి = పోవుచున్నాను

తా. నీకు ధనము కలదు. మాకు సర్వశాస్త్రసిద్ధాంతములు కలవు. నీవు దేహశూరుఁడవు. మేము వాదశూరులము. ధనకాములు నిన్నుఁ గొలుతురు. చిత్తశుద్ధికాములు మమ్ము శుశ్రూషచేయుదురు. నాయందు నీకు గౌరవములేదేని నీయందు నాకు మొదలే లేదు. ఇదుగోఁ బోవుచున్నాను.

చ. ధనపతి నీవు మేము వివిధశ్రుతిపుంజపదార్థతత్త్వశా
సనులము నీవు శూరుఁడవు శౌచండతరప్రతివాదిగర్వభం
జనులము మేము నిన్ను ధనశాలులు మమ్ము భజింతు రాశ్రితుల్
వినయము సేయవేని పృథివీవర సాగెద మీక్షణంబునన్.

శ్లో. వయమిహ పరితుష్టా వల్కలై స్త్వం దుకూలై
స్సమ † ఇహ పరితోషో నిర్విశేషో విశేషః,
స తు భవతు దరిద్రో యస్య తృష్ణా విశాలా
మనసి చ పరితుష్టే కోఽర్థవాన్ కో దరిద్రః. 53

వ్యా.—అథ కథమన్యత్ర గమిష్యసీత్యాశఙ్కాయామస్మాకం నిత్యసంతుష్టాన్తఃకరణత్వాన్న కిఞ్చిదపి కృచ్ఛ్రమిత్యాహ—వయమితి—హే రాజన్, వయమిదానీం, వల్కలైర్దారుత్వఙ్నిర్మిత చీవరైః, పరితుష్టాస్సన్తుష్టాః, త్వం, దుకూలైః క్షౌమైర్విచిత్ర చీనామ్బరైరిత్యర్థః. పరితుష్ట ఇతి వచనవిపరిణామేన సంబన్ధః, పరితోషః సంతోషః, అస్మాకం తవ చ, సమ ఇవ తుల్య ఏవ-ఇవశబ్దోఽత్రావధారణార్థకః, విశేష అన్యతరోత్కర్షస్తు, నిర్విశేషో విశేషరహితః - మామక తావక పరితోషయోరన్తరం న కిఞ్చిదప్యస్తీత్యర్థః. 'సమ ఇవ పరితోషో జాయతే కో విశేష' ఇతి వా పాఠః. కిం తు యస్య పుంసస్తృష్ణా ధనలిప్సా, విశాలా అత్యాయతా, స పుమాన్, దరిద్రోఽకిఞ్చనో, భవతు న త్వన్య ఇత్యర్థః. *సమ్భావనాయామ్ లోట్, కథమేతదిత్యాశఙ్క్యోక్తమర్థమర్థాన్తరన్యాసేన ద్రఢయతి—మనసి చ పరితుష్టే చిత్తే యేన కేనచిత్సన్తుష్టే సతి, కః పుమానర్థవాన్ ద్రవ్యసమ్పన్నః, కశ్చ వా, దరిద్రః ద్రవ్యహీనః - న కోఽపీత్యర్థః-మనః పరితోషే లాభాలాభయోరకిఞ్చిత్కరత్వాదితి భావః. అతో నకిఞ్చిదప్యస్మాకం కృచ్ఛ్రమితి వేదితవ్యమ్.

మాలినీవృత్తమ్ - 'ననమయయయుతేయం మాలినీ భోగిలోకై' రితి లక్షణాత్.

టీ. వయం = మేము, ఇహ = ఈ, వల్కలైః = నారచీరలచే, పరితుష్టా = తనిసినవారము, త్వం = నీవు, దుకూలైః = విచిత్రచీనాంబరములచే, (పరితుష్టుఁడవు). ఇహ=ఇందు, పరితోషః=తృప్తి, సమః=తుల్యమే, విశేషః=భేదము. నిర్విశేషః=గొప్పది కానిది, కింతు=ఐనను, యస్య తృష్ణావిశాలా=ఎవనికి ఆశగొప్పదో, సః దరిద్రః భవతు= వాఁడు దరిద్రుఁడగుగాక. (కిం) చ=మఱియును, మనసి తుష్టే సతి=మనస్సు తనిసినది కాఁగా, కః అర్థవాన్ = ఎవఁడు సంపన్నుఁడు? కః దరిద్రః = ఎవఁడు పేద?

తా. దుకూలములు దాల్చి నీ వెంతతృప్తి చెందుదువో నారచీరలు దాల్చి మేము నంతతృప్తిని చెందుచునే యున్నాము. తృప్తియెడల నిర్వురకును భేదము లేదు. ఇంక నింక నని యాశ యెవని బాధించునో వాఁడు దరిద్రుఁ డగును. కాని మనసు తృప్తిచెందినపుడు దారిద్ర్యమేమి ? ఐశ్వర్యమేమి ? అట్టివాఁ డీ రెంటికినిలోఁబడఁడు.

Vedanta.Sangraham

చ. కలితదుకూలవస్త్రములు ♦ గట్టిననీకును జీర్ణవల్కలం
బులు ధరియించుమాకును బ్ర♦మోదము తుల్యము లేదు వాసి య
గ్గల మగుతృష్ణ యెవ్వనికి ♦ గాఢదరిద్రుఁడు వాఁడు లేమియుం
గలిమియు లేవు సమ్మదవిశోకస్వగమానసు లైనవారికిన్.

శ్లో. ఫలమలమశనాయ స్వాదు పానాయ తోయం
క్షితిరపి శయనార్థం వాససే వల్కలం చ,
నవధనమధుపానభ్రాన్తసర్వేన్ద్రియాణా
మవినయమనుమన్తుం నోత్సహే దుర్జనానామ్. 54

వ్యా.—తథాఽపి శరీరయాత్రాయా అన్యథాసంభావ్యమానత్వే న్న దుర్జనా వినయం సోఢుం శక్నోమీత్యాహ—ఫలమితి—ఫలమ్, అశనాయ భోజనాయ క్షున్నివారణార్థమిత్యర్థః, అలం పర్యాప్తం. *అలమితి పర్యాప్త్యర్థగ్రహణా 'న్నమస్స్వస్తి' త్యాదినా చతుర్థీ - ఏవముత్తరత్రాపి ద్రష్టవ్యం. తథా, స్వాదు మధురం-ని. 'త్రిష్విష్టమధురౌ స్వాదూ' ఇత్యమరః తోయముదకం, పానాయ తృష్ణోపశాన్త్యర్థ మిత్యర్థః. అలం, తథా క్షితిరపి శయనార్థం సంవేశనాయ, అలం, తథా, వల్కలం చ, వాససే ఆచ్ఛాదనార్థమ్, అలమ్, అతః, నవం సద్యస్సంభావితం - యద్ధనం - తదేవ మధుపానం మద్య పానం - తేన భ్రాన్తాన్యమార్గవర్తీని - సర్వాణీన్ద్రియాణి యేషాం తేషాం-ధనమధుపానస్య చిత్తవికారావివేకాదికారిత్వేన యథాకథంచిద్వివేకలేశసంభవే తన్నివృత్త్యర్థం నవవిశేషణమ్, దుర్జనానాం దుర్మార్గశాలినామవినయందుర్వినయమనాదర మితి యావత్, అనుమన్తుమఙ్గీకర్తుం, నోత్సహే న వృష్యామి, సతి గత్యన్తరే కిమర్థం సోఢవ్యమితి భావః.

టీ. అశనాయ = భోజనమునకు - ఆఁకలితీరుటకు, ఫలం = పండు, అలం = చాలును. పానాయ = త్రాగుటకు, స్వాదు=తీయని, తోయం=నీరు, (అలం=చాలును) శయనార్థం=పరుండుటకు, క్షితిరపి= నేలయు, (అలం = చాలును). వాససే=వస్త్రమునకు (ఆచ్ఛాదనార్థము), వల్కలంచ = నారచీరయును, (అలం=చాలును) నవ...రాణాం-నవ-క్రొత్త, ధన=ధనమను, మధుపాన = మద్యపానముచే, భ్రాన్త= తెలివితప్పిన, సర్వ= సకలమైన, ఇన్ద్రియాణాం=ఇంద్రియములుగల,దుర్జనానాం=దుష్టులయొక్క,అవినయం= అనాదరమును, అనుమన్తుం=అంగీకరించుటకు, న-ఉత్సహే=కడంగను.

తా. తినుటకుఁ బండ్లును, త్రావ నుదకమును, కట్టుటకు నారచీర లును, శయనింప నేలయును మాకుఁ జాలును. కల్లుద్రావినఁ గైపెక్కి

నట్లు నూతనసంపదలచే నొడలు మరచి కనులు గానకున్న నీచుల దుర్వి
నయమున కఱఁగి మఱఁగి యుండఁ దలంపము.

చ. ఫలములు చాలు జీవికకు 7 బానము సేయ జలంబు చాలు వ
ల్కలములు చాలుఁ గట్టుట కిలాతలముల్ శయనింపఁ జాలు ని
ష్ఫలనవవిత్తసీధురసపానవిజృంభితమోహాలీనచి
త్తులగునికృష్టభూపతులదుర్నయ మించుకయుఁ సహింతు నే.

శ్లో. అశ్నీమహి వయం భిక్షా మాశావాసో వసీమహి,
శయీమహి మహీపృష్ఠే కుర్వీమహి కిమీశ్వరైః. 55

వ్యా.—ఏవమేవార్థం భఙ్గ్యన్తరేణాహ—అశ్నీమహీతి.—వయం భిక్షాం భిక్షా
ప్తమశ్నీమహి, భోక్ష్యామహే. * 'అశ భోజనే' ఇతి ధాతో ర్లిఙ్-ఆత్మనేపదోత్తమపురుష
బహువచనమ్. ఏవముత్తరత్రాపి ద్రష్టవ్యం. తథా, ఆశా ఏవ వాసో, వసీమహి ఆచ్ఛాద
యిష్యామః-దిగమ్బరా భవిష్యామ ఇత్యర్థః. మహీపృష్ఠే భూతలే, శయీమహి స్వప్స్యామః
కః. అత, ఈశ్వరైః రాజభిః, కిం కుర్వీమహి కిం కరిష్యామః - న కిమపీత్యర్థః. శరీర
మాత్రాయా అన్యథైవ సంభావ్యమానత్వాదితి భావః. ఇత్థం స్థితత్వమేవ బ్రహ్మనిష్ఠ
మతిలక్షణం. తదుక్తం మహాభారతే ఉద్యోగపర్వణి ధృతరాష్ట్రం ప్రతి సనత్సు
జాతేన—

'యేన కేనచిదాచ్ఛన్నో యేన కేనచిదాశితః,
యత్ర క్వచన శాయీ స్యాత్తం దేవా బ్రాహ్మణం విదుః' ఇతి-

ఉక్తం చ శ్రీమహాభాగవతే—

'చీరాణి కిం పథి న సన్తి దిశన్తి భిక్షాం
నైవాఙ్ఘ్రిపాః? పరభృతస్సరితోఽప్యశుష్యన్ ?
రుద్ధా గుహాః కిమ్? అజితోఽవతి నోపసన్నాన్ ?
కస్మాద్భజన్తి కవయో ధనదుర్మదాన్ధాన్ ?' ఇతి.

తథా చోక్తం శివగీతాయాం—

'సంవీతో యేన కేనాశ్నన్భక్ష్యం వాఽభక్ష్యమేవ, వా,
'శయానో యత్ర కుత్రాఽపి సర్వాత్మా ముచ్యతేఽత్ర సః.' ఇతి.

టీ. వయం= మేము, భిక్షాం = బిచ్చపుకూటిని అశ్నీమహి = భుజింతుము. ఆశా=
దిక్కులను, వాసః = వస్త్రమును, వసీమహి = కట్టుకొందుము (దిగంబరులము అనుట),

మహీపృష్ఠే=భూతలమున, శయామహే = పరుందుము. (అట్టి మేము), ఈశ్వరైః = రాజులతో, కిం కుర్వీమహే = ఏమిచేయుదుము ?

తా. భిక్షాన్నము భుజింతుము. దిగంబరులముగా నుందుము. నేలపై శయనింతుము. ఐశ్వర్యవంతులతో మా కేమి పని కలదు?

తే. చేరి భిక్షాన్న మారగించెదము మేము
కట్టెదము దిక్కు లనియెడికలితశాటిఁ
బవ్వళించెద మిల యనుపాన్పుమీఁద
నేమికార్యము మాకు నరేంద్రులందు.

శ్లో. న నటా న విటా న గాయకా న చ సభ్యేతరవాదచుఞ్చవః,
నృపమీక్షితుమత్ర కే వయం స్తనభారానమితా న యోషితః.

వ్యా. అథ స్వస్య రాజదర్శనాయోగ్యతాయాః ప్రకటనాపదేశేన తం నిన్దతి—నేతి.—వయం, నటాః వివిధవేషధారిణో విచిత్రనాట్యనిపుణాః, న న భవామ ఇత్యర్థః. యేన నయనానన్దో భవేదితి భావః. విటాః ఏకవిద్యాః నాయికానుకూలనచతురాః, న న భవామః. యేన తత్తన్నాయికానుకూల్యప్రయోజనం సిధ్యేదితి భావః. తదుక్తమలంకారశాస్త్రే—'నాయకానాం నాయికానుకూలనే సహాయాః పీఠమర్దవిటచేటవిదూషకాదయ' ఇతి, తల్లక్షణం చ తత్రైవ—

'కించిదూనః పీఠమర్దః ఏకవిద్యో విటః స్మృతః,
సంధానకుశలశ్చేటో హాస్యప్రాయో విదూషకః.' ఇతి.

గాయన్తీతి గాయకాస్సఙ్గీతకుశలాః, తే, న న భవామః - యేన శ్రవణానన్దో భవేదితి భావః. సభాయాం సాధవస్సభ్యాః * 'తత్ర సాధురి' తి యత్ప్రత్యయః. తేభ్య ఇతరే యే వాదచుఞ్చవః అశిష్టగ్రామ్యాలాపాః - సాధారణజనమనోవినోదమాత్రపర్యవసాయినో న తు శాస్త్రసంవాదిన ఇత్యర్థః. యద్వా - సభ్యాః విద్వాంసః - తదితరే సాధారణజనాస్తేషాం - వాదాస్తద్వదనయోగ్యవాక్యాని - తైశ్చుఞ్చవః విత్తాః - హాస్యకారిణ ఇత్యర్థః. న న భవామః, యేన మనోవినోదో భవతీతి భావః. * 'తేన విత్తశ్చుఞ్చుప్చణపా' వితి చుఞ్చుప్ప్రత్యయః. తథా స్తనభారైః కుచకుమ్భభరైరానమితాః ఈషన్నమ్రాఙ్గ్యః, యోషితోఽపి, న న భవామః-యేన ససంరమ్భసంభోగౌత్సుక్యం భవేదితి భావః. అతో, నృపం రాజానమీక్షితుం ద్రష్టుమ్, అత్ర నటాదిషు, వయం, కే? న కేచిదిత్యర్థః. ఏతేషామన్యతరత్వే యోగ్యతాస్స్యాదితి భావః; ఏతే న అసభ్యానామేవావ

Vedanta.Sangraham

కాశప్రదో న తు సభ్యానామితి నృపస్య నిన్దా గమ్యతే; 'నృప వీక్షితుమి' తి పాఠః- తదా-'హేనృపేత్యామన్త్రణం - త్వామి' తి శేషః. అన్యదుక్తార్థమ్.

వైతాళీయాఖ్యమర్ధసమవృత్తం-

'షడ్విషమేఽష్టౌ సమే కలాష్షట్చ సమే స్యుర్నో నిరన్తరాః,
న సమాఽత్ర పరాశ్రితా కలా, వైతాళీయేఽన్తే రలౌ గురుః.'

ఇతి లక్షణాత్.

టీ. వయం=మేము, నటాః = (వివిధవేషధారిణులము విచిత్రనాట్య నిపుణులము అగు) నట్టువులము, న=కాము. విటాః=నాయికానుకూలనచతురులగు తార్పుగాండ్రము, న=కాము, గాయకాః = సంగీతకుశలురము, న = కాము. సభ్యే...చుఞ్చవః చ - సభ్య ఇతర=అసభ్యపు, వాదచఞ్చవః చ=మాటనేర్పరులముసు, న=కాము. స్తనభార=పాలిండ్ల బరువుచే, ఆనమితః = కొంచెము నమ్రాంగులము, న = కాము. అత్ర=ఇందు, నృపం= రాజును, ఈక్షితుం = చూచుటకు, కే వయం = మే మెవ్వరము?

తా. మేము నటులము కాము. విటులము కాము. గాయకులము కాము. అసభ్యవాదచుంచువులము కాము. చనుఁగవ ప్రేఁగునతూఁగాడు బోగపుటాండ్రము కాము. రాజును జూడ మాకేల?

క. విటగాయక వైతండిక
నటజనులము గాము పృథుఘనస్తనసమితో
త్కటవారకాంతలము గా
మటు గావున నృపునిఁ జూడ నగునే మాకున్.

శ్లో. విపులహృదయైర్ధన్యైః కైశ్చిజ్జగజ్జనితం పురా
విధృతమపరైర్దత్తం చాన్యైర్విజిత్య తృణం యథా,
ఇహ హి భువనాన్యన్యే ధీరాశ్చతుర్దశ భుఞ్జతే
కతిపయపురస్వామ్యే పుంసాం క ఏష మదజ్వరః. 57

వ్యా.—నిన్దామేవ చతుర్భిః ప్రపఞ్చయతి.—విపులేతి.—పురా పూర్వకాలే, విపులహృదయైర్మహామనస్కైరుదారబుద్ధిభిరిత్యర్థః. ఈశ్వరైర్హరిశ్చన్ద్రాదిసార్వభౌమైః, వీత త్పరిదృశ్యమానం, జగద్భూమణ్డలం, జనితముత్పాదితం. సమగ్రధర్మాచరణే సంస్థాపిత మిత్యర్థః. తథా, ఉపరైర్యయాతిప్రభృతిభిరీశ్వరైర్విధృతం విశేషేణ ధృతం సమ్యక్పరి పాలితమిత్యర్థః. తథాఽన్యైర్బలిప్రభృతిభిర్విజిత్య శత్రుజయేన స్వవశం కృత్వా,తృణం

యథాతృణమివ, దత్తమర్థిసా త్కృతమ్. ఏతేనై తేషాం మహౌదార్యం సూచ్యతే. ఇహ హి ఇదానీమపి, అన్యే, ధీరాః స్థైర్యశాలినః, చతుర్దశభువనాని - భూరాదీని చతుర్దశ విష్టపాని, భుఞ్జతే అనుభవన్తి - తాదృక్సామర్థ్యసంపన్నాస్సన్తీత్యర్థః, *'భుజ పాలనాభ్యవహారయో' రితి ధాతోర్లట్ *'భుజోఽనవన' ఇత్యాత్మనేపదమ్. అతః, కతిపయాని చ తాని పురాణి చ తేషాం ద్విత్రాణాం పఞ్చషాణాం వా పురాణామిత్యర్థః. స్వామ్యే ఆధిపత్యే సతి, పుంసా, మేష పరిదృశ్యమానో, మదో దర్ప ఏవ-జ్వరః సన్నిపాతః బుద్ధిభ్రంశహేతుత్వాత్, కః కిమర్థమిత్యర్థః; అతః పురాతనమహారాజచరితానుస్మరణాల్లజ్జితవ్యం-న తూన్మత్తేన భవితవ్యమితి భావః. హరిణీవృత్తమ్.

టీ. విపులహృదయైః కైశ్చిత్ ధన్యైః = ఉదారమనస్సుగలకొందఱు పుణ్యాత్ములచే, పురా=పూర్వకాలమున, జగత్ = లోకము, జనితం = సృష్టింపఁబడినది. అపరైః= మఱికొందఱుచే, విధృతం = పరిపాలింపఁబడినది. అన్యైః = ఇంకను కొందఱుచే, విజిత్య= జయింపఁబడి, తృణం యథా = గడ్డిపోచవలె, దత్తం=(యాచకులకు) ఈఁబడినది. అన్యే ధీరాః=వేఱుధీరులు, చతుర్దశభువనాని = పదునాలుగులోకములను, భుఞ్జతే=అనుభవించుచున్నారు. కతిపయపురస్వామ్యే సతి=ఒకకొన్నియూరుల దొరతనము కలుగుమాత్రాన పుంసాం = పురుషులకు, ఏషః మదః జ్వరః = బుద్ధిమాంద్యమును గలిగించు సన్నిపాతజ్వరమువంటి ఈమదము, కః = ఏమి?

తా. తొల్లి మహాత్ములగు ప్రజాపతులీజగమును సృజించిరి పిదప మఱికొందఱు మన్వాదులు కాపాడిరి. మఱికొందఱు పరశురామప్రభృతులు జయించి యితరులకు దానముచేసిరి. ఇప్పుడును బదునాల్గుభువనములను ధీరులగు బలిముఖ్యు లనుభవించుచున్నారు. కొన్నియూళ్లకుమాత్రము దొరతన మబ్బినంతనే మనుజుల కీమదజ్వర మేమి?

ఉ. అంచితబుద్ధులైన మనుజాధిపతుల్ జగ మెల్లఁ దొల్లి ని
ర్మించిరి దానిఁ గొందఱు భరించిరి యిచ్చిరి గొంద ఱర్థికి
న్నించి జగమ్ము లన్నియును నెమ్మి భుజించుచుఁ గొంద ఱుండఁగాఁ
బంచపపట్టణేశుల కహంకారమహజ్వర మింత యేటికిన్.

శ్లో. అభుక్తాయాం యస్యాం క్షణమపి న యాతం నృపశతై
ర్భువ స్తస్యా లాభే క ఇవ బహుమానః క్షితిభృతామ్,

తదంశస్యాప్యంశే తదవయవలేశేఽపి పతయో
విషాదే కర్తవ్యే విదధతి జడాః ప్రత్యుత ముదమ్. 58

వ్యా.—అభుక్తాయామితి.—నృపశతైః అనేకభూపాలకైః, యస్యాం భువి అభుక్తాయామననుభూతాయాం సత్యాం, క్షణం క్షణమాత్రమపి, న జాతం. కింతు క్షణమాత్రవ్యవధానరహితమేవానుభూయత ఇత్యర్థః. తస్యా భువో, లాభే ప్రాప్తౌ, క్షితిభృతాం రాజ్ఞాం, క ఇవ - ఇవశబ్దో వాక్యాలంకారే. 'ఇవేతీషదర్థోపమా వాక్యాలంకారేష్వి'తి గణవ్యాఖ్యానే. బహుమాన ఉత్కర్షో - న కోఽపీత్యర్థః. సర్వసాధారణ్యాదితి భావః. కింతు, తస్యాః భువోఽంశస్యాపి, అంశే భాగే చ. తథా తస్యాంశస్య - యోఽవయవ ఏకదేశస్తస్య - లేశే అత్యల్పకోణేఽపి చేత్యర్థః. పతయః ఈశ్వరాః, జడా మన్దాః, విషాదే స్వల్పతమభూఖణ్డాధిపతయో వయం జాతా ఇతి విషాదే దుఃఖే కర్తవ్యే సతి, ప్రత్యుత వైపరీత్యేన, ముదం సంతోషం, విదధతి కుర్వన్తి మోదన్త ఇత్యర్థః. అహో మహానయమేతేషామవివేక ఇత్యర్థః. 'ప్రత్యుతేత్యుక్తవైపరీత్య' ఇతి గణవ్యాఖ్యానే.

టీ. యస్యాం=ఏభువి, క్షణమపి=నిముసమేనియు, అభుక్తాయాం = అనుభవింపఁబడకుండ, నృపశతైః = రాజులవందలు, యాతం న=పో లేదో (అనేకరాజు లీభూమిని పాలింపక క్షణమైన నుండలేదనుట,) తస్యాః భువః లాభే = ఆభూమి ప్రాప్తించుటచే, క్షితిభృతాం = రాజులకు, క ఇవ బహుమానః = ఎట్టియుత్కర్ష (అయినను), తత్ అంశస్య అంశే అపి=దానిభాగములో భాగమునకు, తత్ అవయవలేశే అపి=దానిభాగములో నత్యల్పకణమునకేని, పతయః=స్వాములగువారు, విషాదే కర్తవ్యేసతి = దుఃఖపడవలసినది యుండఁగా, జడాః సన్తః = మూఢులై, ప్రత్యుత = విపరీతముగ, ముదం విదధతి = సంతసము ననుభవింతురు.

తా. ఈభూమి నెప్పుడును రాజు లెవరో యనుభవించుచునే యుందురు. ఇట్టి భుక్తముక్త మగుభూమి లభించినప్పుడు రాజుల కేపాటి గౌరవము చేకుఱును? అందు నీభూమియంశములోని యంశమునం దొకలవలేశమునకు యాజమాన్యము చెందువారు చింతిలవలసి యుండఁగా మూర్ఖులై వైపరీత్యముచే సంతసింతు రేల?

చ. ఎడ నిముసంబు లేక ధరణీశశతంబు భుజించుచున్న యి
ప్పుడమి లభించినన్ మహిమఁ బొందునె రాజుల నేలతున్కలో

Vedanta. Sangraham

నడరు లవంబులోఁ దునియ౯యం దొకమూలకు నాథు లైనవా
రడలక వైపరీత్యమున౯ హర్షముఁ జెందుదు రెంత మందులో!

శ్లో. మృత్పిణ్డో జలరేఖయా వలయితస్సర్వోఽప్యయం నన్వణుః
స్వాంశీకృత్య సఏవ సంయుగశతై రాజ్ఞాం గణైర్భుజ్యతే,
†నోదద్యుర్దదతేఽథవా కి††మపి తే క్షుద్రా దరిద్రా భృశం
ధిగ్ధిక్తా౯ పురుషాధమా౯ ధనకణం వాఞ్ఛన్తి తేభ్యోఽపి యే. 59

ఉ. పాత్రము పాణిపంకజము ° భైక్షము భోజ్య మనల్పతల్ప మీ
ధాత్రి దిశాష్టకంబు పరిధాన మగుణ్ భువి నేరి కాసుచా

Vedanta.Sangraham

రిత్రులసంగతాగుణధురీణులు రిణసుఖానుభూతికిం
బాత్రులు మోహపాశములఁ బాసి దహింతురు కర్మబీజమున్.

శ్లో. మాతర్మేదిని! తాత మారుత! సఖే! తేజః సుబన్ధో జల!
భ్రాతర్వ్యోమ! నిబద్ధ ఏష భవతామన్త్యః ప్రణామాఞ్జలిః,
యుష్మత్సఙ్గవశోపజాతసుకృతస్ఫారస్ఫురన్నిర్మల
జ్ఞానాపాస్తసమస్తమోహమహిమా లీయే పరబ్రహ్మణి. 100

వ్యా.—అథ పఞ్చభూతాని సంబోధ్యాహ—మాతరితి.—హే మాతః జనని, మేదిని వసుమతి, హే తాత జనక, మారుత వాయో, హే సఖే సుహృత్, తేజః, హేజల ఉదక, సుబన్ధో శోభనబన్ధో, హే భ్రాతః సహోదర, వ్యోమ అమ్బర, భవతాం యుష్మాకమన్త్యః చరమః, ప్రణామాఞ్జలిః నమస్కారపూర్వకాఞ్జలిః, నిబద్ధఏవ. ని. 'పాణిర్నికుబ్జః ప్రసృతిస్తౌ యుతావఞ్జలిః పుమా' నిత్యమరః. యుష్మాకం - సఙ్గస్య యోగస్య - వశేన అధీనేన - ఉపజాతం యత్సుకృతం - తేన - స్ఫారం విస్తారం-స్ఫురత్ నిర్మలం చ - యద్ జ్ఞానం - తేన - అపాస్తః దూరతస్త్యక్తః - సమస్తమోహమహిమా పుత్రమిత్రకళత్రాద్యభినివేశాజ్ఞానాతిశయస్సన్, అహం, పరే బ్రహ్మణి సచ్చిదానన్దస్వరూపిణి నిర్వికారే నిష్కళఙ్కే నిరఞ్జనే బ్రహ్మణి లీయే-ఏవం చ దారైషణవిత్తైషణపుత్రైషణ రహితస్సన్ చిదానన్దస్వరూపః సన్ విదేహకైవల్యపర్యన్తం జీవన్ముక్తస్సన్ అహం వర్తే ఇత్యాశయః.

టీ. మాతర్మేదిని=ఓయమ్మా భూదేవీ, తాతమారుత=ఓతండ్రీ వాయూ, సఖేతేజః= ఓచెలికాఁడా అగ్నిదేవతా, సుబన్ధోజల = మంచిబంధువైన నీరమా, భ్రాతర్వ్యోమ = ఓయన్నాఆకసమా, భవతాం=మీకు, ఏషః=ఇదే, అన్త్యః = కడపటి, ప్రణామాఞ్జలిః నమస్కారపూర్వకమగు చేతులజోడింపు, నిబద్ధః = చేయఁబడినది. యుష్మ...మహిమా- యుష్మత్ సఙ్గ=మీకూడికయొక్క, వశ=అధీనముచే, ఉపజాత = పుట్టిన, సుకృత=పుణ్యముచేత, స్ఫార=విశేషముగ, స్ఫురత్ = వెలుఁగుచున్న, నిర్మలం=మలినములేని, జ్ఞాన = తెలివిచే, అపాస్త=తొలఁగింపఁబడిన, సమస్త=సకలమైన, మోహ = అజ్ఞానముయొక్క, మహిమాసన్ = అతిశయముగలవాఁడనై, పరబ్రహ్మణి=(నిర్వికార, నిష్కళఙ్క, నిరఞ్జనమగు) పరబ్రహ్మయందు, లీయే=ఐక్యమగుచున్నాను.

తా. అమ్మా పృథ్వీ! నాయనా మారుత! మిత్రమా అగ్నీ! చుట్టమా నీరమ! అన్నా వ్యోమమ! మీకందఱకుఁ జేదోయి మోడ్చి యిదె తుదిమ్రొక్కు కావించుచున్నాను. మీసాంగత్యము వలన నాకుఁ గలిగిన

Vedanta-Sangraham

పుణ్యమున నజ్ఞానమెల్ల నశించి యఖండజ్ఞాన ముదయించుటచే బర బ్రహ్మమున లయమగుచున్నాను.

మ. జననీ మేదిని! తాత మారుత! సఖా సూర్య! వహ్ని! చుట్టంబ జీ
వనమా! సోదర తారకాపథమ! భవద్వ్యాప్రేమ సంధిల్ల మీ
కొనరింతుం జరమప్రణామము భవద్యోగస్ఫురత్పుణ్యసం
జనితజ్ఞాననిరస్తమోహతతి నై సద్బ్రహ్మముం బొందెదన్.

ఉ. కూడిక చెందికొన్న తమకూరిమికీర మదెట్లు పల్కిన
న్వేడుక చేయుచందమున నీదయఁ గాంచిన నాకవిత్వ మే
జాడ వహించియున్నఁ గడు సమ్మదమే ఘటియించు నీకుఁ బె
ద్దాడపురీనివాస నిజదాసశివంకర సోమశంకరా.

శా. తారామండల కుండలీశ్వర సుధాతారామరత్నోజకాం
తారామర్త్యగజాంబుజప్రభవకాంతారామ గౌరప్రభా
దారాలంకృతవామభాగ బుధమందారాగ యోగీంద్రబృం
దారాధ్యాంఘ్రిసరోరుహద్వితయ వేదారామ ఖేలత్పికా.

క. సంతోషబాష్పవారిని, రంతరదృగ్జలజభర్తృహరిసంయమిరా
ట్చింతస్వాంత నిశాంతని, శాంతోజ్జ్వల బోధదీపశరవరచాపా.

మాలిని—

ప్రణుతకుధరకన్యాఫాల సాదృశ్యహేతు
ప్రణయభర శిరస్సంప్రాపితాబ్జారిరేఖా
ప్రణవనలినపీఠాపాంతసాంతత్యసేవా
చణహరివిధిరామాచామరోద్వీజ్యమానా.

ఇది శ్రీ భర్తృహరియోగీంద్రులచే విరచితమైన సుభాషితత్రిశతియందు
వైరాగ్యశతకము సంపూర్ణము.

ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షపాత్ర యేనుఁగులక్ష్మణకవి
రాజ విరాజ పౌత్త్రతిమ్మనార్యపుత్త్ర వివిధవిద్వజ్జనవిధేయ లక్ష్మణ
కవి నామధేయప్రణీతంబయిన సుభాషితరత్నావళీ
కావ్యంబునందు వైరాగ్యశతకంబను
తృతీయాశ్వాసము.

మహామహోపాధ్యాయ ఎలకూచి బాలసరస్వతికృత

మ ల్ల భూ పా లీ య ము

నీ తి శ త క ము

మూ ర్ఖ ప ద్ధ తి

శా. శ్రీమద్బాలసరస్వతీప్రకటలక్ష్మీహేతువై శాంతమై
యామోదావహమై నిజానుభవవేద్యంబై యనేహోదిగా
ద్యామేయప్రవిబోధరూపమహితంబై యొప్పు తేజంబు ప్రా
పై మీకు న్సిరు లీవుతన్ సురభిమల్లా నీతివాచస్పతీ. 1

మ. సతతంబు న్మది మత్సరాఢ్యులు పరిజ్ఞాత ల్మహీనాథు లా
తతసంపన్మదదుష్టచిత్తు లితరు ల్తర్కింప నజ్ఞానదూ
షితభావు ల్వినువారలేరి యొడలన్ జీర్ణంబు లౌఁ గాక యా
ర్యతతు ల్నేర్చినసూక్తము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 2

మ. నిలుప న్వచ్చు స్వభావమూర్ఖుఁ డగువానిం గొన్ని యత్యంతము
న్నిలుప న్వచ్చు విశేషవేది యగువానిం గొల్చి యొండేని జ్ఞా
నలవాహంకృతిదుష్టుఁ డైనమనుజు న్రంజింప శక్యంబు గా
దలభాషాపతి కేనియు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 3

శా. కాలాహిం దలఁ దాల్ప వచ్చు విరిపొంకానం దరంగప్రజో
త్తాలం బైనపయోధిఁ జేతులనె యీఁద న్వచ్చు నక్రోగ్రదం
ష్ట్రాలగ్నం బగుమానికంబు హరియింప న్వచ్చు నెట్లేని మూ
ర్ఖాళిం దెల్పఁగ రాదు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 4

మ. వసుధం గుండెటికొమ్ము తెచ్చుకొనఁగా వచ్చుం బ్రయత్నంబున
న్వెసఁ ద్రావ న్జల మెండమావులనె యేనిం గాంచ వచ్చు న్నిజం

☞ నైజామురాజ్యములోని జటప్రోలు సంస్థానాధీశ్వరులైన సురభి మల్లభూపాలున కంకితము. కృతిపతివంశజులకు శ్రీసురభి రాజా వేంకటలక్ష్మారావు బహదూరువా రిదివరలో ఈగ్రంథమును ప్రచురించి యుండిరి.

Vedanta.Sangraham

బిసుక న్మానియఁ బిండ వచ్చుఁ బ్రతిభాహీనాత్ముఁ డౌమూర్ఖుఁ దె
ల్ప సమర్థత్వము లే దిల న్సురభిమల్లా నీతివాచస్పతీ. 5

మ. దిరిసెంపున్విరిచేత వజ్రమణి భేదింపం దలంచు న్మద
ద్విరదేంద్రంబు మృణాళతంతువున బంధింపంగ నూహించు మా
ధురి నింపం జనుఁ దేనెచే లవణపాథోరాశికి న్మూర్ఖుఁ దె
ల్ప ఋజూక్తిం బిడువాఁడు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 6

శా. స్వాయత్తంబు కడు న్హితంబు నయి మాఢ్యం బప్రకాశంబుగాఁ
జేయన్ బ్రహ్మ సృజించినట్టివిబుధశ్రేణీసమాజంబులన్
డాయ న్మిక్కిలియుం బ్రియావహము మానం బొక్కటే భూషణం
బై యజ్ఞావళి కొప్పెడు న్సురభిమల్లా నీతివాచస్పతీ 7

మ. కరియుం బోలె మదాంధుఁ డౌచు నొరులం గైకోక తొల్దొల్త ము
ష్కరుఁ డొక్కొక్కఁడు తా ఘనుండ ననుఁ బ్రజ్ఞావంతు లాధీరశే
ఖరులం జూడఁగఁ జూడఁగా వరుసఁ దద్గర్వంబు రోగంబున
ట్లరుగ న్నీచుఁడఁ దా నను న్సురభిమల్లా నీతివాచస్పతీ. 3

శా. ప్రువ్వు ల్గారుచు నీచుకంపుకేఱుచున్ రోఁతై తటిం బాసి పె
న్దువ్వ న్బ్రింగినగర్దభాస్థిఁ దినుచున్ సుప్రీతమై జాగిలం
బవ్వేల్పుం దోరఁ జూచి కొంకదు గృహీతార్థావమానం బొరు
ల్నవ్వ న్నీచుఁడు లోఁగునే సురభిమల్లా నీతివాచస్పతీ. 9

మ. తొలుత న్మిన్నుననుండి శంభుజడలందు న్వ్రాలె నాపిమ్మటన్
మలరామేటిపయిం బడె న్మహి మరిన్ జాఱెం బొరి న్మాఱుభం
గులఁ బాథోనిధిఁ జొచ్చె గంగ యవివేకు ల్సేయునుద్యోగము
ల్పలుఁబొట్లం జనుఁజూ కడు న్సురభిమల్లా నీతి వాచస్పతీ. 10

విద్వత్పద్ధతి

మ. చదువు ల్చెప్పెడు శిష్యులన్ మనుచు ప్రజ్ఞావంతు లెందేనిఁ బెం
పొదవ న్గొల్లని కమ్మఁజూపుగుణుల ల్లున్నం ధరాభర్తకే
కొద గా కర్థము లేక యుండిరేని నుదగ్రు ల్పండితగ్రామణుల్
మది నూహింప నలంతులే సురభిమల్లా నీతివాచస్పతీ. 11

Vedanta Sangraham

శా. ఏనాట న్జన దేరి కిచ్చిన సుఖోద్వృద్ధంబ యై యుండు ని
త్యానందం బొనరించు ముచ్చ్రుల కశక్యం బౌ హరింప న్వ్యయం
బూన న్విద్యయె పో మహాధనము మాన్యుం డైనవిద్యాఢ్యు లే
డా నొంప న్దగు నల్కచే సురభిమల్లా నీతివాచస్పతీ. 12

మ. గురుశాస్త్రార్థగరిష్ఠు లైనబుధుల న్గోపింపఁగా రాదు రా
జ్యరమల్ వారికి దొడ్డు గావు తృణ మెట్ల ట్లుద్యదశ్రాంతబం
ధురదానార్ద్రకపోల యైనకరికి న్దో డ్డా మృణాళంబు గా
వ్యరసాస్వాదనభోజ శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 13

శా. ఉల్లం బక్కలహంసపై గుపితమై యున్న న్వినోదింపఁగా
నిల్లా దానిసరోజినీవనమె మాయింప న్సమర్థుండు తా
నీళ్లు న్బాలును నేర్పరింపఁ గలపాండిత్యంబు మాన్పంగ లేఁ
డల్లోకేశ్వరుఁ డేమెయి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 14

మ. కమనీయం బగువిద్యభంగిఁ దమశృంగారంబు గల్పింప లే
వమలేందుద్యుతు లైనహారములు కేశాలంక్రియ ల్మజ్జనం
బు మనోజ్ఞాంగదచందనాదు లఖిలంబు న్బోవుఁ బోదెంచు వా
క్యమయం బౌ తొడ వేరికి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 15

మ. చదువే రూపము గుప్తమౌధనము పూజ్యశ్రేణిపూజ్యంబు స
మ్మదము న్కీర్తియు భోగ మిచ్చు నృపసన్మానంబు గల్పించు నె
ల్లెడస న్దోడ్పడు దైవతుల్యము సిరు ల్దా మిట్టివే యాపసుల్
చదువు ల్లేరనివారి సూ సురభిమల్లా నీతివాచస్పతీ. 16

మ. సుకవిత్వంబె ప్రభుత్వ మీరసమె ద్వేష ల్గొండెకాఁడే మహా
హి కరం బోర్మియె జోడు విద్యయె ధనం బిష్టుండె దివ్యౌషధం
బకృతజ్ఞుం డగుజ్ఞాతియే యనల మింపౌ సిగ్గె సద్భూషణం
బకరాళప్రతిభానిధీ సురభిమల్లా నీతివాచస్పతీ. 17

మ. హితు మైత్రి న్జెడు ధూర్తత న్గురు క్షమ న్భృత్యు న్దయ న్వైరి శూ
రతఁ దక్షు న్ఋజుత న్నృపాలు నయచర్య న్దుష్ట న్ప్రీతి నా
ర్యతతి న్ప్రీతి యథార్హత న్మెలపునయ్యా ల్సమ్ము లోకస్థితుల్
జత గావించుమహామహు ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 18

మ. మతిజాడ్యం బడఁచున్ నిజంబు గఱపు న్మానోన్నతి న్నించు దు
ష్కృతముల్ ద్రుంచు మనః ప్రసాద మిడుఁ గీర్తిస్ఫూర్తి గావించు నీ

Vedanta.Sangraham

క్షితి నార్యుండు తదీయసంగతిమెయి న్సిద్ధించు సర్వార్థముల్
ప్రతిభానూత్నఫణీశ్వరా సురభిమల్లా నీతివాచస్పతీ. 19

మ. తులలే కెందు బ్రసిద్ధు లౌచు రససిద్ధు లొప్పెదె విద్వత్కవీం
ద్రులు భాసిల్లుదు రష్టహాత్తులయశస్తోమంబు లవ్విగ్రహాం
బుల కెక్కాలమున న్జరామరణసంభూతవ్యథల్ లేవు శ్రీ
లలసత్పుణ్యగుణాశ్రయా సురభిమల్లా నీతివాచస్పతీ. 20

శౌర్యపద్ధతి

మ. జర నైన న్వ్యథనైన నొప్పి నయిన న్శైథిల్యసంప్రాప్తి నై
న రుజాదుర్దశలందు నైనఁ దుది నైన న్మత్తవేదండకుం
భరసైకాశనకాంక్షి యైనమృగభూపాలుండు పుల్మేయునే
యరయన్మానధనుండు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 21

మ. పసి మొక్కంత గలాదొ లేదొ క్షుధ దీర్పన్జాల కెప్పాటిదో
పసరం బెమ్ము లభించి కుక్క చెలఁగు న్బజ్జ న్మెకా లెన్నియేన్
వసియింపం గన దేనుఁగుం దినఁ జను న్హార్యక్ష మా నా జనుల్
స్వసమర్థస్పృహు లౌదు రో సురభిమల్లా నీతివాచస్పతీ. 22

మ. భువిపైఁ జాగిలి తోఁక యూఁచు వదనంబున్బొట్టయు న్సాచెఁ జూ
పు వెస న్బట్టెడు ముద్దకై శునక మెప్డు న్భద్రవేదండ మా
కవళం బల్లనఁ గైకొను న్బహునుతు ల్గావింపఁ దా నెంతొ సొం
పవులేఁజూపులఁ జూచుచు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 23

మ. జనుఁ డెవ్వాఁడు జనింపఁ డెల్లజనులు న్సంసారచక్రంబునన్
జననం బెత్తెడువారె కారె విను జన్మం బెవ్వఁడే నెత్తినన్
దనవంశంబు ప్రకాశమా నతఁడు జన్మం బెత్తినాతండు పా
లనసంతోషితభూజనా సురభిమల్లా నీతివాచస్పతీ. 24

మ. అలరుం గుత్తికిఁ బుణ్యశీలునకు యోగ్యస్థానముల్ రెండె సు
మ్మలరించు న్మరి రెండు నెవ్వి యనిన న్బ్రాంచన్మహారణ్యమం
దలి యొండె న్ధరణీజనప్రవరచూడాసీమ యొండెం జుమీ
లలనానూతన మన్మథా సురభిమల్లా నీతివాచస్పతీ. 25

Vedanta Sangraham

శా. లేరా వెండియు నేగు రార్గురుఘను ల్మింట న్గురుం డాదిగా
వాని న్మస్తకశేషుఁ డయ్యెఁ జెనక న్వాంఛింపఁ డత్యంతతే
జోరాము ల్రవిచంద్రము ల్తగుదు రంచు న్రాహు వూహించి ప
ర్వారంభంబుల మార్కొను న్సురభిమల్లా నీతివాచస్పతీ. 26

మ. భువనశ్రేణి ధరించు శేషుఁడు ఫణాభోగంబుపై శేషుఁ గూ
ర్మవరేణ్యుండు భరించు వెన్నుపయిఁ గూర్మంబు న్వరాహంబు దా
ల్చు వరాహంబు నయత్నత న్జలధి దాల్చు న్జిత్ర చిత్రంబు లీ
యవనిం బెద్దలవర్తన ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 27

శా. నానాజ్వాలవిలోలవహ్నిరుచిసాంద్రం బైనదంభోళిచేఁ
దా నత్యంతము తండ్రి శీతగిరి సంత్రస్తాత్ముఁడై యుండఁగా
మైనాకాద్రికిఁ జెల్లునే యకట యాత్మప్రాణసంరక్ష యే
లా నక్కె న్జలరాశిలో సురభిమల్లా నీతివాచస్పతీ. 28

మ. తనపై నయ్యరవిందబాంధవుఁడు పాదం బూనినప్డే యచే
తన మయ్యు న్వడిఁ జూపు మంట లిన కాంతం బౌర తేజస్వి లా
జను లేరీతి సహింతు రన్యుఁడు తిరస్కారం బొనర్ప న్విశా
లనయశ్రీజితభార్గవా సురభిమల్లా నీతివాచస్పతీ. 29

మ. ప్రకటోద్యాంతమదార్ద్ర) మైనకరిణీఫాలంబుపై సింహ మ
ర్భక మయ్యుం దుముకు న్స్వభావ మిది శౌర్యశ్రేణికి న్సత్త్వల
క్ష్మికిఁ బ్రాయంబులు గావు హేతువులు చర్చింప న్మదారాతిజా
లకజీమూతసమీరణా సురభిమల్లా నీతివాచస్పతీ. 30

అర్థపద్ధతి

శా. పోవు న్జాతి యధోగతం బయి కడు న్బోవు న్సదాచారస
ద్భావం బన్వయశుద్ధి నిష్ఫల మగు న్బాహాబలశ్రీ వృథా
భావం బొందు గుణానుభావము తృణప్రాయం బగున్ నిర్ధనుం
డౌ వాఁ డెన్నిట ముఖ్యుఁడౌ సురభిమల్లా నీతివాచస్పతీ. 31

మ. ధని యెవ్వాఁ డగు వాఁడె సత్కులుఁడు మేధాశాలి సర్వార్థద
ర్శను డత్యుజ్జ్వలమూర్తి యప్రతిమవాగ్జాలుండు సర్వజ్ఞుఁ డౌ

Vedanta.Sangraham

ననఁగా శోభిలు నెల్లసద్గుణము లర్థైకాశ్రయంబు ల్సుమీ
యనిశశ్రీజితవాసవా సురభిమల్లా నీతివాచస్పతీ. 32

మ. యతి సంగంబు కుపుత్త్రుఁ డిల్లు గృషి నవ్యాలోక మప్రీతి మి
త్రత లజ్జ న్సుర పుత్త్రుఁ గూర్మి పతి దౌర్మంత్ర్యంబు విశ్లేష మి
ష్టత దుస్సేవ బుధుల్ గునీతి సిరి వెచ్చం బర్థము న్స్వేద బా
హ్యత విప్రు న్జెఱుచు న్సదా సురభిమల్లా నీతివాచస్పతీ. 33

మ. సరవి న్దానము భోగముల్ మరి వినాశం బన్నయిమ్మూఁడువై
ఖరుల న్మర్త్యులు సంతరించుధనసంఘాతం బపేతం బగుల్
ధరలో నాద్యము లైనరెండువిధము ల్దప్ప న్దృతీయంబె యె
ల్లరయర్థంబున కౌఁజుమీ సురభిమల్లా నీతివాచస్పతీ. 34

మ. రతుల న్బాల కళావిశేషత నిశారా జీగి నర్థాఢ్యుఁ డు
గ్రతరాస్త్రక్షతి జోడు శాణకలన న్రత్నంబు దానాతిని
స్రుతి నేనుంగు శరత్కృశాంభమున నేరు న్శోభిలుల్ జూడ న
ల్పత గన్పించియుఁ బెంపుచే సురభిమల్లా నీతివాచస్పతీ. 35

మ. తొలుతం జేరెఁడువడ్ల కేఁకరు దరిద్రుం డంత సంపన్నుఁ డై
యిల సర్వంబు తృణీకరించు ఘనము న్స్థానంబునుంగా గురు
త్వలఘుత్వంబులనిశ్చితంబు లగు చర్థశ్రేణి దీపించుఁ బెం
పలర న్దిష్టవిశేషము న్సురభిమల్లా నీతివాచస్పతీ. 36

మ. భువి గోధేనువుఁ జేసి భూజనముఁ గ్రేపుం జేసి పోషించుభూ
ధవుఁ డేయిష్టము నేనియు న్బిదికిన న్దద్భూమి యయ్యిష్టముల్
సవిశేషస్థితి నిచ్చుఁ గల్పలతచందాన న్ద్విషద్భూమిపా
లవనాభీలదవానలా సురభిమల్లా నీతివాచస్పతీ. 37

మ నిజము న్బొంకును గ్రౌర్యము న్బ్రియము నెంతే వెచ్చము న్విత్త సం
భజనంబు న్మరి హింసయు న్గృపయు లోభంబు న్వదాన్యత్వముల్
సృజియించు న్ధరయం దనిశ్చయగతిన్ జెన్నారు నవ్వేశ్యలీ
ల జనాధీశులనీతి శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 38

శా. త్యాగంబు న్ద్విజరక్షణంబు స్వజనత్రాణంబు సత్కీర్తియున్
భోగం బాజ్ఞయు నాఁగ నాఱుగుణముల్ పొల్పొందనేనిన్ స్థిరో
ద్యోగుం డై భజియింపఁగా వలయు లేకున్న న్వృథా గాక యే
లా గోత్రాపతిఁ గొల్వఁగా సురభిమల్లా నీతివాచస్పతీ. 39

Vedanta Sangraham

శా. దేవుం డిచ్చినయంత గల్గు నడవి న్దేవాద్రి నైన న్జడుం
డై విత్తాఢ్యుల కేఁకర న్వలదు తోయం బిద్ధర న్గుండకున్
బావి న్ముంచినఁ గుండెఁడు న్జలధి ముంప న్బట్టెఁడున్ బుట్టునా
లావణ్యాపరమన్మథా సురభిమల్లా నీతివాచస్పతీ. 40

దుర్జనపద్ధతి

మ. కరుణాలేశము లేదకారణమె యుగ్రం బైనకోపం బిడున్
బరనారీపరవిత్తవాంఛితము లాత్మన్ నిత్యమున్ జేయు వే
మరు విద్వజ్జనబంధుబృందము నలంపన్ జూచు నిప్పాటఁ గ
ల్లరి యెవ్వానిగుణం బగు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 41

మ. బహువిద్యావిదుఁ డయ్యు దుష్టజనుఁ డెప్పాట న్వివర్జ్యుండు గా
ని హితుం జేసికొనం దగండు ఫణమాణిక్యోజ్జ్వలం బయ్యు న
య్యహి సంత్యజ్యమె కాని చేకొనఁగ నర్హంబే విభాస్వద్దయా
లహరీనిర్ఝరిణీశ్వరా సురభిమల్లా నీతివాచస్పతీ. 42

మ. ముని మూఢుం డను సిగ్గరి న్జడుఁ డనున్ బుణ్యవ్రతు న్దాంభికుం
డను శుద్ధుం గితవుం డనున్ స్థిరు నశక్తాత్ముం డను న్మంజువా
దిని దీనుం డను వక్తఁ బ్రల్లదుఁ డనున్ దేజస్వి గర్వాధికుం
డనుఁ గూ రెవ్వరి మే లను న్సురభిమల్లా నీతివాచస్పతీ. 43

మ. సుమహత్త్వంబె విభూష సజ్జనతయే చుట్టంబు కొండెంబె పా
పము లుబ్ధత్వమె దుర్గుణంబు చదువే భాగ్యంబు సత్యంబె స
ద్విమలం బౌతప మాత్మశుద్ధియె మహాతీర్థంబు దుష్కీర్తియే
యమితక్లేశము దేహికి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 44

మ. తొలుత న్దీర్ఘములై పిఱిం గృశములై తోఁచుం బ్రభాతంపుఁజా
యలు పోలె న్ఖలుతోడిమైత్రు లపరాహ్ణచ్ఛాయలుం బోలెఁ దొ
ల్దొలుత న్స్వల్పములై పిఱి న్ఘనములై తోఁచు న్సుధీసఖ్యముల్
నలినాక్షీనవమన్మథా సురభిమల్లా నీతివాచస్పతీ. 45

మ. స్ఫురణ న్బాసినసజ్జనుండు ధనలుబ్ధుం డైనరాజున్ నిర
క్షరుఁ డౌరూపరి రచ్చలో ఖలుఁడు నిష్కంజంబు లౌతోయముల్

తరుణత్వం బుడివోవునింతి పగ లల్పజ్యోతి యగుచందురుం
డరయ న్మానసశంకువు ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 45

మ. మొర్కై యెప్డుఁ బ్రచండకోపుఁ డగుచుం బోనాడుభూభర్తకా
క్రూరుఁ డాత్మీయుఁ డనం గలాఁడె సముదగ్రజ్వాల మావహ్ని దు
ర్భరమై ప్రేల్చెడివాత నైన స్పృశియింప న్గాల్చుఁ గాదే విశా
లరమావైభవవాసవా సురభిమల్లా నీతివాచస్పతీ. 47

మ. క్షమతో నుండ భయస్థుఁ డండ్రు కినియ న్గయ్యాళివాఁ డండ్రు మా
న మిడ న్మాగ యటండ్రు వాక్పటిమఁ జెంద న్వాద రంచండ్రు పా
ర్శ్వమునన్ నిల్వ మదాంధుఁ డండ్రు కడ నిల్వ న్మేదకుం డండ్రు శ
క్యమె భూపాలకసేవ దా సురభిమల్లా నీతివాచస్పతీ. 48

మ సముఖానన్ జెడుగాడుఁ గాని యొరులన్ జాలింపఁ డుచ్ఛృంఖల
త్వమునన్ వర్తిలుఁ దొంటిపాట్లు మదిలోఁ దర్కింపఁ డొక్కింత భా
గ్యముచే నానడుమంత్రపుంబదవిచే గర్వించు భూపాలుమో
ల మనం జూతురె పండితు ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 49

మ. తృణవృత్తి న్జలవృత్తి నాత్మసుఖవృత్తి న్వర్తిలంగా మృగీ
గణముం జేపల సాధుల న్మృగములు న్గైవర్తులున్ దుర్జనుల్
క్షణమాత్రంబు సహింప కేమిపనికై కారింతు రీధాత్రిఁ గీ
ర్త్యణుమాధ్యావరణోత్సుకా సురభిమల్లా నీతివాచస్పతీ. 50

సుజనపద్ధతి

మ. దమసంపత్తి మహేశభక్తి నిజకాంతాసక్తి విద్యానుర
క్తి మహత్సంగమవాంఛ దేశికవరాంఘ్రిప్రీతి దుస్సంగమో
క్ష మనిందామయబుద్ధి యన్యగుణవార్షం బేరియం దుండు వా
రమరన్ భూమి కలంకృతు ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 51

శా. ఆపత్తి న్ధృతి సంపద న్క్షమ శ్రుతి న్వ్యాసక్తి సద్గోష్ఠి వా
చాపాండిత్యము పోర విక్రమము భాస్వత్కీర్తిపై వాంఛయున్
రూపింప న్మహనీయు లౌజనుల కెందు న్లక్షణంబు ల్సుమీ
యాపూర్ణప్రతిభానిధీ సురభిమల్లా నీతివాచస్పతీ. 52

మ. సిరి లేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుం డాదటన్
గురుపాదానతి కేల నీగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబుల న్విజయము న్జిత్తంబున న్సన్మనో
హరసౌజన్యము గల్గిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 53

మ. కలయ ట్లీవి పరాంగసాధననిరాకాంక్షత్వ మాచార్యవ
ర్యులపై భక్తివిధిప్రవర్తనము కారుణ్యంబు సత్యంబు నా
ర్తుల రక్షించుట సర్వశాస్త్రసమచిత్తుం డౌట తృష్ణాప్రవా
హాలయంబున్ సుఖమార్గము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 55

మ. నవనీలోత్పలకోమలంబు లగుచు న్భాసిల్లు డెందంబు లా
ర్యవితానంబునకు న్సుఖ ల్గలుగుచో నాపద్దశ న్సర్వతేం
ద్రవిశాలోపలనిష్ఠురంబు లగుచు న్భాసిల్లుఁ జూ మ్మంఘ్రిప
ల్లవపీఠానతశాత్రవా సురభిమల్లా నీతివాచస్పతీ. 55

మ. అసువు ల్పోవుతఱి న్సఖు న్సయితము న్యాచింపఁ డాపద్దశన్
విసువం డెత్తఱిఁ బాప మన్నఁ జొరఁ డెందే సల్పు న్యాయార్జనం
బు సదాచార మొనర్చు నీచు నడుగ న్బోఁ డెందు నేర్చె న్బుధుం
డసిధారావ్రత మింతయు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 56

మ. ఒసఁగున్ గుప్తముగా గృహాగతుఁ బ్రియం బొందించు మేల్చేసి మా
నస మేతుం డగు నన్య మేలు సభల న్వ్యాఖ్యానము న్సల్పుఁ గ్రొ
వ్వెసలారండు సిరిం బరుం దెగడఁ బోఁ డెచ్చోటఁ నేర్చె న్బుధుం
డసిధారావ్రత మింతయు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 57

మ. అడఁగు న్తోయము తప్తలోహపతితంబై పద్మినీపత్రమం
దిడిన న్ముత్తెముభంగి నుండు మణి యై యేర్పా టగు న్శుక్తిలోఁ
బడి యందే ఖలమధ్యమోత్తములకు న్భాటించు మే లిట్లయై
యడరున్ జుమ్మ క్రమంబుతో సురభిమల్లా నీతివాచస్పతీ. 58

మ. జనకు న్బ్రోచినవాఁడు పట్టి పతికి న్సంప్రీతి గావించునం
గన యిల్లాలు సుఖాసుఖంబుల సమాకారక్రియుం డాప్తుఁ డెం
దును బుణ్యాత్ముల కిట్టి మూఁడువహులు న్లోకంబులోఁ జేకుఱున్
హానుమత్కేతనవిక్రమా సురభిమల్లా నీతివాచస్పతీ. 59

మ. పరకార్యంబు లొనర్పఁగాఁ దనపను ల్పాటిల్లు నోర్వ న్ఖలో
త్తరు లౌమూర్ఖులపెం పరున్ బరుచరిత్రల్ మెచ్చు నాత్మీయ మా

Vedanta Sangraham

చరితం బెన్నిక కెక్కు నమ్ము లయిన న్సరోర్వీన్నుతతత్వస్థితుల్,
జరగుం దక్షుల కెట్లొకో సురభిమల్లా నీతివాచస్పతీ. 60

పరోపకారపద్ధతి

శా. న్యాయం బొప్ప ఫలించియుం న్మహీజము ల్నమ్రంబు లై కన్పడుం
దోయంబు న్గొనియుం న్వియద్దూరముగ నుండు న్మేఘు మత్యున్నత
శ్రీయుక్తుం డయియుం వినమ్రతం బ్రవర్తిల్లున్ బుధుం డార్యులా
హా యీదృక్చరితు ల్గదా సురభిమల్లా నీతివాచస్పతీ. 61

మ. చెవికిం గుండల మొప్పు గాదు శ్రుతమే చేదమ్మికి న్గంకణం
బు విభూషార్థ్యము గాదు దానమె మహీ న్పుణ్యాత్ము నెమ్మేనికిన్
ప్రవిలేపంబులు గావు సొమ్ము నుపకారప్రౌఢియే విక్రమా
లవితేంద్రాలిగవైభవా సురభిమల్లా నీతివాచస్పతీ. 62

మ. జలజాతంబులు వేడెనే రవి వికాసం బొందఁగాఁ జేయుఁ గ
ల్వలు ప్రార్థించెనె చందమామ యనువేలం బొప్ప రంజించు లో
కులు లంచం బిడిరే మఱి న్జలము మేఘుం డిచ్చుఁ బుణ్యాత్మకుల్
దలఁప న్విశ్వహితక్రము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 63

మ. తమయర్థంబు త్యజించి కూర్తురు పరార్థం బుత్తముల్ మధ్యముల్
తమయర్థం బెడకుండఁ గూర్తురు పరార్థంబుల్ పరార్థంబు స్వా
ర్థముకై త్రుంతురు మర్త్యరాక్షసులు వర్థం బల్గి యన్యార్థముల్
సమయం జేయ మనుష్యులే సురభిమల్లా నీతివాచస్పతీ. 64

మ. సమయం బైన నొసంగు మే ల్దెలుపు దోషంబున్ నివారించు నా
చ్చెము దాఁచుం బ్రకటీకరించు గుణము ల్చేడ్పడ్డవేళ న్విడం
డు మహామిత్రు నిచంద మిట్టు లనుచు న్సూచించి రార్యోత్తముల్
సమరక్ష్మాతలఫల్గునా సురభిమల్లా నీతివాచస్పతీ. 65

మ. మును త న్గూడిననీళ్లకున్ విజగుణంబు ల్పాలిడున్ బాలు గ్రాఁ
గునెడ న్వాని సటించి యజ్జలము గ్రాగున్ దానె తన్మిత్రవా
శనము న్గన్గొని వహ్నిఁ గూలఁ జనుఁ బా ల్శాంతం బొనర్చున్ జలం
బనయం బిట్టివి సఖ్యము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 66

మ. ఒకచో వెన్నుఁడు పవ్వళించె నొకచో నున్నారు దైత్యేంద్రు, లొం
డొకచో శైలచయంబు నిల్చె నొకచో నుగ్రానలంబుల్ బలా
హకము ల్వర్తిలె నెంత భారసహుఁ డాహా ధన్యుఁ డౌసింధుపా
లకుఁ డైశ్వర్యపురందరా సురభిమల్లా నీతివాచస్పతీ. 67

మ. మహి సర్వంబు ధరించుకూర్మపతిజన్మం బొప్పగు న్నిందటల్
గ్రహచక్రంబు భ్రమింపఁ జేయుధ్రువజన్మం బొప్పగుల్ బైరిజా
బహుహ యన్యులు వ్యర్థపక్షకు లజాండోదుంబరాంతస్థలా
న్వహజాతాంతరితక్రిము ల్సురభిమల్లా నీతివాచస్పతీ. 68

మ. అమదుండై కలుషంబు లేక దయ సత్యం బోర్పు సత్కీర్తి గ
ల్గి మహాత్మేవ యొనర్చుచు న్స్వగుణము న్గీర్తింప కాశం ద్యజిం
చి మహి న్వైరుల కైన మేలె యిడుచు న్విష్ణుప్రియుండై సుశీ
లమునన్ వర్తిలు జ్ఞాని శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 69

మ. ఒరులందు న్గుణలేశ మున్న నది యోహో యంచుఁ గొండంతఁ జే
సి రహి న్జెందు మహోపకారముల రక్షించు న్జగం బెల్ల న
త్యురుపుణ్యామృతపూర్ణవాఙ్మనసకాయుం డుండు నొక్కొక్కఁడె
ల్లరలోఁ బుణ్యశరీరి దా సురభిమల్లా నీతివాచస్పతీ. 70

ధైర్యపద్ధతి

మ. మును రత్నంబులు వార్ధిఁ బుట్ట మది సన్మోదాప్తియుఁ జెంద దం
తనె హాలాహల ముద్భవిల్ల సురబృందం బార్తియుఁ జెంద ద
న్నినకార్యంబు సుధార్థ మాట నది జన్మింప న్జనెన్ సజ్జనుల్
పని యీడేరక పోదు రే సురభిమల్లా నీతివాచస్పతీ. 7

మ. పని గా నేర దటంచుఁ బూనక వెఱం బ్రాపింతు రంతే జడుల్
పనికి న్జొచ్చి విఘ్నలేశము జనింప న్మధ్యము ల్వీఁగి యం
తనె చాలింతు రనేకవిఘ్నతతు లుత్పన్నంబు లైన న్ఘనుల్
పని సాధింతురు పూనిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 72

శా. నేల న్మంజులశయ్యయందు నయినన్ నిద్రించు వేడ్క న్సుఖ
చ్ఛేలం బేనియుఁ బొంతయేని సరిగాఁ జింతించి పైఁ దాలుచు
న్నాలీయాశన మైనఁ గూర యయినన్ భక్షించు ధీరాత్ముఁ డే
లా లోఁగున్ సరసాగ్రణీ సురభిమల్లా నీతివాచస్పతీ. 73

మ. నయశాస్త్రజ్ఞులు తిట్టనీ పొగడనీ నానాటి కైశ్వర్య మ
క్షయమై వర్తిలనీ కరం బణఁగనీ కాయంబు వోనీ తిరం
బయి భాసిల్లఁగ నీ స్వధర్మము విడ న్వాఛింప రత్యుత్తముల్
దయమానాక్షికుశేశయా సురభిమల్లా నీతివాచస్పతీ. 74

శా. ఏపుణ్యాత్ము నలంప లేవు మహి నెందే నింద్రియార్థంబు లా
శాపాశంబులు రోషవహ్నిశిఖలుం శ్యామాదృగస్త్రవ్రజం
బాపుణ్యాత్ముఁడె పో జగత్త్రయ మనాయాసంబున న్గెల్చువాఁ
డాపూర్ణప్రతిభానిధీ సురభిమల్లా నీతివాచస్పతీ. 75

శా. ధీమంతు ల్వ్యధిదుర్విపాకమున నార్తిం జెందియుం ధీరతా
సామగ్రిం ద్యజియింతురే శిఖిశిఖాజాలం బధోగామి యౌ
నే మర్త్యు ల్తలక్రిందుగాఁ గొనిరయేనిం భాగ్యసౌభాగ్యలీ
లామందీకృతవాసవా సురభిమల్లా నీతివాచస్పతీ. 76

మ. తనసద్ధర్మముఁ దప్పకన్న గిరిమూర్ధం బెక్కి దేహంబు తు
త్తునియ ల్గా మహిఁ బడ్డ మేలె శిఖియందు న్జొచ్చిన న్మేలె పం
బినకాలాహిముఖాననం గే లొసఁగిన న్మేలే సుమీ యాజిఖే
లనగాండీవశరాసనా సురభిమల్లా నీతివాచస్పతీ. 77

మ. ఘన మాశీలము గల్గుధీరులకు సింగంబు ల్మశ(?)ప్రాయముల్
వనరాసు ల్చిఱుగాలువ ల్ఫణులు మాల్యంబు ల్మహోగ్రాగ్ని చ
ల్లనితోయంబు విషద్రవంబు సుధ శైలశ్రేష్ఠ మల్పోపలం
బనవద్యోదయభాసురా సురభిమల్లా నీతివాచస్పతీ. 78

మ. పయిపైఁ గొమ్మలుగొట్టిన న్మరి యిగుర్పం జూడమా మ్రాఁకులం
క్షయము న్బొందియుఁ బెండియుం గళలు గాంచ న్జూడమా చంద్రు నెం
తయు దైవం బనుకూల మౌఁ బ్రమద మంద న్గాంతు మంచు న్ఘను
ల్భయము న్జెంద రొకప్పుడు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 79

మ. తప మక్రోధత సౌమ్యత న్సిరి మహత్త్వం బోర్మి ధర్మంబు ని
ష్కపటత్వంబున బల్మి మానమున శాస్త్రశ్రీ వినీతి న్ధనం
బు పవిత్రార్పణ జ్ఞానలక్ష్మి ప్రశమస్ఫూర్తి న్సమస్తంబు శీ
లపరత్వంబున శోభిలు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 80

దైవపద్ధతి

మ. గురుఁ డాచార్యుఁడు వజ్ర మాయుధము లేఖు ల్సేన పైదిక్కు శ్రీ
హరి స్వర్లోకము పాళెపట్టు ద్విరదం బైరావతం బిట్టియ
చ్చెరు వౌసాధన ముండియు న్మఖవుఁ డాజి న్బాఱు దైవంబు లే
కరయం బౌరుష మొప్పునే సురభిమల్లా నీతివాచస్పతీ. 81

మ. అశనాపేక్షఁ గరండము న్గొఱికి డాయ న్మూషిక న్మ్రింగి త
త్పిశితప్రాశనతృప్తమై యరిగె నెందేఁ బెట్టెలోఁ బాము త
త్కృశత న్బాసి సుఖాసుఖంబులకు నుర్వి న్దైవమే కారణం
బశథస్వచ్ఛమనోజ్ఞ. శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 82

మ. పడి యాశుక్రియ లేచుచెండుకరణి న్భంగంబుఁ బ్రాపించియున్
వడిమైఁ గార్యము చక్కఁబెట్టుకొను విద్వాంసుండు మృత్పిండమ
ట్లడఁగు న్గాని యపండితుండు పతితుండై లేవఁగా లేఁడు త
ల్లడపాటొందుచు ధాత్రిలో సురభిమల్లా నీతివాచస్పతీ. 83

శా. ఎండన్ నెత్తి తపింప బట్టతలవాఁ డొండే నిలన్ నీడఁ గూ
ర్చుండన్ దాళకుజంబుక్రింది కరుగన్ బ్రోత్కంపమై దానియ
ప్పం డవ్వేళనె తెప్పున న్బయిఁ బడె న్బ్రాణంబు వో దుర్దశ
ల్దండం బాయునె డాగిన న్సురభిమల్లా నీతివాచస్పతీ. 84

మ. రవిశీతాంశుల కావిధుంతుదునిచే నార్తి న్గన్న న్భుజం
గవిహంగద్విరదేంద్రబంధనవిధు ల్గన్గొన్న విద్వజ్జనుల్
భువిలో యాచకులై చరించెడివిధంబు ల్సూడ దైవంబె చా
ల వరిష్ఠంబని తోఁచెడి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 85

మ. మహికి న్భూషణమై మహత్త్వములకు న్బట్టౌనరశ్రేష్ఠునిన్
మహి నిర్మించి యనంతకాలము ఘనస్థానీఁడు లోకేశ్వరుం
డిహిహీ యంతకు నీతి పెంపొసఁగఁగా నేలా వృథా గాక బా
లవారిద్వాహసమద్యుతీ సురభిమల్లా నీతివాచస్పతీ. 86

మ. ఉరుతేజోనిధి హేళి చంద్రపరిభుక్తోన్ముక్తమైనట్టి యం
బరఖండంబె గ్రహించి వర్తిలుఁ బగ ల్పద్మారియు న్రేయిఁ గ్ర
మ్మఱ నేతెంచి గ్రహించుఁ దానదియె యుష్మాలిన్యము న్బాయ లే
రరయ న్వారలు సైతమున్ సురభిమల్లా నీతివాచస్పతీ. 87

Vedanta.Sangraham

మ. క్షితి మృత్యుంజయసంశ్రితుం డయి సముత్కృష్టామృతస్థాన మై
సతతం బోషధినాథుఁడై శతభిషక్సంసేవ్యుఁ డై యొప్పుచుం
డుతుషారాంశుని రాజయక్ష్మ విడ దెందున్ దైవపాకం బన
ల్పతరం బేరికి శక్యమే సురభిమల్లా నీతివాచస్పతీ. 88

మ. అమలజ్ఞానుని వెఱ్ఱిదైవము వృథాయాసంబుచేఁ జిత్తదో
షము పొందించుట కాపద ల్సలిపిన న్స్వల్పంగనీ కల్పనా
శమునం దేని కలంగునా యతఁడు నిస్సారంబు లౌ సప్తశై
లములు న్వారిధులుం బలెన్ సురభిమల్లా నీతివాచస్పతీ. 89

మ. ప్రభు వౌ దైవము మేర చేసినది దప్పన్ బాఱె హెచ్చుబ్బునే
విభవం బాఢ్యులఁ జేసినంతటనె ప్రావృడ్వారిదం బెల్లచో
నభివర్షింపఁగఁ జాతకంబునకు నాల్గైదంబుబిందు ల్గదా
లభియించు న్మోగ మెత్తిన స్సురభిమల్లా నీతివాచస్పతీ. 90

కర్మపద్ధతి

మ. విధిచేఁ గాని సుర ల్తమంతనె ఫలావిష్కారకు ల్గారు త
ద్విధి యన్నన్ నియతక్రియాఫలద మర్వి ద్దత్ఫలం బన్నఁ గ
ర్మధురాయత్త మిటౌటఁ జేసి భజనార్హం బౌచుఁ గర్మంబె య
త్యధికం బై ప్రవిభాసిలు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 91

మ. అజు బ్రహ్మాండఘటాళి సల్ప ఘటికారాచార్యుఁ జేసె న్వృష
ధ్వజు భిక్షాటనుఁ జేసె సూర్యు భ్రమణవ్యాసంగిఁ గాఁ జేసె నం
బుజనాభున్ వివిధావతారతరళాత్ము న్జేసె నక్కర్మ మె
ల్లజనశ్రేణి కలంఘ్య మౌ సురభిమల్లా నీతివాచస్పతీ. 92

మ. ఘను సత్యల్పునిఁగా వివేకి జడునింగాఁ జెంత దూరంబుగాఁ
ననవద్యామృతము న్విషంబుగ సఖు న్ప్రాణాపహుంగా నొన
ర్చు నహో కర్మము దాని మాని మరి దుర్బుద్ధు ల్గుణౌఘోపలా
లనము న్గోరుదు రేలొకో సురభిమల్లా నీతివాచస్పతీ. 93

మ. శుభకర్మంబు కలంతసేపు దయిత ల్శుద్ధాంతము ల్ఛత్రముల్
సుభటౌఘం బది దీఱిన న్సకలము న్సూత్రంబు విచ్ఛిన్న మై

న భువి న్జెందినము త్తియంబులగలిగ్ నానావిధం బౌను వ
ల్లభతారంజితభూజనా సురభిమల్లా నీతివాచస్పతీ. 94

మ. అగుణం బేని గుణాఢ్యమేని యొకకార్యం బెద్ది యైన న్మదిగ్
ముగియ న్యోచనఁ జేసి పూనఁగఁ దగు న్పూన్కిన్ప్రయోత్పాదితం
బగు నేనిగ్ గడగండ్లు గాక యధికం బౌచిత్యశల్యం బగుగ్
లగదత్యుజ్జ్వలసద్గుణా సురభిమల్లా నీతివాచస్పతీ. 95

మ. ఘనసారంబునఁ గోద్రవావృతి యొసంగ న్రత్నభాండంబు చం
దనదారు ల్గాని తెల్కపిండి దగ వండం బైఁడినాగంట దు
న్ని సెజె న్దూదికి నాట జిల్లేడులు చింతించు న్మహిం బుట్టి పు
ణ్యనిరీహుం డగువాఁడు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 96

శా. ప్రావీణ్యంబుల రావు బల్ చదువులగ్ రా వన్వయాయంబులగ్
రా వుర్వీశ్వరనిత్యసేవకతన న్రా వుజ్జ్వలాకారతగ్
రా వేనాట ఫలించు వృక్షముగతి న్సత్కర్మ మైశ్వర్యముల్
తా నై నాటికిఁ జేకుఱు న్సురభిమల్లా నీతివాచస్పతీ. 97

మ. మునుఁగు న్గాక పయోధిలో రిపుచయంబు న్గెల్చుఁగా కెట్టులేగ్
వినువీధి న్జన నేర్చుఁ గాక కృషివాణిజ్యాదులం బొర్లు గా
క నిలింపాచల మెక్కుఁ గాక చదువు లైక్కకట్టుఁగా కెచ్చు రా
దనయం బున్నది పోదు శ్రీసురభిమల్లా నీతివాచస్పతీ. 98

మ. అనియందు న్వనియందు దావశిఖియం దంభోధియం దద్రిసా
నునికాయంబులయందు శత్రుతతియందు న్సుప్తు నైన న్ప్రమ
త్తుని నైన న్విషమాసనస్థు నయిన న్దోడై సుకర్మంబు పా
లనము న్జేయు జనావళి న్సురభిమల్లా నీతివాచస్పతీ. 99

మ. భయదారణ్యము రాజధాని యగు భూభాగం బశేషంబు ర
త్నయుతం బై కనిపించు నెల్లజను లు న్సన్మిత్రులై కొల్తు రెం
తయుఁ దొల్త న్నను బెట్టి పుట్టినమహాత్మశ్రేష్ఠి కిష్టార్థ మె
ల్లయెడ న్గల్గు సుఖంబున న్సురభిమల్లా నీతివాచస్పతీ. 100

నీతిశతకము సమాప్తము.

---

vedanta.sangraham

శృంగారశతకము

స్త్రీప్రశంస

శా. శ్రీమత్సోమవతంసపంకజభవశ్రీనాథుల న్నిత్యముం
భామామందిరకుంభదాసుల నొనర్ప న్గాలెనే మేటిజో
దామీనాంకుఁడు వాగగోచరచరిత్రాళీపవిత్రుండు పూ
ర్ణామోదం బొనరించుత న్సురభిమల్లా మానినీమన్మథా. 1

మ. కులుకున్జిన్నియ లారలేసొగసుఁజూడ్కు ల్కుల్కులీల ల్వగల్
పొలయల్క ల్భయము ల్విముగ్ధవచనంబుల్ వ్రీడయు న్వాసకం
దళము ల్నాఁ గలసర్వభావములచేత న్గాదె చెల్వంపుఁజే
ల్వాలు లౌఁజేయుదు రెల్లర న్సురభిమల్లా మానినీమన్మథా. 2

మ. బొమ లాడించుచుఁ బ్రౌఢిఁ జూచుజిగిచూపు ల్నిద్దపున్ముగ్ధవా
క్యము లంతంతట సిబ్బితిం దొలఁకుహాసాంకూరముల్ మందయా
నము లొయ్యారము నిల్పునంగనలకున్ సర్వాంగశృంగారమై
యమరు న్స్వార్యమునై తగు న్సురభిమల్లా మానినీమన్మథా 3

శా. సారె న్నిగ్గున వ్రాలుచు న్బలుకుచున్ సారె న్నవ్వి న్దేలుచున్
సారె న్గోపముచే బొమ ల్ముడివడ న్వర్తింపుచు న్బల్చుత
న్నీరత్నంబులదృగ్విలాసములచే నీలాబ్జముల్ చల్లిన
ట్లై రాజిల్లుఁ బామీ దిశ ల్సురభిమల్లా మానినీమన్మథా. 4

మ. అళుల న్మెచ్చనిసోగపెన్నెఱులు ఫుల్లాబ్జంబులన్ నవ్వుక
న్నులు దంతావళికుంభలక్ష్మి గలచన్నుల్చంద్రు నీడౌ మొగం
బులు సత్కాంచనకాంతి తీయపలుకు ల్పొల్పౌనితంబంబు బా
లలకు న్పెట్టనిసొమ్ము లౌ సురభిమల్లా మానినీమన్మథా. 5

మ. నుడువ న్బోయిన నంతయు న్సొగసె చిందు న్జూచిన న్బెళ్కులున్
బెడఁగుల్ ప్రోవగు మౌగ్ధ్యసమ్మిళితమై పెంపొందు మందస్మితం
బడిన న్జెన్నుదలిర్చు నొయ్యఁ జన నెందే నింతికి న్వింతరం
గడరున్ బ్రాయము వచ్చుచో సురభిమల్లా మానినీమన్మథా. 6

మ. విన భామామణిపల్కులు న్గనుఁగొన న్భ్రూమాంచితం బైనయా
ననము న్మారొల్కని వక్త్రమారుతము నావ న్మోవియుఁ న్మేనఁ జే
ర్పు సుదారం బగుమే న్దలంచుకొన లేఁబ్రాయంపుటొయ్యారముల్
ఘను లౌవారి కభీష్టము ల్సురభిమల్లా మానినీమన్మథా. 7

మ. మొలనూల్గంటలు హస్తకంకణచయంబుల్ పాదమంజీరముల్
ఘలుఘల్లంచు మరాళపాళికి మనఃకంపం బొనర్ప న్నము
త్కలికన్ డాయుచు లేడిచూపుల వశు ల్గాఁ జేకొన న్జాలరే
లలనారత్నము లందఱు న్సురభిమల్లా మానినీమన్మథా. 8

శా. ఆసాంద్రం బగుకుంకుమ న్సరసమానంగంబుతోఁ బాదవి
న్యాసప్రస్వనరత్నహంసములతో వక్రాళి చన్దోయిపై
భాసిల్లంగ మెలంగునంగనలకున్ భావస్పృహా న్యూభజనుల్
దాసు ల్గా కెటుఁ బోదురే సురభిమల్లా మానినీమన్మథా. 9

మ. సుకవు ల్మాఘులెపో హిహీ యబల లంచు న్భామల న్నారసా
రెకు వర్ణింతు రదేమి వా రబలలా దృగ్లేశమాత్రంబునన్
జకితస్వాంతులఁ జేసి రింద్రముఖులన్ సైతంబు బాహాగ్రలో
లకృపాణీనిహతాహితా సురభిమల్లా మానినీమన్మథా. 10

శా. నాకు న్జూడఁ బ్రసూనకార్ముకుఁడు కాంతాకోటికి న్బంటు సు
మ్మీ కాకున్నఁ గటాక్షసంజ్ఞలనె కామిశ్రేణి నెల్లన్ దదా
జ్ఞాకారిత్వముతో మెలంగ నిడునా సంసూచితోద్యోగుఁ డై
యాకల్పస్థిరవైభవా సురభిమల్లా మానినీమన్మథా. 11

మ. ధ్రువముక్తాశ్రయముల్ కుచంబులు ఘనశ్రుత్యంతసంవ్యాప్తి క
న్గవ స్వచ్ఛద్విజయుక్త మాస్యము కచౌఘంబుల్ సదాసంయముల్
నవలా మే నిటువంటిశాంతరసవంతం బయ్యు రాగావహం
బవు టాశ్చర్యము ధారుణి న్సురభిమల్లా మానినీమన్మథా. 12

మ. అతిచిత్రం బగునిట్టికార్ముకకళాభ్యాసంబు సీమంతినీ
తతు లెచ్చోట నెఱింగిరో విశిఖబృందం బెన్నఁడు న్బట్ట రా
తత మైనట్టిగుణవ్రజంబున నె చిత్తంబుల్ విభేదింతు రె
ల్లతఱి న్గాముకకోటికి న్సురభిమల్లా మానినీమన్మథా. 13

శా. భ్రూరేఖ ల్చలము ల్స్వభావచపలంబు ల్నేత్రము ల్మోవి యెం
తే రాగాస్పద మింతిచన్నుఁగవ యుద్వృత్తంబు పెల్లేచుఁబో

Vedanta.Sangraham

మారాజ్ఞప్తశుభాక్షరాళిసమమై మధ్యస్థత న్బొల్చునా
గారె ల్లేచు విచిత్రమో సురభిమల్లా మానినీమన్మథా. 14

మ. ఘనతారాగ్రహబృంద మున్న మణివర్గం బున్న దీపంబు లు
న్న నిశానాయకుఁ డున్నఁ దమ్మిచెలి యున్నన్ వెండి యే మున్న నే
మనయంబు న్ప్రియభామినీవిరహితుం డౌవానికి న్లోక మె
ల్లను బెంజీకటి గార్కొను న్సురభిమల్లా మానినీమన్మథా. 15

మ. కరయుగ్మంబులు పద్మరాగములు వక్త్రంబుల్ మనోహారిచం
దిరకాంతంబులు కుంతలంబులు మహానీలంబులు న్గావునన్
స్తరుణు ల్రత్నమయంపుబొమ్మలు సుమీ తథ్యంబుగా భోజతు
ల్యరసజ్ఞత్వసువిశ్రుతా సురభిమల్లా మానినీమన్మథా. 16

మ. గురుభారంబున వత్తిలు న్బటువుఁ జక్కగుబ్బల్ పదంబు ల్శనై
శ్చరభావంబున భాసిలున్ నిజము భాస్వద్భావము న్దాల్చి పొ
ల్చు రహి న్వక్త్రసరోజము ల్గ్రహమయల్ సుమ్మీ వినీలాలక
ల్హారపాదాంబుజభృంగ శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 17

మ. అదిరా యొంత ఘనంబు జవ్వనిపిఱుం దాకార వక్షోజముల్
వదనం బర్ఘురె యంచుఁ జిత్తము వృథా వాదంబుచేత న్దపిం
పదు పుణ్యంబు లొనర్చువారికి మహాభాగ్యోపభోగంబు గ
ల్గదె పుణ్యంబు లొనర్చిన న్సురభిమల్లా మానినీమన్మథా. 18

మ. కొమరుంబ్రాయపుఁజెల్వపున్బొగరు మేకొల్పన్ ప్రణాటోపసం
భ్రమముల్ చూపుచు బొల్చు కాంతలయొయ్యారంబు ల్వికారప్రదీ
పములై రమ్యములై మనోజు గెలిపింప న్బాటకాండ్రై సుభా
వ్యములై చిత్రములై తగు న్సురభిమల్లా మానినీమన్మథా. 19

మ. ప్రమదోద్దీపములై క్రమశ్లాఘనసౌభాగ్యంబులై ముగ్ధము
గ్ధములై ప్రేమమనోహారంబులయి కందర్పప్రకాశంబులై
యమనోవాగ్విషయంబులై సదనురాగార్ద్రంబులై పూవుబో
డ్లమృదూక్తుల్ చెలఁగు న్రతి న్సురభిమల్లా మానినీమన్మథా. 20

సంభోగవర్ణనము

శా. నాళీకాహితతీవ్రతీవ్రకరకాండశ్రేణికి న్జాటుగాఁ
గేల న్బయ్యెదకొంగు పట్టుకొని సంక్రీడించు నుద్యానభూ

సాలచ్ఛాయల నిల్చుచున్ నిలుచుచుం జంద్రాస్య యొక్కర్తు లీ
లాలావణ్యసుధాంబుధీ సురభిమల్లా మానినీమన్మథా. 21

మ. విని వీక్షించినదాఁక ముచ్చటపడు న్వీక్షించి గాఢోపగూ
హనలాభం బగుదాఁకఁ గోర్కెఁ బడు గాఢాలింగనం బబ్బినన్
దనుమధ్యామణిమేనితోడ నిజగాత్రం బప్రభిన్నంబు సే
య నెద న్గోరు జనుం డిల న్సురభిమల్లా మానినీమన్మథా. 22

మ. మఱిఁ గాశ్మీరజగంధచర్చయు సిగం బ్రత్యగ్ర మాజాజిదం
డయుఁ బై యౌవనవంత యైనచెలియున్ భాసిల్లఁగా నాసుఖం
బు యిల న్స్వర్గము గాక మీఁద ననుశబ్దం బప్రమాణంబు సు
మ్మయశోభీరుమనస్క శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 23

మ. తొలుత న్మేకొన కింతసేపు పెనఁగు న్డోడ్తోడ నాసక్తిమై
సలుపు న్సిబ్బితి వచ్చియుం న్వలపమి న్నైస్సరించి యంత న్ధృతిన్
దొలఁగించున్ బ్రియముప్పతిల్ల రతులన్నొక్కించి యొంతే మనం
బలరించుం గులకాంత మే ల్సురభిమల్లా మానినీమన్మథా. 24

మ. తళుకుం జెక్కులు చెమ్మగిల్లఁ గచబంధం బూడి ప్రేలంగఁ దొ
య్యాలి పుంభావ మొనర్చి బిట్టలసి నేత్రాంభోజము ల్మోడ్చి ని
శ్చలత న్వక్షముమీఁద వ్రాలినపు డోష్ఠం బానుధన్యాత్ముకుల్
దలఁప న్భాగ్యఘనుల్ సుమీ సురభిమల్లా మానినీమన్మథా. 25

మ. ప్రమదావేశనిమీలితాక్షు లగుచు న్రాత్రిందివావారితో
ద్యము లౌచు న్మరి మేర లేనితమిచేఁ దర్పించుచున్ నిండుపే
ర్మిమయి న్నొసక్కుచుఁ దేల్చు కేళికల సుమ్మీ కామినీ కామిజా
లముపాలింటికి బ్రహ్మము ల్సురభిమల్లా మానినీమన్మథా. 26

మ. జర గన్పించియుం మానవు ల్మదన చేష్ట ల్మానలేకుండినన్
దరుణు ల్చన్నులు వ్రాలియు న్మదనతృష్ణ న్బాయలేకుండినన్
బరమాత్ముండె యెఱుంగు నయ్యధికబీభత్సంబు నేఁ జెల్ల రే
యరిరాడ్గర్వనివారణా సురభిమల్లా మానినీమన్మథా. 27

మ. అమితాశాజలరాశిలో మునిఁగి మర్త్యశ్రేణి యర్థార్జనో
ద్యమతం గ్రమ్మరు నర్థ మేల యొలఁ బ్రాయం బెంతయున్ జన్న వె
న్క మనోహారిణు లౌచెలు ల్వలితయుక్త గ్రాకమున్నే స్వగే
హముఁ జేరం జను నిక్కమా సురభిమల్లా మానినీమన్మథా.

Vedanta.Sangraham

మ. ఘనసమ్మోహపదం బనేకనరకోగ్రక్లేశసంపాది రా
గనిజస్థానము జ్ఞానచంద్రజలదౌఘం బంగజన్మప్రవ
ర్ధన మాపాదితదోషరాశి కొమరుంబ్రాయంబ దుష్కార్యజా
లనిదానం బిదియే సుమీ సురభిమల్లా మానినీమన్మథా. 29

శా. శృంగారద్రుమనీరదంబు వితతక్రీడారసౌఘంబు త
న్వంగీనేత్రచకోరచంద్రుఁడు ప్రవీణాలాపరత్నాబ్ధి స
ర్వాంగశ్రీనిధి కామబంధు వెలప్రాయం బిందు ధైర్యంబు ని
ల్పంగా శక్తుఁడె యోగి యా న్సురభిమల్లా మానినీమన్మథా. 30

మ. బటువుంజన్నులు చందమామతళుకు ల్పిస్వనకాంచీలస
త్కటిలీల ల్గలజవ్వను ల్తపులు గాఁగాఁ గాక తత్త్వజ్ఞుఁ డు
త్కటరాజన్యులపంచలం బడుచు నిస్త్రాణంపుసంసారప
ర్యటన స్గిడ్వఁడఁ జొచ్చునే సురభిమల్లా మానినీమన్మథా. 31

మ. ప్రియమై సిద్ధనిషేవ్యమై హరవృషక్రీడాంకమై గాంగతీ
ర్థయుతంబై చలిగొండ యుండఁగనె చేర న్లేక తజ్జ్ఞు ల్పరా
శ్రయదైన్యంబుల నుండుటెల్ల మృగచంచన్నేత్ర లామించుబోం
డ్లయొయ్యారంబులఁ జిక్కి సూ సురభిమల్లా మానినీమన్మథా. 32

మ. అరవిందాక్షులు మేటిపెద్దరఁగల ట్లై యడ్డగింపంగ దు
స్తరమై యుండెడుఁ గాక చుల్కన దరించ న్రాదె సంసారసా
గర మేమాత్రపుదూరపార మిది లోకశ్రేణి చూడ న్మనో
హరసౌభాగ్యవిభాసురా సురభిమల్లా మానినీమన్మథా.

మ. మలల న్బొక్కుచు నంది యీఁదగు శిలాశ్మ చ్ఛిన్నమూలంబు లై
యొలమి న్శోభిలు దర్భపుంజములు కా దేని న్నఖచ్ఛిన్నముల్
తెలనాకున్నడపు ల్వధూజనుల కెంతే నంది యీయ న్దగున్
లలితాంతర్భవనంబుల న్సురభిమల్లా మానినీమన్మథా. 34

మ. గడు సౌఖ్యక్కఁడు నిత్యదూష్య లనుచు న్గంజాక్షుల న్రోయనీ
వెడవాదంబుల కేమి నామదికి భావింప న్సతి న్బాల ని
ప్పుడమి న్గామితవస్తువు న్బరహితంబు న్బాలఁ బుణ్యంబు లే
దడర న్భోగపురందరా సురభిమల్లా మానినీమన్మథా. 35

మ. మది మాత్సర్యము మాని నిశ్చయగతి న్శాస్త్రమ్ము ల్విచారించి చె
ప్పుదు రిమ్మర్త్యుల కాశ్రయింపఁగ మహాభూభృన్నితంబాళి మం

చిదిలే దేని వధూనితంబతలము న్స్వైర్యంబు లంచుక్ నిమీ
లదరాతీశ్వరవైభవా సురభిమల్లా మానినీమన్మథా. 36

మ. చలనప్రాయము స్వల్పసార మగుసంసారంబున న్బుద్ధిమం
తులకు న్రెండుగతు ల్సుమీ యుచితము ల్సంభత్ప్రబోధామృతో
జ్జ్వలసంసేచన మేని వృత్తకుచయోషామారగేహస్థలీ
లలితస్పర్శన మేనియు న్సురభిమల్లా మానినీమన్మథా. 37

మ. నియతుండై జనుఁ డాశ్రయింపఁగఁ దగు న్విశ్వాఘసంహారి యై
నయమర్త్యాపగవారిచేరువల నైనన్ హారియు న్జిత్తహా
రియు న్నాస్త్రీచనుదోయి నైన నివి ధాత్రి న్భూరిచేతస్సుఖో
దయసంసిద్ధికి హేతువు ల్సురభిమల్లా మానినీమన్మథా. 38

మ. విను మింక న్బసుజాలి రిత్తచదువుల్ వేయేల నీవిశ్వభూ
జనసంఘంబునకు న్మదాలసలసత్సమ్ముగ్ధకాంతాసుయౌ
వన మైన న్గుమియావనం బయిన సేవాయోగ్యము ల్రెండె సు
మ్మనిశప్రాభవభాసురా సురభిమల్లా మానినీమన్మథా. 39

మ. నిజ మోహో నిజ మొక్కమాట యిదె విన్పింతు న్యథార్థంబు స
ర్వజగజ్జీవులకు న్మనోహరవయస్సంపన్న లైనట్టివా
రిజపత్రాక్షులె సుమ్ము సమ్మదము నార్తి న్జేయు హేతువుల్
భజమానార్యసురద్రుమా సురభిమల్లా మానినీమన్మథా. 40

కామినీగర్హణము

మ. చనుబంతు ల్పిఱుఁదు ల్ముఖాబ్జము బొమ ల్నాత్కాంతియు న్గన్నుదో
యి నిరీక్షించి యశౌచపుస్ప్రతిమ నెంతే నాఁడుదానిన్ నుతిం
చును సొక్కు న్భ్రమియించు సంతసపడు న్సుజ్ఞాని నైతంబు మో
హనివేశం బవు రార శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 41

శా. హృత్తాపం బొనరించు విన్న మరి సంవీక్షించినన్ దద్దయున్
జిత్తోన్మాద మొనర్చు నంతట సమాశ్లేషంబు గావించినన్
మత్తున్సేయుఁ మరాళయాన ప్రియ యన్వాక్యంబు లెట్లొక్కొ వ
ల్గత్తేజీవ్రజధాటికా సురభిమల్లా మానినీమన్మథా. 42

మ. అమృతంబు న్విషము న్మెలంతయె సుమీ యారెండు నెట్లన్న న
గ్రమున న్వర్తిలునంతసేపు నమృతాకారంబున న్దోఁచు ని

Vedanta.Sangraham

క్కముగా దగ్గఱఁ బాసె నేని మరి యుగ్రంబైన క్ష్వేళంబు లీ
ల మది న్దాప మిషం బుమీ సురభిమల్లా మానినీమన్మథా. 43

మ. ప్రమదం దప్ప నొకించుకం తమృతము న్బ్రాపింప దెంతే విషం
బమర న్నోపదు రక్తిచే నమృతవల్లై పేర్చు నానాగతిన్
దమి లేకుండినయంతనే విమలతై దారించు నిస్సారి యై
యమితోదార గభీర శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 44

మ. గరువంబుం గపటంబు సాహసము దుష్కర్మం బవిశ్వాసమున్
దిరమాయావంచన సందియంబును మన స్వేఁదైన స్త్రీయంత్రమున్
నరకద్వారముఖంబు స్వర్గసుఖవిఘ్నంబు న్జగత్పాశవ
ల్లరి నెవ్వాఁడు సృజించెనో సురభిమల్లా మానినీమన్మథా. 45

మ. కవు లొత్రింతురు గాక చందురుఁడె వక్త్రం బబ్జయుగ్మంబె క
న్గవ బంగారుసలాక నై నదియె త్వఙ్మాంసాస్థిరూపంపుమే
ను వితర్కింపఁగ దుర్వివేకులు రహి న్బొగింతు రే లెల్లనే
ల విమూఢాత్మకు లైరొకో సురభిమల్లా మానినీమన్మథా. 46

మ. అళి స్వాభావిక మైనరాగమున నాహ్లాదింపుచు న్వారిజం
బులయందు న్భ్రమియించుచందమున నమ్మూఢుండు పంకేజనే
త్రలనైసర్గికవిభ్రమంబులకుఁ జేతః ప్రీతిఁ గావించి దా
నలరు న్దేరకుఁ దేరఁగా సురభిమల్లా మానినీమన్మథా. 47

శా. రాకాశీతమయూఖలీల నమృతప్రాయం బగున్ దొల్త నో
హో కాంతామణి మోము భూజనుల కత్యుల్లాసదం బౌచుఁ గిం
పాకక్ష్మాజఫలంబు కైవడి విషప్రాయం బగు న్బిమ్మటన్
వ్యాకృష్టాసుఖ మౌచు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 48

శా. ఘోరంబై త్రివళీతరంగమయి వక్షోజస్ఫురత్కోక మై
ధీరత్వద్రుమభంజియై దగుసుగాత్రీవామ మానేట సం
సారాంభోధి మునుంగ నొల్లనిసుధీశాలు ల్బ్రవేశింప రు
గ్రారిస్తోమత మోరవీ సురభిమల్లా మానినీమన్మథా. 49

మ. అభిరామంబుగఁ జూతు రొక్కని మదిన్ ధ్యానింతు రొం డొక్కనిన్
నిభృతప్రేమనివేదకస్మితముల న్వేరొక్కవిశ్వాసితో
నభిభాషింతురు దుర్మతు ల్జలరుహాస్యల్వారి కెవ్వాఁడు వ
ల్లభుఁడన్ దా నను వాఁడు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 50

vedanta.sangraham

మ. నవలాపల్కులఁ దేనె లుండు మదిలోన న్గాలకూటంబ యుం
డు విశేషజ్ఞుఁడు దానఁజేసియెకదా నోరూరుచు న్మోవి గ్రో
లి వెస న్వక్షము ముష్టిఘట్టనలఁ దాడించు న్సదా కేళివే
ళ విపశ్చిత్సురభూరుహా సురభిమల్లా మానినీమన్మథా. 51

శా. కన్పించు న్విషమత్వ మేర్పడి కటాక్షంబు ల్విషజ్వాలలై
తన్వాచక్కఁదనంబు పెన్పడగయై తన్వంగి సర్పాకృతిన్
మాన్ప న్వచ్చు స్వభావసర్పవిషము న్సన్మంత్రము ల్వైద్యముల్
మాన్ప న్లే విది మూర్కొన న్సురభిమల్లా మానినీమన్మథా. 52

మ. మరుఁ డజ్ఞాలరివాఁడు భూజనము లన్మత్స్యంబుల న్భాకురా
ధరమాంసగ్రథితంబు లౌనవలతాతన్వంగు లన్గాలముల్
గరిమ న్సంసరణాబ్ధిలోఁ బఱపి యాకర్షించి రాగాగ్నిఁ బెం
పరుగ న్వేర్చు నజస్రము న్సురభిమల్లా మానినీమన్మథా. 53

మ. స్తనదుర్గంబులచే దురంత మగు కాంతాదేహకాంతారభూ
మి ననంగుం డనుదొంగ తావుకొని కామిశ్రేణిచిత్తప్రజం
బనుపాంథావళి నడ్డగించుకొని ధైర్యప్రౌఢి యన్విత్త మె
ల్లనిమేపార్థములోఁ గొను న్సురభిమల్లా మానినీమన్మథా. 54

మ. చలమై వ్యాయతమై యరాళమయి భాస్వత్తేజమై భోగియై
నలుపై యొప్పెడుభామినీనయన మన్సర్పంబు మూర్కొన్నప్రా
ణులకు న్వైద్యము లేదుగాని కల వెందు న్వైద్యము ల్తక్క చి
ల్వాలు మూర్కొన్నజనాళికి న్సురభిమల్లా మానినీమన్మథా. 55

మ. సరసీజాస్యల మేనితావియుఁ గుచస్పర్శంబు వృత్తంబు నో
ష్ఠరసంబు న్మృదుగీతము న్మరపి యాస ల్వాపి యీలోకులన్
బరమార్థంబు నెఱుంగలేనిచెడుగు ల్పంచేంద్రియంబు ల్హారీ
వారి మొప్పింపఁ దొడంగెఁగా సురభిమల్లా మానినీమన్మథా. 56

మ. అమలి న్గన్నులు ద్రిప్పఁ జేయుఁ గడు విం తౌ గాత్రభంగంబు వి
భ్రమవాక్యంబులు నెట్టుకొల్పు మదనాపస్మార మేకాంతిరూ
పము లేమంత్రము లేమహౌషధము లాపాదించిన న్మాన దు
ల్ల మలఁచు న్జనకోటికి న్సురభిమల్లా మానినీమన్మథా. 57

మ. అవి వైన న్జడుఁ డైనఁ బంగయినఁ జీర్ణైన న్మహారోగి యై
న విమూఢాత్మకుఁ డైన రోఁయక మది న్సాకల్పలాభస్పృహన్

Vedanta.Sangraham

సువిలాసం బగుమే నొసంగువెలయింతు లోభ్యగ్యలే జ్ఞానక
ల్పవనీవల్లికుఠారము ల్సురభిమల్లా మానవీమన్మథా. 58

మ. ప్రవిలాసాకృతిసంపద ధ్ధరపయి న్భాసిల్లువేశ్యాజనం
బు వలత్కామకృశానుకీల లగుచు న్బొల్పొందుచు న్విత్తముల్
నవతారుణ్యములు న్విటాళి హుతము ల్గావించిన న్జ్ఞోనుఁ
లవము న్జిక్కఁగ నీక శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 59

మ. అలరు న్గాక మనోహరంబు లయి వేశ్యావక్త్రము ల్దుర్విటా
దు లనేకు ల్చవి గ్రోలి గ్రోలి విడువ న్దూష్యంబు లైనట్టియెం
గిలిమూకు ల్లవి యేల ముద్దుగొనఁ దర్కించు న్సులస్థానముల్
గలచారిత్రఘనుండు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 60

సువిరక్తదుర్వీరక్తవర్ణనము

శా. పంచాత్మించినగుబ్బచన్నుఁగవతో భాస్వద్వళుల్మీఁదఁ గ
న్పించ న్బొల్పునలంతినెన్నడుముతోఁ బెంపొందు లేఁబ్రాయపుఁ
మించునోఁడిబెడంగుఁ జూచి మది గంపించంగ నీ కుండువాఁ
డంచద్ధైర్యఘనుం డిల న్సురభిమల్లా మానినీమన్మథా. 61

మ. చెలువ ల్సల్పువిలాసదృష్టిరచన ల్చిత్తంబులో రోఁశఁగాఁ
దలఁచు న్గానలయందె గోర్కి యొసఁగు న్దా తౌల్యసమ్మోహముల్
దొలఁగించు న్దృణసన్నిభంబుగ జగత్తు న్జూచు వేటొక్కఁ డై
యలరు న్శుద్ధవిరాగి శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 62

శా. ఏలా చూచెద రుజ్జ్వలజ్జ్వలము తౌదృష్టు ల్విచారించి యీ
లోలాక్షు ల్ఛేదుజంతువు ల్మదనభిల్లుం డేమయితీవ్రాస్త్రపుఁ
జ్వాల ల్మాంతము లయ్యె మోహ ముడిగెఁ నా కేల వీండ్రింక నం
చాలోచించు విరాగి దా సురభిమల్లా మానినీమన్మథా. 63

మ. హరపాదాంబుజసక్తచిత్తు లగుసన్న్యాసు ల్విక్రంపింతురే
తరుణు ల్నేర్పున నల్ల ముద్దు లొలుకఁ దర్శించిన న్గాకువ
ల్గురుతి న్గోవెల ప్రేలిన న్మరుఁడు దా గొడ్డేటుచాపధ్వనుల్
శరమోక్షంబు నొనర్చిన న్సురభిమల్లా మానినీమన్మథా. 64

మ. హృదయంబు న్హృదయంబు సంగతము లౌ నేని న్వియోగంబుగా
దది యేదవ్వుల నుండిన న్మరి సమాధ్యానంబుతో నుండినఁ

Vedanta Sangraham

హృదయంబు న్హార్దయంబు భిన్నగతు లౌ నేని న్వియోగంబు సు
మ్మది ధాత్రీజనకోటికి న్సురభిమల్లా మానినీమన్మథా. 65

మ. అచట న్ప్రేయసి యింతకు న్మదనబాణాపన్న యైపోయెనే
ని చనన్గాఁ బని లేదు లేక నియతి న్జీవంబుతో నున్న ము
న్నె చనంగాఁబని లే దటంచు మొయిలు న్వీక్షించి వైదేశికుం
డచలుం డై వసియించు శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 66

మ. కృపయుక్ బ్రజ్ఞయు మైత్రియు న్సతులు గారే తత్సతీసంగమం
బుపయి న్లాలస లేక భంగురము లౌ పూబోండ్లపొందు ల్విమో
హాపరు ల్మెత్తురు కాలుఁ దేచుతఱిఁ దోడై కాచునే వాండ్ర చె
ల్వపుగుబ్బ ల్సనితంబము ల్సురభిమల్లా మానినీమన్మథా. 67

శా. యోగాభ్యాసతఁ జిక్కుయాత్మయు మనం బుజ్జృంభ మామైత్రిచే
రాగిల్లంగఁ బోరింబోరి న్మనులకు న్రామారతిక్రీడ లే
లా గాఢస్తనసంవిమర్దనము లేలా తన్ముఖామ్రేణ మే
లా గేయాదిక మేల శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 68

మ. ఘన మాసూనశరాంధకారము మది న్గారొల్కన్నీలోక మె
ల్లను నారీమయమై కనంబడు విశాలం బౌవివేకాంజనం
బున నంతంతటఁ జూడ సాగిన జగంబు ల్బ్రహ్మరూపంబు లై
యనఘశ్రేణికిఁ గన్పడు న్సురభిమల్లా మానినీమన్మథా. 69

మ. గుములై రచ్చలలోనఁ గూడుకొని యుక్తు ల్చెప్పఁగా నేమి శా
స్త్రము లెల్లం బఠియించినట్టిచతురు ల్సైతంబు కాంతామణీ
రమణీయేక్షణముల్ పయి న్బడినమాత్రన్రోత లై రు (?)
ల్లము తేతెయ్యలు సల్పఁగా సురభిమల్లా మానినీమన్మథా. 70

మ. అమతు ల్కొందఱు గొన్నిశుష్కనిగమవ్యాఖ్యానము ల్నేర్చి సం
గమ చీచీ కడు దుష్కృతం బనుచు వక్కాణించుటే కాని ర
మ్యమణిప్రాంచితకాంచికాన్వితనితంబాభోగ యాకాంత ను
ల్లముల నేమఱ కుందు రో సురభిమల్లా మానినీమన్మథా. 71

మ. సకియ ల్నింద్యలటంచు పట్టివెడనిష్ఠ ల్బాపుపామండు లా
రక తాము న్జెడి లోలిని న్జెఱచునిర్భాగ్యు ల్సమీ యధ్వరా
దికపుణ్యంబుల కెల్లఁ బ్రాప్యఫలము ల్దివ్యాంగన ల్గాక స్త్రీ
లకు నింద్యత్వము గల్గునే సురభిమల్లా మానినీమన్మథా. 72

Vedanta.Sangraham

మ. మృగరాజు న్నగరాజుఁ గుంభి మరి గింభిం ద్రుంచి తూటాడున
త్యగరిష్ఠు ల్గల రింతె కాని స్మరదోర్దండావలేపం బడం
పుగుణోదగ్రుఁ డొకండు లేఁడు బలిమిన్ మోమోడ కిబ్భూమి బ
ల్మగ లెల్ల న్నినుఁ జెప్పెద న్సురభిమల్లా మానినీమన్మథా. 73

శా. ఆచారంబు జితేంద్రియత్వము విధేయత్వంబు లజ్జాగుణ
ప్రాచుర్యంబును నామనష్టము లగు న్సత్యాంకితంబు ల్దృఢ
భ్రూచాపచ్యుతముల్ శ్రవణపథగతంబు ల్తన్విదృగ్బాణముల్
క్రాచ న్జాగినయంతలో సురభిమల్లా మానినీమన్మథా. 77

శా. ఇత్త న్వంగులఁ గా దనం గలుగువారే తక్కరు ల్వారు ప్రో
న్మత్తప్రేమవిహారులై పలుపుకర్మంబు ల్త్రిలోకక్రియా
యత్తుం డైనవిధాతృఁడు న్వయితము న్వావ్యవృత్తము ల్సేయ లేఁ
డాత్తాశేషసుధీజనా సురభిమల్లా మానినీమన్మథా. 75

శా. అంగంబు న్విషమాస్త్రపావకసముద్యజ్జ్వాలిక ల్గాల్చుచోఁ
కం గానంబడుఁ గాని యంతటను జీకాకై చను న్వేగ పెం
పుం గీర్తింపఁగ నాకులీనతయు నేర్పు న్బ్రజ్ఞయు న్భంతముల్
సంగీతాగమదోహలా సురభిమల్లా మానినీమన్మథా. 76

మ. నిరయద్వారకవాటపాటనపటుస్తాంతెం బొల్చుబల్కుంచికల్
తరుణీభ్రూలత లంచు నెంచుఘనబోధస్వాంతుఁ డొక్కొక్కఁ డి
ద్ధర సంసారులలోపలం గలఁడు శాస్త్రజ్ఞానపారీణుఁ డె
ల్లరలో సద్గతిపాత్రుఁ డై సురభిమల్లా మానినీమన్మథా. 77

మ. అతిదీనంబు విలూనవాలము వికర్ణాగ్రంబు పూయవ్రణాం
కితగాత్రంబు గళైకపాలము క్షుధాక్షిన్నంబు ఖంజంబు జీ
ర్ణతమం బంధము నై నవేపి శునివెంట న్గుచ్చు భోగార్థమై
యతను డెవ్వరి నొంచఁడే సురభిమల్లా మానినీమన్మథా. 78

మ. సకలార్థప్రదల న్నవ్యముద్ర లగుచంచన్నేత్రల న్రోసి కూ
హకులై తుచ్ఛఫలార్థు లౌజడులఁ బుష్పాస్త్రుండు ద్వేషించి న
గ్నకులు న్పంచశిఖు ల్జటాభరధరు ల్కాపాలికు ల్భ్రష్టు లై
యకటా క్రమ్మఱఁ జేయఁగా సురభిమల్లా మానినీమన్మథా. 79

మ. రమణీబృందముఁ జూచి వాయుజలపర్ణగ్రాసు లౌ గాధిపు
త్రముఖ ల్సైతము పాలుమాలిరి పయోదధ్యాజ్యశాల్యన్నతో

Vedanta.Sangraham

గమునం గ్రొవ్వునరు ల్జితేంద్రియు లనంగాఁ జెల్లునే వింధ్యశై
లము పాథోనిధిఁ దేలునే సురభిమల్లా మానినీమన్మథా. 80

ఋతువర్ణనము

మ. దయివారు న్జిగిగాడ్పుల న్వలపు లందంబై చెలంగు న్వన
ప్రియనాదావళి పల్లవోజ్జ్వల మగు న్వృక్షాళి భామాస్యప
ద్మశ్రీ యొసంగు న్విరళశ్రమాంబుకణయుక్తి న్సర్వము న్సద్గుణో
దయత న్భాసిలు నామని న్సురభిమల్లా మానినీమన్మథా. 81

మ. విరహిశ్రేణికిఁ బ్రాణసంకటము గావించె న్వసంతంబునన్
సరసంబౌ పికభామినీవిరుతము న్మందానిలవ్రాతమున్
ధర నాపన్నులకు న్సుధారసము నైతంబు న్విషంబే కదా
యరిరాడ్గర్వవిభాళ శ్రీసురభిమల్లా మానినీమన్మథా. 82

మ. వనదండ న్సిగఁ జుట్టి పూవుఁబొదరిండ్ల న్సక్కువు ల్గొల్వఁ జెం
త నెలంత ల్కిలికించితంబు లిడుచు న్వర్తింపఁగా వెన్నెలల్
చినుకంగాఁ బికభామిను ల్పిలఁగఁగా శృంగారమౌ చైత్రవే
ళకు ధన్యు ల్విహరింతు రా సురభిమల్లా మానినీమన్మథా. 83

మ. విరహస్త్రీవిరహానలాహుతికళావిష్కారలై చూతమం
జరు లొప్పు న్పికగేహినీహితములై చైత్రంబున న్పాటలా
పరమామోదకదంబసంభృతములై ప్రశ్రాంతిఘర్మాంబువుల్
హరియించు న్ననుగాడుపు ల్సురభిమల్లా మానినీమన్మథా. 84

మ. సుదతు ల్మోవులు జేవురింప నిడుకొంచు న్గార్మిప్రాణేశులన్
బెదరింపంగ నొసంగినట్టియలుక ల్భేదిల్ల కె ట్లుండు స
న్మదసంవర్ధనచందనద్రుమసుగంధక్లిన్న మౌచైత్రఖే
లదణీయఃశివపవనంబు రా సురభిమల్లా మానినీమన్మథా. 85

శా. లీలాకంపనబాలచూతసుమపాళీకేసరాళీసము
న్మీలత్సౌరభవాసితాఖిలవనానీకంబు స్యూతస్మరం
దాలోలభ్రమరార్భటీముఖరితం బౌరా వసంతంబు రా
గాలంబం బయి భాసిలు న్సురభిమల్లా మానినీమన్మథా. 86

మ. అల గ్రీష్మర్తువునన్ సుగంధరసపూరార్ద్రార్ద్రవక్షోజ లా
నలివేణు ల్మలయానిలంబు ధవళం బౌహార్మ్యగర్భంబు వె

న్నెల ధారాగృహము ల్ప్రసూనములు సందీపింపఁ జేయు న్మరుఁ
లలితోత్సేకవికారము న్సురభిమల్లా మానినీమన్మథా. 8

మ. జలకేళిశ్రమ మేగ సీధురస మాస్వాదించి సూక్ష్మాంశుకం
బులు పూదండలు దాల్చి చంద్రకిరణంబు ల్పర్వ సౌధంబుపైఁ
జెలువ ల్పీవిరు లేయఁ జందనరసస్నిగ్ధాంగు లై గ్రీష్మవే
ళల ధన్యు ల్విహరింతు రా సురభిమల్లా మానినీమన్మథా. 8

మ. అమలజ్యోత్స్నసుధావదాతశుభగేహంబు ల్ప్రియావక్త్రప
ద్మము శ్రీగంధరసంబు ఘుమ్మనువిరు ల్తద్గ్రీష్మసౌఖ్యంబు రా
గిమనఃక్షోభము సేయుఁ గాని ప్రవిరాగిస్వాంత మింతైన లౌ
ల్యము నొందింపఁగ లేవయా సురభిమల్లా మానినీమన్మథా. 8

మ. ధృతపీనోన్నతిమత్పయోధరభరశ్రీ యై నవోజ్జృంభిమా
లతికాజాలిసుగంధి యై ఘనతటిల్లాలిత్యవిస్ఫార యై
సతతోద్దీపితకామ యై యలరువర్షావేళ రంజించుఁ జె
ల్వతెఱం గేర్పడి ధన్యుల న్సురభిమల్లా మానినీమన్మథా. 9

మ. అవిరామంబుగ వర్తిలు న్గుటజనీపామోద లౌగాడుపుల్
నవకేకివ్రజకేకలంబు లగుకాన ల్కందళచ్ఛన్న యా
భువియుం గార్మొగు లల్లుకొన్నగగనంబు న్జిత్తడి న్బ్రాణిజా
లవికారైకపదంబు లై సురభిమల్లా మానినీమన్మథా. 9

మ. భువి దర్శించినఁ బాండుకందళచయంబు ల్దోఁచు దిఙ్మండలం
బు విలోకించిన బర్హిపాట్యరుచిరంబు లై న్నలము ల్వ్యాపడుఁ
దివిఁ గన్గొన్న మొయిళ్లు గాననగు నర్థి న్బాంధుఁ డిం కెందుఁ దా
నవలోకం బిడు వాఁ డొకో సురభిమల్లా మానినీమన్మథా. 9

మ. మెఱుపు ల్వారె తళుక్కుమంచు మెఱయ న్మెండై పయోదధ్వనుల్
సెఱియ న్ఘుమ్మనుకన్నె గేదఁగివిరు ల్చేతోభవు న్బిల్వఁగాఁ
బఱచు న్నెమ్ములు గూయఁగాఁ గటకటా ప్రావృడ్దినం బెంత యు
క్కఱ జేయు న్పథికాంగన న్సురభిమల్లా మానినీమన్మథా. 9

శా. ఏవైపై చీకటి సూది మోప నెడ యీ కేర్పడ్డవేళ న్ధ్వనుల్
చూపట్ట న్జిటిపొట్టిచిక్కుల ఘనాళు ల్మింట వర్తిల్లఁగా
దీపించు న్జిలుఁగు న్దళుక్కుమనఁ దట్టిత్తు ల్దోఁచిన ట్లైల్ల వె
ల్లావున్నత్తై చరింపుచు న్సురభిమల్లా మానినీమన్మథా. 9

vedanta.sangraham

మ. జడి యట్టిట్టు చనంగ నీ కఱువ నాసారంబు కేళీక్రమం
బడఁప నీసితున కల్కివల్లభులు గాఢాశ్లేషము ల్సల్పఁ బ
ల్విడి సంక్రీడ లొనర్చుభోగినుల కుర్వి న్దుర్దినంబు న్సుఖం
బడరించు న్సుదినంబ యై సురభిమల్లా మానినీమన్మథా. 95

మ. అమలాత్ముండు శరద్విభావరులు హర్మ్యాగ్రంబుల న్స్వాదుమ
ద్యమదోన్మత్తతఁ గొంతసేపు శయితుండై లేచి సంభోగజ
శ్రమతృష్ణ న్దయితారతిశ్లథకరాంచత్కర్కరీప్రస్తతో
యము లాను న్శుచివారము న్సురభిమల్లా మానినీమన్మథా. 96

శా. నేపాల్మించు భుజించి లోగృహములో నిద్రించుధన్యుండు వీ
టీపూర్ణాననుఁడై కుసుంభమయశాటీచ్ఛన్నుఁడై కుంకుమా
లేపప్రోజ్జ్వలుఁడై ప్రియాపృథుకుచాశ్లిష్టాంగుఁడై కంతుఖే
లాపర్యాసితుఁ డౌఁ జలి న్సురభిమల్లా మానినీమన్మథా. 97

మ. అనుఁగు న్జెల్వలఁ బాసిన న్గడచు నే యాయామయామావళిల్
ఘనకుందప్రచలద్విరేఫము స్ఫురద్గంధప్రియంగువ్రజం
బును ప్రాలేయమరుద్విలోలితవనాభోగంబు లౌశీతవే
శనిశ ల్కాలగృహోపమ ల్సురభిమల్లా మానినీమన్మథా. 98

మ. అలరుం జెక్కులు చుంబనం బిడఁ గచవ్యాప్తంబు లౌ స్త్రీముఖం
బుల సీత్కార మెసంగఁ జేయు ఱవిక ల్పొనొత్తుచు న్గుబ్బలన్
బులక ల్నించుఁ బిఱుందున న్మృదుపటంబు ల్జార్చు నూఁపున్దొడల్
చలిగాడ్పు ల్విటు లట్లయై సురభిమల్లా మానినీమన్మథా. 99

మ. వలిగాడ్పు ల్మగలు న్బలెన్ జెలులకు న్వాసోబలాకర్షణం
బులు దృక్మీలనము ల్తనూవిచలనంబు ల్కుంతలాలోలనం
బులు బింబాధరబాధసీత్కృతిచయంబు ల్సాంద్రరోమాంచముల్
గలుగ న్జేయు నజస్రము న్సురభిమల్లా మానినీమన్మథా. 100

మ. సతులు న్ధామును వీడెము ల్సలుపుచు న్సంభోగము ల్సేయు చు
న్నతఱి న్శైశిరరాత్రి వేగఁ జను సాంద్ర న్నిద్దలన్ బ్రోచుసం
తతఖేదంబునఁ గూర్కు పట్టక మది న్ధ్యానించు పేదయ్య కా
యతమై యొంతట వేగ దౌ సురభిమల్లా మానినీమన్మథా. 101

శృంగారశతకము సమాప్తము.

వైరాగ్యశతకము

తృష్ణాదూషణము

శా. శ్రీమచ్చంద్రకళాకలాపశిఖమై శ్రేయోదశాగ్రస్ఫుర
ద్ధామంబై ప్రవిలోలకామశలభాధిక్కారియై యాంతర
వ్యామోహోరుతమోహరం బగుశివాఖ్యజ్ఞానదీపంబు సొం
పై మీకు న్మహా మీవృత న్సురభిమల్లా వైదుషీభూషణా. 1

మ. సుమహారణ్యసుదూరదేశగతుఁ డౌచున్ గాకిభంగి న్దర
న్నము లందందు భుజించుచుం దిరియుచు న్జాత్యల్పులం బెక్కుగా
లము గొల్చున్ నరుఁ డేమియుం దొరక దేలా యెప్పుడు న్బాయ దు
ల్లములోఁ బాపపుఁదృష్ణ దా సురభిమల్లా వైదుషీభూషణా. 2

మ. ఇల ద్రవ్వున్ నిధివాంఛ ధాతువితతు ల్వేమింప నూఁదు న్మహీ
శులఁ గొల్చున్ నరుఁ డోడబేరము గమించు న్మాంత్రికుండైన నరేం
ద్రులభూమి న్బనుఁజీఁకటి న్గొణఁగు నెందు న్గడ్డికా నైన లే
దలరు న్వేండియుఁ దృష్ణ దా సురభిమల్లా వైదుషీభూషణా. 3

మ. తనుఁ బోనాడిన నుత్తరం బిడక యంతర్బాష్పుఁడై యూరకుం
డు నగు న్మాన్యమనస్కుఁడై ధనమదాంధు ల్మెచ్చఁ గేల్మోడ్చు భూ
జనుఁ డోహోహా వృథావిడంబ మగు తృష్ణం జేసి యేయేవిఖే
లనము ల్సల్పు నొకో యిఁక న్సురభిమల్లా వైదుషీభూషణా. 4

మ. అసువు ల్తామరపాకుమీఁదిజల మెట్లట్లైన యారోఁతప్రా
ణముకోసంబు ధనాంధచిత్తులకడ న్సంకోచ మింతైన లే
క మహాపాతకమైనయాత్మనుతియు న్గావింతు రింకేమి సే
య మదిన్గోరరు తృష్ణచే సురభిమల్లా వైదుషీభూషణా. 5

మ. క్షమ లేకున్కిని శాల్మియు న్శివపదాస్వాదంబు లేకున్కి ధ్యా
నము సంతోషము లేక యున్కి సుఖసన్న్యాసంబు యోగానుభా
వము లేకున్కి హిమాతపాదిసహనత్వంబుం జెడు న్యోగికృ
త్యము లయ్యు న్ఫలహీనత న్సురభిమల్లా వైదుషీభూషణా. 6

మ. తపము న్దప్తము గాదు భోగమును భుక్తం బౌట లే దాశయుఙ్
క్షపితం బైనది కాదు కాలమును జీర్ణం బౌట లే దేపు మా
ని ప్రజల్ తప్తులు భుక్తులుఙ్ క్షపితులు న్జీర్ణాంగులుఙ్ దామె యై
యపటుత్వంబు వహింతు రా సురభిమల్లా వైదుషీభూషణా. 7

మ. మొగ మెల్ల న్వళిపూర్ణ మైనయపుడు న్మూర్ధంబు న న్జన్పనా
రగతిఙ్ బాండిమ యల్లుకొన్నపుడు గాత్రంబు న్జరాక్రాంత మై
మిగుల న్సత్తువఁ దప్పినప్పుడును భూమిఙ్ నిత్యకౌమార మె
ట్లగునో మర్త్యులతృష్ణకు న్సురభిమల్లా వైదుషీభూషణా. 8

మ. బహుమానస్థితి దూలె భోగసుఖ లిప్స ల్దప్పెఁ బ్రాణంబువం
టిహితశ్రేణి యొకండు లేక యరిగె న్దృష్టు ల్పొర ల్గప్పెఁ బ్ర
త్యహ మున్యష్ట్యభిలాషి యయ్యె గమనం బట్లయ్యుఁ బాపంపు మే
నహహా తృష్ణఁ దొలంగ దా సురభిమల్లా వైదుషీభూషణా. 9

మ. అగు సంసిద్ధి విమోహావర్భ్రమము తృష్ణాళీతరంగంబు రా
గగురుగ్రాహము దుర్మనోరథజలాక్రాంతంబు చింతాఖ్యతీ
రగరిష్ఠంబు వితర్కపక్షికము ధైర్యక్ష్మాజభంగప్రదం
బగునాశానది దాఁటినఙ్ సురభిమల్లా వైదుషీభూషణా. 10

విషయపరిత్యాగవిడంబనము

మ. పస సంసారమునందు లే దొకటియు న్భావించి చూడంగఁ బు
ణ్యసముల్లాసము నార్తిదంబ యది యె ట్లన్న న్స్వకర్మంబులఙ్
బ్రసభప్రాప్తము లై భుజింపఁబడు దన్మాత్రంబు లాత్మేంద్రియ
వ్యసనాపాదకము ల్గదా సురభిమల్లా వైదుషీభూషణా. 11

మ. నిల కెన్నంటికి నైనఁ బోవు విషయానీకంబు దామై జనుల్
దొలఁగ న్లేరు తమంతట న్దొలఁగినఙ్ దోడ్తో శమానంద మ
గ్గలమై చేకుఱువేళ నవ్వియె దొలంగ న్రెంటికిం దప్పి య
ల్లలనాఁడు న్మది ఖిన్నమై సురభిమల్లా వైదుషీభూషణా. 12

మ. అనఘాత్ముం డెటువంటిదుష్కరకరుం డత్యంతము న్రోసి చెం
దినభోగంబులె సన్యసించు నిపు డేని న్దొల్త నేనిఙ్ బరం
బున నేని న్దమకుఙ్ లభింపవి స్పృహాభోగంబులు న్మాన లే
రనయంబు న్భువివారు శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 13

Vedanta.Sangraham

శా. ఆనందాశ్రులు గ్రాలుచు న్బులుఁగు లంకాగ్రంబులం దాఁడఁగా
ధ్యానారూఢతనుండు నద్రిగుహల న్ధన్యాత్ముఁ డౌ యోగి యా
ప్రాణాంతంబు మనోరథోపచితసౌధారామకేళీరతిన్
ధ్యానించున్ బెఱవాఁ డిల న్సురభిమల్లా వైదుషీభూషణా. 14

మ. అకటా మోహము వోదు స్థండిలశయుండై నీరసాహారపుం
బికిరం బెత్తి చతుర్థవేళ దినుచు న్వేనూఱుజీర్ణంపుఁ జే
లికల న్గుట్టినబొంత గప్పుకొని జోలి న్బాసి వర్తించున
య్యకు నైతంబు జగంబున న్సురభిమల్లా వైదుషీభూషణా. 15

మ. మొగముం జీమిడిబుట్టి యిందునిక్రియం బోల్పొందునే రోఁతప
ట్లగుపూఁబోండ్లనితంబముల్ కరటికుంభాభంబులే కాచుదో
బ్బగుమల్ చన్నులు హేమకుంభములె బీభత్సం బిసీ లోకు లే
ల గరిష్ఠంబుగ నెంతురో సురభిమల్లా వైదుషీభూషణా. 16

మ. ఉమసామేన వసించునట్టి యశివుం డొక్కండు పెన్రాగి బా
ల్యమునం దుండి యసంగుఁ డౌ జనుఁ డొకం డత్యంతనీరాగుఁ డు
గ్రమనోజాహివిషార్తు లన్యు లుభయభ్రష్టుల్సుమీ యందఱున్
గ్లమనిర్ముక్తభుజాబలా సురభిమల్లా వైదుషీభూషణా. 17

మ. దుముకు న్వహ్నిశిఖాళియందు శలభస్తోమంబు మీనంబు గా
లము మ్రింగున్ మది బుద్ధి లేక మనుజుల్ తత్త్వజ్ఞులయ్యున్విషా
దమునన్ బ్రుంగుదు రింతె కాని విషయత్యాగోత్సుకు ల్గారు శ
క్యమె మోహంబు తరింపఁగా సురభిమల్లా వైదుషీభూషణా. 18

శా. ఆసుం దప్పి జనింప స్వాదుశిశిరం బౌ వారి భక్ష్యాన్వితం
బౌ నన్నంబు దిను న్బుభుక్ష వొడమ న్వ్యామాతలి న్బొందు గా
ఢానంగానల మేర్ప నిట్టిది సుఖంబా రుక్ప్రతీకార మ
జ్ఞానీకంబు సుఖం బను న్సురభిమల్లా వైదుషీభూషణా. 19

మ. తనకు న్సంపద మెండు భార్య ఘనసౌందర్యాంగి తారుణ్య మె
న్న నవీనంబు సుతు ల్ప్రశస్తు లనుచు న్వ్యామోహి సంసారకా
ర నదంగు స్థిర మంచు భ్రాంతుఁ డయి సర్వం బధ్రువం బంచు మో
హనివృత్తిం జను జ్ఞాని దా సురభిమల్లా వైదుషీభూషణా. 20

Vedanta Sangraham

యాచ్ఞాదైన్యదూషణము

శా. వాపోచు న్క్షుధఁ గుంది చాల సుతు లవ్వా బువ్వ బువ్వంచు ని
ల్లాపై జీర్ణపటావకర్షముల నడ్డాడింపఁగాఁ జూచి గా
కాపన్నుండు మనీషి భీతిలి పరంబా దేహి యన్వాక్య మే
లా పల్కుం దనపొట్టకై సురభిమల్లా వైదుషీభూషణా. 21

మ. సదుదంచద్గుణపద్మ చంద్రరుచి లజ్జానూత్నవల్లీసమూ
హదృఢోదగ్రపరశ్వథంబు కడు నుద్యన్మానవిచ్ఛేదనం
బిది పూరింపఁగ రానిబాని నరు నేఁగురీతులం ద్రిప్పఁ జా
లదు దుర్వారవిడంబమై సురభిమల్లా వైదుషీభూషణా. 22

మ. ఒకపుణ్యస్థలిఁ జేరి వస్త్రపిహితప్రోక్షిప్తభిక్షాకపా
లకుఁడై పావనహోమధూమపటలాప్లావంబు లౌ భూసురేం
ద్రకుల శ్రేణులఁ జేరి మాధుకర మెత్త న్నేఁడె మర్త్యుండు తు
ల్యకుల న్వేఁడఁగ నేల శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 23

మ. అమరద్వీపవతీతరంగకణశీతారామము ల్తాపసో
త్తమవిద్యాధరసిద్ధసంఘరుచిరోదంచచ్ఛిలాభోగముల్
హిమవత్పర్వతభూము లేవఁద బోయె న్గూటికై మర్త్యజా
లము నాసింతురు పండితు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 24

మ. ద్రుమశాఖోద్భవవల్కలప్రకర మబ్బు ల్సాచ్చెనే శైలజా
లములందుఁ ఫలమూలకందజలము ల్పొడయ్యెనే కృచ్ఛ్రల
బ్ధమనాస్వ్యత్తమదానిలాప్తి బోవ లుత్కంపించుమన్నీలఁ గొ
ల్వ ముదం బేమి జనాళికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 25

మ. ఖలులై వైభవగర్వదుర్వికృతిరోగగ్రస్తులై తూఁగుక్షు
ద్రుల వర్జించి దరిద్రులైన నిల కార్యు ల్వల్కలాస్తీర్ణభూ
తలశయ్యు న్ఫలమూలసేవను బ్రమోదస్ఫూర్తిఁ బ్రాపింతు ర
త్యలఘూర్వీధరవాసులై సురభిమల్లా వైదుషీభూషణా. 26

మ. అభిరామాకృతి నెల్లెడన్ నదులతోయం బుండఁగా నెప్పుడై
న భుజింపం దరుశాఖల న్ఫలము లుండంగాఁ బరుండ న్వినూ
త్నభవత్పల్లవరమ్య మాధరణి యుండంగా వగన్ విత్తవ
ల్లభులన్ గొల్వఁగ నేమొకో సురభిమల్లా వైదుషీభూషణా. 27

vedanta.sangraham

శా. త్మ్మాసాధాశ్రయదుఃఖభారమున భోగస్వాదుసౌఖ్యంబులన్
వానాభంగులఁ బోయెఁగా దినము లిన్నాళ్ళంచు లోలో నగున్
ధ్యానాంతంబులఁ ద్రొల్లి ద్రాఁ బడిన పాట్లంతంతఁ దోఁపం బ్రబో
ధానందుండు వనస్థుఁడై సురభిమల్లా వైదుషీభూషణా. 28

మ. పరితుష్టాత్ములు వాంఛ సేయ రతిలుబ్ధస్వాంతు తౌవాండ్రకుం
బరితోషం బొనరింపఁ జాలుదురె సంపద్ధామ మామేరుభూ
ధర మాత్రైకసమాప్తవైభవము వ్యర్థం బంచు నే నెంచెదన్
హరసేవానిరతాత్మ శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 29

శా. అక్షీణం బభయం బనల్ప మతులం బానందసంపాది యా
ర్యక్షేమంకర మప్రయత్నసులభం బద్వేషదోషం బిలన్
భిక్షాజీవిక శంభుసత్ర మది యందే జ్ఞాను లాసింతు ర
ధ్యక్షేపస్థిరవిక్రమా సురభిమల్లా వైదుషీభూషణా. 30

భోగాస్థైర్యము

మ. చ్యుతిచే వంశము రాజుచే ధనము రోగౌఘంబుచే భోగసం
తతి విద్వేషులచే బలంబు జరచేత న్రూపు కార్పణ్యాసం
స్థితిచే మానము చాడిచే గుణము భీతిన్ జెందు నిర్భీతికం
బతులజ్ఞానమె సుమ్ము శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 31

మ. జర తారుణ్యము దుర్జనాళి నృపు నస్థైర్యంబు శ్రీ నాశ మ్మా
త్పరితోషంబు ఫణు ల్పవనప్రతతిఁ గాంతావిభ్రమంబు ల్పరిశ్రాం
తిరుచి న్దుష్టజనంబు సద్గుణవిభూతి న్సొంపఱం జేయుఁ జె
ల్లరె సాతంకము సర్వము న్సురభిమల్లా వైదుషీభూషణా. 32

శా. దేవుం డెద్ది తిరం బొనర్చె నతఁ డాధివ్యాధినానావికా
రావృత్తి న్ధృతి మాలి ప్రాణితలి నంతంత న్జర న్ముంచు ద్వా
రావష్టంభము లేక దుర్దశలు డాయ న్జేయు లక్ష్మీవిలా
సావేశంబుల కెమ్మెయి న్సురభిమల్లా వైదుషీభూషణా. 33

మ. అలరుం బ్రాయము లఘ్రవంబులు తరంగాకారము లైవైభవం
బులు ప్రాణంబులు నశ్వరంబులు దినంబుల్ స్వల్పము ల్కాపురం
బులు తుచ్ఛంబు లటంచు నెంచి యనయంబున్ బుణ్యసంకల్పముల్
దలఁచున్ దత్త్వవిదుండు శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 34

vedanta.Sangraham

మ. ప్రసరద్వాయుపరిప్లవాభ్రసలిలప్రాయంబు ప్రాణంబు మే
ఘసమూహాంతరచంచలాచలము భోగశ్రేణి తారుణ్యలా
లసలుం దుచ్ఛము లంచు నెంచి యవిలోలస్వాంతుఁ డేగు న్సధై
ర్యసమాధిస్థితసిద్ధికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 35

మ. యువతీభోగకథ ల్తటిత్సమము లాయుస్సీమ కల్లోలజా
లవిలోలం బెలప్రాయము ల్నిమిషకల్పంబు ల్ధనశ్రేణు ల
ధ్రువము ల్భోగము లస్థిరంబు లనుచున్ దూషించి తజ్ఞుండు బ్ర
హ్మవిచారంబునకుం జను న్సురభిమల్లా వైదుషీభూషణా. 36

మ. ప్రసరచ్ఛోణితమాతృకుక్షితలనిర్బంధాధివాసంబు ని
ష్టసతీసంగవియోగ చింతలును యోషాదూషితం బౌ జరా
వ్యసనం బింతియెగా కిసీ భవమునం దాత్మ న్విచారింప స్వ
ల్పసుఖం బైన లభించునే సురభిమల్లా వైదుషీభూషణా. 37

మ. నిరతం బాయువు భగ్నకుంభసలిలానీకంబున ల్బోఁగా
నరుల ట్లామయము ల్తనువ్యథలు సేయంగా వెస న్గ్రోఁగొనన్
జర దా బెబ్బులిభంగిఁ గాచుకొని యుండంగా నయో యేల సే
యరు లోకు ల్హితయత్నము ల్సురభిమల్లా వైదుషీభూషణా. 38

మ. అమితాకారము లైనభోగములు మాయాజాలముల్ తత్ప్రసం
గమె సంసారనిమిత్తభూత మిది యాకాంక్షింప కాశాతరం
గముల న్వ్యాకుల మైనచిత్తము సమాకర్షించి యల్లల్ల బ్ర
హ్మమునం జేర్చుట మే లగున్ సురభిమల్లా వైదుషీభూషణా. 39

మ. పరమేష్ఠిప్రముఖోన్నతు ల్తృణకణప్రాయంబు లింద్రాదిరా
జ్యతతు ల్తుచ్ఛము లంచు నెంచఁగల బ్రహ్మానంద ముజ్జృంభమై
పరమం బై పరిపూర్ణమై యలరఁగా భావించియు న్యోగి చి
ల్లరభోగంబులు గోరునే సురభిమల్లా వైదుషీభూషణా. 40

కా ల మ హి మ

శా. ఇంబు ల్గుల్కెడుసేనసేనపురము ల్పృథ్వీశులు న్వారియ
ర్థంబు ల్వారిసుతాప్తభృత్యబలము ల్రాజౌఘము ల్వారిభో
గంబు ల్వెంబడి మల్లమబ్బు లయి పోఁ గావింపుచుం బొల్చుకా
లం బే దైవ మవశ్యము న్సురభిమల్లా వైదుషీభూషణా. 41

vedarta.Sangraham

మ. ఒకని న్జేయు ననేకుఁగా నొకనిఁ జేయుం దా ననేకాత్ముఁ గొం
జక మాయించు ఘటించుఁ బ్రాణివితతు ల్సారె ల్వగ ల్రేయి పా
చికలు న్లోకము లెల్లఁ బాళియునుగాఁ జేకూర్చి కాలంబు ఖే
లకుఁ జొచ్చెం గితవాకృతి న్సురభిమల్లా వైదుషీభూషణా. 42

మ. గృహకృత్యంబులచే నసంవిదితమై క్షీణించి నిక్కాల మ
న్వహము న్సూర్యగతాగతక్రమవశంబై యాయు వేగు న్రుచుల్
బహుభంగు ల్సకలం బెఱింగియు జను ల్సమ్మోహకాదంబరీ
లహరి న్భ్రాంతి వహింతురా సురభిమల్లా వైదుషీభూషణా. 43

మ. ఇనుఁ డేతెంచె నినుండు గ్రుంకె బగ లయ్యె న్రాత్రి జా మయ్యె రెం
డనుచున్ నిత్యముఁ బిష్టపేషణసమవ్యాపారము ల్సేయుచున్
జను లున్మాదులు గాక యాచెనఁటిసంసారంబులో నేమి మే
ల్గన వర్తించెద రీమహి న్సురభిమల్లా వైదుషీభూషణా. 44

మ. జని విచ్ఛేదన మైనశంభుచరణాబ్జధ్యానమా లేదు స్వ
ర్గనిజద్వారకవాటపాటి యగుధర్మం బా నహీ సుందరీ
స్తనసంశ్లేషకమా యభావము మహి న్జన్మింప నేలా జడుల్
జవనీయౌవనఘాతుకు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 45

మ. జవరాండ్ర న్రమియింపఁ గాన రతిభాస్వచ్ఛంద్రికారాత్రులన్
సవిశేషం బగువిద్య నైన నసి నైన న్వైరుల న్గెల్చి ప్రా
భవ మొప్ప న్యశ మొందఁ గానరు జను ల్వాడింటిదీపంబులీ
ల వయశ్శ్రీ వృథ యై చన న్సురభిమల్లా వైదుషీభూషణా. 46

మ. అనిశంబు న్దలితంద్రు ల న్శ్రమప లే రర్థం బుపార్జింప లే
రనవద్యం బగువిద్యచే నృపుల డాయ న్లేరు కాంతావిఖే
లనసౌఖ్యంబులు గాంచ లేరు పలుగూళ్ల న్గాతులు నోఁచిరె న
ల్పనరుల్ గాలము పుత్తు రా సురభిమల్లా వైదుషీభూషణా. 47

మ. తమపెద్ద ల్చన నాత్మతుల్యహితమిత్రవ్రాత మేగం గ్రమ
క్రమభంగి న్నికటానదీతటతరువ్రాతంబుచందంబునన్
దమరు న్సన్నిహితప్రణాశు లగుచు న్వర్తించువారల్ నరుల్
ప్రమదం బేక్రియఁ గాంతురో సురభిమల్లా వైదుషీభూషణా. 48

మ. శతసంవత్సర మాయు వందు నిశల న్సా మేగు బాలత్వవృ
ద్ధతలం జిక్కినసాములోన సగ ముత్సన్నం బగున్ నిల్చియు

Vedanta Sangraham

న్నతలి వ్యాధివియోగదుఃఖభయచింత ల్పెక్కు లేదీ సుఖం
బతితుచ్ఛం బగు మేనికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 49

శా. బాలుండై కౌమరుం డగుం గృపణుఁడై భాగ్యోపసంపన్నుఁ డా
సోలుం బొందుశిరోరుహుం డయి వళీస్యూతాంగుఁడై పిమ్మటన్
గాలాగారమహాతిరస్కరిణి కేగం జాగుభ్రూకుంసున
ట్లై లోకంబునఁ బ్రాణి దా సురభిమల్లా వైదుషీభూషణా. 50

యతినృపతిసంవాదము

మ. అతఁ డైశ్వర్యమునం బ్రసిద్ధుఁడు ప్రసిద్ధాచార్యుఁడున్ నేను రా
జతఁ డే సద్గురుభక్తిసంజనితమేధాఢ్యుండ నాతం డనా
దృతిఁ గావించిన నిస్పృహుండ నగునా కే మా నటంచు న్మతిన్
యతి పాటింపఁడు భూపతి న్సురభిమల్లా వైదుషీభూషణా. 51

మ. అతఁ డర్థేశ్వరుఁ డాగమార్థపతి నే నాతండు శూరుండు వా
దితతి న్గెల్వఁగ నే ఘనుండ నతఁ డర్థిశ్లాఘ్యుఁ డే నార్యవం
దితుఁడన్ న న్దొర మెచ్చుకున్న మును పే నే మెచ్చునంచు న్మదిన్
యతి నిష్కామత భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 52

మ. దొర దువ్వల్వలు దాల్చ వల్కలము దాల్తున్ నే సమానంద మి
ద్దఱికిం బేద యన న్మహాశకుఁడె పో ధన్యుం డన న్దుష్టిభా
సురుఁడే పో మఱి యేఁ బ్రతిష్ఠుఁడ నటంచు న్మెచ్చుఁ డర్థేశు బ్ర
హ్మరసాస్వాదపరుం డిల న్సురభిమల్లా వైదుషీభూషణా. 53

శా. కట్టం జీరము లుండఁగాఁ దిన ఫలౌఘం బుండఁగా శయ్యకున్
బట్టై దారుణి యుండఁగాఁ గొలఁకులం బానోదకం బుండఁగాఁ
గట్టా వైభవమద్యపానచలితాక్షవ్రాతు లౌదుర్జనుల్
ధట్టింప న్బుధు లోర్తురే సురభిమల్లా వైదుషీభూషణా. 54

శా. భిక్షాహారము లారగింపుచుఁ బ్రతృప్తిం బొంది యేచోద లే
కక్షీణం బగు మేదినీజనితశయ్యాసౌఖ్య లౌచు న్దిశల్
సుక్షౌమంబులుగా ధరింపుచు రహి న్సొంపొందుధన్యుల్ నృపా
లక్షుద్రు న్మది మెత్తురే సురభిమల్లా వైదుషీభూషణా. 55

మ. పలుసుద్దుల్ పలురజ్జులున్ బదరనల్పప్రజ్ఞలున్ గుబ్బచ
న్నులు గుల్కించు మెలంతలున్ సొగసుకాండ్రున్ గూడ నానాట పా

టలవాండ్రుర్ గోల గాక రాజులకు నిష్ఠావంతు లాతజ్ఞు లే
ల లసద్దానశిబీశ్వరా సురభిమల్లా వైదుషీభూషణా. 56

మ. భువనం బెందఱు నేర్చి రెందఱు ప్రగల్భు ల్ప్రోచి పో రెంద ఱా
ర్యవరు ల్గెల్చి తృణీకరించిరి ధరన్ జ్యాధీశు ల ట్లేగ సా
రౌరా యిం దొకకొన్నిపల్లెలకుఁ దా రధ్యక్షు లై యల్పు లే
ల వృథా గర్వమొనర్తురో సురభిమల్లా వైదుషీభూషణా. 57

మ. ధరణీశాయుతభుక్తముక్త మగునిద్ధాత్రీతలం బంతయున్
బరిపాలించినవారు నైతము తృణప్రాయుల్ తదంశాంశముల్
పరిపాలించునృపాధముల్ మది జుగుప్సాఖేదము ల్దక్కియే
ల రహిన్ గ్రొవ్వి చరింతురో సురభిమల్లా వైదుషీభూషణా. 58

మ. వివిధాయోధనదారుణంబుల మిథోవిద్వేషు లై తోయప
త్త్రిక్కవృతం బౌపరమాణుకూటకృశమృత్పిండంబు భోగించుచు
న్ద్రవిచారు ల్దార లీవు లిత్తు రని తత్స్వల్పార్థ మాశించు వా
రవమప్రాణులు గారొకో సురభిమల్లా వైదుషీభూషణా. 59

మ. భవుఁ డాత్మీయకపాల మాదల వహింపన్ మన్నవాగ్దేవతా
ధవుఁ డొక్కండె విభుండు త క్కొరున కాత్మప్రాణసంరక్షణ
ప్రవణు ల్నల్వురు మ్రొక్కనంతనె మదింపం జెల్లునే వాని నే
ల విభుం డండ్రు సుధీజను ల్సురభిమల్లా వైదుషీభూషణా. 60

మనస్సంబోధనము

మ. పరచేతఃప్రియ మాచరించుఁ జనుచున్ బ్రశాంత మౌఁ గాని తా
నరయ న్మర్త్యుల మానసంబు విమలం బై యుండ దట్లున్నఁ జె
చ్చెర నిష్టార్థము లన్నియు న్గలుగవా చింతామణిస్తోమవ
ల్లరి చేపడ్డవిధంబున న్సురభిమల్లా వైదుషీభూషణా. 61

మ. అవు నర్థం బగుఁ గానియర్థ మది గా దామాత్రకుం జిత్త మే
ల వెతన్ జెందు నతీతభావిసరణు ల్తర్కింప కైనప్డు భో
గవితానంబు భుజించు లేనితఱి నిక్కం బూర కుండు న్బుధుఁ
డవలం దా నిఁక నేమి శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 62

మ. విషయైకస్పృహ మైఁ జరింపుచు భవస్వీకారి గాకుల్ల ము
న్నిమహామాయావివర్తకం బయినస్వాత్మీభావముం జెందినన్

Vedanta-Sangraham

విషమక్లేశవిదూర మా సుఖగతి న్విశ్రాంత మా నాజిఖే
లషడాస్యప్రతిరూప శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 63

మ. విలసజ్జహ్నుసుతాతటాభిరతిమై విశ్వేశుఁ జింతింప ను
త్కలికన్ సంపద లేల కోరనోళా చిత్తం బక్కటా వీచికల్
కలుము ల్బుద్బుదము ల్మెఱుంగులు నరాఘంబు ల్ఘను ల్వహ్నికీ
లలు నమ్మం దగునా మహి న్సురభిమల్లా వైదుషీభూషణా. 64

మ. నృపతిభ్రూలతికాకుటీగణిక యాశ్రీ గోర కార్యుండు కా
శిపురిం జేరి వినీతకంథుఁ డగుచున్ శిష్టాత్ము లచ్చో జనుల్
గృప నర్పించినపాణిపాత్రహృతము ల్భిక్షాన్నముల్ దించు శీ
లపరుండై మెలఁగం దగున్ సురభిమల్లా వైదుషీభూషణా. 65

మ. ఎడుటన్ గాణలు వెన్కఁ జామరధరల్ హేలావయోరమ్య లౌ
సుదతు ల్కేలివల దాక్షిణాత్యసుకవీశు ల్గాల్లు లేని న్ప్రియం
బె దగ న్మర్త్యుఁడు కాపురించఁ దగు లేదే యోగి యై యొక్కచో
లదరిం జేరికొనం దగు న్సురభిమల్లా వైదుషీభూషణా. 66

మ. అభిరామం బగులక్ష్మి చేకుఱిన నే మాత్మీయమిత్రాళులన్
విభవోపేతులఁ జేసి శాత్రవరమావిస్ఫూర్తిఁ గైకొన్న నే
మి భయప్రోజ్ఝితమై మనం గలదె భూమిన్ మర్త్యసంఘంబు దు
ర్లభ మాదేహము నిత్యమై సురభిమల్లా వైదుషీభూషణా. 67

మ. మమకారంబు త్యజించి కామవికృతు ల్మాయించి సంసారక
ర్మము లెల్లన్మది రోసి యీశ్వరునిపై రాగంబు సంధించి దూ
రము లౌకానలు చేరి మానవుఁడు వైరాగ్యస్థుఁ డౌ నేని యే
ల మహేంద్రాదిపదంబులు న్సురభిమల్లా వైదుషీభూషణా. 68

మ. సకలాశావలయంబుల న్సతతసంచారంబు గావించుఁ గొం
చక నైసర్గికలోలభావమున విశ్వం బెల్ల వ్యాపించుఁ దా
నొకనాఁ డేమఱియైన మర్త్యులమనం బూహింప దుల్లాసక
ల్పకుఁ డైనట్టిమహేశ్వరున్ సురభిమల్లా వైదుషీభూషణా. 69

మ. అమరేంద్రాదిపదంబు లన్నియు దరిద్రాపేక్ష్యముల్ వానిమీఁ
ద మనం బుంచక నిర్వివేకత ననంతం బై పరం బై ప్రకా

Vedanta Sangraham

శమయంబై యలరారు బ్రహ్మము రహి న్వర్జింప సర్వార్థముల్
సమకూరు న్సులభంబులై సురభిమల్లా వైదుషీభూషణా. 70

నిత్యానిత్యవస్తువిచారము

మ. అమరావాసకుటీవిహారఫల మా యాగాళి యంచు న్పురా
ణము లంచున్ స్మృతు లంచు వేద మనుచున్ శాస్త్రం బటంచున్ నరుల్
భ్రమచేఁ గోమటిబేరపున్ వగల కేలా చొత్తురే యాత్మ బ్ర
హ్మమునం జేర్పఁగ లేక శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 71

శా. కాలాంతాగ్ని సువర్ణశైలము పడంగా వారిరాసు లెండం
గా లోకాశ్రయ మైనధారుణి సనంగాఁ గుంజరేంద్రశ్రవో
లోలం బౌతను వెంతమాత్రము నరు ల్మోహాంధులై దీని కే
లా లోభింతు రెఱింగియు న్సురభిమల్లా వైదుషీభూషణా. 72

శా. వ్యామోహంబు వహించి వీను బధిరంబై నోరు లాలాయుతం
బై మే నానతమై రదాళి పతితంబై దృష్టి యుత్సాదితం
బై మానస్థితి భ్రష్టమై నరుఁడు పండై యున్నఁ బైకోరు పెం
డ్లాము న్బిడ్డలు సైతము న్సురభిమల్లా వైదుషీభూషణా. 73

మ. జరఁ బ్రాపించి కరంబు పాండురశిరోజశ్మశ్రుఁడై యున్న య
న్నరు నుత్తిష్ఠగవాస్థిఖండ మగుచండాలోదపానంబువై
ఖరి దౌదవ్వుల రోసి పాయుదు రిలన్ గంజాక్షు లుద్వేల్లల
ల్లరగండాదిమహాంక శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 74

మ. జర ప్రాప్తించకమున్నె యక్షిబల ముత్సన్నంబు గాఁ గాకము
న్నె రుజల్ ముంపకమున్నె యాత్మహిత మన్వేషింప కజ్ఞుండు మం
దిరదాహం బగునప్డు శాంతివిధి కెంతే కూపముం ద్రవ్వినా
లరియ ట్లైనఁగుఁబో టగు న్సురభిమల్లా వైదుషీభూషణా. 75

మ. ఇతిహాసాగమకావ్యము ల్చదువఁ బ్రొద్దేదీ మల ల్చేరి యా
దృతిమై యోగతపఃక్రియ ల్సలుపఁ బ్రొద్దేదీ యతిప్రశ్రయా
న్వితుఁడై దాతృజనంబులం గొలువఁ బ్రొద్దేదీ కటా యాయు వ
ల్పతరంబై చనుప్రాణికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 7

మ. దొర లత్యంతమదాంధకుల్ చపలచిత్తుల్ సౌఖ్యవాంఛ ల్పుదు
ర్భరము ల్దేహవిఘాతి యైనజర దుర్వారంబు కాలుండు ము
ష్కరుఁ డొం డెద్దియు లేదు మేలు విమలజ్ఞానంబుకన్నన్ నిజం
బరయం బండితకోటికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 77

మ. ధనహీనుం డయి మిత్రభృత్యరహితత్త్వం బొంది యర్థార్థి వ
చ్చిన నీయం దగఁ దప్పి దైన్యదశల న్జెడ్పడ్డవేళ న్సుప
ర్వనదీతోయపవిత్రకుంజయుత మాప్రాలేయశైలంబు మె
ల్లనఁ జేరం దగు జ్ఞానికి న్సురభిమల్లా వైదుషీభూషణా 78

మ. హితసాంగత్యము లిందుకాంతిసుఖముల్ శృంగారకావ్యంబు లి
ష్టతమావక్త్రములు న్విలాసవనము ల్సర్వంబు నత్యంతర
మ్యతరం బయ్యు ననిత్యతామతి జనింపం దద్దయుం దా నర
మ్యతరం బై కనిపించు నా సురభిమల్లా వైదుషీభూషణా. 79

మ. ఘనహర్మ్యంబులు కామినీలలితము ల్గానాదికంబు ల్మనం
బునకు సై న్నపక కాదు తజ్ఞు లనయంబు న్గిటపక్షానిల
ప్రనటద్దీపశిఖాచయంబు లనుచు న్భావించి సుష్మా గిరుల్
వనము ల్చేరుదు రర్మిలి న్సురభిమల్లా వైదుషీభూషణా. 80

శివార్చనము

శా. ఏనాఁడైనను నేజగాన నయినన్ దృగ్లక్ష్యుఁ డైనన్ శ్రుతుం
డైనం గాఁడు తథావిధుండు విషయోద్యత్కుంజరీరూఢమ
ర్త్యానక్షీణమనఃకరిన్ నిలుప నారా యెవ్వఁడో సంయమా
లానం బయ్యెడు ధారుణి న్సురభిమల్లా వైదుషీభూషణా. 81

మ. శమసంపాదిని యైనవిద్య దొరకు న్సద్గోష్ఠి గల్గు న్మనో
దమనం బబ్బు నదైన్యవృత్తియును లబ్ధం బౌ నసంగప్రచా
ర మొగిం జేకుఱు నొక్కపుణ్యఫలసంప్రాప్తిన్ నిరూపింప శ
క్యము గాదెద్దియు జ్ఞానికి న్సురభిమల్లా వైదుషీభూషణా. 82

మ. సుగుణశ్రేణు లనన్యగోచరము లౌచు న్విత్త క్షీణింప నిం
పగుతారుణ్య మతిక్రమింపఁ దలఁపుల్ వ్యర్థంబులై పోవ ను
గ్రగతిం గాలుఁడు చేర రా జనులకు న్గారీకళత్రుండె ది
క్కగు నంచున్ దెలియం దగు న్సురభిమల్లా వైదుషీభూషణా. 83

మ. సకలస్థావరజంగ మైకవిభుఁ డౌశంభుండు సర్వాంతరా
త్మకుఁ డౌవిష్ణుఁడు వస్తుతత్త్వము దలంపంగా నభిన్నస్వరూ
పకు లయ్యుర్ మది నాదుభక్తి పరమబ్రహ్మంబు భిర్గుండె యం
చకలంకస్థితి భాసిలు స్సురభిమల్లా వైదుషీభూషణా. 84

మ. కనదిందుద్యుతిపాండురంబు లగుగంగాసైకతశ్రోణులన్
ఘనసంతోషభవాశ్రులై శివ శివా కాశీపతీ యంచు న
త్కనినాదంబుల బిగ్గరం బలుకుచున్ గాందారిమాందారి వే
శను ధన్యు ల్విహరింతు రా సురభిమల్లా వైదుషీభూషణా. 85

మ. తుద ము ప్పొఁ గద యంచుఁ గాఁపురపుసుద్దు ల్రోసి సన్న్యస్తసం
పదులై సాత్త్వికులై వనస్థలులు సంప్రాపించి సంపూర్ణశా
రదచంద్రాతప లామహానిశల శర్వశ్రీపదాంభోజముల్
మదిఁ జింతింతురు పండితు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 86

శా. కాశిం జేరి త్రివేణి చెంగటఁ గటీకౌపీనమాత్రాంశుకుం
డైశీర్షంబునఁ గేలు మోడ్చుకొని శర్వా శంకరా శైలజా
ధీశా యంచు వచింపుచుం గడపుఁ బ్రీతి న్వాసరంబు ల్ఘనుం
డౌశిష్టప్రవరుండు శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 87

శా. గంగాతోయముల న్సుపుష్పజలసంఘాతంబున న్విశ్వభ
ర్తం గామాంతకుఁ బూజచేసి పిదప న్ధ్యానంబు గావింపుచున్
తుంగగ్రావనివిష్టులై యలరుధన్యుల్ దైన్యసంతాపముల్
భంగం బంద సుఖింతు రా సురభిమల్లా వైదుషీభూషణా. 88

మ. అనవద్యుండును పాణిపాత్రహృతభిక్షాహారుఁడున్ నిస్పృహుం
డును శాంతుండు దిగంబరుండు నయి ధన్యుం డొంటియై భూతలం
బున వర్తింపుచు శంకరుం దలఁపుచున్ ముక్తాత్ముఁడై కర్మజా
లనిరాసం బిడుఁ జుల్కన న్సురభిమల్లా వైదుషీభూషణా. 89

మ. ఒకచో నిల్వక పాణిపాత్రహృతనిత్యోదాత్తభిక్షాన్నుఁడై
సకలంబు న్మదిలోఁ దృణోపమముగాఁ జర్చింపుచు న్యోగిభా
వకుఁడై కాంచునఖండబోధసుఖజీవన్ముక్తి చంద్రార్ధచూ
డకృపం గాని జనింప దౌ సురభిమల్లా వైదుషీభూషణా. 90

Vedanta Sangraham

అవధూతచర్య

మ. అనిశస్వైరవిహారుఁడై సతతభిక్షాహారుఁడై శూన్యకా
ననదేశైకశయాళుఁడై శిథిలకంథాజీర్ణకౌపీనుఁడై
ఘనయోగస్థిరుఁడై ప్రశాంతుఁ డయి వేడ్కన్ బ్రహ్మవిజ్ఞాని కే
ల నగారిప్రముఖోన్నతు ల్సురభిమల్లా వైదుషీభూషణా. 91

మ. అలఘుజ్ఞానసమగ్రుఁ డౌవిబుధుఁ డాహా పద్మగర్భాండమం
డలమాత్రంబున కేల నాసపడు నానాశైలసంవాస మా
జలధిశ్రేష్ఠము చేప గంతు లిడినన్ సంక్షోభముం జెందునే
లలనానూతనమన్మథా సురభిమల్లా వైదుషీభూషణా. 92

మ. సపరిస్యూతపలాశపాత్రమున భైక్షం బెత్తి తద్గ్రాసభు
క్తిపరుం డౌనవధూతశేఖరుఁడు లక్ష్మీ తల్లి యెందేని నీ
కృప వే యొక్కెడ నిల్పు నిస్పృహుల మాయే మొల్ల మే మొల్ల మం
చపరాగస్థితి భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 93

మ. నవతల్పం బిల దివ్వె చంద్రుఁడు వితానం బాకసం బంచితం
బవువింజామర మందవాత ముపబర్హం బాత్మహస్తంబు నై
సువిరక్తిం బ్రియభామఁ గూడుకొని రాజుం బోలి సద్భూతితో
నవధూతేంద్రుఁడు భాసిలు న్సురభిమల్లా వైదుషీభూషణా. 94

శా. హీనాదానవిరక్తమార్గనిరతుండై గ్రామరథ్యాచల
న్నానాచీరసులబ్ధకంథుఁ డయి శాంతస్వాంతుఁడై భిక్షుఁడై
మానాహంకృతిశూన్యుఁడై జనపతిం బ్రాపింప కాత్మేచ్ఛ బో
ధానందుం డిల గ్రుమ్మరు న్సురభిమల్లా వైదుషీభూషణా. 95

మ. జడుఁడో భిక్షుఁడొ విప్రుఁడో వృషలుఁడో జ్ఞానాఢ్యుఁడో సిద్ధుఁడో
కడవాఁడో యనుచున్ జను ల్పొరిఁబొరిన్ గన్గొంచు భాషింపఁగా
నుడువం డల్గఁడు సంతసం బిడఁడు తన్నుం గానియ ట్లుర్వి న
ల్గడ యోగీంద్రుఁడు గ్రుమ్మరు న్సురభిమల్లా వైదుషీభూషణా. 96

మ. సతతంబు న్శుచిగా నయత్నత నహింసాసాధ్య మాఘాసవా
యుతతి న్మేసి మహీశయాళు వగునేణోరంగమశ్రేణియా
కృతి యోగీంద్రుఁడు దాల్చు నవ్విధువు ధాత్రి న్సర్వధర్మోత్తమం
బతులాచారధురంధరా సురభిమల్లా వైదుషీభూషణా. 97

Vedanta Sangraham

మ. మలరాపైఁ జదలేటియొడ్డుశిలలం బద్మాసనాసీనులై
తలఁ పాత్మేశ్వరుఁ జేర్చి యోగమయనిద్ర న్బాభిలంగా మృగం
బులు మై రాచుకొన న్తపస్వులదినంబు ల్సద్దినంబు ల్సుమీ
లలితజ్ఞానధురంధరా సురభిమల్లా వైదుషీభూషణా. 98

మ. అమలం బాకరపాత్ర తోర మగుభిక్షాహార మస్వల్పమై
నమహీతల్ప మఖండదిక్పటము నానందంబు సేయంగ సం
గమహాదైన్యవిముక్తులై మనుఘను ల్కార్మౌఘనిర్మూలనో
ద్యములై పొల్తురు సుమ్ము శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 99

శా. అంబా మేదిని మిత్ర తేజ సహజా యభ్రంబ తండ్రీ సదా
గంగా యాప్త జలంబు యుష్మదనుషంగప్రాప్తసత్పుణ్యని
ష్ఠం బొంపొందితి మీకు మ్రొక్కెద ననుజ్ఞాతుండనై యంచు బ్ర
హ్మంబుఁ గాంచు మనీషి శ్రీసురభిమల్లా వైదుషీభూషణా. 100

వైరాగ్యశతకము సమాప్తము.

మల్లభూపాలీయము సంపూర్ణము

Vedanta Sangraham

శ్రీధరాయ నమః

పుష్పగిరి తిమ్మకవికృత

నీ తి శ త క ము



ఉ. శ్రీలసమానభానుశిఖిశీతమయూఖరుచు ల్గ్రమించి ది
క్కాలపదాద్యుపాధులను గాంచక నంతము లేక జ్ఞానమా
త్రాలఘుతాద్వితీయపరమాకృతి స్వానుభవైకగమ్యమై
చాలవెలుంగు శాంతమయశాశ్వతతేజముఁ గూర్చి మ్రొక్కెదన్.

మూ ర్ఖ ప ద్ధ తి

ఉ. బోద్ధలు మత్సరోచ్చలితబుద్ధుల నూకొనబో రహంక్రియా
బద్ధులు గావునన్ బ్రభులు బాళిమెయి న్వినలే రబోధపు
న్బద్ధతి నున్కిఁ దక్కినయపండితు లొల్ల రసద్విభేదస
న్నద్ధసుభాషితంబు లివి నాతనువందె యణంగుఁగాకికన్. 1

ఉ. అజ్ఞుఁడు సజ్జనోక్తి కెటులైన విను న్సులభంబుగా విశే
షజ్ఞుఁడు చెప్పినంత సరసస్థితి నూకొను జ్ఞానలేశదు
ర్విజ్ఞుల దుర్విదగ్ధుఁ డగుపామరుఁ డేగతిఁ జెప్పఁబోయిన
న్ప్రాజ్ఞతఁ జెందఁ డజ్ఞుఁ డని బ్రహ్మయు రంజిలసేయ నోపునే. 2

చ. మకరముఖోఱ నున్న వెనుమానికమైన హరింపవచ్చు ను
శ్చకచలదూర్మిఘోష మగుసాగరమైనఁ దరింపవచ్చు దు
ష్ప్రకుపితభోగినైనఁ బువుదండవలె న్దలఁ దాల్పవచ్చుఁ బా
యక ప్రతికూలమూర్ఖహృదయంబది త్రిప్పఁగరా దొకప్పుడున్. 3

చ. ఇసుకఁ బ్రయత్నత న్పిడిచి హెచ్చుగఁ దైలముఁ గ్రాచవచ్చుఁ బె
ల్లెసఁగెడుదప్పి స్రుక్కి మృగతృష్ణజలంబులు గ్రోలవచ్చు నల్
దెసలుఁ జరించి యెక్కఁపుడు దే దొఱకున్ శశపున్విషాణము
న్పొసఁగదు దుర్వివేకి యగు మూర్ఖునిచిత్తము ద్రిప్ప నేరికిన్. 4

ఉ. బాలిశుచిత్త మేజనుఁడు బల్మి సుధోక్తులఁ ద్రిప్పఁబూనువాఁ
డీలవణాబ్ధిఁ దీపుఘటియింపఁగఁబూనును దేనెబొట్టుచే

Vedanta Sangraham

బాలమృణాళతంతువునఁ బన్నగరాజముఁ గట్టఁబోవు వ
జ్రాలను బెజ్జముల్ నునుపఁజాలు శిరీషసుమాంతసంహతిన్. 5

చ. పరమహితంబుగాఁ దగునుపాయముగా ననిశం బధీనమై
పరగెడునట్టు లజ్ఞతకు బల్వగుకప్పడ మొప్పఁజేసె ము
న్సరసిజగర్భుఁ డెట్లనిన సర్వమెఱింగినవారిరచ్చలం
దెఱుఁగనివారి కాభరణ మెంచ విశేషపుమౌన మేకదా. 6

చ. ఎపు డొకయింతగంటి నని యేనుఁగురీతి మదించి యుంటినో
యపుడె సమస్తవిత్ప్రభుఁడనైతి నటంచు మదించె నామనం
బిపు డొకయించుకించుక బుధేంద్రులచెంత నెఱింగికొంటినో
యపుడె విమూర్ఖతాత్తదురహంకృతి వీడె జ్వరంబుకైవడిన్. 7

చ. తొరగెడుజొల్లున న్దడిసి దుష్టపుకంపునఁ జేరరాక లోఁ
బురువులు గాఱు నంజుడును పోడిమిలేనినరాస్థిఁ జొక్కుచు
న్గొఱికెడుకుక్క పార్శ్వమునకు న్జనుదెంచిన యింద్రుఁ గాంచిన
న్వెరయదు శంక క్షుల్లకులు బొందిన తక్కువ లెక్కసేతురే. 8

చ. సురపురినుండి శంకరునిజూటము జూటము వాసి గట్టుగ
ట్టురవడి వీడి భూమి భువినుండియు వారిధి వార్థి నిల్వక
య్యురగులలోకము న్బొరసియు న్నెఱసె న్మఱిగంగ గావున
న్మొఱకులు స్థానము న్విడిచి నూఱుముఖంబుల గాసిఁజెందరే. 1

... ...

విద్వత్పద్ధతి

చ. సురుచిరశాస్త్రపాఠపరిశుద్ధవచస్కులు శిష్టదేయసు
స్థిరనిగమాగము ల్గడుఁ బ్రసిద్ధులు నాఘను లేనృపాలుచేఁ
బొరసిరొ లేమి యక్కొదువ భూపతిదే ఘనులైనవారిలే
మరసి పరీక్షకుండు వెలయల్పము నేసిన రత్న మల్పమే. 1

చ. కనఁబడ దెవ్వరేబలిమిఁ గైకొనవచ్చిన నిచ్చలున్ సుఖం
బెనయఁగఁజేయు నర్థులకు నిచ్చిన హెచ్చు యుగాంతవేళలం
దును జెడ దట్టివిద్యయను నూత్నధనంబు గడించికొన్నవా
రిని సవరింపనేరని కుభృత్తులతోడ విరోధమేటికిన్. 1

చ. అధిగతవేదశాస్త్ర పరమార్థులఁ బండితులైనవారి నీ
వధిప! నిరాకరింపవల దల్పతృణోపమ నీదులక్ష్మి య

య్యధికుల నడ్డగింపఁగలదా మదవార్యసితోరుగండభా
క్కుధరనిభేభరాజములకుం బిసతంతు వదేమి యడ్డమో. 13

చ. అల కమలాసనుండు మది నల్క వహించిన నేని యంచపై
లలితసరోజినీవనవిలాసనివాసము మాన్పఁగాకఁ దా
బలియుఁడ నంచు దానిదగు పాలును నీరును నేర్పరించు నే
ర్పులఁ గల సుప్రసిద్ధయశము న్హరియించుటకు న్సమర్థుఁడే. 14

చ. జలకము గంధముల్ గుసుమచారుశిరోజములుల్ భుజాంగదం
బులు శశిగౌరహారముఖభూషలు మర్త్యు నలంకరింప లే
వలర నలంకరించు విమలాంచితసంస్కృతవాణి యొక్కటే
బొలుపఱు సొమ్ములెల్లచెడిపోవును వాక్యసుభూషణం బిలన్. 15

చ. నరులకు దాచిపెట్టినధనంబును చక్కనిరూపు శ్రీయశ
స్కరియును భోగభాగ్యసుఖకారిణియున్ గురుకోటికి న్మహా
గురువు విదేశబంధువును గూర్చినదైవము రాజవశ్యమున్
వెరవు సువిద్యయే ధర నవిద్యుఁడె పో పశువర్గ మిట్టిదే. 16

చ. క్షమ మది నున్న నేల కవచం బరి యేటికి క్రోధమున్న దా
యమలయ నేల చిచ్చు పరమౌషధ మేల సువృత్తు గల్గ మూ
ర్ఖమనుజుఁడున్న నేల ఫణి ద్రవ్యముదేల సువిద్యయున్న సి
గ్గమఱిన సొమ్ము లేల కవితాఢ్యతగల్గిన రాజ్య మేటికిన్. 17

చ. పరిజనకోటిపైఁ గరుణ బంధులపై మొగమోట మల్పులం
దరలియుఁ బ్రీతి సాధుజనులం దిల ఱేనియెడ న్నయంబు తెం
పరులపయిన్ బుధాళియెడ నార్జవమున్ గురులందు నోర్పు బి
త్తరులెడ ధూర్తతం దెలుపు ధన్యులయందె తగు న్జగద్గతుల్. 18

చ. మతిఁగల జాడ్యము ల్జెఱచు మాటల సత్యము గూర్చు మాన ము
న్నతి నొనరించుఁ బాపములు నాశ మొనర్చు మనంబున న్ప్రస
న్నత గదియించు దిక్కుల ఘనంబుగఁ గీర్తులు నించు సాధుసం
గతి యిఁక నేవిశేషములు గల్గఁగఁ జేయదు మర్త్యకోటికిన్. 19

చ. చతురమతిప్రసిద్ధియును వచళపరిశుద్ధి ప్రబంధవర్ధన
స్థితికలనాసమృద్ధిరససిద్ధియుఁ గాంచి యగణ్యపుణ్యభా
గతులితగీర్తి దేహధరులై సుకవీశ్వరు లెయ్యెడ న్జరా
మృతిజనితోగ్రభీతులు వహింపక యిప్పుడు నున్నవా రిలన్. 20

vedantasangraham

శౌర్యపద్ధతి

ఉ. ఆఁకట స్రుక్కిన న్ముదిమి నంగము జిక్కినఁ గష్టదుర్దశ
లోకినఁ గాంతి దక్కిన నసుప్రజము న్జనుచున్న డస్సిన
న్నేక మదేభకుంభపదపీపిశితస్పృహఁ జెందు సింగము
ల్లాకట వాడుపు ల్మెసవునా యభిమాని మృగేంద్రుఁ డయ్యెడన్. 21

ఉ. స్నాయువసాదు లల్పములు నంజుడు లేదది పంకదూష్యమా
హేయపుటస్థిఁ గుక్క భుజియింపుచు రంజిలు దాన తృప్తునం
బాయదు ప్రాప్తజంబుకము మాని మృగేంద్రము జించు నేనుఁగన్
డాయుదు రెల్లవార లతిడస్సియు శక్తికొలంది కోరికల్. 22

చ. బలువిడి తోఁకఁ ద్రిప్పి పతిపాదము లూనుచుఁ గ్రింద వ్రాలుచు
న్వాలికిల నేలపైఁ బడుచు వేమఱు నో రుదరంబె చూపుచు
న్నెలుకురు కుక్క కొక్కకడఁ బెట్టరు ధీరతఁ జూచుచున్ మదా
వళము భుజించుఁ జాటు శతవాక్కుల పెన్నవణంబు లిమ్ములన్. 23

చ. ఎడతెగ కిట్లు సంసరణ మెల్లపుడున్ బరివర్తిలంగ నే
యెడ మృతిబొంది యెవ్వఁ డుదయింపఁడు పుట్టుక కేమి యెవ్వఁడీ
పుడమి జనింపఁ దత్కులము భూరిసమున్నతిఁ జెందువానిదే
యొడలుచు జన్మము న్బరువు లొక్కొక చోఁ బదికోట్లు పుట్టవే. 2

ఉ. మూసరవాసనైకకుసుమస్తబకాకృతి రెండువృత్తుల
న్భాసిలు మానశాలి యగుప్రాజ్ఞుఁ డదెట్లనఁగాఁ బురంబు దాఁ
జేసినసర్వలోకములఁ జెల్వుగ నౌదలదాల్పునుండు న
య్యాసలు బాసిన స్తపసి యై వనసీమల నుండు నెమ్మదిన్. 2

చ. అలగురుభార్గవప్రభృతు లైదుగురు న్మరువొంద వారిపై
నలుగక శీర్షమాత్రయుతుఁ డయ్యును జూడు విశేషవిక్రమే
చ్ఛలు గలరాహుదైత్యపతి చంద్రదినేంద్రులఁ బట్టు నిర్వర
స్థలమునఁ బర్వవేళల యశంబున కింతె మహద్విరోధమున్. 2

చ. ఘనుఁ డహిభర్త భోగఫలకంబునఁ దాల్చు జగంబులెల్ల నా
యన నలకూర్మరాజు చరమాంగమున న్భరియించు నాగునా
థ్యుని ధరియించు ఘోణిమణి యూఁచుఁ దదంగభరంబ నాదృతి
న్నవధి యయారె యార్యులయుదారచరిత్రము లౌ విచిత్రముల్. 2

ఉ. ఆఁకటఁ దంద్రిఁ గ్లేశవశుఁడై కృశియింపఁగఁ గాంచుచున్న మై
నాకనకు న్వయోధి భువనంబులఁ గూలుట నష్టమానడిం
జేకొనుకంటె దృప్తసురశేఖరభూరిశిఖాస్ఫులింగకీ
లాకరభీకరోరుకులిశాహతిఁ జచ్చినఁ గీర్తి గల్గదే. 28

చ. కరముఁ బ్రకాశమొందురవికాంత మచేతన మయ్యుఁ జూచి తే
జొరపరికంబు కోప మొకయించుక భానుఁడు పాద మూదినన్
గఱకఱఁ జెందినట్టు లధికత్వర మండెడుఁ జండతేజమున్
బొరసినపూరుషుల్ పరులు పూని యొనర్చునవజ్ఞ లోర్తురే. 29

ఉ. సింగము గన్న యక్కొదమ చిన్నదియయ్యు నభంగవాసనా
సంగతభృంగదానఝురసంఘమలీమసగండరంగమా
తంగవిభంగభంగులకు దాఁటు బలాఢ్యులకున్ స్వభావ మీ
యంగు వయోవిశేషము పరాక్రమసంపదకున్ బ్రధానమే. 30

అర్థపద్ధతి

చ. కులము రసాతలస్థలిని గూలిన మంచిగుణం బధోగతిం
బొలసిన శీల మద్రితటభూమిని జాఱి విదగ్ధమైన ద్వి
ట్కులహరశౌర్యమందుఁ బిడుగుల్ పడినన్ గడుమేల్ ధనంబె కా
వలె నది లేనిచోఁ దృణలవంబులుగా గుణకోటు లిన్నియున్. 31

ఉ. వాఁడె కులీనుఁ డుత్తముఁడు వాఁడె రసజ్ఞుఁడు వాఁడె యార్యుఁడున్
వాఁడె బహుశ్రుతుండు మఱి వాఁడె గుణాఢ్యుఁడు వాఁడె వక్తయున్
వాఁడె సురూపి యంచు ధనవంతుని నందఱు నెంతు రెంతయున్
బోఁడిమిగాన సర్వగుణముల్ గనకాశ్రయభూతము ల్గదా. 32

చ. కుమతులయోచనన్ నృపతి కూటమిచే యతి లాలనన్ సుతుం
డమహితవిద్య విప్రుఁ డసదాత్మజుచే గుల మల్పుచే సుశీ
లము త్రప హేలచేఁ గృషి యలక్ష్యతఁ జెల్మి ప్రవాసవృత్తి వి
య్యము రతిదుర్ణయాప్తి సిరి యర్థము లీవిఁ బ్రమాదతన్ జెడున్. 33

చ. అనుపమదానభోగవిలయంబు లన న్దగు మూఁడుమార్గముల్
దనరు ధనంబునం దది యుదారమతిన్ మనుజుం డెఱింగి దా
ననుభవి గావలెన్ బుధుల కర్థుల కీవలె లేక మూలయిం
టనె పెనుకొంతఁ డాప నది దక్కఁడు మూఁడవత్రోవఁ గైకొనున్. 34

ఉ. శాణవిలీఢరత్న మవిసందళితాంగజయాఢ్యుఁడున్ మద
క్షీణగజంబు నిర్జలవిశీతలసైకతశారదాపగా
శ్రేణి కళావశిష్టశశి చెల్వనిచే రతిఁ జిక్కుబాల వి
శ్రాణనలీలఁ బేదగిలురాజులు మింతురు కార్శ్యమొందియున్. 35

ఉ. చేరెడుగంజికోస మొరుచెంగటి కేగుచు డస్సియున్నవాఁ
డే రమఁ జెంది వెన్క జగమెల్లఁ దృణంబుగ నెంచు నర్థముల్
మీఱిన యందునన్ దుదను లేక యణంగినయందున న్నరున్
జేరును బెక్కువస్థలు గృశించుట మించుట దాననేకదా. 36

చ. తడవ నిబద్ధి యొక్కపుడు దబ్బఱ యొక్కెడ నిష్ఠురోక్తు లొ
క్కెడఁ బ్రియవాద మొక్కపుడు హింస యొకప్డు దయాస్వభావ మొ
క్కెడ ధనకాంక్ష యొక్కపుడు నిచ్చుట లొక్కెడ వెచ్చ మొక్కెడన్
గడన యొకప్డుగా గణికకైవడి నానృపనీతి నైకతన్. 37

చ. ఇలయనుధేనువు న్బిదుక నిచ్చజనించిననేని రాజ నీ
వెలమిని దూడఁ బెంచినటు లెప్పుడు లోకముఁ బ్రోవవయ్య నీ
వలన జనంబు లెస్సయయి వర్ధిలుచుండినఁ గల్పవల్లియుం
బలె సకలేప్సితార్థఫలవర్గము లీధర యీనకుండునే. 38

ఉ. భూరితరాజ్యకీర్తియును భూసురరక్షయుఁ బాత్రదాతయై
మీఱుట భోగమొందుటయు మిత్రులఁ బ్రోచుట నాఁగనొప్పునీ
యాఱుగుణంబు లేనృపులయందు రహింపవొ వారి నూరకే
యారడిఁ గొల్వనేల గలదా ఫల మాశ్రితకోటి కెంతయున్. 39

చ. వనజభవుండు మున్నొసటవ్రాసినదెంతయొ యొంతకొంచెమో
ఘనమొ సురాద్రి నున్న మరుఘట్టముఁ జేరిన వచ్చు హెచ్చు రా
దనఘ వృథావ్యథ ల్గనకు మాఢ్యులచెంత ధరింపు ధైర్య మూ
నిన ఘటి కెచ్చునే జలము నీరధి ముంచిన నూత ముంచినన్. 40

దుర్జనపద్ధతి

ఉ. కారణ మింతలేకొకరిఁ గాంచినఁ గిన్కవహించు టాత్మని
ష్కారుణికత్వ మొందు పొరుకాంతఁ దలంచుట లన్యవిత్తముల్
గోరుట బంధులు న్సుజనులు న్గను మేలు సహించకుండుటల్
క్రూరవిచారులౌ నరులకున్ మృషగాదు స్వభావసిద్ధముల్. 4

Vedanta. Sangraham

చ. లలితకళావిలాససమలంకృతుఁ డైనను దుర్జనుండు చెం
తల వసియింపఁగాఁ దగఁ డనర్హుఁడు వానిఁ ద్యజింపనే తగున్
గలితనవారుణారుణఘగద్ధదితోరుఫణామణిప్రభల్
గల వని చెంతనున్న భయకంప మొనర్పదె సర్ప మేరికిన్. 42

చ. త్రప జడవృత్తి సద్వ్రతము దంభము శుద్ధత మైదుబాటు ని
ష్కృపుఁడు గురుం డబుద్ధి ప్రియరీతులు వల్కుట దైన్యవృత్తి తే
జపుఁబస గర్వమౌ స్థిరుఁ డశక్తుఁడు వక్త బహుప్రజల్పుఁ డం
చెపుడును నిందసేయు ఖలుఁ డేసుగుణాంబికి వాఁడు మెచ్చునో. 43

చ. అవగుణ మేల లోభ మెనయన్ గొలలేటికి గొండెమున్న స
త్యవచన మున్న నేల తప మాత్మశుచింగన దీర్థ మేల మే
లవుసుజనత్వ మేల సుగుణాళిమహత్వమె చాలు సొమ్ములే
ల విభవ మేలు విద్య ప్రబలన్ సడిఁ జెందిన మృత్యు వేటికిన్. 44

చ. పగలిటఁ గాంతిలేనిశశి పాయముదీఱినభామ పద్మినిం
దగులమి రిత్తయౌ కొలను నక్షరరూపవదాస్యమున్ ధనా
శగలప్రభుండు లేమి ననిశంబు గృశించు బుధుండు భర్తయో
లగమున నుండుసూచకుఁ డిలన్ విడఁబోదని సప్తశల్యముల్. 45

ఉ. ఆతతచండకోపదహనాత్మయరూక్షకటాక్షు లైనధా
త్రీతలనేతలందుఁ గలదే తనవారను ప్రీతి తప్పినన్
ఘాతయ సేయఁజూతు రధికత్వర మండెడువహ్ని వ్రేల్చుచో
హోత నటంచు నంటుకొన నోరిచి శీతలవృత్తిఁ జూపునే. 46

ఉ. ఊరకయున్న మూఁగ వచనోద్ధతిఁ జూపిన గొంటు చేరువన్
జేరిన దంట దవ్వుల వసించినచో ననమర్థుఁ డోర్పుతో
నోరిచికొన్న భీరుఁడు దురుక్తులు సైఁచిన జాతిహీనుఁ డం
చారడిఁ బుట్టు రాజు వశమౌ నృపసేవ యగమ్య మేరికిన్. 47

చ. సకలబలావళిన్ బ్రియమెసంగఁ బ్రకాశమొనర్చి హెచ్చి పా
డికిఁ జొరలేక తామును ఘటించినదుష్టతమాధమక్రియా
ప్రకరము లన్నియున్ మఱచి భాగ్యముచే సిరిఁ జెంది సర్వమా
నకుఁ డగుదుష్టదృష్టిఁ బడి సౌఖ్యము లెవ్వరు గందు రిమ్మహిన్. 48

ఉ. హెచ్చిలు దొల్త పిమ్మట క్షయించును రేపటిపూఁటనీడ నాఁ
గుచ్చితుచెల్మి దొల్త గడుకొంచెమ యై మఱి మీఁద హెచ్చుచున్
వచ్చు వివేకిమచ్చిక ధ్రువంబుగ మాపటిపూఁటనీడ నా
నిచ్చలు నిత్తెఱం గెఱిఁగి సెయ్యము సేయఁదగున్ వివేకితోన్. 49

Vedanta Sangraham

ఉ. నీరముఁ బూరి సంతసము నిచ్చలు జీవనమై పొసంగ నె
వ్వారికిఁ గీడు సేయకఁ బ్రవర్తిలు మీనమృగార్యులందు ని
ష్కారణవైర మూనెదరు కష్టులు దాశకిరాతసూచకుల్
వారిజగర్భుకట్టడయొ వారిదయారహితస్వభావమో. 50

సుజనపద్ధతి

చ. పరగుణరీతిఁ బ్రీతి గురుపట్ల వినీతి బుధాప్తివాంఛయున్
దఱచుగ విద్యనాస్థయు సధర్మిణిపై రతి లోకనిందలన్
వెఱపు శివార్చ భక్తి మతి నిగ్రహశక్తియు దుష్టసంగమం
దరతియుఁ గూర్చి యొప్పెడుమహాత్ములఁ గూర్చి నమస్కరించెదన్. 51

ఉ. ఆపదలందు ధైర్యము మహాభ్యుదయంబున నోర్పుఁ బ్రౌఢవా
చాపటిమంబు రచ్చలను సంగరరంగమున న్పరాక్రమా
టోపము కీర్తి నిచ్చయుఁ గడున్ వ్యసనంబు శ్రుతిన్ దలిర్పఁ బ్ర
జ్ఞాపరు లొప్పుచుందు రివి సాజములై తమయందుఁ బొందఁగన్. 52

చ. కరమున శ్లాఘ్యదాన మెసఁగన్ దల శ్రీగురుపాదవందనం
బొరయ ముఖంబు సత్వరమఁ బూన జయాస్పదవృత్తి బాహులన్
మెఱయ మహోచ్చవృత్తి మది మించ శ్రుతంబు శ్రుతిద్వయిన్ దగన్
సిరులు వినా విభూషలుగఁ జేయుదు రీగుణముల్ మహామహుల్. 53

చ. ఒకరిధనంబుఁ గోర కనృతోక్తులు బల్కక వధ్యునైనఁ జం
పక తగువేళ నీవి కలమాత్రము మానక నన్యుఁ గూర్చి ప
ల్కక గురుభక్తి వీడ కతికాంక్షల గూడక భూతమైత్రిఁ బా
యక నరుఁ డున్న మంచితెరువంచు శ్రుతుల్ స్మృతు లెంచు నెప్పుడున్. 54

ఉ. సంపదఁ గన్నవేళ గుణశాలులచిత్తము క్రూరవృత్తి వ
ర్తింపక నూత్నపల్లవశిరీషసుమోత్పలకోమలస్థితిన్
సొంపువహించు నాపదలు సోఁకినవేళ విశాలశైలని
ష్కంపతటస్థలస్ఫురదఖండశిలాకృతి కర్కశంబగున్. 55

చ. నయగతి బ్రీతి ప్రాణములు నాశిలినన్ మఱిసత్య మింతలే
మియు ఖలు లన్నఁ జేరమియు మిత్రుల నొచ్చియు వేఁడఁబోనియు
న్క్రియు వెతలందుఁ దాల్మియు మనీషులజాడ మెలంగుటల్ బుధా
శయములు కత్తిమీఁది పెనుసాము లివెవ్వరిచేత నేర్పిరో. 56

ఉ. ఎంతయినన్ సుగుప్తముగ నిత్తురు సజ్జను లిల్లుఁ జేరఁ బూ
జింతురు ప్రీతిఁ జేసినది సెప్పరు మేల్ సభ నెంతు రన్యుమె

Vedanta Sangraham

ప్పింతన కుగ్గడింతు రనయింతురు శ్రీగలగర్వమంచిత
స్వాంతులు కత్తిమీఁదిపెనుసాము లివెవ్వరిచే నెఱింగిరో. 57

చ. బలువుగఁ గ్రాగునయ్యినుముపైఁ బడుతోయకణంబు నాశిలున్
బొలుపరి తామరాకుపయి ముత్యమురూపున నిల్చుఁ గొంతసే
పల జలబిందువే యుదధియందలి శుక్తిని వ్రాలి ముత్యమై
మలరును తత్సమం బధమమధ్యమసత్తమసఖ్యముల్ క్రియల్. 58

చ. తగునడవళ్లఁ దండ్రికి ముదం బొదవించినవాఁడె పుత్త్రుఁడున్
మగనికి సంతసం బెసఁగ మక్కువఁ జూపినదే పురంధ్రి ప్రే
మ గలిగి కల్మిలేముల సమంబుగ వర్తిలువాఁడె మిత్త్రుఁ డీ
ముగురు లభింతు రచ్ఛమతి ముఖ్య సుకృతంబు లొనర్చువారికిన్. 59

చ. ఒరులకు నమ్రులై ఘనత నొంది పరస్తుతి నాత్మసద్గుణ
స్ఫురణ వెలార్చి యన్యుపనిఁ బూనియు స్వార్థములు న్వహించి ము
ష్కరుల దురుక్తియుక్తు లతిశాంతిని మార్చి తదార్తికారులై
యరుదగుచర్యల న్మెలఁగు నార్యులు పూజ్యులు గారె యేరికిన్. 60

పరోపకారపద్ధతి

చ. ఫలములఁ బిక్కటిల్లియును బాదపముల్ గను నమ్రభావమున్
జలధరపఙ్క్తి దవ్వుల నెసంగియు నమ్రత నిచ్చుఁ దోయముల్
గలిమిఁ జెలంగియున్ ఘనులు గర్వముఁ జెందక యుందు రింతయున్
దలఁపఁ బరోపకారు లగు ధన్యులకైన స్వభావకృత్యముల్. 61

చ. చెవు లురుకుండలద్యుతులచేతను గాదు శ్రుతి న్వెలుంగు ర
త్నవలయయుక్తి గాదు కయి దానముచేఁ జెలఁగున్ దయామతిన్
సవురగువారిదేహములు చందనకుంకుమచర్చచేతఁ గా
దవనిఁ బరోపకారమహిమాతిశయంబునఁ జాలశోభిలున్. 62

చ. జలజపరంపరన్ సురుచిసంపద నింపు నినుండు కైరవో
త్పలనికరంబుల న్గరము భాసిలఁ జేయు సుధాంశుఁ డంబుదా
వళి తనయంతఁ దాఁ గురియు వర్షము హర్షముఁ జెంద లోకమి
ట్లలఘుమతుల్ స్వయంగతపరార్థహితుల్ సుకృతుల్ దలంపఁగన్. 63

చ. ఒరులపనుల్ ఘటింతురు నిజోద్యమముల్ త్యజియించి యుత్తముల్
పరులపనుల్ స్వకార్యములు బాయక పూనుదు రుర్వి మధ్యముల్
పరహితముల్ నిజార్థరతి భగ్న మొనర్తురు మర్త్యరాక్షసుల్
పరహిత మూరకే చెఱుచుపామరు లెవ్వరొ తోఁచ దాత్మకున్. 64

Vedanta Sangraham

ఉ. పాపము సేయనీఁడు హితపద్ధతిఁ గూర్చు రహస్య మాపనుల్
దాపను జూచు సద్గుణవితానము లంద ఱెఱుంగ నెంచుఁ దా
నాపద వచ్చిన న్విడువఁ డక్కఱవేళల నిచ్చుఁ దీర్చు సం
తాపము మంచిమిత్త్రుఁ డని తద్గుణముల్ బుధు లెంతు రెంతయున్. 65

చ. తనుఁ గలసెన్ జలంబు లని దానికిఁ బాల్ స్వగుణం బొసంగి వెం
టనె యది గావఁగాఁబడునెడన్ జల మోర్వకఁ గాక నింకె న
య్యనుఁగువిపత్తు సైఁపక మహాగ్నిఁ బడంగఁ దొడంగెఁ బాలు గ్ర
క్కున జలమంతలోఁ గలయఁ గ్రమ్మఱ నిట్టివి సాధుమైత్త్రులున్. 66

ఉ. ఇందె శయించినాఁడు కమలేశ్వరుఁ డిందె వసించెఁ దద్విప
ద్బృందము లిందె చెందె శిఖరిచ్ఛటలున్ శరణంబు బాడబం
బుం దగ నిందె యుందె ఘనపుష్కలముఖ్యము లున్న వద్దిరా
యెందునుఁ గాన మెంతబరు వీజలధీంద్రుని మేను బూనెడిన్. 67

ఉ. ఆతతలోకధారిచరమాంగలసత్కమఠేంద్రుఁ డొక్కఁడే
జాతుఁడు జన్మమన్న ధ్రువజన్మమె సద్గ్రహచక్రవర్తన
స్ఫీతత క్రిందమీఁద హితశీలురుగా నిజముల్ వృథాఛదా
చ్ఛాతభవాండభాండఫలజంతుసముల్ మృతజాతులేటికిన్. 68

ఉ. ఆస నడంపు మాను క్షమ యూనుము గర్వము నాడు సత్యమే
దోసము సేయఁబోకుము బుధు ల్చనుత్రోవనె పొమ్ము విద్వదు
ల్లాస మొనర్పు ముగ్రరిపులన్ శమియింపు వహింపు కీర్తి సం
త్రాసులఁ బ్రోవు సద్గుణము దాపు మివే కద సాధుకృత్యముల్. 69

చ. మనసులు వాక్కు లంగములు మానితపుణ్యసుధాప్రపూర్ణతం
దనర నిజోపకారు లుదితత్రిజగజ్జనులై పరు ల్పరిం
చినపరమాణుమాత్రగుణశీలము లద్రులు చేసి హర్షతో
యనిధుల నోలలాడుచు మహామహు లుందురు కొంద ఱిద్ధరన్. 70

ధైర్యపద్ధతి

చ. అమరులు వార్ధిఁ ద్రచ్చునెడ నందుదయించినరత్నపాళి హ
ర్షము గన రాహాలాహలవిషంబున భీతి వహింప రాత్మన
య్యమృతముఁ గన్నఁదాఁక విడ రప్పని యే తెఱఁగైన ధీరస
త్తములు సునిశ్చితార్థ మవుదాఁక ప్రయత్నము మాన నేర్తురే. 71

ఉ. ఊనిన నేడ విఘ్నమగునో యని నీచులు భీతిఁ గార్యమే
పూనరు మధ్యముల్ దొలుతఁ బూనియుఁ బూనక విఘ్నమైనచో

Vedanta Sangraham

మానుదు రెన్నివిఘ్నములు మాటికి వచ్చిన నెంత నొచ్చినన్
మానరు తాము పూనిన సమంచితకార్యము ధీరమానసుల్. 72

చ. ఒకయెడ భూమినే పరుఁడు నొక్కెడఁ బాన్పున నుండుఁ గూరలే
కొకయెడ మెక్కు లోఁగొను రసోదన మొక్కెడ బొంతఁ బూను పై
నొకయెడఁ గట్టు దుప్పటము లొక్కెడఁ గార్యభరార్థికిన్ మన
స్వికిఁ గలదే సుఖాసుఖవిశేషవిధాగణనాప్రసంగముల్. 73

ఉ. నీతు లెఱుంగువారు తమనింద ఘటించిన నెంచినన్ మహా
భూతులు బాయకున్న నవి బోయిన చావపుడైనఁ గల్పసం
ఘాతవిరామకాలములఁ గల్గినఁ గల్గెడుగాక కొకప్పుడున్
నీతిపథంబునం జెదరనేరరు ధైర్యరమాధురంధరుల్. 74

చ. యువతికటాక్షవీక్షణశరోద్ధతి ప్రక్కలుగా కురుక్రుధా
పవనసఖోపతాపములఁ బాకముచెందక లోభపాశము
న్దవులక దుర్వ్యథాస్పదపృథగ్విషయాశలఁ గాసిఁ బొందకే
యవిరళపుణ్యబుద్ధిఁ దగునాతఁడు గెల్చు సమస్తలోకముల్. 75

ఉ. ఎంతదురంతచింత ఘటియించియు ధీరునియంతరంగసం
క్రాంతనితాంతధైర్యరమఁ గ్రాఁప నశక్యము ప్రజ్వలచ్ఛిఖా
వంతు నొకింత క్రిందుగను వంచిన వంచఁగవచ్చుఁ గాక దు
ర్దాంతతదంతరస్ఫురదుదగ్రశిఖావళి వంపఁగూడునే. 76

చ. హిమగిరితుంగశృంగమున కెక్కి తదుగ్రతటస్థలంబునన్
దుమికిన మేలు తద్విషమదుష్టశిలాహతి మేను వ్రయ్యలై
న మఱియు మేలు వ్యాళవదనంబునఁ గే లిడుకొన్న మేల్ శిఖిం
గుమిలిన మేలటంచు ననఘుల్ విడఁజాలరు శీలసంపదన్. 77

చ. జ్వలనుఁడు తోయమా జలధి స్వల్పపుకాలువఁ బోలు కొంచమా
శిలయగు కాంచనాచలము సింహము లేడి యగున్ మహోరగం
బలరులదండయా విషముఁ ద్రావ సుధారసమా జగద్ధితా
కలితసుశీల మేఘునికాయమునం దగు నట్టిమేటికిన్. 78

చ. అసదృశసద్గుణాస్పదయు నార్యము నిర్మలచిత్తయైనత
ల్లి సరిగఁజూచి లజ్జ విడలేక భరించిన సూనృతవ్రత
వ్యసనులు దీవ్రతేజులు నిజాసుచయంబయినన్ సుఖంబుగా
మసలక మాననోపుదురు మానగలేరు కృతప్రతిజ్ఞలన్. 79

చ. కలిమికి సజ్జనత్వము శౌర్యగత్తకుఁ బూనమి బల్మి కోర్చుట
తెలివికి విద్యయున్ వినయదృష్టి ధనాప్తికిఁ బాత్రదానమే

Vedanta Sangraham

యలుగమి సత్తపస్యకు మహాప్రభువృత్తికిఁ దాల్మి ధార్మిక
చ్ఛలకవిభూషణంబు లగు సర్వగుణాఢ్యము శీలమే సుమీ. 80

దైవపద్ధతి

చ. గురుఁడు ప్రబోధకుం డశని ఘోరపువా లమరుల్ స్వసైనికుల్
పురి దివి దంతి యభ్రకరి పోరసహాయుఁడు దైత్యభేది యి
ట్లరుదగుబల్మి గల్గియు బలారి బలా రిపుధాటి కోడఁడే
శరణము దైవమే పురుషశక్తి వృథా యదిరోల కాల్పనే. 81

చ. అసువుల నాస గ్రుంగఁ దనువంతయుఁ బెద్ద ముడుంగ నింద్రియో
ల్లసన మణంగ నాఁకట నలంగుచు నోటన రేయి యెల్కబె
ట్టెసరఁగఁ దానపడ్డలరిడిగ్గన లోఁగొను భోగి తత్పథన్
వెసఁ జను దైవమిచ్చు క్షయవృద్ధుల స్వస్థత నుండుఁడీ జనుల్. 82

ఉ. లేవడిఁ బొందియున్ వెతల లీనతఁ బొందియు లేచు గ్రక్కునన్
దైవబలంబునన్ బుధుఁ డుదారతఁ గందుకవృత్తి హత్తి దు
ర్భావుఁడు తద్విధంబున విపద్దశ వచ్చిన నొచ్చి నాశిలున్
లేవక మంటిముద్ద ధరణిం బడి యట్టియణంగునై వడిన్. 83

చ. వడి నెద యెండ బట్టతలవాఁ డొకఁ డెండను నెత్తిమండ నల్
గడలను నీడచోటరసి కానక దవ్వుల తాటిచెట్టు గ
న్పడఁ జని క్రింద నిల్వ నల పండు పడన్ దల బ్రద్దలయ్యె నె
య్యెడలకుఁ జన్న దైవహతు నించుక డించక ముంచు నాపదల్. 84

చ. గజభుజగంబులం బలుఖగంబుల గట్టుట సూర్యచంద్రులన్
గజిబిజిచేసి దుర్గ్రహము క్రౌర్యమున న్గబళించి యేచుటల్
బుజువతు లౌమహాత్ములు దరిద్రత వేగుటఁ జూచి యయ్యయో
నిజగతి నెంతచేసె నతినిష్ఠురదైవ మటంచుఁ గుందుచున్. 85

చ. సరసగుణాఢ్యశేషగుణసంపద నిల్వ నిధానమా మహా
పురుషశిఖామణిన్ భువికి భూషణరాజముగా సృజించి య
త్తఱిఁ క్షణభంగురంబుగను వాని నొనర్చినయేని యేటికే
ర్పరి విధి యాతఁ డూడిన యపండితభావము కష్ట మక్కటా. 86

చ. అతులసుధారసైకనిధియై సకలౌషధులేలునాథుఁడై
శతభిషగన్వితోద్గమనసంభృతుఁడై శివమౌళిభాగలం
కృతమణియై వెలుంగుశశి యెప్పుడు బాయఁడు రాజయక్ష్మ హా
హతవిధిపాక మేదొరలకైనను దాఁట నలంఘ్యమేకదా. 87

Vedanta Sangraham

చ. పాతవిధి యస్థులాలవరుఁ డాత్మ యనందగుమృత్తికన్ బళా
ధ్థతిఁ గొని ముద్దచేసి వ్యధ యన్ భ్రమచక్రముఁ జేర్చి యాపదు
న్నతఘనదండఘాతన మనంబును బల్మిఁ ద్రిప్పుచున్నవాఁ
డతఁ డిఁకఁ నేమిసేయునొకొదా చెలికాఁడ యెఱుంగ నేమియున్. 88

చ. చెడుపను లూనియే యలఁతఁ జెంచెద వీయడియాస మాను మో
జడవిధి యాపదల్ బెనిచి సాధులధైర్య మడంపఁ బూనినన్
జెడ దది కల్పసంక్షయవిశీర్ణ నిజక్రమపర్వతంబులో
యడఁపఁగ నింకఁజేయఁగ నవార్యపయోధులొ యామహాత్మకుల్. 89

చ. ఫలివిధి యేమి యెవ్వనికిఁ బ్రాప్తమొనర్చునొ వచ్చునంతయే
యతనికి నీచసంశ్రయమహాశ్రయముల్ గుఱిగావు సర్వది
క్ప్రతతులు నిండి మేఘములు ప్రత్యహముం గుఱియంగ నేయభీ
ప్సితములు గల్గె ద్విత్రిజలబిందువులే కద చాతకాళికిన్. 90

ఉ. అంబుజబాంధవుం డహరహంబును డగ్గరివారిఁ గూడియే
యంబరఖండమూని తిరుగాడుచునుండును గ్రుంకుదాఁక న
య్యంబరఖండ మొందియె సుధాంశుఁడు ద్రిమ్మరు రాత్రులెల్ల దై
వంబె ఘటించినన్ గడవవచ్చునె దుర్గతి యెంతవారికిన్.

కర్మపద్ధతి

ఉ. ఆనతిసేతునో సురల కయ్యమరుల్ హతవిధ్యధీనులే
యానిఖిలైకవంద్యుఁ డజుఁ డాతఁడు కర్మఫలప్రదుండె క
ర్మానుగుణంబు తత్ఫల మజాదులచే నగుటేమి పద్మజుం
డేనియు కర్త కాఁడు ప్రభు వింతకుఁ గర్మముగాన మ్రొక్కెదన్. 91

చ. నెఱి నజు నండభాండకృతి నేమపుఁగుమ్మరిఁ జేసె నెద్ది శ్రీ
హరిని దశావతారగహనార్తిని సంకటపెట్టె నెద్ది శం
కరునిఁ గపాలపాణిపుటకంబున భిక్షకుఁ జొన్పె నెద్ది భా
స్కరు దివిఁ ద్రిప్పు నెద్ది యల కర్మముఁ గూర్చి నమస్కరించెదన్. 92

చ. కొఱగును సాధుగా మొఱకు కోవిదుగా నలి మిత్రుగా నగో
చరము సుగోచరంబుగ విషం బమృతంబుగఁ జేయు నెద్దియా
స్థిరతరసత్కృతిన్ భగవతిన్ భజియింపు మభీష్టసిద్ధికో
నరనుత మానితామితగుణంబుల నేల వృథాస్థఁ జెందఁగన్. 93

చ. సురుచిరకర్మమున్నపుడు సున్నపుమిద్దెలు చిన్నిపాయపుం
జెఱవలు తెల్ల నౌ గొడుగునీడల హెచ్చులు లచ్చియున్నిరం

vedanta.Sangraham

తరమయినట్టు లుండు నది తప్పిన నెంతయుఁ గంతుసంగరాం
తరహృతతంతుమౌక్తికవితానగతిన్ విలయై పడిన్ జెడున్. 94

చ. గుణమగుణంబు నైన క్రియ గోరి యొనర్పఁగఁ బూనుపండితా
గ్రణి మునుమున్నె సేయ దగు కర్మము పాకము నిశ్చయించి ని
ర్వ్రిణమతి చేయఁజెల్లు శుభవత్క్రియ లెంచక చేసినన్ దదు
ల్బణఫల మబ్బ దాఁకఁ గృతిపాకము హృద్గతినేర్చు శల్యమై. 95

చ. జననము కర్మభూమిఁ గని సత్క్రియలేనిజడుండు చందనేం
ధనముల నువ్వుపొట్టు రతనంపుఘటంబున వండువాఁడు కాం
చనహలమూని క్షోణి దివసప్రభు దూవికి దున్నువాఁడు బా
య నటికి కప్పురంపువెలు గారిగ చేనికిఁ బెట్టువాఁడగున్. 96

చ. సుమహితరూపమున్ గులము శుద్ధపుశీలము విద్యయున్ బ్రయ
త్నము గలరాజసేవ విదితంబులె సిక్కము పూర్వజన్మపు
ణ్యముల జనించుసంచితసమంచితభాగ్యములే ఫలించుఁ గా
లమున ఫలించువృక్షములలాగున సత్యము మర్త్యకోటికిన్. 97

చ. జలముల మున్గుఁగాక సురశైలము పైకొనుఁగాక శత్రులన్
బెలుకుర సేయుఁగాక కృషి బేరము సేవలు సేయుఁగాక వి
ద్య లెఱుఁగుఁగాక పక్షివలె నభ్రగతిన్ జనుఁగాక యెంతగా
సిలినను రాదు రానిది గ్రహించ దవార్యము కర్మపద్ధతిన్. 98

చ. అడవులనైనఁ దోయములనైన విరోధులలోననైన మం
డెడుదవమధ్యమందయిన నీరధినైనన మహాద్రినైన నె
క్కడనయినన్ బ్రమాదగతిఁ గాంచిన నిద్ర వహించినన్ భరం
పడి విషమస్థితుం డయిన ప్రాక్సుకృతంబులె బ్రోచు మర్త్యునిన్. 99

ఉ. ఘోరవనంబు పట్టణ మగున్ జనులెల్ల స్వకీయు లౌదు రి
ద్ధారుణియంతయున్ ధననిధానమణీగణపూర్ణమై తగున్
భూరితరైకసత్క్రియలు పూర్వభవంబునఁ జేసి యున్నిటం
గౌరవ మొందు ధన్యులకు గావున ధర్మము సేయఁగాఁ దగున్. 100

చ. ఉరుగుణయోగి భర్తృహరియోగి చమత్కృతి సంఘటింపఁగాఁ
గరము దనర్చు నీతిశతకం బదిబట్టి తెనుంగుబాసచేఁ
దిరమొప్పఁ జెప్పెఁ బుష్పగిరితిమ్మన చంపకమాలికాపరం
పరఁగ శివాంఘ్రిపూజలుగఁ బండితు లెంతయుఁ సంతసింపఁగన్. 10

నీతిశతకము సమాప్తము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1954

Vedanta. Sangraham